


పీఠిక.

పాఠకమహాశయులారా!

శ్రీరామచంద్రుఁడు అశ్వమేధ యాగముఁజేసిన కథను వాల్మీకి మహర్షి రామాయణోత్తరకాండమందు సంస్కృతమునను, తదనుగుణ్యముగా కంకంటిపాపరాజు ఉత్తరరామాయణము అను పేరుతో తెలుంగునను వ్రాసియున్నారు. ఆకథయంతయును లోకవిదితమైనదియే! అయినను నేను వచనముగా వ్రాసిన ఈ కథకును, వాల్మీకిముఖ్యులు వ్రాసియున్న కథకును చాల వ్యత్యాసముకలదు. అసలు కథ యందేమియు నొకటియేయైనను పద్ధతి వేఱువిధముగా నుండును. ఈ కథను నేను అఱవ భాషలో వచనముగా వ్రాయఁబడియున్న దానినిచూచి తదనుగుణ్యముగా తెలుఁగునకు పరివర్తనముఁ గావించినాఁడను. ఇంకను సయితము నేను మాతృకగా గొనినగ్రంథమునకు కొంత వ్యత్యాసముగలదు. అఱవ గ్రంథములో చదువరులకు విసుగుపుట్టించునట్లు విశేషముగను, అనావశ్యకమును పెంచివ్రాయఁబడియున్నట్టి అట్టిచోటులకథను నేను సంగ్రహించి చదువరులకు మనోహ్లాదకరముగా నుండునట్లు సులభశైలిని వ్రాసి యచ్చొత్తించినాఁడను. ఇది స్త్రీ పురుషులు, మాం[illegible] బాలురు సయితము చదువనగునట్లు వ్రాయఁబడియున్నందున సందఱును చదివి శ్రీరామచంద్రుని యనుగ్రహమునకు పాత్రులగుదురుగాక యని కోరుచున్నాను. రాముని చరిత్రము లోకప్రసిద్ధమునను సర్వజనాదరణీయమునైన దగుటచే దీనిని గురించి విశేషించి వ్రాయవలసినది లేదు.

ఈగ్రంథము నచ్చొత్తించుటలో ప్రథమప్రయత్నముల ఖర్చంతయు దానేభరించి ప్రచురము జేసిన నామిత్రులగు మ-రా-రా-శ్రీ, యస్. వి. గోపాలముదలియారుగారికి నాకుచేసిన మహోపకారమునకై నేనెంతయు కృతజ్ఞతను దెలుపుచున్నాఁడను.

ఇట్లు గ్రంథకర్త.
పురాణం, పిచ్చయ్యశాస్త్రి.
18-8-1918.







శ్రీరాములవారి పట్టాభిషేకము.

శ్రీ

రామాశ్వమేధయాగము

వచనకావ్యము.

క॥ శ్రీరామ సద్గుణస్తో
మా రవికుల జలధిసోమ – మానవసుత్రా
మా రూపవినిర్జిత కా –
మా రక్షోగణవిరామ – మంజులనామా!

దేవా! అవధరింపుము:—

పరమ తత్త్వవిద్యా గరిష్ఠుండును, మునికులశ్రేష్ఠుండును, నిరుపమాన ప్రభావసంపన్నుండును, నైన వాల్మీకిమహర్షి శ్రీమద్రామాయణంబును రచియించి యిరువదినాలుగువేల శ్లోకంబులుగా తత్పవిత్రచారిత్రంబును సర్వజన శ్రేయోభిలాషియై వెల్లడించి, యాదికవియనెడి విఖ్యాతిం బడసె, నమ్మహాత్ముండు విరచించిన గ్రంథంబు, వరుసగా, బాలకాండము, అయోధ్యాకాండము, అరణ్యకాండము, కిష్కింధాకాండము, సుందరకాండము, యుద్ధకాండము, ఉత్తరకాండము, నన సప్తకాండములై ప్రవర్తిల్లుచుండు. వానియందు బాలకాండంబు మొదలు యుద్ధకాండాంతంబు వఱకును, దశరథుని పుత్రకామేష్టియు శ్రీరామలక్ష్మణాదుల జననంబును, విద్యాభ్యాసంబును, విశ్వామిత్రయాగ సంరక్షణంబును, అహల్యాశాప విమోచనంబును, సీతాకల్యాణంబును, పరశురామ భంగంబును, రామపట్టాభిషేక ప్రయత్నంబును, కైకేయీ కారణంబున తత్కార్యభంగంబును, సీతాలక్ష్మణ సహితుండై రామచంద్రుండు జటావల్కలములు ధరించి వనవాసంబున కరుగుటయు, భరద్వాజాశ్రయణంబును, దశరథుని మరణంబును, భరతుండు రామవియోగం


బునకు దుఃఖించి యరణ్యంబునకు వెడలుచుం బోవుటయు, తత్సందర్శనం
బున పాదుకలుగొని భరతుండు నందిగ్రామంబుఁ జేరుటయు, రాముండు
దండకారణ్యంబుఁ బ్రవేశించుటయు, విరాధుఁ జంపుటయు, వి[illegible]
నంబును, చిత్రకూటంబున వసించుటయు, కాకాసుర శిక్షణంబును,
శూర్పణఖాగమనంబును, నయ్యసురి రాముని మోహించి పరిభవింపఁ
బడుటయు, ఖరదూషణాదిరాక్షససంహారంబును, మారీచుండు మాయా
మృగంబై వచ్చుటయు, తన్నిమిత్తంబున రామచంద్రుండరుగుటయు, లక్ష్మ
ణుండు సీత యనుజ్ఞఁగొని యన్నను వెదకుచుం బోవుటయు, మాయా
మునివేషంబున రావణుండు పర్ణశాలకు వచ్చుటయు, సీతాపహరణంబును,
రామలక్ష్మణులరుదెంచి ధరణిసుతంగానక దుఃఖించి యరణ్యంబున వెదు
కుచుం బోవుటయు, జటాయువను విహంగంబు సీతంగొనిపోవుచున్న రావ
ణునితోఁ బోరి పక్షంబులు తెగిపడి యుండుటయు, రామలక్ష్మణులు జటా
యువుంగని సీతావృత్తాంతము దెలిసికొనుటయు, జటాయువునకు సంస్కా
రంబును, పంపాతీరంబుఁ జేరుటయు, రాముండు జానకీవియోగంబు
సహింపఁజాలక పరితపించుటయు, ఋష్యమూకంబు సమీపించుటయు,
హనుమత్సమాగమంబును, సుగ్రీవునితో సఖ్యంబుఁ జేయుటయు, నతండు
ధరణీనందన భూషణంబుల రామునకర్పించుటయు, వాలివధంబును,
తారావిలాపంబును, సుగ్రీవునకు పట్టంబుఁ గట్టుటయు, వర్షాకాలాగమనం
బును, రామలక్ష్మణులు శైలగుహయందుండుటయు, రాముండు సుగ్రీవుని
పై నలుగుటయు, నతండు వెరగందినవాడై వానరసమూహంబుల రావిం
చుటయు, సీతను వెదకుటకై సుగ్రీవుండు వనచరులం బుత్తెంచుటయు,
హనుమజ్జాంబవదంగదప్రముఖులు దక్షిణదిక్కునకుం బోయి మహేం
ద్రపర్వతంబుఁ జేరుటయు, మైథిలీవృత్తాంతంబు నెఱుంగలేక చింతా
క్రాంతులగుటయు, ప్రాయోపవేశార్థంబు శైలగుహం బ్రవేశించుటయు,
స్వయంప్రభాదర్శనంబును, వానరులు గుహవెలువడి సంపాతిం గని సంభా
షించుటయు, సముద్రలంఘనప్రయత్నంబును, జాంబవదాదులు వాయు
నందనుం బురికొల్పి తత్కార్యంబునకుం బంపుటయు, నాంజనేయుండు
లంకాభిముఖుండై యంబరమున కెగిరి వాయుపథంబునం జనుటయు, సుర
సానిరోధంబును, దానిజయించుటయు, ఛాయాగ్రహణంబునం జిక్కువడి
తప్పించుకొని యంజనీనందనుండు దక్షిణతీరంబునం దవిలి యారిష్టనామక

పర్వతంబుఁ జేరుటయు, సూర్యాస్తమానంతరం బుమార్జాలరూపంబు
న లంకఁ బ్రవేశించుట, లంకాభిధానయైన దాని జయించుటయు, నంతఃపు
రంబున సీతను వెదకుటయు, చంద్రోదయ వర్ణనమును, లంకాపురాధి
వర్ణనమును, లంకయందు నవనీసుతం గానక పవనజుండు చింతించి యశోక
వనంబునకరిగి, రాక్షస స్త్రీ పరివృతయై వృక్షమూలంబునయందు సీతం
జూచి, వ్యసనాక్రాంతుండగుటయు, తత్ప్రత్యూహారోదనంబును, దానవాం
గనలు సీతను తర్జన భర్జనంబులుచేసి బెదరించుటయు, త్రిజట స్వప్న
వృత్తాంతంబు తనతోడివారలకుం జెప్పుటయు, సీత దుఃఖించుటయు,
హనుమంతుండు వృక్షంబుననుండి డిగియవనిజాతకు నమస్కరించి నిజాగ
మన కారణంబుఁ దెల్పుటయు, నామె శంకించుటయు, నమ్మికగలుగఁ
బలికి వచ్చునపుడు రాముఁడొసంగిన ముద్రిక నానవాలుగా నొసంగు
టయు, హర్షశోకంబులు మనంబున బెనఁగ కర్తవ్యంబు యోజించి
సీత హనుమంతునితోడ చెప్పి పంపుటయు, వాయునందనుండశోకవనము
నాశముఁ జేయుటయు, రాక్షసులవలన రావణుం డాసమాచారం బెఱింగి
యాంజనేయునిఁబట్టి తెచ్చుటకై రాక్షసులం బంచుటయు, అక్షయాదు
లైన పెక్కండ్రు రాక్షసయోధుల నాంజనేయుండు పరిమార్చుటయు,
ఇంద్రజిత్తు చనుదెంచి బ్రహ్మాస్త్రబద్ధునిఁ జేసి యనిలజుని రావణుని సభ
కుం గొంపోవుటయు, రావణాంజనేయులు సంభాషించుటయు, క్రోధంబున
దశముఖుం డావానరశ్రేష్ఠుని జంపింప యత్నించుటయు, రావణుని
తమ్ముఁడైన విభీషణుండు తన యన్నకు నీతిబోధించి మరణదండనము
నివారించుటయు, నంతట దశకంఠుండు వాలంబుగాల్ప రాక్షసుల
నియోగించుటయు, నూనెగుడ్డలు తోకకుఁ జుట్టి రగిల్చి కుతూహలముతో
దనుజు లాంజనేయుని పురంబునం ద్రిప్పుటయు, తద్వార్త రాక్షసస్త్రీల
వలన నెఱింగి సీత దుఃఖాక్రాంతయై వీతిహోత్రుని ప్రార్థించుటయు,
లాంగూలంబున మండుచున్న వహ్ని యాంజనేయునకు చల్లనై యుండు
టయు విజృంభించి వెంటనుండు రాక్షసులం జంపి సమీరకుమారుండు
మీఁదికెగిరి, జ్వాలాగ్నిచే లంకాపురంబు దహనంబుఁ జేయుటయు పౌరు
ల విలాపంబును, వహ్నిని సముద్రంబునఁ జల్లార్చి మరల సీతను సంద
ర్శించి హనుమంతుఁ డంబుధి లంఘించి తన రాకకై కాచియున్న వాన
రులయొద్దకుఁ జేరి సకల వృత్తాంతములుం దెలియఁబలుకుటయు, హను

మంతునిఁగొనియాడి సంతోషంబున వానరులు కిష్కింధకుం బ్రయాణం
బై వచ్చి సుగ్రీవునిదగు మధువనంబుఁ బ్రవేశించి తేనియలుఁ గ్రోలు
టయు. దధిముఖుండను తత్పాలకుండాక్షేపించువారిచే బ్రహారంబులు
గొని రవినందనుని కడకరిగి తద్వికారం బెఱింగించుటయు, సుగ్రీవుని
యాజ్ఞ చొప్పున మరలివచ్చి వానరులను శీఘ్రంబు రారమ్మనిరని చెప్పు
టయు, రామలక్ష్మణులును, సుగ్రీవ ప్రముఖులునుండుచోటికిఁ జని కాంచనే
యుండు మొదలగువారు పోయి నమస్కరించుటయు, సీత తనచే నాన
వాలుగానిచ్చిన శిరోమణి నర్పించి యాంజనేయుండు వృత్తాంతంబు సర్వం
బును నివేదించుటయు, రాముండు సంతోషభరితుండై లక్ష్మణ సుగ్రీవు లూ
రార్చుటయు, లంకాపురంబును ముట్టడించుటకై వనచర బలసంఘంబులతో
రాముని యాజ్ఞానుసారముగా సుగ్రీవుండు సన్నాహంబుఁ జేయుటయు,
ససంఖ్య బలంబులతో రామలక్ష్మణ సుగ్రీవులు ప్రయాణంబై సముద్ర
తీరంబుఁ జేరుటయును, రాముని దర్శనంబునకు రాని సముద్రునిపై బాణంబుఁ
బ్రయోగింపఁబూనిన రామునకు సముద్రుండు ప్రత్యక్షంబై, సేతువుఁ
గట్టుమని చెప్పుటయు, తత్ప్రకారంబును వారిధి బంధనంబును, వనచ
రులతోడ సముద్రమును దాటి రామచంద్రుండు లంకాపురంబు ముట్టడిం
చుటయు, తత్పూర్వంబ విభీషణుండు శరణాగతుండై రఘువల్లభు నాశ్ర
యించుటయు, రావణుండు మంత్రాలోచన చేయుటయు, సుగ్రీవుండు రావ
ణునింద న్రొక్కుటయు. కపులు లంకకోట కెగఁబ్రాకి కూలఁద్రోయుటయు,
రాక్షసులు కపులతోఁ బోరుటయు, రాక్షసవీరు లనేకులు మడియుటయు,
ఇంద్రజిత్తు మాయాయుద్ధంబుఁ జేయుటయు. రామలక్ష్మణులు నాగపాశ
బద్ధులగుటయు, తద్విమోచన ప్రకారంబును, నికుంభిలయందు యింద్ర
జిత్తు హోమంబుఁ జేయుటయు, తద్యాగ భంగంబును, లక్ష్మణుండతని
వధించుటయు, రావణుండు యుద్ధంబునకువచ్చి కాందిశీకుండై పఱుగెత్తి
పోవుటయు; కుంభకర్ణుని మేల్కొలుపుటయు. కుంభకర్ణుండు నీతి
గఱపుటయు, అంతఁ గుంభకర్ణుండు యుద్ధంబున దాశరథిచేత హతుండగుటయు,
రావణుండు సీతను చంపఁబోవుటయు, రావణుడు కుంభకర్ణాది వీరులు
మడియుటం దలంచి దుఃఖించుటయు, రావణుఁడు సంగరంబునకేఁగి
లక్ష్మణునిపై ప్రబలశక్తిం బ్రయోగించుటయు, సౌమిత్రి మూర్ఛిల్లుటయు
శ్రీరాముండు చింతించుటయు, సంజీవిఁ దెచ్చుటకై హనుమంతుండు

ద్రోణగిరికి పయనంబై పోవుటయు, మార్గంబున కాలనేమియను రాక్ష
సుండు రావణోపదేశంబునవచ్చి యాంబ సేయుని ప్రయాణంబునకు తడవు
గలిగించువాఁడై మాటలుచేయుటయు, హనుమంతుడు వానిని సంహ
రించి పోయి సంజీవిందెచ్చుటయు, లక్ష్మణుండు మూర్ఛఁ దేరుటయు,
దశముఖుని తృతీయ యుద్ధంబును, శ్రీరామచంద్రుండు రావణుని సంహ
రించుటయు, మండోదరి శోకించుటయు, విభీషణుండన్నకు సంస్కారంబుఁ
జేయుటయు, విభీషణ పట్టాభిషేకంబును, సీత యగ్ని ప్రవేశంబును,
పుష్పకంబుపై సీతా లక్ష్మణులతోడను, వనచర రాక్షస సమూహంబు
లతోడను, శ్రీరామభద్రుండయోధ్యకు పయనంబై చనుటయు, భర
తుండెదురు చనుదెంచుటయు, అయోధ్యాపురంబు నలంకరించుటయు,
పౌరుల సంతసంబును, రామాదులు రాజవేషంబు దాల్చుటయు, అయో
ధ్యాపురంబు ప్రవేశించుటయు, రాముని పట్టాభిషేకంబును, సకల రాజ
పరివృతుండైన, రాముని యెల్లవారలునుఁ గొనియాడుటయు, నిత్యాది
విషయంబులు విపులంబుగా, నభివర్ణింబులై యొప్పుచుండు. తదుపరి
యేడవదియగు ఉత్తరకాండమునందు శ్రీరామచంద్రుని పట్టాభిషేకా
నంతరము, రాముని న్యాయపరిపాలనా ప్రకారంబును, రజకుని దురాలా
పంబులు నెపంబుగా సీతను దాశరథి యడవుల కనుపుటయు, సీత శోకిం
చుటయు, వాల్మీకిమహర్షి యామెను తన యాశ్రమంబునం బెట్టుకొని
సంరక్షించుటయు, జానకీదేవికి కుశలవులు జన్మించి వాల్మీకియొద్ద విద్యా
భ్యాసం బొనరించుటయు, శ్రీరాముఁ డశ్వమేధయాగంబుఁ జేయుటకు
ప్రయత్నించి తురంబును విడుచుటయు, అయ్యశ్వంబు వాల్మీకిముని
యాశ్రమంబుఁ జొచ్చుటయు, కుశలవులు దానింబట్టి కట్టుటయు, తద్వృత్త
మానంబు నెఱింగి వరుసగా శత్రుఘ్న భరత లక్ష్మణ రామచంద్రులా
గుఱ్ఱంబును విడిపించి తెచ్చుటకై యరిగి కుశలవులతో పోర్చి మూర్ఛిల్లు
టయు హనుమంతుండువారిని సీతా సుతులగుటం దెలిసికొని యామె
యొద్దకరిగి సంభాషించుటయు, సీత చింతిల్లుచుటయు, వాల్మీకి రామా
దుల మూర్ఛఁ దేర్చి కల సకల వృత్తాంతంబులుం జెప్పి కుమారద్వయ
సహితయైన మైథిలిని శ్రీరామచంద్రున కప్పనచేయుటయు, రాఘవేశ్వ
రుండు మహాసంతోషమున సీతా సహితుండై పురంబున కరుదెంచి
సకల భోగంబులు ననుభవించుటయు, నిత్యాది విషయంబు లభివర్ణితం

బులై యుండదు. ఇట్టి సకల ధర్మోపదేశంబును, సాహిత్య సమష్టిక ప్రబంధంబును, సద్గీతా నిధానంబును, పరమానంద కరంబును సంగీత లోక రమ్యతకీర్తి శోభితంబును నైన యీ పావన రామచరితంబును బ్రహ్మ యనుగ్రహంబు వడసి నారదోపదేశంబున మహర్షి శ్రేష్ఠుడైన వాల్మీకి కావ్యరూపంబున విరచించి శ్రీరామ పావన పారాయణము సౌలభ్యంబు గావించి జనులు కలికాలంబున పాపాంబుధి ననాయాసంబుగాఁ దరించు టకు మార్గంబుఁ గల్పించె. నట్టి శ్రీమద్రామాయణాంతర్గతంబైన సప్త కాండములందుఁ బూర్వోక్త రామపట్టాభిషేక పర్యంత చోదిత వృత్తాం తంబులుగాక సప్తమకాండంబైన యశ్వమేధయాగ చరిత్రంబును, సకల జనులకును, సుబోధకంబుగా నందులోఁగల సుభగ శైలిం బూని వచనంబు గా విరచించెద. నింక తత్కథారంభం బెట్లనిన ...



అశ్వమేధ కథాప్రారంభము.

దశరథ రాజ నందనాగ్రణియైన శ్రీరామచంద్రుండు రావణుని వధించి లంకారాజ్యంబునకు విభీషణుని పట్టాభిషిక్తుం జేసి సీతం దోడ్కొని విజయ చిహ్నంబులతోడ నానందంబున నయోధ్యానగరంబున కరుదెంచి సకల జనానందంబుగాన మహోత్సవంబులతో రాజ్యాభిషిక్తుండై న్యాయంబు దప్పక ప్రజాపాలనం బొనర్చుచున్న సమయంబున నొకనాఁడు, వంది మాగధులకై వారంబుల వలనను, మంగళతూర్య నినాదంబుల వలనను ప్రాతఃకాలంబున నిద్రమేల్కాంచి తత్కాలోచిత క్రియలు నిర్వర్తించి పరిశుద్ధ సరిజ్జలంబుల స్నానం బొనర్చి నవవస్త్రాంబరంబులు ధరించి, తిలకంబుదీర్చి ప్రాతరాహ్నిక కృత్యంబులు వాడుకచొప్పున జరిపి, తన్మయూరాంక మునిగణ భూసుర బృందంబులకు నమస్కరించి షోడశమహాదానంబులు గావించి యనుజ, బంధు, మిత్ర జనసహితుండై, మహనీయంబైన మిష్టాన్నంబు భుజించి పుష్పచందన తాంబూలాదుల సంతసంబరితుష్టి నొందించి, యనమూల్య రమణీయ ప్రశోభిత నానావిధ ప్రసిద్ధరత్న వినూత్న స్థగితాభరణంబులు ధరించి, భట, నట, గాయక, పాఠక, వైణిక, వారాంగిజన, ప్రముఖాదిజనంబులు గొలువ మహాడంబరం బెసంగ, ప్రవిమల తేజోవిరాజితుండై సభాభవనంబునకు విచ్చేసి, యనూన శృంగారకలిత మణిమయోన్నత సింహాసనాసీనుండగుటయు, భరత శత్రుఘ్ను లిరువంకల నిలిచి చామరంబులు వీవఁదొడంగిరి. లక్ష్మణుండు శ్వేతచ్ఛత్రంబుఁ బట్టియుండె హనుమంతుండు పదంబుల నొత్తుచుండె! మంత్రులును, సామంతులును, భూపతులును హితులును, పురోహితులును, దండనాయకులును, వీరభటులును, ధరామరులును, తపోధనులునుం జనుదెంచి యథావిధంబున సాష్టాంగమెరఁగి రాముని యనుమతి నుచితాసనంబులపై నుపవిష్టులై రఘుపుంగవుని సద్గుణ ధ్యానంబులు మిన్నుముట్టఁ గీర్తించుచుండిరి. తాను గూర్చుండిన పసిఁడి రాజసింహాసనంబు కెలన నున్నత పీఠంబు నధిష్ఠించి ధర్మార్థశాస్త్రంబుల నెఱింగి, తత్తత్కాలోచితంబులై యొప్పు దగిన కృత్యంబుల నెఱిఁగించుచుండెను. సర్వ జనామోదకరుండై ప్రజల కెట్టి సంకటంబులును గలుగనీయక తండ్రి బిడ్డలనుంబోలె మహాప్రేమంబుతో రక్షింపు దండుగ ద్రోహంబులకు వారిని పాలుపడ

నీచే జనులెచ్చుబడియుండాఱవపాలు పున్ను గొనుచును. నెల్లప్పుడు సాంపం దంబుగ పరిపాలింపను, దయాస్వభావయుక్తుండైన యీ జానకీపతిభువి యం దత్యంత భయభక్తి వినయ సిద్ధులతో సేవింపను జనులు కొని యాడుచుండిరి. అవ్వుడు మునిశ్రేష్ఠులు రామచంద్రుని నాశీర్వదించి “రామా! రఘుకుల దుగ్ధాంబుధి పూర్ణ శర్వరీ సోమా! భవత్ప్రతాప దావానలంబువలన కలుషంబులు మాడ్కి మిష్టములు పంబున సమంబులు చేసి, మాకిపు డేకీడును గలుగుటలేదు. నిర్భయులమై నిర్విఘ్నసమయంబున సూ తపోవ్రత నిష్ఠలను జరుపుకొనుచున్నారము. రాజ్యంబునం గల సర్వ జను లును, నెందును నే కొఱంతయు నెఱుంగనివారై, సంపన్నులై, పుత్ర పౌత్ర, ప్రపౌత్రులతో గూడి కామరతంపరగా వర్ధిల్లి యానందించుచు న్నారు. జారచోర బాధలుగాని, యకాల మరణంబులు గాని, శత్రువుల వలన సంకటంబులుగాని దారిద్ర్య క్లేశంబులుగాని యెవ్వరికిని లేవు. నెలకు మూడువానలు చక్కగా వర్షించుచుండుటం జేసి యన్ని విధంబులను సస్య సమృద్ధి గలిగి పుడమి సదా కన్నులపండువుగా గనుపట్టుచున్నది. సకల వృక్షంబులును ఋతు భేదంబు లేక యెల్లప్పుడును పరిపూర్ణ ఫలపుష్ప పరిశోభితంబులై యొప్పుచున్నవి. భూసురులు సదాచార సంపన్నులై భవత్క్షేమంబు కొఱకును లోకక్షేమంబు కొఱకును యజ్ఞయాగాది క్రతువులు నిర్విఘ్నంబుగా సాగించి దేవతలం దృప్తి నొందించుచున్నారు.

రఘుకుల నాయకా! నీ పరిపాలనంబున లోకకంటకులైన రాక్షసులవలనను దుర్మార్గులవలనను గలుగు బాధ లెవ్వియును నొందనివారై యందరును పరమానందంబుననున్నవారలని యెంతయుం బొగ్డి తెలంగుల దీవనలొసంగిరి. జానకీజాని వారి నాదరించి యథార్హ సత్కారంబులు దీయుపటుల తగిన యేర్పాటులను గావించి కార్యార్థులై వచ్చి కాచియున్న మహీపతుల వాంఛితంబుల కనుగుణ్యంబుగా సమాధానంబుం జెప్పి సంతుష్టాంతరంగులఁ జేసి కోరినవారల కిష్టార్థంబు లొసంగి యాచకుల మన్నించి, వ్యవహారంబులం జక్కగా విమర్శించి సకల కార్యంబులుం దగిన విధంబున నిర్వర్తించి దేవేంద్ర విభవంబుతో నా కోసలంబు పాలించి సూర్యాస్తమానంబు గానున్న సమయంబున నిల్లడనుండి వారికి నివాసంబుల కనిచి సహోదర సహితుండై నగరుప్రవేశించి యట పరిచారికలచే సిద్ధముచేయఁబడియున్న పరిమళోదకంబుల స్నానంబు చేసి

ధౌతవస్త్రంబులు ధరించి సాయంకాలార్హంబైన నిత్యకృత్యంబులం గ్రమం బునఁదీర్చి యంతట సరస పదార్థంబైన యన్నంబు భుజించి కాంగీలు దారి వెంట సుఖతల్పంబు నలంకరించె. నాఁటిరేయిని వాఁడునుఁ జెప్పిన గస్తీవాండ్రు కోటచుట్టును దిరిగిచూచి పిమ్మట పురంబుఁజొచ్చి వీధి వీధికిం బోయి ప్రతిగృహంబునుం బరిశీలించి విశేషము లరయుచు వచ్చు చుండిరి.

పట్టణజనులు నిద్రాదేవికి వశులై సుఖనిద్రం జెందియుండిరి. ఎటు చూచినను నిశ్శబ్దంబుగాయుండెను. నగరరక్షకులు మేల్కొనియున్న యా సమయంబున, నెచ్చట నేమి జరుగునో యెఱుంగుటకై యొంటిమై నను విడువక వీధివీధికిని బోయి యటనట నిలిచి యేదియును ధ్వనివిన బడిన నెడల దానినాలకించుచు వచ్చుచున్నసమయంబున నొక సందువీధి యందు నిశీథకాలంబున నొక చాకలివానియింట మాటలాడుచుండిన సందడివిని యచ్చటికరిగి వాకిట నొకమూలదాగి రక్షకభటులా యింటి లోనివారు మాటలాడుకొనుటను మిక్కిలి శ్రద్ధతో వినుచుండిరి. తత్పూ ర్వమా యింటి చాకలివాఁడు భార్యతో కలహించి దానిని నిక్కుటముగా కొట్టినందువలన నది వానిపై నలిగి యింటనుండి వెడలిపోయి యట కించుక దూరంబుననుండు తన తలిదండ్రులవారగు వాకిటియొకరి యింటికిఁబోయి యచ్చటనే యుండెను. రెండు మూడు దినములైనను రాక యది యచ్చ టనే యుండుటను, దాని యత్తయైన చాకలిదానిని, దాని తల్లిదండ్రులైన వాకిటియొకరి తెలియక బొరుగింటికి నరిగియున్న దానిం దీసుకొనిపోయిరి. ఆ త్రైయామికమున చాకలి కోడలింగని, "ఔరా! కోడలా! ఇట్టుల నుండ్రై నఁగిలదా? మగఁడు కోపమునొందిన యొకవేళ నొక దెబ్బకొట్టినాఁడు, అంతన? నలుగురును నవ్వునటుల నివిధంగి గుల్లునిడిచివచ్చి పొరుగింటి లోనుండుట, మంచికార్యముగునా? మనపరివారలేమని యందురు? ఇంత కన్నను, నవమానకరమైన పని మఱియున్నదా? సిగ్గుచేటుగాని, ఇట్లు సాహసించి యెవ్వరును చేయరు. నీబుద్ధి కెటుల దోఁచినను తోఁచునుగాని యీరీతి మాకెంతయు నవమానముగాయున్నది. కాపురము చేయుచున్న మగనాలిటుల ప్రవర్తించుట న్యాయముకాదు. చాలుచాలు నీవుచేసిన మహత్కార్యమింకఁ జాలును గాని ఇంకనైన లేచి యింటికిరమ్ము పోవు దము. నీవిచ్చటనుండుట బాగుగాదు. రా! రమ్ము! నీపరివారలెట్లుఖుద్ధు

ముచ్చటగా సంభాషణము జేయుచుండెదరా? చూడుము. నీవంతె మగం డేమైన నా మాటవినదు యెదురు కొట్టగనే యెవతె పొరుగింటికిబోయి కూర్చుండుటకు తెగించినది? పోదుమురా" అన్నని సీతులు బోధించి పిలిచెను.

కోడలామాటలువిని యీసడింపున్న ముఖకవళికలతో "ఔను అమ్మా! అత్తా! మీరు అన్నిమాటలుం జెప్పెదరు. ఆక్రూరుడు నామ గడు కనుక ఇవాళ పంటివాడు. దయాదాక్షిణ్యము లెఱుంగడు. అందుచే నేను దెబ్బలుపడవలెను. లోకములో భార్యలపై కోపము నొందువారు, కొట్టువారు నుందురుగాని, నామగనివంటి వాఁడొ క్కఁడు నుండఁడు. అయ్యో! యెవతె యైనను దెబ్బలుపడి బ్రతుకఁ గలదు? ఒక వేళ కొట్టినను దానికి మితియుండవలదా? ఆలాగునను కొట్టుట. ఇంత మహాగ్రహమేమి? అట్టి లక్షణములున్న జంతువుకు తప్పు ఏమి చేసితిని? అట్టివాని యొక్క? భార్యను పట్టుకొని కాపురము చేయువారు రీతిని కొట్టెడువారు? ఇటువంటి! ఆదెబ్బలను సహించియుండు టకు నేరమున్నదా? మీరందఱును నీతులు చెప్పెడివారేకాని యీదెబ్బ లబాధ నెఱుంగుదురా? మీకేమి తెలియును? ఆభగవంతునికే యెరుక. అట్టివానితో నన్ను కాపురము చేయుమనెదరా? ఏవేళ కత్తి బుద్ధికలుగునో యేమిచేయునో యని భయముకలుగుచున్నది. నేను సిగ్గువిడిచిన దానను గాను. మనసులో స్థిరము చేసికొని యిల్లువిడిచి వచ్చినదానను గాను. ఆ బాధకు ఆదెబ్బలకు సహింపజాలక ప్రాణభీతిచేత వచ్చి యిచట నిలువఁదలఁచు కొంటిని. మఱియొకటే దురుద్దేశము లేదు. ఇప్పటికి నను కొట్టు యిట్టి బాధలు నొందించిన యతఁడు వచ్చి పిలిచెనా? వంటితో క్రౌర్యముతో పోయిన పాపమునకు ... బుద్ధితో నుండెడువాని యొద్దకు ఇల్లువిడిచి యలిగి వచ్చిన దానను మరల నేనుగా నెట్లు పోయి నన్ను మన్నించుమనా? చుల కనగాదా? చీ! యిట్టుల చేసినదాని బ్రతుకు కేమి బ్రతుకు? నేనురాఁజాల. ఏమైనను సరేగాక, భార్య కావలయునని యున్నచో యతఁడే వచ్చును గాక. నామగఁడువచ్చి పిలిచిన నేనప్పుడు యింటికివచ్చుటకు నాకు సమ్మతము గాదు. మీమాటలు తిరస్కరించితి నని నాపై కోపమును పొంద కుఁడు. పాతివ్రత్యమును బాగుగా యోచింపుఁడు. నాకుం గలుగబోయెడి సంకటముల నెఱింగియే నేనిట్లు చెప్పుచున్నాను నా పసితనపు ... యింక

నేమియు దౌర్జన్యముం జేయునని నాబుద్ధికి దృఢముగ దోచునట్లు చెప్పి బాసచేసిన మొదల నేనిచ్చుట కభ్యంతరములేదు. మీరెన్ని వన్నెంతగా బతిమాలినను, న్యాయము లెన్ని చెప్పినను లాభములేదు భార్యకలవాడను చనుదెంచి పిలుచుకొనిపోవునంతవరకు నే నిచటనే యుండెదర" అని ఖండితముగా చెప్పెను. ఆముదుసలి చాకలి తనకోడలు చెప్పినమాటలు విని కూతురినిజూచి "అమ్మా? వింటివిగదా! నీ వదిన చెప్పిన మాటలు ఆలోచింపగా, యది చెప్పుటయు న్యాయముగానే తోచుచున్నది. నీయన్న యపరాధోస్మి. ఒకవేళ కోపమువచ్చిననే మంచి చెడుగు లెంచక యటుల కొట్టవచ్చునా? అంత నిర్దయుడుగా భార్యయైనంత మాత్రమున నాడుదానిం గొట్టుట తప్పుగాదా? ఎట్లో కొట్టినను కొమ్ము. ఇది భయపడి యిలువిడిచి పరుగెత్తి వచ్చినదిగదా! అప్పుడుగాకున్న నిప్పుడైనను వచ్చి సమాధానముగా మాటలాడి యింటికి తోడ్కొని రాడయ్యె. ఛీ! ఛీ! నలుగురు చుట్టాలలో నెంత వెలితియైన పనియయ్యెను! ఇది వాడాలోచించెనా? లేదు. తానుపట్టిన కోడికి మూడేకాళ్ళనియే వాని తలంపు. సంసారముచేయువాని కింతటి పట్టుదలయుండ కూడదు. వాని యిష్టమువచ్చినట్లు చేసికొనగాక నావంతనైన నంతవరకుం జెప్పితి. ఇంక యిది రాబోవునదని మాటలేదు. వృథాగా యీ ప్రసంగముతో కాలముగడుపనేల? రా! యింటికిబోవుద" మని చెప్పుచు కుమార్తెం దోడ్కొని తన గృహంబున కరిగెను. ఆనాడు సంజవేళ వరకునుం దన పనులయందు నిమగ్నుడై యుండి యాముసలిదాని కుమారుడును సాయంకాలమునకు గృహంబునకువచ్చి స్నానముంజేసి భోజనమొనరించి చల్లగాలికై వాకిటియరుగుపై చాపంబఱచుకొని కూర్చుండియుండెను. అప్పుడు వాని తల్లియైన ముసలిదియు భుజించి వాకిటికరుదెంచి శయనించియున్న తన కొడుకుంగని మాటలాడుటకు ప్రారంభించి "ఏమిరా! ఒరే! నీవు నీభార్యమాటనుగూర్చి యేమి తలంచియున్నావు? దానిని దయదాక్షిణ్యములు లేక యూరక చెడగొట్టితివి. మగడుగదా! ఏమో తొందరపడి కోపముతో కొట్టినాడని యోర్చుకొనక నీ పెండ్లాము యిల్లువిడిచి పోయి పొరుగింటం గూర్చుండియున్నది. మూడు దినములైనను నీవుదానిని గురించి స్మరించక నేయున్నావు. ఈపట్టెందుగలదు! పదుగురును నరికాదు, మీయాలుమగళ్ళ నడవడింగని నవ్వుచున్నారు. యిది మంచి

పద్ధతిగాదు. ఒకవేళ యేమఱుకగుటచే మంచి చెడుగు తెలియంగాలక వేగి రపడి యొకదాని పోయినప్పుడు నీవు వెంటనేపోయి దాని నింటికిఁ దీసుకొని రావలయుట కేవల మావశ్యకము. ఇట్లే యుండినయెడ తప్పు నీ మీఁదికి వచ్చును, అందుచేత నిన్నే నిందింపరు. దుష్టురాలని చెప్పుదురు కాని దాని నెవ్వరు నిందింపరు. ఆ దూషణకు నీ వేల పాలుపడవలయును? మీరు భార్యాభర్తలు సమరసముగా గలిసియుండి కాపురము చేయుచుండిన నాకు సంతోషముగా నుండును గాని యుక్తిఫలమున చూచి వారు నవ్విపోవు నట్లు చేయుట కావున మేలు కాదు కదా? ఇప్పటికైనను బుద్ధి తెచ్చుకొని పోయి దాని నింటికి పిలుచుకొని తప్పు సైరించి దాని నూరక కొట్టఁ బోకు ము. ఒకవేళ నేదైన దప్పు చేసినచో సమయానుకూలముగా నద లించి బెదరించి యాచెడు పద్ధతులు మానునట్లు చేయవలయునే గాని సత్తువ కలదని యెట్టెట్లో కొట్టుట తగదు. పిలుచుకొనివచ్చి యింకనయి నను దానిని మనస్సునకు తెచ్చుకొని నలుగురిలో గౌరవముగా కాపురము జేయుము. ఇట్లు చెప్పుట నీబుద్ధికి తృప్తిగా నున్నదేమో గాని నాకు సమ్మత ముగా నుండలేదు. మిక్కిలి కష్టముగా తోఁచుచున్నది. పెద్దవారము, నీక్షేమమును కోరువారము గావున కొంచెమైన చెప్పవలసిన మాటలను మనసు నిలువుకొనఁజాలక చెప్పితిని. నీవు చిన్నవాఁడవు కావు. పెరుగు రిలో తిరుగుచుండెడు వాఁడవు. ఇట్టి పద్ధతి మంచిదియో చెడుగో బాగుగా నీలో నాలోచించి యుక్తమైన భంగి వర్తింపుము. ఇది బాగుగా నుండు రీతిగా" యని బహువిధంబుల బ్రబోధించెను. దాని కొడుకు తెలిసి కూర్చుండి తల్లి విజ్ఞాపించి "ఓయమ్మా! నీకు వయసుచెల్లినది. పెద్దదాన వైతివి. ఎంతకాలమో కాపురముఁజేసి మంచిచెడుగు లెన్నియో చూచి యు ననుభవించితివి. అందువలననే యిట్లంటివి. ఇప్పటి నీ మాటలు వినగా, వార్ధక్యమువలన నీబుద్ధి మారిపోయినట్లు తోఁచుచున్నది, లేని యెడల నిట్లు పలుకవు. ఆ గర్వ్వాదురాలు నన్నుదిరించి కొంతదినములు మగఁడనని సహజాభిమానము నుంపక తన యింటికివచ్చినట్లు మాటలా డెను. నీవును నిను మించిన దానవే కదా! చాలుమిట్లని నొచ్చుకొని నేను యుంటిని. పిమ్మట నాకు కోపము రాగా తలకెక్కి కోపముతో నొక దెబ్బగొట్టినాఁడను. అంతమాత్ర మగుటను దానిని శిక్షించుటకు నాకు హక్కు లేనివాఁడనా? ఔను! నిజము! తప్పు చేసినందుకు కొట్టితిని. దీనికా?

అది యిల్లువిడిచి బయటపోవచ్చునా? అదిచేసిన పని మంచిదగునా? నాయందు గౌరవము లేక పోవుట వలననే గదా! అది యిట్టులు చేసినది. అంతటి చపలత్వమును ధైర్యమును దానికి కలిగియుండగా యెవరి వలు గురి యేమి వాని వల నడకువ కలిగి కాపురము చేయునా? ఇక నది నాకు పనికిరాదు. ఏనిమిషమైన నన్ను బాయుట నెవరి మాటలకు ప్రారంభించి నంతట యెవ్వడిపై యింక కుదిరికగా సంసారము చేయునా? చేయదు. అమ్మ ఇల్లనుమీ! దాని స్వభావము యింకను నీవు తెలిసికొన్న దానవు కావు. అది కడుచెడ్డది నా కాపురమునకు భంగకరము నెడి తలంపుతో నాక్షేమ మునకై నీవింతాలు సంకటపడుచున్నావు గాని దానిని పెట్టుకొని కాపురముచే యుట కింక నావలన కానేరదు. దాని నడవడి నెఱింగినవా రెవ్వరును యీవిషయమున నన్ను నిందింపఁబోరు. తెలియఁగనివా రేమనినను నని దనుగాక నేను తెల్విచేయు వాఁడను గాను. మూఁడు దినములనాఁడు యిల్లువిడిచి పోయినదానిని నేను పోయి తగుదని యింటికి మెల్లగ పిలుచు కొనివత్తునా? ఈపుర మేలుచున్న రాముఁడు తన భార్యయైన సీతను రావణాసురుఁడు కొనిపోయి పదిమాసములు తనయొద్ద బెట్టుకొనియున్న దానిని యారావణునిఁజంపి వెంటఁబెట్టుకొనివచ్చి లజ్జమాలి మగుడి యింటికి తగుదానని యామెను పరిగ్రహించి యింటఁ జేర్చుకొని పట్టాభిషిక్తుడై రాజ్యమేలుచున్నాఁడు. ప్రభుండగుటచే నతని నెవ్వరును నడుగుటకు సాహసింపఁజాలకున్నారు. ఛీ! అదియేమి గొప్పతనము? ఏమి న్యాయము? నేనును నటువంటివాఁడనని తలంచితివి కాఁబోలు. అటువంటి హీనమైన బ్రతుకు బ్రతుకువాఁడఁగాను సుమీ! నా కులమువారిలో నగుబాటు గలుగఁ బ్రవర్తించుట హీనతకాదా? దినత్రయము యిల్లువిడిచి యితర స్థలమున నున్నదానిని నేను మరల చేపట్టనొల్లను. ఇంక నది నాభార్య కాదు నేను దాని భర్తను కాను. దాని యిష్టమువచ్చులాగున నదియుం డునుగాక, ఈవిషయమును గురించి నీవేమియుం జెప్పవలదు, దీని యెట్లో వలదు. ఇంక భార్య దొరకకపోవునా చూతము. ఒకవేళ సిగ్గువిడిచిపోయి బతిమాలి దానిని పిలుచుకొనివచ్చి నేను వెంటబెట్టుకొనివచ్చినచో కులము వారలేమందురు? నవ్వరటందురా? అమ్మా! ఊరకుండుము పోయినదాని నట్లే పోవనిమ్ము. అది బంగారుకత్తిగాదు దీనికై యింతదూరము చెప్ప వలసినదిలేదు. నట్టిగా చెప్పినను ఇంతే నా నిశ్చయము" అని చెప్పి

మిన్నక పరుండెను. [illegible] రామాయణమును [illegible] మూలానుటను [illegible] చక తొందరో "ఓరీ! ఎటులో జరుగునో తెలియదు [illegible]గాక. చెప్పవలసి నంత చెప్పితి" నని తలంచి గొణుగుకొనుచు యుండెను. [illegible] పుర రక్షక భటులు వెలుపల నొకచోట వారికి కనుపడనిచోట దాఁగియుండిన వారు ఆసంభాషణము నంతయును శ్రద్ధగా విని యచ్చటనుండి కదలి [illegible] వచ్చి యొండొరులు తమలో "ఔరా! వింటిరిగదా! చాకలివాని ప్రసంగము. జగద్విఖ్యాత సుచరిత్రుండై నట్టియు, సుగుణ చరిత్రాశాలి యైనట్టియు, రామచంద్రుని, సీతా మహాదేవిని, [illegible] నిందించెను గదా! ఎంత చులకనైన [illegible] తనవద్దను పదినెలలుంచుకొని యుండెనట, అటువంటి సీతను రావణునివద్దనుండి రామచంద్రుఁడు పరిగ్రహించెనట [illegible] వంటివాఁడు కాఁడట, [illegible] యుత్తముఁడట, [illegible] గ్రహించినవాఁడట. [illegible] ఈ సీతాదేవి [illegible] ? [illegible] మాటలు [illegible] ? [illegible] డ ? [illegible] ఎక్కడి [illegible] ? [illegible] వినదగునా ? [illegible] చెప్పి [illegible]. [illegible] మాటలు [illegible], [illegible] యుక్తము [illegible] వినిన [illegible] వల్లభునకు [illegible]. [illegible] అని [illegible] పలికి [illegible] తెలుపుటకై [illegible] పోయిరి.



లొకరి ముఖము నొకరుచూచుచు మిన్నకున్న చూచి రఘువీరుఁడు తనలో ఏదియో విశేషముగలిగి యుండవలయునని గ్రహించి వార లతో "వాలారులారా! ఏమోయొక విశేషము గలిగియున్నట్లు తోఁచు చున్నది. భయమువిడిచి చెప్పుఁడి. యది యెంతటి గొప్ప విషయమైనను న్నను మిమ్ముల నేను నారోపింపుట లేదని దృఢముగా వాగ్దానము చేయుచున్నాను. ఎట్టిదైన విషయమును చెప్పుటకు సంకోచమేమిటికి? అనుమానము చేయక మీకు తెలిసిన వృత్తాంత మేదియో మీ వాక్యములవలన గాని మెయ్యదియో త్వరితముగా తెలియచేయుఁడు" అని యడిగెను. వారు తమలో "ఇంక చెప్పక తీరదు" అని నిశ్చయించిరి. వారిలో నొకఁడు ముందువచ్చి నిలిచి చేతులు జోడించుకొని యిట్లు చెప్ప నారంభించెను.

ఓ మహాప్రభో! రామచంద్రా! నేను చెప్పెడిమాటలవలన దేవేరి తప్పులు గలిగి యున్నట్లు తోఁచినచో క్షమింపవలయునని వేడుచున్నాను. కడచిన రాత్రి మేము వినిన యొక యద్భుత విషయమును విన్నవించెద. ఆవిషయము వలననే మేము వ్యసనాక్రాంతుల మగుట తటస్థించినది. అదియేమనగా:—

మేము రాత్రియం దెప్పటియట్ల పురంబు చుట్టును, పట్టణమున నంతటను జాగరూకతతో గస్తు తిరుగుచు నెచ్చట నేమి విశేషములు జరుగునోయని శ్రద్ధగా విలోకించుచుంటిమి. నగరంబునందలి యున్ని వీధులుం దిరిగి తిమి. ఏవి యేమియు విశేషము మాకు కనుపడదయ్యెను. కడకు గజ కులు నివసించు చిన్న వీధికి పోయినారము. అచ్చట నొక చాకలివాని యింటి నేమో సందడి గలిగినట్లు వినబడినందున, దాని నెఱుంగుటకై సమీపంబున కరుగుటయు నాసంబడి యా యింటిలోనివారలు మాట లాడుకొనుట లన గలిగినదని తెలియవచ్చెను. వారేమి మాటలాడు చున్నారో తెలిసికొనవలయు నని మేము దాపున మరుగైన ప్రదేశము నందు నిలిచి చెవియిచ్చి వినుచుంటిమి. చాకలివాఁడు వాకిట చాపపై పరుండియుండెను. ముసలిదైన వానితల్లి యచటికివచ్చి "నాయనా మూఁడు దినములనాఁడు నీతో వివాదమును పెట్టుకొని తగవులాడి యలిగి పొరుగింటనుండెడి నీ భార్యను సమాధానమైన మాటలవలన నలుక దీర్చి యింటికి బిలుచుకొని రాక యుండుట కేవలమక్రమము. నలుగురిలో నిట్లుండుట మిక్కిలి వెలితిసుమా! రేపటి దినమునపోయి దానిని

పిలుచుకొనిరా:" యని బహువిధంబులఁ బ్రబోధించెను. ముసలిదాని
మాటలువిన్న యా యింటి చాకలివాఁడు మూఁడునాళ్ళకు మున్ను తన
భార్యతో జగడములాడెననియు, వాని భార్య యలిగి యిల్లువిడిచిపోయి
పుట్టినింటికిఁ బోయియున్నదనియు, దానిని బతిమాలి పిలుచుకొని రాక వాఁడు
తత్తఱపడుచు నెవరికిఁ జెప్పుకొనక యున్నాఁడనియు, మేము గ్రహించినారము.
అప్పుడు వాని తల్లి చెప్పినమాటలను విని యాచాకలివాఁడు మహాకోపముతో
తటాలున లేచి కూర్చుండి "ఓయమ్మా! వెఱ్ఱిదానా! నీవు మనుష్యుల
స్వభావము నెఱుంగఁజాలవు అదిగాక కొడుకు కోడలిపై ప్రేమ యుండుటను
నీకు నిజమనుకున్నట్లున్నది నేనుపోయి బతిమాలి దాని నింటికిఁ బిలుచు
కొని రాగలనని తలఁచియుండెదవు కాఁబోలు. ఆ తలంపు విడువుము.
అది యింక నా భార్యకాదని యెంచుము. నాయందుగల వాత్సల్యము
పెంపున నాక్షేమముకొఱకై నీతిమాటలు చెప్పుచున్నావని యెఱుఁగు
దును గాని యేమైన నీమాటలకు నాకించుక నమ్మకములేదు. నేనొల్ల
నేనొల్లను. ఎన్నితిప్పలాడినను యింటనుండి యాఁడుదయినగాని కడప
దాఁటి వెలుపలఁ బోవదగునా? అట్లు పోయిన దానిని మరల స్వీక
రించుటెట్లు? నీవే చెప్పుము? ఛీ! అదియు నొక బ్రతుకగునా? ఇల్లువిడిచి
మూఁడు దినములు పోయెను వెలుపటి కరిగిన దానిని తిరుగనింటి కొకవేళ నేను
సిగ్గులేక తోడ్కొనివచ్చి యింటఁబెట్టుకొన్న యెడల కులమువారలు నను
గురుతేమని పలుకుదురు? ఆ యవమానమును పాలుపడుట నాబుద్ధికి
తృప్తికరము కాదు. అట్టి యనర్థకార్యము నేను చేయనొల్లను.
పోయినదానిఁ బోనిమ్ము దాని యిచ్చవచ్చిన చోటికిఁ బోవునుగాక. దానిని
గూర్చిన ప్రస్తావనయే యింక మీఁదట నీవు చేయకుము. నేను వివేక
హీనుఁడ ననియు, నా కులమునకెల్ల హీనమైనపనియుఁ దలంచితివి కాఁ
బోలు. చాలుఁజాలు నీమాటలింతటితో కట్టిపెట్టుము. ఈ పురము నేలు
రామచంద్రుఁడు తన భార్యను రావణుండు కొనిపోయి పది నెలలు తన
యింటనుంచుకొని యుండగా కోతి గుంపులను గూర్చుకొనిపోయి లంక
ముట్టడించి రావణుని పుత్రమిత్ర మంత్రి బాంధవ పరివార సహితముగా
జంపి వాని యధీనమందుండిన సీతను మరల తానుగ్రహించి తోడ్కొని
వచ్చి యామెను వెంటబెట్టుకొని పట్టాభిషిక్తుఁడై లజ్జమాలి తగుదునని
రాజ్యపాలనము చేయుచున్నాఁడు. అంతటెంత గొప్పవాఁడై యున్నను,

చేసిన కార్యము మంచిది కాదనుట సందియము నెఱింగియే యున్నారు. రాజ్యాధిపతి యగుటచేత యెదురుగుట కెవ్వారును సాహసింపఁజాలకున్నారు కాని లోపల వలని వైసిమాన్పియుండుదురు. నేను చాకలివాఁడ నైనను, నటువంటిజేయనొల్లను. అట్టియును పౌరుషశౌర్యములు గలవాఁడనా! ఎప్పుడు నాభార్య యిలువిడిచి పోయినదియో యప్పుడే దానికిని నాకును సంబంధము వీడిపోయినది. ఇంక స్త్రీ చపలకు నిలయము నామనంబు సమ్మతింపదు. ఈప్రసంగము వింతలతో చాలించి పోయి మిన్నకుండుఁడు" యని తన యభిప్రాయమును దృఢముగాఁ జెప్పి కేయునిలచెను. వాఁడు పలికిన దురుక్తులు విన్నంతట మాకు మిక్కిలి యాగ్రహము కలిగెను. అప్పుడే వానిని ఖండ తుండెములుగా దెగనఱకుటయో లేక కట్టిపట్టి తెచ్చి మీసమ్ముఖంబునం బెట్టుటయో, యేదో యొకటి చేయవలయునని తలంచితిమి, కాని అటుల నేదేనియుం జేసినచో మీకేలాగు కోపము కలుగునో, ఏమగునో యనెడి సందేహమును చెందినవారమై, ముందుగా మీకీ వృత్తాంతము నెఱింగించి యాజ్ఞానుసారముగా నెటులైనను జేయుట యుక్తమని నిశ్చయము గావించుకొని భయద్భక్త్యార్ద్రముగా వచ్చుచుంటిమి. దైవవశమున నిచటనే మిమ్ము సందర్శించినారము ఆచాకలివాఁడు చెప్పిన మాటలు మీతో పలుకుటకు సాహసింపలేకను, చెప్పకుండిన రాజద్రోహము చేసినట్లగుననెడి భయము పొడముటచేతను, ఎట్లును దోఁచకున్న యంతరంబున కర్తవ్యంబు నిశ్చయింపలేక చింతాక్రాంతులమైతిమి. తుదకు మీయాజ్ఞ ప్రకారము జరిగిన విషయమును విన్నవించినారము. దేవా! ఈకారణమువలన మేము దైన్యమును చెందితిమి గాని పగవారివలన మా కెట్టి కీడునుం బొసంగ లేదు. పరమధర్మస్వరూపులరైన మీపరిపాలితులమగు మాకు నొకకీడుగానియు నేల కలుగును! అటువంటి భయము మాకేగాని, మఱి భవద్రాజ్యమునం దెవ్వరికిగాని కలుగనే కలుగదు. ఇంక దేవరయాజ్ఞను వర్తింపనై మెలంగఁగలవారము" యని విన్నవించిరి. రఘుకులవల్లభుండు తలవరులు చెప్పిన యావృత్తాంతమును విని తెల్లఁబోయి, ముఖంబున వెడఁగపుదోఁచుగా వారలంగని "తలవరులారా! చాకలివానియందు దోషములేదు, వాఁడు జరిగిన విషయమునే చెప్పెను. అటువంటి వానిపై పలుగుటకాని వానిని దండించుటకాని కేవల మక్రమము. వానిని మీరేమియుం జేయకవిడిచి వచ్చిన

దుష్కృతమును మున్నొక్కటి మెచ్చెదను. మీరింక తానిజోలికి గూర్చి యేమియుం గలవరపడక పోయి మీరు నిరంతరము ప్రవృత్తశీల ప్రవ ర్తింపుచుండుఁ" డని యా సజ్జనసంగి పవిది నరుఁజొ క్కెను.

తలారు లాశ్చర్యాక్రాంతమతులై చెప్పినది కౌతుకముగా [illegible] ధనాదనుని న్యాయమును బోధించినట్లు [illegible] తత [illegible] గనుకుఁడు చెప్పిన ధర్మ యుక్తమైన మాటలును, తానొనరించిన కార్యములును, [illegible] కలుగు లోకహితముల దలంచి [illegible] కొనియాడుట నారంభించిరి. ఎట్టిదు ర [illegible] న్యాయముగా [illegible] [illegible] వృథ ముగా [illegible] [illegible] స భవి [illegible] యుతర [illegible] తొలంగి [illegible] [illegible] [illegible] లాడుకొను [illegible] [illegible] గూర్చి [illegible] బెట్టని యా [illegible] వ [illegible] ఏ [illegible] [illegible] పిన [illegible] మ్మగింపకుండెను. ఇట్టి [illegible] స్థితి [illegible] స్థితియుఁ గాంచియు [illegible] క్రాంతము [illegible] చెప్పిన [illegible] [illegible] తెలాగవ్రాన. తలా రులు చెప్పిన [illegible] సత్యా [illegible] బాగుగా [illegible] కాని మాటిదో వెరవను [illegible] [illegible] కపుట్టి [illegible] నిత్యకృత్యములను [illegible] [illegible] దా [illegible] దీర్చి యుక్త [illegible] [illegible] [illegible] బులైన వస్త్రంబులును, కిరీట కుండల [illegible] [illegible] కేయూరాది [illegible] బులైన [illegible] [illegible] [illegible] విభూషణంబులును [illegible] [illegible] సౌమ్య [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] నుండి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] పాఠక [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వాదంబులును, [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] భద్రగజంబుపై [illegible] హించి [illegible] [illegible] [illegible] [illegible] సభాభవనంబున [illegible] [illegible] దిగ్గి [illegible] [illegible] చేయూత [illegible] మెల్లమెల్లగా [illegible] నవరత్నఖచిత దేదీప్యమాన ప్రభాభాసితంబై యొప్పు సింహాసనంబుపై నాసీనుండై కొలువుదీరి [illegible] [illegible] హస్త [illegible] నెల్లను నుచితాసనంబు

లపై వారివారి మర్యాదల చొప్పున తగిన స్థానంబులయందు గూర్చుండిరి. అవుడు వందిమాగధుల కైవారములును మునుల దీవనలును, రాజుల పొగడలును మిన్నుముట్టుచుండగా రాఘవేశ్వరుండు న్యాయవిమర్శన గావించి దుష్టుల శిక్షించియు, శిష్టులను మన్నించియు, సాధువుల మర్యాదగావించియు, దీనుల కరుణ నవలోకించియు, శరణార్థుల నాదరించియు, మిత్రుల హితోక్తులం దవిపియు, ఋషిపుంగవుల వాంఛితంబులు దీర్చియు, ధర్మప్రవర్తనులయెడ ప్రీతింబ్రకాశించియు, నిట్లు రాజనీతి దేటపడ రాజ్యకార్యంబులఁ గొంతతడవు గడపి, కొంతతడవు నర్తకీనృత్యంబులఁగడపి, కొంతతడవు, పూర్వుల చారిత్రంబులనుగూర్చి ప్రసంగించుట జరిపినయంతట నాఁటికి కొలువు చాలించి సభ్యులను వారివారి గృహంబులకును విడిదిపట్టులకును బోవనానతి యొసంగి, వాద్యోక్తవిభవంబుతోడ వెడలి చని సువర్ణమణి సంఘటితంబును, మహాద్భుతంబుగ పరిశోభితంబును నైన నిజధామంబుఁ జేరెను.

అంతట సంధ్యాకాల కృత్యంబులు క్రమంబుగా నిర్వర్తించి తమ్ములతోడను బంధుమిత్ర జనంబులతోడనుఁ గూడి భోజనంబుఁ జేసి యుండఁ జందన కుసుమ తాంబూలాదుల సంతుష్టులం గావించి, వారివారి పట్టులకనిచి తానును నంతఃపురంబునకరిగి సీతామహాదేవితో సరససల్లాపంబులు జరుపుచు కొంతతడవు కాలము సుఖంబుగా గడపి, యామె కూరుకుఁ జెందినంతట తత్పూర్వమే సిద్ధము చేయించి యుంచిన మారువేషంపు టుడుపులు ధరించి మెల్లగా నగరు వెనుకవైపున దిడ్డివాకిలి నుండి వెలువడి తలవరులు చెప్పిన గూఢచారుల చొప్పునం జని యా చాకలివాండ్రుండు వాడకుఁ బ్రవేశించెను.

ఆనాఁటి రాత్రి యచట మగనిచే విడువఁబడిన చాకిత తల్లిదండ్రులు మఱి పరుగురు బంధువులం గూర్చుకొని యల్లుని యింటికి వచ్చి వానితో "అమ్మాయి యొకవేళ వివేకము చాలక యింటనుండి పోయి పొరుగింటనుండెను ననెడి తప్పు గొప్ప నేరముకాదు [illegible] చేయుచున్న కాపురము నిటుల చెడగొట్టుకొనుట మంచి కార్యముగాని యెవ్వరుఁ జెప్పఁజాలరు. బుద్ధిహీనత నది యట్లు చేసినను "పోటికుండ యైనను నోరుఁగట్టుకొని కడుపవలయు" నని లోకము చెప్పును. నీకంటె నీభార్య చెడ్డదియైయుండిన మొదల జాగ్రత్తసేనియు, సనుసూల్ల

పతినిఁ జేసికొని సంసారము జరుపవలసిన బాధ్యతగలవాఁడవు నీవు కాని యువతి కాదు.

ఈ ప్రకారము నిరాకరించి భార్యను పొందకింటఁబెట్టి నీవు విధురుఁడుగా నుండుట కేవలమూర్ఖతయే. అదిగాక యెన్ని తప్పులుగలిగియుండినను పతి యొకసారి మన్నించి పరిగ్రహించుట మంచిదిగాని, పలుకుబడి లోని నకారణముగా పరిత్యజించుట పాడిగాదు. మా మాటలయందు గౌరవముంచి న్యాయాన్యాయంబులు విమర్శించుట మాని నీభార్యను నీవు స్వీకరింపుము. కోపము విడచుకొనుము. భార్యాభర్తలకుం గలుగు తగవులాటలు స్థిరములుగావు. విరోధము సాధింపఁ దగియుండునవి కావు. ఈయొప్పు నేరంబునకు నీవింత పట్టుదల వహించియుండరాదు సుమా! తోడ్కొని రమ్మని యనేక విధంబుల నీకుబుద్ధిచెప్పి ప్రార్థించిరి. తాము తోడ్కొనివచ్చిన తమ కుటుంబవారిచే చాల దూరము చెప్పించిరి అయిననేమి? ప్రయోజనము లేక పోయినది. ఆ గౌరవవారి మాటల నాదరించినవాఁడు కాఁడు. వారి పలుకు లక్ష్యపెట్టని తల యూఁచి దీర్ఘనిశ్వాస పురస్సరంబుగా వెంకటప్పయ్యపంతులు "అరే! ఇంతవరకు మీరు చెప్పదగిన వరకును జెప్పితిరి వినుచుంటిని. ఇంక నేను చెప్పెడి దొక్కటి రెండు మాటలు వినుండు నేను సులభుఁడను కాను. పరువు మునుగ నెంచను. నేనొక లక్ష హీనుఁడనై యుండెడివాఁడను. తాత తండ్రుల నాటనుండి కుల నావంశమునకు దినదినాభివృద్ధియును గౌరవముగా నే జరుపుచున్నాను. నేనును నేఁటివరకును నిష్కళంక ప్రవేలుపడిచి రొమ్ము తట్టి నాయొక్క కులదూషకురాలుగా కారణము గలుగని చందమున నడచుకొనుచుంటిని. ఇప్పటికి నాభార్యయైన నిర్భాగ్యురాలు మాల పల్లెనుండి బూతులు గతిచెడ్డదైనది. కాకయుండ్లైన నేనొకవేళ కోడలిని పెట్టుకొని దొంగమాట లాడుచుండ దగుగాక లేనివారు కాదా? ఇంతియేగాక పేరు పడిన గౌరవంబులు కొల్లగొట్టి దిగుడుబావి రచ్చ గావించి నిత్యము బుద్ధి సిగ్గుచెడి నాలోని నిష్కళంకము విడు చుకొని యుండబోతె పుల్లు విడిచి పోవుదును. దానికి రానైన తనదని దా? ఆహా! ఏమిధైర్యము! ఎంత సాహసము? నన్ను విడచుట మాని పయి నింటి మాటయు మగనిమాటయు దాటి పోవనెంచినది. అట్టి పరమ దుర్మార్గురాలి నేను పరిగ్రహించుట కడపటి యువల నడుగిడి

5

వవుడే దానితోటి సంబంధమును నేను వదలుకొంటిని. మఱియెట్లు పరిగ్రహింపఁగలను? అట్టి దానిని పెట్టుకొని కాపురముఁజేయుచు బ్రతికి యుండుటకంటె చచ్చుట మేలు. ఛీ! ఛీ! అట్టిదియు నొక మగతనంబగునా? నేను యీనగరమేలు రఘుకులుని వంటివాఁడనని తలంచితిరి కాఁబోలు. అటువంటి వాఁడనుగాను సుఁడీ! నావంశము కడుయోగ్యమైనది. నేను యోగ్యుఁడైనవానికి జన్మించి యీయధర్మమును, లోకనింద్యమును, నైన పనిని చేయుదునా? దాని యిచ్చవచ్చినట్లు వర్తించవలసినదియే కాని యింక ఖండితముగా నేను దానిని పరిగ్రహింప జాలను. వ్యర్థముగా మీరు మాటలాడుటవలన ప్రయోజనములేదు. మీరు దానిని మీరుపోవచ్చు"నని దృఢముగాచెప్పెను. ఇదియే వాని కడపటి తీర్మానపుమాట యైనందున చేయునదిలేక వాని యత్తవారలు గుంపులైన వారలు వాని పలుకులకు తగిన సమాధానముఁజెప్పి యొప్పింప సాధ్యముగాక వెడలిపోయిరి.

ఒకచోటునుండి పొదుగునుండి రామచంద్రుండు చాకలుల ప్రసంగంబును సాంతముగావిని తలారులు చెప్పినది యసత్యముగాదని తెలిసికొని, తనలో నత్యంతమైన యాశ్చర్యంబుఁజెంది. "ఆహా! నేను యీ రజకుని యంతటి వివేకము లేనివాఁడనై ప్రవర్తించితిఁగదా! వీడు చెప్పిన మాటలయందు తప్పు నుంతయుంగలుగదు. జరిగినదియే చెప్పెను. అల్పకుల జనితుండైన యీ చాకలివానికిం గల బుద్ధి నాకు లేకపోయినది. ఇట్టి నాప్రవర్తనమునుగూర్చి లోకులు మఱియు నేనేమి పలుకుచుందురో! ఊరకుందురా? రాజ్యాధిపతి నగుటచే నాముందు పలుకుటకు వారికి ధైర్యము లేకపోయినందున తమతమ యిండ్లలో మదీయ దుష్ప్రవర్తనమును తోఁచినట్లెల్ల నిందించుచుందురు. ఇది నిశ్చయము. దీని కీచాకలివాని మాటలే నిదర్శనము ఈపగర రాత్రి కాలమున తన ప్రసంగము నెవ్వరును నోరులు వినరనెడి ధైర్యము తోడనే గదా! వీఁడు నిర్భయముగా నిటులమాటలాడుచున్నాఁడు. ఇసీ! నా తప్పు నేను తెలిసికొనఁజాలనైతిని ఎట్లో కడచినది. జరిగినదానికై చింతించి లాభము లేదు. ఇంక కర్తవ్యమేమి? ఇప్పటికైనను బుద్ధి తెచ్చుకొని నావలనఁ గలిగిన పొరబాటును కాపుకొని లోకనిందవలన తప్పించుకొనుట యుక్తము. నద్వంశసంభవుండనైన నేను యిటుల దూషణపాత్రుఁడయి కీర్తి

జెందినా పూర్వపువారికి నయిత మపకీర్తిఁగలిగింపవచ్చునా? దీనికిఁ దగిన యుపాయమును చింతించవలెఁగాక" యని యాలోచించి యచ్చోటు విడిచి కదలి వ్యాకుల పూరిత చిత్తుఁడై నగరమునకేతెంచి అంత భావమన్యులకు దెలియకుండు విధమున నటించుచు, తూర్పు తెల్లవారుటం గని నిత్యకృత్యములు నెరవేర్చుటయందు నిమగ్నుఁడై యుండెను. ఇంతకొంతతడవునకు సూర్యుఁడుదయించెను. పురవాసులందఱును నిద్రమేల్కొని వాడుకచొప్పున వారివారి పనులలో ప్రవేశించిరి. రాజసేవకులును దినక్రమ ప్రకారము శ్రీరామచంద్రుని కొలువునకువచ్చిరి. యెవరెవరే యే పనులకు నియమింపఁబడి యుండిరో వారువారు ఆయా కార్యముల నవలంబించిరి. అట్టి సమయంబున రఘునాథుఁడును కాల్యకృత్యంబులు నెరవేర్చి పూర్వమువలె సకలాడంబరములును వెలయ కొలువున కరుదెంచి రాజకీయ వ్యవహారంబుల గొంత ప్రొద్దుగడపి తనలో తనకుఁగలిగిన యపకీర్తినిఁగూర్చిన చింత మనంబుగలచుచుండ సభఁ జాలించి మందిరంబున కరుదెంచి యొకచోట నేకాంత మందిరమున నొంటరియై కూర్చుండి ఆలోచింపఁ దొడంగెను. యెటుల చేయవలసినదియు తన కలంకము నెటుల బాపుకొనవలసినదియును తోఁచకయుండెను. తుదకొక యుక్తిని నిశ్చయించి కంచుకి నొకనిఁ బిలిపించి "ఓరీ! శీఘ్రముగాపోయి నాతమ్ములు లక్ష్మణ భరత శత్రుఘ్నులుండు చోటున కరిగి వారిని కడువడిగా యిచ్చటికి నాయొద్దకుఁ దోడ్కొనిరమ్ము నిమిషమైనం దడవు చేయకూడదు. పో! పో" మ్మని యాజ్ఞాపించెను. వాఁడును మహాప్రసాదమని త్వరిత గమనంబునం బోయి రామానుజులంగాంచి దండములిడి శ్రీరామచంద్రుని యాజ్ఞ నెఱింగించెను.

కంచుకి చెప్పినమాట వినగానే, లక్ష్మణుండును భరత శత్రుఘ్నులును మిక్కిలి యాశ్చర్యమొంది "ఏమీ! నేఁడు వింతగా తోఁచుచున్నది. ఇట్టి పద్ధతి నిదివరకెన్నఁ డెఱుంగము, రఘువల్లభుని సేవించుచుండి కొలువునుండి ఇపుడేగదా! వచ్చితిమి. అచట నేవియు విశేషములు జరిగియున్నది లేదే? ఇంతలో నింత శీఘ్రముగా తోడ్కొనిం మ్మనుటకు నిమిత్త మేదియైయుండును! కారణము లేక యిటులఁ బిలువనంపునా! దీనికేదో యొకటి గొప్ప కారణము కలిగయే యుండవలయును, రాజాజ్ఞయైనది. ఇంకక్షణమైనను తడవుచేయకూడదు. పోక

తప్పదు సుందురం''డని యొకరితో నొకరు తలయూఁచుకొని రాజచిహ్న ములైన వస్త్రభూషణాదులు ధరించుటకు నియతము తప్పుటయేమిచే యట్లు కడలి త్వేలముగా ధట్టుని వెంట రామమూర్తి కూర్చుండియున్న యేకాం తమందిరంబున కరుదెంచిరి. వచ్చి, తలవాంచుకొని దైన్యముఖుండై కూర్చుండి యోచించుచున్న తమయన్న చందంబుఁగని యాశ్చర్యమును భయంబును సంశయంబును నతిశయింపఁగా మహా వినయముతో నమ పించి నమస్కృతు లొనరించి చేతులు కట్టుకొని నిలిచిరి. జానకీవల్లభుండు తలయెత్తి వారలఁజూచి కూర్చుండ నియోగించి వారలుపవిష్టులైనంతట యిట్లనియె.

''సోదరులారా! నేనొక విషయమును మీకు చెప్పఁదలంచి యింత శీఘ్రముగా పిలిపించితి దానిని చెప్పెదను, మీరు సావధాన మనస్కులరై వినవలయునని కోరుచున్నాను, మన సూర్యవంశము కడుఁగొప్పది యతి పవిత్రమైనదియునై లోకంబున మహాప్రసిద్ధి నొందినది. ఏత ద్వంశ సంభవులై రాజ్యపాలన మొనరించిన ఇక్ష్వాకు మహారాజాదులు మొదలు మన తండ్రియైన దశరథ నృపాలపుంగవుని వరకును గల రాజులు, ధర్మపరులనియు, న్యాయశీలురనియు, సత్యవంతులనియు, నీతి కుశలులనియు, వివేక ప్రజ్ఞాదయాశాంతి ప్రపూర్ణులనియు, సత్క్రియాధు రంధరులనియుం బేరెన్నికకెక్కి తమకీర్తి ప్రపంచంబున నజరామరంబు గావించిరి. ప్రజలు వారిని దైవసములుగా భావించి భయభక్తి వినయ విధేయతలు గలిగి వారియాజ్ఞ నుల్లంఘింపక మెలంగుచు సకల సుఖంబు లనుభవించుచుండిరనుట ప్రసిద్ధము. ఇటువంటి పావనవంశమున పుణ్య వృత్తి ప్రవర్తకుండైన దశరథ మహీపాలుని గర్భంబున మనము జన్మిం చితిమి. ఇటువంటి కులమున నిటువంటి నృపాలునకు తనయులమై పుట్టిన మనము వారంతటి సామర్థ్యయుక్తిగలిగి వారి చందంబునఁ గాకపోయినను కొంచె మించుమించుగానైనను వారి పద్ధతుల ననుసరించుచు మెలఁగ వలసినది మనకు విధి. అట్టుల కానిచో మనము కీర్తివంతులము కాక పోవుట యట్లుండఁగా మన పూర్వుల యశంబునకు నయితము కళంక మా పాదించినవార మగుదు మనుటకు సంశయింప వలసినది లేదు. ప్రాణ త్యాగమైనను జేసి లోకంబున కీర్తిని ప్రతిష్ఠింపవలసినది మనకు ముఖ్య మైన ధర్మము. అది తప్పిన మొదల నిరర్థక జన్ముల మగుదుము. సద్వంశ

సంభవుఁడును, నీతిమంతుఁడును, సుశీలుఁడునునైన మహీనాథునకు కీర్తియే ప్రధానభూషణము, అపకీర్తి భాజనుఁడైన రాజు ప్రతిదినం బచ్చినవాఁడేయని చెప్పఁదగును. కావునఁ బుద్ధిమంతులైన నరపతులు తమ కెన్ని సంకటములు తటస్థించినను చలింపక యశోధనంబు నార్జించుటకే మనఃపూర్వక ప్రయత్నం బొనరించి కృతార్థులగుచుండిరి. అట్టి ప్రయోజనమిపుడు మనకు వచ్చియున్నది. యశోధనుండైన తండ్రి రాజ్యమున కభిషిక్తుఁడనైన నేను వివేకరహితుఁడనై యకార్యము నొనరించి కీర్తి మాఱుగా నపకీర్తిని దొంత పాలైనాఁడను. ఎందువలన నపయశంబు కాటిల్లెనో, యా కార్యమిట్టిదని తెలిసికొని యంతటనైనను, సదుపాయాంతరములచేత బుద్ధిమంతుఁడైనవాఁడు తన కళంకమును తొలగించుటకు ప్రయత్నింపవలయునుగాని యూరకుండుట మంచిదికాదు. అట్లే నేనును ప్రయత్నించి యిప్పుడు నాకుం బొసంగిన సందియము తప్పుకొనవలసిన సమయము తటస్థించినది. ఈ విచారము నన్ను మిక్కిలి బాధించుచుండుట వలన, దీనిని మీతో నొక్కని మూలమున తొలంగించుకొనఁ దలంచి రావించితి. ఇదే!" యని దీనముగా బలికెను.

అన్న చెప్పిన మాటలు విన్నంతట తమ్ములకత్యంతమైన యాశ్చర్యము కలిగెను. కారణము తోఁచక యొకరి ముఖ మొకరు చూచుకొనఁ దొడంగి తమలో "ఎట్టూ! అపకీర్తి కలిగినదా? దేనివలన? ఏమి దోషము? పరమధర్మవ్యయాపుఁడైన యీ రాజశేఖరుని పాలనంబున నే దేశము కొంచెమైనఁ గలుగునా? ఛీ! ఇంతేనంటి యసంగతమైన మాట మఱియొక్కటి యున్నదా? ఇదివరకు నిట్టివంటిమాటల నెన్నఁడును చెప్పని యీ నృపాలుఁడు నుండిపుడిట్టిపలుకులనేల? మూర్తీభవించిన ధర్మదయాగుణములో" యని నొక్కి చెప్పుచు తనయుండు కళంకములు కలుగుట యనిన ప్రపంచము మునిగినట్లు తలంపవలసినదియే కాని యితరముగా నెంచరాదు. ఇది యెంతయో విపరీతమైన విషయముగా నున్నది. బోధపడలేదు" అని యాలోచనములు సేయుచుండువారై యున్నను చూచి "రాజకులశేఖరా! నీ వాక్యంబులు మాకు లేశమైన నర్థముకాక యున్నవి. అపకీర్తి వాటిల్లెనని చెప్పితివి. అది యెట్లు? ఏ కారణమున నపయశంబు కలిగినది? అది యేది? రాజనీతి తంత్రజ్ఞుఁడవును, ధర్మవేత్తవునునై ప్రజలఁగన్న బిడ్డల వంతునను పాలించుచు, సంతతము పెల్లి

వారిని సంతోషితులం జేయుచుండువాఁడవు గదా నీవు. ఇటువంటి నీకు దూఱు గలుగునా! అన్నా! రామచంద్రా! తత్కారణము నెఱింగించి మాలోనం బొడమిన సంశయము నివారింపవలయునని వేఁడుచున్నార” మని ప్రార్థించిరి. తన తమ్ము లివ్విధముగా నడుగుటయు కౌసల్యానంద నుండు నిట్టూర్పులు నిగుడించి మెల్లగా నిట్లనియె.

“తమ్ములారా! అది మత్స్వయంకృతాపరాధమే కాని యన్యుల దోషముకాదు. అటువంటి లోకనింద కలుగుటకు కారణమైన కార్యమును నేనే చేసినాఁడను, తత్ఫలముగా నిపుడపకీర్తి భాజనుండనైతివి. దీనికై యొకరిని చెప్పవలసినది యేమియును లేదు. తత్కారణమును వివరించెదను వినుం”డని పలికి రజకుఁడు భార్యమీఁద కోపముగొని దానిని గొట్టుటయు, నది యలిగి పొరుగింట నుండుటయు, దానిని పిలుచుకొని రమ్మని వానితల్లి వానికి బోధించుటయు, “శ్రీరాముఁడు తన యిల్లాలిని రావణుఁడు కొనిపోయి పది మాసములు వానియొద్దనుంచుకొని యుండగా కోతిమూకలఁగూడిపోయి వానిఁజంపి సీతను పరిగ్రహించి తోడ్కొనివచ్చి పట్టాభిషిక్తుఁడై యాసీతనుబెట్టుకొని రాజ్యము నేలుచున్నాఁడు. అటుల నేనునుం జేయుదునని యెంచితివి కాఁబోలు. చీ! అదియు నొక బ్రతుకగునా? నాకులమువారు పదుగురిలో నలతిగా మూఁడు దినములనాఁడు యిల్లువిడిచిపోయి పొరుగింట నుండెడి దానిని నేను పరిగ్రహింతునా? ఎప్పుడు నటులచేయ నొల్లను. ఇంక దానితోడ నెట్టి సంబంధమును నాకుగలుగ”దని పలుకుటయు, తలవరులు మఱుగుననుండి యాప్రసంగంబు నంతయు వినివచ్చి తనతోడ చెప్పుటయు, వందల నిత్యానిత్యంబు లెఱుంగుటకై మాఱువేషముఁదాల్చి మఱునటి రాత్రి నానావిధ తిరుగుటయు, తలారులు చెప్పిన యింటియొద్ద దాఁగియుండుటయు, ఆచాకలివాని యత్త మాటు లాదినము వానియొద్దకువచ్చి యాసమయమున నే తమకూతుం బరిగ్రహింపుమని బతిమాలుటయు. వాఁడు తాను తలారులవలన వినినట్లే యపుడునుం బలికి దినత్రయము పరునింటబోయియున్న భార్యను స్వీకరింప నొల్లనని ఖండితముగాఁ జెప్పుటయు తాను వారిమాటలు స్పష్టముగావిని నగరుఁ జేరుటయు విశదముగాఁజెప్పి “సోదరులారా! వింటిరిగదా! వృత్తాంతమును ఇట్లే ప్రజలందఱు నెంతెంతయు నన్నుగూర్చి యెన్నెట్లు పలుకుచుండురో, ఏటుల

పరిహాసించు చుండుదురో, ఏవిధముగ నిందింపుచుందురో తెలిసినది గాదు, లోకమును కప్పిపెట్ట తరముగాదు కదా! మునుపు రావణుని యెదుట నవజాలకుండెదరు గాని లోలోననే తద్విషయమును గురించి నన్ను వివేకహీనుఁడననియు సిగ్గులేనివాఁడననియు, భార్యయే దైవమని నమ్మి భార్యయందు దోషములున్నను వానిని గణింపక పరిగ్రహించితి ననియు, నింకను నన్నెన్నియో, యెవ్వరెట్లో తమకు తోఁచిన పగిది నొకరితో నొకరుచెప్పి పరిహసించి నగుచుందురుగాని యూరకొందురా. బుద్ధిశాలని శాస్త్రములనెరింగి యిట్టిదంబున లోకదూషణ నొందఁ జాలినాఁడను ఇది యపకీర్తి కాదా? దీనిని మించిన యవమానమేదికలదు? ఈ ప్రకారము చూచి పదుగురు నవ్వుచుండఁగా, దూషించుచుండఁగా, సీతను జెట్టఁబట్టి రాజ్యముచేయుటకు నాతలఁపు సమ్మతించునా? లోకులచే నిందపడుచు లజ్జలేనివాఁడనై తగురీతి ప్రజాపాలనముఁ జేయుట యెట్లు? తెలియమిఁ గార్యములు జరిగినను జరిగెను గాని యెఱింగినంతట నిగ్రహించుట మిక్కిలి కష్టము. నాయవివేకమువలననే యిటుల నపయశమ్ము కలిగినది. ఖ్యాతిమైన రాజవంశమున జన్మించి హీనులు చెందదగిన యపఖ్యాతిని పొందుట యోగ్యమగునా? ఈవృత్తాంతమెఱింగిన దాదిగా నా హృదయము వ్యాకుల పూరితమై రాజ్యకార్యములయందే బుద్ధి వ్యాపించుట లేదు. జరిగిన దానిఁగూర్చి వ్యసనపడుట వలన ప్రయోజనములేదు. ఇప్పటికైనను బుద్ధి తెచ్చుకొని కలిగినకళంకమును పోఁగొట్టుకొనుట మేలని తలంచి రెండు పద్ధతులను యోజించి యీవిషయమును మీకెఱింగించుటకై ఇంత శీఘ్రముగా మిమ్ము బిలిపించినాఁడను. నేను తలంచిన దెట్లనిన, మొదటిపద్ధతి మీలో నొక్కఁడు నేఁటి దినముననే సీతను రథముపై నిడుకొనిపోయి యరణ్యములో విడిచిరావలసినది. అటులచేసి వచ్చినంతట మీలో నొకఁడు యువరాజ్యాధిపత్యమును వహించవలసినది రెండవపద్ధతి. సీతపడని కనిచి నేను నిర్విచారముగా తపము గావింపఁబోవుదు" నని చెప్పి లక్ష్మణుని వంకఁ జూచి "సుమిత్రానందనా! నీవు పదునాలుగేండ్లు నాతోడ వనవాసముఁ జేసి క్లేశములనోర్చి, నామాట జవదాటక మెలంగుచుండిన వాఁడవు. ఇప్పుడును నాయందు పూర్వభక్తి గౌరవములు మిగులనేని నాయాజ్ఞను నెఱవేర్పవలయు నని కోరుచున్నాను. సంశయము మాని జానకిం దోడ్కొని

పోయి యడవిలోవిడిచి శీఘ్రముగా రమ్ము నాయాజ్ఞకు మాఱుమాటాడ కుము'' అని చెప్పెను.

ఆరఘుకులేశ్వరుండు చెప్పిన వృత్తాంతమును కడకట నతనినోట నుండి వెలువడిన మాటలను వినగానే లక్ష్మణ భరత శత్రుఘ్నులు మువ్వురును, బిన్నపిడుగు తలపై బడినట్లు తోఁచుటచేతను నిర్విణ్ణులై యుత్త రమిచ్చవాని పలుకుటకు నోరురాక శిలావిగ్రహంబుల ననుకరించిరి. అపుడు వారికిఁగలిగిన దుఃఖమును భీతియు నింతింతయని వర్ణింపశక్యము గాకయుండెను. ఏమిచేయవచ్చునో, ఎట్లు పలుకవలయునో రాముచం ద్రుని మనంబున నంటిన కళంక మెవ్విధంబున నివారింపఁదగునో యా సదుపాయమునుగూర్చి యోచింపఁదొడంగిరి. సమాధాన మేదియో యొకటి చెప్పవలసియుండుటచేతను, సీతను కాననమున విడిచివచ్చెడి ఘోరకృత్యమును తనమీఁదనే మోపుటచేతను మిక్కిలి తత్తరపాటు తో తొలుత మహాప్రయత్నములో సౌమిత్రి మాటలాడం దొడఁగి నమ స్కరించి "స్వామీ! మీరు చెప్పిన విషయము మిక్కిలి నాశ్చర్యకరమై నది. పూత చరిత్రయు మా జననియు నైన సీతా మహాదేవియందు దోషము నారోపించి బుద్ధివిహీనుండైన రజకుండు చెప్పిన మాటలను గొప్పచేసి, యాపతివ్రతా శిరోమణియందు భేదబుద్ధిఁగలిగి యుండుట తలం చుట మిక్కిలి యన్యాయము. ఆసాధ్వి నిరపరాధిని యనుట నిర్వివా దాంశము, లోకమున కందఱకును నిది తెలిసిన విషయమే! రావణ వధా నంతరము జనకనందనను పరిగ్రహించు విషయంబున నీవు సంశయింప గా యామె యెల్లవారును గనుచుండఁగా నగ్నిప్రవేశముఁ గావించెను. అపుడు వైశ్వానరుఁ డామె పాతివ్రత్య మహిమం జెప్పి నీమనంబున సం దియము నివారించెఁగదా! అదియునుగాక మన తండ్రి పొడసూపి "రామా! సీత మహాపతివ్రతగాని సామాన్యస్త్రీ కాదు. ఈమె యందెట్టి దోషములేదు. కావున నిష్కళంక చిత్తుండవై సంతోషముతో నీవీ మెను గ్రహింపు" మని చెప్పెను, దేవతలును మునులును నార్షించి యామె కు శుభంబిచ్చి యాశీర్వదించిరి. అటువంటి పుణ్యశీలయగు నిష్కళంకము గలు గునా? ఆమె త్యజింప కర్తవ్యరా లగునా? నిర్నిమిత్తముగా, సకల భోగ ములు ననుభవించుచుండు నదియు, పదునాలుగు సంవత్సరములు నానా కష్టములునొంది యిప్పటికి క్లేశరహితయై యుండు సమయంబున, నైన సుఖ

సుకుమార కోమలగాత్రి సీతామహాదేవి యొక్క కానల పాలై దుష్టమృగభూయిష్ఠంబైన ఘోరారణ్యములలోన నల్లాడవలసిన దేనా? అన్యాయ! దైవమా! ఇంక యాపుణ్యవతి గతి యేమి కానలయును? [illegible]! ఎట్టి మాటలు వింటిని? పామరుండును హీనకులజుండును, బుద్ధిహీనుండును నైన చాకలివాఁ డెవ్వఁడో యొకఁడు [illegible] పలికిన పడి కారణమున వానిని శిక్షించుటకు మారుగా లోకవంద్యచరిత పరమపవిత్రశీలయైన మైథిలిని కానలపాలు చేయఁదలంచుట ధర్మమువా? అట్టి పావన స్వాంతకా! యిట్టిఘోర దుర్దశ [illegible] సకల ధర్మజ్ఞుఁడవైన నీవే [illegible] తలచిన [illegible] క్షేమ[illegible]యునా? న్యాయమార్గమునకు చోటుగలదా? మహాప్రభో! రామచంద్రా! అజ్ఞుఁడైన రజకుఁడు పలికిన [illegible] గణించవలెనా? వాఁడేమి చెప్పిననేమి? [illegible] మహాసాధ్వి యొక్క [illegible]? [illegible] రిక్తోభిమానుఁడవైన నీకు [illegible] మాటల[illegible]నా? [illegible] వును? స్వయంప్రతిభా! [illegible] న్యాయము [illegible] ధర్మములు తెలియఁజాలికొనుటకు మేమెంతటివారము? [illegible] రెవ్వరు [illegible]? నీవు సర్వజ్ఞుఁడవు. [illegible] పతివ్రతయై [illegible] దశకంఠుని పురంబున నిల్చుటల [illegible] విపరీత భావ[illegible] మహనీయుని [illegible] ధిక్కారము [illegible] తోఁచదు. [illegible] ఆమె [illegible] దేవ[illegible] వనుట [illegible] భర్తృకను, దేవతగను, [illegible] తన ప్రాణంబుగను దలంచి సదా మహాభక్తి [illegible] సేవించుచుండును గాని యొక్కమారైనను [illegible] ప్రవర్తించినది కాదు. ఇట్టి సాధ్వీమణిపై దురాత్ముఁడైన చాకివాఁడు పలికిన దుర్భాషలను పురస్కరించుకొని [illegible] ధర్మము కాదని విన్నవించుచున్నాను. [illegible] సంగ్రహించి [illegible] ర్చుకొనుట [illegible] చాకివాని [illegible] గాక [illegible] పట్టు [illegible], [illegible] వర్తించినచో లోకములో [illegible] పొంద[illegible]. [illegible], నేనెన్నఁడు న్యాయము మీఱినవాఁడను [illegible] ధర్మ[illegible] మాటలను విన్నవించినాఁడను. స్వామీ! నీయాజ్ఞానుసరించి ప్రవర్తింపమునకు బూనుటకు నామనంబొల్లకున్నది. అధికమైన దుఃఖమును భయ

6

మూగవా గలుగుచున్నది. నాయందు కరుణించి, శోకము విడిచి యొప్పు టకు సమ్మతమైన ప్రయోగమును వహింపుము'' అని యిట్లు ధైర్యంబున సౌమిత్రి ప్రబోధింపగా నతడు మాటలు పెడచెవినిడి. తనయాజ్ఞ ప్రకారమాతఁడు చేయ నొల్లకున్నవాఁడని యెంచి భరతుని వంకఁజూచి ''తమ్ముఁడా! భరతా! నీవు నాయందు మిక్కిలి భక్తిగలవాఁడవు. నేను వనవాసము నకై పోయినప్పుడు రాజ్యము పాలించుట సమ్మతముగాని మరలి నేను వచ్చు పర్యంతమును నావలెనే మునివేషముదాల్చి మత్పాదుకా ద్వయమును గనుక పూజించుచుండిన సద్భక్తుఁడవు. ఎన్నఁడును నామాటలకు ఎదు రాడి యెఱుంగవు. ఇప్పుడు సమయము వచ్చినది గాన నాయందుగల భక్తి పెడగా నాయాజ్ఞ ప్రకారము సీతం దోడ్కొనిపోయి యరణ్యమ మధ్యమున విడిచిరమ్ము. నావాక్యమును పాలించి తృప్తిఁగలిగింపుము మఱియెవరితో నిత్తెఱంగు చెప్పవలదు. శీఘ్రముగా యీకార్యమును నెరవేర్చి వచ్చి యెఱిఁగింపుము. తక్కిన జరుగవలసిన విషయములను సూచ్చి పిమ్మట యోచింపవచ్చు'' నని చెప్పెను. ఈ భయంకరమైన కార్యము చేయవలసిన భారము తన కేలపై నొరిగెగదా! యని భరతుఁ డు మిక్కిలి వెఱఁగొంది గొంతగడప మాటలాడుటకు నోరురాక పెద వులు తడుపుకొనుచు తనలో ''కటకటా! చీనా? ఈపాపము నాకిట్లు కొనవచ్చినవాఁడను. గొప్ప సంకటముకలిగినదే! ఇంకెట్లు? అన్నయాజ్ఞ నుల్లంఘింప కూడదని యోచించినచో, మహాపాతకావహమును, క్రూర మును, నరకమును, నైన యీదుష్కార్యమును చేయవలయునుగదా! హరిహరీ! ఎట్లు చేయుదును? ఎటుల సాహసింపుదును? ఒకవేళ బుద్ధిలేక యీపనికృత్యమును కొడంగి దయాదాక్షిణ్య రహితుఁడనై మదీయ మాతృసదృశయు సకల సద్గుణనిధానయు, పరమ సుశీలయు, సాధ్వీర త్నంబును మహాపతివ్రతయు, వసుభూపుత్రిం గొనిచని క్రూర మృగాకీర్ణంబై నిర్మానుష్యంబై, భయంకరంబై, యగమ్యంబై, యుండెడు మహారణ్య మధ్యమున విడిచి వచ్చితి నేని యెట్లో! నావంటి దురాత్ముఁడును, కఠిన చిత్తుఁడును, మహా పాపశీలుఁడును, లోకంబున మఱియొకండు గలఁడని పలుకవలయునా? అటువంటి యకార్యమును చేసినంతట లోకంబున బ్రతికి యుండవలయునా? ఏమి బ్రతుకు? ఛీ! ఇదియొక మానవజన్మ మగునా? ఇట్టిదిగదా? పోయెను. ఈఘోరపాతకకర దుష్కృత్యము

గను చేసివచ్చి నలుగురి మొగములు నెట్లుచూతును? దీని కొసంబడుట కంటె నిపుడే యీరఘువల్లభుని సమ్ముఖముననే [illegible] ఖడ్గధారచే కంఠమును దెగనేసికొని ప్రాణంబులు తొలంగుట యుత్తమము. మేలైన కార్యము కాదా? కానున్న యిట్టి కార్యము నెవని వేడుకగల్గునో యెఱిం గేనుందురు? "పాపాత్ముఁడైన యీ భరతుఁడు జ్ఞాతివైరముల [illegible] బునఁ బెట్టుకొని పయోముఖ విషకుంభము వలె మోమునకు మంచివాని చందమునఁ గనుపట్టుచు, రామునకు కీడుచేయుచు తెలివిపుర [illegible] వేచియుండి యేదో యంచుక [illegible] పముగలిగి చెప్పగనే యతిని [illegible] యు పుణ్యవతియునైన జానకిం గొనిపోయి గహనంబున దయమాలి [illegible] తుఁడై విడిచివచ్చెను. భార్యావియోగదుఃఖమును సహింపలేక రాముఁడు రాజ్యపాలనము నొల్లక విడుచుననియు, పిమ్మట తాను రాజు గావచ్చుననియుం దలంచియే యటులచేసినాఁడు. ముమ్ము రాముఁడు [illegible] లకపోయి నపుడు లోకులు నిందింతురనెడి తలంపుతో", అను [illegible] యందు భక్తిగలిగినట్లును, యితఁడు ధరింపదగిన రాజ్యభారము తాను వహింప నొల్లకున్నట్లును నటించినాఁడు, కాని వీనికి రాజ్యకాంక్ష మెండు. ఈపాపాత్ముఁడు మాయావియై రాజ్యాభిప్రాయము [illegible] వరకును లోన నడంచుకొనియుండి యిపుడు మంచి సమయము చూచి తనకోర్కెఁ గొనసాగించు కొనుటకు పూనినాఁడు. ఛీ! పాపాత్ముఁడు, భ్రాతృద్రోహి, వీని మొగముజూచిన మహాదోషము సిద్ధించు ననుచు [illegible] చూచి నిందింపకుందురా? నాచిత్తశుద్ధియు, సీతారాములయందు గల నాభక్తియు వారికెటుల తెలియును? ఈయపవాదమును తప్పించు కొనుట కుపాయమేమి యున్నది? ఓరి! భరతా! పాపశీలుఁడా! నీవు రాములకు తమ్ముఁడవై యేలపుట్టినాఁడవు? ఇటువంటి దుష్కార్యములు నొనరించు టకే జన్మించితివా? ఇందువలనఁ గల్గెడి పాపమును, దుర్యశమును, లోకదూషణయు నీకు తప్పునా? ఎటుల తప్పిపోవును? అగాధమైన దుఃఖ సముద్రములో పూర్తిగా మునింగిపోవుచున్నాఁడవు. ఎటుల తప్పించు కొనఁగలవు ఓ రాఘవేశ్వరా! నీయందు భక్తిగలిగి నీసేవయే పరమావధి గా తలంచినవాఁడైన నీ తమ్ముని, ఈభరతుని నీవిట్టి [illegible] జ యుమని చెప్పుట ధర్మమగునా? నీబుద్ధికి న్యాయముగా తోఁచునా? తల్లీ! భూపుత్రీ! పదునాలుగేడులు పడరాని పాట్లుపడి [illegible] విడ

త్సముద్రమును తరించి పురంబున కరుదెంచితివి. ఇప్పటికి పతితోడం గూడి సుఖము ననుభవించు కాలము వచ్చినదిగదా! యని నిన్ను చూచి మేమెంతయు నానందమును సంతసించు చుంటిమి. అయ్యో! నిను, మా సంతోషమునుంజూచి దైవము ఓర్వఁజాలక మరల నిన్ను కష్టములపాలు చేసి నానా కష్టములు ననుభవింపఁజేయఁ దలంచెనుగదా! అయ్యో! నీకు దుష్కాల మాసన్నమైనది కాఁబోలు. నీకష్టములు నివారణమగు విధమెట్టులనో తోఁచకున్నది. చండశాసనుండైన రామభద్రుఁడు తలంచిన కార్యము నడ్డపెట్టఁగలవా రెవ్వరుగలరు? ఎవనికి సాధ్యమగును! ఏది యెట్లు జరుగునోగదా!" యని యిలు తెలంగులఁ జింతించి యెట్టకేలకు ధైర్యముఁ దెచ్చుకొని యన్నకు నమస్కరించి వినయముతో "అన్నా! రఘునందనా! ఏ దేనియు నీవు మాకాజ్ఞాపించిన యెడల నీయాజ్ఞోల్లంఘనముఁ జేయక తత్కార్యము నొనర్పవలసినది మాకు విధియైయున్నది. గాని యెటులైనను నిరూపించిన కార్యమనుయుక్తమై యుండునని తోఁచిన యెడల త్వరపడి యాకార్యమును చేయక దానివిషయమై విమర్శించి యుక్తముగా నొప్పిదిన చేయుటయు కానిచో మానుటయు ధర్మపథము. ఒకవేళ కోపవశమున వేగిరపడి యొకపనిని నీవు మాకు నియమించినను దాని నంతయు చెడుగులనుగూర్చి నీకు చెప్పకుండుట న్యాయముకాదు, అలోచింపక తొందరగా నొకపనిని చేసినచో యొక్కొక్కప్పుడు పశ్చాత్తాపమునొందఁ బాలుగావలసినట్లు తటస్థించును. ఇది నీ కెఱుంగని న్యాయము గాదు. [illegible] నీవాజ్ఞాపించిన [illegible] నా బుద్ధికిఁ దోఁచినంతవరకు [illegible] టి [illegible] స్త్రీ [illegible] జనులు [illegible], బుద్ధిహీనుఁడును, నైన చాకలివాఁ డెవఁడో యొకఁడు తన భార్యపై

* లక్ష్మణుఁడు రామునితో సీతకు దోషములేదని చెప్పుట. *

కోపముఁ జేసి దాని నొల్లక యుచ్చరింపఁదగని దుర్వాక్యము లెప్పియా పలికెనని తలఁచి కారణముగాఁగొని, పుణ్యవతియు, పతివ్రతయు, సంతతారాధినియు సకల భోగానుభవార్హయు, పవిత్రచరిత్రయు, నైన జనకరాజనందనయందు దోషమునారోపించి, ఏమియు నెఱుంగనిదియు నీయం దత్యంతమైన భక్తిగలిగి నీసేవయే ముఖ్యముగానెంచి యుండునదియు నైన యనాథబాలామణిపై దయవీడి, క్రూరమృగ సంచార భయంకరం



జైన యడవులకు బంపుట ధర్మమని యెటుల దలంచితివి? దీనిని మించిన యన్యాయము లోకమున మఱియొకటి కలుగునా? సర్వ ధర్మములు నెఱింగి, దయాస్వరూపుడవని విఖ్యాతినొందిన నీవే యిటువంటి యకార్యము జేయఁగడంగినచో యింక సామాన్యులయందు చూడఁదగిన దోష మేదియుండును? సీతా మహాదేవి సామాన్యురాలగునా? సాక్షాత్ప్రమాంశ సంభూతయగుట లోకప్రసిద్ధము. ఆమెయందు బ్రహ్మాదులకైనను దోషము గణింప సాధ్యమగునా? దేవా! బాగుగా యీ విషయమునుగూర్చి యాలోచింపుము. అగ్నిసాక్షినప్పుడు మన తండ్రి సాక్షాత్కరించి చెప్పిన మాటలును, వైశ్వానరుండు తోడనుండి చెప్పిన పలుకులును మఱచితివా? పరమ శుచిర్భూత యాపస యని దేవతలు సయికముగ బలికినందున నీవే గదా పరిగ్రహించితివి. ఇటువంటి భవ్యాత్మయగు యా దేవియందిపుడు కళంకము నారోపింపఁదగునా? నాయనవి నంగీకరించి, నీహృదయంబునఁ బొడమిన సంశయమును వీడి యెప్పటి చందంబున వర్తింపుము. లోకులెందును నెవ్వరును నిన్నుగాని జనకనందననుగాని నిందించువారుండరు, నేను దృఢముగా చెప్పఁగలను, చెప్పినచో యిపుడు వివేకరహితుఁడై పలికిన యాచాకలియే పలుకవలయును. వాని మాటలువిని ప్రపంచమున నెల్లరును నటులనుకొనుచుండుదురని యూహింపదగునా? అయోగ్యుఁ డెవ్వఁడో యొకఁడు గణుతింపఁదగనివాఁడు చెప్పిన లాగున నందఱును పలుకుదురా? వాఁడటుల ననినందున గలుగబోయెడి యపకీర్తి యేదియును లేదుగాని ఆమాటలతో నక్కట మహాపతివ్రతయగు భూజాతను కానలకుఁ బంపినయెడల తప్పక తొలంగరాని యపయశము సంఘటిల్లుట సిద్ధము. లోకనింద యిపుడు లేదుగాని యపుడు కలుగక తప్పదు. రఘుకులశేఖరా! ఇంక తత్సంబంధమైన విచారమును విడిచి శాంతిచిత్తుఁడవై పవిత్రవర్తనయైన ధరణీనందనంగూడి యెప్పటివలె సంతోషముతో మెలంగుచు యిమ్మహిని ప్రజలను పాలింపుము. ఇట్టి మాటలు వినుటకుగాని, యీ కాసికార్యమును చేయుటకుగాని నాహృదయంబు సమ్మతింపలేదు నీయాజ్ఞ కన్యథా పలికితినని నాయందు కినుక చెందవలదని ప్రార్థించుచున్నా" నని చెప్పి దైన్యముతో" మొగంబటు వైపునకు మరలించి నిలిచెను. మహాబుద్ధిమంతుండైన రామావనినాథుండతని యభిప్రాయంబుఁ దెలిసికొనియెను. ఓహో! భరతుఁడు

నయితము నామాట ప్రకారము చేయుట కొల్లకున్నాఁడు. ఇఁక శత్రుఘ్నుఁడు మాత్రము సమ్మతింపఁబోవునా? అతఁడు చేయుననుటయు సందేహమే! అయినను చెప్పిచూచెద నతని యభిప్రాయమెట్లుండునో. తెలియునుగాక" యని తలంచి యింతకు నీవు సెలవిచ్చింది వినఁగానింగాం "శత్రుఘ్నా! తమ్ముఁడా! సౌమిత్రియు, భరతుఁడును నేను చెప్పిన ప్రకారము చేయుటకు సమ్మతింపరైరి. నాయందు వారికిఁగల భక్తి నేఁటికి బాగుగా విదితమైనది. ఇఁక వారిని బలాత్కరించుటయు బతిమాలుటయు నిష్ఠురములు పలుకుటయుం బ్రయోజనము లేని కార్యములు. నీవు ప్రియతమునను భక్తి యుందువు, నీతియందును లోకాపవాదమును వారికిఁ దీసిపోవువాఁడవు గావు. నన్ను దైవముగా భావించి సేవించుచుండువాఁడవు. ధైర్యసాహస పరాక్రమములయందు నీవు తగినవాఁడవు. సుగుణనిధివి దేవబ్రాహ్మణ గురుభక్తి గలవాఁడవు. నీస్వభావమును నేను బాగుగా నెఱుఁగుదును. కార్యాభిజ్ఞుఁడా! ఇప్పుడు నీవైనను నాయాజ్ఞానుసారముగా ప్రవర్తించి నీభ్రాతృవాత్సల్యమును లోకమునకు ప్రకటముగ నట్లుచేసి కీర్తి నొందుము. నామాట తలఁగక నీవది నెఱవైన జనకరాజనందనను వెంటఁగొని చని గంగాతీరంబున విడిచివచ్చి నాకుఁ దెల్పుము. ధబుచే వాటిల్లిన దూఱు నివారింపుము. తడవుచేయక నీవింక శీఘ్రముగాఁ బొమ్ము" యని యాజ్ఞాపించెను. ఆపలుకులు విన్న శత్రుఘ్నుఁడు తనలో "అయ్యో! తుదకీ పాపభారము నాతలపైఁ బడినదే! ఏమి సేయుదును? నాయన్నలైన భరత సౌమిత్రులీ యకృత్యము గానరింపనొల్లక తమ యభిప్రాయము నెట్లో రామునకు వెల్లడించి యుపాయముగా తప్పించుకొనిరి. ఇంక నాగతి యెట్లు? చెప్పిన చొప్పున చేయుబాలవంటి నేని రామునకు నాపైఁ గోపము కలుగును. అటులయిన గాక భ్రాతృవాక్యోల్లంఘన పాపము సంప్రాప్తించును. చేయుదమన్న తలఁచినచో హరిహరీ! ఇటువంటి పని గావించుట యెంతటి పాపాత్ముఁడైనను దెగించునా? తల్లివంటి గుణశాలిని వదినను. అయ్యయ్యో! జననికి మాఱైనదగు సహాధ్యాయిని, సీతామహాదేవిని పుణ్యచరిత్రను, దయావిహీనుఁడనై వెంటఁబెట్టుకొనిపోయి యరణ్యమందు విడిచిపెట్టు క్రూరకృత్యము నొనర్చుటకు నామనంబు సమ్మతించునా? దైవమా! ఎంతటి కఠినము గదా, దుఃఖకరములునైన మాటలు వినవలసివచ్చెను? ఇటువంటి పాపకృ

కృత్యంబుల నొనరించుట కొఱకా? నేను జన్మించినది. ఈపనిని చేసినచో, ఇక్ష్వాకువంశమనెడి దుగ్ధాంబుధికి నేను హాలాహలము వంటివాఁడ! నే మక్కాళి మంచియు నా మూలమున నపవిత్రమును, పాపపంకిలమును నగుటయె గాక పుణ్యవంతులైన పూర్వుల ప్రఖ్యాతి యంతయు పోఁగొట్టి నవాఁడ నగుదును. ఓసుమిత్రా! ఏలనన్నుఁ గంటివి? యో కమలాననా! నన్నేల రామానుజునిగాఁ బుట్టించినాఁడవు? ఓరి శత్రుఘ్నా! సంకట మహాసముద్రమున భయంకర దుఃఖతరంగములలో జిక్కుకొంటివి. ఎట్లు తప్పించుకొని దరిఁజేరఁగలవు? "అరటాకును ముల్లుపుంపవలె" యనెడి సామెత చెప్పిన నెట్లును నీకే కష్టమువచ్చినది. భగవంతుఁడా! ఇపుడు రామచంద్రునికిం గలిగియుండెడి దురభిప్రాయంబు నెవ్విధంబున మార్పఁగలను? ఏమనువాఁడనుగను తోఁచదయె నే! ఎట్లు?" అని కొంతయోచన గావించి యటుపిమ్మట రాఘవేశ్వరునిఁజూచి వినయమును విధేయతయు నొప్పగా యిట్లనియె.

—* శత్రుఘ్నుండు రామునితో జనకజను విడనాడవలదని చెప్పుట. *—

"అన్నా! కౌసల్యానందనా! రఘుకుల క్షీరసాగర పర్వశర్వరీ వల్లభా! జనకసుతా హృదయారవింద విభాకరా! రాజన్య శిఖామణీ! ధర్మగుణ స్వరూపా! నావిజ్ఞాపనంబు నొక్కింత కనుగొంచి యాలకింపుము. నీయాజ్ఞోల్లంఘనము చేయుటకై యిట్లు పలుకఁ దొడంగితినని యెంచక నాపలుకుల నాదరంబున విని గుణంబులుండిన గ్రహింపుము. నేను విశేషముగా నెవ్వియుం జెప్పఁదలంపలేను. ఎక్కువగా చెప్పగల శక్తిగలవాఁడను సయితము గాను. నాబుద్ధికిఁదోఁచినంత మాత్రము పలికెద. ఏమనిన, నీవు సకల ధర్మవిదుండవు. ప్రజలయందే దేనియు నొక దోషముకలిగిన యెడల విమర్శించి యేది న్యాయమగునో యేది కాదో నిర్ణయించి శిక్షారక్షణములు చేయుచుండువాఁడవు. మహావివేక ధనులైన ఋషులు సయితము నీరాజనీతికి, న్యాయప్రవర్తనమునకును నెంతయోని సంతోషించి స్తోత్రముఁజేయుచుందురు. ఇటువంటి జగంతి విశ్రాంత యశోధనుఁడవును, ధర్మాధర్మ వివేచన ప్రజ్ఞాధురీణుఁడవును నైన నీవు నేఁడు దేనికనునో, పెద్దవారి ప్రోక్తమైన మంచి నడవడికను, యుక్తాయుక్తములును యోజింపక వేగిరపడి లోకములో కొంతటి నిర్దయాత్ముఁడుగాని చేయఁదలంప నొల్లని క్రూరకార్యము నొనరించుటకు

నిశ్చయించుటం దలంచగా నామనంబున నిందింపఁదగరాని యాశ్చర్యము కలుగుచున్నది. కరుణామయుండవైన నీవు నీ యర్ధాంగియైన యువతిపై నిర్నిమిత్తమైన కళంకంబు నారోపించి కానలపాలు చేయుటయును నీకును మనవంశ మంతటికిని తీఱని యపఖ్యాతియుం బాపమును గలిగించుకొనుటగాని యిందువలన గలుగఁబోవుడి యితరమైన లాభమేదియును లేదు.

“చాకలివాని మాటకై భార్యను రామచంద్రుఁడు కానలపాలు గావించినాఁ” డనెడి యపఖ్యాతి కలుగును. అప్పుడు లోకులు నిందింపక మానరు. ఇట్టిదుర్వార్త మీకనివలన చేకూఱుట నిశ్చయము. అదియును గాక జనకజ నిర్దోషి యనుట వంశము నెఱుంగుదురు. పావన చరిత్రయైన యామె నడవులకు బంపినచో బంధువులెల్లరును దుఃఖాక్రాంతులై దూషింపఁగలరు. ఆపాపాత్ముఁడైన రజకుని పలుకులవలనగా? కీర్తియు నపకీర్తియుం గలుగుట. పరమహీనుఁడైన వాని మాటలనా? మనమా గణింపవలసినది. ఇది కేవల మన్యాయ కార్యముగాని యితరము కాదు. అగ్రజా! నావిన్నపముఁ ద్రోసివుచ్చక సౌమిత్రిని మన్నింపుము. నీకీవమును కళంకమును నడంచుకొనుము. మఱియొక మాట వినుము. ఎన్ని తరాలనుండి మన వంశపువారికిని గురువును మార్గదర్శకుండును ధర్మార్థముల శక్తి యుక్తులును, సకలశాస్త్ర విజ్ఞానమును, పరమ తపోనిష్ఠాగరిష్ఠుండు నైన వసిష్ఠమునిశ్రేష్ఠుండు గలఁడు కదా! ఆమహానీయుం డెప్పుడును మన క్షేమమునే కోరుచుండెడువాఁడు. ఇప్పుడతనిం బిలిపించి యీవిషయం బుఁజెప్పి యా మునివర్యుండేది కర్తవ్యమని చెప్పునో యటులు గావింపుము. ఇట్టి పద్ధతులతో నేదియుం దలంపక తోఁచినట్లు చేయుట ధర్మవిరుద్ధమును పాపహేతువును నగును. మహీపాలభూషణా! ఏకార్యముగాని యనాలోచితముగా చేయఁగూడదు. కాలిమితో బాగుగా నాలోచనగావించి చేయఁదలఁచిన విధమును నిశ్చయింపఁదగు నని పెద్దలు పలుకఁగా వినియున్నాను. ఈన్యాయమును నీవు నెఱిఁగియుండు నదియే! కావున పెద్దలతోడను, బుద్ధిమంతులైన మంత్రులతోడను చక్కఁగా విచారించి మఱి యేవిధముగా సిద్ధాంతము చేయుదురో యావిధముగాఁ జేయుటమంచిది. నాకుఁగల వివేకము కొలందిని విన్నవించినాఁడను. మహాప్రభో! నాయందు కోపము నొందకుము. శరణాగతత్రాతా శిరో

రక్షింపఁబడిన జానకీదేవిని, కోపవశుఁడవై యరణ్యంబున విడిచిరమ్మని నీ వాజ్ఞాపించినంత నా గ్రహించిన నట్లు చేయుట యెట్లు! మహాఘోరకృత్యం బు నొనర్చుటకు నాహృదయం బొప్పకున్నది. నాయందు ననుగ్రహించి ఏక దీనవదనుఁడన నాకు ప్రాప్తమైన దుఃఖభయంబులు నివారణయగునట్టి రీతిఁ దలంపు" మని యతిశయంబెక్కు భంగుల విన్నపము జేసి హృదయము కరఁగు మాటలతో ప్రార్థించెను. తాను తలంచినరీతిని గాక శత్రుఘ్నుఁ గూడ తన మాటలాదరింపఁజేయుట కొల్లక చెప్పిన మాటలు విన్నంతట రఘునాథునకు మనంబున కోపం బంకురించెను. కన్నులు కెందామర రేకుల చందంబున నొప్పుచుండెను.

—* రాముఁడు కంఠంబుఁ ద్రెంచుకొనంబోవ లక్ష్మణుండు వారించుట *—

అప్పుడు ముగ్గురు తమ్ములం జూచి నిష్ఠురములైన మాటలతో "భరత లక్ష్మణ శత్రుఘ్నులారా! మీరు నాయందు మిక్కిలి భక్తిగల వారలనియు, కలనైనను నా మాట నతిక్రమించి నడువ నొల్లని వారలనియు, నీతిశాంతియుతులనియు నింతకాలము వరకును వృథముగా నమ్మి యుంటిని. అటువంటి నా తలంపు వ్యర్థమనుమాట యిప్పుడు మీరు ముగ్గురును మదీయాజ్ఞోల్లంఘనముఁ జేయుటచే స్పష్టమైనది. మీరు నాయందుఁ గల ప్రాణములనియు, నా బహిఃప్రాణములనియు నేనిప్పుడు బాగుగా తెలిసికొంటిని. ఇంక మీతోడ నేమి చెప్పినను నేమి లాభముగలుగును! మీవినయంపు పలుకులును, మీవిధేయతయు, సర్వము కపటమే కాని సత్యము గా నేరదు

ఆహా! మీయిప్పటి ప్రవర్తనమున కేమనవచ్చును? లక్ష్మణ! వినమ్రయొనరించిన నా యవివేకమున కేమనవచ్చును? అన్నదమ్ములకు దైవసమానుఁడని బుధులు పలుకుచుండఁగా నీ యధర్మము మీయందుఁ బ్రకటితమైనది కానరాకున్నది. ఒకనాఁటి యొరిగిన్కి సరిపడకపోవు సంతోషము సంబంధమేమియగుచున్నది? అన్నయెవఁడు? యింక తమ్ముఁడెవఁడు? మీరాగ్రహ విధేయత నిధేయమతిఁ చూడఁగ నిజముగా నాయందు భక్తికలిగిన వారలనియు యోగ్యులనియు నేను చెప్పిన చొప్పున చేయుదురనియు లక్ష్మణుని కమతో యీకార్యము జేయుఁడని మీతోడ చెప్పినాఁడను గాని, లేక మైనను మీ స్వభావమిట్టి దగుట తెలిసియుండెనేని నేను ప్రస్తావన మీ

తోడఁ జేసియే యుండువాఁడను కాను. అయిన నిపుడీ పగిది మీతోడ పలుకుటయు నొకవిధమున మంచిదయే యైనది, ఏమి మంచి? మీ దుస్స్వభావములను స్పష్టముగా తెలిసికొనుటకు నను వు మేర్పడినది. తెలిసికొంటిని వచ్చినవాఁడు చెప్పిన కపటవచనము నొల్లి కొనుట యట్లుండ మీరు నీతులుబోధింప దొడంగుట కలంపుగా మిగుల నాశ్చర్యముగా తోఁచుచున్నది. ఇట్టిదియేనా! యన్నయందు తమ్ము లకు గలుగ యుండవలసిన గౌరవము. రాజభక్తి యనఁగా యిట్టిదియే యగునా! చాలుచాలును, మీతోడి సంబంధము గలుగ యుండుట గాని, మీముఖంబుల చూచుచుండుటయు దుర్భరము కీడు మహాపాతక హేతువు. ఇది మొదలు నేను మీయన్ననుగాను, మీరు నాయనుజు లును గారు. నేటితో మన సంబంధము పడిపోయినట్లే! ఇంత పొందు ఇటువంటి యపఖ్యాతిపొంది ప్రతిష్ఠ యారింటిని నుండుటకంటె లోకము దూషితాన్పదంబైన మచ్ఛరీరమును తొలంగ ధన్యుండనయ్యెద. జ్ఞాతుల రగు మీరును నద సంతోషముగానె యుండునుగదా! ఈనా తలం చినపనఁ జేయుటకు యాలస్యమేమిటికి? ఎప్పుడు నాకట్టి యోచన కలిగి నదో, యపుడే తత్కార్యము నెరవేర్చుట మంచిది. ఇదిగో! మీరు కన్నులారం జూచుచుండగానె మీకు సంతోషము కలుగునటుల మదీయ ఖడ్గధారచే కంఠంబు ఖండించుకొనెదను. సీతను కానకుఁ గొనిపోయి విడుచు విషయమున మీ సహాయము కోరనోఁదను. కాన యిట్టి నాచే జేయఁదలంచిన కార్యమునకు మీరు చేయవలసిన సహాయము గాన నెప్పు వేడుకొనవలసినది గాని లేదు. శరీరమువిడచి పరమ ధర్మస్వరూపుఁడైన మన తండ్రి పోయియున్న స్థానమున కరుగుటయే యిఁక కర్తవ్య" మని యీ ప్రకారముగా న్యాయ నిష్ఠురోక్తులు పలికి, తటాలున నోరనుండి శత్రుజన భయంకరసిసిల సన్మహాస్త్రంబును బైటకుఁ దీసి తన కంఠంబును తాన ఖండించుకొనువాఁడై మెడపైఁ బెట్టుకొన నుంకించెను. ఆమహా సాహస కృత్యముం జూడగనే లక్ష్మణ భరత శత్రుఘ్నులు భయభ్రాంతు లై తత్తఱపాటుఁ జెంది హాహాకారంబు లొనరించుచు నతిరయంబున డాయవచ్చిరి. అపుడు లక్ష్మణుండు ఖడ్గముతోఁ గూడిన చేయిని గట్టిగా బట్టుకొనుటయును భరత శత్రుఘ్నులు రెండవ హస్తంబును బట్టుకొనిరి.

ఇవ్విధంబు రఘువీరుండు చేయం దలంచిన సాహసకృత్యమును నివారించి నంతట వారిలో లక్ష్మణుండు రామచంద్రునిగాంచి దేహము వదరుచుండగా మైచమరించి చెమటలు జాఱగా మాటలు తడబడగా భయాతిరేకంబున గుండె లదరుచుండగా నిట్లనియె.

—* లక్ష్మణుండు శ్రీరాముని శాంతచిత్తుం జేయుట *—

"రఘుకులశేఖరా! సర్వధర్మములు నెఱింగి యితరుల సద్ధర్మముల శాసించువాఁడవైన నీవు యివ్విధంబున చేయరాని పనియని తలంపక సాహసించి యాత్మహత్యకు కడంగుట న్యాయంబగునా? తన్నుఁ దాను చంపుకొనుట పాపముగాదా? అదియునుగాక యొక స్త్రీ విషయమైన వ్యాకులమును మనంబున నిడుకొని యిటువంటి పనిఁ జేయుటకుఁ బూనుట యుక్తమగునా? పరిహాసాస్పదము కాదా? నృపాలచంద్రా! శాంతింపుము. నీ విపుడు చెప్పినరీతిగా మేము కపటభక్తితో నటించువారము కాము. నీవు చెప్పిన క్రూరకార్యము నీ చేయవలదని యెల్లమిని నూడించితిమిగాని రెండుగాదు. తత్కారణమును పురస్కరించుని మాయందు నీకు వేఱువిధముగా నభిప్రాయము కలిగెను. సదా మేము నిన్ను నిష్కళంక భక్తికలితస్వాంతులమై తండ్రియు, గురుండును, దైవమును, ప్రభుండును, రక్షకుండును, నీవేయని దృఢముగా నమ్మి సేవించుచుంటి వారము. నీయాజ్ఞ మాకు వేదవాక్యము మనోవాక్కాయ కర్మములచే ఎందును మేము కపట మెఱుంగము. ఎపుడుగాని మే మివ్విధంబున నటించినచో, సత్యంబునం గపటవాక్యములు పలికినను పలుకకయుండినను, తలంచినను తలంచియుండినను, లోకంబున బ్రాహ్మణ, గో, స్త్రీ, భ్రూణ హత్యాదులైన మహాపాతకము లొనరించినవాఁడును, మాతృపితృ మిత్ర ద్రోహము లొనరించినవాఁడును, పరధనాపహరణ, పరకాంతాభిలాష, స్వర్ణస్తేయ, గురుద్రోహాది కృత్యంబు లొనరించినవాఁడును, గృహదాహక, విషదాయ, బ్రహ్మదాయ నాశకుండును, సురాపానముఁ జేయువాఁడును, నెట్టిదుర్గతిని బొందుదురో యాగతిని మేమును బొందఁగలవారము. ఓ రామచంద్రా! నీపాదసేవయందు దక్క మఱియొక్క వాంఛ మాలో పొడమ దెఱుంగము. మము నీ భక్తులమైనవారి నివ్విధమున నేల తూలనాడెదవు? పరమ పతివ్రతయు దోషరహితయు మాకు జననీ సత్కృతయునైన జనకనందన నొక యధముఁడైన చాకలివాని దుస్సంగతి

కార్యములనుబట్టి యరణ్యమునకు బంపుట యుక్తము కాదని యెంచి మీచిత్తంబు గరుగునటులను, కఠినాయత్తంబుగ నటులను చేయుటకై మేమిటుల బలికినారము గాని యుండఁదగాదు, దృఢముగా నరణ్యమునకు జానకిని బనుపవలయుననియే యుద్దేశించితి వేని యటులనే చేయుము. మాలో నెవ్వఁడో యొకఁడు తోడ్కొనిపోయి యడవిలో విడిచివచ్చుటకు సిద్ధముగా నున్నారము. దీనికై మాపై నింతగా నలుగవలయునా! ప్రాణత్యాగముఁ జేయఁదలంప వలయునా! రఘుకులేశ్వరా! కోపమును వీడి నీ యిష్టమెట్లో యాచందమున నాజ్ఞాపింపుము. భవదాజ్ఞానువర్తులమై మెలంగెద" మని పలు తెఱంగులఁ బ్రార్థించెను. అట్లే భరతశత్రుఘ్నులును జెప్పి మిక్కిలి వినయముతో వేడుకొనిరి. ఈ ప్రకార మనుజులు చేతులు జట్టుకొని బతిమాలి ప్రార్థించుటయు, కౌసల్యా నందనుండు కోపంబువీడి శాంతచిత్తుండై ఖడ్గమును వరలో నిమిడ్చి సౌమిత్రిం జూచి "లక్ష్మణా! మీకు నాయందు భక్తి గలుగుట మాటలయందే గాక కార్యమునందు దృఢముగా గనబడవలయును సుమా! సీతమూలమున నాకుం బొసఁగిన దూఱునకు సైఁచియుండుటకు నామనంబొల్లకున్నది. కాఁబట్టి యాలతాంగిని కానలకు బంచి యానింద బాపుకొనుటయె లగ్గని నెనుగిట్టిగా తలంచియున్నాను. అపకీర్తితో నూఱేండ్లు జీవించుటకంటె మనుజుఁడు కీర్తివంతుఁడై యల్పకాలము జీవించినను జాలు నని యార్యులు పలుకుదురు. అపఖ్యాతి కాస్పదమైన బ్రతుకేమిటికి? కాఁబట్టి సౌఖ్యయము భంగి జరిగించ దలఁపవలయును. దయా, ధర్మంబులం గూర్చిన విచారమును విడిచి నేనాజ్ఞాపించిన ప్రకారము చేయుఁడు. అటుల చేయుటయె మీకు నాయందు నిజమైన భక్తి గలదనుటకు నిదర్శనము. బుద్ధిమంతుఁడవైన సౌమిత్రీ! ఈకార్యంబుఁ జేయుటకు నీవ తగినవాఁడవని నా యభిప్రాయము. సీత నీమాటలను దృఢముగా నమ్మి నీవేమిచెప్పినను నిజమనియెంచి సులభముగా నీ వెంట రాగలదు. కావున నీవీకార్యంబుఁ జేయుటకు నిన్నే నియోగించు చున్నాను. సులభముగా ఈ కార్యము నెరవేఱుటకొక యుపాయము గలదు. అది రహస్యము కానిని చెప్పెదవినుము. జనకజ విలాసంబుగా సంభాషించుచుండు సమయములలో రెండు మూడుసారులు నాతో "ప్రాణేశ్వరా! బాలకాల మడవులలో నివసించి యులకాటుపడేయుండు దానను గదా!

అచ్చటి ప్రకృతి చిత్రము లతి రమణీయముగా నుండును. ఆవినోదము లిప్పటికిని మఱపురాక నా మనంబు నాకర్షించుచున్నవి. కావున నన్నొకసారి యా పుణ్యభూమికిం దోడ్కొని చని యందలి విశేషంబులం గని యానంద మొందునటులఁ జేయు"మని ప్రార్థించెను. అట్లాగే జరిగించెదను వేగిరపడకుమని యడిగినప్పుడెల్ల శాంతవచనంబులు వలికి యూరార్చుచుంటిని. అది యిపు డుపయోగించుటకు తగిన యవకాశముగా తోఁచుచున్నది. నీవు మీ వదినెయొద్ద కరిగి పూర్వము కోరియుండిన ప్రకారముగా గహనంబులలో వినోదంబులఁ జూపుటకై నేను నిన్నుఁ దోడ్కొని పొమ్మని యాజ్ఞాపించితి నని చెప్పుము. ఈ పెంటనె మాకు నేకాంత సమయమున జరిగినది గనుక, ఇది నిజమే యనుచు నిశ్చయముగా నేను తనకోరికఁ దీర్చుటకుం దలంచి నిన్ను బనిచితిని నీ దృఢముగా నమ్మును సందేహము కలుగదు. పిలువగానే యవశ్యముగా సిద్ధియై నాలోచింపక నీవెంట వచ్చుటకు ప్రయాణము కాఁగలదు. రథముపై నిడుకొనిపోయి గహనంబున విశేషంబులం జూపుచున్నట్లు నటించి చాతుర్యంబున గొనురించి విడిచి త్వరితముగా నరుదెమ్ము. లక్ష్మణ మాత్రమును నీవు నీ మనంబున సంశయముగాని, చింతగాని, కనికరముగాని యుంచవలదు. పొమ్ము ఇంక నాలస్య మేయవలదు. ఇక్కార్యమును నెరవేర్చినా చిత్తంబునకు సంతృప్తిని కలిగింపు"మని యాజ్ఞాపించెను. ఇంక నేమిగతిగలదు! ఈ కార్య భారము సౌమిత్రిపై నొరిగినది. అతఁడు తలపై పిడుగుపడిన చందంబున తనలో తలంచి వలికెను. ఇంక మాటలాడుట యుక్తముగునా! రాముని యాజ్ఞ నెవ్వఁడు మీరఁగలఁడు?

—★ సౌమిత్రి సీతాదేవి నగరునకుఁబోవ ప్రయాణంబై దుఃఖించుట ★—

అంతట సుమిత్రానందనుండు తన యన్నమాట కెదురాడ నేరక యాకార్యము నొనర్చు భారమును తనపైనే వహించి రఘుకుల శేఖరునకు నమస్కరించి యనుజ్ఞఁగొని యచ్చోటువిడిచి జానకీ సందర్శనార్థమై మందిరంబునకుం బ్రయాణంబై పోవుచు తానొనరింపఁబోవు యా పాతకమును మహాదారుణమును నైన కృత్యమును తలంచి గుండియలవిసిగా మిక్కిలి భయంబును దుఃఖమును బొందుచు మనంబుఁ గలంప నడువ కాళ్ళురాక తడబడుచుండగా మహాప్రయత్నముతో నడుచుచుండి, యాతని వెంట భరత శత్రుఘ్నులును తమ యన్నయొద్ద సెలవుగొని వచ్చు

చుండిరి. లక్ష్మణుండు వారిం గని పొంగిపొరలి వచ్చుచున్న తన దుఃఖమునకు [illegible] జాలక [illegible] యిట్లనియె. "[illegible]! కైకేయీనందనా! అన్నా! దీనికి నే నేమి సేయుదును? ఈమహాపాపమునకు నేను కారణభూతుఁడ నైతినిగదా! ఓ రామా! రామా! నీతోడఁ బుట్టినవాఁడనైన నన్ను [illegible] టువంటి క్రూరకర్మమునకు నొడిగట్టి మాటను నియమించితివి నన్ను [illegible] నరకంబుల ననుభవింపఁ బాలుగావించి వాఁడవు. హరిహరీ! ఇట్టి [illegible] చేయుదునా? పరమపతివ్రతాశిరోమణి యైన నాజనని యైన యా జానకీదేవిని [illegible] నిర్దయుఁడనై [illegible] పంపివచ్చి, మరుఁగున [illegible] నెట్లు చూడఁగలవాఁడ? అప్పుడు నన్నుఁగూర్చి [illegible]? "ఈ పాపాత్ముఁ డెంతటి దుష్కార్యముఁ జేయుటకును [illegible] తోఁచినట్లెల్ల నిందింపరా! తలయెత్తి తిరుగనగునా? [illegible] పతివ్రతను [illegible] తెగించి నేను [illegible] యా సాధ్వీమణి [illegible] నా [illegible] ప్తవనము [illegible] నేను [illegible], [illegible] తలంచుకొని [illegible] ఎట్లుండఁగలను? తలంపఁగా యిది నాదురదృష్టము [illegible] తోఁచుచున్నది గాని వేఱువిధము గానుండదు. ఎంతటి [illegible] పాపకర్ముఁడ నైనను [illegible] వంటి పనిని చేయుట [illegible]. దైవమా! ఏమని [illegible] కేమాటఁ జెప్పఁగలను? [illegible] పతితానేక [illegible] జన పరిసేవితయు [illegible] కష్టములను తరించి భర్తతోఁ గూడి సుఖము లనుభవించుచున్న [illegible] యెట్టి [illegible] మున [illegible] ముగ [illegible] యుండియు [illegible] చాగము [illegible] భయంకర దుష్టరత్యం బుల [illegible] భీషణ [illegible] నేను మర [illegible] తట నాయన్నకుం [illegible] క్రోధించి [illegible] వించితినో [illegible] దుఃఖముపఁగొందునా! అన్నా! భరతా! నీవు [illegible] మున [illegible] ఎంతటి [illegible] ఘుని [illegible] డిపోని [illegible] చెప్పఁ డయ్యె. నాపు [illegible] బుట్టినవాఁడ [illegible] పాపకారకుఁడనైతి. సుమిత్రాదేవి గర్భంబున జన్మించి [illegible] శ్రీరామచంద్రుఁడు [illegible] రామభద్రుండు నన్నే [illegible]. ఈ ఘోరాఘమును [illegible] జొట్టి కొనను, ఇది విడుచునది కాదు. సీతాదేవిని నేను కానకు తోడ్కొ [illegible]

పోవునప్పుడో, యచట విడిచి యుండెదను సమయమునో యాపతివ్రత నన్ను తప్పక శపింపగలదు. ఆఫలము ననుభవించుటకు సిద్ధముగానుండ వలసినవాఁడనే గాదా? కోపము కలిగినచో యామె నన్ను మఱదియనియు దూషింపఁ దగినవాఁడఁ గాననియు, నిందు నావలన నేర మావంత యేనియు లేదనియు నెంచి యూరకుండునది కాదు. అప్పటికి నా కర్మాను గుణముగా నామె కెటుల బుద్ధిపుట్టునో, దైవమునకో యెట్లు తెలియును! దీనికి దృష్టాంతముగా నొక వృత్తాంతముఁ జెప్పెదను వినుము. మేము

— సౌమిత్రి భరతునితో దండకారణ్య వృత్తాంతమును చెప్పుట —

చిత్రకూటమున పర్ణశాల నిర్మించుకొని యందు నివసించియుండు కాలమున శూర్పణఖచే బోధితుండై రావణుండు సీత నపహరించు తలంపున మారీచుఁడను వానిని సహాయముగా దోడ్కొని మా యునికిపట్టునకు నరుదెంచి, నేనును రామచంద్రుఁడును నుండుటచే సమీపించుటకు ధైర్యము చాలక వారు భయమును యోజించి కొంత యుక్తిఁ గావించిరి. ఎట్లన్న మారీచుఁ డను వాఁడు చిత్రవర్ణములుగల లేడియై పర్ణశాలముందు వచ్చి సంచరించుచుండెను. అప్పుడు ధరణిజ దానింగాంచి యాశ్చర్యమొంది రామచంద్రుని గూర్చి లేడింబట్టితెచ్చి తన కిమ్మని ప్రార్థించెను. రామభద్రుం డామె కోరికఁ దీర్పనెంచి, విల్లునమ్ములుంగొని నన్ను పర్ణశాలయొద్ద కావలియుండ నిలిపి తానా లేడిని తరుముకొని పోయెను. కాని యది చిక్కినది కాదు. కొంతదూర మెలయించి కొనిపోయి నంతట ప్రాణముతో దానిం బట్టుకొనుటకు సాధ్యముగాదని తలంచి బాణము నెక్కుపెట్టియేసెను. శరఘాతంబుచే నమ్మృగము నేలఁగూలి రాక్షసరూపమొంది ప్రాణములు విడుచుచు, బిగ్గఱగా "హా! లక్ష్మణా! హా! సీతా!" యని కూతఁబెట్టి జీవంబులు తొలంగెను. ఆశబ్దము చెవులఁ సోఁకియు నేను చలింపక యూరకుంటిని గాని జనకతనయ భయభ్రాంతయై వడవడ వడఁకుచు మహాదుఃఖముతో నన్నుజూచి "అన్నా! లక్ష్మణా! యూరకున్నాఁడవేమి! వినితో! మృగమువెంట నరిగిన మీయన్న కెయ్యాపదయో గొప్ప విపత్తు కలిగినట్లు తోఁచుచున్నది. నిన్నును నన్నును బేర్కొని యఱచుట స్పష్టముగా వినవచ్చినది. వింటివి గదా! ఇంక నిమిషమైన సావకాశమునకై యుండక శీఘ్రముగా నన్నకు సహాయముగాబొమ్ము. పోయి యాతని నెచ్చటనో కనుఁగొని తోడ్కొనిరమ్ము. నామనం బోర్వకున్నది" యని త్వరపెట్టెను.

ఆవుడామెతో "తల్లీ! భయము విడువుము. రామచంద్రుని కెట్టి కీడును గలుగనేరదు. నీవతని కిల్లాలవై యుండియు తత్ప్రభావంబు నెఱుంగఁ జాలకున్నావు. రామభద్రునకు చెడుగు కలిగింపఁగలవాఁడు ప్రపంచమునం దెవాఁడు ముల్లోకములందునుం గలుగఁడు. వేయేల! దేవతలు సయితము మతనిముందు నిలువజాలరు. కాఁబట్టి రాముని కేదియో విపత్తు కలిగినదని తలంచుట వట్టి భ్రమయేయగును. నీకా సందియము వలదు. ఇంక కొంతతడవునకు మృగంబుతోడ రామచంద్రుండు రాఁగలఁడు. నాయన్న నన్ను నీయొద్ద కావలిగాయుంచి పోయెను. అతని యాజ్ఞకు వ్యతిరిక్తముగా నేను నిన్నిచ్చట నొంటరిగా విడిచి పోయినచో నాయందు నేరము నెంచి కోపమును పొందును. కావున నట్లుచేయుట యుక్తము కాదు. పోవలసిన యగత్యమును లేదు. నిర్భయముగనుండు"మని మఱియుం బలువిధంబుల ధైర్యము గఱపితిని. నామాటలు విన్నంతట యాయిల్లాలు కోపముతో

— సీత పలికిన నిష్ఠురోక్తులు సౌమిత్రి భరతునకు చెప్పుట —

యుండవలసిన దానికి మాఱుగా నాపై యామె కధికమైన యాగ్రహము కలిగెను. "ఓయి లక్ష్మణా! నీచిత్తవృత్తిని తెలిసికొంటిని సుమా! "అన్న మరణించినచో యతని భార్యయైన యీసీత సాధనమగును గదా! మరి గ్రహింపవచ్చును గదా!" యని తలంచియున్నట్లు తోఁచుచున్నది. జ్ఞాతివైన నీవు నాప్రాణనాథునికి మేలు దలంతువా? నాఁడు నీయన్న యగు భరతుండు రాజ్యముఁ గొనుటకై యుపేక్షించి కాఁబోవుచున్న పట్టాభిషేక మహోత్సవమును భంగముచేసి వనవాసము నొనరింపఁ బాలుపఱచెను. నీవు కడుభక్తి గలవానివలె నటించుచు వెంటవచ్చి. "యన్న యెప్పుడు మృతినొందునో యతని యిల్లాలి నెప్పుడుగైకొందునో" యను నీ దురాశపీడింపగా వీఁడిది తోఁచనీయక సమయమును నిరీక్షింపుచు మెలంగుచున్నాఁడవు. ఇట్టి దుస్స్వభావముగలవాఁడవైన నీవు మాకు మేలును నెట్లు దలంతువు? ఒకవేళ దైవవశమున రామచంద్రున కాపదగలిగి మరణించిననేని పిమ్మట నిను జేరఁగలనని తలంచితివా? వట్టిమాట. నేను నీకు ఘాతకోగ్రమైనం జేయుదానను కాను. ఈమాట నిశ్చితంబుగ దృఢంబుగ నమ్మియుండుము. రజ్జు, విషా, గ్ని, జలంబుల నేదేని యొకదాని వలన తత్క్షణంబ జీవంబులు విడుతునుగాని, రామచంద్రుని ధనమై పరమ పవిత్రముగా నొప్పుమచ్ఛరీరము నీవంటి నీచుం డంటవచ్చునా? నేను

సమ్మతింపుదునా? సూర్యచంద్రులు గతితప్పినను నామనంబు శ్రీరామ భద్రునిందక్క యన్యపురుషునిపై ప్రసరించునది కాదు. నీవు రాకవిడువుము సకల సుగుణ పూర్ణుడును నిష్కళంక చిత్తుడును గావున కౌసల్యానంద నుండు, కపటచిత్తులరైన మీవంటివారి తలంపులు నెఱుంగలేక తన వలెనే మీరును విమల మనస్కులరై యుండెదరని నమ్మి మిమ్ము మిక్కిలి మన్నించుచుండును. అంతటి దుష్టుల మైత్రి దిగా పరిణమించునని యో జింపని కారణమున కపటము నింతవఱకు వచ్చినది. కప్పగొంతు పాములవంటి వారైన మిమ్ము దగ్గఱఁజేర్చుకొనిన వానికి మేలు కలుగునా? నేను తలంచి నదిగాదు నిజము కానిచో, స్పష్టముగా నీ తత్త్వమెంచి తెలిసిన యార్తనా దమును వినియుం జలింపక నీవు యింకేటి దృఢచిత్తుండవై యుండుదువో? ధైర్యము కలుగునా? నిజముగా తన యన్నపై ప్రేమయును భక్తి యుఁగలిగినవాఁడు మొదని తమ్ముఁడు లోకంబున నిర్విశంబున నుండఁగ లఁడు? నీవింత సాహసానవుఁడ నగుట నేటిపదదును నేను తెలిసికొన జాలనైతిని" యని మఱియుం గర్కశతరములైన మాటలెన్నెన్నో పలు కఁదొడంగెను. నాశ్వభావం బెఱుంగలేక యామె పలికెడి క్రూరంపు పలుకులు చెవులకు ములుకులవలె దోఁచుటయు, నేనంతయుం జింతా క్రాంతుఁడనై యామెకు నమస్కరించి "తల్లీ! మీ పాదసేవకుఁడనైన నన్ను నీ విద్వేషముగా దుర్భాషలు పలికి నిందింపవలదు. నా యందు నేరంబు గలుగదు. నాయన్నయైన రాఘవేశ్వరుండు నన్ను సీతారక్షకావలి యుండుమని చెప్పిపోయెను, తదాజ్ఞ ప్రకారము వర్తింపక యుండుటనిషి ద్ధము. నేఁటివి దానిని విన్న విడిచిపోయినచో నాపై నాగ్రహమొందఁగలఁడు. ఈయరణ్యమున విశేషముగా రాక్షసులు తిరుగుచుందురు. వారు పెక్కు విధములమాయలు చేయుచుందురు. వానిని తెలిసికొనుట కష్టము మనకు వినవచ్చిన శబ్దము సయితము ఎవఁడో రాక్షసునివలన గలిగినదియో కాని యన్యముకాదు. రామచంద్రుండు దవ్వగ ప్రకాశించు. దైవ్యవ్యగాపుం డు. ఆమహాత్మునకెవ్వడును నెట్టి యపకారమును బొసంగఁడు. నేను దృఢ ముగా చెప్పఁగలను. అన్నగారాజ్ఞ మీఱి విడిచి నేను నీయందూరము వెళ్ళవలసివచ్చినది. అమ్మా! వగవవలసినది లేదు. రఘునందనుఁ డేరిత ముగా రాఁగలఁడు. దీనికై నన్ను కఠినతరములైన మాటలు పలుకుట ధర్మకాదు" అని నావచన నైనంతవఱకుఁ జెప్పినాఁడను. కాని ప్రమా

జనము లేకపోయెను, తడవు గావించుచున్న కొలఁదియు నామనము దురభిప్రాయము మఱియు నధికము కాఁదొడంగెను. కర్ణశూలములుగా పలుకరాని మాటలు పలుకుటయు, నవి వినుటకు నా హృదయం బోర్వక యేమేమైన నగునుగాక పోవుటయే మేలని యెంచినవాఁడనై యుష్మదీయుని మనంబున సంశయము విడని కతంబున గీగీచి యీవలఁబెట్టి దైవముపై భారమునువైచి యీమెను పర్ణశాలయం దొంటరిగా విడిచి రామభద్రుం డరిగిన దిక్కునకుం బోయినాఁడను. సమయము నిరీక్షింపుచు సమీపకాననం బొందియుండిన రావణుండు నేను జనకనందనను విడిచిపోవగనే కపట సన్న్యాసివేషముఁ దాల్చి భిక్షకువచ్చినవాని చందమున పర్ణశాలఁజేరవచ్చి సీత నిజమైన యోగియే యని యెంచి భిక్షపెట్టుటకై నే నేర్పఱచిన హద్దును దాఁటి రాగానే స్వస్వరూపముం దాల్చి, తన యాకృతింగని మూర్ఛిల్లిన యీమెను రథముపై నిడుకొని లంకాపురంబున కేగెను. నేను రామునియొద్దకరిగి జరిగిన వృత్తాంతంబు విన్నవించితి. అంతట నతండును దిగులొంది మాయామృగవృత్తాంతంబుం జెప్పెను. ఇరువురమును పర్ణశాలకువచ్చి చూడగా సీత లేదయ్యె. పిమ్మట యీమె పోయిన తెఱంగు తెలుసుకొనుటకును, రావణసంహారముఁజేసి యీమెను వడయుటకును నెన్నియో పడరాని పాట్లుపడి దేవుని కటాక్షవిశేషంబున నెట్లో జయమునుపొందినారము. కాఁబట్టి భూపుత్రి స్వభావమును నేను బాగుగా నెఱుంగుదు. కావుననే యిపుడింత భయము నొందుచున్నాను. విను నమ క్రమములో తిగఁబూనికి పోయెడివానికి చూపుగలుగునెడ భయమేమిటి? రామునియాజ్ఞ మీఱరానిది. తదర్థమై యెట్టి విపత్తువచ్చినను దాని ననుభవించియే కావలయును. ఇంక చింతించుటచే ప్రయోజనము లేదు గదా!" యని కండ్ల నీళ్లు రాలుచుండఁబలికెను.

— భరతుఁడు సౌమిత్రి నూరార్చుట —

ఇట్లు మహాదుఃఖాక్రాంతుఁడై లక్ష్మణుండు చెప్పిన మాటలు భరతుండు విని జాలిఁగొని తననుం దద్విషయమున నత్యంతతీవ్రముగా దుఃఖము పొంగి వచ్చుచుండగా ప్రయత్నమున కొంత యడఁచుకొని దీనవదనుండై "తమ్ముఁడా! సకల విషయములయందును నుత్తమోత్తముఁడై ప్రవర్తించుచున్న మన యన్నగారు ఈ విషయమున పొరబడి తప్పుదారిఁ ద్రొక్కినాఁడుగాఁ పాడు చాకలివాని దుర్వాక్యము లోకపెఱగా

దలంచి గోరంతను గొండంతగాఁ దలంచి దానికై యింతటి గొప్పక్రూర కృత్యంబుఁ జేయించి నందువు ఇది యా మైథిలియొక్క దుష్కాల మహిమ. యేమనవలెను గాని చేయుటకానేరదు. మనవంశము నైనంతవరకునుం జెప్పినారము. మన విన్నపములు బూడిదలోన హోమమునవలె వ్యర్థమయ్యెను. ఏమిచేయఁగలము? సోదరా! రామచంద్రుని యాజ్ఞ నెవ్వ రుల్లంఘింపఁగలవారు? ధర్మశీలుండైన యామహాత్ముండు తెలియని న్యాయ మేదియును లేదు. సర్వజ్ఞుండైన యాతఁడే యిట్టుల చేయవలసినదని చెప్పినంతట దాని నౌననిగాని, కాదనిగాని యాక్షేపింపఁగలవా రెవ్వరుగలరు? జనులకు శుభాశుభంబులు దైవికముగా తటస్థించుచుండును. అవి వచ్చుటయుం బోవుటయు మన యిచ్ఛానుసారముగా జరుగదు. ఎవ్వ డేది కలుగవలయునో యాదశ కలుగక మానదు. దాని ఫలము మనుజుం డనుభవించితో తీఱవలయును. సీత సకల సుగుణోపేత జగన్మాత కీర్తివిఖ్యాత మహాజ్ఞానియు సద్వంశ సంభవుండును, దిగంత విశ్రాంత యశోధనుండును, ధర్మాత్ముండును నైన జనక మహారాజునకు ప్రియతనయ రవివంశసంభవ రాజశ్రేష్ఠుండును, బహుతర శుభలక్షణ పరిశోభితుండును, నిష్కళంక కీర్తిపూరిత దిగంతరుండును, న్యాయ ప్రవర్తనుండును నైన దశరథ మహావల్లభునకు కోడలు దివ్యకల్యాణ గుణాభిరాముండును, నీలనీరద శ్యాముండును నద్వితీయ శౌర్యధైర్య గాంభీర్య పరాక్రమ, దయా. శాంత ప్రజ్ఞాశాలియుండును నైన రాఘవేశ్వరుని యర్ధాంగి. మహాపతివ్రత సుశీల పుణ్యచరిత్ర అట్టివంటి యాసాధ్వీమణి పదునాలుగేండ్లు వనవాసముచేసి దుష్టరాక్షసులవలన కలిగిన కష్టములన్నియు ననుభవించి ఎట్టకేలకు యాదిక్కులనుండి విముక్తినొంది భర్తతోగూడి సుఖముగా పురంబునకరుదెంచి పట్టాభిషిక్తుండైన నాథునకాంతయుం ప్రియుంబుగబుగ వర్తింపుచు, "ఇంక నెల్ల యిడుములుం దీఱెను కష్టకాలము విడిచి పోయినదిగదా!" అని సంతోషముతో యిష్టభోగంబుల ననుభవించు చుండుటను దైవము చూచి సహింపలేక వెండియు నరణ్యముల పాలు గావించి వెతలొందింపఁ బూనెను. మన మేమిచేయఁగలము? సర్వమును భగవత్సంకల్ప ప్రకారము జరుగుచుండును. కాని యన్యథా యే కార్యమునుం జరుగదు. పరమేశ్వరుం డాపుణ్యశీల నెట్టులకేయు నెంచి యుండెనో యట్టుల గాకమానదు. కాబట్టి యాశోకమును గూర్చి,

నీవుగాని, నేనుగాని, మఱియెవ్వరుగాని, ఎంత చింతించినను, పరితాపమును పొందినను నిష్ప్రయోజనము లక్ష్మణా! మనంబు దృఢముఁజేసుకొని రఘునందనుని యాజ్ఞను నెఱవేర్చుట కర్తవ్యము. పాపమునితలంచి మన మొకవిధముగా నెంచి చెప్పఁబోయిన యది మఱియొక విధముగా పరిణమించుచున్నది. సీతను రక్షించుటకై మనము ప్రయత్నించిన దానికై రామచంద్రుండు కంఠమును ద్రెంచుకొనఁబూనెను ఒకసంకటమును మాన్పఁబోయినచో దానికంటె గొప్పదగు మఱియొక కష్టముకలుగునట్లు తటస్థించుచున్నది. పరమేశ్వరుం డెట్టుజేయ నెంచియున్నాఁడో యవ్విధంబున జరుగగలదు. ధైర్యమును విడువక నీకు నియమించిన కార్యమునుదీర్చి నడిచిన వర్తమానమును వచ్చి విన్నవింపుము. సూర్యచంద్రాది నవగ్రహంబులును, భూమ్యాకాశంబులును, దిక్పతులును, రుద్ర, వహ్ని, యమానిలులును, వసువులును, పంచభూతంబులును, పరమపతివ్రతయు, సకల సుగుణసందోహ నివాసయు, పుణ్యశీలయు, నిష్కళంక స్వాంతయు, నిర్దుష్ట ప్రవర్తనయు, లోకమాతయునైన జానకీ మహాదేవికి యేకీడునుం గలుగనీయక రక్షింపుదురుగాక! ధర్మంబు జయించునుగాక. అనుజా ఆలస్యముఁజేయకుము. అప్రమత్తుండవై యత్నీకృత కార్యమును పూర్ణముఁ గావింపుము'' అని రాల్పడిన కంఠధ్వనితో చెప్పి యనుజ్ఞనొసంగెను. భరతుండును సౌమిత్రియుం జింతాకులిత మానసులై పలుకుచున్న మాటలవినుచున్న శత్రుఘ్నుండు శోకాకుల మానసుండై మానవతియు సకల భోగంబులు ననుభవింప వలసినదియు దోషరహితయు, సౌశీల్యవతియునైన మిథిలేశనందనకు గలుగఁబోయెడి దుర్దశను దుఃఖమునుం దలంచి గుండెలు తల్లడిల్లగా కన్నుల జోటజోట శోకాంబువులు జాఱుచుండగా నేమియుం బలుకక మౌనముద్ర దాల్చి తలవాంచి నిలిచియుండెను. అపుడు లక్ష్మణుండు విధిలేక యెట్టి కఠినకార్యమును దానే చేయవలసినవాఁడై యున్నందున, కన్నులు దుడిచికొని భరతునకు నమస్కరించి తమ్ముని గాఁగలించి వారియనుమతినివడసి కళంకముతోఁగూడిన మానసంబుతో, కళాహీన ముఖంబుతో, ముందుపోవని గమనముతో, నల్లట్టాడుచున్న తలంపుతో, గదలి సీతాదేవియుండు సౌధంబునకుఁ బోయెను. భరత శత్రుఘ్నులు లక్ష్మణుని వీడ్కొలిపి, నిర్నిమిత్తముగా జానకీదేవికి కలిగిన యాపత్ప్రవ

మును గూర్చియు, రామచంద్రుని కామె మొదల గలిగిన నిర్దయాత్వం బునుగూర్చియు నొకరితోడ నొకరు చెప్పికొనుచును, దీనమానసులై కదలి తమ తమ మందిరంబుల కరిగి, సీతాదేవికి కష్టములు నివారింపు మని భగవంతుని బహువిధంబుల బ్రార్థించుచుండిరి. రామచంద్రుండును, పూర్వోక్త ప్రకారంబున లక్ష్మణునిఁబనిచి నిజసౌధంబునకుం బోయెను.

ఇట్లు లక్ష్మణుండు సీతాదేవియున్న సౌధమునకరిగి, నిరాడంబరముగా లోపలప్రవేశించినుండగుచున్న సమయమున నచ్చటి పరిచారికలు సౌమిత్రి రాకంగని పరుగు పరుగున జానకియొద్ద కరిగి దండముఁబెట్టి "దేవీ! మీ ముద్దు మరదియైన సౌమిత్రివచ్చుచున్నాఁ"డని యెఱింగించిరి. సీత వారిమాటలు విని, యులికిపడి తనలో "ఏమీ? లక్ష్మణుండు వచ్చుచున్నాఁడా? అతఁడెప్పుడును నిట్టి సకాలములయందు కారణము లేక వచ్చెడివాఁడు కాఁడు. ఏమినిమిత్తమై యుండును? ఏ విషయమున నంత యావశ్యకమైన పనిగలిగివచ్చెను?" అని యాలోచించి చెక్కుంద్రు వెలులు సేవ సేయుగా మహావిలాసముతో హంసతూలికాతల్పంబుపై మృదుల పర్యంకస్థంబగు తలగడ నాని కూర్చుండి, నిజకేలకు చామరలు గఱపి యు, సంచలకు నడలునేర్పియు, గోరువంకలచేఁ బలికించియు, మృగశాబకంబులకు లేఁ బచ్చిక మేతఁబెట్టియు, నిజాజ్ఞానుసారంబుగా పరిచారికలు వర్తింపగా, పాటలు పాడెడివారలును, నాటలాడెడివారలును, నైప్రియసఖులు చిత్తంబు పల్లవింపఁ జేయుచుండగా వినోదింపుచు కాలము బుచ్చుచున్నయామనుకుమార సుందరగాత్రి యట నప్పుడు జరుగుచుండిన పనులన్నియుం జాలించి, కటాలునఁ శయ్యపైనుండి లేచి తగిన మరియాద చొప్పున వర్తింపుమని యచటి పరిజనుల నియమించి, తానును మరదిరాక నిరీక్షింపుచు నిలిచెను. అంతలో లక్ష్మణుండు నామె యున్నయెడకువచ్చి వదినెగారినిఁ గని యామె పాదారవిందములకు సాష్టాంగముగా దండప్రణామంబులు చేసి నిలిచెను. సీత మహానందంతోమనముతో మరిది నాశీర్వదించి యుర్వీపీఠంబుపై నాసీనుం గానించి మందహాస సుందరవదనారవిందయై మరదినిఁ గని యిట్లనియె.

—• లక్ష్మణుండు సీతతో తన రాకకు కారణంబుఁ జెప్పుట, •—

మరదీ! సుమిత్రానందనా! ఏనాఁడును నీవు యిట్టి సమయమున నిచ్చోటికి కాకస్మికముగా వచ్చినదియే లేదు. నేఁడు తలఁపని తలంపుగా

నీవువచ్చుటవలన నేదియో యాగత్యమైన పనికలిగి యుండవలయు నని తోఁచుచున్నది. నేను తలంచినది సత్యముగానే యుండునా? ఏమి కారణము? పనిలేక వచ్చెడివాఁడవు కావు. సద్యమయంబు నెఱింగింపు" మని యడిగెను. అసాధ్వీలాపము లటుల నడుగుటయు, నామె యామాయకపు పలుకులను, తాను చేయఁబోవుచున్న నిష్ఠూరకార్యమును, తలఁచి లక్ష్మణుఁడు నామె చెందఁబోవు దుఃఖమునుం దనలోఁదలంచి స్వాంతమున మతికంపించు చుండగా నతఁడు మనోవ్యాకులమును మీరాఁకి దాఁచుకొని లక్ష్మణుండు ప్రయత్నముతో లోలోన నడంచుకొని లేని సంతసముం దెచ్చుకొని వినయముతో, "అమ్మా! మహాయశస్వియైన రఘుకుల శేఖరుని యాజ్ఞచే నీకొక శుభవార్త చెప్పుటకును తత్కార్యమును నెరవేర్చుటకును నైవచ్చి నాఁడను. అది యేమనగా, సీతాంతకు పూర్వ మెప్పుడో, రామచంద్రుని తో, వనంబుల వింతలు కనిరావలయునని కోరికపడి రెండుమూఁడుసారులు చెప్పి ప్రార్థించితివఁట, ఆమాట నింతవరకును మఱచియున్న మఱచియుండి యిపుడు జ్ఞాపకమునకు వచ్చెనఁట. నన్ను బిలిచి యీవృత్తాంతమును చెప్పి, "లక్ష్మణా! మీవదినె గర్భిణియై యున్నది. ఇట్టి సమయమున నేనాల తాంగలోరిక దీర్చకుండుట న్యాయము కాదు. మున్ను వనంబులం గనుట కు కోరియున్నమాట యిపుడు జ్ఞాపకమునకు వచ్చినది. కావున నీవు రథము నాయత్తము చేయించి మీవదినెను తోడ్కొనిపోయి యారణ్యాం బువనంగల వింతలంజూపి సంతోషమును నొందించి తోడ్కొనిర"మ్మని చెప్పిపంపెను. తత్కారణంబున నిపుడు వచ్చినాఁడను. రథము సయి తము ప్రయాణమునకు సిద్ధము గావింపఁబడినది. రామాజ్ఞ ప్రకారము ఆలస్యముఁజేయక యిపుడు గమ్ము. పిలుచుకొనిపోయి కావలసిన చోటుల గనుపఱచి మరలఁబెట్టుకొని వచ్చెద"నని చెప్పెను. సీత యాశ్చర్యము కలిగెను. తనలో "ఔరా! నా ప్రాణవల్లభుఁడైన రామచంద్రునకు కెంతటి జ్ఞాపకమున్నది; ఆమాటను నేనెన్నఁడో మఱచినాను. నాయందుంచుకొనుగల ప్రేమం జేర్పను లావసన నిప్పుడింత శ్రద్ధతో నాకోరిక ము నెఱవేర్ప దలంచెను. రామచంద్రునకు నాయందుగల యనురాగం బనన్యమైన దనుటకు నింతకంటె దార్ఢ్యము చాలదా?" యని తలంచి సౌమిత్రితో "మిక్కిలి సంతోషము మఱియు ప్రాణవల్లభుండు నాయందు తనకుంగల కరుణా ప్రేమంబులు తెలియులాగున యిప్పుడు, పూర్వ

మొన్నటి యడిగినమాటను మఱువకుండ శ్రద్ధతో నన్ను నాకోరికఁదీర్చు టకై యనుచు నెంతయు మేలు కార్యముగదా! ఆ దయా స్వరూపునకు నమస్కరించుచున్నాను. ఇదివఱకును మఱచియుండినను, ఆ విషయము నీయాగమనము వలన మరల తలంపునకు వచ్చినది. నాకును చాల ప్రియముగా నున్నది స్వామి యనుజ్ఞ ప్రకారము నన్ను తోడ్కొనిపోయి యరణ్యవిశేషములం జూపి యానందింపఁ జేయుము. ఇంక తడవుచేయ వలదు. శీఘ్రముగా రథము సాయత్తంబుఁ జేయింపుము నేను తర్కితముగాఁబోయి. అత్తలయొద్ద ననుజ్ఞఁబుచ్చుకొని ప్రయాణమై సిద్ధముగా యుండెద" నని చెప్పిన లక్ష్మణుండు వల్లెయని యరిగె నంతట సీత తన చెలుల కావృత్తాంతము నెఱింగించి త్వరితంబుగా వస్త్రభూషణాదు లలంకరించుకొని, చెలులు వెంట సేవింపుచు వచ్చుచుండఁగా తన పెద్ద యత్తగారైన కౌసల్యాదేవి భవనంబున కరిగెను. అమ్మయమున తక్కిన యత్తలైన కైకయు సుమిత్రయు నయిత మచటికే వచ్చియుండిరి సవత్నులు మువ్వురును సంభాషించుకొనుచున్నసమయమున జనకనందన వారియొద్దకు పోయి భక్తితో వరుసగా మువ్వురకును నమస్కరించి నిలిచెను, ఎప్పుడును రాని తనకోడ లధిక సంతోషముచే ముఖము వల్లవింపగా యా సమయంబున వచ్చుటను గూర్చి కౌసల్య యాశ్చర్యముఁ జెంది దీవించి కూర్చుండ నియోగించెను. కైకయును సుమిత్రయును ప్రొక్కుటయు వారును దీవనలొసంగిరి.

—* సీత యరణ్యావలోకమునకై పోవుట నత్తలతో చెప్పుట, *—

అంతట కౌసల్య సీతనుజూచి "జానకీ! నీవు యిదివర కెప్పుడును యిటువంటి వేళలయందు మాయొద్దకు వచ్చినది లేదు. అదియును గాక నేఁడు నీముఖమున సంతోష లక్షణములు పొడకట్టుచున్నవి, యోజింపగా దీనికేదియో నిమిత్తముకలిగి యుండవలయుననియు, ఊరక వచ్చిన దానవు గావనియుఁ దోఁచుచున్నది నేను తలంచినది నిజముగ నేఁ వచ్చిన కారణముం జెప్పుము" అని ప్రశ్నించెను. అప్పుడు సీత సవినోదంబున చిఱునగవు మొలయుచుండగా, వినయముతో కూడిన మృదువాక్యంబుల నిట్లనియె. "నేనొక కాలంబున మీ కుమారునితో వేడుకగా మాటలాడుచుండి ప్రస్తావవశంబున, నరణ్యములయందు బహు విధంబుల విశేషంబులు గలిగియుండు ననియు, వనవాసముచేసి

యలవాటుపడి యచ్చటి విషయము లెఱింగియున్న దానవగుటచే. పురవాసమని మెచ్చదగు దాని పట్టణమున వసించుట కన్నను, కానన వాస మానందకరముగా నుండుననియు వర్ణించి, నామనంబున కోరిక బొడమచున్నది కావున నన్ను తోడ్కొనిపోయి యొకసారి యడవుల యందలి వినోదములం జూపవలయును" యని వేడితిని. రాముఁ డుల్లసించుచునగి "అట్లే! కానిమ్ము. నినొకసారి యరణ్యమునకు వెంటబెట్టుకొని పోయి యచ్చోటి వేడుకలం జూపెద" నని యప్పటికి నామనంబు సంతుష్టినొందు లాగునఁ బల్కెను. పిమ్మట నేనా విషయమును మఱచి మరల నెప్పుడును బ్రస్తావించిన దానను కాను. ఇవుడన్ననో యప్పటి నాకోరిక తనకుఁ దానె గలిగినట్టి సమయము వచ్చినది. నేఁడు మీచెంతయుండు నాఁటి నా వేడికోలును తలంపునకుఁ దెచ్చుకొని నాయానఁదీర్పఁ దలంచి, నన్ను గొనిచని యడవులందలి వింతలు విశేషములుంజూపి తోడ్కొనిరమ్మని యనుమతి నొసంగి సౌమిత్రిని నాయొద్దకుఁ బంపెను. ఈవృత్తాంతమంతయు నాతో చెప్పి ప్రయాణమై సిద్ధముగా నుండుమని సఖుఁడగు నాయుత్తముఁ జేయుటకై లక్ష్మణుండు పోయియున్నాఁడు. అతఁడు వచ్చుటకు లోపల మీకీ విషయంబుఁ జెప్పి మీయనుమతి నొంది పోవుటకై యిప్పుడిచటికి వచ్చినదానను. నాయందు దయయుంచి యనుమతి నొసంగవలయునని వేఁడుచున్నాను" అని పలికెను.

ధరానందన చెప్పిన యీమాటలు వినఁగానే కౌసల్య మనంబున విస్మయమును, దిగులును, భయమును, సంశయమును సంకురించి యేమియుం బలుకుటకుఁ దోఁచక కొంత తడవు నిర్విణ్ణయై మౌనముతో నుండి పిమ్మట సమాళించుకొని సీతనుజూచి యిట్లనియె.

—• సీత ప్రయాణమునకు కౌసల్య తన యసమ్మతిం దెలుపుట. •—

"అమ్మా! జానకీ! నేఁడు నీపలికిన క్రొత్తమాటలు వింటిని. పదునాలుగేండ్లు భర్తతోఁగూడి యరణ్యవాస మొనరించి నానా కష్టములను సనుభవించి యా విపత్సముద్రము నెటులనో దాఁటి పురంబునకే తెంచిన దానవైన నీవు కసివి నొందక కానలను చూడవలయునని కోరుటయు, అటుల కోరగానే యన్ని విషయములు నెఱింగినవాఁడైన నీపతి యా యపేక్ష వలదని చెప్పక నీవు కోరినటుల చేయుటకు సమ్మతించుటయు, నిది యెపుడో జరిగిన సంభాషణమైయుండియు దాని నిప్పుడంత

తలంచుకొని రామచంద్రుఁడు నిన్ను వనంబునకుఁ బంపుటకు నిశ్చ
యించి యనుజ్ఞ నొసంగి లక్ష్మణునిఁ బనుచుటయుం దలంచగా నాబుద్ధికి
మహా విచిత్రముగాఁ దోఁచుచున్నది. సీతా! నీకోరికను వినగా లోకము
న నెవరికిని వింతగా తోఁచకుండును? అడవులలోని సుఖము నెఱుఁగని
దానవు కావు గదా! అన్ని కష్టములు ననుభవించియున్నావు. అటువంటి
నీకు గహనసంచారానందము తనివోక తపనవి యేమిగాఁ దలంచి యీకోరి
కం గోరి యడిగితివి? ఔరా! వెఱ్ఱిదానా! ఇట్టి యాన యెవరికైనం గలు
గునా? భర్తను యీవిధంబున వేఁడుదురా? బాగు బాగు. ఆరాముఁడు
కాను పసిబాలుఁడా? జ్ఞానవృద్ధులును, యుక్తాయుక్తంబులం దెలియని
మూఢుఁడా? వివేకధుర్యుఁడును, సర్వధర్మవిదుఁడును, నగునుగదా! అటు
వంటివాఁడు నెఱింగియుండెనో. తెలిసియుండియు మాటదాన కాశఁగొని యడవు
లం జూడఁబోయెదనని యడిగినంత మాత్రమున పోనిచ్చునని కలవోసం
గుట యెట్లు? తగునా? ఒకవేళ చూడఁబోవయు నని తలంచినను దానికి
సమయానుకూలములు కలుగవా? ఎప్పుడు తలంచిన నప్పుడే యటువంటి
పనులు చేయుట నీవంటివాని కర్హమా? నీవు వనంబునకు నిప్పుడు
పోవు దయాటంక మొకటియున్నది. అది నీకుఁగాని నీభర్తకుఁగాని తోఁచ
లేదా? ఆయమ్మ నిపుడు గర్భవతిగా యున్నావు. ఇట్టి సమయమునందు
నా? యోగ్యలక్షణమున కరుగుట; యెట్లు నరివదును? చూలాండ్రు ప్రసవిం
చునంతవరకు నెచ్చటికిం బోరాదనియు నెల్లి కాలువలు దాఁటరాదనియు,
భయంకర ప్రదేశములు చూరరాదనియుం బెద్దవారలు చెప్పుదురు.
ఎవ్వరైనం బోవఁదలంతురా? ఒకవేళ నవాలోచితముగా నీవుపోయినను,
పతిగారు నను లోకులేమని పలుకుదురు పసిదగుటచే సీత తెలిసుకు గహా
న [illegible] పర్యాయము దెలిసిన యామె యత్త లేమి చేయుచుం
డిరి? గర్భవతిని పోరాదని వారించరాదదా? ఎటుల నేనని కలుగునో
నందరి? ఇంత సూత్రము తమకు తెలియదా! రాము మందసిన నిరాక
రించినట్లున్నా? ఇదికాదని తాత్పర్యము. ఇందు సీత తప్పిదమేమి లేదు. రా
మునిని నేనమిలేదు, ఈనొట వసంతములం గారవ్యారులయం జే యున్న
ది యేదైన నొకటిబోయిన నిమిత్తమైనచో దానికి వాకే బాధ్యు'' లని
మాటకుండుదురా? దీనికి నేను సమ్మతింప నొల్లను సుమీ! మొదటి
మాట నీవు కోరిన విషయమే యొంచినకాను. రెండవది నీవుపోయినచాలి

వచ్చుటకిది తగిన సమయము కాదు. కాఁబట్టి యిప్పట్టున నీయుత్సాహమును మానుము, నీవు ప్రసూతవై కొంతది దినములు గడపినంతట నేదో యొక సమయమున పోయి నీయిష్టప్రకారముగా తిరిగి చూచివత్తువు గాక. అంతమాత్రమే కాని యీసమయంబున నరణ్యములకుఁ బోవుట మిక్కిలి యనుచిత కార్యము. వలదువలదు సీతా! నీవు మంచి చెడుగులు తెలియనిదానవు కావు. బుద్ధిమంతురాలవైన జెప్పినదానికి మారుగాఁ గాని యిట్టుల చేయఁదలంచుట క్షేమకరముగాదు. కావునఁ బెద్దలమాటలు వినక నిరాకరించుట తగునని భావింపుము. నేను నీయొక్కయు, నీపతియొక్కయు, నీమరుదుల యొక్కయు మేలు నెప్పుడును గోరుచుండు దానను. ఎవ్వనికైనను మీలో నొక్కరికిగాని యేమి యపాయము పుట్టకలిగినను, కలుగునని తోచినను, నా మనంబు సైరింపదు కావున నేనేను యింతమాత్రము నీకు చెప్పినదానను. నీవు నా మాట వినకుండిన బలి యుక్తాయుక్త విశేషంబులను గ్రహింపఁగలుగు నేనవశ్యకము. దాని వలననే యీకార్యము మన్నింపుమా! కాదా? యనుట వినఁదగును. నీలో నీవు బాగుగా నాలోచించుకొనుట యగునని నాకుఁదోచిన మాటఁజెప్పితి. అటుమీఁద నీ పతియిష్టమును నీయిష్టము నెట్లాగునో యట్లుఁజేయుఁ" డని సీత ప్రయాణము తనకు సమ్మతము కాకుండుటను స్పష్టముగా తెలియబఱచెను. ఇట్లు కౌసల్య తన యభిప్రాయమును చెప్పి ముగించఁగానే కైకేయి జనకనందన నుద్దేశించి యిట్లనుగా చెప్పెను.

— కైక సీతాదేవి ప్రయాణమునకు తన యనుమతిం దెలుపుట. —

"అమ్మా! మైథిలీ! ఇంతవు కౌసల్యయొక్కగారు మాటలాడుచున్నందున నడుమ నడ్డుగా జొరఁరాదని యూరకుంటిని. ఆమె చెప్పినదానికంటె నేనధికముగా చెప్పఁదగినదియుం జెప్పఁదగినదియు నేదియును లేదు, కాని మైనను నాకు దోఁచిన రెండు మాటలం జెప్పెదను. శ్రద్ధతో వినుము. లోకములో నీవంటి భోగముల ననుభవించుట కర్హులైన యువతులు వేడుకపడిన యెడల కొంతతడవు వినోదముగా నుద్యానవనములందో, పుష్పవనములందో మందయానంబున విహరింపఁ గోరుదురు. కాని నీవలె గర్భవతులై యుండు కామినులు శ్రమమున కష్టతరం బగునట్టి కంకర శిలాకంటక సమూహంబైన దుర్గమారణ్యంబులం జూచుటకును వానియందు తిరుగుటకును నిష్టపడరు. అరణ్య

షులు చూచు సమయము వేఱు. ఇట్టికాలమునగాదు. ఇపుడునీ వాఱు మాసముల గర్భవతీవిగా యున్నావు. భీకర దుష్టసత్వముల ఘోరధ్వనులు వినుటచే నిమిషంబున కొకవేళ జంకుగలుగును. గుండెలు తల్లడిల్లును. గర్భవతి కదిమంచిదికాదు. అదియును గాక శరీరమునకు గాసి కలుగునట్లు ముండ్లతుప్పలందును, కఱుకు రాళ్ళలోనను నడుచుచు గొప్ప తిప్పగహన సంచారమనిన యల్పకార్యముగాదు. మంచివారలకే కష్టముగాతోచును. పురుషులు సయితము శ్రమనొందుచుందురు. నీవు సాధ్వీమణీ! నీవన్ననో మిక్కిలి సుకుమారగాత్రవు. నీదేహము కుసుమకోమలము. తలంబులన్న చిగురుటాకుల కెనయైనవి పైని గర్భవతివి. నుంత శరీరమునకు కష్టము సోకిన సహింపలేక యున్నారని నిట్టూర్పుచుందుదానవు. ఇప్పుడుపోయి యచటనుండి తిరిగి రాదగిన సమయమునగునా? ఆకష్టము నోర్వగలవా? కష్టసుఖములు మాట యెట్లుండినను నాలాంట్రు ప్రవర్తించువారమును. కానలు నేనుం దాటరాదనియు, నడవులు చొరరాదనియు దెలిసినవారు చెప్పుచుందురు. ఈమాట మామయ్యగారు ముందే చెప్పినది. ఇట్టియసందర్భము లెన్నియోకలిగియున్న సమయమున నాలోచింపక ప్రయాణమునకు సిద్ధపడి చెప్పవచ్చుట నామనంబున కెంతయు వింతగా దోచుచున్నది కాంతామణీ! వేయిమాటలేమిటికి? గాని నాయభిప్రాయమును దృఢముగా దెలుపుచున్నాను. ఈసమయమున నరణ్య సంచారమునకై నిన్ను పంపుటకు నామనంబున కిసుమంతయు సమ్మతముగాదు. కావున నే ననుమతింపఁజాల''నని యెను.

— సీత ప్రయాణమునకు సుమిత్రయు సమ్మతిం దెలుపుట. —

కైకేయి చెప్పినదంతయు జెప్పి యైనంతట సుమిత్ర భూమిజం జూచి ''శుభాంగీ! మిథిలేశ కుమారీ! నీ వెంతయు సహాయకరాల వనుటను నేనిపుడు స్పష్టముగా దెలిసికొన్నాను ఎందువలన ననగా నిన్నువలె లోకంబున నిటువంటి కోరికను నేటి కాంతయుం గోరికొని పతిని యాచింపదు. ఈసమయంబున నీకు నుజ్ఞ యొసంగననేశ కారణమును ఇట్టి రామచంద్రునియందు తప్పు మోపుట న్యాయముకాదు, అతఁడేమిచేయును? మిక్కిలి ప్రియురాలైన భార్య నొంటిగాని యొకటి వాంఛించి యడిగినప్పుడు ప్రపంచంబుననే నెవఁడు సమ్మతించి యాకాంక్షను దీర వేర్చి సంతోషమును బొందింపక నిరాకరించును? గర్భయుం దొలి

సీనవాఁడయ్యెను ఇపుడు నిన్ను పనుచుట కూడదనుట యెఱింగియుం డియు నీయందుఁగల యనురాగాతిశయమునం జేసి యడ్డుపలుకలేక రాముఁడు నీకనుజ్ఞ యొసంగెను గాని యితరము కాదు. అతఁడేమి చేయు ను? తిరస్కరించుట కష్టము కదా! దీనికై యాతనిపై నేను నేరము మోపఁజాలను కాని ఈదోషము కొంతవరకును లక్ష్మణ భరత శత్రు ఘ్నులయందు గలదని చెప్పవచ్చును. ఏలనన, తాము యన్న ప్రియంబుక తన యోజింపకయో, పొరబడిన కారణముననో దురభిప్రాయము గలిగి యొక కార్యమును చేయఁదలంచి నపుడు వారు తాము నుంతలనుడి తద్విధంబు నెఱింగియు నది యటుల చేయుటవలన కీడుకలుగు ననుటను విశదీకరించి, యాతని మనస్సున కావని కూడదని తోఁచునటుల నచ్చ చెప్పవలసి యుండును. అటులచేయుట న్యాయమయ్యు వారావిషయమున శ్రద్ధవహింపక యతఁడు చెప్పిన మాటలన్నియు నప్పైవిని తలలూఁచు చుండినది తప్పుకాదా! ఎందువలననో చెప్పినవారు కారు. అంతమాత్ర మేకాక, నిన్ను పిలుచుకొని పోవుటకును, మహారణ్యంబులలో త్రిప్పి యచటి వింతలుచూపి తోడ్కొనివచ్చుటకును లక్ష్మణుండు తానె పూ నెను. ఇది వారియందుగల లోపమని నాయభిప్రాయము. వారి మాట యటుల నుండనిమ్ము, నీవు తలంచుటను గురించి యోచింతము. ఇదివర కెన్ని దినములో యడవులన్నియుం దిరిగి యెంతకాలమో గహనవాస ముఁ జేసి యుంటివి దుఃఖంబును సుఖంబును నెఱింగి. యరణ్యములందలి విశేషంబులును వింతలును చూచిచూచి తనివిఁజెంది "దైవమా! యీ కష్టము లెపుడు తీఱునో, ఎపుడు స్వపురంబునకుం బోయెద భాగ్యము సిద్ధించునో కదా!" యని చింతింపుచుంటివి భగవత్కృపా విశేషంబున విఘ్నల పూర్ణ వనవాసక్లేశమహాసముద్రము నిట్లోగడచి పతితోడఁగూ డి సుఖముగా మరలివచ్చి పురంబుఁ జేరిన దానవు అటుల కానలలో నెల్లపుడును వింతల గనుచుండిన నీకు వెండియు నరణ్య వినోదంబులం గన తలంపు గలుగుట వింతగాయున్నది. పూర్వముచూచిన విశేష ములకంటె యిపుడెక్కుడు విశేషములేవి గలిగియుండును? తలంచితివి! అడవులలో నంటిటి విశేషము లెవ్వి గలవి? ఇదియు నొక కోరికయె య గునా? శిరీష కుసుమ సన్నిభ శరీరవైన నీ వెక్కడ? ముండ్ల కంపలును, [illegible]రాళము గలదియు, చొరశక్యముగాని లతావల్లికములచే నిండినది

యు, పులులు సింగములు మొదలైయున్న క్రూర మృగములు వసించు చుండునదియు నైన యరణ్యమునకు దిగుటెక్కడ? తెలిసియో తెలియకనో యొకవేళ నేదైనను నాకుఁగోరిక నీవడిగినపుడు వానిని గూర్చి యుచితమా యనుచితమా యనునది మేము చక్కఁగా విచారింపవలయును. తటాలున సమ్మతించి యనుజ్ఞ నొసంగకూడదు కదా! ఇది నీ బుద్ధికి న్యాయమని తోఁచినను మాకుగాని లోకమునకు గాని యటుల తోఁచదు ఎందువలన? ఇటువంటి పనిచేయుట కిది తగిన సమయము కాదు. అడవులు గాని యడవులలోని వింతలుగాని కొఱవడి పోవునవి కావు. లోకంబున నరణ్యంబు లెంతవరకు నుండునో యంతవరకును వానిలో కలిగియుండు వింతలును విశేషములును గలిగియేయుండును. మించిపోవునవికావు. దానికై వేగిరపడ నేమిటికి? ఏకార్యము నాలోచించినను, చేసినను నది క్షేమకరమైనదిగా నుండవలయును, అర్థమగునా? కాదా? యనుట బాగుగా దలంచి దృఢముగా నిది యుక్తమని నిశ్చయింపఁబడినప్పుడే యాపనిని జేయవలయును. "ఇప్పుడీ పని యుక్తము కాకపోవుట కేమికారణము?" అని యడుగుదువేమో! దీని కెన్నియో నిమిత్తములు గలవు. కాని వానిలో రెండు విషయము లిపుడు ముఖ్యములు. మొదటిది భయంకరారణ్యములను చూడఁగోరుట మంచిది కాదనుట, మఱియొకటి ఇప్పుడు నీవు గర్భిణివిగా యుండుటచే యొకవేళ యటుల పోఁదలంచినను, పోఁగారాదనుట. ఎపుడుగాని జ్ఞానవృద్ధులైన పెద్దలు చెప్పియుండు ధర్మములను నిరాకరించి స్వతంత్రముగా ప్రవర్తించుట హానికరమనుటను దోషమనుటను జ్ఞప్తియందుంచుకొని యేపనినైనను చేయవలయును. చూలుదాల్చిన స్త్రీలు కేశమాత్రమును శరీరమునకు శ్రమము గలుగఁగూడదు, మిక్కిలి జాగ్రత్తగా బాగు వర్తించుచుండవలయును. తొందరపడి వారేదేని ప్రయాసకరములగు పనుల నొనరించిరేని పిమ్మట నొకవేళ నేదో యొకవిధమైన హానికలిగినను గలుగవచ్చును. ఇటువంటి యాటంకములు లెన్నియో గలవు. కాబట్టి యో సీతా! నీవు తలంచి యడుగవచ్చిన పనికై యడుగుటకు నేను సమ్మతించి యనుజ్ఞ నొసంగ నొల్లను" నా మాటలు నిరాకరించి పోఁదలంచినచో మేమేమియుం జెప్పఁజాలు" మని చెప్పెను.

ఈప్రకారము కౌసల్యాకైక సుమిత్రలు ముప్పురును నేక వాక్యముగా తన ప్రయాణమున కాటంకములైన మాటలుచెప్పి తమయను మ్మతి నతిక్రమింపకుయు సీతాదేవి సద్యోమనస్కయై తనతో యించుక యాలోచించి, ఎటులనైనను వారిని సమ్మతిపఱచి యనుజ్ఞం గొనవలయు ననెడి తలంపుగలదై వినయముగా నిట్లనియె.

—• సీత యత్తలను సమాధాన చిత్తలంజేయుట •—

"అత్తగారా! మీరు నాహితముఁగోరి యిప్పుడు చెప్పిన మాటలన్నియును వాస్తవములు. ఇట్టి నాయుద్దేశమున కాటంకముగాఁ బలికితి రని యేమంతయును నామనంబున చింతను పొందిన దానను కాను. పెద్దలైనవారు చెప్పిన నీతిని వినక దోషనియుం జేయుగాదనుట సంగతియు నేనెఱుంగుదును. సర్వజ్ఞులు తెలియను మఱుఁగరా దనుటయుం దెలిసిన విషయమే! కాని, అటులైనను నేనిప్పుడు ప్రయాణమగుటకు తగిన నిమిత్తము తెలియజేసెద గొప్ప కారణములేదు వినుఁడు:— నన్ను రఘుకుల శేఖరుండు కరిణాయుతమైన ఘనతలు నేటివరకును నా భర్తగాని చెప్పినమాటకు బదులుపలికి యెఱుంగను, ఏను గడయుం బతియేయని నిశ్చయమును గలదాననై నిర్మల చిత్తంబుతో నమ్మి యమ్మహనీయుని యాజ్ఞను వేదవాక్యంబుగా శిరసావహించి భక్తితో పాదసేవ చేయుచుండెడి దానను. ఇపు డరణ్యమున కరుగఁ దలంచిన విషయమున, నేనాశించుటయు తదర్థమై పోవుటయును ముఖ్యముగా నెంచి ప్రయాణమైన దానని యెంచవలదు. కూడినను కూడకున్నను రామాజ్ఞ ప్రకారము చేయుటచే యెందు ముఖ్యమని నాయభిప్రాయము. న్యాయమైనను, కాకున్నను దీనివలన నెన్ని సంకటములు పొసఁగినను నేను వానిని గురించి వగవక దృఢబుద్ధి గలదాననై యాకష్టముల నేనైన ననుభవించెదను కాని, శ్రీరామచంద్రుని యాజ్ఞ నతిక్రమించి వర్తించుటను నేను సమ్మతింపను. ఎవని పాదారవిందములను సదా నా హృదయంబున ధ్యానముఁ జేయుచుందునో, ఎవని ప్రత్యక్ష దైవముగా మనంబున నెంచి సన్ముత్తిగా సేవించుచుందునో, ఎవని యాజ్ఞ మీరుటకు దేవతలు సహితము భయపడుచుందురో, ఎవని వాక్యములు సకల ధర్మశాస్త్రోక్తము లన్నను నధిక ధర్మోపదేశంబులును, నాచరణయోగ్యంబులునై యనుసరణీయంబులుగా నాతలంపునఁ దలంచుచుండు

డునో, యెటువంటి మదీయ ప్రాణేశ్వరుండును, జగద్వందిత పుణ్యచరిత్రుండును, సకల కల్యాణగుణ పూర్ణుండును, దయా స్వభావుండును నైన రామభద్రుని యాజ్ఞకు వ్యతిరేకముగా నేను నడువఁజాలను. ఎపుడో కోరి యడిగియుండిన మాట నిపుడు తలంపుఁజేసి ప్రయత్నముతో మదీయ వాంఛితమును దీర్చి తోడ్కొనిరమ్మని లక్ష్మణుని బంపి యుండఁగా, యార్యాజ్ఞకు విరోధముగా నేనెటుల ప్రవర్తింపవచ్చును? పతివ్రతయైన స్త్రీ పతియాజ్ఞ నతిక్రమింపవచ్చునా? లోకులు నిందింపరా? మహాపాపము కాదా? ఈ విషయములన్నియు నాలోచించియే నేను ప్రయాణమైతిని, గర్భవతినై యుండుటచే రథముపైఁ బోవుటవలనను, నరణ్యమునం దిరుగుటవలనను, దేహమునకు శ్రమ కలుగుననియు, నడచినయెడల నొప్పుననియు, నదియునుం గాక, నావంటిస్థితిలోనుండు భామినులు నదులు వాగులు వంకలు దాఁట కూడదనియు, నడవులు చొరఁగూడదనియు, నటుల చేసినయెడల నేదేనియుం గీడు కలుగు ననియు మఱియుం బెక్కు విషయములు మీరు పలికితిరి. వానిని నేను గాదనఁజాలను. మీమాటల కెదురాడెడి దానను సయితము కాను.

అయినను నాపతియాజ్ఞను మీఱలేకయున్న కారణమున నింత దూర మనుజ్ఞ యొసంగుఁడని మిమ్ము వేడుచున్నాను. ఎట్లును నా వ్రతమునకు భంగము కలుగకుండు నటుల వర్తింపవలయును. ఇది నా యందలి ముఖ్య విషయము. ఎపుడు రఘువీరుని యాజ్ఞయైనదో, యప్పుడు పోయియే తీఱవలయును. లోకవందితుఁడైన యారాజచంద్రుని కరుణాపాత్రనైన నాకు విపత్తులేల కలుగును? పరమ పురుషావతారుండైన రాఘవేశ్వరుని స్మరించిన సకల కష్టములును నివారణమగునని వసిష్ఠాది మహామునులు పలుకుచుండుదురు. ఆరామునకు ధర్మపత్నినై యెపుడును రామనామ చింతనము దక్క మఱియొకటి తలంచి యెఱుంగనిదాననైన నాకు కష్టములు కలుగునా? ఏల కలుగును? ఆ విషయమై లేశమును నామనంబున నధైర్యము లేనేలేదు. ఇంతకాలము వరకును జాగ్రతగా జరుపుచుండిన నా వ్రతము నిపుడు నేనేల విడిచి వ్యతిరేకముగా వర్తించవలయును? ఇదియే నా దృఢాభిప్రాయము. కాఁబట్టి నాయందు మీపలుకులకు వ్యతిరేకముగా పలుకుచున్నదానన వని యెంచి నేరము మోపక దైవతుల్యుఁడైన నావిభుని యాజ్ఞాబద్ధనై ప్రవర్తింపవలసిన దాన

నమట భావించి కరుణయుంచి యనుజ్ఞ యొసంగవలయునని వేడుకొన
దను, నేనిట్లు నడుగుట తప్పుగాదు. ఇది పతియాజ్ఞ యౌనని నిరాకరిం
చుట ధర్మవిరుద్ధమగును, నింద్యమగును మహాపాపము. ఈ నమటను ముఖ్య
ముగా మీరు యోచించవలెను. నాలాంటి వనితలు నచ్చటికిని
పోరామియు నిపుడు న్యాయమార్గమునకు భంగకరముగా నడ్డుపెట్టు టయు
యుక్తము కాదు. నవవిశేషములు నామాట యెంత ముఖ్యమైనది నాకు పోయిన
నను పతి కాదనమనకు ...టువంటి చేయవలసిది విధి కావున నేను గాలిన
యుండునట్లు నేను మిమ్మెంతయు ప్రార్థించుచున్నాను. హానివృద్ధులు ప్రా
రబ్ధకర్మానుగుణములును, స్వశీలాంబును నగును. ఆ దైవము నాపాలి
టికి రామభద్రుండే యగును. అట్టి దైవమును ప్రత్యక్షముగా నమ్మి సంత
తంబును తన్నామంబు మహామంత్రంబుగా నెంచి సంస్మరించుచుండెడి
దాననైన నాకు నెట్టిబాధయుం గలుగదు. ఏమి కీడువాటిల్లునో యని నాకీ
సందేహము మీకు కొండవలదు. ఉత్కృష్టమగు రీతిన నా చిత్తము
చేసి నాకొరకై కాచియుండువాడు జాగుచేసిన నతని కెటుల కోపము కలు
గునో, శీఘ్రముగా పోవుటమంచిది. త్వరితముగా సెలవు నిప్పించుమని నా
ప్రణామంబులు మిక్కిలి దైన్యముగా ప్రార్థించెను,

—* కౌసల్యాదులు సీతాదేవి కనుజ్ఞ నొసంగుట *—

కౌసల్యాదులు లామె మాటలువిని యామె పతిభక్తిని న్యాయప్ర
వర్తనమునకును, వివేకంబునకును, ధర్మబుద్ధికిని మిగుల నాశ్చర్యమం
దెంది సంతోషించిరి, యామెచెప్పిన వాక్యంబులు మిక్కిలి యుచితములై
తోచుటంజేసి, తోడికోడండ్రు ముగ్గురు రాజపత్నులు గలిగి యుండి
రను, వారిలో యొండతి స్నుషను సీతమీాద నెవరి ప్రేమ యధికముగు
టచే, మాంసబలుపుటసు నొక్కటే ముప్పూటలు సంతోషములు విస్మయము
నుగూర్చి ముచ్చటించిరి. ఇప్పుడీమె పోవచ్చునా? కూడదా యని
చర్చించిరి కాని, యుక్తమయినదను కొని నొకసారి సీతయొక్క వ్రత
మును గురించి వారికి యెట్లుచెప్పుటకును మీనుమేష పోయునని. ఆ
మెంచ నేది యెట్లు జరిగినను రామునామె పోయివచ్చు వినమునను తమ
యనుజ్ఞ నొసంగక తప్పదని నిశ్చయించుకొని వలసివచ్చెను. ఏమి చేయుదురు?
వారు మతిపొద్దియుండ చెప్పక సమ్మతించి యనుమతింపవలసిన వారలైరి.
అపుడు కౌసల్య సీతనుజూచి "అమ్మా! సీతా! మేము చెప్పవలసిన

న్యాయమైనను పెద్దవారలగుటచే సమయమునుబట్టి చెప్పినారము గాని, నీనిశ్చయమునకు భంగము చేయవలయునని ప్రయాణమునెట్లు గనను మాన్పనెంచి ననియుం దలంచి మాటలు చెప్పినవారము గాము. గర్భవతి వైయుండి పురంబువిడిచి పోఁగూడదనుట వాస్తవమే యైనను నీ నియమము దానికంటె నెక్కుడైనదిగా నున్నది. దీనికి మేమేమి చెప్పనేర్తుము? పతియాజ్ఞ నతిక్రమించి ప్రవర్తింపుమని మేము చెప్పవచ్చునా? అది న్యాయవిరుద్ధమైన మాట. ఏకార్యమెట్టులు జరిగినను నీవు క్షేమముగా నుండవలయు ననుటే మాయుద్దేశము కాని వేఱుకాదు. ఇంతటి దృఢనిశ్చయము గలదానవై భర్తృశాసనమును తలదాల్చి మహాభక్తి గలిగి వర్తించు నిన్ను మేము ఆటంకపరుపరాదు. కాఁబట్టి నీపతి యాజ్ఞాపించిన దెట్లో యట్లే నీనియతి నీడేరఁబోయి యరణ్యములఁగల వింతలు చూచి యచట తడవు నిలువక శీఘ్రముగా మరలి పురంబునకు రమ్ము సకల దేవతలును నీకు మేలుచేయుదురు గాక. సుఖముగాఁబోయి రమ్మని చెప్పెను. కైకయు సుమిత్రయు సహితమట్లనే చెప్పి యనుజ్ఞనొసంగి యాశీర్వదించిరి. సీత సంతసంబున వారికి పునఃప్రణామంబులు గావించి తాను గోరిన సఖిజన సహితయై యానగరు వెలువడివచ్చి యచ్చోటఁ దన చెల్లెండ్రైన యూర్మిళ, మాండవి, శ్రుతకీర్తుల మందిరంబుల కరిగిన దాను వారలఁ జూచుట నెఱింగి వారు మహాసంతోషముతో నెదురువచ్చి సగౌరవంబుగా తోడితెచ్చి యుచితాసనం బొసంగి మర్యాదలు గావించిరి. సీత తన రాకకు కారణంబైన వృత్తాంత మంతయు వారికెఱింగించి తాను ప్రయాణమై యుండుట జెప్పి, వారివలన సముచిత మనుమతి వడసి, యచ్చోటులు విడిచి నిజసౌధంబున కరుదెంచెను. అంతను మున్న సౌమిత్రి రమణీయ కాంచన కల్పితంబును నవరత్న స్థగితంబును, రణన్మణి ఘంటాకలితంబును, భాసుర ధ్వజ పతాకాభిరామంబును, నానా విధాయుధ సంభారసహితంబును నైన రథము నాయిత్తఁ గావించి వాయువేగ మనోవేగంబులు గలిగినవియు, సకల శుభలక్షణ యుక్తములును నగు తురంగంబులను బూన్చి సారథ్యంబు తానుబూని యరదంబుఁ గొనివచ్చి జనకపుత్రి నగరువాకిట నిలిపి యామె రాకకై నిరీక్షించుచుండెను. అది కని ధరాసుత తడవయ్యెనని వేగిరపాటుతో బిరబిర నంతఃపురంబున కరిగి పరిచారికా జనంబులకు వారువారు తాను వచ్చునంతకు చేయవల

సిన పనులును వర్తింపవలసిన రీతులునుం జెప్పి బహుమానంబు లొసంగి సఖీ జనంబుల వేఱువేఱుగాఁ గౌఁగలించి యుంచిత సముచితభంగుల సమ్మానించి, అనర్ఘ రమ్యాంబర రత్నాభరణములు గైసేసి ముఖంబున తిలకంబు దిద్ది చందనంబలంది పుష్పమాలు ధరించి సవాద్రపథప్రాంతంబున పాలవెల్లిం బొడమి వెలువడిన యిందిరా సుందరి వడువున నంతఃపురంబు వెలువడి, వెంటనంటి వచ్చుచున్న నెచ్చెలుల నుచిత మాటల నూరార్చి లక్ష్మణుని యనుమతంబున రథారోహణంబుఁ జేయుటయు, నచటనుండిన సీత చెలులు మొదలగువార లందఱును, పోయి సుఖముగా మరలివచ్చెదవు గాక యని యేకవాక్యంబుగా బలికిరి. సౌమిత్రి నొకవైపుఁ గూర్చుండి తేరు రాజవీథినుండి నడుపుచుండ, తత్పూర్వమే సీతాదేవి ప్రయాణ వృత్తాంతమును వినియుండిన యాపట్టణవాసులు రథధ్వానంబు విని జానకీ దేవి యరుగుచుండుటను చూచుటకై గృహంబులు వెలువడివచ్చి వాకిళ్ళముందు నిలిచి కొందఱును, మిద్దెలపై నిలిచి కొందఱును, గుంపులుగా గూడి కొందఱునుం జూచుచు పరమ పతివ్రతా శిరోరత్నమైన ధరాసుతకు శుభంబు గలుగవలయు నని దేవుని బ్రార్థించుచుండిరి.

ఈ ప్రకారము పౌరులు సంతోషమునఁ జూచుచుండగా లక్ష్మణుండు రథంబు నతివేగముగా నడుపుచు, బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రులనెడు జాతులు నివసించు వీధు లన్నియుం గడచి పురద్వారంబు దాఁటి, కోట బజారంబు గడచి యెంతయో దూరంబు పోయి సంతత తటాలున నా రథంబునకు నిరుసు పెళపెళమని విఱిగి యొక చక్రము వీడిపడెను. అపుడు తేరొకప్రక్కకొరగుటయు నందుఁ గూర్చుండియున్న భూపుత్రి యొక స్తంభమును గట్టిగాఁ బట్టుకొని క్రిందబడక నిలిచె. లక్ష్మణుండు దిగ్గన దిగ్గనఁ దిగి మెల్లగా సీతాదేవిని సహాయముచేసి దించి గుఱ్ఱంబులను విడిపించి యంతవరకును వెంటవచ్చి యుండిన సేవకు నొకని వేఱొండు రథంబు నాయత్తముచేసి కొనిరమ్మని యనుపుటయు వాఁడతి రయంబున తేరుఁదోలి తెచ్చుటకై పట్టణంబునకుం బోయెను. అపుడు మహీనందన రామానుజునిం జూచి కలంగిన చిత్తంబున నిట్లనియె.

—• సీత లక్ష్మణునితోఁ బ్రయాణంబు సలుపని చెప్పుట •—

“మరిది! లక్ష్మణా! నేను ప్రయాణంబై యత్తలయొద్ద కరిగి యనుజ్ఞ నడుగగా వారు సమ్మతించక నాక్షేమంబునకై యెన్నెన్నియో

నీతులు చెప్పి వారింపఁ బ్రయత్నించిరి. కాని తుదకు నా నిశ్చయముం దెలిసికొని విధిలేక యనుమతి నొసంగిరి. రామాజ్ఞను గడువలేక యిటు వంటివాఁడు నామేలునకై చెప్పిన మాటలను నంతయు గణింపక ప్రయాణమై వచ్చితి. యిప్పుడిన్నె దృఢమైన యీ రథము నిష్కారణముగా నున్నట్టుండి లెటాలున విఱిగి కూలుట చూడఁగా గొప్ప దుశ్శకునముగా తోఁచుచున్నది. నా చిత్తమున కిది మిక్కిలి యసంతృప్తిగా కనుపట్టు చున్నది. నేను చెప్పునది యేమనఁగా, ఇటువంటి దుశ్శకునమును కని నంతట ప్రయాణము చేయుట యుక్తము కాదు. కావున ప్రస్తుత కాలమున మానుట మంచిది. మరల పురంబునకు పోవుద" మని చెప్పెను. అంతలో రథంబు శృంగారింపించి పోయిన సేవకుండు తోలుకొని యచ్చటి కరుదెంచెను. సీత చెప్పిన మాటలువిని లక్ష్మణుఁ డామెతో "అమ్మా! ఇదియొక గొప్ప విషయముగునా? దీనికై భయమొంది సంకోచముఁ జెందెదవేల? శ్రీరామచంద్రుని కరుణ గలుగుటఁ జేసి మనకే కీడునుం బొరంగదు. ఇది యిట్లగుటకు కారణ మేమనఁగా, మే మెవ్వరముగాని యెచ్చటికిఁ బోవఁ దలంచినను, ప్రయాణమైనప్పుడు ముందుగా మేము విఘ్నేశ్వరుని పూజించి వెడలుట వాడుక. ఈ ప్రయాణపు తొందరపాటున నేఁడు నేనా ప్రకారము పూజించుటకు సందర్భము లేక పోయినది. అందువలననే గణపతిపూజ మానిన తిరస్కార దోషంబుచే యిప్పాటులైనది గాని వేఱుకాదు. కావున గణేశుని ధ్యానముఁ జేసి క్రొత్తగా తేబడిన యీరథము నారోహించి పోవుదము. సమరశూరులు జూచుచుండఁగా మహాడంబరముతో పురంబునుండి ప్రయాణమైవచ్చి యింతలో మరలిపోయిన యెడల నందఱును పరిహసింపుదురు "ప్రయాణమై పోయినవారు దారిలో రథము విఱిగినంత మాత్రముననే వెఱచి, చనుటఁ జాలించి రావలయునా? ఇదియొక గొప్ప విశేషమా! ఆహా! సీతాలక్ష్మణుల వివేకము యింత మాత్రముగుట నెఱుంగనైతి" నని తలంచి మాయన్నగారొకవేళ నాగ్రహమును చెందినను చెందవచ్చును. ఇట్టియిక్కట్టులకు మనము లోనుగాఁ దగదు. ఇందు విషయమై నీవు నీమనంబున లేశమైన సంశయముగాని వెఱపుగాని చెందవలదు, మన కేవిపత్తును గలుగదు. ఆలోచింపక రథంబునారోహింపు" మని ధైర్యము గలుగునటుల చెప్పెను. అంతట సీత యతని మాటలువిన్న యా నూతన రథం బెక్కియు

లక్ష్మణుండు వేగముగా గుఱ్ఱముల నదలించి తోలందొడంగెను. అయోధ్య విడిచి యా తేరు నాలుగైదు గడియలదూరము చనినంతట సీతాలక్ష్మణులకు మార్గమున పెక్కులు దుర్నిమిత్తములు గోచరింపం దొడంగెను.

—* సీత దుర్నిమిత్తములు కని కలత నొందుట *—

మొట్టమొదట నొక కుక్కయు, నటు పిమ్మట నక్కయొకటియు తెరువ కడ్డముగా వచ్చెను. కుక్క యేడ్చుచు తొలంగిపోయెను. అంతట నక్క వికారముగా కూతలు పెట్టెను. అటువంటివి చేయుట దుశ్శకునమని యెఱింగిన లక్ష్మణుండు తనలో చింతనొంది "అయ్యో! ఇటువంటి దుశ్శకునములు కనుపట్టుచున్నవే! ఇందువలన నేమి కీడుమూడునో తెలియదు. ఈ శకునంబునకు ఫలము కొంతకాలమునకు గొప్ప సంగరము తటస్థించి పెక్కు సంకటములు సంభవించునని పెద్దలు చెప్పగా వినియున్నాను. అది యెట్టిదో యేమి కలుగునో తోచకున్నది. సర్వమును భగవంతుని సంకల్ప ప్రకారముగా జరుగక తప్పదు. ఈ విషయమై నేనిప్పుడు అధైర్యమొందినట్లు జనకసుతకు తోపకూడదు. అటుల తోచెనేని యామె ప్రయాణము చేయ నొల్లదు. యత్నికృత కార్యము భంగమగును. అంతట నిట్టి కూటసాయపేక్షము కలిగనని యెంచి రామచంద్రుండు నాపై నాగ్రహము నొందును. కాబట్టి జాగ్రతగా వర్తింపవలయును" అని యాలోచన చేయుచున్న సమయమున సీత యివి కని యుదరకంపము గని "అన్నా! లక్ష్మణా! ఈ దుర్నిమిత్తములను చూచితివా? కుక్క యేడ్చుటయు నక్క కూయుటయు విని నంతట ప్రయాణము చేయుట హానికరమని చెప్పగా విని యున్నాను.


ఇప్పుడు రెండును గనుపట్టినవి. కావున నీవిప్పుడైన రథంబు నయోధ్యకు మరలింపుము. నాయత్తలు చెప్పిన మాటలు వినకవచ్చితి. దానికి తోడుగా దుశ్శకునములు కలుగుచున్నవి. పెద్దల మాటలు నిర్లక్ష్యము చేయుట గొప్పనేరము కావుననే యిటువంటి యసందర్భములు కలుగుచున్నవి. నీవు దృఢమనస్కుండవై యున్నాడవు. కాని నామనంబు చలించుచున్నది సుమా! ఇంక పోవలదు త్రిప్పుము త్రిప్పు" మని భయాకుల మానసయై పల్కెను. లక్ష్మణుండు లోలోన నామె మాటలవలన బుట్టుచున్న దుఃఖము నడంచుకొని నిబ్బరముగ బల్కా

చందంబున నవ్వి "అమ్మా! ధరణీనందనా! ఈయుల్పవిషయంబునకై, మహాధైర్య శౌర్యనిధియైన రాముని దేవివై యుండియు నిటుల వెఱగునొంది పలికెదవేల? ఇపుడు చెడినదేమి యున్నది? మన మయోధ్యనుండి యిప్పటికి యించుమించుగా పదిగడియలదూరము వచ్చినారము. సూర్యుం డస్తమించుచున్నాఁడు. ఈసాయం సమయమున వెలుపటి పొలములలో సాధారణముగా నక్కలును కుక్కలునుం దిరుగుచుండుట వాడుక. అందువలన వాని శకునము పాటింపరాదదు. అదియునుగాక పురంబు వెలువడు కాలంబున శకునంబులఁ జూడవలయునుగాని, యొంక దూరగ్రామునకు ప్రయాణమైపోవు కాలంబున గమ్యస్థానమునకుఁ జేరు నంతవరకును మార్గము కడవరకును కెవ్వరైన లోకమున శకునము చూచుచుందురా? ఏదియో యొకటి మంచిదిగను, మఱియొకటి చెడ్డదిగనుం గనుపట్టుచునే యుండును. వాని నన్నిటింగూర్చి భీతిల్లనగునా? ఇపు డయోధ్యనుండి చాల దూరము వచ్చినవార మగుటచే యీ నిమిత్తములు మనము లెక్కచేయవలసినది లేదు. నీవు ధైర్యమును విడువవల"దని పెక్కు తెఱంగుల ధైర్యపు మాటలు చెప్పి యామె మనంబునఁ బొడమిన కలఁతఁ దొలఁగించెను. సీత లక్ష్మణుని పలుకులను విన్నంత కలఁత దీఱి ధైర్యముఁదెచ్చుకొని సంతోషముగా సంభాషించుచుండ సౌమిత్రి యామె మాటలకు సమాధానముం జెప్పుచు రథమును కడుతీవరముగా కడుపుచుండెను. అపుడు సూర్యుం డస్తమించుటయు, ప్రపంచంబు నల్ల[illegible]చే గప్పిన చందమున నంధకారముచే నాక్రమింపఁబడెను.

— సూర్యాస్తమయాది వర్ణనము —

ఆకాశమనెడి కొలఁకున విరియబూచిన తెల్లగలువలో యనన మింట నక్షత్రసమితి మెఱయఁదొడంగెను. పక్షి నికరంబులు కులాయంబులఁ జేరి గాలి వీచి కొమ్మలు కదలినపుడెల్లఁ గిచకిచ గూయుచుండెను. సర్పములు పుట్టలువీడి మెల్లగా ప్రాకుట కారంభించెను. అరణ్యములలో మృగంబు లాహారమునకై విచ్చలవిడి సంచరించుచుండెను. ఇటుల మిట్ట పల్లంబు తేర్పఱుపరాక చీకటులుగప్పి మార్గము తెలియకుండినను, మహానేర్పుతో రథమును నిలుపక పోనిచ్చుచుండెను. అటనకి తెరు నడుపుటవలన కష్టంబు గలుగకుండుటకై దేవతలు పెట్టిన గొప్పదీపమువలె మఱి కొంతవడకునకు చంద్రుం డుదయించి తన శీతల ధవళ కిరణంబు

లంబుచే లోకంబును వెలయించఁ దొడంగెను. అప్పుడువారి బాగుగా గను పట్టుచున్నందున రామానుజుండు గుఱ్ఱములను త్వరితముగా నడిపించు చుండెను. ఇట్లు చాలా దూరము పోయినంతట వారొక మహారణ్యం బున ప్రవేశించి పోవఁదొడంగిరి. తత్సమయంబున గుడ్లగూబ యొకటి కూయుచు మాటిమాటికిని వారి రథమున కడ్డముగావచ్చి, చుట్టితిరుగ సాగెను. దానిని చూడగానే లక్ష్మణుఁడు దిగులొంది "కట్టా! ఇది యేమి యుపద్రవ హేతువో తెలియకున్నది. గూబ శకునము తక్కిన యన్ని యపశకునంబులకంటెను జెడ్డదనుచు వినియున్నాను. దీని వలన నయోధ్యా పురంబునకును రామచంద్రునకును, భరత శత్రుఘ్నుల కును, నాజననియైన యీసీతా మహాదేవికిని యెట్టికీడును కలుగకుండు లాగున భగవంతుఁ డనుగ్రహించుఁగాక సకల కష్టములును తొలంగును గాక" యని మాటిమాటికిని తలంచుచు వగచుచుండ భూమిజ సుమి త్రాకుమారునిం జూచి "లక్ష్మణా! ఇది యేమి? భయంకర దుర్నిమిత్తము తోఁచినది. దివాంధ మెదుట తోఁచినను, కూతపెట్టినను నంతటి యను గత్యమయిన పగిదిఁ బోవలసియుండినను నాఁటి ప్రయాణమును మానవ లయు ననియు, పోయినచో తప్పక హానికలుగు ననియు పండితులనేకం బలుకుదురు. ఇది లోకప్రసిద్ధమైనమాట. ఇప్పుడు కౌశికము ఎదుట వచ్చియు రథముచుట్టును తిరిగి కూఁతలుబెట్టియుం బోవుట చూచుచుం డియు మహాధైర్యశాలివలె చలింపక సందేహింపక యరదంబును నడుపు చున్నాఁడవు ఇట్టి దుశ్శకునములు చూచినంతట నొక యడుగైన నం జనుట యుక్తము కాదు. నామాటను వినుము పోవలదు. మన రథము నయోధ్యకు మరలింపుము. వనముఁ జూచుటయు నానందించుటయు నింక నా కవశ్యము లేదు. అనాలోచితముగా యేకార్యముఁ జేసినను యి ట్లనే మనోవ్యాకులము కలుగుచుండును. కావున మరలుట మంచిది మనస్సున కెప్పుడు సందేహము తోఁచినదో యప్పుడా కార్యమెట్టిదైన నను విరమించుటయే శ్రేయముగాదా! నాబుద్ధికి మిక్కిలి వ్యాకులము గలుగుచున్న" దని తల్లడపడఁ బల్కెను. లక్ష్మణుఁ డామెతో "జననీ! భయపడకుము. యిటువంటివాని నెవరు గణించెదరు? దీనివలన మన కెట్టిహానియును గలుగదు. ఇపు డరణ్యమును చొచ్చి పోవుచుండెదము. అడవిలో పక్షు లెన్నియో సంచరించుచుండును దివాంధములు పగలు



సీత దుఃఖించుచుండ లక్ష్మణుం డూదార్చుట.

వెలుపటవచ్చునవి కావు. ఆహారార్థముగా నవి రాత్రులయందే తిరుగుచుండును. కావున రాత్రికాలమున కౌశిక శకునము పాటింప తగినది కాదు. ఇపుడన్ననో చాలాదూరము వచ్చినారము ఇంత దవ్వు చనుదెంచి, మరలి యయోధ్యకరుగఁదలంచుట కేవల పరిహాసాస్పదమైన కార్యము. ఇంచుకయుం గలంగకు" మని యామె కళంకమును వీడునట్టి మాటలం బలుకుచు మఱియుం జాలదూర మరిగెను. అటుల నయ్యారణ్యములో నరుగుచుండఁగా నొకయెంత నక్కయొకతె ఘోరఘోషమున నేడ్చుచు వారి తెరువున కెదురుగావచ్చెను. సౌమిత్రి యది యొక దుశ్శకున మగుటచే చింతించి తనవలెనే వ్యాకుల మొందుచున్న సీతాదేవికి నిజవ్యాకుల మెఱుంగఁబడకుండునటుల లోలోన నడంచుకొని దానికింతగిన సమాధానముం జెప్పి యామె కలఁత వారించి త్వరితముగా రథమును నడుపుచుండెను. కొంతదూర మటు పంతట యడవి మధ్యప్రదేశమున చెట్లుచేమలు లేని విశాలమైన బయలు ప్రదేశమును చేరి యశ్వంబులం దట్టియించుక నేలజేర్చి మరల నడిపించుచుండగా గొప్పదైన నాగుపామొకటి పడగ నెత్తి బుసకొట్టుచు వారి యెదురంబున కెదురువచ్చెను, అది వీక్షించుచు వచ్చుటంగని తురంగంబులు బెదరి దారి తప్పునటులే రథంబును లాగుకొని పోయిన లక్ష్మణుండు వానిని సవరించి దారికోనికి ద్రిప్పి తమకు సర్పమెదురైవచ్చుట గొప్ప దుర్నిమిత్తముగా నెంచి, తనలో "అయ్యో! అయోధ్యవిడిచి యీవలవచ్చిన దాదిగా నన్నియు నపశకునములే కలుగుచున్నవే! దీనికి హేతువు తెలియకున్నదే! ఏమి చేయుదును? ఈలోకమాతయైన సీత నిటువంటి దుశ్శకునములం జూచుచు నిబ్బరంబునఁ దోడ్కొనిపోవుచున్నాఁడను. నన్నువంటి పాపాత్ముండును క్రూరుండును లోకంబున మఱియు నొకండు గలఁడా! ఏమి యాపద వాటిల్లునో కొంటుబగా నున్నదియో యాభగవంతుఁ డేమి చేయఁ సంకల్పించి యున్నవాఁడో తోఁచకున్నది. ఓ రామచంద్రా! ఎవ్వన్న నీయాజ్ఞానుసారముగా ప్రవర్తించువార లుండగా [illegible] నన్ను నియమింపవలయునా! నీకు నన్ను పనుచునటుల బుద్ధి కలుగుట కలంకముగా నాపూర్వజన్మకృత పాపముగా తోఁచుచున్నది. కావున. మిమ్మీవిధంబున నన్ను దుఃఖము నొందించుచున్నది కాఁబోలు, రఘురామా! నీకృపా మహిమవలన నా పాపము క్షమింపుము గాక. నీకు

సీతాపుణ్యాంగ లక్ష్మియైన యీ జనకరాజ నందనకును నేనును సుభద్ర
వము కలుగకుండునుగాక. భూ మ్యాకాశంబులును, త్రిమూర్తులును,
నవగ్రహంబులును, నక్షత్రములును, దిక్పాలురును మిమ్ము రక్షింతురుగాక
యని తలంచుచు, దైన్యమానసమ్ముండై యుండ, జానకీదేవి భుజంగంబు
బుసపెట్టుచు నెదురగుటయు, వాయువంబులు బెదరుటయుంగని మిక్కిలి
జడిసి లక్ష్మణునితో "రామానుజా! ఇంతవరకును మనకుం దోంచినవన్ని
యు దుశ్శకునములే యొక్కటైనను మంచి శకునమును కలుగలేదు.
అందును యీ సర్ప శకునము కడుచెడ్డది. ఇతరములైన యే దుశ్శకున
ములు ఫలమ్మైన నొకవేళ తప్పిపోయిన పోవునుగాని యీ పాముశకునము
యొక్క ఫలము తప్పనే తప్పదు. ఇది మిగుల చెడ్డ శకునము సుమీ!
నూరాదితివికదా! ఇట్టి నిమిత్తములం గనుచు మనమేల పోవలయును?
వలదు వలదు అరణ్యవినోదములంజూచుట యింకవట్టు చాలును.
నా నడుగుటయు రఘువీశ్వరుం డనుజ్ఞ యొసంగుటయు చెల్లినది. ఇంక
నాలోని నాయుత్సాహము తేజము తొలంగినది. ఆశను మాటిటుగా గుప్పున
భీతియుదితమైనది. నేనింక రాజాలను మనంబున గనుక నొండొకరీతి త్వరిత
ముగా రథంబు నయోధ్యకు మరలింపుము. వేగముగా జని రామభ
ద్రుని గన్నులారం జూచినగాని నాచిత్తంబున నుత్తలపాటు తొలంగదు.
మానసము కుదుటపడదు. ఒక్కొక్క దుర్నిమిత్తము కలిగినప్పుడెల్ల
నేను శంకించిన దానికి, దానికిం దగిన సమాధానమును బలుకుచు నాదు
మనంబున కలంక నివారించుచుంటివి. గాని యిప్పుడు నీవెన్నిచెప్పినను
బుద్ధినిలువదు. ఇట్టివాని నలక్ష్యముచేసి పోవుట యుక్తముగాదు. వీని
వలన గలుగు ఫలితము తప్పదనుట నిశ్చయము. కావున మరలి యయోధ్యా
నగరమునకు పోవుటయే మనకు మేలు కార్యము. అత్తలును, నెచ్చెలులును,
సుమీ. ఇప్పుడు ప్రయాణము చేయవలదని యెన్ని విధముల
ను వారి పలుకుల నాదరింపక తగిన మాటలచే సమ్మతింపఁజేసి
నాని, దానికి తగినట్లే దుశ్శకునములు సంభవము కలిగినను నేను
యనుచుంటిని. తేజు నిలుపుము నిలుపు" మని తొందరపాటు
నకంపిత గాత్రయై పలుకం దొడంగెను సౌమిత్రి యీమా
టంగా పలుకుచున్న మాట విని, యామె చెప్పినట్లు చేయుమ
నదైయున్నను, శ్రీరాముని యాజ్ఞయనెడి శృంఖలమునం గట్టు

పడియున్న కతంబున మరలి యయోధ్యకు రాముని తోడ్కొని పోవుటకు సమ్మతింపక "తల్లీ! నీవు క్షత్రిదానవు సుమీ ఎందువలన ననిన, మన మరణ్యమున నరుగుచుండగా నిటువంటి శకునములు చూడరాదని మునుపే చెప్పియుండినను, నాకొఱకు జంతువు కనుపడినవు డంతయు నివ్విధంబున తహతహం జెందుచుండెదవు. ఇది తగిన చందమగునా! అడవియందు, పాములు, పక్షులు, మృగములు, సంచరింపకుండునా? ఎన్నియో యెప్పుడును నలుగడలం దిరుగుచునే యుండును. వాని శకునములతో మనకేమి సంబంధము? మనమంతటి వారాడువారమా? వీని మంచి చెడుగుల నెఱుంగలేనివారమా? నాకు మాత్రము హానివృద్ధులు తెలియవా! కూడదని తోచినయెడల సాహసించి నిన్ను మహారణ్యంబులకుం గొనిపోవుదునా? సాధ్వీమణీ! నీకు శ్రేయము గోరుచుండువాడనే గాని నేను కీడు తలంచువాడను కానసుటను నీవు బాగుగా నెఱింగి యుండు దాననే యయ్యు నివ్విధంబునం గుందనేమిటికి? ఇంత దవ్వువచ్చి గమ్యస్థానమును చూడక పోవుట యెట్లు? సర్పమొకటి యెదురయ్యెననెడి కారణమున తిరిగి పోవుట యుక్తమగునా? నాబుద్ధికిది సమంజసముగా తోచలేదు. మనము పోవలసినస్థల మిచ్చటికి కొంత సమీపముగానే యున్నది. వచ్చినవారము వచ్చినపనిని దీర్చుకొనక పోరాదు. ఏమియు భయపడవలసినది లేదు. నామాటల నాదరించి దృఢచిత్తవై యుండుము. తెల్లవారునంతకు మనము పోదలంచిన యామునుల యరణ్యమును చేరంగలము. అచ్చటి విశేషములం గాంచి కీడయిన మరలుద" మని సమయానుగుణ్యమైన మాటలచే నామెకుం గలిగిన వ్యాకులమును నివారించి యారథంబు నడుపుచుండెను.

సీత దుఃఖించుచుండ లక్ష్మణుం డోదార్చుట.

ఇట్లు పలుకుచు చాలాదూరము మరిగి మరల నరణ్యములో ప్రవేశించి పోవుచున్న సమయమున దారి వెంబడియున్న మఱ్ఱిచెట్టు తొఱ్ఱలో నుండి వెలువడివచ్చి క్రిందికి వంగియున్న కొమ్మపై కూర్చుండియున్న పైడిగంటలు కిక కిక మని యేమియో పలికెను. లేటాలున నున్నట్టుండి యాపిట్ట యామాటలు పలుకుటయు గుఱ్ఱములు బెదరి ముందు జనక యటు నిటుం బెదరులాగి యొనికివేసికొని వెడ మొగములుగా తిరిగి నిలిచెను. అపుడు సీతాదేవికిం గలిగిన భయం బింతింతయని పలుకుటకు సాధ్యముగా

పటుల నుండెను. దిగ్గన లక్ష్మణుండు క్రిందికి దుమికి యశ్వంబులను బట్టుకొని మెల్లగా యుపాయముతో యనిక వీడ్చి సుముఖంబులుగా ద్రిప్పి మరల తేరునకుఁ గట్టి వానిని సమాళించి తట్టి భయముఁదీర్చినొగ లెక్క-కూర్చుండెను. అంత సీతాదేవి సౌమిత్రితో "లక్ష్మణా! ఇంత వరకును నీవు ధైర్యము పలుకుచుండినందున నెట్లో యొక విధముగా మనంబు దృఢముఁ గావించుకొని యుంటినిగాని యిపుడు నాధైర్యంబు సన్నగిల్లి నది. వింటివిగదా పైడిగంట పులుగుల యులివు. ఇది పెద్ద దుశ్శకునము ప్రయాణకాలమున యీ పక్షులు పలికెనేని యొకరును మరల బోవుట కొల్లరు. అన్నిటిలోను వీని పలుకు తప్పదనియు రాబోవు కీడును గురించియే యివి పలుకుననియుం జెప్పుదురు. ఇవి యిటుల పలుకుట విని నంతట యెవరికేమి కీడు మూడునో యనెడి భయము మిక్కుటమైనది. ఎందువలననోగాని నాచిత్తంబు కలతనొందినది. ఇపుడు పక్షులు బలుకటమె కాక తురంగంబు లడ్డముదిరిగిపోవుచుండినవి. తటాలున సనికెవైచినవి. ఇదియు నపశకునమే గదా! ఇప్పటికై...న్నియు దుర్నిమిత్తములే! ఇవి యొక్కటొక్కటిచూడగా నాబుద్ధి వికలమగుచున్నది. కాఁబట్టి యింక రథము ద్రిప్పుము. ఒక యడుగైన ముందుకు పోవలదు. పూర్వము మన మరణ్యములో పర్ణశాలయందు వసించునపుడు మీ యన్నగారును నీవును లేని సమయమును చూచి దుష్టుడైన రావణాసురుండువచ్చి నన్నుగొనిపోయిన సమయమున నిటులనే యెన్నో దుర్నిమిత్తములు తోఁచినవి. తత్ఫలము నపుడనుభవించినాను. నాఁడెన్ని దుశ్శకునములు కనుపడెనో యన్నియు నంతకంటె మిక్కిలియుం గూడ యిపుడు కనుపట్టుచున్నవి. ఇటుల కనుపట్టుట యేదియో గొప్ప కీడుగలుగుటకు హేతువని తోఁచుచున్నది. అది యెవరి విషయమున నెటుల పరిణమించునో తెలియకున్నది. ఆలోచింపక పెద్దవారలైన యత్తలు గలదన్నను వినక యనుజ్ఞనొసంగినదియే చాలునని యెంచి ప్రాణతుల్యుండైన నావల్లభుని విడిచివచ్చితి. ఇది యెంతో తప్పు కార్యమనుట యిపుడుతోఁచుచున్నది. మీయన్నయైన రామచంద్రునకును, భరతశత్రుఘ్నలకును నేమియాపదగలుగునో, అయోధ్యానగరంబున కెట్టి యుపద్రవము వాటిల్లునో కదా! ఇంక నేమిచేయుదును? శీఘ్రముగాపసి నాప్రాణనాథునింజూచినంగాని చిత్తంబునిలువదు. లక్ష్మణా! వేయిమాటలేమిటికిగాని

నేను రానొల్లను. అయోధ్యము నన్నుఁ గొనిపోయి విభుని నాకన్నుల జూపుము. లేనియెడ నాప్రాణంబులు నిలువనోపవు సుమీ! శరీరము వడఁకుచున్నది. గుండియ లదరుచున్నవి, దుఃఖము పొంగిపొరలి వచ్చుచున్నది. ఇట్టి స్థితిలోనుండు నేనువచ్చి యారణ్యకులలో సంచరించి వేడుకలు వింతలుం జూచి యానందించుట యెట్లు? రాఘవేశ్వరుండు నన్ను వనుచుటయు నేను నానావినోదంబులం జూపుటయు నింకేటికి చాలును. నేను తృప్తినొందితిని. ఇంకపై నిట్టివంటికోరిక నెన్నఁడును కోరుటలేదని ప్రమాణము చేసెదను. గాని అయ్యో! రఘుకుల నాయకుని నెడబాసి యెటుల నుండఁగలను? నన్ను త్వరితముగా నాపతియొద్దకు తోడ్కొని పొమ్ము. లక్ష్మణా! తేరు నిలుపవైతి వేమి? నామాటయందు గౌరవము లేదా? మరలింపు" మని పలికి గద్గదకంఠరావ మొప్పఁగా గోడుగోడున నేడ్వఁదొడంగెను. తానును నవి దుశ్శకునంబులని యెఱింగియు నెఱుంగని వానివలె లోలోన చింతింపుచుండిన సుమిత్రాసుతుఁడు సీత దుఃఖమును చూచియు, ధర్మోపేతములైన యామెమాటలు వినియు నేమియుని చెప్పలేక యొక్కింతతడవాలోచించి మనంబున నామె తీరునకై మిక్కిలిం జాలిఁజెంది జరిగించఁబోయెడి యమానుషకృత్యంబుం దలంచి దుఃఖము పొంగి వచ్చుచుండగా ధీరుండుగావున నెట్లో తోఁచునిక యడంచుకొని, లేని గాంభీర్యముం దెచ్చుకొని యామెనుచూచి "జననీ! ఇదియేమి? మూఢవనితలుం బోలె నీవు సకల ధర్మములు నెఱింగినదానవయ్యు నిట్లు చింతించుట నామనంబున కింతయు నచ్చెరువుఁ గలిగించుచున్నది. ఈ రీతి నీయనుమానయుక్తత్వమును వెల్లడిచేయుచున్నది. నేను చెప్పినమాటలన్నియు సత్యములైనవి గాని నీయందు ప్రయోజనకారులు గావయ్యె గదా! నీకు గాని, నీ విభునకుగాని, తదితరులకు గాని యేయొప్పమి కలిగినను నాప్రాణంబులు నిలుచునా? అటుల కలుగుటకు నేను సమ్మతింపుదునా? ఇంత యోచింపవలదా? మీలో నెవ్వరికిని ముప్పుగలుగు కార్యమును నేనేల చేయుదును? దుఃఖ మడంచుకొని శాంతిల్లుము. మున్ను మనము వనవాసము చేయుచున్న కాలంబున మాయలేడివచ్చి నీ కట్టెదుర దిరుగుచున్న చూచి దానిఁబట్టియిమ్మని నీవు రామచంద్రుని వేడినందున ధనుర్బాణములు గొని యామహావీరుం డామృగమును దఱుముకొనిపోయి ప్రాణముతో దానినిఁ బట్టుకొనుటకు శక్యముగాక శరసం

ధానము(జేసి యేయుటయు నదినే(గూలి, హా! లక్ష్మణా, సీతా! యని
కూతపెట్టి ప్రాణములు తొలంగు(డు నవుడు సీతా యనునవ్వు రామచం
ద్రునిగా యెంచి భయమొంది నన్నుచూచి మీరున్న కేదియోవిపత్తు
ఘటిల్లించినట్లున్నది. త్వరితముగాపోయి యమ్మహాత్మునకు సహాయ
ము(జేసి దోడ్కొనిరమ్మని వేగిరపెట్టితివి. అపుడు నేనున్న కొట్టికీడు
నుంగలుగదని యెన్నిభంగుల(జెప్పినను వినక నిందించితివి. ఆమాట
లువిన(జాలక నేను నిన్ను విడిచిపోయితిని. పిమ్మటనే యయ్యెను! రావ
ణుండు కపటయతియై చూచుచుండి తటాలునవచ్చి నిన్ను లంకకు గొని
పోయెను. పిమ్మట మేము మహాకష్టముల ననుభవించి యారావణుని(జంపి
నిన్ను దోడ్కొనివచ్చితిమి. తద్విషయమై మాపడిన వెతలు చెప్పనలవి
యగునవి కావు. అటులనే యిపుడును నామాటలు గణింపవైతివి. రా
ముడును భరత శత్రుఘ్నులకును కీడువాటిల్లు ననెడి భ్రాంతి గలదాన
వై నీవిట్లు చింతించుచు భయమొంది వడంకుచున్నావుగాని, ఇది కేవ
లము పిరికితనము ఎట్లనగా,

— సౌమిత్రి సీతతో శ్రీరాముని ప్రభావంబు చెప్పుట —

కౌసల్యా గర్భశుక్తి ముక్తాఫలంబైన రాఘవేశ్వరుండు మాయా
మానవ స్వరూపుండైన శ్రీమన్నారాయణుండుగాని సామాన్యమానవమా
త్రుండుగాడు. అమ్మహనీయుండు దేవేంద్రాదులకు నయితమజయ్యుండు
రామచంద్రుం డలిగెనేని లోకంబు తల్లక్రిందగును అతండు దివ్యస్వరూ
పుండు నిష్కళంకుండు కావున యా పురుషోత్తమునకే కీడునుం గలుగ
నేరదు. అనంత సద్గుణస్తోముండును జగదభిరాముండును, ప్రావృట్కాల
మేఘశ్యాముండును, కరుణాశాంత ధాముండును, సూర్యవంశ దుగ్ధాం
బుధి సోముండును, నైన రామచంద్రున కపకృతి(జేయ(గల వారుగాని
చేయ(దలంచువారు గాని తలంచి బ్రతికి పోవగలవారుగాని మూడు
జగంబులందును నొక్కరునుం గలుగరు. ఇంక భరత శత్రుఘ్నులన్న
నో రామానుజులుగదా! వారు సామాన్యులగుదురా? వారి కేయుపద్ర
వముగాని కలుగునా? అమ్మా! ఆముప్వురి విషయమై నీమనంబున లేశ
మైనను చింత నొందవలదు. ఇంతకు మున్నె నీకెన్ని సారులో రాఘవే
శ్వరుని మహిమను వర్ణించి చెప్పియున్నాను. నీవును యెఱింగియుండు
దానవేగాని తెలియని దానవుగావు. ఇంక నయోధ్యకే దేనియుం జేటు

కలుగునని తెలుపుటయుం బోవుచున్నానని చెప్పవలయును. అవక్రవిక్ర మంతుడును, లోకస్తుత పుణ్యచరిత్రుండును, నిష్కళంక కీర్తి విస్తారుండును రహిత శాత్రవకులుండును, గురుగు పితృనిచే పాలింపబడుచున్న యయోధ్యకా? చేటు కలుగుట ఎట్లు కలుగునని సూర్యుడు పశ్చిమ దిశ నుదయించినను సముద్రము పొంగినను, భూమ్యాకాశంబులు క్రిందు మీదైనను, దిగ్గజంబులు ప్రముగ్గినను, రామచంద్రునకును భరత శత్రుఘ్నులకును మన యయోధ్యానగరంబునకును, మఱియును మనతో సంబంధించినవారికిని కీడుగలుగనేరదు. నీవు తెలుసుకొనలేదు. తాయీ! ధైర్యమూనమందువు పక్షులు పలుకుటయు వారు వంచుచుపెడ మొగంబులై యనిశమై చుటుముంగని దుర్నిమిత్తములుగా భావించి యడలుచుండెదవు. ఇవి యన్ని శకునములైనను సుశకునములైనను, వీనితో మనకేలాటి నిమిత్తమును లేదు. ఎందువలన ననగా మన మిప్పటి యయోధ్యనుండి మొనుబడి యోజనముల దూరము వచ్చినారము. ఇంతదూరము వచ్చియు నిలకను శకునములు చూచుట ప్రయాణికులకు కాదు. పోయినంతవరకును నివిఘ్నంబున శకునములు కని వెఱచుచున్నచో ప్రయాణ మెట్లు సాగును? మొదటనే దుర్నిమిత్తములు కనుపట్టెగదా! యని పలుకుదువేమో, దానికి సమాధానము మున్నే చెప్పియున్నాను. ఇంక నీవు విచారము వీడి సంతోషముతో నుండుము. తెల్లవారుట కింక నాలుగైదు గడియలప్రొద్దు మాత్రమే యున్నది. సూర్యోదయమగు నప్పటికి మనము గమ్యస్థానమును సమీపించగలము. అంతట నీవు కోరినట్టుగ సంచారముం జేసి యందందు వినోదములు చూచినంతట మరలి యయోధ్యకు పోవుదము. ఇంతదూరము వచ్చియు నింటిలో నట్టి భయములన్నియు మానంబునం బెట్టుకొని వ్యర్థ ప్రయాసమున్నలదైన పోవుటకన్న హీనమిన యవివేకము మఱియొకటి యుండదు. అమ్మణీ! భయము విడువుము. ప్రారంభిన ప్రయాణ మాగునప్పుడెట్టు పోవుదానవో యట్టులనే నటింపుము

— లక్ష్మణుండు సీతాదేవి మహిమను ప్రశంసించి చెప్పుట —

గలదానవై యానందము నొందుము తల్లీ! రామచంద్రుని కృపాకటాక్షవిశేషంబున నే యాపదయును బొసంగ" దని సౌమిత్రి యుత్సాహంబునం గోరిన లక్ష్మణంబు పెంపున సీతాదేవింగాంచి పండితుడు నిట్లనియె.

"మైథిలేశ్వర తనయా! రాఘవవల్లభము నొందియున్న కతంబున

పూర్వజ్ఞానము లేమిచే నీమహిమ యెట్టిదియో, నీ వెట్టువంటి దానవో
తెలిసికొనఁజాల కుంటిదవుగాని నీవు సామాన్య మనుజకాంత వగుదువా!
అవివేకు లైనవా రటులనే తలంపుదురు. నిజము నెఱింగినచో నీస్వరూప
మిట్టిదిగదా యని కనుఁగొనఁగలరు. నీప్రభావ మద్వితీయమైనది నీవన్న
నో, పరదేవివైన యాదిశక్తివి. క్షీరాంబుధిం బొడమి శ్రీమన్నారాయ
ణుని వక్షస్థలమున వసించుచుండెడి పరమపావనివైన లోకమాతవు.
పద్మాలయవు ప్రపంచంబునంగల ప్రాణికోటు లన్నియు భవత్కృపాశయం
బువలననే జీవింపఁగలుగుచున్నవి. సమస్తమునకును నీవే యాధారమైన
దానవు బ్రహ్మేంద్రాదులైన దేవతలును, సనకసనందన ప్రముఖులైన
యోగులును, అత్రి, మరీచి, మార్కండేయ, జాబాలి ముఖ్యులగు ముని
శ్రేష్ఠులును, వేయేల యెల్లవారును భవత్పాదారవిందముల నాశ్రయిం
చి నీకృపకు పాత్రులై వర్తించుచుందురు. నీవు ముక్తికాంతవు గాన
మోక్షాపేక్షకులు నీయొద్ద జేరుటకై, యోగాదివిద్య లభ్యసించి ఘోరత
పంబులు జేసియు వాంఛాప్రాప్తి నొందఁజాలక నానాకష్టములకు లోనగు
చుందురు. ఎవరిపై నీదయామృత దృష్టులు ప్రసరించునో, వారు
ధన్యులు. భక్తియుతులై నిన్నుధ్యానము గావించి యారాధించు పుణ్యా
త్ములకు వాంఛితార్థం బనంతముగా సంఘటిల్లును. సర్వలోక వందిత
భవ్యచరిత్రవును, సకలదేవ ఋషిగణపూజిత చరణ యుగళవువునైన
నీనామము నెవఁడు చింతించునో, ఎవఁడు పూజించునో వాని సర్వాఘ
ములును పటాపంచలగును. వేదస్వరూపిణివి మంత్రాధిదేవతవు, ఐహి
కాముష్మిక ప్రదాయినివి, నీగుణంబులును, నీప్రవర్తనంబును నెఱింగి
వర్ణించుట కజహరామరేంద్రాదులకు సయితము సాధ్యము కానేరదు.
కారణవశమున భూమియందుజనించి మిథిలాధిపతివలన పెంపఁబడి, దుష్ట
శిక్షణ శిష్టరక్షణార్థముగా దశరథేశునకు కౌసల్యాదేవి గర్భంబున నుద
యించిన, పురాణపురుషుండును, వేదాంతవేద్యుఁడును, పరాత్పరుండును
నైనట్టియు శ్రీరామాహ్వయంబున విరాజిల్లుచున్నట్టియు భగవంతుని,
కిల్లాలవై జనకరాజనందన యనఁ బ్రసిద్ధినొందిన దానవు. భవచ్చారిత్ర
ము వాఙ్మానసగోచరమైనది. కావున నావంటి యల్పజ్ఞానకు వచించుటకలవి
గాదు. పరదేవివైన యోజానకీ! నీకు నమస్కరించుచున్నాను. నాయందు
గలుగు దోషములు క్షమింపుము. జగజ్జననీ నీకును, నీవిభుండైన రామభ

ద్రుమకును జేసి పాదసేవఁ గావింపుచు మీకృపాపాత్రుఁడనై వర్తించు వాఁడను. లోకత్రయమునకు నీశ్వరివై సంకల్పమాత్రమున సర్వమును గలిగించుచు, నడంచుచు, నీయంతటి దానవు నీవైయు వినోదించుచుం డెడి యాదిలక్ష్మివయ్యు నిపుడీ దుర్నిమిత్తమువలన నెద్దియో యుపద్రవము కలుగునని భయమొంది చింతించుట చూడఁగా నామనంబున కాశ్చర్యము గొలుపుచున్నది.

ఇది నీమానవత్వమున కనుగుణంబైన వర్తనము గాఁబోలు నని తలంచుచున్నాఁడ తల్లీ యిటువంటి జగత్త్రయమాతవగు నీకు కీడుపొసఁగునెట్లు? నీపూర్వస్వరూప మిటువంటి దనుటను భావించి భయంబు వీడి ధైర్యము నవలంబింపు" మని చెప్పెను తత్కాల జనితంబైన పూర్వజ్ఞానంబువలన ధరాసుత యప్పుడు తనలో తానవ్యక్తయగుటయు, భూలోకంబున జన్మించుటకు కారణంబును, తత్పూర్వము జరిగిన వృత్తాంతంబులును, జరుగఁబోవు విశేషంబులును భావించి నిజతత్త్వంబు నెఱిఁగి చింతాభయంబులు వర్జించి సంతుష్టమానస యయ్యెను. అనంతరమున క్షణకాలమాత్రమె నిమీలిత నయనయై యుండి కండ్లు దెఱచెను. అంతలో యాపూర్వజ్ఞానము తొలంగి మరల మానుషత్వమును పొందెను. లక్ష్మణుని స్థితియునట్టిదియే యయ్యెను. అంతట సీత సౌమిత్రింగని "లక్ష్మణా! నీవేమో పలుకుచుండగా నాకన్నులు మూతలుపడి నిమిషకాలము గాఢనిద్రను జెందినదానివలె యొడలెఱుంగక కట్టేయుంటిం జుమా! అంతలో నాకొక స్వప్నముగలిగినది. అది కడునద్భుతమైనది. కాని దానిం జెప్పనలంచిన యది స్పష్టముగా దోఁచకున్నది. అట్టి లక్షణము పొసఁగి తెలివినొంది నంతట నామనంబున గదిరిన భయశోకంబులు తొలంగి యిప్పుడు ధైర్యము కలిగిన" దని నవ్వుచు పలికెను రాఁబోయెడి కీడు నెఱుంగలేక యవ్యాధంబున బలుకుచున్న సీత మాటలువిని సౌమిత్రి మనంబునఁ గుందుచు తత్కాలంబున నామె చిత్తంబున నంటిన దుఃఖము తొలంగుట కొకింత యూఱటనొంది త్వరితముగా యరదంబును నడపఁదొడంగెను, జానకియు నానావిషయంబులను గూర్చియు సంతసంబున సంభాషించుచుండెను. ఈప్రకారము రథ మతివేగముగా బోవుచుండఁగా తూర్పు తెల్లవాఱె తన వంశభవుఁడైన రాముని యర్ధాంగియగు సీతాదేవికి గలుగఁబోయెడి దుఃఖమును గనుఁగొని యామె చెందెడి కష్టముల

నెఱింగివచ్చుటకు శశాంకానుమతుండై సూర్యుండనుపిన సేవకుండోయన, వేగుఁజుక్క తోతెంచెను. శీతల మారుతము వీవసాగెను ప్రపంచమున నంతటను బల్లెలు పట్టణము లాదిగా నెల్లెడలను గుక్కుట ధ్వని యతి

— * సూర్యోదయాభి వర్ణనము. * —

శయించెను. సీత నరణ్యమున విడిచిపోవుటకై తోడ్కొనివచ్చుచున్న కతంబున చింత యతిశయించుటచే వెల్లబాఱిన సౌమిత్రి ముఖంబుకరణి తూర్పు భాగము తెలుపుకాంచెను, రాము నెడబాసి యడవులకువచ్చు చున్న ధరానందనకుఁగలుగఁబోవు మెడ దుర్దశం దలంచి పూర్వ దిక్కాంత స్త్రీ సామాన్య గుణంబున జాలిమించి దుఃఖించిన కారణంబున కన్ను లెఱ్ఱవాఱిన చందంబున నరుణోదయంబయ్యె. మగండు దవ్వు దేశంబున కరిగియుండి వచ్చుచున్నవాఁడని యెఱింగి సంతోషమున వికసిత ముఖా రవిందయగు సాధ్వీమణుల మోముల చందంబున కొలంకుల కమలంబులు వికసింపఁ దొడంగె. తద్విపరీత ముగాఁ బునాపరాధంబుఁ బూన్చి నిశాసతి యను భూపాలుండు వెడలనీయ, గడువు మీఱిన కతంబున వేగ నటి వచ్చు నిందితులుంబోలె రాత్రియంతయు ముకుళిత కారవిందంబులలో జిక్కియుండిన మధుకరంబులు వెలువడుచుండె. నిజవల్లభుండు వేశ్యా సక్తుండై మతిమోహకుండైన యిట్టి కంజాత రాజ్యంబు నేలుచున్న కతంబున నతని దుర్దశఁ జూచి నోర్వక కన్నులు మూసిన భార్యయైన యుత్పలాం గనయువలె కలువలు ముకుళించె. విరహిణీ జనులపై దండు వెడలఁబో యియుండి విజయ శీలుండై వచ్చి విడిసిన మన్మథుని సైన్యమున కలకలం బుకరణి పక్షిగణంబుల రవంబులు నలుగెలంకుల నతిశయింపఁ దొడంగె నంత పరమ పతివ్రతాశిరోరత్నం బనకీర్తిగాంచిన జనకపుత్రి, రఘుకుల సోముండైన రామచంద్రునిచే నతిఘోరమగు నరణ్యవాస క్లేశ మనుభవింపఁ బోవుచున్నదిగదా యని యెంచి. నిజవంశ సంజాతుండైన సౌమిత్రిని తత్ప్రయత్నమును నిరమింపుమని చెప్పఁదలంచి వచ్చుచున్న వాఁడో యనఁ లాగున సూర్యుం డుదయించి బిరబిర వినువీధిక నెక్కుచుండె, ఆసమయంబున లక్ష్మణుండు ప్రసన్నవదనుం గాంచి "అక్కా! అదె సూర్యోదయంబయ్యె. మన మిప్పుడు నూఱామడల దూరమున కరు దుగా వచ్చినారము. ఇంక పోదలంచిన యరణ్యప్రదేశము దాపుగా నే యుండును. అదిగో, గొప్ప వృక్షములుగల చోటు గానవచ్చుచున్నది.

చూచుము. అట కరిగినంత రథంబు నిలిపి కాల్యకరణీయంబులు దీర్చుకొని పిమ్మట పోవుదము. ఉభయతురంగంబులకు సయితము కొంచెము శ్రమపరిహారమగును" అని చెప్పి యామె సమ్మతించుటయు త్వరితముగా నావన ప్రదేశమునకరిగి యచ్చోట నొక జలాశయము పొంత తేరు

— సీతా లక్ష్మణులు భక్ష్యములు భుజించి విశ్రమించుట, —

నిలిపిన సీతాదేవి రథావరోహణంబు గావించె. లక్ష్మణుండు వాజులంబులను కట్లు వీడ్చి నీరుద్రావించి మేయవిడిచి చనుదెంచెను. పిమ్మట నిరువురును దంతధావనాది కాల్యకృత్యంబులు దీర్చుకొని, వెంటఁ గొనివచ్చియుండిన మధురంబులైన భక్ష్యంబుల నిరువురుఁ గావలసినంత వఱకును భుజించి యాకొలంకునందలి తేట నీరును తృప్తిగాఁ గ్రోలిరి. అంత సీత చేతులు గాళ్లును గడుగుకొని చనుదెంచి యటనొక వృక్షమూలంబున గూర్చుండి తాను తన ప్రాణేశ్వరుండైన రాముని విడిచి యంతదూరము వచ్చుటం దలంచి "మనోనాయకా! రఘువీరా! నిమిషమైన నిన్ను విడిచి యుండనొల్లని దాన నిపుడు యెడబాసి యింతదూరంబు వచ్చియున్న దాన అయ్యో! మరల నిన్నుచూచుటయు [illegible] సంభాషణములు సలుపుటయు నెప్పుడు, ఈపాడు బుద్ధి నాయందేల యంకురించెను! నేను కోరివేడిన కతననే గదా నీవు పయనంబుఁ గావించి పంపినాఁడవు. ఇది న్యాయం [illegible] రాధముగాని యితరము కాదు. ప్రయాణమగు నపుడెంతయుం సంతసమున నుంటిగాని యిపుడు వియోగ దుఃఖమునకు సైఁపజాలకున్నాను. మరల నిన్ను చూచునంతవఱకును, వరణ్యమునం గనెడియే యింతయు నీవిశేషములను నాచిత్తమున కుల్లాసము కలిగింపఁజాలదు. నీముఖారవిందాలోకన సంతోషమునకంటె నన్య విశేషంబులవలన గ్లాడి సంతస మెక్కుడని నేను తలంపను. రాఘవేశ్వరా సదా నీనామమునే ధ్యానించుచుండెద. భగవంతుఁడు శీఘ్రముగా నన్ను మరల నీయొద్దకఁ జేర్పవలయునని ప్రార్థించుచున్నా"నని యిట్లు తనలో యోజింపఁ వేగిరపడివచ్చిన దన రాకకై మనోవ్యథంబొంది లోలోన కుందుచున్న ముఖలక్షణంబులచే లక్ష్మణుండామె తాత్పర్యంబు గ్రహించి, వేయిమంది పరిచారికలచే పనులు గొనుచు, సఖీజనులు సేవింపగా [illegible]పురంబున వాయుగా యు కొంతయు గష్టమును లేక యిష్టవినోదంబులం బ్రొద్దు గడపుచుండు నదియు, లోకవందిత యశోధురంధరుండును సకల రాజ

న్యకిరీటరత్న న్యస్తశోభా విరాజిత చరణకమలుండును, నిరంతరానూన వైభవ సమన్వితుండును, జగదభి రాముడునగు శ్రీరామచంద్ర నరేశ్వరుని యర్ధాంగ లక్ష్మియు కుసుమ సుకుమార శరీరిణియు, నైయొప్పుచుండెడి యాసీత పరమపూత జగన్మాత సకల సద్గుణోపేత, లావణ్యశోభావిఖ్యాత యటుల వ్యాకులగ్రస్తయై యున్న విధంబున కెంతయుం గుంది యాజట వాక్యంబువలికి చింత వారింపఁదలంచి సమీపించి నిలిచి యుపృచ్ఛా సంభాషణ మారంభించి, తాము చూడఁబోయెడి వనము యొక్కయు, నందలి మృగవిహంగ ప్రకరంబుల యొక్కయు, లతాగుల్మవల్మిక ఫలప్రసవ సముదయంబుల యొక్కయు, జలాశయంబుల యొక్కయు, రామణీయకతం గూర్చి బహువిధంబులఁ బొగడి వర్ణించి యుత్సాహంబును గలిగించుచుండె.

ఇవ్విధంబున గొంతదవ్వు విశ్రాంతి నొందినంతట సౌమిత్రి లేచి యశ్వంబులఁదెచ్చి యరదంబునకుఁ బూన్చి ప్రయాణ సంసిద్ధు డగుటయు మహీజవచ్చి రథారోహణము గావించెను. లక్ష్మణుండు పరిపడిను తేరు గడపుచుండ నల్లపిట్ట యొకటి యెడమనుండి కుడిప్రక్కనుఁ బోయె. మఱియుం గొంతదూరము పోయినంతట పాలపిట్ట కుడి నుండి యెడమ దిక్కుగాపోయె. గరుడపక్షి యెడమ పార్శ్వమునుండి కుడికై వ్రానకరిగె. యుడవిపిల్లి యొకటి కూయుచు తేరున కడ్డమువచ్చె. మునికుమారుండైన యొంటరి బ్రహ్మచారి యెదురయ్యె. ఇటువంటి దుర్నిమిత్తములు వరుసగా కనఁబడుచుండుటంగని లక్ష్మణస్వామి "శకునకటా! అన్నియు నిటుల దుర్నిమిత్తములే కలుగుచున్నవే! ఏమి విపరీతము లటస్థించఁబోయెడినోకదా! సకల సద్గుణ సంపన్నురాలైన సీతామహాదేవి కేమి కొంపమునిం గలుగునో, నాటేగమేది కట్టిగునో" యని యాధిక్యమైన వ్యాకులమును జెందిదనలోతాను తలపోయుచుండెను. జనకరాజ నందన యున్నతో తత్పూర్వమున కంటె మిక్కుటమైన దుఃఖమును భయమునుం గలదియై మరది వంకజూచి "సుమిత్రా కుమారా! నీవు తదేక ధ్యానముతో రథముగడపుచున్న వాఁడవు అయినను నెదుట దోఁచుచున్న శకునములం జూడక పోవచ్చునా? ఇవ్వు డపశకునము లెన్నియో కనబడుచున్నవి మిన్నకనిర్విచార చిత్తుండవై యిట్లు తేరును పోనిచ్చుట యుక్తము కాదు. నల్లపిట్టి యొక్కయు, పాల యొక్కయు గరుడుని యొక్కయును. గనాన

మార్జారముయొక్కయు శకునములు మిక్కిలిచెడ్డవి. ఒంటరి బ్రాహ్మణుఁడెదురుగావచ్చిన దాని ఫలితము నింక చెప్పవలసినదియే లేదు. నామాట విని యరణ్యమును నిలుపుము. ఈ దుర్నిమిత్తము లన్నిటిలోనను, పిల్లియొక్కయు విప్రునియొక్కయు శకునములు మిక్కిలి చెడ్డవి. ఏదియో విపరీతమునకే గాని యిటువంటి దుర్నిమిత్తములు కనఁబడవు. లక్ష్మణా! నీవిట్లు తలంచినను తలంతువుగాని నేనింక బెత్తెడుదూరము సయితము ముందునకరుగుటకు సమ్మతింపను. నీకు కోపముకలిగినను కలుగుగాక మీయన్నగారి కెంతటి కోపముకలిగినను కలుగునుగాక. తిరిగి యయోధ్యకు పోవలయునే కాని యరణ్యవిలోకనార్థ మింక పోవవలదు నేను చూచినట్లే, సంతసించినట్లే తృప్తినొందుచున్నాను. ఇంకపై నెవ్వరుగాని నే నిటువంటి కోరికలం గోరను. అట్టిమాటలు పలుకక మన తేయంద్రిప్పపురంబునకు పోవలెను. ఒకొక్క దుశ్శకునమును చూచినప్పుడును నాగుండెలు జలించుచున్నవి దేహము వణకుచున్నది. ఇంకేమి కావలయును? ఎట్లు రాఁగలను? నామాటలువిని సమయ సందర్భములను యోజింపుము. కోరిన దానను నేనే వలదనుచుండగా నీవు నా మాటలను నిరాకరించి యరణ్యంబునకు పోవనిన్నోట యుక్తమయినకార్యమగునా? నాబుద్ధికి తోఁచునది యేమనగా, నాయుక్తలవో, లేక దేవేంద్రకో మరణమునకో శ్రీరాఘవేశ్వరునకో యిమికిటనో యేదో గొప్ప విపత్తు సంభవింపనని తోఁచినది. అటుల మనంబున గలఁత సంఘటిల్లి నంతట మనము పోవుట యుచితము కాదు, కావున ప్రయాణమును మానుట శ్రేయస్కరము; నేను వచ్చుట లేదు. ఎంత దృఢముగా మనస్సు నిలుపుకొనఁ దలంచినను సాధ్యముగాకున్నది. నాచిత్తము నన్నిపాటిమాటికి నయోధ్యకు నాథునియొద్దకు లాగుచున్నది. ఇట్టి స్థితిలో నెట్లు రాఁవలయును? వేడుకలు వినోదములు నెటుల రుచించును? కన్నులార

— లక్ష్మణుండు జనకనందనకు దుఃఖోపశమనం బొనర్చుట, —

రాఘవేశ్వరునిఁ గనకున్నచో యింక నిముసకాలమైనను నాహృదయము నోర్వదు. ఎటుల దోడ్కొనివచ్చితివో యటులనే త్వరితముగా నన్ను గొనిచని నాపతిచెంతఁ జేర్పుము. ఓపుణ్యాత్మకా! ఈమహోపకారమును గావింపు" మని కనుఁగవ శోకాంబువులు దిగజాఱుచుండగా వెక్కివెక్కి యేడ్చుట కారంభించెను.

అంతవరకును నామె కెట్లెట్లో సమాధానంపు మాటలు చెప్పుచు తేరు నడపుచుండిన లక్ష్మణుండపు డామె వచియించు దీనాలాపంబులు విని, యామె దుఃఖంబుఁజూచి శ్రీరామచంద్రుని మనంబున నామెకుఁ గల ప్రియంబునకును భక్తికిని మెచ్చుకొని మిక్కిలి జాలిఁబొంది తనలో "అయ్యయ్యో! ఈమె వ్యసనముఁజూడ లేకున్నాను. నేనేమి చేయుదును? కౌసల్యానందనుని శాసనము గడువరానిదయ్యెనే! ఈమె యిప్పుడే యింత శోకించుచున్నది, ఇంక నడవిపాలు గావించి నేనుపోయిన నంతట నెవ్విధంబున నడలునో యేమగునో గదా? హా! దైవమా! పరమపవిత్రమైన యీ దేవి కెటువంటి కడగండ్లు సంప్రాప్తించెను? ఇవి తోఁ అంగడి కష్టములఁగా దోఁచుచున్నవి. హరిహరీ! ఈమెపై పాపకృత్యమును రామచంద్రుండు నాకొసఁగెనే! ఇంక నే నీమెను సమాధాన పఱచుటయెట్లు!" అని చింతింపుచు రథమును నడుపుచునే యుండెను. కాని యంతలో పొడల దుప్పి యొకటి యెదురువచ్చెను. అది గొప్ప దుశ్శకునమని తలంచుచుండగా చింబోతొకటి యెడమ దిక్కునుండి తేరునకు ముందుగా నడ్డముగా పోయెను, అదిచూచిన లక్ష్మణుండు తనలో "అహో! ఏమో విపరీత కాలమాసన్నమైనట్లున్నది. కాకున్న యిన్ని దుశ్శకునము లొకటి వెంట నొకటి కలుగునా? దేనిమాట యెట్లుండినను ప్రయాణమైపోవుచున్న కాలమున పొడలదుప్పియుం జింబోతును నడ్డముగా రాకూడదు, అవి వచ్చెనేని చేటు తప్పదు. వీనికి ఫలిత మెటుల కలుగునని తలంచుటకు నాకు తరముగాకున్నది. మాటిమాటికి నేత్ర మొకటి కదలుచునే యున్నది వీనిని చూచిచూచి చింతించిన ప్రయోజనమేమి కలదు! చేయవలసిన కర్తవ్యమును చేయక తప్పదుగదా" యనుచు తనకుఁ దాన సమాధానము గావించుకొనుచుండ యీ దుప్పిని, చింబోతునుం జూచినంతట సీతాదేవి భయము తత్పూర్వమునకంటె వేయి మడంగు లెక్కుడయ్యె. ఆమె పరితాపముతోఁ గన్న సౌమిత్రికిని దుఃఖము పొంగిపొరలి వచ్చుటయు నెట్లో యావ్యసనమును దిగమ్రింగి యామె చూడకుండునటుల కనుల గ్రమ్మిన నీరుండుడుచుకొనియె. ఆసమయమున జానకీదేవి గద్గద కంఠరవంబుతో "ఓయమ్మలారా! పుణ్యస్వరూపిణులారా! ఇది తగుకాము గాదనియు పోవలదనియు మీ రెంత బోధించినను వినక, మీమాటల నలక్ష్యముచేసి వచ్చినదాననను. తల్లి

మిప్పటికే యనుభవించుచున్నది. ఓరామచంద్రా! రాజన్య శిఖా
మణీ! ప్రాణవల్లభా! స్వామీ! నిన్నుఁబాసిన యొకనిమిషమైన యుగ
ముగ నాబుద్ధికిఁ దోఁచుచుండును. నిన్నుఁగూడ సుస్థితియు, నీసేవను
చేయుచుండిన స్థితియు నాకిప్పుడు నిదర్శనములుగాఁ దలంచుచుండుదును, అటు
వంటి భర్తృసేవకురాలనైన నేనిప్పుడు నిన్ను బుద్ధిపూర్వకముగా విడిచి
ఇంత దూరముగా మహారణ్యంబునకు వచ్చి దుఃఖించుచున్నాను. రఘు
నాయకా! నామీఁద ప్రాణము లెటుల నిలుచునో తెలియరాకున్నది.
ఎప్పుడో యొకనాఁడు సంభావనా వశంబున నద్భుత వినోదంబులను జూడ
వలయునని నేను కోరికగలిగి యడిగియుంటిని గాని, ఆమాటను నిక్కముగాఁ దలం
పున నుంచుకొని నన్నుఁ బ్రయాణము చేయఁగలవని నేను తలంపనే లేదు.
అది యిప్పుడే మఱచితిని, నీవా మాట నిప్పుడు తలంచి యనుమతి యొసంగి
పనిపొందఁగాఁ గలనైన నరజలించి యు [illegible] ముగావచ్చి విహరింపవగ
కును నాకాంక్షాపకమే లేకుండెను. నా యనివార్య మెట్టిదియో కాని, స్వామి
త్రివర్ణ చెప్పినంతనె యిట్టి మహారణ్యమునకు ప్రయాణంబై వచ్చితి.
అయ్యో! ఇప్పుడు నేను రాజాజ్ఞపాలన మొనరింపఁగావా? ఆబుద్ధి యెప్పుడుకలు
గకపోయినది. నిన్నుఁ బడసిన యీదుఃఖసాగరము జీవు దోల్లక తల్లడపె
ట్టుచున్నది. ఏమిచేయుదును? ఎప్పుడు నిన్ను మాటి సంతోషమునకు కర్తర
సాక్షికముగా నిన్నుఁదు [illegible] భోగంబుల నాలింపుమను? నీవింక గాం
గిట నప్పుడు నన్నుఁ జేర్చి ప్రియంబుగా లాలింపగా నే నెప్పుడానందింపుదును?'
అని యాపోవుచు రామనామస్మరణంబుఁ గావించుచు జలంబులనుండి తెచ్చి
మెలక నొకపైఁ గిన మీనంబు చందంబునను, కొలంకునను బాసిన పద్మలత తె
అంగునను శోభదరిగి వాడి వంగారుచున్న, యామె పరితాపము నడంపఁ
బూని లక్ష్మణుం డామెతో నిట్లనియె. "ఓతల్లీ! ఎన్నివిధముల బోధిం
చినను దూరము దానవమాయ [illegible] త్రంబున వదలఁజాలక జేసికొనఁ జాలక
[illegible] గుణాముగు
గ్రహింప [illegible] పోవుచున్నదా?
జ్ఞానహీనులైన మూఢులు [illegible] గతియు
చదివి [illegible] బుగెట్టుచు నగా నాడి యుండి
యున్న [illegible] వెుండి చిత్తిల్లుట నీవం
టిని [illegible] నైన [illegible] అపత్సాంపద లీ చింతనిమిత్తముల

వలననే కలుగుట నిశ్చయమేని యింక శాస్త్రములు లేమిటికి? వీనినిచూచి
వీని వడతనమునే యెఱుంగవచ్చును గదా!

ఇది వట్టి భ్రమయేకాని వేఱుకాదు, శకునములు చూచుటయు
పెద్దల యాచారమేగాని యది యెప్పటికి నొసటనేగాని, యొక పులు
గో, ఏదేనియు నొక మెకమో కనుపడినప్పుడెల్ల నట్టిదో మె ననియు
నిట్టివచ్చె ననియు. అది సుశకున మనియు దుర్నిమిత్తమనియుం దలం
చి కలంగి యుండుట మంచిదికాదు, సర్వ విషయములు నెఱింగినదాన
వైన నీకు చెప్పనేర్చినవా రెవ్వరుగలరు? ఆరామచంద్రునకును, భరత
శత్రుఘ్నులకును, కౌసల్యాదులకును, క్షేమ కలుగుటయుం గలదా? అనంత
యామును విడువుమని చెప్పినను నీచిత్త వైకల్యమును వీడకున్నావు.
ఇప్పుడు నిన్ను సకల సయోధ్యకుం గొంపోవుటవలన నాకెట్టి కష్టమును
లేదుగాని యింత కష్టమొంది యింతదవ్వు చనుదెంచియు వచ్చిన కార్య
మును వదలకొనిపి మరలిపోవుట బుద్ధిమంతుల లక్షణము కాదనియు
నలువురిలో పరిహాస పాత్రమగుదు మనియు నెంచియే నేనట్లు
చేయుచున్నాను. అదిగో! చూడుము పోవలసిన స్థానమును సమీపించి
తిమి. ఊఱటనొంది కొంచెము మనంబును తాలిమిపఱచి శాంతమును
స్థైర్యమునుం గలదానవై యుండుము. సంతోషముగా సర్వకార్యము
లునుం జరుగగల'' వని పలికెను సీత యతని మాటలువిని "పూర్వమీ
సౌమిత్రి చెప్పిన హితోక్తులు వినమిచే రాక్షసునిచేఁ జిక్కి నానాకష్టము
లనుభవించితి, ఇతఁడు కడు బుద్ధిమంతుడును, నీతికోవిదుఁడును
నగును కావున నేనితని పలుకులు నిరాకరించుట యుక్తము కాదు.
తిరస్కరించినచో నెట్టి సంకటములు బొందంగునో, ఇతఁడు చెప్పిన
చొప్పున నాచరిల్లి యుండెద. పిమ్మట దైవసంకల్పప్రకారము కాగల'
దని యెంచి దుఃఖమువీడి శాంతమును బొందెను. అప్పటికి వారి యర
దము సరస్వతీ నది యొద్దునకు చేరెను

ఈ ప్రకారముగా లక్ష్మణుండు సీతాదేవితో సంభాషింపుచును,
రథంబును సరస్వతీ నదీ తీరంబునకుం దోలుకొనిపోయి యంతట యా మహా
నది పరిపూర్ణ ప్రవాహముతో కూడినదై యుత్తుంగ కల్లోల పరంపర
లు గట్టులం దాకుచుండుటచే శీకరంబు లెగయుచుండ సముద్రంబునుం
బోలె ఘోషింపుచు, సుడులు దిరుగుచు, నురుగతెలు దేలుచుండ నగాధం

బును, నది తీవరంబును భయంకరంబునునై ప్రవహించుటంగని, యుర దంబు డిగ్గిన, జానకీదేవియుం దేరుఁదిగి యావాహిని యురవడిం గాంచి, భీతచిత్తయై నిలిచి "లక్ష్మణా! చూచితివా! ఈ ప్రవాహమును మనము దాఁటుట యెట్లు? దీని వేగమును, భయంకర తరంగావర్త ఫేనంబులును గనిన గుండెలు తల్లడిల్లుచున్నవి. మార్గ మధ్యమున నిదియొక గొప్ప యాటంక మేర్పడినది అరదంబుతో మన మావలి యొడ్డునకుఁ బోవలయునని చెప్పినాఁడవు కదా! ఎట్లు సాధ్యమగును? దీనికి నుపాయము చింతించితివా!" యని యడిగిన. అజా దచట యానదిని దాఁటించు నౌకమాత్రము తీరమున గట్టిపెట్టి యుండుటయు, నోడ నడుపువారలాసమయమున నచ్చోట లేకుండుటయుఁగని, సౌమిత్రి యామె మాటలకు సరియైన ప్రత్యుత్తరమును బలుకుటకు తోఁచక తనకును నదిని తరించుటకు తెరవు దెలియకుండుటచేత తనలో "అయ్యో! ఇది గొప్ప


— సరస్వతీనదిని దాఁటఁజాలక సౌమిత్రి చింతించుట —

సంకటమై యేర్పడియెనే! దీనికి నేనేమి చేయువాఁడను? దాఁటించెడి యోడవార లిచ్చట లేకున్నవారే? ఎందు బోయిరో, ఎప్పుడు రాఁగలరో వారికై యెంత కాలము నిరీక్షింపుచుండుదును, అన్నగారు త్వరితముగా రావలయునని యాజ్ఞాపించియున్నారు. ఈప్రకారము తడవుఁజేసిన మొదట నేటుల కోపమును జెంది యేమనునో, యనెడి భయంబు మనంబును గలంచుచున్నది. ఈనది కావలినైనను గాని యీమెను విడిచి పెట్టుటకు వలనుగాదు దారి కడకును దుర్నిమిత్తములు గలుగుచుండినట్లే యిదియు నొక దుర్నిమిత్తముగా నేర్పడినది. ఓ దైవమా! ఇటువంటి సంకటము లన్నియుం గలిగించి యుద్విగ్నంబున నన్ను దుఃఖమొందఁ జేయుటకు నేనేమి పాపముఁ జేసినాఁడను? బుద్ధిపూర్వకముగా నెప్పుడును నేయకృత్యమును జేసినది లేదే! సదా ఈ సాధ్వీమణి తల్లియైన మైథిలి జనని యనియు మా యన్నయగు రఘుకుల నాథుఁడు తండ్రి యనియు భావించి నిష్కళంక చిత్తంబుతో శ్రద్ధాభక్తు లతిశయింప వీరిపాదసేవఁ జేయుచుండుదుం గాని యుక్తములైన కార్యములయందు నాహృదయంబున వాంఛజనించి యెఱుఁగదు. ఇటువంటి వాఁడనైన రామభక్తు నిర్వ్యథంబున వలంచదగునో? పరమేశ్వరా! మఱియు నేంటాల కోపాంబుధిం ద్రోసి పాతాళాంతరింబు నలంచి యున్నవాఁడవు? ఓ దశరథనందనాగ్రే

వరా! రఘుకులదీపకా! కౌసల్యాప్రియతనూభవా! ధర్మచరిత్రా! పరమ దయాస్వరూపా! జనస్తుతి పుణ్యప్రశస్తమైన మా తల్లిని, ఈ సీతా మహాదేవిని నీయాజ్ఞ కువాటించి తెగించి ఘోరమగు కష్టకీలంబూని తోడ్కొని వచ్చినాఁడను. అటుల వచ్చియు, తత్కార్యమును జరిగించి, యీ మహా పాప భారంబును తలపైఁ బెట్టుకొని దుఃఖసముద్రమున నీదుటకై నను సంసర్గము లేక పోవునట్లు నదియొకటి యడ్డమైనది. నేని సాధ్వీమణిని చూచుచు, నాచేయఁబోయెడి క్రూరకృత్యమును చెప్పక తడవుచేయు చుండుటవలన నాహృదయము తల్లడిల్లుచున్నది. తలంచివచ్చిన పని జరిగెనో లేదో వలయుం గదా! అది దైవసంకల్పితముగా నైనచో, మా తల్లియైన యీమె నదివ్రుల కర్పించి, హా! యని బాపోవుచు మరలి పోవు టకేని యీ ప్రవాహమును దాటవలసియున్నది. ఓస్వామీ! నీ కరుణా విశేషమున నీ యోగ్యకార్యమును జరుగవలయును గాని మదీయ సామ ర్థ్యం బావంతయైనం గలుగదు. వాహిని గడచుట కనువును నీవే కల్పిం చి తోఁచు నటుల చేయవలయు" నని చింతింపఁ దొడంగె.

—* సౌమిత్రి యాత్మజ్ఞానంబు వొడమి తన్ను తాఁ దెలియుంగుట *—

తత్సమయంబున నతనికి తన పూర్వస్వరూపము గోచరమయ్యె ను. తాను శ్రీయుతుండైన నారాయణునకు తల్పంబుగా నుండువాఁ డును, వేయి ఫణంబులుగలిగి భూభారమును దాల్చియుండు వాఁడును, అనంతుఁడనం బ్రసిద్ధాభిధేయంబునఁ గొంది దేవముని సముదయముల చే స్తుతింపఁబడుచుండువాఁడును, కారణవశంబున భగవత్సంకల్పంబుచే దశరథావనీశునకుం దనయుండై, సుమిత్రాదేవి గర్భంబున నావిర్భవిం చిన వాఁడును నైన యాదిశేషుం డగుటం దెలిసికొనియె. తత్క్షణంబ యతనికి ననంత బలంబును, ననంతోత్సాహంబును, ననంత ధైర్యంబును సంభవం బగుటయు, నగస్రోతీ నదిని దాఁటుట యత్యల్ప కార్యంబుగాఁ దోఁచెను. అట్టి సత్వంబతనికి బొడముటయు, వైష్ణవమాయచే యజ్ఞా నంబు తొలంగి, తత్పూర్వకమువలెం బోలె నదీ తరణోపాయంబుఁ గానక యొక్కింత యోజించి భగవత్కృపాతిశ బలం బతిశయింపగా, జానకీదేవిం గాంచి "తల్లీ! ఏల భయమొందెదవు? ఈవాహినిని దాఁటలేక పోవు దుమా? ధైర్యమునముండుము. ఇచ్చోట నిపుడోడ గడవు వాలులేదు నాకు మాత్రము శక్తి యుదయించియున్నది. రామచంద్రుని కృపాబలంబు



సీతా, శ్రీరాములు, లక్ష్మణుడు, సరస్వతీ నదిని దాటుట.

మాత్రగాఁగొని, నేనొక్కఁడనే యీ యరదంబుం గొనిపోయి, యశ్వ సహితముగా నోడపైఁ బెట్టి నిన్ను నెక్కించి, నేనే యోడను వేగముగా నరిత్ర సహాయంబున నడపి యావలియొడ్డుఁ జేర్చెద. నా సామర్థ్యంబుం జూడు" మని పలికి యావలీలఁ దేరును సైంధవ యుతంబుగాఁ నెత్తికొని పోయి నావపై నిడియెను. అదిచూచి సీతాదేవి యాశ్చర్యంబుఁ జెంది "అన్నా! లక్ష్మణా! భవత్సల సామర్థ్యంబు నింతవరకును నేను చూచి యుండఁగను. పదునాలుగేండ్లు నీవు నాయొద్దనుండియు నరణ్యవాస కాలంబున నెన్నఁడును నీశక్తి యిట్టిదని తెలియ నటుల ప్రవర్తించిన వాఁడవు కావు. మీయన్న నీసత్వంబు నెఱింగి యుండు నేమో కాని నే నెఱుంగను. ఎవుడును మీ యన్నయు, భవత్సల విశేషంబును గూర్చి చెప్పినదియు లేదు. ఇటువంటి మహాశక్తి సంపన్నుండవైన నీవు తోడై యుండినందువలననే, జగద్భయంకరులును, నిరుపమాన శౌర్యపరాక్రమ ధనులును, నద్వితీయ బాహు బలోపేతులును నైన రావణ ప్రముఖ రాక్షస సమూహంబులను రాఘవేశ్వరుం డనాయాసమున జయించెను. ఇపుడు నీ వింతటివాఁడ వనుట స్పష్టముగా తెలిసికొంటిని. బళీ! సైంధవ సహితముగా రథంబుఁ గొనిచని యోడపైఁ బెట్టుట యన సామాన్యమైన కార్యమగునా! అందఱికిని సాధ్యమా? ఇది యత్యద్భుతము సుమా! ఇంతటి సత్వసంపన్నుఁడ వైన నీ కెంతటి పనియైనను చెప్పపాటు కార్యమైన సులభముగాఁ జేయఁగల వనుట కెట్టి సంశయము లేదు. నీ వంటి మఱఁది కలిగియుండగా నేను భయమేల పొందవలయును? పొంగింపగా, ఈ నదియొక గొప్పగాదనియు, నీవు సముద్రమునైనను, దాఁటింపఁగలవనియు దృఢముగా దోఁచుచున్నది" యని బహువిధంబుల శ్లాఘించి యతని మాటప్రకారముగా తానును, మెల్లగా నతని చేయూత సహాయమునఁబోయి యోడ మీఁదికెక్కెను

— సీతా లక్ష్మణులు సరస్వతీ నదిని దాటుట —

అంతట సౌమిత్రి యా నావను పనువుగాఁ గూర్చుండఁ జేసి మహా చాతుర్యముతోఁ దెడ్డుఁ గైకొని మహావేగముగా ప్రవహించుచున్న నదీజలంబులలోన యోడకట్లువిప్పి విడిచి త్రోయ నారంభించెను. నీటి యుఱవడి వలన యా యోడ కొట్టుకొని పోవుచుండినను, దానిని నడుపుటకు సహాయములు లేక తా నొక్కఁడే నడుపుచుండినను, నిర్భయముగా కడు జాగ్రత్తగా

నేర్పుగా తరణిని తేఁగునట్లు చేయుచు, ఎవ్వుడును నదియే వృత్తిగా వర్తిం చుచుండెడి యోడదాటించు దెంబడుఁ డొకండు, ధైర్యముతోడను యుక్తి తోడను నౌకం ద్రోయుచుండెను. అది నదీ మధ్యంబున కరిగినంతట యలల యాఘాతముచే యిట్టట్టు నూఁగులాడుచుండుటయు, భూపుత్రి యోడ మునుఁగునేమో యని భయమొంది మిగుల వడఁకుచుండఁగా, "లక్ష్మణా! అయ్యో! అయ్యో! ఇంకనెట్లు? నేను మీనదిలో చావవలసినదేనా? నీవు సహాయులుగాని. యోడవాండ్రుగాని లేక దీనిని నీటిలో విడుచుట మిక్కిలి సాహసము సుమీ! గొప్పతప్పుఁజేసినాఁడవు. ప్రవాహ మధ్య మునఁ జిక్కినాను. ఇంక నిందు మునింగి పోవలసినదియే! అప్పుడు, మాటిమాటికిం బ్లవనము తరంగములవలన వంగులు నీరుదాఁకు నటుల నిటునటు నూఁగుచున్నది. ఈ తెప్పయొక్కింత యొరిగెనా? తప్పక మునిం గిపోవఁగలను. అధికమైన భయము గలుగుచున్నది. అకటా! సూర్యవంశ శ్రేష్ఠుండైన దాశరథిని విడిచి, నాయందెంతయో భక్తి కలిగి, తల్లులయం దుకంటె నెక్కుడు ప్రేమంబుతో సేవించు మఱఁదుల భరత శత్రుఘ్నుల విడిచి, యయోధ్యాంతరంగంబున నెవ్వుడును నామేలునే గోరుచుండెడి యత్తలను విడిచి, యొకపూట నన్ను చూడక యుండినచో మిగుల వగలఁ బొగలు నా తండ్రి జనకుని విడిచి, నెచ్చెలులను, సకలభోగములను, జన తృప్తిసిద్ధిం గలిగిన యయోధ్యను విడిచి, యీవిధంబున నిస్సహాయనై నదిలోఁ బడి ప్రాణంబులు విడువవలసినట్లు భగవంతుఁడు సంకల్పించె నేని నాఁబోలు అన్యథా జరుగునా? నా దేహము గడగడ వణఁకుచున్నది. ప్రాణభీతి యతి శయించినది. లక్ష్మణా! అహా! నీవు లేకయైనం జలింపక ధైర్యమున నుండెదవు గాని నా హృదయంబు తల్లడిల్లుచున్నది సుమా!" యని పలికి శ్రీరామచంద్ర ప్రముఖముల విడిచి వచ్చుటం దలంచి "రఘుకుల వల్లభా! ఇదిగో! నీ ప్రియురాలైన ధర్మపత్ని మహానదీ ప్రవాహంబులో ప్రాణములు గోల్పోవుటకు సిద్ధమై నిన్నుఁ దలంచి వాపోవుచున్నది. దయానిధానా! నీతోడి ఋణము దీఱెను కాఁబోలు. కాదేని యివ్విధం బున నాపద తటస్థించునా? రామా! రామా! శీఘ్రముగా వచ్చి రక్షిం పుము. అడవుఁ జేసిన లాభము లేదు. సురగణములారా! మీయందెప్పుడు నుం బ్రియంబుగ నేను మెలంగుచుండెదనే, మీరైన నరుదెంచి రక్షింపరాదా? అత్తలారా! మీ సద్వాక్యంబులు కడచెవిని విడిచి తత్ఫలము నొంది

తిని. దైవమా! మాపురంబునకు మరల సుఖంబున నన్నుఁ జేర్పుటకు నీకు సమ్మతముగాదా? మరల నయోధ్యను, నా ప్రియ నాథుండు మొదలుగా గలవారలను గనుంగొను భాగ్యం బింక గలుగబోవునా!" యని వంతపించుచున్నఁ జూచి, సౌమిత్రి యామె భయంబు నివారింపఁబూని "సాధ్వీమణీ! మారిమారికి నీ వేదో యొకటిని దలంచి యిట్లేల దుఃఖంచుట కారంభించితివి. ఎన్ని విధ్యాయములు చెప్పి సమాధానము పరచుటకు ప్రయత్నించినను, నాకు సాధ్యము గాకున్నది. నేనేమి చేయుదును! మా యన్నయైన కౌసల్యానందనుని కరుణ మనపై గలిగియుండగా మనకేల కీడు గలుగును. ఈ వాహిని యనగ నేల? సముద్రమునైనను ననాయాసమున తరింపఁగలము. సరిగదా! ఇది యొక యధికము గాదు. అలల యురువడి కతన నిటునటు నోడ గదలుటంజూచి భయమొందకుము అపాయము కలుగదు. నల్లొటిలోనికిఁ దెచ్చి యోడ మునఁగిపోవు నట్లు చేయుదునని తలంపకుము. నేను క్షత్రియుడనా? ఇంత మాత్రము శక్తి యయితము లేనివానిగా నెంచి సంశయించి వెఱచి దుఃఖించుచున్నావు కాఁబోలు. అమ్మా! ఏమియుం బ్రమాదము సంభవింపదు. ఇప్పటికి మూఁడు పాళ్లు వచ్చితిమి. ఇంక నావ నొడ్డు చేర్చుట కొకపాలు దూరము మాత్రమే యున్నది. చిత్తమును దృఢముఁజేసికొని యొక్కింత తడవు కదలక కూర్చుండి యుండుము. దరికిఁ జేరఁగలము" అని ధైర్యము నొసఁగుచు త్రిప్పించి త్వరితముగ నోడ నడిపింప, నావ నడుమ [illegible] డ్డునకుం జేరెను. అంతట పూర్వోక్తంబైన రథ్యంబు నెడనయ్యం దావేశించిన కతమున సుఖముగా రథమును సైంధవములను నోడనుండి గట్టు చేర్చి జానకీదేవిని రయితము తీసుకొని వచ్చెను. అప్పటి కామె మనంబునఁ బొడమిన భయంబు దీఱి ముఖంబు వికసించె.

అట్టుల నిరుపద్రవముగా నదిని దాఁటించిన మహా సమర్థుండైన లక్ష్మణు నెంతయు శ్లాఘించి యచ్చోటు నిర్మల సికతా మయంబై రమణీయంబుగా నుండుటఁ గని, లక్ష్మణా! ఈ ప్రదేశమెంతయుం బ్రసాద కరంబైనను బట్టుచున్నది. కావున కొంతతడవీ ప్రశస్తస్థలంబున నావరిష్ఠులమై యీ తీరమున విశేషంబులం గనుచు ప్రొద్దుగడపి, పిమ్మట ప్రయాణంబుఁ జేయుద" మని చెప్పుటయు సౌమిత్రి సమ్మతించెను. ఆమె వినోదముగా నుండెడి యిసుకపై నటునిటుం దిరుగుచు ప్రకాశిత

రంగంబులును, సుఖస్పర్శంగాంచి యూర్మ్యర్ణములం జెందుచు శీతల శీకర మిశ్రిత పవనంబులునై నొలయుచు నానందింపుచు కొంత తడవు గడపినంత ట, రామానుజుం డాలస్యముగాకుండ సూచించుటయు నంత రథంబు చెంత కరుదెంచెను. తత్పూర్వమే యరదంబును బూన్చి సిద్ధముగానుంచి యుండి లక్ష్మణుం డామెను దానిపై నారోహింపఁజేసి నొకలెక్కి కూర్చుండి త్వరితముగా నడుపఁదొడంగెను.

కొంతదూరము వారు నానా విషయములను గూర్చి మాటలాడు చున్నంతట ముందు చీకారణ్యం బొకటి తోఁచుటయు, దాని బ్రవేశించి దుర్గమంబై యుండు వృక్షలతాగుల్మంబుల మెల్ల మెల్లగా దప్పించి తప్పించి యరదంబు పోనీయుం గొంత దవ్వు నడపి, యటు పిమ్మట సాధ్యము గాకుండుటయు, నప్పుడా యరణ్యంబున, నింపుగ తెరపిగల యొక చోట తేరును నిలిపి సౌమిత్రి నొగలనుండి క్రిందికి డిగ్గి జానకీదేవితో "జననీ! చాలాదూరము వచ్చినారము. అయోధ్య కిచ్చటికి నూట యేబది యోజనములకు తక్కువగా నుండదు. వాయువేగ గాములైన మన తురంగంబు లతిశీఘ్రముంబుగా నడుటంజేసి యింతదూర మునకీ కాలమున రాగలిగితిమి, నడచివచ్చుట యైనచో యొక నెలదినముల కధికముగా పట్టును. ఇంతదూరము వచ్చినది చాలును. క్రిందికి దిగు" మని చెప్పెను.

ఆమె యతనింగని "లక్ష్మణా! ఇదియేమి? ఈయడవిలో పగటి పూట సూర్యుఁడు బాగుగా ప్రకాశించుచున్నపుడు గయిత మా వెలుగులోనికి ప్రసరింపకున్నది కటిక చీకటులు కలుగు భంగి తరువులుం దీవియలుం దట్టముగా పెనఁగియున్నవి. దుష్టసత్త్వముల యులివులు వెల్లువగగుచు నలువంకల వినవచ్చుచున్నవి. బాటను దూరమైనను నడుచుటకు సాధ్యము కాని యంధకారారణ్య ప్రదేశమునఁ దెచ్చి యరదంబు నిలిపి నన్ను క్రిందికి దిగుమనుచున్నావేమి. ఇటువంటి ప్రదేశమున రథావరోహణంబుఁ జేయుటకు మిక్కిలి భయముగాయున్నది. తేరును వెనుకకు మరలించి విశాలముగా నుండు ప్రదేశమున నిలుపుము. ఇచ్చోటడిగి నేనొక యడుగైనం బెట్టఁజాల" నని పలికెను. సౌమిత్రి యామాటలు వినగానే యంతవరకును నెట్లో మహా ప్రయత్నముతో లోన నడంచుకొని యుండిన వ్యసనము మితిమీరి పొరలి రాఁగా

డంగాను నెంతమనంబు వ్యర్థంబు గావించుకొని యుండఁజూచుకొనఁ దలం చినను సాధ్యము కాదయ్యె. తా నొనరింపఁబోవునది మహాక్రూరమును, మహాపాతకమునునైన కార్యమని యెఱింగిన యతని కపుడెటుల దుఃఖముఁ గలుగకుండును? మత్ప్రతుల్యయు, తాను మహాభక్తితో పాదసేవఁ జేయుటకుం దగిన పావన స్వరూపిణియు, సద్గుణముల కునికిపట్టయి సకల జనులచేతను పొగడఁబడునట్టి శీలముఁగలదియు, తానుచేయఁబోవు కార్యమును రామచంద్రుని యాజ్ఞయు నప్పటివరకు నెఱుంగక నిష్కపటమైన చిత్తముతో మాటలాడుచుండునదియు, మహాభోగము ననుభవింపవలసిన సుకుమారలతా కోమలగాత్రియు, నెపుడును నే కష్టమును నెఱుంగనిదియునైన యామె యుత్తరక్షణంబున ననుభవింపఁబోయెడి యధికశోకమిట్టిదని యెఱింగియున్న యాలక్ష్మణునకు వ్యసనము కలుగకపోవునా? అడంచుకొనఁగలఁడా? ఎవనికది సాధ్యమగును? సీతమాటలు విని సౌమిత్రి బిగ్గరగా, భోరున నేడ్చుచు "తల్లీ! ఇదియే దిగవలసినచోటు నాయన్నయైన రామచంద్రుండు చెప్పిన యరణ్యమిదియే! క్రిందికి దిగిర" మ్మని రాల్పడిన యెలుంగుతో చెప్పెను. అతఁడటుల దుఃఖించుటకును, దిగిరమ్మనుటకును నిమిత్తము తెలియని జనకజ దిగులొంది తనలో "అయ్యో! ఇదియేమి విపరీతము? నామఱది లక్ష్మణుండు సామాన్యుని చందంబున దుఃఖించుచున్నవాఁడేల? ఎన్నఁడుంగని యెఱుంగనే? ఇదియేమో విపరీతముగాఁ దోఁచుచున్నదే! కారణమేమై యుండును? ఏదియుం దోఁచకున్నది. ఇతఁడు సామాన్యముగా వ్యసనమును చెందెడివాఁడు కాఁడు. కడుధైర్యవంతుఁడు, వివేకమునను యద్వితీయుఁడు. ఇటువంటి యుత్తముఁడిట్టివిధంబున వాపోవుటఁ దలంపఁగా దీని కేదియో గొప్పనిమిత్తముకలిగి యుండవలయును. అది యిట్టిదో తెలిసికొనినగాని నామానసంబునిలువ" దని యెంచి మెల్లగా తేరుదిగి యతని యొద్దకువచ్చి నిలిచి ఘోరుఘోరున నేడ్చుచున్న యతని శోకంబును, దైన్య లక్షణములును విలోకించి మనంబు తల్లడిల్లుచుండగా "తమ్ముఁడా! లక్ష్మణా! ఇటుమును న్నట్టు లుండక యధైర్యవతులైన స్త్రీలు శోకించువిధంబున వాపోవుచున్నాఁడవేల? ఏమి కారణము? ఏమితప్పు గావించినాఁడను? నాబుద్ధికి నీవలని నేరమెయ్యదియును దోఁచలేదు. ఎన్నఁడుగాని యివ్విధమున నీవు చింతించుటను నేనుచూచి యెఱుంగను. దీనికి నిమిత్తమెయ్యదియో

క్షోభితముగా నీవింతలికి నాస్వామి పరిత్యాగము నిరాకరింపుము. మార్గమునవచ్చుచున్న సమయమున నప్పుడప్పుడు నేమేమియో తలంచి నేను వ్యాకులనై యుండగా నీవు ధైర్యముగా సమాధానమైన మాటలు పలికి చింత నివారించి మనశ్శాంతియు, ధైర్యముగం గలిగించుచుండినదానవు కదా! ఇప్పుడు నీవే యీలాగున చేయుచున్నావు. ఇది చూడగా, దీనికి నిమిత్తము గొప్పది యొకటి యేదియో కలిగియుండ వలయును, అది యేదియో చెప్పుము. దానిం దెలుపక చింతనొందుచుండినచో నేనును నీస్థితి నవలంబింపవలసిన దాననే యగుదును. నా హృదయము తల్లడిల్లుచున్నది సుమీ! మీయన్న యేదేనియుం గ్రూరముగా బలికియుండెనో యిప్పుడు తలంపునకు వచ్చెనో లేక నేను నీయెడ్ల నమర్యాదగా మాటలాడినదాననో, పురంబును, తల్లులను, సోదరులను, పుత్రులు ప్రేమాస్పదులైన వారినెడబాసి యింత దవ్వు వచ్చుటం దలంచి మోహంబు నొందితివో, నీకింతటి దుఃఖము కలుగుటకు "కారణమేమో తెలుపుము" అని తత్తరపాటుతో నడిగెను. రామానుజుం డప్పటివరకును మనంబునం దాచియుంచిన రహస్యము నప్పుడు బయలుపరచవలసిన సమయము వచ్చెను, ఇంక దాచుటయెట్లు! అందువలననే యతండంతటి శోకమును జెందవలసివచ్చెను.

— * సౌమిత్రి సీతాదేవికి రామాజ్ఞ నెఱింగించుట * —

సీత దిగులుంజెంది సౌమిత్రి నడుగుటయు తద్వృత్తాంతంబు నామెతో పలుకుటకు నోరాడక తనలో "కటకటా! దైవమా! ఈఘోరమైనమాట నిప్పుడీమెతో నేను యెట్లు పలుకుదును? చెప్పినంతనే, రామచంద్రుని యందత్యంతానురాగము గలిగి పతియే దైవమని యెంచినమ్మి మహాభక్తితో యెల్లప్పుడును పతిని నామమునే ధ్యానింపుచు, యితరచింత లేకుండగను పతివ్రతాజన తిలకంబైన యీబాల తాపనిర్గత ప్రాణంబులై నిల్చి నిలువునను నేలబడి ప్రాణములు తొలగునేమో కదా! అత్యంతనిష్ఠుర సదృశంబైన రామునియాజ్ఞ యిట్టిదని చెప్పక తప్పదు ప్రాణంబులు గని చింతనొందినప్పుడింతేయుండగు సమాధాన వాక్యంబులచే నూరార్చుచు గమ్యస్థానమైన యిచ్చోటికిఁ దోడి తెచ్చితి. ఇంకను జెప్పకతీఱునా! ఓ పాపమతీ! సుమిత్రానందనా! ఓయి లక్ష్మణుండా! ఇటువంటి

ఘోరకృత్యంబుల నొనర్చుటకే నీవు రాముని కనుజుండవై జన్మించితి వా? అయ్యో! ఈ మహాపాతకమును నీవనుభవింపక తప్పించుకొనఁగల వా? లోకులునిన్ను గూర్చి యేమని పలుకుదురు? "అన్నకోపముచే తన భార్య నడవులడించి రమ్మని చెప్పినంత మాత్రముననే, యతని తక్కిన యనుజులుచేయ నొల్లనని చెప్పిన యీ దుష్కార్యమునుచేయుట కిచ్చగించి పాపమునకు వెఱవక, దయారహితుఁడై, మాతృసమానయు, పరమసాధ్వియు, నబలయు సుకుమార గాత్రియునైన యన్నభార్యను, భోగార్హ నరణ్యములో క్రూరమృగ సందోహమధ్యంబున నసహాయస్థితి యందు విడిచి తిరుగుదునని వచ్చి పదుగురిలో తాను నొక మనుష్యుఁడుగా తిరుగుచున్నాఁడు. ఈ లక్ష్మణుఁడు కడుదోసకారి. దుర్మార్గుఁడు క్రూరుఁడు. వీని ముఖావలోకనముఁ జేయరాదు. పాలవెల్లిలో హాలాహలము వలె సూర్యవంశమున జన్మించినాఁడు. మిక్కిలి ప్రతిష్ఠనొందిన యిక్ష్వాకువంశము వీనికతన దూష్యమైనది. ఛీ! వీఁడు దురాత్ముఁ"డని నన్ను గనినపుడంతయును నిందింపకుందురా? "అన్న యొకవేళ చెప్పినచెప్పెనుగాని, అతనికి తగిన సమాధానముం జెప్పి శాంతచిత్తునిఁ జేయవలయును గాని యీతీరునఁ జేయ సమ్మతింపఁదగునా?" యని ఈ దోషమంతయు నాతలపైఁ బెట్టక మానెదరా? రామరామా! ఏమి చేయుదును? ఎటుల చెప్పుదును? లోకమున నిరర్థక జన్ముఁడనైతిఁ గదా! రౌరవాది మహా నరక బాధల ననుభవింపక పోవుదునా? అవి తప్పునా? అన్నిటికి తెగించి చిత్తమును దృఢపఱచికొని సీత వృత్తాంతముం జెప్పిన మొదలు నేనింత వరకు దనతో చెప్పక దాచియుంటినని నాపై నలిగి మహాపతివ్రతయైన యీమె నన్నేమనునో. ఎటుల శపించునో కదా! ఏమి చెప్పునో. ఎంత దుఃఖించునో యెవనికెఱుక? గొప్ప చిక్కులో దగుల్కొంటిని. విపత్సముద్రమున మునిఁగిపోవలసిన సమయము తటస్థించినది. ఏమి సంకటము కలిగినను, ఎటుల దుఃఖము ననుభవింపవలసి యుండినను, ఏతత్కార్యముయొక్క ఫలము ననుభవించియే కావలయును. ఎంత తడవు నేను వ్యసనమొందియుం బ్రయోజనము గలుగఁబోయెడిది లేదు. ఈ పాపమును నేనెడిగట్టుకొనక తప్పునది కాదు. అగ్రజుని శాసనము నతిక్రమింపక జరిగింపవలసినది నాకు విధియైయున్నది. తడవుజేసియుఁ గలుగఁబోయెడి లాభము సుంతయును గనుపట్టదు. పిమ్మట నెట్లయిన నాయన

గాక నిజము నెఱింగించెద" నని తలపోసి యామెను. కరుణతోఁ జూ
డిన దీనదృష్టులం గని "ఓజననీ! నీయందు మాతృభక్తిగల నీ సేవకుఁ
డనియు, సద్గుణ కలితుఁడనియు, మరది యనియుం దలంచి కృపమీఱఁజి
నెవని మన్నించుచుంటివో, ఎవఁడిపుడు నిన్నీ ఘోర కాననమునకుఁ దో
డెచ్చి విడిచి, నీముందు నిలిచి మాటలాడుచున్నవాఁడో, ఆమహా పాపచి
త్తుఁడయిన, సుమిత్ర తనువునఁ బుట్టిన, లక్ష్మణాభిధానముగల యీదాసు
డు పాదసేవ సేవకుఁడు నమస్కరించుచున్నాఁడు. వీఁడెయుం దేదియైనం
దప్పుగలిగినట్లు తోఁచెనేని క్షమింపవలయును. రామాజ్ఞాబద్ధుఁడయిన
యీదుశ్శీలుం డిచ్చోటికి నిన్నుఁ గొనివచ్చుటకును, ఇపుడీవిధంబున దుః
ఖించుచుండుటకును గొప్పకారణముగలదు. అది చెప్పరానిదై పలుకుట
కు నోరురాకున్నను, రాఘవేశ్వరుని శాసనంబు గడువరాని దగుటచే తె
లియఁ బలుకుట యావశ్యకమైనది. ఈసాహసంబునకు మన్నింపవలయు"
నని యామె పాదంబులపై వ్రాలి కన్నీటిధారలచే క్షాళనము గావించెను
అతని ప్రణాళికను వినినంత సీతాదేవికి సంశయమును, దుఃఖమును, దిగు
లును నతిశయించి "లక్ష్మణా! అదియేదియో తడవుఁ జేయక వచింపుము
వినునంతవరకును నామానసంబున తల్లటము తొలంగ" దని వేగిరపెట్టఁ
దొడంగెను. అంతట సౌమిత్రి విధిలేక చెప్పవలసినవాఁడై శోకమిశ్రిత
గద్గదస్వరముతో నామె కిట్లనియె.

"ఓతల్లీ! జనకరాజపుత్రీ! మాయన్నయైన కోసలేశ్వరుం డిపుడు
నిన్ను వినోదార్థముగా, నీవుకోరి యుండిన కారణమున నరణ్యమును
జూచి వచ్చుటకై పంపినవాఁడు కాఁడు. మఱియెట్లనిన, "లక్ష్మణా! సీతను
దోడ్కొనిపోయి ఘోరాటవిలో విడిచి శీఘ్రముగా రా" మ్మని యాజ్ఞాపిం
చెను. భరత శత్రుఘ్నులు సమ్మతింపని యీ పాపకార్యమునకు రామ
చంద్రునిపైఁగల భక్తి విశేషంబుచే నేను పూనవలసిన వాఁడనై యింత
దూరము తోడ్కొనివచ్చినాఁడను. మాయన్న యీ వృత్తాంతమును
దాచి నీతో చెప్పవలదని శాసించియున్నందున, శాసనోల్లంఘనముఁ
జేయ వెఱచి యింతవరకుం జెప్పనైతి. నాయపరాధంబునకు క్షమించు
ము. ఇంక నవ్విధంబున రఘునాయకుండు శాసించుటకుఁ గారణమేమనఁగా
దానిం దెలియఁ జెప్పెదను వినుము. పురరక్షక భటులవలన నెఱింగి యొక
నాఁటి రాత్రికాలమున రామచంద్రుండు మారువేషమును ధరించి యొం

టరియై రజకులు నివసించు వీధికరిగెనట. తత్పూర్వ మచ్చోట జరిగిన వర్తమానమును సేవకులు తెలుపుటవలననే సత్యాసత్యాన్వేషణార్థము ములగావించెను. ఆప్రకారము ప్రచ్ఛన్నవేషధారియై చాకలివారి సందునకరిగి యంతట యతనికి క్రిందఁ జెప్పఁబోవు రీతిగా తెలియవచ్చెనట ఎట్లనిన, ఆసందున చాకలివాఁ డొకఁడు తన భార్యతో వివాదము కలిగి యలిగి దానిని కొట్టినందున యది కోపముగొని యిలు విడిచిపోయి మూఁడు దినములవరకు నింటికి రాక పొరుగింట నుండెనఁట. అంతట వాని తల్లి కుమారునియొద్దకువచ్చి "నాయనా! నీభార్య దినత్రయము నుండియు పొరుగింటిలో నున్నది. అలిగి యడిపోయి యుండఁగా దానిని నీవుపోయి మనగృహంబునకుఁ దోడ్కొనిరాక యుపేక్షించియున్నావు. ఇది మంచిది కాదు. పిలుచుకొని ర"మ్మని చెప్పెనఁట, ఆ యవివేకియైన చాకలివాఁడు తల్లి చెప్పినమాటలకు కినుకనొంది కన్నులెఱ్ఱఁజేసి, "అమ్మా ఇంక నీవీ విషయమునుగూర్చి నాతో ప్రస్తావింపవలదు. నేను దాని సంటికిఁగొని వచ్చుటలేదు. ఇట్లు విడిచిపోయి పొరుగింట మూఁడు దినముల నుండియున్న దానిని పదుగురును నవ్వుచుండ సిగ్గుమాలి నేనట్లు తోడ్కొనివత్తును? ఈపురాధిపతియైన శ్రీరామచంద్రుఁడు తన భార్యయగు సీతాదేవిని రావణాసురుఁడు కొనిపోయి పదినెలలు తన యొద్దనుంచుకొనియున్న, దానిని కోతిసేనలం గూర్చుకొని చని లంకముట్టడించి యారావణుం జంపి తోడ్కొనివచ్చి పరిగ్రహించి పట్టాభిషిక్తుఁడై లజ్జవీడి రాజ్యముఁ జేయుచున్నాఁడు, నేనును నతనివంటివాఁడ నని తలంచితివి కాఁబోలు. నాకులము గొప్పది. వంశము గొప్పది. మన వారిలో గౌరవ మర్యాదలు గలిగియున్న నేను నీవు చెప్పినట్లు చేసి యపకీర్తిని పొందుదునా? ఛీ! యటువంటి భార్యల నెంతయైనను సంపాదింపవచ్చునుగాని యపకీర్తినిఁ బోఁగొట్టుకొనుట సాధ్యము కానేరదు. కాఁబట్టి నేనొల్లను పొ"మ్మని నిరాకరించెనఁట. ఆవిషయమే సేవకులు చెప్పినది. న్యాయంబుగా నెఱుంగుటకై పోయి నపుడును రామచంద్రునకా పలుకులు వినవచ్చెనట్లు ఇట్లా చాకలి పలికిన పలుకులు విని మిక్కిలి లజ్జించి తన పరోక్షమున లోకులందఱు నట్లే తన విషయమై పరిహాసించుచుందురని తలంచి, గృహంబుఁజేరి చింతాక్రాంతుఁడై యున్నాను భరత శత్రుఘ్నులనుం బిలిపించి వారికా వృత్తాంతముఁజెప్పి "సీతను పరిగ్రహించుటనే

నిష్కళంకమును జగత్ప్రసిద్ధమునునైన మనవంశ మర్యాదకు చేటుకలిగినది. వివేకరహితుఁడనై యాలోచింపక నేను గొప్ప తప్పుగావించి లోకదూషణ నొందుటకు పాత్రుండనైతి. ఇఁక నెట్లైనను నింద బాపుకొనుట కర్తవ్యము. దానికిఁదగిన యుపాయము నిశ్చయించినాను, మీలో నొకఁడు జనకనందనను దోడ్కొనిపోయి గాఢారణ్యమున విడిచి శీఘ్రముగా మరలి రావలసిన" దని యాజ్ఞాపించె. ఆమాటలు కర్ణశూలములై తోఁపగా మిన్ను విఱిగి పైఁబడిన చందమున విభ్రాంతి భీతిచేత వ్యాకులమై మేము రాఘవేశ్వరుని పాదంబులపైఁబడి, యల్పుఁడు నవివేకియునైన చాకలివాని పలుకులకై పుణ్యశీలయైన సీతను విడనాడుట ధర్మము కాదనియు, ఆదుర్వాక్యములు పాటింపఁదగినవి కావనియు, నిర్దోష చిత్తయైన జానకిని మన్నించి యటుల దుష్ప్రసంగము గావించిన యా మత్తుఁడైన రజకునకుఁ దగిన దండన విధించుట యుక్తమనియు బహు ప్రకారంబుల ప్రార్థించితిమి. పరమ పతివ్రతా రత్నమును కానల పాలుగావించుటకు మేము సాహసింపఁజాలమని పలికితిమి. కాని మా ప్రార్థనా వాక్యంబులు చెవులఁ జొరవయ్యె. తన మాటకు మాఱుపలికితి మని మాపై కినుక నొందె.

"మీరు నాతోఁబుట్టువులుగారు, నేను మీయన్నను గాను, మీరు నా యాజ్ఞనుల్లంఘించితిరి. కావున మీ ముఖంబులను చూచుచుండ నొల్లను. ఇదె మీరు చూచుచుండగానే నేనీ కంఠమును ద్రెంచుకొని ప్రాణంబుల దొఱంగెద. మీరును, నేనింతటి దూఱునొందుటకు కారణమైన సీతయు బ్రతికి సుఖముగా నుండుఁడు" అని తటాలున ఖడ్గముం దీసి కుత్తుక ద్రెంచుకొన సంకల్పించెను. మేము భయమంది గట్టిగా చేతులఁ బట్టుకొని "స్వామీ! నీవు చెప్పినట్లే చేయువారము. ఈయత్నమును విడువుమని వేఁడుకొని వారించితిమి. అంతట రామచంద్రుఁడు నన్నుచూచి "లక్ష్మణా! పదునాలుగు సంవత్సరములు కూడి యడవుల మా వెంట వెతలు పొందుచుంటివి. కావున నీయందు ప్రేమయుఁ జనవును, నమ్మికయు సీతకధికము, నీవేమి చెప్పినను, తక్కినవారి మాటలకంటె నీపలుకు లెక్కుడు విశ్వసించును. కావున నీవే యీకార్యంబుఁ జేయునర్హుఁడవు. నీకుం దీనికొక యుపాయముఁ జెప్పెద నాకర్ణింపుము. సీత కొంత సమయమున నరణ్య వినోదంబులం జూడ నెంతయుఁ గోరిక కలదని చెప్పియున్నది. కావు

ట్టి తదర్థమై యిప్పుడు పోవుటకు నేనమజ్ఞ యొసంగితినని చెప్పుము. ఈ వృత్తాంతమన్యు లెఱుంగని దగుటచే నీవు చెప్పగానే దృఢముగా నమ్మి ప్రయాణమైరాగలదు. సరస్వతీనది కావల యేఁబదియామడల దూరము గొనిపోయి చీకారణ్యంబున విడిచిరమ్ము. అచ్చోటికి చేరునంతవరకును యీ రహస్యమును నీవు సీతతో చెప్పవలదు. పొమ్ము'' మ్మని యాజ్ఞాపించెను. ''ఈమహాపాప కృత్యముం జేయు బాధ్యతను నాయందే యారోపించెను. అయ్యో! నేనేమిచేయుదు నీశ్వరా!'' యని దుఃఖింపుచు తాళఁగరానిదైన యగ్రజశాసన శృంఖలబద్ధుండనై యతఁడు చెప్పిన విధముగానే యన్నియుం జేసి నిన్నిటకుఁ దోడితెచ్చితి. ఓ లోకమాతా! పరమపాపాత్ముఁడనైన నేను ఘోరంబైన యీ యరణ్యమున, దిక్కులేని దానిఁగా నొంటరిగా విడిచిపోవుటకు యత్నించియున్నాను. పుణ్యశీలా! నాయందు నేరముగలియున్నట్లు నీబుద్ధికిఁదోఁచె నేని కనికరము విడిచి పరమపాతకుఁడనైన నన్ను నీరగునాగున శపింపుము. లోకంబున నావంటిక్రూర చిత్తులు లేకుండ నటులచేయుము. జననీ! భవద్వల్లభుని యనుమతిచొప్పున చేసిన కార్యంబంతయు నివేదించినాఁడ. ఇందు తప్పునొప్పునుం బరికించి నాకుందగిన శిక్షవిధించుటకు నీవకర్త'' యని పలికి భోరున నేడ్చుచు సీత పదంబులపై వ్రాలెను. అశనిపాత సదృశంబులైన లక్ష్మణుని వాక్యములు కర్ణముల సోఁకఁగానే యాకాశము విఱిగి తలపై బడిన చందమున జానకీదేవి విభ్రాంతినొందెను. ఆమెకీ ప్రపంచమే మునిఁగిపోయినదో యని తోఁచినది. అత్యంతమైన విషాదంబును, భయంబును నొండొంటిని మీఱగా నేమియుం బలుకఁజాలక చలించి, వాతాహతిందునిసిపడిన పూవుఁదెమ్మ చందమునను, కరిచేఁద్రెంచి వేయఁబడిన లేఁదీఁగెవలెను, సూత్రంబువిడి పడిన రతిసంపుబొమ్మ తెఱంగునను, కళఁదొఱంగి, తెలివిదప్పి తల్లడపాటునుజెంది,

—* రామాజ్ఞను విని సీతాదేవి మూర్ఛిల్లుట. *—

''హా! రామచంద్రా! రామచంద్రా! రఘుకుల నాయకా!'' యని పలుకుచు దీర్ఘమూర్ఛనొంది భూమిపై నొరిగెను. ఆ విధంబుగాంచి లక్ష్మణుండు తనలో నామె దుస్థితికై తత్కార్యమునకంటె నధికమై కలఁతబొందిన చిత్తముగలవాఁడై మిగులనొంది, కన్నుల శోకాంబుధారలు విరామము లేక జాలువాఱుచుండగా గొంతెత్తి యేడ్చుచు, ధైర్యవంతుఁ

దయ్యె వివేకహీనునివలె నేడ్వఁగను, "అమ్మా! పుణ్యవతీ! ఓ జనకరాజపుత్రీ! పుట్టినచోటును, మెట్టినచోటును, ప్రసిద్ధినొందినవయ్యు, చేపట్టినవాఁడు జగజ్జేగీయమాన చరిత్రుండయ్యును, సమస్త భోగములు ననుభవించుటకు సమృద్ధిగాఁ గలిగి యుండియు, లెక్కించుటకు సాధ్యముగాని బంధుకోటి కలిగియుండియు, నిర్బుద్ధియును లేని నీచురాలి చందమున నిర్మానుష్యారణ్యంబున నిడుమ లనుభవింపుచు నేకాకివై యిచ్చోట క్రూరజంతువుల మధ్యమున ప్రాణభీతి యతిశయింపఁగా రిత్తకు రిత్త కాలము గడపుచుండవలసినట్లు విధాత నీనుదుట లిఖించుట యెంతటి యన్యాయము! ఎంత దుఃఖకరము? దైవగతిని తప్పించుట కెవ్వరికి సాధ్యమగును? కర్ణకఠోరములైన మాటలంజెప్పి నీకు నింతటి దుస్థితిని గలిగించిన నావంటి బుద్ధిహీనుండు మఱియొకండు లోకంబున నుండునా? కడవరాని యీదోషమును నే ననుభవింపక తీఱునా!" అని చింతింపుచు శైత్యోపచారంబులను పెక్కుచందంబులం గావించి యామె మూర్ఛఁ దేఱునట్లు చేయుటకుఁ బ్రయత్నింపఁ దొడంగెను.

— * సీత మూర్ఛదేఱి తన దుస్థితిం గూర్చి దుఃఖించుట * —

కొంత తడవున కామె తెలివినొంది మఱఁదినిఁ జూచి "సుమిత్రాత్మజా! ఇటువంటి యధర్మము రామునకు న్యాయమై యెటులఁ దోఁచెనో గదా! రజకుఁ డవివేకియై పలికినమాటలకై గర్భవతినై యుండెడి, తన యందత్యంత భక్తిప్రేమంబులుగల యర్ధాంగినైన నన్ను కనికరము లేక కాననములో విడిచి రమ్మనుట కెటులనోపెనో తోఁచలేదు. ఆ రాజశేఖరునకు నేను చేసిన యపకారమేమున్నది? తానే దైవముగా నమ్మియుంటినిగాని నావలన నేదియు నేరముగలుగదు. రహితాపరాధ, నబలను, చాలాలిని దిక్కులేనిదానినిఁగాఁ జేయుటకంటె తప్పుగలదని తోఁచిన యెడల తన చేతులార వాలుఁగొని నాదియు కంఠంబును దెగనేయకూడదా? అటుల జేసియుండినచో నేనింతటి దుఃఖము ననుభవింపవలసి యుండకపో గదా! భవార్ణవోత్తీర్ణనై తనచేఁ జచ్చుటచే మోక్షమునొంది యుందునుగదా. అయ్యయ్యో ఈ భయంకర దుష్టమృగ సమూహంబుల మధ్యమున నొంటరినై నేనెటుల తిరుగఁగలను. నిమిషములో నే పులియో, యేసింగమో నోటవేసికొని పోక విడుచునా? నా విషయమై రామచంద్రున కింతటి క్రోధమును, మనఃకాఠిన్యమును సంభవించుట నారావు

కృతపాప మునవలయునుగాని సాటిదానికటి కాదు. ఏలగ్నమున జన్మించి జనకరాజునకు తనయనైతినోగాని, నేను రామచంద్రుని పెండ్లాడినది మొదలు నాప్రబతుకు గహనవనమే యైనది. ఎప్పుడును తీరని నానాకష్టములం బొందుటయే కాని, యొకనాఁడును సంపూర్ణ సంతోష సుఖంబుల నెఱుంగనైతి. ఏదియో యొకటి మనఃక్లేశ మెప్పుడును గలుగుచునేయుండెను. నావల్లభుండు పట్టాభిషిక్తుఁడైన పిమ్మట ఇంక కష్టములు తొలంగునుగదా యని యొకింత ధైర్యమును జెంది యంతరమున నుంటినిగాని పాపాత్మురాలనైన నాసంతోషమునకు దైవమోర్చునా? ఏమిమాట, ఏల సహించును? ఓరుగలేక రజకుని మాటల మూలముగా నన్ను విపినంబున బడవుల పాలగునట్లు చేసెను. ఇంక నేను రామచంద్రుని సుందర ముఖారవిందమును చూడ నోపుట లేదు కదా! ఇంతలో నా టొండొరులకు ఋణము దీఱుననియు వియోగము గలుగుననియుం గలనైనను దలంచిన దానను గాను. దైవసంకల్ప మిట్టులుండఁగా దాని కన్యథా యెట్లగును? దాని నెఱుంగఁగల వారెవ్వరు? ఆవిధాత నన్ను భూమిలో నయోనిజగాఁ బుట్టించినది యీరీతిగా కష్టములను దుఃఖములు ననుభవించుటకే కాఁబోలు, అవియేల తప్పును? చిత్రకూట పర్వతమున వసించియున్న సమయమున, రఘువల్లభుండు నాగండభాగముల యందు మకరికాపత్రములు లిఖించి సంతసముతో "సీతా! నీవు నా ప్రాణసమానవు. నిముసమైనను నిన్ను నే నెడబాసియుంటినేని ప్రపంచము మునింగిపోయినట్లు తోఁచును సుమా!" యని పలికి యుపలాలించెను. కాకాసురుండపరాధ మొనరించెనని కినిసి నానిమిత్తమై వానిపై బ్రహ్మాస్త్రముఁ బ్రయోగించి గర్వ మడంచె. పాపాత్ముఁడైన రావణుఁడు నన్నుగొనిపోగా నంతట నిన్ను సహాయము గావించుకొని నానా కష్టములం బొంది మహాదుఃఖమున మ్రగ్గి, సుగ్రీవునితో సఖ్యము గావించి వనచర సమూహముల గూర్చుకొని మిక్కిలి ప్రయాసతో సముద్రమును గట్టి లంకాపురమును ముట్టడించి పలుకోటకు తక్కువగాని ప్రయాసలకోనై, రావణాది దుష్టరాక్షస బృందమును సంహరించి నన్ను పరిగ్రహించి సంతుష్టుండై యయోధ్య కరుదెంచెను, నాకొఱకై పాటియు నిన్నియో కష్టములు పొందెను. ఏల! ఆ వెతలెల్ల నాయందలి ప్రేమాధిక్యత కారణముననే గదా! యనుభవించెను. అటువంటి కరుణాదిత్యున కిపుడింతటి ఖ్యాతి

స్మృతిగలుగుట యాశ్చర్యము. అకారణముగ, నాప్రేమయు నేఁడు తొలం
గుటకు కతమేమి? నాపాపఫలమే యీరీతి గలుగఁ జేసెననుట నిశ్చయ
ము. లక్ష్మణా! స్వామి యాజ్ఞప్రకారముగా నీవిప్పుడు నన్ను విడిచి
పోయి నంతట కొన్ని నిమిషములైనను నేను జీవించి యుండఁబోవునది
లేదు. రాఘవేశ్వరునితోడి వియోగము గలిగినంతట యీమేనఁ బ్రాణ
ములెట్లు నిలువగలవు? తమ్ముఁడా! ఇదియే కడసారి నీవు నన్ను చూచు
నది" యని కన్నుల నీరు కాలువలై పాఱనేడ్చుచు బలికిన యామె దీ
నాలాపంబులు లక్ష్మణుని చిత్తంబును నీరుగా గరఁగించుటయు నతండు
వ్యసనాక్రాంతుఁడై తలవాంచి కొంతతడ వేమియుం బలుకఁజాలక యూ
రకయుండి యటుపై కార్య సరణి నూహించి జానకీదేవింగాంచి సకరుణం
బుగా "అమ్మణ్ణీ! జానకీదేవీ దైవచేత మిట్టులనుండఁగా అనుభవింపక
తప్పునా? వ్యసనమొందుటవలన నేమియుం బ్రయోజనము గలదా!
గుండె దృఢముఁ జేసికొని భగవంతునిపై భారమువైచి దినములనొక
విధముగా కాలము కడుపుచుండుము. నేను శీఘ్రముగా నయోధ్యకరిగి
నీవిపుడున్నై రామచంద్రునకు కరుణగలుగునట్లు నచ్చఁజెప్పి మఱియుం ద
గిన వారిచేఁ జెప్పించి యనుజ్ఞఁగొని వచ్చి నిన్నుమరల తోడ్కొనిపోయె
ద. అప్పటివరకును నెటులనైనను నీవు ప్రాణంబులం దక్కఁబట్టుకొని
యుండుము. ఈమహారణ్యమున దుష్టమృగముల యుపద్రవము మెం
డుగా గలిగి యుండుటచే నవి నీకు కీడుచేయునని భయమొందవలదు.
ఎందువలన ననగా నీవు పరమపతివ్రతా శిరోమణివి. శ్రీమన్నారాయణు
నని యురస్థలంబున వసించు లక్ష్మీదేవి యొక్క యపరాకృతివి. ధర్మ
శీలవు పుణ్యరాసివి లోకమాతవు. అటువంటి దానవైన నీకు మృగము
లేగాదు, మఱి యెట్టివానికైనను నపాయము గలిగింపఁజాలదు, ఆమృగ
సమూహములు నీ సమీపమునకు గూడ చేరజాలవు, కాఁబట్టి దా
నికై నీవు భయపడవలసినదేమియు లేదు, తల్లీ! తడవగుచున్నది. నేనకుఁడ
నైన నాకుండినట్టు ననుజ్ఞ యొసంగుము. నేను చెప్పిన సమాచారమునంతఁ
బోవకున్నచో రామభద్రుండు నాపై నలుకనొందగలఁడు" అని వినయ
ముతో, దైన్యముతో, చెప్పిన లక్ష్మణుం డటుల తన్నచోట విడిచి
పోవువాఁడై యనుజ్ఞనడుగుటయు నామె యింత మఱియు నధికమైన వ్యు
హా! లక్ష్మణా! అరణ్య వినోదముల జూచుటకని తోడ్కొనివచ్చి,

ఇచట విడచిపోవుట ధర్మమా? గర్భవతినైన యాకు దానిని మోసపు మాటలుచెప్పి బేలుపుచ్చి కొనివచ్చి యీకాఱడవిలో డించిపోవుటకు నీ మనంబున కెటుల సమ్మతమాయెనో చెపుమా? నీవు పోయినంతట నాగతి యేమి కావలయును? మతి విహీనుండైన రజకుండనిన మాటల బురస్కరించు కొని మహాత్మున్నయైన రామచంద్రుండు దయవీడి యిట్టివంటిఘోర శిక్షను విధించుటయు, నీవు దానిని నెఱవేర్చుటయును, న్యాయమని యేభావించెదవా? నేను పుట్టినదియు, రఘువరుని చెట్టఁబట్టినదియు నిటువంటి దుర్గతినిజెంది వెత లనుభవించుటకేయగునా? నాతలవ్రాత యింత హీనమైనదని యెఱుంగనైతి. తమ్ముండా నావిభుని శాసన మనుల్లంఘనీయమైనది. తదాజ్ఞానుసారముగా వర్తించవలసినవాఁడవైన నీపై నేను కినుక నొందుటలేదు. నాపై నీకు కనికరమును గౌరవమునుం గలదని నేనెఱుంగుదును. అయిన? నావిధి యిటులు జరుగవలసి యుండగా నీవేమి చేయగలవు? ఇందు నీవలనఁగల నేరమొద్దియును లేదు. గాని యిపుడు నీవు నా యందు కనికరించి యొక యుపకారముఁజేసి పొమ్ము. మిక్కిలి వేడుకొనియెదను. అది యెద్దియనిన, నన్ను మనుష్య సంచారముగల మఱియొకచోట నెచటనైన విడిచిచనుము. రాముని ధ్యానింపుచు, నెటులనో యొకభంగి కాలమును గడపుచుండెద. ఇది నీవుచేసిన మహోపకారముగా భావించెద" నని కడుదీనముగా బ్రార్థించి చెప్పెను.

—* లక్ష్మణుఁడు సీతకు సమాధానముఁ జెప్పుట. *—

రామానుజుండామె వేడుకొని యడిగిన పలుకులు విని "ఓ జనని! నీవు సకల ధర్మములు నెఱింగినదానవుగాని యందఱు స్త్రీలవలె సామాన్యురాలవుగావు. రామవల్లభుని యాజ్ఞను మన ముల్లంఘింపరాదనియు, నుల్లంఘింపఁ జాలమనియు సయితము నీవెఱుంగుదువు. నిన్ను దోడ్కొనివచ్చి యీయడవిలో విడిచి రావలసినదిగా ఖండితముగా యారఘుకులేశ్వరుండు నిర్ణయించి చెప్పియుండగా యామాటకు వ్యతిరేకముగా పనము చేయవచ్చునా? ఆలోచింపుము. నీవుకోరిన భంగి మఱియొకచోట నిన్ను విడిచిపోవుటకు నేను తలంచినను నది న్యాయమెటుల నగును? అజ్ఞకు వ్యతిరిక్తముగాఁ జేయుటకాదా? అటుల నొనర్చుట యుక్తమగునాఁ నీవే వచింపుము? నీవుగాని నేనుగాని, ఎన్నికష్టములు వచ్చినను రామాజ్ఞాబద్ధులమై వర్తించవలసిన వారమే కదా! అటుల ప్రవర్తించవల

సినది మనకువిధి మీయాయన్న యాజ్ఞను నేనెట్లు నిరాకరింప కూడదో యట్లే నీవును నిరాకరింపరాదు. కావున వేరొండు చోటునకుఁ దోడ్కొని పోయి విడువుమని నీవడుగుటయు నేను నీయిష్ట ప్రకారముగాఁ జేయుట యుం గేవల మక్రమము. తల్లీ! విధికృతంబున చెడ్డదినములు వచ్చినపు డు కుందుట బుద్ధిమంతుల లక్షణము కాదు. ఎద్దియైనను రాఁబడివచ్చినను ననుభవించుటకు మనము సిద్ధముగా నుండవలయును. రానీతి ననుసరిం చినవాఁడే బుద్ధిమంతుఁడు. రామభద్రుని శాసనమును మన మిరువుర మును తప్ప నడువఁగూడదు. నీకోరికి ప్రకారము జేయుటవలన మనము న్యాయమునకు దూరులమగుదుమని విన్నవించుచున్నాను ఎటుల ననూ జ్ఞయొసంగెనో యటుల నొనర్పఁబడెను. దీనికై వగచుటయు, మఱియొక విధముగా జేయఁదలంచుటయుండగదు. ఈవిషయమున నన్యథా నీవు కోరియుం బ్రయోజనము లేదు, దైవమును నమ్మి రాముని దలంచుచుం డుము. నీయిడుము లన్నియుం దొలంగిపోయెడి సమయము రాకమానదు. ఇట్లు నిన్నీ యడవిలో విడిచిపోయి శాంతచిత్తుఁడనై నేనూరకయుండు నా? నిలోన నటుల నుండగల నని తలంపవలదు. నేనుపోయి మరల నిన్ను మన నగరంబునకుం దోడ్కొనిపోవుటకుం దగిన సర్వప్రయత్న ములుం గావించి మనోరథసిద్ధిఁ జెందక విడువను సందేహింపక, మనం బున రాఘవేశ్వరుని దృఢముగా నమ్మి స్మరింపుచుండుము, కొలఁది దిన ములలోననే నీకు మేలు గలుగునని గట్టిగా చెప్పగలను. ఇంక ననుజ్ఞ నొసంగుము పోయెదను." అని విన్నవించెను. అతఁడటుల చెప్పినసీతమ్మ నామె చేయఁగలదేమియున్నది! గుటకలు మ్రింగుచు, సంతత ధారగాక నులనుండి జాఱుచున్న శోకాంబువులం బైఁట చెఱంగుతో నద్దుకొనుచు, రామానుజునిటజూచి "అన్నా! లక్ష్మణా! నీ న్యాయ ప్రవర్తనమునకును, మీయన్నయందుగల భక్తికిని, నాపైఁగల కనికర బుద్ధికిని నేనెంతయుం దృప్తినిఁ జెందితి. నీవాక్యంబులన్నియు సమంజసము లైనవియు, న్యా యమైనవియు, నవశ్యాచరణార్హము లైనవియునై తోఁచినవి. రామ చంద్రుని యాజ్ఞను మనముదాఁటి నడువరాదనుట వాస్తవమే! నేను చెందఁబోయెడి సంకటములను గూర్చియు, వ్యసనమును గూర్చియు, నిటు లచేయవలసినదిగా గోరితిగాని, రాఘవేశ్వరుని శాసనము నుల్లఘించి వ్యతిరిక్తముగ నడచుకొనఁ దలంచి చెప్పినదానఁ గాను. నేనెపుడును

రఘుకుల వల్లభుండే యేడుగడయునని దృఢముగా నెంచి యుండుదానను. నాచిత్తవృత్తిని నీవును నెఱింగియేయున్నాఁడవు. ఇపుడు నేను కోరఁదగిన చందమున జేయుట ధర్మముగాదని తోఁచిన యెడల నటులఁజేయుమవదు. నాతలవ్రాఁతలాగున జరుగఁగలదు. లక్ష్మణా! ఎంత తడవు మాటలాడుచుండినను నీవు పోవలసినవాఁడవై యున్నావు, ఆలస్యము చేయుటచే మీయన్నకు కోపము కలుగుట తప్ప నాకుం గలుగఁబోయెడి ప్రయోజనమెద్దియును లేదు. కాఁబట్టి సుఖముగా బోయిరమ్ము" అని పలికి పొంగి వచ్చుచున్న దుఃఖముఁ నడంచుకొనఁజాలక ఘోరమున నేడ్చుచు వెండియు నిట్లనియె.

—*సీత లక్ష్మణునితో రామచంద్రునకు విన్నపము చెప్పిపంపుట.*—

"సుగుణనిధీ! ఇంక నాదుఃఖము ప్రాణము లున్నంతవరకును తీఱునది కాదు, కాని నీవు అయోధ్యకు పోయినంతట పుణ్యశీలుండైన మీయన్నతో నామాటలుగా నిట్లు చెప్పుము. "ఓరఘుకులాంబుధి సుధాకరా! దశరథ నందనాగ్రణీ! స్వామీ! మీచేతఁబట్టిన దాదిగా నేను యేడుగడయునని నమ్మి పరమభక్తితో నీ పాదసేవఁ జేయుచుంటిని గాని యన్య మెఱుంగను, నానిమిత్తముగా నీవెన్నియో వెతల ననుభవించి రావణాది రాక్షసుల సంహరించి మగుల నన్నుఁ గైకొని సంతోషముతోడ నయోధ్యఁ జేరి పట్టాభిషిక్తుండవైతివి. అంతట నింక కష్టంబులన్నియుం దొలఁగి సౌఖ్యమునొందు కాలము గన్న దొనది గదా యని సంతసించుచుంటిని. నా సంతోషమును చూచి భగవంతుఁ డోర్వలేఁడయెను. ఏమి చేయుదును? నాయందు నిక్కంపుమయుం బ్రియంబుగలిగి యున్నంతయు మున్నవాఁడవయ్యు, నెవ్వఁడో బుద్ధిహీనుండైన చాకలి యొకఁడు తన భార్యనుగొట్టి తరిమి దానిని పరిగ్రహింప నొల్లనని పట్టుపట్టి, దానికై తన యాధిక్యమును జెప్పి నా పరిగ్రహము నుపహాసముగాఁ బలికి, "రావణుండు గొనిపోయిన సీతను రామచంద్రుండు పరిగ్రహించిన చందంబున, గృహంబువిడిచి పోయిన దానిని నేను పరిగ్రహించువాఁడగానని ప్రేలుటను విని యదిసాకుగాఁగొని, యేదోషము నెఱుంగని దానిని, గర్భవతిని, దయవీడి యడవులఁజూచుట కనెడి నెపముతో ఘోరారణ్యమధ్యంబున విడిచిరమ్మని యాజ్ఞాపించితివి. ఇట్లు చేయుట న్యాయముగా తోఁచెను గదా! ఇపుడు భవదాజ్ఞను తలఁదాల్చి తత్ఫలితము ననుభ

వించుటకన్నను నేను చేయఁగలదేమికలదు? "సీతా! నిన్నొక తృణంబైన నెడబాసియుండఁ జాల" నని పలుకుచుండిన నీకు నాపైఁ గలిగియున్నకూరిమియు, దయయు నిపుడెటకుఁ బోయినవి? రామచంద్రా! నీవు సకల సద్గుణపరిపూర్ణుఁడవు. కృపానిధివి లోకస్తుత పవిత్ర చరిత్రుఁడవు ధర్మశీలుఁడవు. నిష్కళంక హృదయుండవు నీస్వభావము నే నెఱుంగుదుంగాన యావిధమున నీయందు లోప మావంతయైనం గలుగదు. ఇటుల తటస్థించుట నాపూర్వజన్మకర్మముగాని నీతప్పు గాదు, ఈవెతల ననుభవింపుమని విధాత నానుదుట లిఖించిన వ్రాత యేల తప్పిపోవును? కష్టముల నొందుటకే నేను జన్మించినాను. స్వామీ! సదా నీదివ్యమూర్తిని మానసమునఁ బ్రతిష్ఠించుకొని భవత్పావన నామము స్మరింపుచు ప్రాణములు తొలంగెద. ఇదియే నాకడపటి విజ్ఞాపనము. నన్ను గూర్చి కరుణించి తిలోదక ప్రదానము గావింపవలయునని మిక్కిలి ప్రార్థించుచున్నాను. ఇంతకు మిక్కిలి విన్నవించవలసిన దేదియును లేదు. చిరాయు రారోగ్యము నీకు భగవంతుఁడు దయచేయవలయునని వేడుచున్నాను. ఓరామా! రామా! రామా! నీచరణారవిందములకు కోటినమస్కారములు చేయుచున్నాను. నావాక్యములయం దేదేనియుం దప్పు గలిగినట్లు తోఁచినయెడల మన్నింపుము" ఈమాటలు చెప్పితినని పలికి నా నమస్కృతుల నెఱింగింపుము. నాయత్తగారలైన కౌసల్యాకైకసుమిత్రలకు ప్రణామిల్లితి ననియు, భరత శత్రుఘ్నులను, వారి భార్యలైనట్టియు నీసతియైనట్టియు నాచెల్లెండ్రను దీవించితినని చెప్పుము, లక్ష్మణా! నీవు సుబుద్ధి మంతుఁడవు దీర్ఘాయు రారోగ్య భోగంబులు గలిగియున్న కరుణకు పాత్రుఁడవై సేవింపుచు సుఖంబున నుండుము, ఇంకఁ బో" మ్మనిపలికి భోరున నేడ్చుచు నేలఁగూలఁబడెను. అస్థితియందున్న యామెనను విడిచిపోవుట కెంతటి కఠిన మానసునకైనను బుద్ధిపుట్టునా? పాపము! సౌమిత్రియామెను విడిచిపోవుటకు కాళ్ళాడక, వ్యసనాక్రాంతుఁడై తనలో రామచంద్రుని యాజ్ఞను తలంచి తప్పుచేయుటకు వెఱచి జానకీదేవిఁజూచి "తల్లీ! యేడువకు ధైర్యమునవలంబింపుము. ఇటుల చెప్పితినని కోపమును జెందవలదు, ఈస్థితిలో నిన్ను విడిచి పోవలసివచ్చినందుకొఱకెంతయు వంత నొందుచున్నాను. కాని విధిలేదు. పోయి తీఱవలయును, ఇవ్విధమున బాసిపోవుటచే శరీరావేదనదప్పు కలిగెడిఫలము వేఱే

దియును లేదు, భూమ్యాకాశంబులును, సూర్యచంద్రాది గ్రహంబులును, భూతపంచకంబును, దిక్పాలురును, దేవఋషిగణంబులును నెట్టి సంకటములునుంగలుగనీక నిన్ను రక్షింపుదురు గాక. దైవంబు నీకు తోడై యుండునుగాక జననీ! పోయి రామునకు నీమాటలన్నియు నివేదించెద. కరుణకలుగఁ జెప్పియుం జెప్పించియు నెవ్విధమునైనను వచ్చి మరల నిన్ను తోడ్కొని యయోధ్యకరిగి నీవిభుని "చెంతఁ జేర్చెద" నని శోకభాష్పార్ద్రీతంబైన ముఖం బాసాధ్వీమణి పాదకమలంబులు సోఁకలాగున భూమిపై సాగిలంబడి నమస్కరించి లేచి, యచ్చటి మృగపక్షి వృక్షలతా గుల్మసమూహంబులనుద్దేశించి "ఓదుష్టమృగములారా! యోవిహంగములారా! ఇదె పర పతివ్రతా రత్నమగు జనకరాజు నందనను మీకొప్పగించి పోవుచున్నాఁడ, రామచంద్రుని పట్టపు దేవియైన యీ పుణ్యశీలకు మీరలేమియుం గీడుచేయక రక్షింపుఁడు. ఓ వృక్షములారా! ఈమెకు మీరుఫలయు సత్ఫలము లొసంగి యాదరింపుఁడు. వనదేవతలారా! ఈతల్లిశోకంబు నివారణయగు లాగున నూఱడించి పాలింపుఁ" డని గొంతెత్తిపలికి పెక్కుచందంబుల నానలిడి సీతకు పునః ప్రదక్షిణ నమస్కారములుగావించి యేడ్చుచు రథంబెక్కుటయు, నదిగని భూపుత్రి అన్నా! లక్ష్మణా! అయ్యో! ఈఘోరారణ్యములో క్రూరమృగ సందోహమధ్యములో, నిర్మానుష్య ప్రదేశములో నన్ను తోడ్కొనివచ్చి విడిచిపోయెదవా? హా! రామ! రామా! నేను నీకేమి యపకారము నర్చియుంటిని? యని పలుకుచు, రాలు సయితము కరఁగి నీరగు దీనాలాపములు పరగ నేడ్వఁదొడంగెను, పోవుటకు సమ్మతిగాక యుండినను లక్ష్మణుండేమి చేయఁగలఁడు? రాముని యాజ్ఞ నతిక్రమించి ప్రవర్తించుటకు సాధ్యమగునా?

—* లక్ష్మణుండు సీత నరణ్యము విడిచి యయోధ్యకుఁ బోవుట, *—

అతఁడు బుద్ధి దృఢము గావించుకొని యామెకు జేయెత్తిమ్రొక్కి "పునర్దర్శనంబు శీఘ్రముగా గలుగునుగాక" యని ధైర్యము జెప్పి, సైంధవంబుల నదలించుటయు, నవి వాయువేగంబునఁ బోఁదొడంగె. అవ్విధంబున సుమిత్రాత్మజుండు జానకీదేవిని విడిచి త్వరితముగా నశ్వముల నడిపించుచు సరస్వతీ నది యొడ్డునకువచ్చి రథంబునిలిపి పూర్వమువచ్చునపుడునుంబోలె నోడపై యారథంబుతోడ దాఁటి యావలి

రొయ్యనకరిగి తనలో "హారిహారీ! పుణ్యశీలయైన భూజాత. నేనిటువచ్చి నంతట నెంత దుఃఖంచెనో, ఏమయ్యెనో, కటా! మహారాజ పత్నియైన యాదేవి కెంతటి కష్టము సంప్రాప్తమైనది? హా! దైవమా! యామెకు కలిగిన యడరు నివర్తియగుట యెట్లో తెలిపినదికాదు.

ఇవ్విధంబున జరుగునని యెవరు తలంచిరి? పరమ సుకుమార శరీరిణియు, భోగపరాయణయునై యనేకులు పరిచారికలు కొలుచుచుండగా సంతోషంబున కాలంబు గడపుచుండిన మహారాజాధి రాజైన రాముని దేవికా! ఇటువంటి దుర్గతి సంభవింపవలసినది. కంటక శిలామయంబును గాఢాంధకారముగ్నైన యడవిలో, దుష్టసత్వముల నడుమ, యొంటరియై యువతియైన యామె యుండె దృఢముఁ గావించుకొని యెటుల నుండగలదు? రామచంద్రా! నిధర్మపత్ని కెంతటి దుఃఖమునుం గష్టమును నాపాదించి నాఁడవు? ఆమె జీవంబు లెవ్విధంబున నిలుపుకొని యుండగలదు? ఎటుల కాఁగలదో గదా!" యని చింతించి చింతాకుల మానసుండై! యుపవిజను వలు కెలంకుల బొగడి యానదియందు స్నానముఁ జేసి "విధిలేకనంతన శ్రేయుపద్రవమునుం గలుగక రక్షింపు" మని భక్తియుక్తుండై సూర్యునిఁ బ్రార్థించి" కడచిన రాత్రియంతయును సీతా దుఃఖముతో సరిపోయినది. ఇపుడు రవి యుదయించి ఇంచుమించుగా రెండు జాములు కావచ్చినది, ఇంకనుం దడయరా" దని యెంచి తాను కావించివచ్చిన కార్యవృత్తాంతమును, రఘువల్లభునకు నివేదింపవాఁడై హుటాహుటిగా యరదంబును నడుపుకొని యయోధ్యానగర మార్గంబును బట్టి యరిగెను.

ప్రథమ ప్రకరణము.

సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు

రామాశ్వమేధయాగము.

ద్వితీయ ప్రకరణము.

—• సౌమిత్రియరిగి నంతట జానకి దుఃఖించుట. •—

పూర్వోక్త క్రమంబున సుమిత్రానందనుండు ధరసుతను రామాజ్ఞానుసారముగ దుర్గమారణ్యంబున విడిచి యరుగుటయు, నాయమ చేయునది లేక, లక్ష్మణుని రథము కన్నులకుఁ గానవచ్చుచున్నంతవరకును జూచుచుండి యది యగోచరం బగుటయు, నిరాశఁ జేసికొని దుఃఖాతిరేకంబునం బొడమిన పరితాపం బతిశయింపగా నేలఁబడి పొరలుచు, హా! దైవమా! హా! రామచంద్రా! ఇంక దిక్కెవ్వరు? రక్షకులెవ్వరు! వేకటికైన, ఏపాపము నెఱుంగని యువతి నిటుల మోసమునఁ గొనివచ్చి యడవిపాలు గావించుట న్యాయమా? వచ్చునపుడు నుపట్టిన దుర్నిమిత్తములు చూచినపుడే నేను భయమునుఁ జెంది సందేహించితి. లక్ష్మణుండిరహస్యము నపుడు చెప్పక మనస్సునం బెట్టుకొని వానివానికిం దగిన సమాధానపు మాటలు చెప్పి నాసందేహమున దూన్చి ధైర్యమును గలిగించుచుండెను. అయ్యో! ఆముశ్యకనము అన్నిటియొక్క ఫలమును నను భవింపవలసియే వచ్చినది కాని తప్పదయ్యె. ఇటువంటి నిబద్ధమను పొందవలసి యుండగా యెన్నివిధంబుల సుశకునంబులు పొడకట్టును? దైవసంకల్పము వేఱుగానుండగా యెన్నియుం దానికిఁ దగిన చందముగానే కదా కలుగును ఓ దశరథరాజ నందనా! రవికుల కలశాంబుధి శశాంకా! గుణనిధీ! మనోవాక్కాయ కర్మములయందు నీయందలి భక్తి తప్ప నేను వేఱు విచారమెఱింగిన దానను గాను. నీపాదసేవయే సర్వసుఖములునని భావింపు మంటిని. దీనికి దైవమే సాక్షి, మున్ను రావణవధానంతరము నీవు నాయందు శంకించుటం జేసి నేను వహ్నిని జొచ్చుటయు నానిష్కళంకతను నిరూపించుటయుం బ్రసిద్ధమే కదా! ఇప్పుడు మీరును కొందరు మంటనిలిచి "రామా! జనకపుత్రియం దావంతేనియు దోషంబు లేదు. పరమ పవిత్రస్వాంతయైన యీలతాతన్వియందు శంకను బొంద

కపరిగ్రహింపు"మని చెప్పెను. అగ్నిహోత్రుఁడును భవత్సంకల్పమును మూ_ర్తి యగునట్లుచేసి నన్ను నీకు సమర్పించి యదృశ్యుండయ్యె, దేవతలు ను, మునులును మనల నాశీర్వదించిరి. అంతట నన్ను పరిగ్రహించి యయోధ్యకు జనుదెంచి సకల జనులు నానందింపగా రాజ్యాభిషి_క్తుం డవై యనూనానురాగంబున మదీయసేవ నంగీకరించి మన్నించుచుండ నానంతోషంబునకు దైవము సహింపకుండెఁ గాఁబోలు. నీకును నాకును వియోగంబుగలిగింప సంకల్పించి రజకునిమాటలను కారణముగా నిన్ను గలఁగొండఁజేసి యీక్రమంబున నన్ను నడవిలో వల్లాడుచుండు లాగు న నొనరించె. అబలననియు, గర్భము దాల్చినదాననియు, నించుకయైనం గరుణఁ దలంపక వనంబుఁజూచు నెపంబున నడవులలో వెతలొందు చుండవలసినట్లు నిర్ణయించినాఁడవు. ఇంక నీసుందర ముఖారవిందమును జూచు భాగ్యము కలుగఁబోవునది లేదుగదా! నీ మధురో_క్తులు విను చున్న నాకర్ణములు నిపుడీ క్రూరజంతువుల భయంకర ధ్వనులు విను చున్నదాన. నీ సరసఁగూర్చుండి లాలింపఁబడుచున్న నీయర్ధాంగి ఇదిగో! ఇపుడీ యడవిలోని ధూళితోఁగూడిన కంకరరాలలోఁబడి కాపోవుచున్నది తొల్లి నే నెవ్వరి దాంపత్యము నెడబాయఁజేసి యుండినదాననో తత్ఫలం బిపు డనుభవమయ్యెను.

సతీపతుల నెడబాపిన పాపములకు తత్పాప ఫలంబు ననుభవిం పకపోవ వశమగునా! ఈయడవియందు మనుష్య సంచారమే గలుగదు. యువతి నొంటరినై యెటుల ధైర్యమున నుండగలను? ఇవ్విధంబున నన్నలంచుటకంటె ఖండించరాదా? అట్లగునఁ జేసియున్నచో యీదుఃఖ మును నేను పొందవలసినది లేదుగదా! ఓ యత్తలారా! మీరు వలద న్నను నావిధి పట్టి యీడ్చుచుండుటంజేసి మీపలుకులకు సమ్మతింపక పెక్కు తెఱంగుల సమాధానములుచెప్పి మిమ్ము సమ్మతింపఁజేసి యను జ్ఞవడసి చనుదెంచితి. పెద్దలు వలదనిన కార్యమును చేసినవారికి క్షేమ ములు కలుగును! ఇంక నేను ప్రాణంబులుధరింపఁజాల. ఈదుఃఖసముద్ర మున నీదుటకు నా తరమగునా? రఘునందనా! కౌసల్యా కుమారా! రామా! ఇదె మదీయ ప్రాణంబు నీపాదపద్మార్పణంబు గావించుచున్నా ను. ఎన్నిజన్మములె_త్తినను నీకే పత్నినగునట్లు భగవంతు డనుగ్రహిం చును గాక" యని మహావ్యసనముతో నేడ్చుచు, దుఃఖజల మిళితంబై న

రామాశ్వమేధయాగము.

ద్వితీయ ప్రకరణము.

—* సౌమిత్రియరిగిన పంతట జానకి దుఃఖించుట. *—

పూర్వోక్త ప్రకారంబున సుమిత్రానందనుండు ధరసుతను రామాజ్ఞానుసారముగ దుర్గమారణ్యంబున విడిచి యరుగుటయు, నాయమ చేయునదిలేక, లక్ష్మణుని రథము కన్నులకుఁ గానవచ్చుచున్నంతవరకును జూచుచుండి యది యగోచరం బగుటయు, నిరాశఁ జేసికొని దుఃఖాతిరేకంబునం బొడమిన పరితాపం బతిశయించుచుండఁగా నేలంబడి పొరలుచు, హా! దైవమా! హా! రామచంద్రా! ఇంక దిక్కెవ్వరు? రక్షకులెవ్వరు! నేకాకినైన, ఏపాపము నెఱుంగని యువతి నిటుల ఘోరవనమునఁ గొనివచ్చి యడవిపాలు గావించుట న్యాయమా? వచ్చునపుడు దుశ్శకున దుర్నిమిత్తములు చూచినపుడే నేను భయముఁ జెంది సందేహించితి. లక్ష్మణుండీరహస్యము నపుడు చెప్పక మనస్సునం బెట్టుకొని నానావిధంబులఁ దగిన సమాధానపు మాటలు చెప్పి నా సందేహమున కోర్చి ధైర్యమును గలిగించుచుండెను. అయ్యో! దుశ్శకునము లన్నిటియొక్క ఫలమును ననుభవింపవలసియే వచ్చినది కాని తప్పదయ్యె. ఇటువంటి కష్టమను పొందవలసి యుండఁగా నెవ్విధంబున శకునంబులు పొడకట్టును? దైవ సంకల్పము నెఱుఁగానుండఁగా నన్నియుం దానికిఁ దగిన చందముగానే కడా కలుగును. ఓ దశరథరాజనందనా! రవికుల కలశాంబుధి శశాంకా! గుణనిధీ! మనోవాక్కాయ కర్మములయందు నీయందలి భక్తి దప్ప నేను వేఱు విచారమెఱింగిన దానను గాను. నీపాదసేవయే సర్వసుఖములనుగ భావించుచుంటిని. దీనికి దైవమే సాక్షి, మున్ను రావణవధానంతరము నీవు నాయందు శంకించుటం జేసి నేను వహ్నిని బ్రవేశించియు నా నిష్కళంకతను నిరూపించుటయుం బ్రసిద్ధమేకదా! అప్పుడు మీయనకుండు మింటనిలిచి "రామా! జనకపుత్రియందు దావంతేని యేదోషంబు లేదు, పరమ పవిత్రస్వాంతయైన యీలతాతన్వియందు శంకను బొంద

కపరిగ్రహింపు"మని చెప్పెను. అగ్నిహోత్రుండును భవత్స్వాంతమూ
ర్తి యగునట్లుచేసి నన్ను నీకు సమర్పించి యదృశ్యుండయ్యె. దేవతలు
ను, మునులును మనల నాశీర్వదించిరి. అంతట నన్ను పరిగ్రహించి
యయోధ్యకు జనుదెంచి సకల జనులు నానందింపగా రాజ్యాభిషిక్తుం
డవై యనూనానురాగంబున మదీయసేవ యంగీకరించి మన్నించుచుండ
నాసంతోషంబునకు దైవము సహింపకుండెం గాబోలు. నీకును నాకును
వియోగంబుగలిగింప సంకల్పించి రజకునిమాటలను కారణముగా నిన్ను
గలతం బొందంజేసి యీక్రమంబున నన్నీయడవిలో వల్లాడుచుండు లాగు
న నొనరించె. అబలననియు, గర్భము దాల్చినదాననియు, నించుకయై
నం గరుణం దలంపక వనంబుంజూచు నెపంబున నడవులలో వెతలొందు
చుండవలసినట్లు నిర్ణయించినాడవు. ఇంక నీసుందర ముఖారవిందమును
జూచు భాగ్యము కలుగంబోవునది లేదుగదా! నీ మధురోక్తులు విను
చున్న నాకర్ణములు నిపుడీ క్రూరజంతువుల భయంకర ధ్వనులు విను
చున్నదాన. నీ సరసంగూర్చుండి లాలింపంబడుచున్న నీయర్ధాంగి ఇదిగో!
ఇపుడీ యడవిలోని ధూళితోఁగూడిన కటికరాలపైఁబడి వాపోవుచున్నది
తొల్లి నే నెవ్వరి దాంపత్యము నెడబాయంజేసి యుండినదాననో తత్ఫలం
బిపు డనుభవమయ్యెను.

సతీపతుల నెడబాపిన పాపములకు తత్ప్రాప్త ఫలంబు ననుభవిం
పకపోవ వశమగునా! ఈయడవియందు మనుష్య సంచారమే గలుగదు.
యువతి నొంటరినై యెటుల ధైర్యమున నుండగలను? ఇవ్విధంబున
నన్నలంచుటకంటె ఖండించరాదా? అట్లగున చేసియున్నచో యీదుఃఖ
మును నేను పొందవలసినది లేదుగదా! ఓ యత్తలారా! మీరు వలద
న్నను నావిధి పట్టి యీడ్చుచుండుటంజేసి మీపలుకులకు సమ్మతింపక
పెక్కు తెఱంగుల సమాధానములు చెప్పి మిమ్ము సమ్మతింపంజేసి యను
జ్ఞవడసి చనుదెంచితి. పెద్దలు వలదనిన కార్యమును చేసినవారికి క్షేమ
ములు కలుగునె! ఇంక నేను ప్రాణంబులు ధరింపంజాల. ఈదుఃఖసముద్ర
మున నీదుటకు నా తరమగునా! రఘునందనా! కౌసల్యా కుమారా!
రామా! ఇదె మదీయ ప్రాణంబు నీపాదపద్మార్పణంబు గావించుచున్నా
ను. ఎన్ని జన్మములెత్తినను నీకే పత్నినగునట్లు భగవంతు డనుగ్రహిం
చును గాక" యని మహాస్వనముతో నేడ్చుచు, దుఃఖజల మిళితంబైన

ధూళిదొండలునై యాఖంబునానంటి శరీరకాంతి నడంగింపగా నేలంబడి పొరలుచు లేచుచు, కూర్చుండుచు, నిలుచుచు, వలుగులంకులంగని భీతిల్లి వడంకుచు వెలవెలంబోయి పెక్కురీతుల రోదింపుచు, విరక్తిబొందుచు, పరితపించుచు, విధికృతంబుం దలంచి తలయూంచుచు, రామచంద్రుని నిర్దయాత్వంబు నెంచి కుందుచు, వికల్పంబుం బొందుచు, మృగధ్వనులు విని మాటిమాటికి నులుకుచు, రామనామమును స్మరింపుచు, కర్తవ్యమును చింతింపుచు, ఉస్సురని యేదియుందోచక నిట్టూర్చుచు, నిలిచినచోట నిలువదోచక యటునిటుం దిరుగుచు, మఱియుం బెక్కువిధంబుల వలయుచు, నంతంతకుం బొంగివచ్చు శోకంబు నడంచుకొనంజాలక హా! ఈశ్వరా! యని మూర్ఛాక్రాంతయై నేలనొఱగి, కొంతతడవునకు తనకుందాన తెలివికొంది మెల్లగా లేచి కూర్చుండి చెక్కిటచేయి జేర్చి తలవాంచి బిగ్గఱ రోదనముం జేయుచుండెను. అప్పటికి సూర్యుండుదయించి రెండుజాము లయ్యెను. సీతరోదనధ్వని లాయరణ్యంబున మాఱుమ్రోగుచుండ వనమృగంబు లచ్చోటికరుదెంచి పతివ్రతా శిరోమణియైన యామె ప్రభావాతిశయంబువలనం జేరనరుగ వెఱచి యేమియుం గీడుజేయక దవ్వుదవ్వులం దొలంగి చుట్టినిలిచి యాసాధ్వీదుఃఖంబును జూడంజాలకనో యనునట్లు కొంతవడియుండి పిమ్మట నటనుండి వెడలిపోయినవి. ఆక్రూరమృగములు నయితము సమీపమునకు వచ్చియుండియు కీడునుం జేయక తొలంగిపోవుచుండుట నామె చూచి "అహా! ఎంతటి పాపాత్మురాలను! మృగంబులకు నయితము నాశరీరమును ముట్టుటయు నర్హమై తోచెనుగదా! రామచంద్రుని కేవుడు కూడని దానవైతి నోయవుడై సకల జంతువులకును నొల్లనిదాననైతిని నాదేహము నింకనేజంతువును ముట్టదు కాబోలు" నని యాశ్చర్యమును జెంది తనపూర్వచరిత్రంబును తలంచుకొని, రాముని స్మరింపుచు యేడ్చుచుండెను.

— వాల్మీకి మహర్షి సీతయొద్దకు వచ్చుట —

ఇవ్విధంబున నామె శోకించుచున్న సమయంబున, నారచీరలు ధరించి, శిరంబున జడలు పిఱుందులవఱకును వ్రేలుచుండ, పాదంబుల యోగపావలుదొడిగి కరంబున యోగదండమును కమండలువునుదాల్చి దేహంబున దట్టముగా విభూతివలంది, జనకనందన దన దుఃఖంబుం గని కనికరించి రక్షింప నరుదెంచిన శంకరుడో యనునటకుందగిన ముని

శేఖరుం డొకం డాభూపుత్రి యున్నచోటున కాకస్మికముగా సమీపము నకువచ్చి కలన చెట్లచాటున కాంతారోదన ధ్వని వినవచ్చుటయు, నత్యాశ్చర్యమునొంది తనలో "ఇదియేమి! ఎక్కడిదీ రోదన శబ్దము! వింతగాయున్నది. ఎంతయో స్త్రీ యేడ్చుచున్నట్లు తోఁచుచున్నది, ఏల? ఎవ్వతె? ఇది నిర్మానుష్యమైన భయంకరారణ్యము ఎప్పుడును నిచ్చోట జనసంచారమే యుండదు. ఇట్టి ప్రదేశములో నీమధ్యాహ్నకాలంబున భామినియొకర్తు వచ్చి రోదనముఁ జేయుచుండుటకు కారణమేదిగా యుండును! ఈ వృత్తాంతమును స్పష్టముగా దెలియఁగవలసినదియే! తెలిసికొనియెద గాక" యని యోజించి తీవెలును కంపలుం దప్పించుకొనుచు పంకిలంబైన మ్రాకుల సందులదూఱుచు, మెల్ల మెల్లగా జానకీదేవియున్న స్థలమునకుఁ జేరి త్రెంచివైచిన మాలతీలతయుం బోలె మైవాడి మేఘాచ్ఛాదితంబైన చంద్రకళ వడువున ధూళిచే గ్రుంగి సలిలంబులం బాసిన కమలంబు తెఱంగున వికాసంబు తొలంగి, మలిన వస్త్రంబునఁగట్టిన దివ్యరత్నంబు భాతి కాంతిహీనయై, వికీర్ణకుంతలయు, విచార పూరిత ముఖబింబయు, విపరీత శోకబాష్పాకుల లోచనయునై పీడిన భూషణంబులును, కందిన శరీరంబును, నొప్పగా సకల శుభలక్షణ సమన్విత యయ్యు మూర్తీభవించిన దైన్యదేవతయుంబోలె నేలఁబడి పొరలుచు, హా రామా! రామా! యని స్మరింపుచు నేడ్చుచున్న యా రామ పట్టమహిషిం జూచి, మిక్కిలి యచ్చెరువునొంది "ఈమె యెవ్వతెయొ యుండును! శ్రీమన్నారాయణుని పక్షంబుఁబాసి వచ్చినపద్మాలయయో, ముజానితోడ కలహించి చనుదెంచిన భారతియో, శంకరునిపై నలుకనొంది యరణ్యంబుల గ్రుమ్మర నరుదెంచిన మృడానియో, పతిని వెదకుచుం జనుదెంచిన రతీదేవియో, విలాసముగా విహరింప దలంచి నేఁడీయరణ్యంబును జేరినశచియో, కావలయును గాని యీశుభలక్షణంబు లొరులకు గలిగియుండునా! మనుష్యాంగనలైన నిట్లుండుదురా! అయిన నిపుడొక సందేహము గలుగుచున్నది. లక్ష్మీ సరస్వతీ గౌరీ ప్రభృతులైనచో యిట్టిదంబున భూమిపైఁబడి కన్నుల నీరు కాలువయై పాఱు లాగున రోదనము చేయుచుండెదరా! వారేల దుఃఖించెదరు! ఇందువలన నీమె మానవాంగనగానే యుండవలయును, యోగదృష్టిచే నెఱుంగ



వాల్మీకి మహర్షి సీతయొద్దకు వచ్చుట.

వచ్చునుగాని, యింత ప్రయాసయేల? ఈమె నడిగి యీమెవృత్తాంతమంతయు నెఱింగెద గాక''యని సమీపించి పలుకరించి,

"ఓ పుణ్యవతీ! నీ వెవ్వతెవు? స్త్రీవై యుండియును మనుష్య సంచారము లేనట్టియు గ్రూరమృగంబుల కునికిపట్టయినట్టియు నీ భయంకరారణ్యంబున నొంటరివై యివ్విధంబున నేలఁబడి, ధూళిధూసరితాంగివై కంది వాడుబాఱగా శోకించుచుండుట కేమి నిమిత్తము? నీ నివాసమెయ్యది? పతియెవ్వఁడు? ఇటుల నిన్ను దుఃఖాంబుధి మగ్నం గావించిన క్రూరాత్ముఁ డెవ్వఁడు? నీవృత్తాంతమును వెలుపక చెప్పుము. నేనీ యరణ్యమున వసించు తపస్విని. నానామము వాల్మీకి. నీరోదనధ్వనిని విచారించుటకై వచ్చినాఁడ. తడవుచేయక సర్వమును కలిగినది కలిగినట్లు వచియింపు" మని యడిగెను. అకస్మికముగా తన చెంతకువచ్చి తన వృత్తాంతము నెఱుంగఁగోరుచున్న తపోధనుని గాంచి సీత యచ్చెరువొంది యదియును దైవకృతముగానే భావించి తటాలున లేచి యమ్మునీంద్రుని పాదకమలంబులకు మ్రొక్కి వంగుట చెఱంగున కన్నులు తుడిచికొని. చెంతనిలిచి యా మహాత్మునితో నిజ వృత్తాంతము సర్వమును విన్నవించుటకై వినయముతో నిట్లనియె.

— సీతాదేవి వాల్మీకిమహర్షితో తన వృత్తాంతము చెప్పుట —

"మహాత్మా! మదీయ వృత్తాంతమును విన్నవించెదను వినుండు. నేను శ్రీమదయోధ్యాపతియైన రామచంద్ర నరేంద్రుని పట్టపుదేవిని సీతయను పేరుగలదానను. మిథిలాధిపతియగు జనక రాజనందనను. ఇటువంటి దుర్దశ నేల చెందితినో తద్వృత్తాంతమును మొదటనుండియు వివరించెద. ఏమనిన, దశరథుండను మహీవల్లభుం డయోధ్యానగరంబు తనకు రాజధానిగా ధరణీపాలనంబుఁ జేయుచుండి తనకు సంతానంబు లేమిం జేసి చింతాక్రాంతుఁడై పెద్దల యానతిచొప్పున పెక్కుదానములును ధర్మములునుం జేయుచుండెను. అతనికి కౌసల్యా కైక సుమిత్రలను మువ్వురు దేవేరులు గలరు. వారును సంతానము లేక తమ పతి ననుసరించి వర్తించుచుండిరి. కాని యెందుచేతనో వారికి సంతతి గలుగకపోయె. అంతట మహాత్ములైన వసిష్ఠాది తపోధనుల నడిగి వారియా

జ్ఞానుసారముగా నమ్మహారాజు పుత్రకామేష్టియను యాగమును జేయ సమకట్టి, రోమపాదు నింటనుండిన ఋష్యశృంగుఁడనెడి మహానుభావుని దోడ్తెచ్చి యతని సహాయమున యాగమును జరిగించి పరిపూర్ణ మొనరించెను. అపుడు యజ్ఞపురుషుండు పుత్రప్రదంబైన పాయసాన్నమును దెచ్చి దశరథునకొసంగి యదృశ్యుండగుటయు నృపాలుండా యన్నమును తన భార్యలకు మువ్వురకు నొసంగె. దానం జేసి వారు గర్భములుదాల్చి నవమాసంబులును నిండినంతట, రాజపత్నులలో పెద్దదియగు కౌసల్యా దేవికి కుమారుఁ డొక్కరుండును, కైకకొక నందనుండును, సుమిత్రకిరువురు కుమారులును గలిగిరి. ఆ పుత్రులకు దశరథావనీశుండు పెద్దల సమ్మతమున, వరుసగా రామ, భరత లక్ష్మణ శత్రుఘ్నులని నామకరణంబు లొనరించి మిక్కిలి ప్రీతితో పెంచుచుండెను. సుమిత్ర సంతానములలో పెద్దవాఁడైన లక్ష్మణుండు చిన్నప్పటనుండియును, రాముని, నెపుడును విడువక యనుసరించియు రెండవవాఁడైన శత్రుఘ్నుండు భరతుననుసరించియు మెలంగుచుండిరి. ఆకుమారులకు తండ్రి యుక్తకాలంబుల నుపనయనాదికంబులు నిర్వర్తించి క్షత్రియులకు వలసియుండు సకల విద్యలును జెప్పించిన, వారును, మిక్కిలి పాండిత్యమును గడించి యొండొరుం దమకు తామసాటియై శోభిల్లుచుండిరి. తేజో బల పరాక్రమ, ధైర్య శౌర్య గాంభీర్యాది సర్వ శుభలక్షణంబులును నమరియుండ సకలజన వినుతి పాత్రులై దిన దినాభివృద్ధి నొందుచున్న కుమారులంగని దశరథుం డెంతయు నానందమొంది వారికి వివాహంబు లొనరించుటకై యాలోచింపుచున్న సమయమున విశ్వామిత్ర మహర్షి యా రాజచంద్రునియొద్ద కరుదెంచి, రాక్షసులవలన భంగమగుచుండెడి తన యాగమును సంరక్షించుటకై తనవెంట రామ లక్ష్మణులను తోడ్కొనిపోయెను. అపుడు కాననమున నరుగుచుండి రాఘవుండు, బహు బలసత్వ సమన్వితయు దుష్టచారిణియునైన తాటకి యనుదానిని సంహరించి యనుజ సహితంబుగా మునీంద్రుని యాశ్రమంబుఁ జేరి, మారీచ సుబాహులనెడి క్రూరరాక్షసులవలన యాగంబునకు వాటిల్లుచుండిన యుపద్రవమును మాన్పునట్లు చేయువారై సుబాహుం ద్రుంచి మారీచుని సముద్రమునం బడులాగున నొనరించి యాగము రక్షించి విశ్వామిత్రునికి సంతోషము గలిగించిరి. ఆ తపోనిధి యక్కుమారులయం దత్యంత ప్రీతుండై బారబల మేలాచే

యను తలఁపున వెంటఁదోడ్కొని మదీయ జనకుండైన జనకునిచే పాలింపఁ బడుచున్న మిథిలానగరంబునకుఁ బ్రయాణంబై వచ్చుచు, మార్గమున నిజపతిశాపంబువలన శిలాకృతినొంది పడియున్న యహల్యయనెడి మునిపత్నికి తచ్ఛాప విమోచనంబు రామచంద్రుని పాదధూళి సోఁకుటచే కలుగుటయు, నా మొదలగు నాశీర్వాదంబులను బొందిన యీకుమారుల నెంతయుం గొనియాడి, మిథిలాపురంబుఁ జేరి మదీయ జనకునకువారి నెఱింగించి, మా తండ్రికిం గలిగియున్న కుమార్తె లిరువురిలో నన్ను శ్రీ రామచంద్రునకును, నా చెల్లెలైన యూర్మిళను లక్ష్మణునకును, మా పిన తండ్రి తనయలైన, మాండవీ శ్రుతకీర్తులనువారలను భరత శత్రుఘ్నులకు నొసంగి పెండ్లి గావించునటుల నిశ్చయముజేయించి తద్వృత్తాంతమును దశరథేశునకుఁ దెలియఁజేసి రప్పించి పూర్వోక్తప్రకారముగా దశరథ పుత్రులకు నలువురకును మమ్ము నలువురను పాణిగ్రహణంబు జరుగు నటుల గావించెను. వివాహానంతరము మహావైభవముతో కుమారులనుం గోడండ్రను దోడ్కొని దశరథుం డయోధ్య కరుగుచుండ పరశు రాముఁ డెదురై యుద్ధంబుఁ జేయఁ గడంగుటయు, రామచంద్రుం డతని గర్వంబు నడంగించె.

అంత నీ యయోధ్యానగరంబుఁ జేరి సంతోషంబుననుండ దశరథేశుండు రామచంద్రునకు పట్టాభిషేక మొనరింప యత్నించుటయు, కైకయ రాజనందన మంధరయను దుష్టురాలి బోధలను గొని యా కార్యంబు విఘ్నమగునట్లు చేసి పదునాలుగు సంవత్సరములు రాఘవేశ్వరుం డరణ్యంబున వాసముఁ జేయవలయునని కోరుటయును, పితృవాక్య పరిపాలనార్థముగా రామచంద్రుండు నన్నును, సౌమిత్రిని వెంటఁదోడ్కొని యడవులకుం జనియె. అంతట పుత్రవియోగ దుఃఖంబునకు సహింపజాలక దశరథావనీనాథుండు ప్రాణములు విడుచుటయును, నంతవరకును, మాతామహునియొద్ద కరిగియున్న శత్రుఘ్న సహితుండైన భరతుం డీవృత్తాంతమొకటియును దెలియనివాఁడగుటచే, నగరమున కరుదెంచి, రామచంద్రుం డరణ్యవాసమున కేగుట తండ్రి మృతుండగుటయుఁ గని మిక్కిలి దుఃఖించి జనకున కుత్తరక్రియలు నిర్వర్తించి రామచంద్రుం దోడ్తెచ్చి రాజ్యాభిషేకముఁ జేయుటకై ససైన్యముగా, వెదకుచు మేము చనిన మార్గంబునఁ జనుదెంచి, యప్పటికి భరద్వాజాశ్రమమున నుండిన మమ్ముఁ

గలిగికొని రామచంద్రునకు నమస్కరించి నిజాగమన కారణం బెఱింగించి ప్రార్థించె. రఘుకులుండు తండ్రి యానతి గడువరామిం జెప్పి తన పాదుక లతనికొసంగి సంతుష్టినొందించి, యయోధ్యకనుపుటయు, నతడచ్చోటికిఁ బోవనొల్లక యనుజునితోడ నందిగ్రామంబుఁజేరి రామపాదుకంబులందు రాజ్యాధిపత్యం బావహించి వానిని సేవింపుచు కాలము గడపుచుండె. భరతుం డరిగినంతట కౌసల్యాసుతుండు మమ్మందోడ్కొని యగస్త్యాది మహర్షుల యాశ్రమంబులయం దచ్చటచ్చటనిలుచుచు క్రమముగాఁ జని చని పంచవటీతీరంబుఁజేరి యచ్చోట పర్ణశాలను నిర్మించి యందు వసించె. ఇవ్విధంబున మేమచ్చోట వాసముఁజేయుచున్న కాలంబున, లంకా నగరాధిపతియైన దశకంధరుండను వాని చెల్లెలును, మాయాచారిణియు నైనట్టి శూర్పణఖయనునది కపటవేషమున మాయున్న యెడ కరుదెంచి రామునిపై వలపుఁగొని గవయఁగోరుటయు, లక్ష్మణుండు రాముని యానతిని దాని నాసాకర్ణంబులం గోసివైచె. అది దిశలు ప్రతిధ్వనించులాగున నార్భటింపుచుం బరుగెత్తిపోయి దండకారణ్యవాసులును, తనకు సోదరులునైన ఖరాది రాక్షసుల సైన్యయుతంబుగాఁ దోడ్కొని కయ్యంబునకు వచ్చుటయు, ఆదైత్యుల నందఱను రామచంద్రుం డొక్కరుండ రూపడంగించె. అంత నాశూర్పణఖ వెండియుం బరుగెత్తి లంకాపురంబున కరిగి, తన పరిభవమును, ఖరాదుల నాశప్రకారముం జెప్పి, కామాంధుండైన రావణుని నన్ను హరించి కొనిపోవునట్లు పురికొలుపుటయు, నతండు తత్పూర్వము రామునిచే సముద్రమునఁబడఁ గొట్టఁబడి ప్రాణంబులు దప్పించుకొని బ్రతికియున్న మారీచుని సహాయముగాఁగొని మాయున్నచోటున కరుదెంచె. అందు మారీచుండు మాయాలేడియై మాపర్ణశాల ముందు తిరుగుచుండ నేనుచూచి దాని సొబగున కచ్చెరువునొంది, ఎట్లైన నాకా యిరిణంబునుబట్టి యిమ్మని నాథునిఁ బ్రార్థించితి. నాకు సంతోషమును గలిగించుటకు రఘువరుండు దానిని బట్టుకొనుటకై యెన్ని యుపాయంబుల బ్రయత్నించియునది చిక్కకున్న నిట్లు నమ్ములంగొని పడవేయ గమకించుటయునది దాట్లు వేయుచుపరుగెత్తిన రామచంద్రుండునుం గొంతదూరము వెంట దగిలిపోయి వాడి నారాచమును బ్రయోగించి నేలఁగూల్చిన యా మాయామృగము ప్రాణంబులు తొలఁగుచు హా! లక్ష్మణా! యని బిగ్గఱ గూతపెట్టి యసువులు విడిచె.

సీతా శబ్దము విని లక్ష్మణునిఁ జూచి రామచంద్రుఁడు కేదియో యుపాయముగలిగి పిలుచుచున్నాఁడనియు, నహా యర్థము శీఘ్రముగాఁ బోవలసినదనియుం జెప్పిన బుద్ధిమంతుఁడైన యతఁడదియంతయు రాక్షస మాయలనియు రామున కెట్టికీడునుం గలుగదనియుం బల్కిన నేనామా టలకు సమ్మతింపక నిష్ఠురములాడి యతని నన్నయొద్దకు ప్రయాణంబు చేసి యునిచి తదాశ్రమంబునఁ గోరుమంత దుష్టుండైన రావణుండు జటా లున వరుడెంచి నన్ను తన యరదంబుపైఁ గూర్చుండఁబెట్టుకొని లంక కుఁగొనఁదొడంగిన భయాకులచిత్తనై నేను రోదనముఁ జేయుచుండ పక్షి శ్రేష్ఠుండైన జటాయువనువాఁడు వేగంబున నడ్డముసొచ్చి, నాకొఱకై రావణునితో ఘోరముగాఁబోరి తుద వాని బాణంబులచే పక్షంబులు తునిగి క్రిందఁబడె. దశగ్రీవుండు సముద్రమధ్యంబుననుండు లంకానగ రంబునకు నన్నుఁగొనిపోయి యశోకవనంబున డించి త్రిజటాది రాక్షస స్త్రీలను కావలి యునిచి నగరునకుం బోయె. అట రామలక్ష్మణులు పర్ణ శాలకువచ్చి నన్నుఁగానక దుఃఖాక్రాంతులై వెదకుచు ఘోర విపినంబున వచ్చుచు నేలఁబడి తన్నుఁ గానుకొన్న జటాయువునివలన దారిఁగల్గిన మదీ య వృత్తాంతముం దెలిసికొని, మఱి కొంత తడవునకు జీవంబులు విడి చిన యాపక్షికి సంస్కారముఁ గావించి యటనుండి వచ్చుచుండు వేళ నె దుట దోఁచిన కబంధ, విరాధుల వధించి శబరీదత్త ఫలంబులఁ దృప్తి నొంది యాపుణ్యశీలకు మోక్షంబు ప్రసాదించి, పంపాతీరంబుఁ జేరి యచ్చోటనుండి ఋష్యమూక పర్వతము నొద్దకు వచ్చి. అపుడు వా యుపుత్రుండైన యాంజనేయుని మూలమున సుగ్రీవునితోడ సఖ్యంబు గావించిరి.

పిమ్మట వాలిం జంపి రవినందనునకు వానరరాజ్యంబు పట్టంబుఁ గట్టి యతనిసహాయమునతో డెబ్బదిరెండు వెల్లువల కపిబలంబులం గూడి, యంగదు నలుఁడను వాని నేర్పువలన సముద్రమునకు సేతువుంగట్టి కడలి దాఁటి లంకాపురంబు ముట్టడించి, పుత్ర పౌత్ర మిత్ర బంధు సహితము గా, రావణుని సంహరించి యోగ్యుఁడైన విభీషణుఁడనెడి పేరుగల యా రావణుని తమ్మునకు పట్టంబుఁగట్టి సందేహ నివర్తికై యగ్ని ప్రవేశంబు గావించి శుద్ధనైన నన్ను గ్రహించి పుష్పకం బారోహించి యయోధ్యా నగరంబునకుఁ దఱుదెంచి సకలజన సమ్మతముగ, సాకేత సింహాసనాసీ

దుష్ట జంతువుల నడుమఁబడి యల్లాడనేమిటికి? తల్లీ! నెమ్ము నీరెండల నెరిసిన ధూళిం దుడిచికొని నావెంటరమ్ము. ఇంక లేశమాత్రమైనను వంతి నిముసంబున నుంచవల"దని కరయాకలితి స్వాంతుండై పలికెను.

సీత యమ్మునివరుని పలుకులువిని, సర్వానుమ్యమైన యుడివియం దాకస్మికముగాఁ దోఁచి తనయం దంతటి కరుణగలిగి చెప్పిన యామా టల కెంతయునలరి "స్వామీ! నిరపరాధినైన నాయందు కనికరించి నావె తలు తొలంగింపవచ్చిన నాపాలిటి దైవముగా మిమ్ము భావించుచు న్నాను, అవ్యాజమైన ప్రేమ నాయందు మీకు జన్మించుట నాభాగ్య విశేషమునగాని వేఱు కానేరదు. ఇచ్చట మీకుదక్క నిస్సహాయనైననాకు దిక్కు ఎవరుగలరు! మీసత్కృపయే యింకయాధారము, మీరింత ప్రియముతో మీ యాశ్రమమునకుఁ బిలిచినపుడు రానొల్లనని పలుకు దునా? అటుల చెప్పి నేను చేయఁగల దేదియును లేదు, గాని ఈవిషయం బున నాలో నొక సంశయము పొడముచున్నది. ఇది మొదలు తండ్రియు గురువును, దైవమును, రక్షకుఁడును మీరే యగుటవలన సర్వవిషయము లును మీతోడ బలుకకుండుట తగదు. కావున చెప్పెదను. నాలోన బాడమిన సంశయ మెద్దియనగా, ఇవుడు నేనాఱు మాసముల గర్భిణినై యున్నాను. ఇంక కొలదిదినములలో ప్రసవకాలము సమీపింపఁగలదు. ప్రసవసమయమున స్త్రీల సహాయమావశ్యకమై యుండును. మీరస్నవో తపోనిష్ఠవహించియుండువారు. పురుషు లేమి చేయఁగలరు! నన్ను దోడ్కొ నిపోయి యాక్షేపమును తలపైఁ బెట్టుకొనినయెడల తపోభంగ మగుటయు గాక మనస్సంకటమును కాస్పదమగును. తపస్సహాయమునకై నానాకష్ట ములను బెండవలసియుండును. పుణ్యవర్తులరైన మీకు నావలన మనస సిటువంటి సంకటములుకలుగులకు నామనం బొల్లకున్నది, దీనికె ట్లు? మహాత్మా! ఇదియే నాకు గలిగిన సంశయము. నేమి చేయఁదగునో యాకర్తలని మీరే నిర్ణయింపవలయు"నని విన్నవించెను. ఆమె యుమా యుక్తవు మాటలకును, సుగుణ సంపదకును నెంతయు సంతసించి, మొగం బునఁ జిఱునగ వంకురింపగా యాసాధ్వీరత్నమునుగని యిట్లనియె.

— వాల్మీకి మహర్షి సీత దేవి సంశయము నివారణచేయుట. —

తల్లి! దీనికై నిముసంబున లేశమైన భయముగాని సందేహముగాని చెంద వలసినది లేదు. నేను సర్వసంగములను బరిత్యజించి పరిపూర్ణ విరక్తిగ

లిగి నిర్విచారమతివై యేకాంతమున గూర్చుండి నిశ్చల తపోనిష్ఠనుండ వలదనియు. గర్భవతివైన సీత మదీయాశ్రమమున సహాయులుగా గల యువతులు గలుగరనియు, నందువలన నీకు కష్టము గలుగుటయే కాక నాకును దపోనిష్ఠా భంగమును సంకటమును వాటిల్లకవిడదనియు సంశయించుచున్నట్లు తోచుచున్నది. నీవు వివేకవతివి గావున భవిష్యత్సందర్భములగూర్చి యిట్లు తలంచితివి. అది న్యాయమే! నీవీవిషయమున సందేహించవలసినది యగత్యమే కాని, అయినను నావిషయమున నిటుల నాలోచింపవలసిన యవసరము లేదు. నీవలన నాతపంబునకు గాని నియమంబునకుగాని భంగము గలుగఁబోవునది లేదు. భయ మొందవలదు. ఇది నే నెఱుంగనివాఁడనా? సర్వము నెఱుంగుదును. మఱియెట్లనిన, నీకు స్వగృహంబునందువోలె సకలోపచారములును జరిగించుచుండుటకు మునిపత్నులను మునికన్నియలను నియమించెదను. ఎందఱో యున్నారు. భోజనాది సౌకర్యముల నొడగూర్చుటకు కామధేనువును రావించి, ఎవ్వ రేది దలంచిన యాపదార్థము లొసంగుచుండ వలసినదిగా నాజ్ఞాపించెద, ఇంక నీవు వెఱవవలసిన కారణ మేమిగలదు? నిస్సందేహముతో నమ్ము నా యాశ్రమము నీయదిగానే తలంపుము. తగుయేర్పాటులన్నియు గావించి నేను తపోనిష్ఠనుండెడి కాలముదక్క తక్కిన వేళల నీక్షేమ మరయుటయందే నిమగ్నుండనై యుండెదను. పుత్రీ! నీవలన నణుమాత్రమును నాకుం గలుగబోయెడి సంకటమేదియును లేదు. రా! రమ్ము. తడవుచేయు టేమిటికి?" యని యిట్లు మహాత్ముండైన వాల్మీకిమహర్షి ధైర్యమును సంతోషమును గలుగులాగున దృఢముగా బలుకుటయు జానకి సంతుష్టమానసయై, "స్వామీ! నాసందేహము తొలంగినది. వివేకము చాలని యువతినగుటచే మీప్రభావమును తెలుసుకొనఁజాలక యిటుల శంకించి పలికితిని ఇపుడు మీవాక్యామృతమున తృప్తిగలిగినది దైవవశమున వేఱొకటియున్నదా? మీరే నా పాలిటి వేల్పు, మీరే జనకుఁడు, మీరే గురుఁడు. సర్వవిధములను సహాయకరుణ యతిశయింపగా నాక్షేమమునకై ప్రయత్నించు మీకంటె నాపద్బాంధవు లెవ్వరున్నారు. ఇంక వనంబున దిక్కులేని దాననై యల్లాడవలసి వచ్చిననాటి దుఃఖము పరిపూర్ణముగా తొలంగినది. నాపూర్వపుణ్యంబు చేతన మీ దర్శనము లభించినది, ఇంక నేమి కొదువగలదు? మీయాశ్రమమున

కువచ్చి సదా మిమ్ము సేవింపుచు, ప్రాణవల్లభుండైన రామచంద్రుని నామంబును మనంబున సంస్మరింపుచు భగవదాకృతులైన మీకృపకు పాత్రురాలనై కాలము గడపెదను, మీ వెంట వచ్చుటకు సిద్ధముగా యున్నా"నని పలికెను. వాల్మీకి వివేకముతో కూడిన యామె మాటలు విని తనలో నెంతయు సంతసించి మెచ్చుకొని "రావమ్మా తల్లీ" యని పుత్రికా ప్రేమ యతిశయింపగా,

యామెను తోడ్కొని తన యాశ్రమంబునకు పైనమయ్యెను. ఇట్లు జానకీదేవి వాల్మీకిమహర్షి వెంట నతని యాశ్రమమునకుం బోవుచున్న సమయమున నమ్మహాలక్ష్మి యపర స్వరూపిణియైన పరమ సాధ్వీ తిలకమునకు సంతోషమునుం దృప్తియుం గలిగించునదియుంబోలె వృక్షములు నూతన వికాసంబునొంది పత్ర పుష్ప ఫల భరితంబులై మనోజ్ఞముగా గనుపట్టుచుండెను. వికసిత కుసుమ పరిశోభితంబులై మనోజ్ఞముగా గనుపట్టుచుండెను, వికసిత కుసుమ పరిశోభితంబులై తీవెలు కనురమ్యముగా నొప్పుచుండెను. మృగములామెకు స్వాగత మొసంగుటకై యెదురువచ్చిన చందంబున పొదలనుండి వెలువడి యటు నిటు పార్శ్వంబులం దొలంగి నిలిచి యుల్లాసముతో మోరలెత్తికనుచుండెను. పక్షులు కలకలారావంబు లెసంగ సంతోషమునం బలుకుచు సమూహంబులై చుట్టి తిరుగుచుండెను. ఎటువైపుంగనినను, సత్ఫల తరువులును, కుసుమ లతానికుంజములును, విహంగ కలధ్వనులును గలిగి యావనం బానందమయంబున ప్రకృతి చిత్రమున నాటకమై యత్యంతానంద దాయకంబై యొప్పుచుండెను. ఇంకను నమ్మునిసీమకు పోవుచున్న సమయమున, నటనటం గల క్రీడంబులన్నిటి విలాసంబు మీఱు విలసిత కమల కల్హార సముదయంబులచేతను, హంస కారండవ, చక్రవాక, బక, బలాహకాది జలపక్షి నికరంబులచేతను, రోలంబ నికురంబ ఝంకారంబులచేతను, పరిపూర్ణ నిర్మలాంబువులచేతను నెంతయు నొప్పుచుండ, తరంగ శీకరచయంబులు నెరసిన పద్మ పత్రంబులు, జనకనందనకు వారి దేవతలొసంగ ముత్తెంపు కానుకలు దెచ్చిన పచ్చల పాత్రములో యనందగ భాసిల్లుచుండెను, ఈవిధంబుగా నధిక రామణీయకముగా గనుపట్టుచున్న యుపవనంబు నందలి విశేషంబులం గాంచి యాశ్చర్యమునొందుచు, మునీంద్రుండు దప్పటచ్చటం గల వింతలను వివరించి తెలుపుచుండ విని సంతుష్టి

నొందుచు మెల్లమెల్లగా శిలాకంటకంబులం దప్పించుకొనుచు, వృక్షలతాగుల్మ వల్మీకంబుల నడుమ సంకుచితంబైన మార్గంబునం గొంతదవ్వు చనినంతట ఋషిశ్రేష్ఠు పుణ్యాశ్రమంబు కనుపించుటయు, నతం డామెతో "కుమారీ! సీతా! అదె చూడుము, ఎదుటఁదోఁచు వనంబునకుఁ బోవలయును. అదియె యిదీ యాశ్రమము. వచ్చితిమి" అని చెప్పుచు, తోడ్కొనిపోయి యావనంబుఁ బ్రవేశించెను.

—* సీత వాల్మీకాశ్రమంబుఁ జేరుట. *—

సీతాదేవి వాల్మీకి యాశ్రమంబుంజొచ్చి యచ్చటి నానావిధఫల భరిత తరుషండోపాంబులను, పుష్పలతా సంతతులును రమ్యతరారవింద కువలయాన్వితములును, పూర్ణజల కలితంబులును, నైన కాసారంబులును, బహుతర శకుంతనికర మధుర నినాదంబులును, నాదిగాఁగల సకల విశేషంబులుం గలిగి కన్నుల పండువగాయున్న వీక్షించి తనలో "ఔరా! ఈ తపోవనంబు వర్ణనాతీతమై కనుపట్టుచున్నది. స్వర్గంబున నందనము బహు శృంగారముగలదై యొప్పుచుండు నవుగదా వినుచుందుము, అదియును నిప్పవనమునకు సాటియగునా యని తోఁచుచున్నది, మును లెంతపుణ్యులు, ఎంత ధన్యులు! సకల సౌఖ్యములకును మునుల యాశ్రమములే యాధారములు. ఋషుల యునికివల్లనే నగ పావనంకరములు కావున నే వారు జనపథంబుల వసింపనొల్లక యిటువంటి నిర్జన ప్రదేశములలో మిక్కిలి సంతోషము ననుభవించుచుందురు. నాపూర్వపుణ్య విశేషంబున నేఁడు నేనీ తపోధనోత్తముని పుణ్యాశ్రమమును గనుగొంటిని ఇది భగవత్సంకల్పమున తలంపని తలంపుగా ప్రాప్తించిన ఫలముగాని యన్యముగా"దని యెంతయుం దృప్తి నొంది యుండగ నవీన విచిత్రంబులవుదై తోఁచిన వస్తువు గనుంగొనం దొడంగెను.

అప్పుడు వాల్మీకి యామెను తన కుటీరములో నొకదానిలోనికిఁ దోడ్కొనిపోయి విడిచి "పుత్రీ! ఇది నీకు యేకాంతముగా నుండుట కెంతయు ననుకూలముగా నుండును మునికన్యలు రావించి నీకు వలయు పనుల నొనరించుచు వేడుకతో నీతోడ మాటాడి ప్రియంబైన తెఱంగున మెలంగుచుండునట్లు యేర్పాటుఁ గావించెను. ఏ పదార్థమును కోరినను తత్క్షణంబున నీకు కామధేనువువలన గలుగుచుండును. నేను

నా తపోనిష్ఠ చాలించినంతట నీకొఱకువచ్చి భవత్క్షేమము నారయు చుంటివాఁడ. భయముగాని, సంశయముగాని, వ్యసనముగాని తలంపున నుంచక నీ గృహంబునందువలె స్వాతంత్ర్యము గలదానవై నీతండ్రియైన జనక మహీవల్లభునియొద్ద నెటులనో యట్లే నాయొద్దను నిష్కల్మషమైన చిత్తంబుగలదానవై వర్తింపుము. దుఃఖాతిశయమున నేలఁబడి పొరలుటచేతను మాటిమాటికి మూర్ఛిల్లి కష్టమొందుటచేతను, లతాకోమలంబైన నీశరీరము మిక్కిలి వాడి ధూళి బెరసి, కాంతి విహీనమై డస్సియున్నది. అదియునుగాక సకాలమున నాహార పానీయంబులు లేకపోవుటచే నిస్సత్త్వములైన యవయవములు గలదానవై కనుపట్టుచున్నావు. కావున వృథా తడవుసేయక నాయనుమతిచే సంభవిల్లు వాంఛిత పదార్థంబులం గొని, మజ్జన భోజనాదుల సంతుష్టినొంది నిన్ను సేవింపవచ్చెడి యువతులంగూడి సంతోషమున కాలముఁ గడపుచుండుము. ఇందు నీకేమియుం గొఱంతయుండదు, నేను తపంబునకుంజని, మదీయ నియమంబులం దీర్చుకొనివచ్చెద. నేను వచ్చుటకు లోపల నీవు భోజనాదికృత్యంబులఁ దీర్చుకొనుము'' అని తనలో దేవ సురభిం దలంచుటయు నది యాక్షణంబున నచ్చోటఁ బ్రత్యక్షంబయ్యె. మునీంద్రుండు దానింజూచి ''సురభీ! శ్రీరామపత్నియైన యీసాధ్వీరత్నమునకు సదా యెవ్వియెవి వాంఛించునో యా పదార్థంబులనెల్ల సమృద్ధిగా నొసంగుచుండు'' మని యాజ్ఞాపించి సీతను సమ్మద చిత్తంగావించి తపశ్శాలకుంజని, శిష్యులైన ముని పుత్రులనుబిలిచి సమీపాశ్రమ వాసులయిన మునులకు తద్వృత్తాంతంబు నెఱింగించి మునికన్నికలను సీతా దేవి సహాయమునకై తోడ్కొని రండని పంపుటయు, వారుచని గురుని యనుజ్ఞ నెఱింగించిన యాఋషులు పరమానంద మగ్నమానసులై తమ సతులను సుతలనుంబిలిచి పరదేవీ స్వరూపిణియైన యాజగన్మాతకు కాంతా మానవాంగనాకారా జాతను, పరమపూతను, సీతకు సహాయముఁజేయుటకై పోవలసినదని యాజ్ఞాపించిరి. ఆముని కాంతలు నెంతయును సంతోషముతో మునికుమారికల వెంబడించి వాల్మీకాశ్రమమునకు జనుదెంచి వాల్మీకి మునీంద్రునకు నమస్కరించి యా మహాత్ముని యభిప్రాయంబు చొప్పున జానకికి వలయు కార్యంబుల నెప్పుడు నప్రమత్తలై సలుపుచుండుటకు ప్రారంభించిరి. ధరానందనయు వారల నాదరించి వేలుపు గిడ్డిచే తొడరిన వస్తువులెంతయు

సంతృప్తినొంది సజ్జన భోజనంబులు గావించి వివిధాంబర భూషణంబు
లను మునియాజ్ఞానుసారముగా ధరించి మనఃకమలమున రాఘవపాద
యుగము ప్రతిష్ఠించుకొని తదీయ నామంబు నన్యుల కెఱుంగరాక సంస్మరిం
చుచు ఋషి కాంతలతోఁగూడి సత్కథాలాపంబులం గూర్చి ప్రసంగించుచు
కాలమును గడపుచుండె. ఇట్టుండునవసరంబున, కలశాంబుధిసంభవయు
నై వైకుంఠపతి వక్షస్థలంబున వసించునదియునైన, పద్మాలయయనెడు యద్వి
ధంబు మాఱవ శాంతాత్మురాలిని, లోకంబున దుష్ట సంహారార్థమై యవ
తరించి రామనామంబు నొందిన పరమపురుషునకు భార్యగా సీత
యనఁదగు పేరున ప్రసిద్ధిజెందినదని యెఱింగి యాజగదీశ్వరి దర్శనము తమకు
కలుగుట తపఃఫలసిద్ధియగుటగా భావించి మునిపత్నులనేకులు వాల్మీ
కాశ్రమమున కరుదెంచి సీతామహాదేవిని సందర్శించి యామెను బహు
విధంబులఁ గొనియాడి, సంతుష్టాంతరంగులై ధన్యులమైతిమని తమ
నివాసంబులకుం బోవుచుండిరి. వాల్మీకియు నిత్య యోగనిష్ఠం జాలించి యవ
తట జానకియొద్ద కరుదెంచి యుపవిష్టుఁడై యామె చిత్తంబునందలి చింత
నివారణమగునట్లుగా సద్విషయంబుల ప్రస్తావించి చెప్పుచు, సంతోషం
బును గలిగించుచుండెను. ఈక్రమంబున జనక రాజనందన వాల్మీకి మ
హర్షి యాశ్రమంబున పవిత్రమానసభావమున యాదరము బడసి, రాముని
ధ్యానింపుచు, సుఖముగా కాలము గడపుచుండెను.

— సౌమిత్రి యయోధ్యకరిగి సీత వృత్తాంతమును రామునితోఁ జెప్పుట —

ఘోరారణ్యంబున సీతనువిడిచి, తానొనరించిన క్రూరకృత్యంబుం
దలంచి యత్యంత దుఃఖముతోఁ బ్రక్కను రథంబుఁ దోలుకొని శీఘ్ర
గమనంబున నయోధ్యాపురంబున కరిగి యచట మొగసాల రథంబుడిగ్గి
సముచిత ప్రకారంబుగా రామచంద్రుని భవనంబుఁజొచ్చి, యటనుండి సీత
మొదలఁ గ్రూరముగా విడిచిన దారుణ కృత్యంబును దలంచి కలంగిన చిత్తం
బుతో నన్యకార్యంబుల నుడిగి తదేకధ్యానంబుతోఁ గూర్చుండి
యున్న యన్న పాదపద్మంబులకు నమస్కరించి "రఘుకులశేఖరా! భవదా
జ్ఞను తలఁదాల్చి వనము పతివ్రతా శిరోరత్నమును, గుణములకు నిధి
యును, పుణ్యశీలయునైన, భవద్ధర్మాంగ లక్ష్మి జనకపుత్రిని, ఘోరవనాం
తము తోడ్కొనిపోవుచుండ, పిశాచ దుర్నిమిత్తంబులు గానవచ్చె.
ఆసాధ్వి యవిరామంబు సంచలించి, సీతారామ, భూతలేశ, రఘునాయకా, యన

శైలేంద్రకు న త్తలకుగాని యేదేనియు సంకటము కలుగునేమో యని శంకించి ప్రయాణంబు వలదనియు నరకంబరయోధ్యకు మరలింపుమనియుం జెప్పి మిక్కిలి దుఃఖించుచుండఁగ, సమయానుగుణ్యములైన మాటలు పలికి సేనాముఖయంబు వారించుచు చాలాదూరము గొని చని దుర్గ మారణ్యంబున నొకచోట భయంకర క్రూరజంతు సంతతుల కునికిపట్టై నిర్మానుష్యంబుగానుండు ప్రదేశంబునవిడిచి, భవదాజ్ఞ నెఱింగించితి. ఆమాటలు చెవుల సోఁకగానే నిట్టనిలువున నొంద లంటనరికిన వృక్షంబు తెఱంగున మూర్ఛాక్రాంతయై నేలఁబడి కొంతవడికి తెలివినొందినీయందు తనకుఁగల భక్తిప్రియంబులం దలంచియు తన నిష్కళంక ప్రవర్తనంబుం దలంచియు నత్యంత దుఃఖమున క్రుంగి నేత్రాంబువిందుల నూటడించియు తేరక యుస్సురుమాపోవుచు నన్నుఁజూచి "లక్ష్మణా! నంబునవింతలఁజూవు నెపంబిడి నిర్దోషచిత్తనైన నన్ను మోసముగా నావల్లభుండైన రామచంద్రుండు రజకుఁడు పలికిన యవినీత వాక్యంబులకు ఫలముగా, నాపైగల ననురాగమును తొలఁగఁద్రోసి యిటువంటి భయంకరారణ్యంబున సహాయము స్థితియందు విడిచిరమ్మని యాజ్ఞాపించెనుగదా! సకల ధర్మజ్ఞుండైన తనకీకార్యము న్యాయముగాఁదోఁచుట యాశ్చర్యము.

ఇది నా పూర్వజన్మ పాపఫలముగాని నావల్లభునిదోషముగాదు. పతియాజ్ఞ యెట్టిదైనను కట్టుపడి వర్తింపవలసినది సాధ్వియైన నాకువిధి కావున నా నాథునియనుజ్ఞ ప్రకారముగానే నన్ను విడిచిపొమ్ము. నీవు రామచంద్రునితో నామాటలుగా యిటులవిన్నవింపుము "ప్రాణవల్లభా! పంక్తిరథనందనాగ్రేసరా! భవత్పాదసేవకురాలను, ఇపుడు నీశాసనమున దుర్గమారణ్య మధ్యంబున విడువఁబడినదియునైన యీ సీత యానాఁడె నిర్భాగ్యురాలు కలనైనను మనోవాక్కాయ కర్మంబుల నిన్ను దక్క నన్యమెఱుంగదు. ఓ రామచంద్రా! నీవే యెఱుఁగుదువు యని నమ్మియున్న నన్ను చాకలివాఁడేమో పలికెనని యిటుల నిర్దయతో కాననమున విడిచిరమ్మని నీతమ్మునిఁ బంపినాఁడవు. నీబుద్ధికిటులచేయుట న్యాయమని తోఁచినపుడు కాదని యెవ్వరును ననఁగఁజాలరు. నీవు కరుణాస్వరూపుఁడవు, ధర్మజ్ఞుండవు. నీకు నాపైఁగల ప్రేమయుంగృపయుం దొలంగి యింతటి దారుణశిక్ష విధింపవలసినట్లు తోఁచుట పురాకృతమైన మదీయ దుష్కృత ఫలము వలననగాని యొండు కానేరదు. దీని

క్కై నేను వ్యసనమొందియుం బ్రయోజనము లేదు. నామీఁద ననుగ్రహంబున్నం దవరకను, నీచరణ కమల ధ్యానమును మానియుండుదాననుగాను, విధి లిఖిత మీలాగునను౦డగా నేనెట్లు తప్పించుకొనఁగలను? ఎవరికి సాధ్యమగును? దైవసంకల్ప మెట్టిదో యీవిధంబున జరిగినది. దీని కింక వగవఁ బనిలేదు. నీతమ్ముఁడైన సౌమిత్రి నన్నడవిలో విడిచివచ్చినంత యీ యుత్తరక్షణంబుననే, యేపులియో, సింగమో నన్ను దవడఁ బెట్టుకొనుట నిశ్చయము. కావున నీరమణీయ ముఖారవింద సందర్శనంబింక నాకు లభింపఁబోదు. స్వామీ! నీకు నమస్కరించుచున్నాను. స్త్రీనాం టనైన నేనొక కర్తృక మంటిననియు, దయుంచి మన శిశువున కెంగలుగుమరాగ విశేషంబును జ్ఞప్తికిఁ దెచ్చుకొను చుండవలయుననియు, నన్ను గూర్చి తిలోదకంబులు విడువవలయుననియుం గోరుచున్నాను. ఆయురారోగ్య భోగభాగ్యము లతిశయింపగా పరమానందంబున నయోధ్యాపురంబును పెద్దకాలంబు పాలింపుచు, జగద్విశ్రుత యశోధురంధరుండవై యొప్పుచుండునటుల నీయందు భగవంతుఁ డనుగ్రహించుఁ గాక యని ప్రార్థించుచున్నాను. మహా జ్ఞాన స్వరూపుఁడవైన నీకు నేనింతకంటె మించి విన్నవింపవలసిన దేదియును లేదు. హృదయేశ్వరా! నీకు కడసారి నమస్కారము గావించుచున్నా"నని పలుకుచునియెను. మఱియు నేమియో జెప్పఁదలంచెఁగాని దుఃఖాతిశయంబున యాదేవి పలుకఁజాలక మూర్ఛల్లెను. ఆ సమయమున రథంబునెక్కి తద్వృత్తాంతమును నీకుం దెలుపుటకై, త్వరితముగా వచ్చినాఁడను. పూజ్యమగు మీరొండొరులు సంభాషించిన పలుకులును, మీరు వర్తించిన విధంబును, ప్రేమయు, నిత్యాది విషయంబులు జ్ఞాపకమునకు వచ్చునట్లు కావించుచు నాకామె యాజ్ఞాపించెను. అట్లే నేను వచ్చినాఁడ. రామచంద్రా! ఆమెను విడచిన యరణ్యంబు బహువిధ దుష్ట మృగసంచార భూయిష్టంబైన మహా భయంకర ప్రదేశము. కావున నే నచ్చోటువిడిచి వచ్చినంతనే యామె నేక్రూర జంతువో తన పొట్టవైచికొని యుండుననుట తథ్యము. భవచ్ఛాసనము నతిక్రమింపక నియమించిన కార్యమును నెరవేర్చితి. ఇంక ననుజ్ఞయొసంగిన మందిరంబున కరిగి వచ్చెద"నని యావద్వృత్తాంతములను వివరించి కలవరించి మహా వ్యాకులముతో నటనుండి కదలి నిజ సదనంబున కరిగి తానొనరించి వచ్చిన ఘోర పాపకృత్యంబు మనంబునఁ గలంపఁగా నతి

కమైన వ్యసనమును జెంది తల్లడిల్లుచు బయిట వెడలిరాక తననగరునందే యుండెను. ఇట్లు చెప్పి లక్ష్మణుం డరుగుటయు శ్రీరాఘవేశ్వరుండు జానకీదేవికి తాను గావించిన యపకారంబునుదలంచి మిక్కిలి వ్యసనాక్రాంతుండై యితరవ్యాపారంబులు దోఁచక క్రుంగి ప్రాణాధికమైన తన యర్ధాంగికి సంభవించిన యపత్రపమును, తద్వియోగముచే సహింపరాని పరితాపమును సంతతంబు నతిశయింపగా తల్లడిల్లఁదొడంగెను. సౌమిత్రి భూపుత్రి నడవియందు డించివచ్చుట నెఱింగి భరతశత్రుఘ్ను లధికమైన వ్యసనాంగీకారులై తమ యన్నయొద్ద కరుదెంచి, చింతాక్రాంతుఁడై యున్న యగ్రజునకు నమస్కరించి యతనితోడ మాటాడ నంగలాచ్చుచుండెను. సీత వెళ్లెం దావృత్తాంతమువిని మిన్నువిఱిగి తలపైఁబడినట్లు తోఁచి శోకసాగరమున మున్ఁగి మానవసత్తియైన యామె సద్గుణ విశేషంబులం బేర్కొని వర్ణించి వాపోవఁదొడంగిరి. కౌసల్యయు, కైకయు, సుమిత్ర

—కౌసల్య కైక సుమిత్రులు రామచంద్రునియొద్దకు వచ్చుట—

యుఁ దద్వృత్తాంతము నెఱింగి గుండెలు వ్రయ్యలగా నేడ్చుచు "అయ్యయ్యో! ఇటువంటి యన్యాయ మెందైనం గలుగునా? సద్గుణశీలయును, గర్భధారిణియు, నబలయు, పతిసుకుమారిణియు నైన భార్యను నిష్కళంక మానస నిందకుండియుం దక్కఁ జేసి దానినిగాఁ జేసి నిర్మానుష్య దుర్గమారణ్యంబున విడచి రాఁజెల్లునా? హరిహరీ! ఇంక నామె గతి యేమి కాఁగలదు? శాంతచిత్తుఁడును, న్యాయశీలుఁడును, ధర్మపూర్ణుఁడును, నైన రాముని కాలమునందిట్టి విరోధకార్యములు కలిగెను? తనదైనలన్నియు యిడిన యేమి నేరముఁ జేసినది? పతిదేవుఁ డైవమని మహాభక్తితో సదా సేవించు సాధ్వీరత్నమునందు లక్ష్మా లారోపింపఁ దగునా? అతఁడిటుల గావించుటకు హేతు వెయ్యదియనో తెలిసికొన వలయు"నని యెంచి మహావ్యసనముతో యంతిపురంబు వెలువడి కాలినడకతో రఘువీరుని నగరునకేతెంచిరి. తల్లుల రాకను పరిచారకుల వలన నెఱింగి, రామచంద్రుండును, భరతశత్రుఘ్నులును దీన వదనంబులతో నెదురువచ్చి నమస్కారము లొనరించి తోడ్కొనివచ్చి యుచిత పీఠంబులపై నాసీనులఁ గావించిరి. అపుడు కౌసల్యాదేవి కన్నులనుండి దుఃఖాశ్రువులు రాలుచుండగా రామునింగాంచి "కుమారా! రామచంద్రా! ఇది యేమిన్యాయము? ఉత్తమోత్తమ పుణ్యశీలయైన యున సీత



రావణుండు సీతను గొనిపోవుట,

నడవిపాలు జేసితివని వింటిమి. అయ్యో! ఏల? మహా పతివ్రతగదా! యీ పావనచరిత్ర; ఆమెపై నీకింతటిదారుణ కోపమేలకలిగినది! ఏమి నేరముఁజేసినది? లక్ష్మీ సన్నిభయైన యీమెయందు తప్పుగలుగునా! గర్భిణియునగు, యీడుదానిని, మనుష్యసంచారములేని యడవిలో నొంటరిగా విడిచివచ్చిన యీమెగతి యేమికావలయునని యెంచి యిట్టులు చేయించినాఁడవు! ఆ క్రూరమృగ సమూహములలోఁ జిక్కిన జానకి యింకను బ్రతికియుండునా! ఏజంతువు నోటనైఁ చిక్కి నశించెనో, యేమై యుండునో, కదా! రామా! పదునాలుగేండ్లు నీతోడనుండి నానా విధంబులవలనవాస క్లేశము ననుభవించి రాక్షసులచే చిక్కుపడియెట్లో యీ గండములన్నియుం గడచి, సూర్యుని చాయయుంబోలె నిన్ను విడువక సదా యనుసరించి నీయందు పరమప్రీతియు, భక్తియు గలదై నిన్ను తన ప్రాణముగానెంచి సేవించుచున్న పతివ్రతారత్నమును, దోషరహితను లోక వందితశీలను, సుభలక్షణ శోభితను, న్యాయమని యెంచి యెటుల నడవులకు బంపినాఁడవో. ఇట్టి తలంపు నీకెవ్విధంబున గలిగినదో యిది మిక్కిలి విపరీత విషయముగాఁ దోఁచుచున్నది. ఇటుల చేయుట యేదియో కీడు గలుగుటకు హేతువుగాని యన్యముకాదు. కావుననే నీకీబుద్ధి జనించియుండును,

పతివ్రతల దుఃఖములొందించిన దోష మూరకపోవునా! ఇందుచే నెవరికేమి యపదగలుగునో తెలిసినదికాదు. ఎంతకాలమునుండియో పేరును బ్రఖ్యాతియుం గలిగియుండిన యయోధ్యకు చేటుకాలమువచ్చినదని తోఁచుచున్నది. అటువంటి పుణ్యవతియే పోవునంతట మేము మాత్రము బ్రతికియుండినఫలమేమిగలదు! ఆమెపోయిన యరణ్యమునకే మేమునుంజని యాసాధ్వి మేను తొఱంగినట్లే మేమును క్రూరజంతువుల కెరయై దేహంబులు విడిచెదము గాక" యని గద్గద స్వరంబులో బలుకుచు ఘోరఘోరమున రోదనము గావించెను. కైకయు సుమిత్రయు నట్లే యేడ్చిరి. వారి వ్యసనముంగని పొంగి పొరలివచ్చుచున్న శోకము నాపుకొనఁజాలక రాఘవేశ్వరుండును శోకింపఁ దొడంగెను. ఆ దారుణ వృత్తాంతమును, రామాదులుదుఃఖించుచుండుటయుం దెలిసికొనిసుమంత్ర ప్రముఖులైన మంత్రులును, సామంతులును, బంధుజనంబులుం జనుదెంచి మహాశోకంబునొందియున్న రాఘవేశ్వరాదులంగాంచి హృదయం

బులుకరంగి దుఃఖము నాపుకొనలేక వారును రోదనముఁ జేయుటకు దొడంగిరి. నగరంతయు దుఃఖపూరితమై రోదనధ్వనులు మిన్ను ముట్టుచుండెను. వచ్చినవారందఱును శోకించుటయేకాని యొక్క మాట బలుకువార లెవ్వరైనను గలుగకుండిరి. అప్పుడు రామచంద్రుండు తల్లిం గని వ్యసన భాషణంబులతో "జననీ! నీవు చెప్పినట్లు సీత మిక్కిలి యో

రాముఁడు కౌసల్యాగుఱుకు జరిగిన వృత్తాంతముం దెలుపుట,

గ్యురాలనుట సత్యమే! నేనెఱుంగుదును. మాతా! జానకీగుణావగుణంబులకై నేను యిటుల చేయఁదలంచిన వాఁడనుకాను. మఱి యేలననిన సీత మాలమున నరకు పవిత్రవంతమైన మదీయ వంశమున కొక గొప్ప కళంకమును నాకు లోకాపవాదమును సంభవించినది. ఈ పురంబున రజకుఁడొకఁడు భార్యను గొట్టిన నది యలిగి పొరుగింటికిపోయి స్వగృహంబునకు రాకుండెను. మూఁడుదినములు జరిగినది కాని దానిమగఁడు పోయి తనయింటికిఁ దోడ్కొని రాక యాగ్రహచిత్తుఁడై యుండెను. నాలవనాఁటిరాత్రి వానితల్లి వానితో భార్యను గృహంబునకుఁ దోడ్కొని రమ్మని బతిమాలి చెప్పెను. కాని వాఁడు తల్లిమాటలకు సమ్మతింపక కోపముతో "రావణుండు కొనిపోయి తనయొద్దఁ బెట్టుకొనియున్న మహీసుతయైన రామునిభార్య సీతను కోతిగుంపుల గూర్చుకొనిపోయి రాముఁడా రావణుం జంపి జానకిని గ్రహించి పట్టణమున కరుదెంచి యేసంకోచమును లేక యామెను బెట్టుకొని రాజ్యమేలుచున్నాఁడు. గాని, నేనటువంటి వాఁడనుకాను. నాకులమును వంశమును గొప్పవి పదుగురిలో హీనమగు కార్య మొనరించి మాఱుఁ జెందుటకు నేను వివేక రహితుఁడనుగాను. మూఁడుదినములకు పూర్వము మన యిల్లువిడిచి పొరుగింటికి పోయియుండెడి దానిని నేనెటుల దోడ్కొని రాఁదగును? ఛీ! అటువంటి నీచమైన బ్రతుకేమిటికి? దాని నింక నేనొల్లనని ఖండితముగా చెప్పెను.

ఆ ప్రసంగమంతయు పుర సంరక్షక భటులు వినుచుండి నా కెఱింగించిరి. వారిమాటల సత్యాసత్యంబు లెఱుంగఁదలంచి యానాఁటిరాత్రి మారువేషము ధరించి నేనా చాకలివాని యింటిసమీపమున కరిగియొక చోట నిలిచి వినుచుంటిని. అదివరకు వాని యత్తమామలు మఱి పలువురు కులము పెద్దలను దోడ్కొని వానియొద్దకువచ్చి తమ కుమార్తె యందు దోషము గణింపక గ్రహింపవలసినదిగా ప్రార్థించుచుండిరి.

వారి వేడికోలు నంగీకరింపక యా చాకలివాఁ డుగ్రుఁడై మొదటిదినము సేవకులు నాతోడ నెటుల చెప్పియుండిరో యటులనే యామాటలే పలికి తాను భార్యను గ్రహింప నొల్లనని దృఢముగా నిజాభిప్రాయము వెలిం గించె. ఆ ప్రసంగంబు విన్నంతట వ్యాకులచిత్తుండనై నాలో "కటా! సీత కతంబున నిర్వాదమును బొందవలసి వచ్చినదికాదా! ఈ దూఱుఁ బాపుకొనుట యెట్లు? జగత్ప్రసిద్ధిగాంచిన మదీయ వంశమునకు నావలన గొప్ప కళంకము గలిగెనే! ఉపాయమెయ్యది?" యని చింతించి "సీత నదప్రదేశములకుఁ జని చూచిరావలెనని గోరుచున్నది నాన్యాయ ప్రవర్తనము నకు లోకులం గంపోక్తి నొందఁగూడ"దని నిశ్చయించి నాతమ్ములరావించి మదీయాభిప్రాయంబుఁ జెప్పి సీతను గొనిపోయి యడవిని విడిచి రం"డని యాజ్ఞాపించితిని. నామాట కార్యముగా చేయుటకు సమ్మతింపక నాతమ్ములు పెక్కు తెఱంగుల నన్ను శాంతచిత్తుం జేయఁ బ్రయత్నించి విఫలమనోరథులైరి. కడపట నా యాజ్ఞను కడచుటకు సాధ్యము కాదని యెంచి సౌమిత్రి యామెనుఁ బూని యడవిని విడిచి వచ్చి తద్వృత్తాంతంబుం జెప్పి దీనవదనుండై తన నగరునకుం బోయెను. కాని మరల నాయొద్దకు వచ్చినవాఁడు కాఁడు. అప్పు డవిర్భూతమగు శోకముగలిగి జానకిఁ జేరి బతిమాలుదమనుకొని, యామెనుఁ గాంచి తెచ్చుటకు వీలుపడక తద్వియోగ దుఃఖమును సహింపలేక యధికమైన పరితాపంబుఁ బొంది తల్లడిల్లుచున్నాను. తల్లీ! ఇది జరిగిన వర్తమాన"మని చెప్పి కండ్ల నీళ్లు రాల్చుచు తలవాంచి యూరకుండెను.

రామచంద్రుండు చెప్పిన యుదంతమంతయు విని నివ్వెఱపడి యాశ్చర్యచకితలగుచుండగా కౌసల్యాదులు పలికిరి "రఘుకులరామా! ఆహా! చేసితివిగా గొప్ప పాపకార్యము గావించి యిదంతయును దుఃఖముఁ దెచ్చిపెట్టితివి నాయనా! ఇటుల నింక నెవ్వరైనం జేయుదురా? ఏదో విలయమునకు హేతువై యిటువంటి బుద్ధి నీకు జనించినదని నిశ్చయము కాదు. పూర్వముగా మనవంశమున గొప్ప ప్రసిద్ధిగాంచి రాజ్యమును పాలించిన భగీరథ, దిలీప, రఘు ప్రముఖులైన రాజశేఖరులు తమ భార్యలయందత్యంతానురాగము గలవారై, వారికెప్పుడును నెట్టిచింతయుం గలుగనీయక ప్రాణసమానలనుగా నెంచి యెల్లప్పుడును సంతోషచిత్తలం జేయుచు న్యాయమునకు కట్టుపడి సత్యమును దప్పక ప్రజలను కన్నబి

క్షల చందంబున నెంచుచు రాజనీతి నతింగి మహీపాలనంబుఁ గావించి యజరామరంబైన కీర్తిని లోకంబున నిలిపి పుణ్యలోకంబుల కరిగిరి. మీతండ్రియు మమ్ము సర్వవిధముల నాదరింపుచు తన పూర్వుల వారి చందంబుననే పెద్దకాలంబు రాజ్యంబుఁ బాలించెను. వారి యశోలక్ష్మి దిశల నెప్పుడును తాండవింపుచునే యున్నది. ఉత్తమశీలయైన గృహిణిని దుఃఖంబుఁ జెందఁ జేసినయెడల యది వ్యర్థపోవదు. ఆ కుటుంబమునకును పురంబునకును బ్రజలకును, దేశమంతటికిని కీడు గావింపక మానదు. చేయఁగాని కార్యము చేయఁబడినది ఇంక కర్తవ్యమేమి? హారి హారి! ఆ బంగారుబొమ్మ, సుగుణాళి, సౌందర్యఖని, వివేకపూర్ణ, పుణ్యశీల, యాజనకరాజనందన. యాసీత పురంబు విడిచి యెప్పుడు వెడలఁబోయెనో, యప్పుడే యయోధ్యానగరవైభవలక్ష్మి తొలంగిపోయినది. శోభారహితమై నగరమంతయు దైన్యదేవత కాకరమైనది. ఎప్పుడు భాగ్యలక్ష్మి తొలంగెనో యప్పుడు జనులు విలాసరహితులై పీడపడిన ముఖంబులతో కనుపట్టుచున్నారు. మేమిఁక లోకమాత యనురావ తారిణియైన భూపుత్రిని చూడఁబోవునది లేదుగదా! ఎంతకడ వీతికన శోకించుచుండినను, ప్రయోజన మేమిగలదు? హా! దైవమా! సర్వ విధములను వినుతికెక్కిన యీ రవివంశంబునకు నేటికాలమున కింతటి దుఃఖ్యాతమును గలిగింప సంకల్పించితివి! మఱియు నేనేమి చేయఁ దలంచి యుండెదవో కదా!" యని యివ్విధంబున బలుకుచు రోదనము గావించి, యటుపై మాటలాడఁ జాలక, హృదయంబులు కలఁగి వివశంబులైన యంగములు గలవారలై, కందిన దీనవదనంబులతో సర్వంబు తొలంగి యటనుండి లేచి శోకింపుచు తమ యంతఃపురమునకుఁబోయి సీత గుణ విశేషముల నొకరితో నొకరు వర్ణించి చెప్పి స్తోత్రముఁ గావింపుచు, భాగ్యలక్ష్మియైన యామెకు గలిగిన దుర్గతినిఁ దలంచి పరితపించుచుండిరి. కౌసల్యాదు లరిగినంతట నాఁడగినవార లందఱు నాను దెంచి రామచంద్రుని దుఃఖంబుఁ జూచి హృదయంబులు చలింప నానా తాపముల శోకించుచుండిరి. కాని లక్ష్మణుండు మాత్రము వచ్చినవాఁడు కాఁడు. గుణవంతుఁడైన యతఁడు తన యన్న యాజ్ఞను మీఱరాదని యెంచి యట్టి దుష్కార్యమును చేసివచ్చినను, తాను చేసినది మహా క్రూరకృత్యమనియు, నత్యంత పాపహేతువైన దుష్కృత్యమనియు నెంచి

యటువంటి పెద్దపనిని చేయించి తన కాఠిన్యము నొడిగట్టినట్టియు పరమ పతివ్రతయైన సీత నన్యాయముగ నతిభీకర నడవుల పాలుచేయించి నట్టియు, నిర్దయాచిత్తుఁడైన యారాముని ముఖావలోకనముఁ జేయుటకు డదనడి నిశ్చిత బుద్ధిగలవాఁడై, సీతాదేవికి సంభవించిన కష్టమును, దుఃఖమును, ఆమె చెప్పిన మాటలును, తనలో దలపోసి చింతాకులస్వాంతుఁడై నగరు వెలువడిరాక శోకించుచుండెను

అప్పుడు రాఘవేశ్వరుం డంతంతకు నతిశయించుచున్న జానకీ వియోగ దుఃఖంబును సహింపలేక రాజ్యకార్యాసక్తివీడి, యేమిచేయుట

— రాముఁడు భరతుని రాజ్యపాలనంబునకు నియమించుట —

కుం దోఁచక యుక్తిని యోజించి భరతునిఁ జేరబిలిచి "తమ్ముఁడా! అప్పటికి న్యాయమని నాబుద్ధికిఁ దోచిన కతన మీరెన్ని విధములఁ జెప్పినను మీమాటల నాదరింపక సీత నడవికిఁ బంపించ నాజ్ఞాపించినాఁడనుగాని, యిప్పుడు నేను గావించిన కార్యము ధర్మవిరుద్ధమని బాగుగా తోఁచినది. అయిన నేమిలాభము? వెనుక చింతించిన ప్రయోజనముగలదా? కార్యము జరిగిపోయినది. సీత దుష్టజంతువుల కాహారమై యుండుననుట తథ్యము. నేనా సుందరాంగి యెడబాటువలన కలిగిన వ్యసనమును సహింపఁజాలకున్నాను. ఏకార్యమును నొనరించుటకును దోఁచుట లేదు. ప్రళయమైన లోకము సీతతోడనే మునింగిపోయె నేమోయని తోఁచుచున్నది. ఇంక నేనేమి చేయఁగలను? ఈదుఃఖ మెటుల తొలంగునో తెలియకున్నది. కాఁబట్టి, శత్రుఘ్నుని సహాయముగాఁగొని నాకు మాఱుగా నీవు రాజ్యపాలన భారమును వహించి రాజ్యకార్యంబుల నిర్వహింపుచుండుము నామాట కడ్డు పలుకవల"దని బహువిధంబులం జెప్పెను. తనకది సమ్మతమైన కార్యము గాకుండియు, అన్నయాజ్ఞను బదులు పలుకనోడి విధిలేక సమ్మతించి, శత్రుఘ్నుఁడు సహాయుఁడై కార్యంబుల నిర్వహించుచుండ, నాధిపత్యమును రామునియందే నిలిపి తత్ప్రతినిధియై యుండి రాజకీయ కృత్యంబులను జరుపుట కారంభించెను. రామచంద్రుం డన్ననో, నగరు వెలువడిరాక సీతా వియోగదుఃఖము మితిమీఱి యనులంబుగా నెప్పుడును నామెను తలంచి కుందుచు విచార సాగరంబున మునింగి యుండెను. అది కనుఁగొని సుమంత్రుఁ డచ్చటి కరుదెంచి దుఃఖోపశమనంబుగా, సూర్యవంశపు రాజుల ప్రభావంబును, గుణంబు

లును, వారు చేసిన మహా దద్భుతములైన కార్యములును వర్ణించి చె
ప్పుచు, మోహంబులనైన నతని చింత నివారింప వలయునని ప్రయత్నించు
చుండెను. లక్ష్మీ స్వరూపిణియైన ధరానందన పురంబువిడిచి వనవుల
కరిగెననుటం దెలియగానే, యయోధ్యాపురంబున పౌరులు, పురుషుల
నియు, స్త్రీలనియు, బాలురనియు, వృద్ధులనియు వ్యత్యాసము లేక, తమ
యైశ్వర్యము తొలంగి పోయినదని యెంచి యత్యంత విషాదంబునుం
జెందియుండిరి. ఏవీథియందు గన్నను, యేయింటం జూచినను, తమ సర్వ
స్వమునుం గోలుపోయిన వారివలె 'హా' యని శోకింపుచుండిరి.
ఏవైపుం గన్నను రోదన ధ్వనులుదప్ప మఱి యన్యము గోచరింపదాయెను.
ఆ ఱేయి విలోకించు చూపరులకు వరదేవీ స్వరూపిణియు, సుగుణ పుణ్య
శీలయునైన పతివ్రతా శిరోమణి భూపుత్రి విడిచిపోయినందున, నైశ్వ
ర్యంబు తొలంగుటం జేసి యా యయోధ్యానగరమే యరణ్యంబున నే
డ్చుచున్నదియో యని తోచునట్లుండెను. ప్రజలు తేజోరహితులై,
సంతోషంబు తొలంగి, గొప్ప విపత్తునొందిన వారివలె కనుపట్టుచుం
డిరి. ఎన్నెన్నియో వికల్పములు నుత్పాతములుం బొడముచుండెను.
సూర్యుండు పగలెల్ల తేజోవిహీనుండై కనుపట్టుచుండెను. అయోధ్య
పై ధూళితోఁ గూడిన ప్రకవిద వాయువులు వీవఁదొడంగెను. గోగజాశ్వ
సందోహంబులు కన్నుల నీరుగారుచుండగా నాహారముం గొనక నిర్నిమిత్త
ముగా మరణింపఁ దొడంగెను. ఇవ్విధంబున దుర్లక్షణంబులు తోట పట్టు
టవలన నది తత్పూర్వమందలి యయోధ్యానగరము గాక వేఱొక వి
ధముగా గానుపట్టుచుండెను. ఇట్లు విపర్యాసంబులు గలుగుచుండుటంగని
భరతుండు మిక్కిలి కలంగుపడి చింతాక్రాంతుండై, శత్రుఘ్నుం జేర
బిలిచి దీనవదనుండై యిట్లనియె.

— భరతుం డయోధ్యయందలి యుత్పాతంబులు శత్రుఘ్నునితో చెప్పుట —

"సోదరా! ఇప్పుడీ యయోధ్యానగరస్థితిని విలోకించితివా? ఇది
మునుపటి నగరమువలె కనుపట్టుటలేదు. అన్నివిధములను వ్యత్యాసమై యి
ప్పుడి నూతనపురమో యనునట్లున్నది. ఇంక నెచ్చోట గలుగుచున్న
యుత్పాతములకు విధి విరామము గనుపడలేదు. ఆకాశమున వర్షించు
టయు, ధూళితోఁ గూడిన ప్రచండవాయువులు వీచుటయు, తత్కాలంబు
మున పిడుగులను మేడలును, వనవరు సందోహంబులును నేలఁగూలుట

యు నేర్పడినది. జనులన్నను పూర్వమువలెగాక యకాలమరణంబు నొందుచున్నారు. రోగములు మెండైనవి చోరబాధలు మించెను. హత్యా లతిశయించెను. జనులు తేజోవిహీనులై, దరిద్ర దేవతావలోకన పాత్రులై యున్నారు. సకాలమునకు వర్షింపకయు, సస్యములు ఫలించి ఎటుచూచినను క్షామదేవత తాండవమాడుచున్నది. కడుపునిండుగా కూడులేక ప్రజ అల్లాడుచున్నారు. మతియొక విశేషము. ఏనుగులు సైంధవములు, వృషభములు, పశు సమూహము లున్నట్టుగానే నిష్కా-రణముగా నేలంబడి మృతినొందుచున్నవి. పూర్వము సకలాలంకార శోభితమై యొప్పుచుండిన యీపట్టణమున నిపుడే వీధికరిగి చూచినను, పాడుపడియున్న చందంబున నమంగళకరముగా కానవచ్చుచున్నది. ఋషు లరుదెంచి తాము వసించు వనంబులలో దుష్టమృగబాధ మించెనని యనియు, హోమాగ్నులు చక్కగా ప్రజ్వరిల్లుట లేదనియు పెక్కు దుర్నిమిత్తములు తోఁచుచున్నవనియుం జెప్పుచున్నారు. ఇట్టిస్థితిలో, నేను రాజ్యపాలనంబుఁ జేయుట యెట్లు? రామచంద్రుం డీభారమంతయు నా తలపై బెట్టి మంచిచెడుగు లరయుటమాని యెప్పుడును సీతా వియోగ దుఃఖము ననుభవింపుచు నగరువెలువడి వచ్చుటయే లేదు. చూడచూడ నేనిక్కార్యంబు నిర్వహింపఁగలనని తోఁచకున్నది. ఇప్పటి కిటుల నేర్పడినది భవిష్య ద్విషయము నెఱుంగరాదు. క్షామబాధచే ప్రజలన్నములేక మలమల మాడుచున్నారు. తమ కేదైనం బ్రతుకు తెరువుఁ జూపుమని ప్రతిదినమును గుంపులు గుంపులుగా వచ్చి దీనముఖులై వేడుచున్నారు. ఈమహా క్లేశములఁ దప్పించుటకు నేను సాధ్యుండను కావలసి వచ్చినది. ఏమి చేయుదు" నని పలికిన, యాతనికి గలిగిన సంకటములన్నియు చూచుచున్న యా శత్రుఘ్నుం డన్నకుం జూచి యిట్లు చెప్పెను. "అన్నా! లక్ష్మి తొలంగిపోయినవు డిట్టి దుర్లక్షణము లన్నియుం గలుగుచుండును. లంకా

—• శత్రుఘ్నుండు భరతున కుత్పాతకారణంబుఁ జెప్పుట. •—

ధిపతియైన దశాననుం డెంతటివాఁడై నదియు వినియున్నాముగదా! బ్రహ్మ నుగూర్చి తపంబుఁజేసి మెప్పించి వరంబులఁబడసి, మహాబల సామర్థ్యం బులు గలవాఁడై దిక్పతుల జయించి దేవతలవోడించి త్రిలోకంబులకును తానే యధిపతియయ్యెను. వేలుపులు భీతచిత్తులై యాతనికి వెట్టి చేయు చుండిరి, మునులు ప్రాణములువోవుచు, నియోగించిన పనులొనరించు

చుండిరి. సూర్యుఁ డధికముగా నెండ గాయుటకును వాయుదేవుం డెక్కువగా వీచుటకును వెఱచి యనుకూలప్రకారము ప్రవర్తించుచుండిరి. వీతిహోత్రుఁడో యింధనములు లేకనే తలంచినంత కావలసినంత మండుచుండెను. కృష్ణపక్షమనుమాటయే లంకావాసు లెఱుంగరు. సదా రాత్రులయందు పరిపూర్ణ కళలతో చంద్రుఁడు ప్రకాశించుచుండెను. ఇంక బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్థితిని చెప్పవలసినదియే లేదు. ఏవేళ కేమి యాజ్ఞ యొసంగునోయని కాచి వర్తించుచుండిరి.

వైభవమునందును, ప్రతాపమునందును తనకు తాన సాటియై నిరంకుశుండై లోకంబుల నేలుచుండిన యీరావణుని గతి తుదకేటులనయ్యెను? సీతాదేవిని చెఱగొనిపోయి యశోకవనంబున నుంచిన నాఁడే వాని సిరితొలంగిపోయినది. భూపుత్రి కంట్లనుండి జాఱిన యొక్కొక్క శోకాంబు కణమును, వాని యాయుపును క్రమక్రమముగా త్రుంగఁ జేయుచుండెను. ఉత్పాతము లెన్నియో కనుపట్టెను. వానినతఁడు లెక్క సేయకుండెను. తుదకు పుత్ర పౌత్ర సోదర బంధుమిత్ర సహితముగా నాశమయ్యెను. అట్టి దుస్థితి వానికిఁ గలుగుట కేమి కారణము? రావణుండు సామాన్యుఁడా? వాని చావునకును, ఇతరుల కొబ్బావిన కీడునకును సీతయే నిమిత్తము. భూపుత్రి దుఃఖమే మహా వహ్నిరూపమునుదాల్చి లంకాపురమును దగ్ధము గావించినది. ఆదేవి క్రోధమే వానిని నాశముఁ గావించినది. పతివ్రతాతిలకమైన సీత దుఃఖమూరక పోవునా? ఆమెను కష్టములనొందించి శోకింపఁజేసి తత్ఫలమును రావణుం డనుభవించెను. అది యతఁ డెంతవాఁడైనను తప్పించుకొనఁ జాలెనా? తప్పిపోయినదా? కాబట్టి జానకీదేవిని పరమ సాధ్వి నలంచినచో యీఫలము ననుభవించియే తీఱవలయును. ఇపుడును రఘువల్లభుండు మంచిచెడుగుల నాలోచింపక పుణ్యవతియైన జనకసుత నరణ్యముల పాలుగావించి దుఃఖము నొందించెను. కావున దానికి మాఱుగా యిటుల నుత్పాతంబులు పుట్టుచున్నవి. తత్ఫలమే యిట్లు గలుగుచుండుటంతయు నని తలంపుము. ఏ కష్టమువచ్చినను మన మనుభవించవలసినవారమే! చింతించి ప్రయోజనములేదు. మనకు సాధ్యమైనంతవరకును ప్రజాక్షేమము నరయుచుండవలసినది మనకు విధి. కావున తత్కార్యోపాయమును యోచించుట మంచి" యని పలికెను. శత్రుఘ్నుండు సత్య

మును తెలిసి చెప్పినవి భటుండు తనలో మాటలనొంది యూరకుండెను. లక్ష్మణుని పిమ్మట సన్నిహితుని ధనాగార ధాన్యాగారములం దెరపించి, పేదవారలకు వారివారికి దగినట్లు ధనమును, ధాన్యమును నొసంగి వారి దుఃఖమును నివారించుచుండెను ఈ వృత్తాంతంబంతయు రాఘవేశ్వరుం డెఱింగియు నెంతయు జోద్యమునం గలిగించుకొనక సీతా వియోగ విచారమున మునింగియుండెను. ఆ వృద్ధులును మిత్రులును, మంత్రులును, రామచంద్రుని దుఃఖము నివారణము నట్లు చేయుటకుం బదిలము పలువ నైన వరకుం బ్రసంగించుచుండిరి కాని యాతండింత తొలంగినది కాదు అయోధ్యాపురంబున స్థితి యిట్టులుండగా నట వాల్మీకాశ్రమమున భూపుత్రికి మునీంద్రుండు చేకొనుచు వాటిల్ల కుండవలెనని నరయుచుండె

—* వాల్మీకి తపోమహిమచే యువతీ సప్తకమును గలిగించుట *—

తపముం దెంతయు బ్రియంబుగలిగి సర్వవిధంబులం దన మేలునకై పాటుపడుచున్న ఋషియం దధికమైన భక్తియుం బ్రీతియుం గలదై తండ్రి యుండునుం బోలె చనవుగలిగి యామహాత్ముండు చెప్పినచొప్పున నడుచుచుండుచు, నిర్వికార చిత్తమై రామనామ ధ్యానముం జేయుచుండెను. ఇట్లుండగా, తపోధనుం డొకనాఁడు స్నానార్థియై జలాశయంబున కరిగి నెమ్మది నిర్మలస్నానముం దీర్చుకొని వచ్చుచుండి తనలో జానకీదేవికి బ్రసవసమయంబు సమీపించుటయు, నామె కుపచరించుటకు నేర్పరులైన యువతు లావశ్యక మగుటయుం జింతించి, మార్గంబున నేడు దర్భలం ద్రుంచి నేలపై బఱచిన కుశాంబున దర్భ తేడును సప్తకంబులు రూపలావణ్యంబులు గలవారును, దివ్య వస్త్రాభరణంబులు ధరించినవారునునైన యేడుగురు స్త్రీలుగా నేర్పడి ముందునిలిచి చేతులుమోడ్చి "తండ్రీ! మేమేమి చేయవలయునో యానతి నొసంగుము. భవదాజ్ఞ ప్రకారము వర్తించుటకు సంసిద్ధులమై యున్నవార"మని విన్నవించిరి. ఋషిశ్రేష్ఠుండు వారల నాశీర్వదించి "పుత్రికలారా! శ్రీరామచంద్రుని దేవియైన సీత యొక కారణమున నిచ్చోటవచ్చి వసించియున్నది. ఆమె గర్భిణి, ప్రసవసమయము సమీపించినది. కావున మీ రామె నెడబాయక చెంతనుండి సకలోపచారములునుం జేయుచుండవలసినదిగా మిమ్ము కాజ్ఞాపించుచున్నాను, శీఘ్రముగా మీ రామెయొద్దకుం బోయి సేవగావించుటకై తనయొద్దకు మిమ్ము నేను బంపినాఁడనని చెప్పి యాసాధ్వి మనసం బెఱింగి వర్తించుచుండుఁడు.

తపోనిష్ఠఁ జాలించినంతట చేరువచ్చి మాటలాడెదము పొం"డని యనుజ్ఞ నొసంగెను.

మహాప్రసాదంబని యా యెనుగురు కాంతలును మునివరునకు నమస్కరించి త్వరితముగా సీతయున్న కుటీరమున కరిగి మ్రొక్కి నిలిచిరి. జనకనందన యవ్విధంబున నాకస్మికముగా వచ్చిన యాచానలంజూచి యాశ్చర్యమును జెంది "ఓయమ్మలారా! దేవతావనితలంబోలె కనుపట్టుచుండెదరు. మీరలెవ్వరు? ఎచట వసించెదరు? ఇచ్చోటికిప్పుడు రాఁగతంబెయ్యది? వచింపుఁ"డని యడిగిన, వారామెంగాంచి ముఖంబులు వికసింపగా, "ఓతల్లి! మునులలో నుత్తముండైన వల్మీకభవుని వలనఁ బంపఁబడి నీయొద్దకు వచ్చినారము, నీయాడుబ్రోద్దు సమీపించెనని నీకు కావలసిన యుపచారము లొనరించుటకై మునీంద్రుండు మమ్ము నీ యొద్దకు బంపెను. నీకు కావలసిన యుపచారములెల్లను, శ్రద్ధాభక్తులు కలవారమై మే మొనరించెదము. మావలన సేవలంగొనుచు మమ్మాదరింపు"మని వినయంబునఁ బలికిరి. సీత వారి పలుకులువిని మునివరునకు తన పైఁగల పుత్రికా వాత్సల్యమున కెంతయు నలరి వారలం బ్రియంబున నాదరించిన యా యతివలును సంతృప్తినొంది యామె నెప్పుడు నెడబాయక సేవించుచుండిరి.

ద్వితీయ ప్రకరణము
సంపూర్ణము.

రామశ్వమేధయాగము.

తృతీయ ప్రకరణము.

పూర్వోక్త క్రమంబున జానకీదేవి మహాసంతోషముతో వాల్మీకిచే సృష్టింపఁబడిన వనితలును, తత్పూర్వము సహాయులుగా యుండిన మునికన్నియలుం గొలువగా కాలము గడపుచుండ, తొమ్మిది నెలలు

నిండి యామెకు గర్భవేదన యంకురించుటయు, నవగ్రహంబులును, భూదేవియు, నాకాశవాణియు, పంచభూతంబులును, నవగ్రహముఁజూచి, ఋషిపత్నులు చనుదెంచి చెంతనుండి ప్రసవకాలంబున నామెకు సంకటంబు గలుగకుండునటుల జాగరూకులై మెలంగఁగా పుష్యమీ నక్షత్రముతోఁ గూడిన కటకలగ్నమున, సర్వగ్రహంబులును శుభ స్థానంబుల నుండఁగా యామె కుమారు నొకనిఁగనెను.

—* సీతాదేవికి పుత్రోత్పత్తి యగుట *—

సీతాదేవికి కుమారుండు జన్మించుటయు, తత్కాలంబునఁ జెక్కులు శుభ నిమిత్తంబులు కనుపట్టెను. వృక్షంబులు పల్లవించి, పుష్పఫల భరితంబులై యొప్పెను. పక్షులు సంతోషమున మధుర రవంబుల బలుకుచు, జానకీదేవిని వినుతించునవియుం బోలె ఘోషించుచుండెను. మృగజాతులు జాతి వైరములేక కలిసి మెలసి యుత్సాహంబున గంతులు వేయఁదొడంగెను. చల్లని మందమారుతము వీచెను, దిక్కులు తెలివొంది ప్రవిమలంబులై యొప్పుచుండెను. సీతకు కలిగిన యా కుమారుండన్ననో, సకల సుభలక్షణ శోభితుండై, నీలాంబుద సన్నిభవర్ణ శరీరుండును, రమణీయ చంద్రబింబ వదనుండును, వికసిత పుండరీక దళోపమాన విశాల ధవళ నయనుండును, దీర్ఘబాహు యుగళుండునగా నొప్పుచు, శ్రీరామచంద్రుని రూపంబు నచ్చుననొత్తిరొత్తిన చందంబున నెందును నించుకయు భేదములేక యుండుటంగాంచి యెల్లరు నానందంబుఁజెందిరి. జానకీదేవి కడు సంతోషంబుఁజెంది యక్కుమారు నక్కునఁజేర్చి పరవశత్వంబు నొందెను. ఇటుల నందనకును ప్రమోదకరుండైన సీతానందనుని మునులును మునిపత్నులును దీవించి యభినుతించుచుండ వాల్మీకి వారలకెల్లరకును కర్పూర తాంబూలంబు లొసంగి మర్యాదఁ గావించి యిండ్లకనిచి శిశువు జన్మించిన లగ్నపత్రికలిఖించి గ్రహసంపత్తి లెక్కించి, సీతనుగని “అమ్మా! ఈ కుమారుండు పదిసంవత్సరముల వయసు గలవాఁడై సంతట బ్రహ్మ విష్ణు మహేశ్వరులకును, దేవేంద్రాదులైన దిక్పతులకు నజిత విజేయుఁడై మహా ప్రతాపంబున విలసిల్లఁగలఁడు. పిమ్మట మహాప్రభుఁడై ధరపాలనం బొనరించి శాశ్వతంబగు కీర్తిచె నొప్పుచుండఁగలవాఁ”డని చెప్పెను. అపలుకులువిని యామె పరమానందంబుఁ జెంది “స్వామీ! మీరీ బిడ్డని సామర్థ్యమును, కలుగఁబోనెడి

యైశ్వర్యమును మాత్రమే చెప్పితిరిగాని తక్కిన విషయము లెవ్వరు చెప్పినవారు కారు. దయతో, నేనడిగెడి విశేషములను సవివరముగ వివరించి చెప్పవలయునని వేడుచున్నాను. వీనికిఁగల యాయువెంత? ఎంత కాలమునకు వివాహము కాఁగలదు? ఏప్రాయమున పట్టాభిషిక్తుఁడగును? తల్లిదండ్రుల కేవయస్సున నుత్తరక్రియలు చేయును? ఈ విషయములు బాగుగా యోజించి తెలియఁ బలుకుఁ"డని యడిగెను. వాల్మీకి యామెకు సంతుష్టి గలిగింపఁదలంచి యిట్లని చెప్పదొడంగె.

"అమ్మా! వినుము మనుష్య మానప్రకారము లెక్కింప గానగు ముప్పది దినములు దేవతలకొక దినమగును. అంటువంటి దినములు ముప్పదియైనచో వారికొక నెలయగును. ఇట్టి నెలలు పండ్రెండైనయెడల నొకటి వేల్పుల కొకసంవత్సరము. లట్టి నీకుమారుని కాయుష్కాలము. ఇరువదియేండ్లు మొదలుకొని సంవత్సరములు నీ కుమారుని కాయుష్కాలము. ఇట్టి యేండ్లు పదునెనిమిదియైన వివాహితుండగును. పండొమ్మిదియైనప్పుడు మీకు తా నుత్తరక్రియ లొనరింపఁగలండు. ముప్పదియేండ్ల వయస్సు గలిగినపుడు పట్టాభిషిక్తుఁడై రాజ్యపాలనం బొనరించు"నని చెప్పెను. మునీంద్రుండు చెప్పిన మాటలు విన్నంతట భూజాత మహదానందంబుఁ జెంది శరీరంబు పొంగి కుమారుని మూర్కొని లాలించుచుండ మునివరుం డాబాలుఁ జూచి "సీతా! కుమారుండు కలిగి మాసమునాళ్ళయ్యెను. వీనికి నామకరణముఁ జేయవలసి యున్నదిగదా! ఏమని పేరిడవలయునో యాలోచించి నీ యిష్టమును చెప్పు"మని యడిగెను.

ఆమె మోము వికసింపగా "మహాత్మా! ఇది మీకు తెలియని విషయమా? అయినను నన్ను చెప్పుమని యడిగితిరి. కావున నాకుం దోఁచినమాటఁ జెప్పెదను వినుఁడు. మా వంశంబునం దీ పాటి నుండి పూర్వుల లెక్కించినచో ఇక్ష్వాకు తరములకు ముందున్నవాఁడు కుశల మహారాజు. ఆమహీపతి మహా ప్రఖ్యాతుఁడని వినియున్నాను. అతని పేరే కుమారునకుఁ బెట్టుట యుక్తమని నాయభిప్రాయ"మని చెప్పెను. వాల్మీకిమహర్షి సంతసించి యామె చెప్పినట్లే నామకరణము గావింప నిశ్చయించి హోమాగ్ని ప్రతిష్ఠముచేసి వలయు వస్తు సముదాయమును గావింపఁజేయుటకును తగినవారిని నియమించి శిష్యవర్గము నియమగ్నుఁడై

యుండెను. పిమ్మట ఋషిసత్తముండు తపోనిష్ఠ నుపక్రమించు సమయం బున సీతాదేవి యాశిశువు నతని సమీపంబున బరుండఁబెట్టి యేదో తొందర పనిగలిగి దాపుననుండెడి జలాశయంబున కరుగునదియై "తండ్రీ! శిశువుం జూచుచుండుము. త్వరితముగా వచ్చెద"నని చెప్పిపోయెను. ఆమె కొంచెము దూరముపోవగనే కాలాతీత మగుటం దలంచి కన్నులుమూసి కొని యోగనిష్ఠతో కూర్చుండెను. అపుడు బిడ్డ కావుకావున మిక్కిలి యేడ్చుచుండుట విని జలాశయమున కరుగుచున్న ధరానందన మరలివచ్చి మునీంద్రుండు యోగనిష్ఠతోడ నుండుటంగని పలుకరింపనోడి బిడ్డ నెత్తు కొని కొలంకునొద్ద కరిగెను. మఱి కొంతతడవునకు వాల్మీకిముని వరుండు కన్నులుదెరచి నిష్ఠ చాలించి చూచి తనయొద్ద సీత పరుండఁబెట్టి పోయిన శిశువుంగానక దిగులొంది తనలో "అయ్యో! బిడ్డ నెవరుగొని పోయిరి? ఏటుఁబోయెను! కానఁబడలేదే! ఇంక నెట్లు! ఏదైనను దుష్ట జంతువువచ్చి నోటఁ గఱచుకొని పోయియుండునా? అట్లాగైన నేమి కావలయును? జానకివచ్చి బిడ్డనుగానక దుఃఖమున నిలువున నీరై ప్రాణంబులువిడుచునే! యామెకు నామూలముగా గొప్ప యాపద తటస్థించెగదా! ఇంతకాలమావఱకును దుఃఖములుమాన్పి కంటికి ఱెప్పవలెగాచి రక్షించుచుండి తుదకిట్టి మహావ్యసనమున ముంచఁజేసిన వాఁడనైతి. ఏమిచేయుదును? అని కలఁతనొంది తాను సర్వవిషయములుం దెలిసికొనఁగల సామర్థ్యము గలవాఁడయ్యు నయ్యవసరంబున తత్తరపాటుచే నేదియుం దోఁచక మిక్కిలి వ్యాకులమొంది యామె కావిషయంబు తెలియకుండు నటుల జేయఁదలంచి యుపాయంబు జింతించి, యొక దర్భను త్రుంచి

—* వాల్మీకి సీతకొఱకై శిశువును కల్పించుట, *—

నేలఁబడవైచి, సీతకు కలిగిన కుమారునివలెనే శిశువు గావలయునని సంకల్పించెను. ఆక్షణంబున జానకి గర్భ జనితుఁడైన బిడ్డనివలె నించుక భేదములేని భంగి యాదర్భ శిశువై కావుకావున నేడ్వఁదొడంగె. అంతలో బిడ్డంగొని కొలని కరిగియుండిన సీత యరుదెంచి తన చంకనుండు శిశువంటి మఱియొక శిశువు మునిచెంత నేడ్చుచుండుటంగని యత్యాశ్చర్యముఁజెంది సమీపించి తపోధనునింగాంచి "స్వామీ! నేను చూఁచుచుండుఁడని చెప్పి ఇదె యీ నాయొద్దనుండెడి బిడ్డని మీ సమీపమున

బరుండబెట్టి యరిగితింగాని యించుక దవ్వుపోవక పూర్వమే యీశిశువు మిక్కిలి రోదనముఁ జేయఁదొడంగెను. ఆశబ్దమువిని నేను మరలివచ్చి చూడ మీరు యోగనిష్ఠం బూనియున్నందున పలుకరింప వెఱచి యే డ్చుచున్న బిడ్డని చంకనిడుకొని కొలంకునకుఁబోయి యటనుండి వచ్చు చున్నాను.

ఇంతలో నాయొద్దనుండెడి యీశిశువుంబోలిన మఱియొక శిశువు మీయొద్ద నుండుటంజూచుచున్నాను, ఈబిడ్డఁడెవఁడు? ఎట్లువచ్చెను! ఇది విచిత్ర విషయముగా తోఁచుచున్నది, దయచేసి యీవృత్తాంత మును దెలుపుఁ"డని ప్రార్థించెను, వాల్మీకి యాపుడు జరిగిన వర్తమానం బుం దెలిసికొని, తానే పొరబడుటం దలంచి యామెనుచూచి "అమ్మా! నేను కన్నులు విచ్చిచూడగా నీవు నాచెంత బరుండబెట్టిన బిడ్డఁడు కాన రాఁడయ్యె. నీవు కొనిపోయిన దెఱుంగక, బిడ్డఁడు లేకపోవుటఁజేసి దుఃఖం పుదువని యెంచి యట్టిరూపమే గలిగియుండు లాగున నేనీశిశువునుసృజిం చినాఁడ. ఇదియు యీశిశువు కలుగుటకు కారణము. ఇదియును మేలే కాని కీడేదియునులేదు. నీగర్భ జనితుఁడైన కుమారుని నెట్లో యట్లే యీశిశువును సంతతము పుత్రవాత్సల్యము గలదానవై పెంచుకొనుము. ఒకని మారుగా నీకిరువురు నందనులైరి, ఇది దైవసంకల్పంబుగాని మాన వయత్నము కా"దని యొప్పించిన యామె పరమానందంబును బొంది తనకు బుట్టినబిడ్డనిగానే తలంచి పెంచఁదొడంగెను. అంతట నొక శుభ ముహూర్తమున సమీపాశ్రమ వాసులైన మునులను రావించి విధి క్ర మంబున హోమాదిక్రియలు నిర్వర్తించి, యాబిడ్డలలో పెద్దవానికి లవుం డనియు, రెండవవానికి కుశుఁడనియు వాల్మీకిమునియే యిరువురకు నామకరణము గావించి ఋషులకు దక్షిణ తాంబూలాదుల నొసంగివీడ్కొలిపెను, క్రమ ముగా శుక్లపక్ష చంద్రునివలె సుశోభితులై యాబిడ్డలు దిన దినాభి వృద్ధి నొందుచుండ తపోధనుండు సకాలంబున నన్నప్రాశనమును గావిం చెను ఐదేండ్లవారు కాగానే యక్షరాభ్యాసముఁ జేయించి క్రమముగా విద్యలు నేర్పఁదొడంగెను. ఏడవయేట నుపనయనముఁ గావించెను.

క్రమముగా వేదములును, శాస్త్రములును, పురాణములును, ధ నుర్విద్యయు నాదిగాఁగల సకల విద్యలు నొకటైనం గొఱంతలేక

మహాప్రియంబున నక్కుమారులకు మునీంద్రుండు చెప్పి లోకంబున నెందు ను గానరాని పాండిత్యముం గలవారినిం జేసెను. బాలకు లిరువురును సకల శాస్త్రములయందును, నాతి తేజస్వులై తమ విద్యాప్రౌఢిమకు దగిన చందంబున తేజంబునను, సౌందర్యంబునను, సద్గుణంబులను, శౌ ర్యంబునను పరాక్రమంబునను, సాహసంబునను, బలంబునుం గలిగి, వినయ విధేయత లతిశయింపగా దల్లికిని మునీంద్రునకును గన్నుల పండువగా సంతోషముతో వర్తించుచుండిరి, ఒక్కొక్కనాడు వాల్మీకి యాకుమారుల యస్త్రశస్త్రలాఘవాది క్రియలను సీతాదేవి యెదుట ప్రదర్శింపుఁడని నియమిం చి యామె కానందమును గలిగించుచుండెను. రామలక్ష్మణు లెట్టులనో యావిధముగానే యాకుమారు లిరువురును నొండొరుల యత్యంత ప్రేమ గలవారలై యేసమయమునందుగాని యెడబాయక యెల్లకాలములందు గ లిసి కూడి వర్తించుచుండిరి, ఈప్రకారముగా పుత్రవతియై సీతాదేవి తన ముద్దుకుమారుల యాట పాటలంజూచి సంతోషింపుచు, వాల్మీకి వలన కల్పింపబడిన యతివలచే నాయు పనులుగొనుచు, మునీంద్రుని యాదరంబునకుం బాత్రురాలై యయోధ్యానగరంబున నుండినప్పటి కన్నను వేయిమడంగు లధికమైన సౌఖ్యముతో కాలముగడపుచుండెను!

—వసిష్ఠుం డయోధ్యాపురంబునకు వచ్చుట.—

భూపుత్రి వాల్మీకిమహర్షి యాశ్రమంబున సౌఖ్యంబుననుండగా, రామచంద్రుండు జనకనందనను కాననంబునకు బనిచిన వృత్తాంతమును దానిం గాలక్రమంబున నెఱింగి వసిష్ఠుండు విని తనలో "అయ్యో! మహాప్రతిష్ఠతో ననాదికాలమునుండి వర్ధిల్లుచుండిన సూర్యవంశమునకు చేటుకాలము వచ్చెనే! సర్వ విషయములును, న్యాయములును దెలిసియుండి వాఁడ య్యో ధరాగర్భసంజాత నిట్టి దుర్విధంబున విడువవచ్చునా? యతఁ డెంతటి వివే కవంతుండైనను దైవమునకాని యీ విషయమున గొప్ప తప్పు గావిం చెను, ఇది విజయహేతువైన కార్యముగాని సామాన్యమైనది కాదు. ప్రసిద్ధవంశము చెడుట యుక్తముగాదు. దీని కేట్లు?" అని చింతించి యా పుడే తానయోధ్యకుఁబోయి యావృత్తాంతమును విచారించెద నంచి కొందఱు శిష్యులు వెంట వచ్చుచుండఁగా తానొక దినంబున వల్కలాజిన ధారియై నడుమ కట్టిన నటలు పాదంబులవఱకును వ్రేలుచుండ పొడగా

జలు దాఁటి యాశ్రమంబువిడిచి త్వరితగమనంబున నయోధ్యాపురం బున కరుదెంచి ముందుగా రామభద్రుని యొద్దకుఁ బోరాదని యెంచి సౌమిత్రి నగరునకు వచ్చెను. లక్ష్మణుండు సేవకులవలన గురుని యాగ మన మెఱింగి దిగ్గనలేచి యెదురుగా జనుదెంచి సాష్టాంగ దండ ప్రణా మంబులు గావించి తోడ్కొనిపోయి బంగరు గద్దియపై నాసీనుం జేసి యర్ఘ్యపాద్య విధులం బూజించి మ్రొక్కి మెలఁడిగి యామునీంద్రుని యను మతిని దాపున దారు పీఠంబుపైఁ జూర్చుండెను. ఆసమయమున ముని శ్రేష్ఠుండైన వసిష్ఠుండు లక్ష్మణు నాశీర్వదించి ప్రియంబు రెట్టింప సంభా షించుటకు ప్రారంభించి యిట్లనియెను. సుమిత్రాకుమారా!

—వసిష్ఠుండు లక్ష్మణునితో సంభాషించుట.—

“అత్యాశ్చర్యకరమును, మహా దుఃఖప్రదమును సకలానర్థక హేతువునైన వృత్తాంతం బొకటి విని దానివాస్తవం బెట్టిదియో యె ఱుంగ వలయునని నేనిపుడిచ్చోటికి వచ్చినాఁడను. నీతో సంభాషించినం గాని నిజమైన సమాచారము తెలియరాదని యెంచి మీయన్న నగరున కనుగక ముందు నీయొద్దకే యరుదెంచితి, ఏమనిన శ్రీరామచంద్రుండు నిర్నిమిత్తముగా నలిగి సీత నరణ్యమున విడిచి రావలసినదని యాజ్ఞాపిం చెననియు, తత్కార్యమును నీవు నెరవేర్చి వచ్చితివనియు వింటిని. అది మొదలు నామనంబు కలఁతనొంది “యుత్తమవంశమునకుఁ గీడుగలుగుట కు కారణ మేర్పడెనుగదా” యని చింతించి వాస్తవ మెట్టిదియో తెలి సికొన వలయునని నేఁడి యుద్దేశముఁగలవాఁడనై వచ్చినాఁడ. లక్ష్మణా! సకల శుభలక్షణోపేతయైన సీతపై రాముఁడు కింతటి కోపమేల కలిగెను. ఆసాధ్వి చేసిన నేరమేమియున్నది? దుర్గమారణ్యమున విడచి రమ్మనగా నే కాసి వృద్ధులు తలంపగా లేక యామె గతియేమి కావలయునని తలంచి నీవు తోడ్కొనిపోయి విడిచివచ్చితివి? రవివంశ జాతులైన రాజులు కడు న్యాయవంతులనియుం గరుణాళువులనియు విఖ్యాతి వహింపఁగా వచ్చు చుండ యా ప్రఖ్యాతికి విరోధముగా నిర్వ్యాజంబుగా, దయారహితులరై, ధర్మము కాని కార్యమును జేయుట కేల దలంచితిరి? ఇదివరకును నివ్విధం బునఁ జేసినవారు కలరని నేను వినిగాని చూచిగాని యెఱుంగను. తలం పగా నీయవివేకము నాబుద్ధి కత్యంతమైన యాశ్చర్యమును గలిగించు చున్నది. దీని రహస్యంబుం దెలుపు”మని యడిగెను.

అటుల ప్రశ్నించుటయు లక్ష్మణుం డెంతయుం జింతాక్రాంతుం డై కన్నులనుండి శోక బాష్పకణములు టొప్పటొప్పటిగా జాఱిపడుచుం డ దీనవదనంబుతో గురువర్యుం గని "మహాత్మా! ధర్మ స్వరూపుండైన దశరథావనీశునకు సుతుండనై సుమిత్రాదేవి గర్భంబున జనించిన నేను మహాపాపాత్ముండను. ఇట్లనుటకు సందేహింప వలసినది లేదు. నేను చేసినది ఘోరమును నత్యంత పాప హేతువునైన దుష్కృత్యంబనుట నిశ్చయము. చేయఁగూడని పనిసేఁ జేసి తన్మూలంబున నెన్నిజన్మములెత్తి నను తీఱని కిల్బిషంబు నొడిగట్టుకొన్నాను, మీవంటివారి యెదుటనుండి సంభాషించుటకు సముచితము నేనర్హుండనుగాను. ఇదియంతయు మదీయ పురాకృత కర్మఫలముగాని మఱియొకటి కాదని తలంచుచున్నాను. నేనే యీ పాపకృత్యము నొనరించిన క్రూరుండను, భరత శత్రుఘ్ను లెట్లో తప్పించుకొనిరిగాని యీ కుష్కార్యాచరణ భారము నాతలపైఁ బడినది. ఇంక నెంత చింతించియు ప్రయోజనము లేదు. పుణ్యవర్తనయైన మహా పతివ్రతకు లోకంబున నెంతటివారును జేయ సాహసింప నొల్లని కీడు గావించిన కఠినాత్ముండను ప్రపంచమున నేను దక్క మఱియొకండుండఁ జాలఁడు. బ్రహ్మహత్యయు, స్త్రీహత్యయు, శిశుహత్యయు, భ్రూణహత్యయు, గోహత్యయుం గావించిన వాఁడ నన్నను, నేను గొప్ప పాపకార్యముఁ గావించినవాఁడను, స్వామీ! తద్వృత్తాంతంబంతయు నాదినుండి విన్నవించెదను వినుండు" అని పలికి. సేవకులు రజకుని ప్రసంగంబును రామచంద్రునితో చెప్పుటయు, రాఘవేశ్వరుండు ప్రచ్ఛన్న వేషధారియై చని స్వయముగా భటులు చెప్పినట్లే యారజకుఁడు పలుకుటను విని వచ్చుటయు, సీతానిమిత్తమున నపఖ్యాతి తనకు కలిగెనని భావించి యానింద బాపుకొనుటకై యామె నరణ్యమున విడిచివచ్చునట్లు చేయుటయే క్షేమని నిశ్చయించి భరత శత్రుఘ్నులను, తమ్ముం బిలిపించి తనయుద్దేశంబుఁ జెప్పుటయు, నేను భయమొంది పెక్కు తెఱంగుల కోప శమనార్థము పలు ధర్మంబులు పలికి యామెను మన్నింపవలయునని ప్రార్థించుటయు తన యాజ్ఞ చొప్పున చేయనొల్లక నీతులు పలుకుచుండుట [illegible] తనకంఠంబుఁ ద్రెంచుకొనఁ బూనుటయు, పిమ్మట యాసాహసకృత్యమును మాన్పి యతని యిష్టానుసారముగాఁ జేయుటకు తాను సమ్మతించుటయు

ఆకార్యమును కానే చేయవలసినట్లు రామచంద్రుండు నియమించుటయు విధిలేక యొప్పుకొని కపటముగా బలికి సీతను రథముపై నిడుకొనిపోయి చాలదూరమున నడవిలో విడిచివచ్చుటయు ఇత్యాది సకల విషయంబులును, మొదటనుండి, తు-చ-తప్పకుండులాగున వివరించి ఘోడున నేడ్చుచు "మునివర్యా! మాతృ సదృశయైన యామె నడవిలో విడిచివచ్చి నంతట నాబుద్ధి కీప్రపంచ మంధకారబంధురమై యుండునటుల తోంచు చున్నది. నేను మరలివచ్చి యావృత్తాంతమును రామునకు నివేదించి యట నిమిషమయినను నిలువక చనుదెంచి నా నగరుం జొచ్చితి. అది మొదలిప్పటివరకును, నేనతని ముఖమును జూచినవాండను కాను. రాముని జూచుటకును, సంభాషించుటకును, బుద్ధి బుట్టుటలేదు. అప్పుడెంత చెప్పినను నా మాటలు వినక యావిధమున నాజ్ఞాపించెనుగాని, నేనామె నరణ్యమున విడిచివచ్చి యా సమాచారమును చెప్పినంతట ప్రియుంబగల యా దేవి వియోగంబునకు సహింపలేక మహాదుఃఖమును చెంది రామచంద్రుండు రాజ్యతంత్రములు నాసక్తి నుజ్జగించి, భరతునిపై యాభారమునిడి తాను నగరువీడి వెలుపట రాక రాఘవుండు నయితము తపించుచున్నాండనియు శత్రుఘ్నుని సహాయముంగొని యిప్పుడు భరతుండు రాజ్యాంగ విషయములను విచారించుచున్నాండనియు వినుచున్నాను, వెలుపటి కరుగనివాండనై యుండుటచే నిజానిజంబులు నేను దృఢముగా నెఱుంగను రామచంద్రుండు డీవల నన్ను పిలిపించినదిగాని నేతద్విషయమునుగూర్చి యింతవరకు నొకమాట చెప్పినదిగాని లేదు. నేనును నతని యొద్ద కరుగుటలేదు, ఇది జరిగిన వర్తమాన"మని విన్నవముం గావించెను. లక్ష్మణుడు చెప్పిన సమాచారమంతయును విని మునిశ్రేష్ఠుండైన వసిష్ఠుండు, నిర్దోషియగు సుమిత్రానందను నూరార్చి యుత్సింగని దైవసంకల్పమున తన్యథా జరుగ నేరదనుటం దలంచి యిట్లనియె.

"దశరథ రాజనందనా! ఇందు నీవలనం గలిగిన నేరమొద్దియును లేదు. నీవు శ్రీరామచంద్రునియెడల పితృభక్తిగలిగి యతని శాసనమును తలందాల్చి సేవించుచుండు వాండవగుట నేనెఱుంగని విషయము కాదు. ప్రభుండైన నీయన్న యాజ్ఞాపించిన ప్రకార మది యేకార్యమైనను నీవు చేయవలసినది విధి. నీవలన నయినంతవరకును జెప్పినాండవు. అతండు

నీమాటలఁ జెడఁ జెవింబెట్టి వస్తుకలు నీవకున్నవుడు నీవేమి చేయఁగలవు! భగవతుని విజ్ఞయములాగున జరుగవలసిన ప్రకారముగా జరిగిపోయి నది, సరే! కాని నీయొక్క తప్పుమాత్రము నీయందు కలదని చెప్పక తప్ప దు. ఏమనిన, తానొనరించిన పని చేయరాదని తెలిసికొని పశ్చాత్తా పంబుఁజెంది రాజ్యకార్యములు సమితము విచారింపనొల్ల దుఃఖించు చున్న కౌసల్యానందనునియొద్ద కరుగకయు. నీవనిత మారశింపకుండు టయు నాబుద్ధికి సమంజసముగా తోఁచకున్నది. ఈవిషయమున నీవు నీ యన్నపై విసుగుకొనుట మంచిది కాదు. ఇదియు నీకన్న. కుమారా! నా మాటలు వినుము, రామునిపై కినుక వీడుము. అతఁడును దైవప్ర చోదితుఁడై లోనై యిట్టులు చేసినవాఁడె కాని మనఃపూర్వకముగా చేసిన వాఁడు కాఁడు. కావున భేదబుద్ధినిమాని నీవు రఘువీరుని యొద్దకుఁబో యి సమయోచితంబులైన శాంత వచనంబుల నూరార్చి రాజ్యకార్య ముల నవలంబించునట్టులు చేయుము. నీవు దశరథునియొద్ద కరుగుట లేదు కేవటిదినము వచ్చెదవు నాయుపదేశమును నడువవలయు" అని బో ధించెను. లక్ష్మణుండు సంయమీంద్రునిఁ జూచి "నాతల్లియైన సుమిత్రయుం బోలె మహాభక్తితో సేవించుచుండిన పతివ్రతా శిరోమణియగు సీతా దేవిని క్రూరబుద్ధినై నేతకొనిపోయి యడవిలో విడిచి రావలసి వచ్చెను గదా!" యనెడి దుఃఖమునను, "ఇటువంటి దుష్కార్యమొనర్చ రామ చంద్రుండెందులో యుండఁగా నన్నే నియమించెఁగదా!" యనెడి వ్యాకు లము వలనను, మాయన్నను పోయి చూడవలెనను బుద్ధి పుట్టకుండెను, పుణ్యగుణ స్వరూపిణియైన ధరానందన నాచేతన అడవిలో విడువఁబడి నంతట తానెట్టి యిడుములఁ బొందెనో. పాటుల నల్లాడెనో, నన్నుఁగూర్చి మాటలు నిందించెనో పుడకే దుష్టమృగము వాతఁబడి ప్రాణములు కో ల్పోయినదో, యేమొకాని యేమైనదో. తెలిసినది కాదు. ఆవిషయమును తలంచినప్పు డంతయు నాహృదయము గిల్లగిల్లుచున్నది, దుఃఖము నడుం వ సాధ్యము గాకున్నది. అంతంతకుఁ బొంగి పొరలి వచ్చుచుండఁగా నేనేమి చేయఁగలను? ఈకారణముల వలననే, నేను రామునియొద్ద కరు

గనైతిని యని సంతోషించి యాశీర్వాదము చేసెగా" అని చెప్పి కన్నీళ్లు పెట్టుకొనెను.

వసిష్ఠుం డతనికి సీతపైఁ గల భక్తినిగాంచియు మెచ్చి, యామె వ్రత శాంతియు నరయువాఁడై యోగ దృష్టివలనఁ జూచి సర్వంబును దెలిసికొని "లక్ష్మణా! చింతింపకుము సీతాదేవి రహస్యముం జెప్పెదను వినుము జనకనందన మృతినొందలేదు. పుత్రవతియై యామె మునికులోత్తముండైన వాల్మీకివలన సంరక్షింపఁబడుచు సుఖముగా సంతోషముగ నతని యాశ్రమంబున నున్నది. ఈ యయోధ్యానగరమందు నున్నదానికంటెను సీత యచ్చోట సౌఖ్య మధికమై యున్నది. భర్తయైన రామచంద్రునియొద్ద లేకున్న దొకటి దక్క యచట నామెకు యేలోటును లేదు, కావున యా పుణ్యవతినిగురించి నీవింక చింతింపరాదు. కాలము కొంత జరిగిపోయినంతట మరల నామె తన భర్తతో చేరగలదు. ధైర్యము వహించి నీవు నా యుపదేశప్రకారము వర్తింపుము. శాంతచిత్తుండవై యుండుము. నేనుపోయి మరల శీఘ్రముగా రామచంద్రుని చెంతకు వచ్చెద"నని చెప్పి యతఁడు పునః ప్రణామం బాచరించిన సౌమిత్రి నాశీర్వదించి, శిష్యులతో తన యాశ్రమంబున కరిగెను. అంతట లక్ష్మణుఁడు ధీరుండును, సదా సీత క్షేమమునే గోరుచుండువాఁడున్నైన వసిష్ఠమహర్షి చెప్పిన మాటలవలన జానకీదేవి క్షేమముగా యుండుట నెఱింగి సంతుష్ట మానసుండై లక్ష్మణుండు దుఃఖించుట మాని శాంతినొందెను, గురుని యాజ్ఞానుసారముగా ప్రవర్తించువాఁడై, రామచంద్రుని సన్నిధా

—* లక్ష్మణుండు రామచంద్రు సేవించుట *—

నముఁ జేరుటకై స్నానంబొనర్చి వస్త్రభూషణములు ధరించి తన యగ్రజుఁడైన శ్రీరామచంద్రుఁడున్న నగరునకు ప్రయాణమై పోయెను. సౌమిత్రి వచ్చుచుండుటఁ గని ద్వారపాలకులు వడి వడి రామభద్రభూమి జగదీశునకు రాక వృత్తాంతం బెఱిఁగించిరి. రఘువల్లభుండు కేవల తమ్ముండు సీత నడవిలోపల విడిచివచ్చిన దానిగా తనయొద్దకు రాకుండుటచే నిక్కముగా చింతించుచున్నవాఁడు కావున వచ్చు తమ్ముని రాకఁ జూచుచున్నవాఁడై గానే సంతసించి యాతనిరాకను నిరీక్షించుచుండెను. అంతలో సౌమిత్రి యచటికి వచ్చి యన్నపాదంబులకు వ్రాలి నమస్క[illegible] వేశ్వ



హనుమంతుడు సముద్రమును దాటుట.

డుండు ప్రియానుజుని చేతులఁగ్రుచ్చి లేవనెత్తి యాశీర్వదించి యాలింగనముఁ గావించి యుచితాసనంబుఁ గూర్చుండ నియోగించిన యన్నయానతి భంగి లక్ష్మణుండు కూర్చుండెను.

అంతట కౌసల్యానందనుండు తమ్మునింగని "లక్ష్మణా! వేగిరపడి మంచి చెడుగులు తలంపక, రజకుని మాటలు వినుటచే మనోవ్యాకులము కలిగి నాయందు మిక్కిలి ప్రియముగలదియు సకల సద్గుణములకు నునికియైనదియునగు, మహీసుతఁ బతివ్రతనుఁ గహనంబున విడువఁబంచితి. నేనెంతటి యవివేకి ననవలయును! కటా! నా యర్ధాంగియైన సీత నెడబాసినది మొదలు నేను చెందుచున్న దుఃఖ మింతయని పలుకుటకు సాధ్యముగాదు. ముందీ విషయము తోఁచినది కాదు. ఇపుడేమి చేయుదును? కార్యము జరిగిపోయినది. మరల నెవ్వరి నేనియుంబనిచి రావింపఁ దలంచినను లాభము గలుగునని తలంచుటకు వలనుగాకున్నది. మహారణ్యమున నసహాయముగా విడచిన యాజానకి యింతవఱకు జీవించి యుండునా? ఆయువతి నిరర్థకమే! ఏదుష్టమృగమునకో యపుడే యాహారమై యుండుననుట తథ్యము. నాకేమియుఁ దోఁచుట లేదు. నీవును నాయొద్దకు రావైతివి. ఇందువలన నావ్యసన మినుమడించినది. రాజ్యాంగవిషయముల నరయుటకు నాయితము బుద్ధిపుట్టకున్నందున తత్కార్యభారమును మన భరత శత్రుఘ్నులపై మోపి నగరువెడలుట కిష్టములేక యిట్లీ స్థలంబున నంగలార్చుచున్న వాఁడ" నని కంట తడిపెట్టుకొని మఱియేమియుం బలుకఁజాలక తలవాంచెను. అన్నకుఁ గలిగిన వ్యాకులమునుగాంచి హృదయము గరంగి, లక్ష్మణుండు, తనయొద్దకు వసిష్ఠుండువచ్చి సం

— * లక్ష్మణుండు రామచంద్రు నూఱడించుట * —

భాషించి పోవుటఁ జెప్పక శాంతవచనంబుల నిట్లనియె. "అన్నయ్యా! రాఘవేశ్వరా! నీవు ప్రజ్ఞానిధివి సర్వ ధర్మములు నెఱుంగుదువు మంచి చెడుగులు దైవికముగా తటస్థించుచుండునవనియు నేది సంఘటిల్లునో యాఫలము ననుభవింపక తప్పదనియు నీకు తెలియకున్న విషయములు కావు. భగవత్సంకల్ప ప్రకారము జరుగవలసిన కార్యము నడ్డుపెట్టుట కెవనికి సాధ్యమగును? బ్రహ్మాదులైనను తప్పించుకొనఁగలరా? దీనికై వ్యసనమొందినచో ప్రయోజనమేమి? నీవేమి చేయుదువు! పుత్రవత

యైన మహీనందన దుర్గతివలన నీకట్టి బుద్ధిగలిగెను. దానికా పాపాత్ముఁడైన రజకుఁడు నిమిత్తముగా నేర్పడెను, అదియునుంతియును దైవతంత్రమే కాని వేఱు కాదు జరిగినదానికై వ్యసనమొందుటయు, ప్రజాపాలనాది కృత్యంబుల నుజ్జగించుటయుం దగవగునా? నీవంటి నీతి కోవిదుఁడును, ధైర్యశాలియునైన నృపాలుం డివ్విధంబున వ్యసనాక్రాంతుఁడై మూఢుని చందంబున వర్తించినచో చూచినవారు పరిహసింపరా? ఇట్లుండుట యుక్తము కాదు. నామనవి నంగీకరించి మానంబు వృథంబుఁ గావించుకొనకుము, దుఃఖమును విడువుము. శాంతచిత్తుండవు గమ్ము. ఎప్పటి చందంబున రాజ్యభారంబుఁ దాల్చి ప్రజల పాలింపుము. శోకించుటచే గలుగఁబోవునది మోక్షమేదియును లేదనుట నాలోచింపుము. నీవు కొలువునకు రాకున్న కారణమున జనులు చింతనొంది దుఃఖింపుచున్నారు. రాజోద్యోగులు కర్తవ్యంబు దెలియక తబ్బిబ్బుపడి యున్నారు. ఇంక నన్యవిచారంబులు విడిచి, రాజ వస్త్రంబులఁ దాల్చి, త్వరితముగా సభా భవనంబునకుఁ జని, ఏయే కార్యములెట్లెట్లు జరుగవలయునో నిర్ణయింపుము, నీకుఁ జెప్పఁదగినంతటి సామర్థ్యము నాయందు గనుగకున్నను, నాబుద్ధికిఁ దోఁచినట్లు పలికినాఁడను. ఇటుల జెప్పితినని యాగ్రహింపక నా విన్నపము నాదరింపు" మని చక్కిలి వినయముతోఁ బలికెను.

లక్ష్మణుని పలుకులు న్యాయముగాఁ దోఁచినందున మనంబునఁ గొంత శాంతవఁదేఱి, తమ్ముని జూచి "లక్ష్మణా! నీవు చెప్పునది నా క్షేమమునకే కోరి చెప్పినట్లు నాయందుఁగల ప్రీతి యథార్థము. ఇది నేను స్పష్టముగా తెలిసికొనుచున్నాను. నీవు నాకిన్ని నీతుల నివ్విధంబు నాకు ధైర్యముం జెప్పి నా దుఃఖమునకు నివృత్తి శాంతి గలిగింపఁ జాలితివి సుమా!" యని చెప్పి యప్పుడె తాను సభా భవనంబున కరుదెంచుచున్నాఁడనని భరతశత్రుఘ్నులకు వర్తమానముఁ జెప్పుటకు నంపెను. ఆ సమాచారంబు విని త్వరితముగా రాజోచితంబైన వేషంబు ధరించి శ్రీరాముఁ డాడంబరముతో నగరు వెలువడి సౌమిత్రి కేలుకేలఁ గీలించి యాప్త మిత్ర మంత్రి బంధుగణము తనయుంబు లిరువంకల నడచి రాఁగ నగర మార్గమున పోవుచుండఁగా దేవేంద్రుని శైలవనిఁ బనుపాడెంచు తమ్ముని తోడ భద్రగజంబు నారోహించి యాస్థాన మండపంబునకు వచ్చి ద్వారంబునొద్ద నేనుఁగు డిగ్గి పరిజనులు ధ్వానంబు లతిశయింప నిన్నదరముం బ్రవేశించి మణిమయ రత్నఖచితా

వర్ణ సింహ పీఠంబునై నాసీనుండయ్యెను. అప్పుడు లక్ష్మణుండును భరత శత్రుఘ్నులును వచ్చి మ్రొక్కిన వారి నాదరించి సముచితాసనాసీనులను గావించెను. అంతట మంత్రి సామంత ప్రముఖులు వరుసగా నమస్కరించి రాజానుమతంబున వారి వారి మర్యాదలకుం దగిన పీఠంబుల నలంకరించిరి.

ఈప్రకారమున రఘునాయకుండు కొలువుదీఱి, రాజకీయంబులైన కార్య విశేషంబులను విచారింపుచున్న సమయంబున దౌవారికుండు పరుగునవచ్చి దండముఁబెట్టి "మహాప్రభో! కులగురుండైన వసిష్ఠ మునివరుండు వచ్చుచున్నా వా"డని విన్నవించెను. అంతట సర్వ కార్యములునుం జాలించి దిగ్గన సింహాసనంబుఁ డిగ్గి యనుజులు వెంట వచ్చుచుండగా శీఘ్రగమనమున నెదురుగాబోయి ద్వారంబు కడనిలిచియున్న యామహాత్మునకు దండ ప్రణామంబు లాచరించి యతని శిష్యులును మ్రొక్కిరి. వసిష్ఠుండా యన్నదమ్ముల నాశీర్వదించినవారు మునివరుం డోడ్కొనివచ్చి సభా భవనంబున సర్వాసనాసీనుం జేసి యర్ఘ్య పాద్యంబు లొసంగి పూజించి యతని యనుజ్ఞఁగొని యుపవిష్టులై యుండ వసిష్ఠుండు దశరథాత్మజాగ్రేసరునిం జూచి "రామచంద్రా! నీవును, నీపట్టమహిషియైన జానకీ మహాదేవికిని, నీతమ్ములకును వారి భార్యలకును కుశలమే

— వసిష్ఠుండు రామచంద్రుని యొద్దకువచ్చి సంభాషించుట —

కదా! తల్లులైన కౌసల్యా కైకేయీ సుమిత్రలును, పరిజనులును, నీసామ్రాజ్యమునుండువారును, సకలసోదరులును క్షేమముగనున్నవారే కదా!" యని యడిగెను. రామచంద్రుండు మునివరునిం జూచి "స్వామీ! నాస్థితి మిక్కిలి శోచనీయమై యున్నది. ఏలననగా సీత నిమిత్తమున నేను పొందిన పాపమునకు మేరలేదు. రావణుండు జనకజనుఁ గొని పోయినంతట నేను సుగ్రీవుని సహాయమున వనచర సేనలంగూర్చుకొనిపోయి లంకాపట్టణమును ముట్టడించి మహాఘోర తపంబులాచరించి బ్రహ్మాదులను మెప్పించిన వీరాగ్రేసరులైన, రక్షోగణంబుల రావణకుంభకర్ణులను, ఇంద్రజిత్తును, కుంభనికుంభ, నరాంతక, దేవాంతక, అతికాయ మహాకాయుల, యూపాక్ష, సర్పరోము, వృశ్చికరోము, ఖడ్గరోమ ప్రభృతులను నానావిధముల గొప్ప యుద్ధములలో సాధ్యముగాని సంగ్రామముల రాక్షసుల సంహరించి యామహాపాపంబు నొడిగట్టుకొన్నాడ. అయోధ్యకువచ్చి పట్టాభి

షి క్తుండనయ్యు నిప్పుడును సంతుష్టి గలుగదయ్యె. రావణునిచే హరింపఁ బడిన సీతను పరిగ్రహించితినని లోకాపవాదము పాలైనాఁడ. అనిందో క్తులు వినఁజాలక భూపుత్రి నరణ్యంబున విడిచి రాజించి పిమ్మట తద్వి యోగ దుఃఖము ననుభవించినపుడు కొన్నదుంత నైతిని. ఏ భోగములందు గాని రాజ్యపాలన విషయమునఁగాని లేశమైనను నాకుం బ్రియంబు గలుగుటలేదు. ఏమిచేయుదును? మీతోడ విన్నవించి మీ యనుమతింగొని రాజ్యమును నా తమ్ముల పరంబుగావించి, నాచేనార్జించిన కిల్బిషంబులు తొలంగిపోవ తపంబుఁ గావించుకొనుచు కాననంబులలో వసింపవలయును వని తలంచుచుండ దైవికముగా నేను మీకడ ప్రస్తావముఁ జేయుటకు పూర్వము మీరే యరుదెంచినారు. ఇది యెంతయు మేలైనది. కరుణించి యనుజ్ఞనొసంగుఁడు కాననంబునకుఁ బోయెద" నని పలికెను. వసిష్ఠుం డతనిఁగని "రామా! బుద్ధిమంతుఁడవైన నీవు నిట్టుల దలంపవచ్చునా? అదియుండనిమ్ముగాని మైథిలి నేల యరణ్యమునకుఁ బనిచినాఁడవు? కారణమేమి? చెప్పుము?" అని యడిగెను.

అంతట రఘునాయకుండు దీనవదనుండై జరిగిన సమాచారమంతయుం దప్పక వివరించి శోకాంబుపూరిత నయనయుగళుండై, "తపోబల సమన్వితులైన దానవులఁ జంపిన దోషమువలననే, యిటువంటి దుఃఖములన్నియుం బ్రాప్తించిన" వని చెప్పిన తలయూఁచి ఋషిశేఖరుం డతనితోడ నిట్లనియె.

—* వసిష్ఠుం డశ్వమేధ యాగము చేయుమని రామునితో చెప్పుట *—

రామచంద్రా! నీవుచేయు కార్యములలోన నెప్పుడుగాని యేమి పాపము గలుగదని నేనెన్ని పర్యాయములలో చెప్పియున్నాను, నామాటల నెప్పటికప్పుడే నీవు మఱచుచున్నట్లు తోఁచుచున్నది, కాదేని యీ విషయంబున చింతయేల? దుష్టశిక్షణముఁ జేయవలసినదియు, శిష్టపరిపాలనముఁ జేయవలసినదియు రాజులకు పరమ ధర్మము. దురాత్ములైన రావణాదుల వధించినందున నీకు పాపమేల గలుగును? దీనికై విరక్తిఁ గొనుట తగదు. గాని పరమ పూత చరిత్రయు పతివ్రతయు, గుణవతియునైన సీత నరణ్యపాలు గావించి గొప్ప తప్పుఁ గావించినాఁడవు. అయ్యో! ఓ రామచంద్రా! ఆమె యేమి నేరముఁ జేసినది? ప్రాణతుల్యయైన యట్టి యువతీరత్నమును, ప్రియభార్య నటువంటి శిక్షకు పాత్రు

కాఁగునట్లు చేయుచున్నావా! సకలానర్థములకును నీవా పుణ్యవతి నవ్వి ధంబున దుఃఖపెట్టించుటయే కారణము. శాస్త్రార్థతత్త్వంబుల నెఱింగిన వాఁడవై యుండియు, కేవల మవివేకియైనవాఁడు సయితము చేయనొల్లని దుష్కార్యము నొనరించినాఁడవు. ఇట్టివంటి బుద్ధి నీ కేల గల్గెనో యాశ్చర్యముగా నున్నది. ప్రపంచమందలి క్షత్రియవంశములం దెల్లను సూర్యవంశము గొప్పది. పవిత్రతరంబైనది. మీవంశమునకు ప్రధానపురుషులైన, సగరుఁడు, ఇక్ష్వాకు, రఘువు, భగీరథుఁడు, దిలీపుఁడు, అజుఁడు, మొదలగువారు జగద్విఖ్యాత యశోధురంధరులు, మహాత్ములు, మహాపరాక్రమవంతులు, పుణ్యావర్తనులు, దేవతలు సయితము వారిని స్తోత్రముఁగావించి యగత్యమైన వేళల వారి సహాయమును బొందుచుండిరి. ఇంక మీ జనకుఁడన్ననో, తన పూర్వులు వారి కెందుకుం దీసిపోనివాఁడై సర్వవిధములను ప్రఖ్యాతిఁ జెందెను. నీ విట్టి వంశంబున దుగ్ధాంబుధికి పర్వ శరచ్చంద్రుని వంటివాఁడవు. అవతారపురుషుండవు. నిఖిల శుభలక్షణములును నీయందు మూర్తీభవించి నట్లు తోఁచుచుండును. ఇట్టి యుత్తమోత్తమ చరిత్రుండవైన నీవు లక్ష్మీస్వరూపిణియైన యర్ధాంగినిపై ననుమానముఁగొని యడవులకుం బనిచియు డఁబుచున్నాఁడవు. ఇది తెలంపఁ గమలభవ కృతంబని తోఁచుచున్నది. కాదేని యీతీరున సంభవింపదు. దీనినిగురించి యింక దుఃఖించుట వ్యర్థము. నే నొక మంచి యుపాయమును చెప్పెదను వినుము. ఏమనగా, విధివత్ప్రకారముగా యాగమేకంబుఁ గావింపుము. ఆయాగమును క్రమముతప్పక నిరవేర్చి వేల్పుల సంతుష్టులం జేసినయెడల నీమనంబునంగల పాపసందేహంబును, నీకుగల సకల దుఃఖములుంబును పటాపంచలగును. నీవు వేఱువిధంబున నాలోచింపక నా యుపదేశంబు బాగుగ శీఘ్రముగా నశ్వమేధ యాగంబు నాచరింపుము. నీకు సర్వార్థంబుల నది క్షేమం బొసంగఁగల''దని చెప్పిన రామచంద్రుండు గురుశ్రేష్ఠుని హితంబువిని సంతుష్టచిత్తుండై యిట్లనియె ''మహాత్మా! మీవాక్యంబుల వలన నాకు మిక్కిలి సంతోషంబు గలిగినది. గాని యజ్ఞంబు చేయువలసిన విధంబును, కావలసిన వస్తుసముదాయములను సహాయంబును వివరించి నన్ను ధన్యుని జేయుం''డని ప్రార్థించెను. వసిష్ఠుండు రామునిఁగని యశ్వమేధ యాగక్రమంబు దెలుపువాఁడై యిట్లనియె.

—* వసిష్ఠుఁడు రామున కశ్వమేధ యాగక్రమంబుఁ జెప్పుట *—

"రాజ కులశేఖరా! అశ్వమేధ యాగంబుఁ జేయవలసిన పద్ధతిం జెప్పెద వినుము. మంచి శుభలక్షణంబులు గలిగినదియు నొక దివ్య వను వున్నయు జెవులకొనలు మొదటి భాగాలు నీలములతోఁ గూడిన దగుచు వన్నెగాను, పొట్ట నలుపును, ముట్టె జేనామును, ముఖంబు తెలుపునుగల యొక శ్వేతాశ్వంబును దెచ్చి శుభ ముహూర్తంబున దాని నలంకరించి, పూజించి యొక వత్సరంబు దేశమీఁద భవత్పరివారము గాచియుండ విశదంబులగు గార్హ్య వర్ణింపఁబడిన వాక్యంబులు వ్రాయించి యా పైఁ దమము ఖంబునఁ గట్టి దానిని స్వేచ్ఛగా భూప్రదక్షిణార్థము విడువవలయును. అశ్వ సంరక్షణార్థముగా శౌర్యవంతులైన వారు పైనొక్కొకరై దాని మార్గము ననుసరించి పోవుచుండ వలయును. ఎవ్వఁడైనను దాని ముఖ పట్టికను చదివి యుద్ధగింపఁ దలపెత్తి పట్టుకొని బంధించెనేని తద్రక్షకులు తని జయించి తురంగంబును విడుచుచుండ వలయును. ఈప్రకార మది యొక సంవత్సరము సంచరించినంతట దానిని గొనివచ్చి విశాలముఖక్షుంబై దీక్షవహించి, తత్ప్రాశ్వమే నిర్మించి సిద్ధము గావింపఁబడిన యజ్ఞవాటికయందు యాజకులును ఋత్విక్కులుం దమ తమ కార్యములు నెరవేర్చుచుండ విధ్యుక్తక్రమంబున నయ్యశ్వరాజంబును యజ్ఞ పశువుఁ జేసి యాగంబున హోమకుండంబున వపా హోమము గావించి దేవతల తృప్తిం జెందింపవలయును. పిమ్మట నొక్కొక్క విప్రునకును నొక్కొక్క మణుగు బంగారమును, లక్షవరహాలను, నూఱేసి గోవులను, ఏబది గుఱ్ఱంబులను, పది యేనుంగులను, ఈప్రకారముగా భూరి దక్షిణ లొసంగి ఋత్విగ్జనంబులఁ దనిపి జనులకన్నదానంబులఁ జేసి తక్కిన జనులకు దానధర్మములుగ నర్థులనుం గాంచి యవభృథ స్నానముఁ జేసిన మొదలు సకల దోషంబులుం బోవుటయే కాక పితృఋణమును చేసినవానికిది శాశ్వత పుణ్యలోక సౌఖ్యంబు గలుగును. ఇది పద్ధతి. ఈపరిపాటిని చేయుఁడు. శుభాంగమునను విడిచి యాగ సామగ్రి దయ్యాటకు సకల వస్తుసంభారంబులను సేకరించి, యాగశాల నిర్మించి సిద్ధముగ యుంచి వారువంబు రాగానే యాగంబుఁ జేయుటకు ప్రారంభించుము" అని చెప్పి తురంగమును విడుచుటకు ముహూర్తమును నిర్ధారణ గావించిన రఘువీరుం డమ్మునీంద్రునిఁ గాంచి "వాచంయమివరేణ్యా! నాకే

మహాత్మా! మీ రాగ చెప్పిన యశ్వమేధయాగమును జేయుట నా కెంతయుం బ్రియంబైన విషయమే కాని యొక సందేహంబు నా మనంబును బాధించుచున్నది. దానికేమి చేయవలయునో మీరే యూహించి చెప్పఁగవలయును. ఏమనఁగా, యాగకర్త భార్యాయుక్తుండై దీక్ష వహింపవలయునని సెల వొసంగితిరి. దీనికి నే నేమి చేయుదును? సీత నరణ్యమునకు బనిచినాఁడఁగదా! పిలిపింపఁ దలంచినను, నయ్యింతి యెచట నుండెనో బ్రదికియుండునని తలంప వలనుపడదు. అప్పుడే క్రూరసత్వంబులచే వాతఁబడి యుండును. ఇట్లుండఁగా భార్యతోఁ గూడి దీక్షవహించు టెట్లు సాగును? దీని కేమి యుపాయము చేయవలయునో తెలియకున్నది. వచింపుఁ" డని ప్రార్థించెను. సీత వాల్మీకిమహర్షి యాశ్రమంబున సుఖముగా నుండుట నెఱింగియున్న వాఁడగుటచే వసిష్ఠుం డామాటలు రామునితోఁ జెప్పిన భవిష్యత్కాలమున జరుగఁగల భగవన్నిర్ణయము నాశించి యా రహస్యము బయలుచేయరాదని యెంచి రామునితో "దశరథ నందనా! ఇది నీవు నన్నుఁ గూర్చి యడుగవలసిన విషయమే! దీనికిని యొక యుపాయము శాస్త్రసమ్మతమైనది కలదు. ఎట్టివిన పరిశుద్ధమైన సువర్ణముతో సీతాస్వరూపమును గల్పించి యా విగ్రహము నీవు జానకి గానిగా సంకల్పించుకొని చెంత బెట్టుకొని దీక్ష వహింపవచ్చును. ఇటుల చేయుట ధర్మవిరుద్ధము కానేరదు. కావున తగినంత బంగారముతో జానకీ రూప విగ్రహమును జేయింపుము. తురంగంబు మరలివచ్చుటకు లోపల నివి యన్నియు సిద్ధము చేయఁబడి యుండవలయును. ఇంక నేను పోయెదను. నీవు నా చెప్పిన లక్షణములుగల తురంగమును ముహూర్తకాలంబున విడిచి సర్వకార్యములందు జాగ్రతగావించి హయంబువచ్చిన తోడనే వర్తమానంబుం దెలియజేసితివేని యాక్షణంబున నేనిచ్చోటికి వచ్చి జరుగవలసిన విధివిహిత క్రియలు క్రమప్రకారము జరిపించెద" నని వాక్రుచ్చి తనకు మ్రొక్కిన రామాదుల నాశీర్వదించి శిష్యబృందసహితుఁడై నిజాశ్రమంబునకుం బోయెను.

వసిష్ఠమహర్షి యరిగిన వెనుక రామభద్రుండు తమ్ములవంక జూచి "యనుజులారా! మన క్షేమార్థముగా గురుండు చెప్పిపోయిన వృత్తాంతమును వింటిరికదా! ఆ మహాత్ముని యనుజ్ఞ చొప్పున మన మశ్వమేధయాగము జేయవలయును. ఇది సామాన్యులు చేయఁగలది కాదు.

మహాకార్యము. దీనికి తగినంత బలసామాను ధనమునుం గావలయును.
ద్రవ్య విషయంబునఁ గొఱంత లేదుగాని మనకు తగినంతటి బలము లేదని
నా యభిప్రాయము. కావున మనకు తగినంతటి యుపబలమును చేకూ
ర్చుకొని కార్యమున కుపక్రమించుట మంచిది. వేగిరపడి యారంభించి
వెనుక చిక్కులొందుట యుక్తము కాదు. ఇటువంటి సందర్భములలో
మన కాంజనేయుని సహాయ మావశ్యకము. అతఁడు లేకున్నచో నిర్వ
హింపఁ జేయుట కష్టము. కావున తొలుత నతని రావించుట మంచి"దని
పలికి తన మనంబున వాయుపుత్రునిఁ దలంచెను.

ఆంజనేయుండు రాముని యొద్దకు వచ్చుట

అది యెఱింగి హనుమంతుఁడంబరమార్గంబు వాయువేగముతోడ
నయోధ్యాపురంబున కరుదెంచి శ్రీరామచంద్రుని పాదారవిందములు
తన శిరంబు సోఁకువిధంబున సాష్టాంగముగా ప్రణామంబు గావించి పి
మ్మట లక్ష్మణ భరత శత్రుఘ్నులకు నమస్కరించి ముకుళితకరయుగళుండై
రామచంద్రుంగని భయభక్తి వినయ విధేయత లతిశయింపగా "ఓ
స్వామీ! మీ సేవకుఁడనైన నన్ను బిలుచుటకు నిమిత్తమెయ్యదియో యెఱా
నది యెఱుంగఁడ. ఏ కార్యమును చేయుమని నియమించినను చేయుటకు
సిద్ధముగా యున్నాఁడ" నని యడిగిన జానకీ జాని మహాప్రియంబున నతని
నాశీర్వదించి యాదరం బొప్పగా నిట్లనియె "సమీరకుమారా!
గొప్ప పని కలుగుటవలననే నిన్ను దలంచినాఁడ. ఉద్దేశించినట్టి యీ
గొప్ప కార్యమును నీవు చెంతనుండి వలయు పనులను చక్కబెట్టి జరి
గించి నన్ను సంతుష్టి నొందింపవలయునని కోరుచున్నాను. ఇపుడు తొలు
దొలుత నీవు చేయవలసిన దేమనగా, శీఘ్రముగా కిష్కింధా పురం
బునకుఁబోయి. ఈ వృత్తాంతంబు సుగ్రీవునకు నంగదునకు నెఱింగించిన
సైన్యంబుగా రమ్మని చెప్పితినని పిలిచి, యటనుండి లంకాపట్టణమునకుఁ
బొమ్ము విభీషణునకు నాయాహ్వానంబుం జెప్పి తన బలంబులతోడ త్వరి
తముగా వచ్చునట్లు దిట్టపరచి వారిప్రయాణమువరకునుం గాచియుండక
నీవిటకు శీఘ్రముగా రావలసినది. నీవు వచ్చినంతట నిచ్చోటజరుపవలసిన
పను లెన్నియో యున్నవి" యని యానతిచ్చిన వాయునందనుండు మహా
ప్రసాదమని రామచంద్రుని యాజ్ఞను తలఁదాల్చి సైనంబగుటయు రాఘ
వేశ్వరుం "డాంజనేయా! నీవు నేఁటిరాత్రికిచట నేయుండి రేపటియుదయ

కాలమున ప్రయాణమై పొమ్మనిచెప్పి కొలువు చాలించి సభ్యులను వారి వారి గృహంబుల కనిచి తమ్ములతోడను మారుత్సుతునితోడను తన పగ తునకుం బోయెను.

సీత వృత్తాంతంబువిని హనుమంతుఁడు దుఃఖించుట.

నాఁటిరాత్రి భోజనానంతరము భరతశత్రుఘ్నులతోడను, లక్ష్మణునితోడను సంభాషించుచుండి జానకీదేవి వృత్తాంతమును వారు చెప్ప గావిని, యత్యంత విషాదంబుఁజెంది "అయ్యో! పరమపవిత్ర గుణ సందోహ నిలయమైన యాపతివ్రతా రత్నమునకు నింతటి దుర్గతి గలిగినది? ధర్మస్వరూపుఁడును నీతిశాస్త్రకుశలుండును, నైన రామభద్రుండు సర్వజన పూజనార్హమైన సీతాదేవి నిటువంటి దుర్గతికిఁ బాల్పడఁ జేయుట న్యాయమగునా? హరిహర బ్రహ్మేంద్రాదులకైనను నామె యందొక దోషమును గణించుటకు సాధ్యమగునా? లోకమాతయైన యా దేవి కిటు లసంభవించుట మిక్కిలి యన్యాయము. అయ్యో! పాపము! ఆమె జీవిత మంతయును కష్ట దుఃఖములతోడనే గడచెను జన్మించిన లగ్నఫల మటువంటిది కాఁబోలు. సీత లేకపోవుటచేతనే కాఁబోలు యీపురంబు శోభాహీనమై యున్నది. పవిత్రశీలయైన యామె యంతఃపురంబునను న్నకాలమున నేను వెదుకఁబోయి చూచినపుడు రామచంద్రునిఁగూర్చి నాతోడ నామె చెప్పినమాట లిప్పటికిని నాకు మరువరాకున్నవి. అటువంటి పూజ్యురాలిదు దడవులబడి యల్లాడి మృగములకాహారమగులట్టులనా? దైవమునంకల్పించె"నని దుఃఖించెను. ఆరాత్రియంతయునాంజనేయుండు సీతా మహాదేవి గుణములును, తుద కామెకు కలిగిన యుపద్రవ స్థితి యును తనలోఁదలంచి విచారసాగర మగ్నుండై నిదురరాక యెట్టులనో కాలముఁ గడపెను. మఱునాఁడు సూర్యోదయము కాగానే లేచి కార్యకరణీయంబులు దీర్చుకొని రామచంద్రుని సన్నిధికరిగి నమస్కరించి యనుజ్ఞఁగొని, రవిసుత రాక్షసేశ్వరాదులను బిలిచివచ్చుటకు ప్రయాణం బయ్యెను.

హనుమంతుఁడు యాగమునకు సుగ్రీవాదులఁ బిలువఁబోవుట

అతం డయోధ్య విడిచినంతట మింటికెగసి మిక్కిలి వేగముతో కిష్కింధా పురంబునకేగి యచటి క్రమంబున సుగ్రీవుని సభా స్థానంబు ప్రవేశించి పేరోలగంబున నుండిన యా ప్లవంగేశ్వరునకు నమస్కరించి

నిలిచిన యాతం డాంజనేయుని మర్యాదఁ గావించి యర్హాసనాసీనుం గా
వించి "పవనానందనా! అయోధ్యాపురం బెల్లరును క్షేమముగా యున్నా
రా? విశేషంబు లెవ్వియును లేవుగదా!" యని యడిగిన. సుగ్రీవునిజూచి
"వనచరవల్లభా! అందఱును క్షేమముగ నున్నవారు. గని జనకనందనను
రామభద్రుండు [illegible] కారణంబున నరణ్యంబునకుఁ బనిచెనఁట. పతి
వ్రతయైన యామె యేమైనదియుం దెలియలేదఁట. ఇపుడు రాఘవేశ్వ
రుం డశ్వమేధయాగముఁ జేయఁదలంచి తత్ప్రయత్నంబున నున్నాఁడు.
సేనానాయకులుగా నిన్ను రావలసినదిగా కోరి పిలుచుటకై పంపగా వచ్చితి.
రామాజ్ఞ ప్రకారముగ త్వరితము ప్రయాణము గమ్ము. నేను లంకా
పురికి మొదలైన చోటుల కరిగి విభీషణాదులం బిలిచి వచ్చెద" నని
చెప్పి యటులనే యువరాజైన యంగదుం బిలిచి చెప్పి "ఇంక నేనిచట
తడయుట కాదు నా కాజ్ఞ యొసంగుము మరిగెద" ననిన హనుమంతుని
మాటలువిని, సుగ్రీవాంగదులు సీతాదేవికి సంభవించిన కష్టమునకు
వంతఁబొంది "ఆంజనేయా! శ్రీరామభద్రుని శాసనప్రకారముగా మేము
ప్రయాణమై యయోధ్యకుఁ బోయెదము. నీవు లంక కరిగిర" మ్మనియాజ్ఞ
నొసంగిరి. అంతట నమ్మహాబలుండు గగనపథంబున కిష్కింధనుండి
పూర్వము సీతాన్వేషణ సమయంబునఁ దానప్పుడు చూచియున్న గుఱు
తులంగనుచు దక్షిణ సముద్రంబు చెంతనుండెడు మహేంద్రపర్వతముపై
దిగ్గి నురికిన యాకొండ యంతయు యట్టిదై కొంతభాగ [illegible]
[illegible] క్రుంగిపోయెను. [illegible]
[illegible], పక్షులును, వన్యమృగ సమూహంబులును భయముకొనుచు నానా
ముఖంబులఁ బరువఁ దొడంగెను. అప్పుడా వీరుం డచట మహాకార
మును దాల్చి పాదంబులూనించి చేతులు ముందునకుఁ జాచి దిగ్గన నంబర
మున కెగ్గసించి యుచ్చైటను నిలువక శరవేగంబున లంకాపురముపైకి
నూటిగాఁ బోవుచుండ దేవతలు మింటనిలిచి యతనిఁ బరిగడ వేగంబు
గాంచి "ఔరా! ఈ మహాసత్త్వవంతుఁడు మున్ను సీతాదేవిని వెదుకఁబో
వునప్పుడు నేవిధముగా సముద్రంబును దాఁటివచ్చెను. ఇతనిశక్తి సదయు
ట్టే? అప్పుడు పెక్కువిధంబుల విఘ్నము గలిగించితిమి గాని యావి యన్ని
యుం ద్రుంచుకొని యరిగి తన కార్యమును నెరవేర్చుకొని వచ్చెను.

ఇతఁడు మహా ప్రజ్ఞావంతుఁడు. ఏలకో కాని యిప్పుడు మరల నప్పటి చందమునసే లంకపైకి పోవుచున్నాఁ"డని యొకరితో నొకరు బలుకుకొనుచు నతని సామర్థ్యంబును పొగడుచుండిరి. ఆంజనేయుండు వారలం జూచుచు పోయి పోయి సముద్రమునకు దక్షిణపు టొడ్డుననుండు ప్రవాళగిరిపై డిగ్గిన నది యతని భారంబుచే యోజనమాత్రంబు క్రుంగి పోయెను.

హనుమంతుం డచ్చట తన రూపము నుపసంహరించి మిత దేహుండై కుప్పించి యెగసి లంకలోఁ దూకిన, నుర్విపైఁ బిడుగువలె నాకస్మికముగా మింటనుండి భూమిపై డిగ్గిన యతనిం గాంచి లంకయందలి రాక్షసులు భయమొంది దిగ్భ్రాంతులై పరువిడఁ జొచ్చిరి. వాయుపుత్రుండు వారలంగని నవ్వుచు విభీషణుని కొలువుకూటమును దరియవచ్చుటయు నెఱింగియున్న ద్వారపాలకులు శీఘ్రముగాఁ బోయి యతని యాగమన వృత్తాంతమును తమ ప్రభువున కెఱింగించిరి. విభీషణుండు తటాలున లేచి యెదురుగాఁ జనుదెంచి హనుమంతుని నాలింగనముఁ గావించి సంతసము పెట్టింపఁ దోడ్కొనిపోయి, యుచితాసనంబుపై నుపవిష్టునిఁ జేసి, శ్రీరామచంద్రాదులయొక్కయు, సుగ్రీవాంగద ప్రముఖులయొక్కయు, క్షేమ వర్తమానమును విచారించెను. హనుమంతుఁ డతఁ డడిగినదాని కెల్లను నుత్తరంబొసంగ మఱియుం గల విశేషములు నుడివి, 'రామచంద్రుం డశ్వమేధయాగముఁ జేయఁ దలంచి యుండుటయు, తదర్థమై పిలిచి రమ్మని తన కాజ్ఞయొసంగుటయుం జెప్పి "రాక్షసేశ్వరా! సైన్యయుక్తుండవై ప్రయాణమైరమ్ము. నేను చక్రపురంబునకుఁ బోయి, సహస్రకంఠుని నందనుండైన మహావాయునకు రామాజ్ఞ నెఱింగించి, రత్నపురమున కరిగి శతకంఠుని కుమారుండైన బలవంతునకును నిటి వృత్తాంతంబును తెలియఁజేసి మీరచటికి వచ్చునంతకు నేనును జేరెద"నని పలికిన విభీషణుండు సంతోషించి, యాంజనేయుని నిలువఁ జాలక నాఁటిదినమంతయు దనయొద్ద నిలువ ప్రార్థించిన, నతని వేడికోలున నంగీకరించి కేసరీపుత్రుం డాదినమచ్చటనే విడిసెను. నాఁటిరాత్రి సకలోపచారములచే తను నతని సంతుష్టినిఁ గావించి విభీషణుండు సుహృద్భావముతో నానా విషయంబులను గూర్చియు సంభాషించుచు, గడియ యొక్క నిమిషమువలె యారాత్రి గడపెను. మఱునటి సూర్యోదయ సమయంబున

హనుమంతుఁడు చక్రపుర, రత్నపురంబుల కరుగుట,

విభీషణుని యనుమతిఁబొంది వీడ్కొని సహస్రకంఠుని నందనుని కొఱకు చక్రపురంబునకుఁబోయి తన రాక నెఱింగించుటయు, మహామాయుం డెదురుగావచ్చి మ్రొక్కి తోడ్కొనిపోయి బంగారుగద్దియపై నాసీనుంగావించి మిక్కిలి వినయంబున నాగమన కారణం బడుగుటయు, తానువచ్చిన నిమిత్తంబును చెప్పి హనుమంతుం డతనితో, "మహామాయా! నేను శీఘ్రముగా జరుగవలసియున్నది కావున పోయెదను.

రామచంద్రుని యాజ్ఞప్రకారముగా నీవు త్వరితముగా సేనాసమేతుండవై ప్రయాణమైరమ్ము. నేను జల వసంతున కీవర్తమానము నెఱింగించుటకు రత్నపురమున కేగి యతనికి రామాజ్ఞను దెలిపి యయోధ్యకుఁ జేరెద"నని చెప్పిన యతండు మహా భాగ్యమని సేనాపతుల రావించి యయోధ్యకుఁ బోవుటకు దళంబుల నాయిత్తము చేయవలసినదని నియమించి యనిలనందనునిం గని "స్వామీ! ఈరాత్రి మీరిచ్చటనుండి నా యాతిథ్యంబుఁ గొని రేపటిదినము రత్నపురమునకు పోవలసినదిగా మిమ్ము ప్రార్థించెద"నని మిక్కిలి నమ్రుఁడై వేడెను. హనుమంతుఁడంగీకరించి నాఁడంతయు చక్రపురమున మహామాయుఁ డొనరించిన యుపచార సత్కారంబులఁ బొందుచు సంతోషముతో గడపి. యరుణోదయమున నచ్చటనుండి వెడలి, వేగముగా రత్నపురమునకుఁ జని రాజద్వారంబునకువచ్చి తన యాగమనంబును, శతకంఠ పుత్రుఁడైన జలవసంతునకు ద్వారపాలుర మూలమున తెలియఁజేసెను. ఆమాట వినగానే యతఁడు బిరబిర నరుదెంచి సమీర కుమారునింగాంచి పాదంబులకు సాష్టాంగ ప్రణామంబుఁజేసి నగరునకు వెంటఁ గొనిపోయి యుచితాసనం బొసంగి మర్యాదగావించి "మహానుభావా! మీరు నిర్నిమిత్తముగాయింతదూరం రాఁదలఁచరు. ఏదో గొప్ప నిమిత్తము కలిగియుండవలయును. మీరాకవలన నామనంబున కెంతయు సంతోషము చేకూరినది. వచ్చిన కారణ మానతీయవలయును. నావలన జరుగవలసిన దేదియైనంగల దేని యాకార్యమును చేయుటకు సంసిద్ధుఁడనై యున్నవాఁడ"నని పలుకుటయు మారుతి సంతసించి యతని మాటలవలన సంతుష్టుండై, రామచంద్రుఁడు యాగముఁ జేయఁదలంచుటయు పిలుపంబంపుటచే తాను వచ్చుటయుఁ జెప్పి "జననాయకా! మిమ్ము త్వరితముగా రావలసినదిగా రఘువల్లభుండు

చెప్పి రమ్మనెను. నీబలంబులతోడ తడవుచేయక ప్రయాణంబు గమ్మని చెప్పెను. జలవనంతుఁడు మహా ప్రసాదమని సంతోషమునొంది ప్రయాణ సన్నాహముఁ జేయుటకుఁ దగినవారిని నియమించి హనుమంతుని నాఁటంతయుఁ దన పురంబున నుండవలసినదిగా వేడుకొనెను. అట్లే నిలిచి వాతాత్మజుం డతనివలన సత్కృతులనుబొంది పరమానందంబుతో నాటి దినమంతయు నచ్చోట గడపుచుండెను.

సుగ్రీవుండు బలములతోడ నయోధ్యకువచ్చుట,

దశరథాత్మజుని యాజ్ఞను హనుమంతుండు చెప్పిపోయిన తోడనే కిష్కింధలో సుగ్రీవాంగదులు నీలునిఁబిలిచి యయోధ్యకరుగుటకు దళంబుల నాయిత్తపఱచుట కాజ్ఞాపించుటయు నతఁడు రయంబునసర్వ సన్నాహములుం గావించి వచ్చి యా వృత్తాంతముం దెలిపెను. అంతట రవి నందనుండు రాజ్యపాల నాధిపత్యమును మంత్రులయందు నిలిపి, యంగద రుమా, తారాదులతో, సకలాభరణ భూషితులై తమ గౌరవంబులకు దగిన యానంబు లారోహించి మహా డాడంబరమున, వెల్లువల సంఖ్యలు గల వనచర బలములు ముందునడువగా వాద్యఘోషంబులును, ప్లవగుల కిలకిల ధ్వనులును మిన్నుముట్టుచుండగా కిష్కింధనుండి బయలు వెడలి వచ్చుచుండ, దళంబులు నడచుటచే రేగిన పెంధూళి యాకసముఁ గప్పి యభ్రతలము మేఘావృతమైన పథంబున సూర్యబింబమును మాటుపడఁ జేయుటచే రాత్రియుంబోలె చీకటులు గలుగుచుండెను. ఇటుల బహుళానిక సహితుండై నవానరాధిపతి వచ్చుచుండ. యటనిభీషణుంనును, నీలాక్షుండనెడి రాక్షస సేనా నాయకునిం బిలిచి మహా బల పరాక్రమ కలితులైన దైత్యబలంబుల సిద్ధముఁజేయుమని చెప్పి యనేకములైన రత్న ప్రముఖములైన కానుకలుగూర్చి తెప్పించిరాజోచి తాడంబర ముల్లసిల్ల నస్త్రహారాల్యాసర్ఘ విభూషణాదులు ధరించి పుష్పక విమానంబుపై సేనా సహితుండై యారోహించి ప్రయాణంబై రాదొడంగెను,

విభీషణుండు సుగ్రీవునిఁ గలిసికొనుట,

అంతకుమున్ను సుగ్రీవుండు దండకారణ్యమును జేరి యచ్చట విడిసియుండ, విభీషణుం డంతరిక్షంబునఁ బోవుచు తత్సైన్యంబులంగాంచి, సుగ్రీవుండు వచ్చుటగా యెఱింగి భూమికిడిగ్గి విమానం బవరోహించి,

పాదచారియై, రవినందనుని యొద్ద కరిగిన, నతఁడు విభీషణునిఁ గని తన మానంద భరితుం డయ్యె. అప్పుడు వారిరువురు లాలింగనంబు గావించి కుశల ప్రశ్నము జరిగినంతట నొకచోటఁ గూర్చుండి కొంతతడవు సం భాషించుచుండి తామచట నిడయుట మంచిది కాదనియు, రామచంద్రుం డాలస్యమైనచో కోపించునని యనుం గలిసి పలుకుకొని మరల నెవ రెవ రెటుల వచ్చిరో యటులనే వేఱువేఱుగా బలంబులం గూడి పోవఁ దొడం గిరి. హనుమంతుండు రత్నపురమున బలవంతునిఁ బ్రయాణమునకు సం

మహాకాయ, బలవసంతు లయోధ్యవచ్చుట,

సిద్ధునిఁ జేసి యటనుండి పాతాళమునకరిగి పాతాళ రాజ్యవల్లభుండైన జీవ సుందరుని యొద్ద కరిగి యతనిచే సకల మర్యాదలనుం బొంది రామ చంద్రుని యాగోద్యోగంబు వివరించిన యతండు, తదాజ్ఞను తలదాల్చి యాక్షణంబునే ప్రయాణ సన్నాహం బొనరింపఁజేసి యయోధ్యకు దన పయనంబయ్యెను, మహాకాయుఁడును, బలవసంతుఁడును. అనంత బల సమేతులై భూమి ప్రక్కలగు చుండగా త్వరితముగ రాఁ దొడంగిరి.

అప్పు డంజనీతనయుండు గంధగిరికి వచ్చి ససైన్యముగా బయలు జేరి గన్నుని తన కొమారుగా దైవ మాత్రేక్షాంగ్రంధి గోడ కట్టుకొనుచేసి మరి గెను. అయోధ్యాపురంబునకుఁ బోయి భరత శత్రుఘ్న లక్ష్మణ సహి తుండై యున్న రాఘవేశ్వరునకు నమస్కరించి "స్వామీ! మీ రాజ్ఞా పించిన ప్రకారము నేను యందఱిం బిలిచి వచ్చినాఁడ ఎల్లరును తమ తమ బలంబులతోడను. భార్యలతోడను ప్రయాణమై వచ్చుచున్నారు. వారివారికిం దగినట్లు విడిదిపట్టులు నేర్పాటుఁ జేయవలసి యున్నది" యని విన్నవించెను. రామభద్రుం డందులకు సంతసించి మెచ్చి శ్లాఘించి ప్ర ధానామాత్యుండైన సుమంత్రునిం జూచి "మంత్రిశేఖరా! సుగ్రీవాంగద విభీషణ ప్రభృతులు వచ్చుచున్నారఁట. వారికందఱకును వేఱువేఱుగా తగినట్లు విడుదులు నేర్పరచి సైన్యములు విడియుటకుఁ దగిన ప్రదేశము లను కోటకు వెలుపల నిర్ణయించి, యఖిల దేశాధిపతులైన నృపాలుర కును, శుభలేఖలు వ్రాయించి యీదీ యాహ్వానము పంపింపుము. ఈ కార్యంబులన్నియుం దడవుచేయక నొనరింపవలసిన" దని కట్టడఁ జేసెను. ఆమంత్రి శేఖరుండును తదానతి ప్రకారమున యాగకార్యములందు నిమగ్నుండై యుండెను. మఱునాఁడు సాయంకాలమున కొంత వనచర

బల సమేతుండైన సుగ్రీవుండును, విభీషణుండును నయోధ్యా పురంబు నొద్దకుం జేరి తమ తమ సైన్యములను కోటకు వెలుపలిభాగమున విడియంజేసి, మిత్ర పరివారముతో తాము వెంటందెచ్చిన వివిధములైన కానుకలంగొని రామచంద్రుని దర్శనమునకై పురంబుం బ్రవేశించి రాజసౌధంగిరి. తత్పూర్వమే వారిని సత్కారగావించి లోదెచ్చుటకై రామచంద్రుండు భరతుని నియమించి యున్నందున నతండు మహాడంబరముతో వారి కెదురుగాబోయిన సుగ్రీవ విభీషణులు భరతునకు నమస్కరించిరి. అతండు వారలం గౌగలించి మిక్కిలి గౌరవముతో రాజసదనమునకుం దోడ్కొనిపోయెను. సుగ్రీవ విభీషణులు రామచంద్రుని సందర్శించి పరమానంద భరితస్వాంతులై సింహాసనంబునకు ముందు నేల సాగిలంబడి మ్రొక్కి లక్ష్మణ శత్రుఘ్నులకు నమస్కరించి తాము కొనివచ్చిన కానుకలు సమర్పించి బద్ధాంజలులై నిలచియున్న లక్ష్మణ శత్రుఘ్నులు వారి నాలింగనముం గావించి [illegible] జేర్చిరి. [illegible] రుండు వారి నెంతయుం బ్రియంబున నాదరించి యథోచితాసనాసీనులం గావించినవాడై రామభద్రుని యనుమతి ననుసరించి [illegible] కుశలప్రశ్నముం గావించి వారి [illegible] కొంత సమయము వెళ్లించెను.

[illegible] కొంత తడవునకు, [illegible], కేసరుండు, కుముదుండు, [illegible] మాయుండును, [illegible], లెక్కకు మిక్కుటమైన తమ తమ సైన్యబలములతో నరుదెంచిరి. అపరిమితములైన వానర రాక్షస సైన్యసమూహము అయోధ్యకు నలుగెలంకుల [illegible] దూరము వరకును సముద్రము పొంగివచ్చిన చందమున [illegible] విడిసియుండుటయు, ఘోరాకారములను, పర్వతసమానములును, భయంకరాయుధహస్తులునైన యా [illegible] దైత్యులను, [illegible] భూమి [illegible] చందమున [illegible] గాంచి [illegible] సమూహంబులను నయోధ్యాపుర [illegible] వానులు [illegible] చూచుచున్నట [illegible]. [illegible] ఇంకె

వానర రాక్షస బలంబులంగని పురవాసులు భీతినొందుట,

నట్లు? ఈ రాక్షసులును, వానరులును, మనల బ్రతుక[illegible] తోంచకున్నది. భయంకరమైన వీరి రూపములును, వక్త్రములును, వీరి

యాయుధములును, నట్టహాసములును, సార్భాటములును, జూడగా నిమిషమాత్రమున నయోధ్యా నగరంబు నొక్కండొక్కండే మ్రింగివేయం జాలునట్లు కనుపట్టుచున్నది. కౌసల్యానందనుండు తన భార్యను రావణుండు గొనిపోవునని కోతు గుంపులం గూర్చుకొనిపోయి లంక ముట్టడించి రావణాదుల సంహారించి సీతను గొనివచ్చెను. ఆనాడు తమ మనంబుల బెట్టుకొని యుండెనుంగాకి యొక్కుమ్మడి నయోధ్యాపురంబుపై రాక్షసులెత్తి వచ్చునట్లున్నది. వనచరులును, వారికే సహాయులైరని తోంచుచున్నది వారు లేని యింతటి యధిక బలంబు లున్నట్టుండివచ్చి పట్టణముచుట్టు ముట్టడించవలసిన కారణమేదిగలదు?" అని పలుకువారును. "వీరు వచ్చుటకు నిమిత్తమేదైన నయ్యెనుగాక, మనము ప్రాణములు దక్కించుకొన. గలుగునటు సాధ్యముకల్ల. వీరికారినుండి రక్షించుకొనుటకు మార్గము గలుగునా? ఆబాలగోపాలమును మనము వీరల కాహారమగుట సిద్ధము. వెకవ్యుగల దేని యోచింపుం"డని సంతాపమును బొందువారును, "అయోధ్యకు చేటుకాలము వచ్చినది. అన్నియుం దగినట్లే సూచనలు కనుపట్టుచున్నవి. సీతాదేవి యెనాండు పురమును విడిచిపోయినదో, నాండే పురలక్ష్మి యామె వెంటనే పోయినది. అది మొదలు విపరీతములే కలుగుచున్నవి. తత్పూర్వమీనగరమున నగ్ని భయముగాని, చోరబాధగాని, యకాల మరణములుగాని, యధర్మప్రవర్తనముగాని కలిగియుండెనె యెఱుంగము. జనకనందన యడవి కరిగినప్పటినుండియు నివియన్నియు, నపారముగా సంభవించినవి. మనమేమి చేయంగలము! ఎప్పటికేది కలుగునో యాఫలము ననుభవింపక తప్పదు. మీరీ విధముగా వెఱచినచో ప్రయోజనమేమిగలదు? భగవంతునిపై భారము వైచి యూరకుండుండు. ఎటుల జరుగవలసి యున్నదో యటుల జరుగంగల"దనువారును "ఇదేమి! మీరింత యవివేకులై యీవిధముగా లేనిపోని కళంకములు పెట్టుకొని తల్లడిల్లుచుండుటం జూడగా నెంతయు నాశ్చర్యము కలుగుచున్నది. మీరీ వాస్తవ వృత్తాంతము నెఱుంగక విచారపొందుచున్నారు. ఈ జనులవలనగాని మఱియెవరివలనంగాని మన కిసుమంతయుం గీడు గలుగదు. వీరు వచ్చుటకు కారణమేమనగా, రాఘవేశ్వరుండు అశ్వమేధ యాగముంజేయ తలపెట్టియున్నాడు. దానికొరకై పూర్వస్నేహితులును తనకు సహాయులుగా యుండినవారు

న రాక్షసులను శత్రులనుం బిలిపింపగా నాయకులు బలసహితులై వచ్చి యున్నారు. మఱియు నెందఱో రాఁబోవుచున్నారు. మేమీ వృత్తాంత మంతయుం దెలిసికొంటిమి. భయమొందకుఁ"డని శాంత వచనంబుల ధైర్యము గలిగించువారునునై పలుకుకొనుచుండిరి. తురగయాగార్థంబు వచ్చిరనుట స్పష్టముగా తెలిసికొని భీతిమాని వారివింత చర్యలం గను గొని యాశ్చర్యమునుబొంది తద్విషయంబులను గూర్చియే ప్రసంగించు కొనుచుండిరి. పూర్వోక్త ప్రకారముగా మహావీరయోధులువచ్చి రామ మూర్తికి నమస్కరించి కానుకలొసంగి తామును రామాజ్ఞానుసారము గా నుచితాసనంబు నలంకరించిరి. అట్టియెడ, దశరథ నందనాగ్రేసరుండు మందహాస ముఖారవిందుండై సుగ్రీవాదులంగని యిట్లనియె.

"ఓయికపివరా! ఓయి విభీషణా! మీరు మున్ను నాకొఱకై పలు తెఱంగుల కష్టములకు లోనై యనంతమైన సహాయమొనర్చి యయోధ్యకు భార్యాసహితునిగాఁ జేర్చి పట్టాభిషిక్తునిఁ గావించి లోకస్తుతికి పాత్రులైరి. ఇపుడును మున్నువోలె నేను గావింపఁదలంచిన హయమేధమునకు ప్రీతితో సహాయులై యుండి నెరవేర్పవలసిన బాధ్యతను మీయం దారోపించుచున్నాను. భూసంచారార్థము విడువఁబడెడి యశ్వమువెంట తద్రక్షకులరై పోయి దాని నడ్డగించెడి వారల జయించి నిర్విఘ్నముగా తురంగము నిట చేర్పవలసినభారము మీయందున్నది. ఇది నాకు మీరు చేయువలన గొప్పసహాయం" బని చెప్పెను. వారు రామచంద్రుని పలుకులు విని "స్వామీ! మీరు దీనికై యింతదూరము చెప్పవలయునా? మేము మీకు దాసులము. ఏ కార్యమును చేయుమని వని మేమా పనులకు సిద్ధముగా నుండెడి వారము. మీ రాజ్ఞాపించి నట్లు వర్తించుటే మాకు విధి. దీనికై వేఱె నెక్కువయైనపని యెద్దియును లేదు. మహాప్రభో! మీ రాజ్ఞాపించిన చాలు" నని వినయంబున విన్నవించిరి. దేవసుంద మహామాయ బలవసంతులును నటుల నేగలికిరి. వారి పలుకులువిని తనయందు వారికిఁ గలిగియున్న యతిశయమైన భక్తికిని, గౌరవమునకును నెంతయు సంతోషించి దాశరథి కృపాదృష్టులచే వారల మన్నించి "లక్ష్మణా! వీరలను విడుదులలో విడియింపు" మని చెప్పి వారి భార్యల నంతఃపురంబునకు పంపునట్లు నియమించెను. ఆ వచ్చిన యువతుల కందఱకును నంతిపురమున కౌసల్యా కైక సుమిత్రలు తగిన మర్యా

తలు గావించిరి. రాముని యాజ్ఞ ప్రకారము సుమంత్రుడు సైన్యము లకు వలయు భోజనాది సౌకర్యములు ఎన్నిటను కొదువలేకుండునట్లు చేయు చుండుటకుం దగు ఏర్పాటులు గావించుచుండె. ఇట్లు [illegible] విడుదులు చూపినంతట వారివారు [illegible] పరివారములతో యాస్థల ములయందు విడిసిరి. అంతట సూర్యాస్తమయమగు [illegible], రఘుకుల శేఖరుండు కొలువు చాలించి, బంధుమిత్ర పరివారంబుల [illegible], తమ్ముల తోడను [illegible], [illegible], సుస్నాన భోజనాది కృత్యములు దీర్చుకొని [illegible] నాటిరాత్రి [illegible] కార్య క్రమంబులను [illegible] నాలోచించుచుండి విశ్రాంతి [illegible].

మరునాడు ప్రాతఃకాలమున మామూలు ప్రకారముగా సముచితభంగి మేల్కాంచి నిత్యనైమిత్తిక కృత్యంబులు నిర్వర్తించి స్నానంబు గావించి దివ్యాంబరాభరణంబులు ధరించి వేళకు భోజనము జేసి రాజా డంబరము ఉల్లసిల్లగా భద్రగజంబు నారోహించి సభాభవనంబున కేతెంచి కొలువుదీరి సింహాసనం బధిష్టించి యశ్వమేధయాగ క్రియా యత్నతత్పరుండై యున్న సమయంబున తటాలున సూర్యకాంతి యణంగి చీకటులు క్రమ్మెను. అకస్మాత్తుగా నటుల జరుగుటకు కారణమెట్టిదో [illegible] విపరీతమని సంశయాకుల మానసులై [illegible] చుండ సముద్రఘోషయుంబోలె మహాధ్వని యొకటి వినవచ్చెను. క్రమ [illegible] సమీపించుచున్నట్లు తోచిన [illegible] [illegible] చిల్చి [illegible] "[illegible]! [illegible] [illegible], [illegible] [illegible] వచ్చుచున్నట్లు వినవచ్చు [illegible] [illegible] నున్నది. అట్టిగుట్టు [illegible] తెలిసి [illegible]" యని యాజ్ఞాపించెను. హనుమంతుడు వెలుపటకుపోయి యున్నతమైన గోపురం [illegible] కని మరలివచ్చి రామచంద్రునిం జూచి "స్వామీ! ఆశ్చర్యమేదియు లేదు. సుగ్రీవాదులం బిలుచుటకుపోయి మరలి వచ్చు [illegible] నాకు [illegible] [illegible] వచ్చు [illegible] [illegible] వృత్తాంతము [illegible] [illegible] వచ్చుచున్నాడు. సైన్యంబులు నడుచుటచే లేచిన [illegible]

లిచే చీకటులు గ్రమ్మినదికాని మఱియేమియుంగాదు. సైనికుల యూరా టోట్టహాసములే యామహా ధ్వని" యని చెప్పెను. అతని మాటలు విని రామచంద్రుం డత్యంతాశ్చర్యమును జెందెను. తక్కిన వారలును విస్మయావహ చిత్తులైరి. అప్పుడు రఘూత్తముం డాంజనేయుని జూచి "వానరోత్తమా! నీపలుకు లర్థముకానివై యున్నవి పలుకవగా, ఇది నేనెప్పుడును వినియుండని విషయము. నీకు వివాహము కాకయుండుటయు, నస్ఖలిత బ్రహ్మచారివై నీవు నిష్కామ చిత్తంబుతో వర్తించుటయు నేను దృఢముగా నెఱుంగుదును. ఇటువంటి నీకు పుత్రుఁ డెక్కడివాఁడు? ఎవ్వతె? ఎప్పుడు పెండ్లి జరిగినది? పుత్రుఁ డెట్లుగ కలిగెను? అతఁ డెవఁడు? ఎచ్చట నివసించుచుండును? ఈవృత్తాంతమును నేఁటివరకును నాతోడ బలుకక దాఁచియుండనేమిటికి? ఇప్పుడైనను వివరముగాఁ దెలియఁ బలుకు" మని యడిగెను. సభ్యులందఱును, హనుమంతుఁడు బ్రహ్మచారియనియే యెఱింగి యున్నవారు. కావున నతఁ డట్లు చెప్పగానే, జానకీజానివలెనే వారును సంశయాత్ములై రామచంద్రుఁ డడిగిన ప్రశ్నల కతఁడేమి సమాధానము జెప్పఁబోవునో యని వినఁగోరి సావధాన మనస్కులై యుండిరి. ఆసమయమున వాతాత్మజుండు కోసలేశ్వరునకు నమస్కరించి యారాజశేఖరుం డడిగిన ప్రశ్నలకు సమాధానముగా నిట్లని చెప్పం

హనుమంతుఁడు రామునితో మత్స్యనందనుని జన్మప్రకారము చెప్పుట.

దొడంగెను. "స్వామీ! రాఘవేశ్వరా! నేను పుత్రవంతుఁడనై చరిత్రము కడు వింతగా నుండునది. నేను వివాహితుఁడను కాకుండియు [illegible] బడయుటయే యొక విశేషమును విచిత్రమునై యున్నది. తద్వృత్తాంతమును విస్తరించెదను వినుము. మీయాజ్ఞచే నేను మున్ను జానకీదేవిని వెదకుటకుఁ బోయినప్పు డామె లంకలో నుండుటం దెలిసికొని తక్కిన నావెంటవచ్చిన వానరులు సముద్రమును లంఘింపఁ జాలకున్నందున ఆకార్యమునకు నేనే పూని దాఁటి సీతాదేవిని కనుఁగొని మాటలాడి వచ్చితిని. ఈవృత్తాంతము మీ రెఱుంగుదురు. అప్పు డావిధముగా [illegible] సముద్రమును దాఁటి పోవుచున్న సమయమున నామేను చెమర్చి స్వేదబిందువులు జాఱి పడుచుండెను. తత్కాలంబున కడలి నీటినుండి మీఁదికివచ్చి యొక మీనొకటి నోరు తెఱచుకొని మీఁదఁ గనుచుండెను. అట్టులనుండగా నామేని చెమట నీరొకబిందు వా

మీను నోటిలోఁ బడుటయు నది దానిని గ్రసించెను తత్క్షణంబ యది చూలు దాల్చి యపుడే పూర్ణగర్భముగలిగి యొక కుమారునింగని, పుట్టుచుండ గానే పెరిగి తెలివిగలిగినవాడును, వానరమువలె వాలమును మత్స్యము వంటి ముఖమునుం గలవాఁడునునైన యా కుమారునకు తన జన్మ ప్రకారము నెఱింగించి, మత్స్యనందనుండను పేరిడి నామకరణ మొనరించెను. అంతట నాబాలుండు సముద్రజలంబుల ననాయాసముగా నీదుచు విహరించుచుండి యొకనాఁడు విలాసముగా దరికివచ్చి యచ్చటి సైకతములపై నాటలాడుచుండెను. ఆ కాలమున, పాతాళలంకా పురాధిపతియు, దశకంధరునకు ప్రాణమిత్రుఁడును, మహామాయావియు, నసహ్యబల పరాక్రమోపేతుఁడును నైన మైరావణుండనెడి రాక్షసభర్త వేఁటతమకంబున భూమిమీఁది కరుదెంచి కతిపయరాక్షస పరివారకముతో మత్స్యనందనుం డాడుచున్న చోటికివచ్చి యా బాలునిఁ జూచి వాని తేజంబునకును సౌష్టవమునకునుం జాలమెచ్చుకొని సమీపించి యాదరంబున లాలించి తనయొద్దన కొలువుండుటకై రమ్మని పిలిచిన మత్స్యనందనుండు సమ్మతించి యతనివెంట పాతాళలంక కరిగెను. అచ్చటికి పోయినంతట మైరావణుం డాకుమారుని చక్కఁగా పోషించుచుండి యుత్తమయువకుండై నంతట తనయొద్ద మున్నుదికోట్ల రాక్షసవీరుల కధిపతిగా నుండెడి యధికారము నొసంగి యుంచుకొనెను. నేను పాతాళ లంకకరిగి యా మైరావణుని సంహరించుటకు యత్నించినపుడు ద్వారంబునొద్ద మత్స్యనందనునకును నాకును ఘోరమైన యుద్ధము ప్రవర్తిల్లెను. పెక్కుదినములు నాతో పోరుచున్న మత్సమాన బలయుతుఁడైన యతనిఁ గాంచి పక్షభావంబున మాటలాడి యతని జన్మమాదిగా సకలవృత్తాంతములుం దెలిసికొని యాంజనేయుండ నేనేనని యతనికి నమ్మకముఁ గలుగఁ జెప్పిన సంతసించి నా యందు తండ్రియనెడి మరియాదఁ గలవాఁడై యచ్చటి మర్మములను తెలియఁజెప్పెను. అటుల మత్స్యసుతుఁడు నాదు సహాయము చేయకుండిన చో యా మైరావణుని నేను జయించి యుండజాలనని మత్స్యభవుండగుట కును. నాసుతుండగుటకును వాని జన్మప్రకారంబును నిదియే" యని చెప్పి నవిని రామభద్రుం డత్యాశ్చర్యమునొంది, హనుమంతునిఁ జూచి, వానర కులోత్తమా! నీవు సామాన్యుఁడవు గావు. భవత్ప్రభావ మద్వితీయమైనది. మత్స్యనందనుని యద్భుత చరిత్రముం జెప్పుటవలన నాకయు

నానందము గలిగినదిగాని, యందువలన నీ వొక క్రొత్తవిషయమును నిన్ను నే నడుగవలసినట్టుల నేర్పడినది. ఏమనగా పాతాళలంకకరిగి మైరావణుండను వానిని వధించితివనియు, నపుడు మత్స్యవల్లభుండు సహాయముఁ జేసెననియుఁ జెప్పితివి! ఆ మాయావిని నీవు సంహరించుటకును, మత్స్యవల్లభునందు నీకు సాయ మొనరించుటకును, మిక్కిలి కష్టములొంది నీవు పాతాళలంకకుఁ బోవుటకును నిమిత్తము లెవ్వియో తెలియకున్నవి. ఎప్పుడును నీవు చెప్పగా యీ వృత్తాంతమును నేను విన్నది లేదు. హనుమంతా! ఆ సమాచారంబును వినఁగోరుచున్నాను. తెలియఁజేయు"మని యడిగెను. వాయునందనుండు చెప్పిన మత్స్యవల్లభుని జన్మప్రకారమును విని రామచంద్రునివలెనే యాశ్చర్యమొందుచున్న సభాసదులు లో మైరావణుని వృత్తాంత మెట్టిదియో, యాంజనేయుం డేమి చెప్పునో వినవలయు ననెడి కుతూహలము గలవారై యతనిపై చూడ్కులు నిలిపి చూచుచుండిరి. అంజనీనందనుండు రామచంద్రుం డట్ల నడుగుటయు మ్రొక్కి మైరావణుని చరిత్రము నిట్లని చెప్పం దొ

హనుమంతుఁడు రామునకు మైరావణుని వృత్తాంతమును చెప్పుట.


డంగెను. "దేవా! మైరావణుని చరిత్రంబును వినుఁడు. మీరు కపిబలంబులతోఁ గూడి చని లంకాపురమును ముట్టడించి, కోటలు కూల్పించి, గోపురములు ద్రోయించి కందకములు పూడ్పించి, ప్రాకారంబులు విఱుగ గొట్టించి రావణునిచేఁ బంపఁబడిన యసంఖ్యాక రాక్షసబలంబుల నుగ్గు నూఁడి సేనాపతుల వధించి, కుంభకర్ణుని, మేఘనాథుని, నతికాయ, మహాకాయా, గ్నివర్ణ, సర్పరోమ, వృశ్చికరోమ, ఖడ్గరోమ, కుంభ, నికుంభ, వికట, మత్తో, న్మత్త, కంప, నాకంపన ప్రముఖులైన దశకంఠుని సోదర పుత్రపౌత్ర బంధు మిత్రామాత్య వర్గంబుల సంహరించి రావణునిసైత మిఱుమూఱులు పరాజితుండై పరువిడి లంకఁ జొచ్చినొచ్చి కుందునట్లు చేసిన కాలంబున, మీ ప్రతాపంబునకు తాళఁజాలక దశముఖుండు రాక్షసులతో మంత్రాలోచనఁ జేసి, పాతాళలంకా పురాధిపతియు, మిత్రుడును నిరుపమాన మాయాతంత్ర నిపుణుండును నైన మైరావణుని ధ్యానించెను.

రావణుని తలంపు నెఱింగి యా మాయకాఁడు తత్క్షణంబున నతని ముందు ప్రత్యక్షమగుటయు, దశకంఠుఁడలరి యతనిఁ గౌఁగిటఁ జేర్చి తనకు సమానముగా గద్దియపై నాసీనునిఁ జేసి పెక్కువిధంబుల మర్యా

తులుగా విలపించెను. మైరావణుం డతని మరియాదలచే సంతుష్టిఁ గాంచి "రావణా! ఏదో యొకటి గొప్పపని కలుగకున్నచో నన్ను నీవింతటి త్వరితముగాఁ దలంచి యుండవు. ఆకారణ మెయ్యదియో తెలియఁజెప్పుము. నావలన నేదేనియు సహాయ మావశ్యకమైనచో తత్కార్యమును శ్రద్ధతోఁ గావించి నిన్ను సంతోషచిత్తునిఁ గావించెద"నని యనియెను. అతఁడవ్విధమున ననఁగగానే లంకేశ్వరుఁడు దీనవదనుండై యతనిఁ గనియిట్లు ననెను. "ప్రాణమిత్రుఁడవైన మాయా రావణా! నీవు సరిగానే గ్రహిం

పంక్తిముఖుఁడు మైరావణుని సహాయముఁ గోరుట

చినాఁడవు. పెద్దపని కలుగుటచేతనే నిన్ను తలంచితిని. సామాన్యకార్యమైనచో నీవంటివానిని రావింతునా? ఇపుడు గొప్ప విపత్తు ఉపస్థించినది. లంకారాజ్యము నామావశిష్టమై పోవుచున్నది, సకల రాక్షస బృంద సహితముగా నేను నాశము నొందుటకును కాలము సమీపించినది. త్రిలోక భయంకరుఁడనై నిరంకుశముగా ప్రవర్తించు చున్నవాఁడనగు నాకిది పెద్ద నాష్టిగాఁ దలఁపవలసి యున్నది. ఇటువంటి దైన్యవాక్యములు నానోట వెడలవలసివచ్చుట కేమి కారణమనఁగా. అయోధ్యా నగరాధిపతియైన దశరథుని కుమారుఁడు రాముఁడనువాఁడు తండ్రియంపున, భార్యాసోదర సహితుఁడై యరణ్యవాసముఁ జేయుచుండి నా చెల్లెలు శూర్పణఖను పరిభవించినందున మారీచుని సహాయునిగాఁ దోడ్కొని నేనరిగి యా రాముని సతిని సీత యనుదానిని గొనివచ్చి యశోకవనంబునఁ బెట్టితి. పిమ్మట రాముఁడు భార్యావియోగ దుఃఖముచే వెదకుచు కిష్కింధకు వచ్చి, వాలినిఁ జంపి సుగ్రీవునితో సఖ్యముఁ జేసి కపుల మూలమున సీత యిచ్చోట నుండుటం దెలిసికొని లెక్కింప తరముగాని వనచర బలంబుఁ గూర్చి తోడ్కొని యిట్లో సముద్రమునకు సేతువుఁ గట్టి దాఁటి వచ్చి ముట్టడించి మిగుల ఘోర కార్యములఁ జేయఁగడంగి, గుడులు, గోపుర ప్రాకారములు, కోటలు కొత్తడములు మిద్దెలు మేడలుఁ గూల్చి యనేక ద్రవ్యాదుల భస్మము చేసి నగరం బల్లకల్లోలముఁ గావింపఁ గొంతసేపటికిఁ దెలిసి నే నతని నెదిరింపఁ దగిన సేనం బంపితినిగాని యా దళముల రాముఁడు వధించెను. క్రమముగా, కుంభకర్ణ ప్రముఖులైన తమ్ములును ఇంద్రజిత్తు మొదలుగా నా కుమారులును, పౌత్రులును, మిత్రులును, బంధువులును, వేయిల మూలబలంబును సేనయుం దక్క సర్వ రాక్షసు



మైరావణుండు రాముని కథము విని స్త్రీ భాగగుడు.

లను యుద్ధరంగంబున నిహతులైనారు. ఇంక నేనును రాముని బాణాగ్ని కాహుతి కావలసిన వాఁడనేగాని గత్యంతరము తోఁచకున్నది. ఒకవిష యమునుం జెప్ప మఱచితిని. విభీషణుండు గలఁడు గదా నా తమ్ముఁడు. వాఁడు నాపై యలుకఁగొని యా రాముని శరణుఁజొచ్చి యతనియొద్దఁ జేరి యిచ్చోటి మర్మములన్నియు రామునకుఁ దెలుపుచున్నాఁడు. అందు వలననే, దనుజులు నాశమగుటకును, మనుష్యమాత్రుఁడైన రాముఁడు జయమొందుచుండుటకును నిమిత్తమేర్పడినది. మహావీరులైన నిశాటో త్తము లెల్లరునుం జచ్చుటచే దుర్బలుండనై రాముని గెలుచుట కుపా యము దోఁచక దుఃఖమునొంది, దినత్రయమునుండి సమరమును చాలించి ఇవ్విధంబున వగచుచు కూర్చుండి యున్నాఁడ. ఏమి చేయుదును? కాలము తప్పివచ్చినవు డెంతటి గొప్పవాఁడైనను, బలియుండైనను నేమి చేయఁగలఁడు? ఇది నాయిప్పటి దుస్థితి. ఇంతకు పూర్వము తలంపునకు రాలేదు కాని నేఁడు కూర్చుండి యిట్టె యాలోచించుచుండగా తటా లున నీకు జ్ఞాపకమునకు వచ్చినాఁడవు. అంతట నాకుఁ గలిగిన సంతో షము చెప్పిన తీఱదు. నాలో గలిగియున్న యధైర్య దుఃఖములు పటా పంచలయ్యెను. "అయ్యో! లోకములు క్షణకాలములో తలక్రిందు చేయ గల పరమ మిత్రుఁడు గలిగియుండగా, యతని సహాయమున నెంతటిపని నైనను నెఱవేర్చుకొనఁ గలిగియు, నవివేకినై యామాటయే తలంపక, సకల రాక్షసులనుం బొలిపలని కల్పించినాఁడనే! నా బుద్ధిహీనత కేమని యెవ్వని నిందింపుదును? గతమునకు వగచి ప్రయోజనమేమి? ఇప్పటికై నను భగవదనుగ్రహమునఁ దోఁచినదిగదా! ఇది యెంతటిమేలు. ఇంక కపిబలంబులతో నేనా రాముని నిర్మూలింపఁగలను. నామిత్రుని సహాయ ముతో నే నెంతకార్యమైనను జేయఁగలను. ఏల చేయరాదు! మంచిది కానిమ్ము. ఓరి రామా! ఇంక నీవు చచ్చినవాఁడవే! నీకిది యంత్యకా లము కావున నే నామిత్రునిమాట తలంపునకు వచ్చినది" యని నాలో నేను తలంచి యుబ్బి నిన్ను దలంచి రావించితి. మైరావణా! నీవు సహా యముఁ జేయవలసిన సమయము వచ్చినది. స్నేహప్రభావ మాపత్కా లముననే గదా వెల్లడియగును. నాయందు నీకుంగల స్నేహప్రియంబులకు గుఱుతుగా నా పగకు విరోధియైన రాముని సంహరించి, నన్ను జయ శీలునిఁజేసి సంతోష మొసంగింపుము. ఆ రామునకు [illegible]

డుగలఁడు. అతఁడును తన యన్నవంటి పరాక్రమముగలవాఁడు. వారిరు వురుం జచ్చిరేని కపులు పిఱువమైన నింక నిలువఁజాలరు. చెట్టునకొకఁ డును, పుట్ట కొకడునుగా పాఱిపోవుదురు. దీనికొఱకే నిన్ను వేడ నెంచి నాఁడ''నని పలికి దిగ్గనలేచి యతని పాదాక్రాంతుఁ డయ్యెను మైరా వణుం డతని లేవనెత్తి కూర్చుండఁబెట్టి యట్టె కొంతతడ వాలోచించి యుపాయమును నిశ్చయించి తలయూఁచి రావణునిఁగని, మొదటకొన్ని హితోక్తులు పలికెను గాని, రావణుం డామాటకు సమ్మతింపకున్నందున,

మైరావణుండు రావణున కభయహస్తం బొసంగుట,

తనవలన నైవందితపరకును ఇతనికి సహాయముఁ జేయుటకు మంచిదని తలంచి యిట్లు చెప్పెను ''దశకంధరా! చింతింపకుము. ధైర్యమును విడువ వలదు. నీవంటి పరమమిత్రునకు సమయము తటస్థించి నపుడు సహాయముఁ జేయవలసిది పరమ ధర్మము. నాశక్తివంతయు వినియో గించి నేను నీకు మేలుఁగలిగించెద. సంశయింపకుము. నేఁటిరాత్రి యీ రామలక్ష్మణులను మహా నేర్పుతో నేను వానరులఁ గికురించి పాతాళలం కకుఁ గొనిపోయి సూర్యోదయాత్పూర్వమే యచ్చటి కాళికాదేవికి బలి గా ఖండించెదను. ఇంక నీవు భయమొందవలసిన యావశ్యకము లేదు. రేపటి యుదయమున రామలక్ష్మణులనెడి విరోధులు నీకు లోకంబున గలుగరని దృఢముగా దలంపుము. నా ప్రజ్ఞ యెట్టిదియో చూచెదవు గాక. మదీయవాక్యంబులు నమ్మి నిర్వ్యాకులచిత్తుండవై యుండుము.

నే నింకఁబోయి నీకుఁ గావించిన వాగ్దానము చెల్లించుటకు కావలసిన ప్రయత్నమును జేసెద''నని పలికి మీసము దువ్వి ప్రతిజ్ఞఁగా వించెను. అంతట దశవదనుం డుప్పొంగి మైరావణునిఁ గౌఁగలించి ''మి త్రుఁడా! నీ సామర్థ్యము నే నెఱుంగని వాఁడగాను. బుద్ధిచెడి నీతో మదీయ సంకటమంత జెప్పక పుత్రమిత్ర బంధుసోదర వర్గంబును గోల్పడి నాఁడ. తొలుత నే నీ సహాయంబుఁగోరి యుంటినేని యీరామసు గ్రీవుఁడును నింతకుము న్నెప్పుడో నాశమైపోయియే యుందురు. వారు చచ్చినచోట పూరి సయితము మొలచి యుండును. ఇపుడు చింతించిన లాభ మేమి? ఇంకనైనను రక్షించి పుణ్యము గట్టుకొనుము. నన్నును నా రాజ్యమునుం జెడనీయక నిలువఁబెట్టు''మని పలికి ప్రియంబు రెట్టిం పగా తనకంఠమున ధరించియుండిన యనర్ఘ మణిహారము నతనియుర

సలంకరించెను. మైరావణుం డతనికి ధైర్యము గలుగఁజెప్పి వీడ్కొని పోయి కాళికి బలిఁబెట్టువాఁడై యనుజ్ఞఁగొని వీడ్కొని పాతాళలంక కరిగెను. అటుల వారు సంభాషించుచుండగా మాటునుండి సరమయనెడి విభీషణుని సతి యావద్వృత్తాంతమును వినుచుండి రయంబున యుద్ధభూమి కరుదెంచి రావణ మైరావణుల ప్రసంగమంతయుం జెప్పిపోయెను. అపుడు నేనతని చెంతనుండి యంతయును విని మహాగ్రహము నొంది యుప్పొంగిపోయి దశకంఠుని తలలు వేయిగదన్ని రాఁదలంచితిఁగాని, బుద్ధిమంతుఁడైన విభీషణుండు కోపాటోప శమనంబుఁగావించి "మారుతీ! వేగిరపడకుము కష్టసందర్భములలోన తొందరపడి యేమియుం జేయఁ బూనరాదు. నేర్పుగా తగినయుపాయములచే రానున్న కీడునుండి తప్పించుకొనిపిమ్మట నే కార్యమునుగాని చేయవలయును. ఇది యోగ్యుల లక్షణము. శాంతింపుము, రావణుని జంప నుంకించెదవు. అది నీవలన నయ్యెడి పనికాదు. అతని సామాన్యునిగాఁ దలఁపరాదు సుమీ! రామచంద్రుఁడు దక్కనొండ్లచే నతఁడు చచ్చువాఁడుకాఁడు. కావున నీ యుద్దేశము మానుము. రావణుని వధింపుమాట యటుల నుండనిమ్ము ఇపుడు మనము చేయవలసిన పని యిదికాదు. మైరావణుండు మహామాయావి. కావున నాపలమాసగించి రామలక్ష్మణులం గొనిపోయి తా నొనరించిన వాగ్దత్తము సెల్లునంజెల్లించుకొనక మానెడివాఁడుకాఁడు. వానిశక్తి నేనెఱుంగుదును. కావున మన మప్రమత్తులమై నేఁటి రాత్రియంతయు, గాచియుండి రాజనందనులు వానికంటం బడకుండునట్లు చేయవలయును. ఇదియే మనకు కర్తవ్యము.

ఈ వృత్తాంతమును రామలక్ష్మణుల కెఱిఁగింపక మనమే సాధించుట మంచిది. ఒకవేళ చెప్పితిమేని మన దౌర్బల్యమునకు వారు పరిహసించి లెక్కగొనక పోవచ్చును. కనుక మనమే యీకార్యమును సాధింపవలయును. ఈవిషయమై జాగ్రత వహింపుఁ"డని చెప్పెను. అని పలుకుటవిని సుగ్రీవాంగద జాంబవదాదులు మైరావణునకు వీరు చిక్కకుండునట్లు చేయఁదగిన యుపాయము దోఁచక కొంతతడవాలోచించి విభీషణునింగాంచి "రాక్షసోత్తమా! దీనికేమి చేయవలయునో మాకుఁదోఁచ

విభీషణుండు వానరులకు సదుపాయంబుఁ జెప్పుట

లేదు. నీవేమి చేయుమనినను, నీ యుపదేశప్రకారము కావించుటకు మేమందఱమును సంసిద్ధులమై యుండెదము. కర్తవ్యమెఱిఁగింపు"మని యడి

గిరి. విభీషణుం డాలోచించి "కపిపుంగవులారా! వినుండు. మాయకాం డైన మైరావణుండుచేయు జితుల నెఱుంగుట మహాకష్టము. కావునమన ము కడుజాగ్రతతో మెలంగవలయును. రామలక్ష్మణులు శయనించి సుఖ నిద్ర చెందినంతట మనము చుట్టునుం జేరి యప్రమత్తులమై కాచి యుండ వలయును. ఈవిషయంబున మనలో మారుతాత్మజుం డెక్కుడు శ్రద్ధం బుచ్చుకొనవలయును. ఇతఁడు చేయవలసిన దేమనగా, వాలముతో రామ లక్ష్మణులకు చుట్టును దృఢముగా కోటఁగట్టి తాను ద్వారమునఁ గాఁచి యుండవలయును, తక్కినవారా కోటంజుట్టి తిరుగుచు, నప్పుడప్పుడు లోపలికరిగి రాజనందనుల క్షేమ మరసి వచ్చుచుండవలయును. సూర్యో దయపర్యంత మటులగాచియుంటిమేని పిమ్మట మనము భయమొందవలసి నది లేదు. ఈపనిచేయుట కాంజనేయుండే తగినవాఁడు. ఇదితప్పమనము దాశరథుల రక్షించుటకు వేఱుమార్గము లేదని చెప్పెను. అంతట నేను వాలమునుబెంచి పాతాళాంతరితముల కొకటియేడగాచుట్టును కోట నిర్మించుటకు సంసిద్ధుండనై యుంటిని. నాఁటిదినము రాత్రి మీరు శయ నించి నిద్రించినంతటి పూర్వోక్తక్రమంబున మీరు తెలియకనే, నేను లాంగూలమున కోటనుగట్టి ద్వారమున గావలిగా గూర్చుండినాఁడను. తక్కినవార లాకరిపిమ్మట నొకరొకరుగా యా కోటచుట్టునుం దిరుగుచు, ద్వారమునొద్దకు వచ్చినపు డంతయు నాతో మాటలాడి లోపలఁ బ్రవే శించి మిమ్ముచూచి, సుఖనిద్ర నొందియున్నారని చెప్పి వెడలిపోవుచుండిరి.

ఇవ్విధమున నర్ధరాత్రి గడచినది. ఆసమయమున దురాత్ముండును మోసగాఁడును నైన మైరావణుండువచ్చి మేముచేసియున్న యుపాయము నుగాంచి లోపలఁ బ్రవేశించుటకు సాధ్యముగాకుండుట నెఱింగి సమయో చిత బుద్ధిగలవాఁడగుటచే. తటాలున విభీషణుని రూపముఁ దాల్చివాలపు కోటనుచుట్టి వచ్చుచున్నవాని చందమున నాయొద్దకువచ్చి, విభీషణుండే యని దృఢముగా నమ్మునటుల నప్పటికి తగినట్లు నాతో మాటలాడి తత్పూర్వముసంబోలె మిమ్ముచూచివచ్చు నెపంబున లోపలఁబ్రవేశించి తన మాయాప్రభావంబున మిమ్ము చిన్నపెట్టెలలో నిమిడ్చి పెట్టుకొని యా పెట్టెను నేను కనుఁగొనకుండులాగు దాచికొని వచ్చినన్నుచూచి "మారు తీ! దశరథాత్మజులు నిద్రించుచున్నారు. జాగ్రతసుమీ!" యని మెచ్చు ఒకచేసి బయలువెడలి నన్ను వంచించి మిమ్ముపాతాళలంకకుతనకథను

మారుతి తాను పాతాళలంకకుఁబోయిన వృత్తాంతముఁ జెప్పుట,

చెల్లించుటకై కొనిపోయెను. వాఁడిట్టుల పోయిన మఱికొంతసేపటికినిజ ముగా విభీషణుండువచ్చి యిప్పుడే మరల నతం డెట్లువచ్చెనని నేనాలో చించుచుండగా లోపలికరిగి చూచి మిమ్ముఁగానక దిగులొంది రోద నము గావింపుచువచ్చి మైరావణుండు మోసముఁజేసి దాశరథులఁ గొని పోయె"నని చెప్పెను. అదివిని యచ్చోటి కంతయుఁజేరి దుఃఖింపఁదొడఁ గిరి. విభీషణాకృతితో వచ్చి మైరావణుండు మిమ్ముఁగొనిపోవుటచే నిజముగా విభీషణుండే యాగారు నన్ను మోసగించిపోయి మాయరావణున కొసంగి యిపుడు తనపై నేరము గలుగక తప్పించుకొనుటకై యీవిధంబున నిలు చుచున్నాఁడని యెంచి నేనతనిపై మొదట నాగ్రహ మొందితినిగాని, యటుపై తెలివిఁదెచ్చుకొని, విభీషణునిస్వభావంబుం దెలిసియున్నవాఁడ గావున మైరావణుండే యారూపమునవచ్చి తన కార్యము నెరవేర్చుకొని చనియెనని యోజించి నా యవివేకంబునకై నన్ను నేననిందించుకొంటిని. అంగలార్చుచున్న వారలనుజూచి విభీషణుండు కర్తవ్యము నెంచి "దుఃఖిం చుట ప్రయోజనము కాదు. త్వరితముగా పాతాళలంక కరిగి మైరావణుని జంపి రాజసుతులఁ దేవలయును. నిమిషమైన నాలస్యముఁ జేయఁదగదు. సూర్యోదయాత్పూర్వమే యాకార్యము జరుగవలయును. దీనికిని హను మంతుఁడే తగినవాఁ"డని చెప్పెను

అంతట నచ్చోటికిఁ బోవుట కతనివలన మార్గముఁ దెలిసికొని నేను మాయామైపోయినాఁడను. రఘుకులనాయకా నేను పోయినదారిని గూర్చియు, నడుమ నడుమ నాకొదవిన విరోధములను కష్టములను గురిం చియుం జెప్పవలయునని తలంచిన చాలాకాలము పట్టును. వినుటకు విసు గుగానుండును. కాఁబట్టి ముఖ్యవిషయములం జెప్పి కథను ముగించెద. ఇలాగు నానా చిక్కులను నొంది నేను పాతాళలంక సమీపించియపుడు బలికొట్టుటకై మిమ్ము తల్పరుచుటయుంబున నభిషేకింప జలంబులకై వచ్చు చున్న మైరావణుని సోదరి దోర్దండియను దానితో చెలిమి నెఱపి యా దాని సహాయమున కోటలో ప్రవేశించితి. అపుడే మత్స్యనందనుని నేను చూచుట తటస్థించిన ప్రథమ పర్యాయము. అచ్చోట ముప్పదికోట్ల రాక్షసులతో మత్స్యనందనుండు కోట కావలియుండి నన్నునిరోధముచేసి యెదిరించెను. పూర్వోక్తప్రకారముగా పిపీలికపురమును గొంతతడవు

పోరాడి యంతట నే నడుగగా నతఁడు తన జన్మప్రకారముఁ జెప్పెను. విని నేనాశ్చర్యముఁ జెంది యాంజనేయుండను నేనే యని చెప్పి యతనికి నమ్మిక కలుగుటకై లంకాపురమునకు సముద్రమును దాఁటిపోవునపుడు నేను దాల్చియున్న యాకృతిం జూపి యంతట నాయందు భక్తి కలిగి మైరావణుండు మిమ్ము గొనిపోయి పెట్టియున్న చోటును, తత్పురంబు సంగమార్గంబులను మొదలుగా ననేకరహస్యము లెఱింగించెను. నేను ధైర్యము నొంది యచ్చటి రాక్షసులను నాశముఁ జేసి మహాప్రయాసతో మైరావణుని జంపి, దోర్దండ పుత్రున కా రాజ్యాధిపత్యం బొసంగి, మైరావణుని చేఁజల్లఁబడిన సౌఖ్యపొడి మహిమవలన నొడలెఱుఁగక నిద్రించుచున్న మిమ్ము మందసములతోడ నగొని, మత్స్యనందనుని గంధమాదన పర్వతంబున తద్వనంబుల కధిపతియై వసించునట్లు నియమించి నేను సుగ్రీవాదులయొద్దకుఁ జేరి, మిమ్ముఁ జూపుటయు వారందఱును సంతోషచిత్తులైరి. అప్పటికి సూర్యోదయమగుటకు నాలుగుగడియల రాత్రియుండెను ప్రొద్దుపొడుచునరకును, వనచరులు కోరి యడిగినందున, నేను పాతాళలంకకుపోయి వచ్చిన వృత్తాంతమును చెప్పుచుంటిని. అంతట రవి యుదయించి యా కిరణములకాంతి మీపై ప్రసరింపగా నామైరావణుని సౌఖ్యపొడిమహిమ తొలఁగిపోవుటయు మీరు మేల్కాంచి, సఖుఁడై నపాతాళలంకేశుండు తనకు సహాయముఁ జేయునని నమ్మియుండిన దళముఖుని సంహరించితిరి. పిమ్మట జరిగినదంతయు సర్వజన విదితము. నావలన నాజ్ఞాపింపఁబడిన మత్స్యనందనుండు గంధమాదనంబున వసించుచు తత్ప్రాంత వనేచర సముదయంబున కధిపతియై యున్నవాఁడు, తత్పూర్వ మతనితో సఖ్యముగలిగి యుండిన రాక్షసులు పెక్కండ్రు స్నేహాతిశయంబున నతనివిడిచి యుండజాలక వచ్చి యతని సేవించుచుందురు. కావున వనచరబలము మాత్రమే కాక మత్స్యనందనునకు రాక్షసబలంబులుం గలవు. నేను మీకు సహాయమగుటకై రావలసినదిగా చెప్పి వచ్చితినిగాన, యతఁడిపు డపార కపి నిశాట దళంబులతోడ వచ్చుచున్నాఁ" డని యిట్లు హనుమంతుఁడు మత్స్యనందనునియొక్కయు మైరావణుని యొక్కయు చరిత్రములను రామభద్రునకు విన్నవించెను. ఆ వృత్తాంతమెల్లను వినుచుండిన సభ్యులు పరమాశ్చర్య సంభరితాంతరంగులై యాంజనేయుని ప్రభావము నెంతయుం గొనియాడిరి. దాశరథి మిక్కిలి వింతనొంది, సుగ్రీవ

విభీషణులఁజూచి. "ఇది మహాద్భుతమైన విషయము. ఆంజనేయుండు మాకు ప్రాణప్రదాత యనుట సత్యము. ద్రోణాద్రిని దెచ్చినాఁడు సౌమిత్రుని బ్రతికించెను. అసాధ్యమైన పాతాళలంకకరిగి మైరావణుని జంపి మమ్ముఁ గొనివచ్చెను. ఇట్టి ఘటనలు చేయుచుండినచో రావణుండు మమ్ము వధించియే యుండును, మారుతి మహా కార్య బంధువుఁడు మమ్ము రక్షించుటకై యతఁడు పడినపాట్లు చెప్పుటకు శక్యములగునవి కావు. సరి గదా! మిమ్ము నేనొకటి యడిగెద. ఇంతటి కార్యము జరిగియుండఁగా, మీలో నెవ్వఁడుగాని యిప్పటివరకును నాతో జెప్పి యుండినది లేదు. ఇది మీ మెఱుఁగనే యెఱుఁగము. ఇట్లు మీరు రహస్యముగానుంచుట కేమి కారణము! ఏల నాతో చెప్పరాదు? ఇప్పుడైనను ప్రస్తావవశము నాంజనేయుండు చెప్పెనేగాని యెందెవ్వఁడును జెప్పినవాఁడు కాఁడు. మీ రేయభిప్రాయమున నందఱు నొక్కవిధముగా చెప్పరైతిరి?" యని యడిగెను. అపుడు సుగ్రీవాంగద హనుమ ద్విభీషణాదులు స్వామికి మ్రొక్కి "దేవా! రాఘవేశ్వరా! మేము చేసిన యత్యల్పకార్యము నగుటచే దానిని ఘనతగాఁ జెప్పుట కేవలము హైన్యముగా నెంచుననెడి తలంపున మేమందఱమును గలియఁ బలుకకొని యాప్రస్తావ మెవ్వరును దెలియఁజేయరాదని నిశ్చయించుకొంటిమి. ఇదియే చెప్పకుండినదానికి కారణము. మా ప్రవర్తనము తప్పుగా మీ మనంబునకుఁ దోఁచినయెడల కరుణించి మా యపరాధమును క్షమింపవలయునని కోరి ప్రార్థించుచున్నా" మని వినయంబున విన్నవించుకొనిరి. రామచంద్రుఁడు మందహాసముఖుఁడై వారలంగని "భళీ! మీరుచేయు సేవలు గలుగునా? మీరు సర్వవిధముల నా క్షేమమునకై పాటుపడు చుండెడి వారగుట నే నెఱుఁగనా? క్షమించుట కిందుఁ గల తప్పిదమేమియ్యదియున్నది. కాని నేను మీయందు నాలో నెప్పుడును భేదాభిప్రాయము కలుగ నీయను, మీరు చుండఁగ సాయమువలననే, నేను రాక్షసులజయించి సీతను గైకొని యయోధ్యయందు పట్టాభిషిక్తుఁడనై రాజ్యము నేలుచున్నాఁడను. నేను కృతఘ్నుఁడను కాను. మీరు చేసిన మేలు నెన్నఁడును మఱువఁజాలను.

ఇంక మీరు శాంతచిత్తులరై మీస్థానంబులఁ గూర్చుండుఁ"డని నియమించి యాక్షణంబున శత్రుఘ్నునిబిలిచి, "సుగ్రీవాదుల భార్యలు మొదలగు స్త్రీల నంతఃపురంబున నున్నవారు వారికి తగిన మరియా

జలు తక్కువలేక జరుగుచుండం దగిన పరిచారికా జనంబుల నియమించి మరియాదలు జరిగించునటుల నేర్పాటుగావింపు” మని చెప్పి సుమంత్రుని, మత్స్యనందనుల కెదురుగాఁబోయి తోడ్కొని రమ్మని పంపెను. మంత్రిపుంగవుం డరిగి సముచిత మర్యాదలతోడ నమ్మహాశూరు నెదుర్కొని బలంబుల పురబహిః ప్రదేశంబున నిలిపి మితపరివారముతో తోడ్కొని వచ్చెను. మత్స్యనందనుం డరుదెంచి రామలక్ష్మణ భరత శత్రుఘ్నులకును, సుగ్రీవాంగద విభీషణాదులకును వరుసగా నమస్కరించి తండ్రియైన హనుమంతునకు మ్రొక్కి తాను తెచ్చిన కానుకలు రాఘవేశ్వరునకు సమర్పించెను. రామచంద్రుండు మహాప్రియంబుతో వానినిం గైకొని మత్స్యనందను నధికముగా గౌరవించి యుచితాసనాసీనునిం గావించెను. ఇట్లు వనచర నాయకులును, మనుజనాయకులును బలములతోడ నయోధ్యకుం జేరి రామచంద్రునిచే నాదరింపబడినవారై యుప్పొంగుచుండ శుభలేఖల మూలంబున నశ్వమేధయాగ వృత్తాంతమును విని సకల దేశాధిపతులును, సైన్యసహితులై బహుమతులుగొని మహాడంబరముతో నొకరివెనుక నొకరుగా నయోధ్యకుపోయి రామచంద్రునిచే బహూకృతులొంది విడియుచుండిరి. వచ్చిన రాజులకును వారి సేనలకును గావలసిన సకలమును సమృద్ధిగా నొసంగుటకుం దగిన యేర్పాటులెల్లను గావించి రామచంద్రుండు తత్సమయంబు నరుదెంచిన గుహుని మిక్కిలి గౌరవించి విడియించి నాఁడంతయు వానర యూథపతులతోడను, దైత్యనాయకులతోడను, రాజులతోడను నిష్టాగోష్ఠిని మహాసంతోషముతో కాలముగడపి, అశ్వమును విడుచుటకు గురుండు నిర్ణయించిన లగ్నము మఱునాఁడే కావున తద్వర్తమానముఁ జెప్పి వసిష్ఠమహామునిం దోడ్కొని వచ్చుటకుఁదగినవారినిఁబనిచి సూర్యాస్తమానంబగుటయు, నాఁటికి కొలువుచాలించి, యందఱును వారివార విడిదిపట్టుల కరుగుట కనుజ్ఞయొసంగి భద్రగజంబుపై నెక్కి తమ్ములతో కూడి నిజభవనంబున కరిగెను.

తృతీయ ప్రకరణము.

సంపూర్ణము.



రామాశ్వమేధయాగము.

చతుర్థ ప్రకరణము

మఱునాఁడు ప్రభాతకాలంబున కౌసల్యానందనుండు వందిమాగధుల కైవారంబులవలన మేల్కాంచి కార్యకరణీయంబులు నిర్వర్తించి మజ్జనంబుఁ జేసి యనర్ఘ చీనాంబరాభరణంబులు ధరించి, తిలకంబుదీర్చి పుష్పచందనాదుల నలంకృతుండై, భూసురులకును పెద్దలకును నమస్కరించి వారి యాశీర్వాదంబులుగొని యనేకములైన దానధర్మములు గావించి, ఇష్టజన బాంధవానుజ సహితంబుగా భోజనంబొనరించి కర్పూర తాంబూలముఁగొని రాజచిహ్నంబులైన కిరీటాదులు దాల్చి యెల్లరును సేవింపుచు నిరుగెలంకుల నడువగా సకలాలంకార శోభితంబైన పట్టపు టేనుగునెక్కి జయధ్వానములును, వాద్యధ్వనులును మిన్నుముట్టుచుండ దివిజనాథుపోలిక మహావిభవముతో సభామందిరమున కేతెంచి గజంబు డిగి రమణీయరత్నసింహాసనంబుపై నాసీనుండయ్యెను. లక్ష్మణుండు వెనుక నిలిచి ముత్యాల గొడుగుఁబట్టియుండ నిరువంకలనుండి భరతశత్రుఘ్నులు వింజామరములు వీచుచుండిరి. మారుతి పాదసంవాహముఁ జేయుచుండెను. అపుడు కపినాయకులును, దైత్యనాయకులును, నరనాయకులును వరుసగా పాదాక్రాంతులై యనుజ్ఞనొంది యర్హాసనాసీనులై యుండిరి. మంత్రులును, మిత్రులును, బంధువులు, పెద్దలును, పౌరులును తగిన చోటుల కూర్చుండి సంతోషచిత్తులై యుండిరి. వందిజనులు బిరుదంబులు జదివి కైవారంబుఁ జేసి పొగడుచుండిరి. తత్సమయంబున రాఘవేశ్వరుండు

—* శ్రీరాముఁ డయోధ్యాపురంబు నలంకరింప నాజ్ఞాపించుట *—

సుమంత్రునిఁ జూచి "మంత్రిశేఖరా! త్వరితముగా మన నగరమును బాగుగా నలంకరించుటకు నేర్పరులైన వారిని నియమించి, పురంబున నెల్లవారును తమతమ మందిరముల నలంకరించునటుల చాటింప బనుపు"మని యాజ్ఞాపించుటయు, నతం డట్ల కావించెను. తత్క్షణమున పెక్కండ్రు సేవకులు తోడరివీథులను జిమ్మి కస్తూరి కలయంపి చల్లియు, ముత్యాల ముగ్గులు దీర్చియు, చలువ పందిళ్లు నిర్మించియు, పచ్చల తోరణంబులు గట్టియు, నగరు సాంబ్రాణి ధూపంబులు నలుగడల వ్యాపింపఁజేసియు మఱి

యుం జేయవలసిన వివిధ శృంగారములు నొనరించిరి. పురజనులును తమ తమ గేహములను చిత్ర విచిత్రములుగా నలంకరించి ద్వారముల కదళీ స్తంభములు నిలిపి, తోరణములుగట్టి కన్నుల పండువగా నుండునట్లు గావించిరి. అయోధ్య చూపరులకు స్వర్గపట్టణము భూలోకమునకు వచ్చెనో యని తలంపవలసినట్లు తోచుచుండెను. చేయదగిన సకలకార్యములును సిద్ధముచేయించి రామచంద్రుండు తన కులగురుండైన వసిష్ఠుని రాకకై నిరీక్షించుచుండెను. రామచంద్రుని సందేశంబు నెఱింగి పెక్కండ్రు ఋషీ

— వసిష్ఠుం డయోధ్యకు వచ్చుట. —

శ్వరులును, శిష్యవర్గములును వెంట వచ్చుచుండగా ప్రయాణంబై త్వరితగమనంబున నయోధ్యకువచ్చి రామచంద్రుని సభాభవనంబున కేతెంచెను. తదాగమనంబు చారులవలన నెఱింగి యనుజసహితుఁడుగా దాశరథి యెదురుగాఁబోయి నమస్కరించి తోడ్కొనివచ్చి యున్నతపీఠమున నునిచి తక్కిన మునులను నుచితాసనంబు లొసంగి, క్రమముగా నందఱనుం బూజించెను. ఆసమయమున వరుసగా, సుగ్రీవాంగద జాంబవంత, నల,నీల,సుషేణ, గజ, గవయ, గంధమాదన. వేగవంత, కుముద, హనుమంత ప్రముఖులైన కపినాయకులును, విభీషణ, దేవసుందర, మహామాయ, జలవసంత ప్రభృతులైన రాక్షసపతులును, మత్స్యనందనుండును, అంగ, వంగ, కళింగ, కాశ్మీర, కాంభోజాది దేశాధిపతులయిన రాజులును జనుదెంచి వసిష్ఠునకుమ్రొక్కిన వారి నమ్మునిశేఖరుండు దీవించి కూర్చుండ నియోగించెను. గురువర్యాని యనుమతిఁగొని రామలక్ష్మణ భరత శత్రుఘ్నులును సుపవిష్టులై యుండిరి. ఇట్టుల మహాసంతోషము తోడ నందఱునుం గూర్చుండియున్నతఱి నరుంధతీ విభుండు రఘునాయకునింజూచి "రాఘవేంద్రా! చిత్రాపౌర్ణమిలగ్నము సమీపించినది ఇంక నాలస్యముచేయక యాగకార్య ప్రయత్నముఁ జేయవలయును. స్థలనిర్ణయముఁగావించి యజ్ఞశాలను నిర్మించుటకును, హోమకుండము ప్రవేశించుటకును; యేర్పాటులు గావింపుము. నావెంటవచ్చియున్న ఋషులలో గొందఱను వెంటబెట్టుకొని యాగసులు చేయవలసినది. వీరు నిపుణులగుటచే నేది యేది యెట్టెట్లు నిర్మింపవలయునో, ఎట్లుండవలయునో తెలియఁజేయుచుండెదరు తత్కార్యమున కర్తృలైనవారిని నియమించియున్న నేను చెప్పియున్నట్టి తురంగము నలంకరించి తెప్పింపుము. అది గుండు

జరుగవలసినదనియైయున్నది. నిమిత్తమైనను నింక నీవు తడవుఁ జేయవల"
దని చెప్పెను. రామభద్రుండువిని, "మహాప్రసాదము. కడుశీఘ్రముగా
సర్వకార్యములు నాయిత్తముఁ జేయించెద. శుభలక్షణయుత సైంధ
వంబు నలంకరించి తెప్పించెద" నని పలికి యాంజనేయునిఁ బిలిచి యు
యుక్తులగువారింగొని మునీంద్రుండు చెప్పిన పనులన్నియుం గడు జాగరూక
తతో నీవు నెరవేర్పవలసిన" దని యాజ్ఞాపించిన నతండు త్రికా
కరణ తత్పరుండై పోయెను. అంతట వసిష్ఠుండు కౌసల్యానందనునితో
"రాఘవా! ముఖ్యమైనపని యొకటి జరుగవలసియుండెనుగదా! సిద్ధముఁ
జేయించితివా? జ్ఞాపకము కలదుగదా!" యని ప్రశ్నించెను. రాఘవేశ్వ
రుండు గ్రహించి "స్వామీ! ఆకార్యమును మొట్టమొదటనే చేయిం
చినాఁడను. మీరుచెప్పిన కొలతప్రకారముగా స్వచ్ఛమైన బంగారమును
కరగించి సీతాస్వరూప విగ్రహమును చేయించియున్నా" నని పలికెను.
ఆవృత్తాంతమును తత్పూర్వము వినియుండని యాసభయందలివారు
వారి సంభావనచే నప్పుడెఱింగి, యీ బహూన్నియమునఁ రామభద్రుం
డెవుడు గావించినాఁడాయని యాశ్చర్యము నొందిరి. పిమ్మట మునివ
రుండు తత్కాలమునకుఁ గావలసియున్న సమిత్కుశలును ఫలాదులును
హోమద్రవ్యములునుం దెప్పించి హోమగుండంబుఁ ద్రవ్వించి శుభ
ముహూర్తమున, తత్పూర్వమే తెప్పించిన గంగాజలకలశంబుల నర్పించి
రాఘవేశ్వరుని, సువర్ణసీతా సహితముగా నొకయత్రిపలకపై కూర్చుం
డఁబెట్టి యావృత్త వారిచే నభిషేకించి, స్నానముఁ జేయించెను. భేరి
మృదంగాది సకలవిధ వాద్యధ్వనులు భోరుకలంగుచుండ వారాంగనా
తౌర్యత్రికంబును, భూసురాశీర్వాదంబులును నృపజనుల జయధ్వానము
లును, వందిజన కైవారంబులు నతిశయింపగా వసిష్ఠచోదిత క్రమం
బున శ్రీరామభద్రుండు మంగళస్నాన మవ్విధంబునగావించి ధౌతవస్త్ర
భూషణ చందన కుసుమాలంకృతుండై, హేమసీతా విగ్రహంబు న
లంకరింపించి యున్నంత విధివిహిత ప్రకారంబుగా వసిష్ఠమునివరుండు
హోమంబు నిర్వర్తించి రామునిచే నీతిహోత్రునకు ప్రదక్షిణముఁ జే
యించి పిమ్మట భద్రలక్షణ పరిశోభితంబై యొప్పుచున్న తురంగం
బును దెప్పించి, ఎల్లవారును మహోత్సాహంబుతో విలోకించిపొగడు
చుండగా దానికి స్నానముఁ జేయించి యొడలు తుడిపించి వివిధాభర

ణంబులవలనను కుసుమమాలికల వలనను నందముగా నలంకరించి బం
గారుతేకుపై నిజవంశక్రమంబును, తన ప్రతాపవిక్రమంబులు దెలుపు
బిరుదంబులును వ్రాయించి యశ్వముఖంబునఁగట్టించి భూమండలంబు
నంగల రాజుల నామములు లిఖింపఁబడిన పైఁడితేకులను గుఱ్ఱము
యొక్క నాలుగుకాళ్లలకును గట్టించెను. అంతట గురుండు మంత్రము

— శ్రీరాముఁడు యాగాశ్వమునర్చించి విడుచుట —


లుపదేశింపగా రామచంద్రుం డాయశ్వంబును క్రమప్రకారముగా నర్చించి
దానికి ముమ్మాఱు ప్రదక్షిణములుచేసి నమస్కరించిరైనంతట మంగ
ళతూర్య నినాదంబులును, మునుల మంగళాష్టకవచ నారవంబులును
నాకసంబునఁ బ్రతిధ్వనులు గలిగించుచుండగా, సమస్తాఖిలరాజన్య శిఖా
మణికి మునిశ్రేష్ఠుండైన వసిష్ఠుండు యజ్ఞదీక్ష యొసంగి యాశీర్వదిం
చెను. తత్సమయంబున రఘుకులనాయకుఁడు శత్రుఘ్నునిఁబిలిచి "తమ్ముఁ
డా! నీవు తగినంత సైన్యముతోఁగొని యీ సైంధవసంరక్షణార్థమై
పోవలసినది. మఱియు నీకు సహాయకులుగా బలములతో పెక్కండ్రు
నీ వెంటరాగలరు. ఎదిరించి మనతురంగంబు నెవ్వఁడేనియు నిరోధించి
బంధించెనేని వాని గర్వం బడంపుచు విశేషముగా కాలముఁగడపి తడ
వుఁజేయక భూమండలంబు నలుదిశలును తురంగముచే సంచారముఁ
జేయించి సకాలమునకు దాని నిటకుఁ జేర్పవలసిన" దని యాజ్ఞాపించెను.
సుమిత్రాసుతుండు తదాజ్ఞఁ దలఁదాల్చి ప్రయాణసన్నాహంబుగావింపఁదగి
సవారిఁబుత్తెంచి తానును సంసిద్ధుండై యుండెను. రామభద్రుండంతట
నీలాక్ష, దేవసుందర, మహామాయ, బలవసంతాదులను, శూరసేన ప్ర
భృతులయిన రాజులనుం బిలిచి శత్రుఘ్నునకు బాసటగా సేనలతోడ
వారువ సంరక్షణార్థ మరిగి దానిని త్వరితముగా మరలఁగొనిరావలసినట్లు
దిట్టముచేసిన వారలందఱును మహాసంతోషముతో ప్రయాణసన్నాహం
బుఁగావించి సంసిద్ధులైరి. ఇటుల సర్వసైన్యములును సంసిద్ధమగుటయు
జయఘోషము దిక్కులుమాఱు మ్రోగుచుండ రవికులాంబుధి చంద్రుం
డైన రామచంద్రుండు సైంధవమునకు మ్రొక్కి విడిపించెను. అదియు
నత్యుత్సాహంబున వటనుండి పోవఁదొడంగుటయు, శత్రుఘ్న ప్రముఖు
లును దానివెనుక నొకరివెంట నొకరుగా దళసహితులై పోవఁదొడంగిరి.
తురంగం బయోధ్యవిడిచి యుత్తరాభిముఖముగా వెడలి తనయిచ్చవచ్చుము

చెట్లు, పుట్టలు, వనములు, వాగులు, వంకలు, నదులు,కొండలు,పల్లెలు, గ్రామములు, పట్టణములుం గ్రమక్రమముగా దాఁటి పచ్చికమేయుచు తేఁటనీరుం గ్రోలుచు, తనకిష్టమైనచోట నిలుచుచుం జనుచుండెను. శత్రుఘ్నుండు సైంధవము నిలిచిన చోటులలెల్ల హోమాదికృత్యంబులు జరిగించి దానధర్మము లొనరించుచుం బోవుచుపడెను. అది యాప్రకారము పెక్కు యోజనముల దూరమరిగి. మదనాపురియను పట్టణ సమీపమును జేరి యట మేలైన మెత్తని లేఁబచ్చికను మేయుచు సంతోషంబునఁ దిరుగుచుండెను. తత్కాలమున మత్స్యకేతుఁడనెడి రాజునకు తనయుఁడైన వీరసేనుండను పేరుగల రాజానగరంబు తనకు రాజధానిగా విశాలమైన దేశమును పాలించుచుండెను. సైంధవం బాపురంబు చెంతకు వచ్చిననాఁడతండు, భార్యలతోగూడి వేడుకతో పురబహిః ప్రదేశోద్యాన వనంబున విహారముఁ జేయుచుండెను వీరసేనుఁడు దృఢమైన విష్ణుభక్తిగలవాఁడై సదా శ్రీచక్రహస్తుని పాదారవిందములు మననముఁ జేయువాఁడు మహాధర్మాత్ముఁడు, న్యాయవర్తనుఁడు దయాగుణ స్వరూపుఁడు. సుశీలుఁడు పరాక్రమమునందును, శౌర్యమునంగూను నిరుపమానుఁడు, పోరునందు హరిహరాదులు సయితమతని నెదిరించి నిలువనోడుచుందురు అసంఖ్యములైనట్టి యుద్ధములయందు దారితేరిన సేనాబలముఁగలవాఁడు అంతటి ప్రబలుండగుటవలన తక్కిన రాజు లతని పేరు వినినసే భయమందుచుందురు, ఆరాజన్యశేఖరుండు పూర్వోక్తప్రకారము విహరించుచుండగా తురంగం బటునిటు దిరుగుచు తద్వనంబుఁ జొచ్చెను. శుభలక్షణ కలితంబును, రమణీయాలంకృతంబును నైయున్న యాయశ్వంబు నా రాజన్యుండుచూచి, ఆకస్మికముగా నదియచ్చోటి కరుదెంచుట కాశ్చర్యముఁ జెంది "భళీ! ఎంతసొగసైనది? ఈసైంధవ మెక్కడిది? ఎక్కడనుండివచ్చినది? ఎవనిది? దానేల?" యని తలంచుచుఁ దాని సమీపమున కరుదెంచి తురంగ ముఖంబునఁగట్టియున్న సువర్ణపట్టికంజూచి నిలిచి దానియందు "చతుస్సముద్రముద్రిత భూమండలంబునంగూను, ద్వీపంబులందును నెదురులేని నిరంకుశానర్గళ ప్రతాపశోభితుండును, దిగంతవిశ్రాంత యశోవిరాజితుండును, త్రిలోకకంటకాహ్వయ రావణ ప్రముఖాసురభంజనుండును, సూర్యవంశపయః పారావార రాకాసుధాకరుండును, కౌసల్యాదేవీగర్భశుక్తి ముక్తాఫలాయమానుండును, పంక్తిరథ నందనాగ్రేసరుం

డును, శత్రుజనదూర చిత్రితపాద నూపురుండును, దేవేంద్రసదృశభోగభాగ్యాభిరాముండును, కోసలదేశాధీశ్వరుండును, నయోధ్యా మహా నగరవాసుండును నైన, శ్రీరామభద్రుం డశ్వమేధయాగంబుఁ జేయ సమస్తశాస్త్రోదిష్ట ప్రకారముగా నియమ్యాశ్వంబు భూప్రదక్షిణార్థము విడువబడినది ప్రతాపవంతుండైన నృపాలుండు ప్రపంచంబున నెవ్వండేనియుం గలఁడేని తురంగంబును బట్టి బంధించి శత్రుకుల జయించి, కీర్తి బొందవచ్చును. అట్టి శక్తిలేనియెడల మా పాదాక్రాంతుఁడగుటకు చిహ్నముగా సైంధవమును పూజించి, కానుకలొసంగి మా యాధిపత్యమునకులోనగుటకు సమ్మతించి యనుపవలయు” నని వ్రాయఁబడి యుండుటం గాంచి యచ్చెరువొంది వెడనగవునగి తలయూఁచి తన భార్యలు వినుచుండగా మీసంబుదువ్వుచు, గంభీరవాక్కుల నిట్లని చెప్పెను. “అహాహా! ఇదియెం

— వీరసేనమహారాజు యాగాశ్వమును బంధించుట —

తచిత్రమైన విషయము వినవలయును? రాముఁడఁట, అయోధ్యాపతియఁట, రావణాది రాక్షసులను సమూలముగ సంహరించి పేరొందిన మహాప్రతాపవంతుఁడఁట. అశ్వమేధముఁ జేయుటకు తలంచి సైంధవమును భూప్రదక్షిణార్థమై విడిచెనఁట, పరాక్రమవంతులున్నచో దీనినిఁబట్టి బంధించి, తనసేనతో సంగరముఁజేసి జయించుటయో, లేక హయంబును బూజించి తనయాధిపత్యము నొప్పుకొని కానుకలర్పించి యనుపుటయో ఈ రెంట నేదియో యొకటి చేయవలయునఁట బాగుబాగు. ఆ రాముఁడు వివేకహీనుండని తోఁచుచున్నది. లోకము గొడ్డుపోయినదని తలంచియున్నవాఁడు కాఁబోలు. తాను ప్రపంచమున కంతకును రాజనియు, ప్రతాపవంతుఁడనియు నెంచి, నిజబలంబు నెఱుంగలేక తనశక్తిమించినదైనయిటువంటి గొప్పకార్యమునకుఁ బూని యీవిధంబు ప్రారంభించినవాఁడు వెఱ్ఱివాఁడుగాక మఱేమగును? రావణాదులను జయించినంతమాత్రమున నే తాను కడుగొప్పవాఁడయ్యెనా? తనకంటె ప్రతాపవంతులు లోకమున నుండరని తలంచెనా? సరి! యతనిశక్తియు, బలపరాక్రమములును నెట్టివియో కనుఁగొనియెదఁగాక” యని చెప్పి యచ్చట సేవకులను రావించి, యాగుఱ్ఱమునుం గొనిపోయి తన యశ్వశాలయందు బంధించి యుంచులాగున నాజ్ఞాపించి, పట్టణంబునకుఁబోయి, ముఖ్యసేనాపతియైన సువేగుండనువానిని రావించి వృత్తాంతమంతయుం జెప్పి, రథ గజ తురంగ



శ్రీరాముఁడు యాగాశ్వమునర్చించి విడుచుట.

పదాతులతోఁ గూడిన గొప్ప సైన్యమును యుద్ధమున కతిత్వరితముగా సిద్ధ
ముఁ జేయులాగున దట్టిసిం జేసెను. రాజాజ్ఞ ప్రకారము సుమేధుండు మహా
బలమైన సైన్యమును సిద్ధమునకు జేసినది. యెఱింగించెను ఇవ్విధంబున
వీరసేనుండు సమరప్రయత్నములు గావించుచుండఁగా, వారువంబు వెంట
నుండిన సేవకు లాశ్వరాధిపతి యాయశ్వంబును బంధించిన వర్తమానమును,
శత్రుఘ్నున కెఱిఁగించిరి. అదివిని శత్రుఘ్నుండాగ్రహముఁ గొని "ఏమీ!

— నీలాశ్వుండు వీరసేనునితోఁ యుద్ధముఁ జేయుట, —

అశ్వమునుబట్టి బంధించినాఁడా! వీరసేనుఁ డంతటి బలపరాక్రమములు
గలవాఁడా! సైంధవ సంరక్షణార్థముగా వానివెంటవచ్చి యున్న వారెవ
రగుటవలన నెట్టివారైనను కాఁబోలు. ఇప్పుడే వాని గర్వం బడంగించెద.
చెడ్డకాలము గుటచే యముఁడీ పనికి సాహసించినట్లు తోఁచుచున్న" దని
కడు నాగ్రహముగా బలికి పండ్లు బటబటం గొరుకుచు తన కిరువంకలనున్న
సేనానాయకుల పటాలుండిరిగి కన్నుల నిప్పులొలుకుచుండఁగా చూచెను.
అప్పుడు నీలాశ్వుం డనువాఁడు దగ్గఱ కేఁగి నమస్కరించి "మహాప్రభో! ఇదె
సిద్ధముగా నున్నాను ఇదె యిప్పటి పనిగాని నన్ను బంపుఁడు, మన హయం
బును గట్టినవాఁడెవ్వఁడో కనుఁగొని వానిపీచ మడంచి విడిపించి తెచ్చి నా యశ
మును నిలుపుకొందు. నీకై మీఁరి తదాగ్రహము నొంది యోజింపవల
సినది లే" దని గంభీరముగా సింహ్రప్రతాపం బుట్టిపడఁ బలికెను. ఆమాట
లను అవధారించి యతఁడిరి తురంగబంధ విముక్తి గావించుమని శత్రుఘ్ను యొసం
గెను, మహాపరాక్రమ సంయుతుండైన నీలాశ్వుం డపారబల సమేతుండై మద
నాపురికోటను ముట్టడించి రణభేరి మ్రోగించుటయు, నటులఁ జరుగునని
యెఱింగి యంతకుమున్నె బలంబులను సిద్ధముఁ జేయించి యుద్ధప్రయత్న
మునఁ నుండిన వీరసేన మహారాజు రథ మాయత్తముఁ జేయించి పదిలతుల
దళంబులతో ప్రయాణంబై రణదుందుభిధ్వానం బంతరిక్షంబునఁ బ్రతి
ధ్వని లెసఁగఁ జేయుచుండఁగా కోట వెలువడి మహాసముద్రంబునుంబో లె
నెరసికొనున్న రాక్షససైన్యంబును, దానికినాయకుండై ముందునిలిచియున్న
నీలాశ్వుని గాంచి, చతురంగసైన్యము, సకలదళంబులతోఁడ నిజసైన్యంబుఁ
గదిలించి రణతూర్యంబులు నీలాశ్వుని సేనం జేర నడిపించెను. అవ్విధం
బున సర్వసైన్యముగా తనమీఁదికి వచ్చుచున్న యావీరసేనునిఁ నీలాశ్వుం
డుచూచి, కోపాటోప [illegible] బెనంగగా, మి [illegible] నంబుదిటూను పట్టుదలముగావించి

"ఓయిరాజా! ఏమిపనిఁజేసినాఁడవు! జగన్నుత పరాక్రమార్జిత యశోధు రంధరుండైన రాఘవేశ్వరుం భూప్రదక్షిణార్థమై విడిచిన యాగాశ్వ మును నీవుపట్టి కట్టించుటయెట్లు తత్రక్షణార్థమై యద్వితీయ బలపరా క్రమ కలితుఁడును రామచంద్రుని యనుజుఁడును,లవణాసురాంతకుఁడును నగు శత్రుఘ్నమహారాజన్య చంద్రుండు వచ్చుచుండుటయు నావంటి వి క్రమవంతు లపారసేనాసమేతులై యా వీరాగ్రేసరునిఁగొలిచి యరుదెం చుచుండుటయు, నెఱుంగనైతివా? వృథా కయ్యమునకుఁజొచ్చి చెడనే మిటికిఁగాని, నాహితోక్తులువిని,రఘుకులనాయకుని యాధిపత్యమునకులోం గి హయమును పూజించి కానుకలొసంగి విడిచిపెట్టుము. నీపురాజ్యంగా చికొని రాజ్యంబును,ప్రాణములను రక్షించుకొనుము. ఈలాగున చేయక సంగరమునకుఁ బూనెదవేని నీగతి యధోగతియ! నిశ్చయము. మదీయ శరపరంపరలచే నీబలంబులను దుర్బలంబులై పోవఁజేసి భవత్ప్రాణానిలం బు లెడలించి హయంబును గొనిపోవుదుంజుమీ!" యని యత్యుగ్రముగాఁ బలికెను. నీలాక్షు డిటుల బలుకుటయు, విని తలయూఁచి వీరసేనుఁడు వా డనవ్వునవ్వి "బేష్ బేష్! ఓరీ! నీవు మిక్కిలి మాటకారివైనవాఁడవని తెలి సికొంటిని. ఇది పట్టిమాటలతో నయ్యెడిపనియని నీవు తలంచినట్లున్నది. కాదుకాదు. నీ బెదరింపులు గిదరింపులును, మాయొద్దఁ జెల్లునవి కావు. అరాముఁ డెవ్వఁడు! అతఁడెంతటివాఁడైన నేమి? నీకుభయమైనచో లోక మంతయును వెఱచునా! నేను భీతినొందు వాఁడంగాను. అతని యాధిప త్యము నొప్పుకొని యరిఁబెట్టవలయునా? పూజించి నమస్కరించి సైంధవ మును విడువవలయునా? బాగుబాగు. ప్రపంచమున నెందఱో బలవంతు లును, పరాక్రమవంతులును నైన ప్రభువరేణ్యు లుండెదరనియు, తాను చేయఁదలంచిన మహాకార్యమును కొనసాగించుట దుర్లభమనియుం దలం పక లోకమున కంతటికిని తానే యధికుఁడైనట్లు తలంచి గర్వించి యనా థ్యావృపనికిఁ దొడరి, హానివృద్ధులును,స్వబలంబును విచారింపక, తనయొద్ద గలదని యొకగుఱ్ఱమును శృంగారించి విడిచిన యామీ ప్రభుండైనరాము ని యవివేకమునకు దగినట్లే హయమును కాచుట కతనితమ్ముఁడును,నత నికి సహాయముగా మీవంటియవివేకులును వచ్చితిరి కాఁబోలు. ఓరిపా డగా! శీఘ్రముగా రామునియొద్దకరిగి,తనకంటె మించిన పరాక్రమవం తులు భువనంబునఁ గలరనుటం జెప్పి తనయత్నము కడమాని యింతనైనను

బుద్ధిఁ దెచ్చుకొని యూరకుండుట మంచిదని చెప్పెదము. ఎక్కడిరాముఁడు! ఎక్కడి యశ్వమేధయాగము? తలంచినచో నవ్వువచ్చుచున్నది. పో? పొమ్ము, ఇంక నిచ్చోట నీయాటలు గీటులును సాగనేరవు వచ్చినదారిం బట్టి యేగుట మంచిది. హయంబును నేను విడుచుటయు నీవు గొనిపోవుటయుం గల్లయే! అయపేక్షను మానుకొనుము. బుద్ధిమంతుఁడ వేని, ప్రాణంబులను రక్షించుకొనఁ గోరినవాఁడ వేని యింక క్షణంబైన నిట నిలువక నీదారిని నీవరుగుము. పోవనొల్లక నాతోడ నూరక వెకమాటలు ప్రేలుచుంటి వేని నీకంఠనాళంబు నొక్కబాణమున నుత్తరించి నీసేనలఁ జెండి చెండాడి నాశముగావింతును గాని విడువను. ఇటుమీఁద నీయిష్టమైనట్లు చేసి తత్ఫలము ననుభవింపు" మని యించుకయు, లెక్కచేయక పలికిన నీలాక్షుం డతని పలుకుల కెంతయు రోషించి "ఓరి! యవివేకీ! వ్యర్థముగా నీ సేనలను నిన్నును జంపనొల్లక హితవు సెప్పిన వినవైతివి నీకిది చెడుకాలము, ఇంక నా ప్రతాపముం గను" మని చెప్పిన నీలాక్షుం డివ్విధంబున వీరసేన మహారాజుం గాంచి నిర్లక్ష్యముగా బలికి మహాకోపముతో వింట నతితీక్ష్ణంబులైన బాణంబులు సంధించి ప్రయోగించెను, వీరసేనుం డతని బాణంబులన్నిటిని ఖండించి, వెడనగవువ్వి "ఛీ! యోరీ! ఇదియా! నీ ప్రతాపము. ఈ యల్పసాయకంబులుగల నీవెంతవాఁడవై యుందువు! ఛీ నాతోడ యుద్ధముఁ జేయుటకు నీవు తగినవాఁడవు కావు. శీఘ్రముగా తొలఁగిపోయి మీరాజైన శత్రుఘ్నుని గుఱ్ఱములకు గడ్డియు నీళ్లును దెచ్చిపెట్టెడి యుద్యోగంబున నుండుము పో! పో" మ్మని పరిహసించెను నీలాక్షుం డామాటలువిని యాగ్రహం బతిశయింపఁగా పటపట పండుగొఱుకుచు "ఓరి వీరసేనా! రాజాధమా! తరాతరంబు లెఱుంగక నోటికివచ్చిన మాటలు ప్రేలుచున్న నీగర్వంబడఁగించి నిన్ను యమున కతిథిఁగావించెద. ఇంక నాసామర్థ్యంబుఁ గాను" మని పది బాణంబు లురంబునను, నైదుశరంబులు ముఖంబునను, నాలుగేసి సాయకంబు లిరు భుజంబులయందును గాఁడ నేసి యొక్క బలువాడి తూపు కంఠంబు లక్ష్యంబు జేసి ప్రయోగించి యార్చెను. ఆశరంబువలన వీరసేనుండు నొచ్చి రక్తసిక్త శరీరుండై ప్రళయకాల రుద్రునివలె నాగ్రహమూర్తిఁ దాల్చి నీలాక్షునిపై బాణవర్షముఁ గురియించి బడలుపడఁ జేయుటయు నమ్మేటివీరుండు తలంకక తచ్ఛరపరంపరలఁ దెరలింపి ఇరువదిబాణములు ప్రయోగించి వీరసేనునిరథంబు పొడి

చేసి. సారథిని, హయంబులను జంపిన, వీరసేనుండు విరథుండై తటాలున భూమికిఁ దిగి భయంకర గదాహస్తుండై నీలాక్షుని యురస్థలంబును విఱుగ మోది సైంధవంబులను జంపి సారథిని గతాసుంగావించె. నీలాక్షుండును డిగ్గనుఱికి తానును గదఁ గైకొని స్వహాలుంగదిసి పోరఁదొడంగె. ఇట్లువారు మహాఘోరంబుగాఁ జేయుచున్న గదాయుద్ధం బత్యాశ్చర్యకరంబై తోఁచుటయు, నిరువాగుల బలంబులును సమరంబు సేయుట మాని నిలిచి యుద్ధక్షేత్రాకాశంబు విలోకించుచుండిరి పరస్పరజయాభిలాష లతిశయింపగా నీలాక్షు వీరసేను లతిలాఘవంబున పెద్దతడవటులు పోరుసలిపి సంకరి వ్రేటు వలన నొకరుఁగవిరువురును మూర్ఛిల్లి యుంటలోన తెలివినొందినవారై మగల యుద్ధమునకు గడంగిరి, ఆసమయంబున వీరసేనుఁడు మహోగ్రంబైన కరవాలంబుఁ గైకొని నేర్పు మెఱయ సవ్యాపసవ్యములుగా ఖడ్గంబును త్రిప్పుచు, తనవలెనే కృపాణహస్తుండై పోరుచున్న నీలాక్షుని మించియు

—* ఒ వీరసేనునిచే నీలాక్షుండు మడియుట, *—

ట్టహాసం బొనరించుచు సాహసపరాక్రమ మేర్పడ వట్టింబును గిరగిరం ద్రిప్పి కడుచాతుర్యంబున వానికంఠంబుఁ దునిసి నేలఁబడ నేసెను. వీరసేనునిచే ఖండింపఁబడి నీలాక్షుండు నేలపట్టునఁ గూలుటయుం గాంచి యతని సైనికు లాహాకారంబు లొనరింపుచు, భయభ్రాంతులై చెదరి పరువిడఁ జొచ్చిరి.

మదనాపురీశుని బలంబు లమితోత్సాహంబుతో పరుగిడుచున్న రొంతివిసైన్యమును పోనీక వెన్నంటి తఱుముచు, బహువిధాయుధంబుల ప్రయోగించి తొడలు విఱుగఁగొట్టియు, భుజంబులు ద్రుంచియు, నడుములు సలిపిమోదియు, శిరంబులు ప్రబ్బలుగావించియు, చర్మంబులుచించియు, నొప్పులు పొడియగునట్లు ప్రహరించియు బహువిధంబుల విక్రమవిహారంబు గావించి యాంగజలను యమసదనంబున కనుచుటయు యానందముగా వర్తించుచున్న, నీలాక్షుని బలంబులు పూర్ణముగా నేలపాలయ్యె. నట్టి సమరంబున నెట్లో తప్పించుకొని రొకరిద్దఱు హతశేషులుపరుగెత్తి వెనుక బహుబల సమన్వితులై వచ్చుచున్న జలవసంత శూరసేన నృపాలుర పాలికరిగి దండానతితులై, మదనాపురాధిపుఁడు, హయంబును బట్టి బంధించి కొనిపోవుటయు, నది రొంతింగి వెంటఁబోవుచుండిన నీలాక్షుం డతనితోడ మహాఘోర సంగ్రామం బొనరించుటయు, కడపట నవ్వీర

సేనతివలన మృతుం డగుటయు, నతని బలంబులను శత్రుసైనికులు నుఱుమాడి నాశ మొనరించుటయుఁ దద్వృత్తాంతం బెఱింగించుటకై తామెట్లో వారి కంటఁబడక తప్పించుకొని పఱగెత్తివచ్చుటయు విన్నవించిరి. ఆవృత్తాంతంబువిని వార లాశ్చర్యాగ్రహంబు లతిశయింపఁగా సవార్త శత్రుఘ్నున కెఱింగించిరి, రామానుజం డత్యంత కుపితుండై సమస్త దళంబులను త్వరితముగా నడువ నాజ్ఞాపించి యాసైన్యములతో సముద్రము పొంగివచ్చినదో యని తోఁచునట్లు శీఘ్రగమనంబునం జని వీరసేనన్పపాలశేఖరుని నగరంబుఁ జుట్టుముట్టి నిలిచి రణభేరి ప్రయోగించునట్లుచేసెను.

సన్నద్ధసేనాయుతుండైన మదనాపురీశ్వరుండు శత్రుబలంబులు పట్టణంబు ముట్టడించుట యెఱింగి సబలుండై సన్నాహముతో నగరంబు వెలువడివచ్చి పరబలంబులతోడ సమరంబునకు దార్కొనెను. అప్పుడు రెండుసేనలకును నతిఘోరంబైన సంగ్రామంబు ప్రవర్తిల్ల నిరుచేసలను పెక్కురు యోధులును, నసంఖ్యములైన బలంబులును, పుడమిపయి గుట్టలు

— శూరసేనుం డనురాజు వీరసేనునితో పోరి చచ్చుట. —

గుట్టలుగా కూలఁదొడంగెను. తత్సమయంబున శత్రుసైన్యంబులు విజృంభించి తమసేనలను నుఱుమాడి చీకాకు నొందించుటం గాంచి యూర్వీజాలక మహాదాగ్రహము గలవాఁడై శూరసేనుం డనురాజు మహాపరాక్రమముతో వీరసేనుని దళంబులపై నడరి బడలువడఁ జేయుటయు నది వీరసేనుండును నతికుపితుండై తన తేరును శూరసేనుని యెద్దకుఁ దోలించి ఎదిరించి వాఁడితూపుల నతనియుద్రేకంబు వాయఁ బ్రయోగించినం గినిసి యావీరోత్తముండు వీరసేనుని శరంబులు తుత్తుమురుగావించి వాఁడిబాణపరంపరల చేవలతని నొప్పించుటయు, నయ్యవనీపతి మిగుల నొచ్చి మేనరక్తధారలు తొరంగుచుండ పూచిన పాలాశవృక్షంబనఁగ నొప్పుచు వెనుదీయక, దినసితఁడు తీఱుగా కయుని యాగ్నేయాస్త్రంబు నరిపైఁ బోసి యేయుటయు శూరసేనుండు దానిని వారుణాస్త్రంబుచే వమ్ముచేసెను, వెండియుం బర్వతశరంబుఁ బ్రయోగించుటయు, బూర్వము తనకు దేవేంద్రుం డొసంగియుండిన వజ్రాయుధంబును పాయకంబుచే దాని ఖండములుగా ద్రుంచివేసెను, అంతలో బలవసంతుండ తనికితోడు పడుచుచు నయ్యిరువురు యోధులు నొక్కటియై వీరసేనునిపై నస్త్రవర్షము గురిసి యతనిరథంబును గుఱ్ఱములు పేసి, హయంబులను, సారథిని చంపి విరథునిఁ గావించిరి. మహాశూరుండైన వీరసేన

మహీపతి యొుండుకోటక్కి వారలఁ దలపడుటయు నతని సేటుపతియైన సువేదుండు సహాయుండై, జల వసంత శూరసేనుల,నానావిధ సాయక నికరంబులఁ గరంబు చిక్కుపఱచుటయు నొచ్చి వారిలో జలవసంతుఁడు సువేదుని, శూరసేనుఁడు వీరసేనుని మార్కొని భయంకరముగాఁ బోరఁ దొడంగిరి. ఆమహాయుద్ధంబును దేవతలు మింటనుండికని యచ్చెరువొంది పూర్వము రామ రావణుల సంగరంబు ననుకరించి యున్నదని యొం డొరులు పలుకుకొనుచుండిరి. ఇట్లావీరాగ్రేసరులు పోరుచున్నసమయం బున జలవసంతుఁ డొకభయంకరశక్తిని బ్రయోగించుటయు నది మింట లెగయించుచు మహోగ్ర స్వరూపముతో వెడలి రయంబునఁబోయి సువేదునియురంబునఁ డాకుటయు దిగన నతండు మూర్ఛిల్లి రథంబుపై నొరిగెను. అపుడు సారథి యరథంబును తొలంగఁదోలుకొని పోయెను, అవ్విధంబును గాంచిన వీరసేనుండు మిక్కిలి యాగ్రహంబుతో నొక్క యుగ్రాస్త్రంబు సమంత్రకముగాఁ బ్రయోగించిన నది తాకుటచే సొమ్మ సిల్లి తేరుమీఁద నొరిగెను. వానిసారథియుం దేరుతొలంగఁ దోలికొని పోయెను. పిమ్మట శూరసేనుండు ప్రళయసమయ సమవర్తిచండంబునుగ్ర మూర్తియై పండ్లుగొరుకుచు వీరసేనునివిల్లు ఖండించి మైమఱపుంజెంది మైదమ్ముల సారథిని పదింట సైంధవములను నొంచి మువ్వది వాడిములు కులు శరీరంబునకంత లేర్పడఁగొట్టుటయు, వీరసేనుం డొక్కింతసోలి త టాలున తెప్పిరిలి కన్నుల నగ్నికణంబు లురులుచుండగా సింహనాదంబుఁ గావించి "ఓరీ! ఇదిగో దీనిచే నీప్రాణవాయువులు వెడలుఁగాక" యని శూలంబనెడి యాయుధంబుఁగొని శివమంత్రపూర్వకముగా దానిని వింట సంధించి ప్రయోగించుటయు, హరుని ఫాలాక్షంబునుండి వెడలిన ప్రళ యాగ్నివడువున నది భయంకర వహ్నిజ్వాలలు వెడలఁ గ్రుక్కుచు చిట చిట శబ్దంబు లతిశయింపఁగా వచ్చుచున్న చూచి శూరసేనుండు శంకర దానిపైఁ దనచేతనైనంతవరకు ననేకములైన శరంబులు ప్రయోగించెను అక్రూరసాధనం బతనిచే ప్రయోగింపబడుచున్న బాణంబులలో దేనివల నను మరలక యన్నిటిం గాల్చుచు చనుదెంచి బలపరాక్రమ సంపన్నుం డైన శూరసేనుని వక్షంబుపగిల్చి చొచ్చి వీపున వెలువడి యదృశ్యం బయ్యె. తత్క్షణంబ శూరసేనుండు గతాసుఁడై నేలఁగూలె. అదిగాంచియత నిసైన్యములు వెఱచి వెనుకకు మరలిపోవం దొడంగ, పగతుర బలంబు

లుత్సహించి శౌర్యంబుతో విజృంభించి తరిమితరిమి నాశముగావింప నా రంభించిరి. అప్పటికి జలపసంతుండు వెలివినొంది శూరసేనుండు మడి యుటయు సైన్యములు చెల్లాచెదరగుటయుంగని సైచిపోనిక మరల్చి వెండియు వీరసేనుని బలంబులపై నసరి తుటతుటమండిన ఫలంబులను రా ల్చువిధంబున శరంబులను నేలఁగూలనేయుట కారంభించెను. ఆమహావీ రుని పరాక్రమమునకు బెదిరి నిలువనోపక భయంబునొంది మదనావు రాధీశుని బలంబులు చెల్లాచెదరై పరుగెత్తుచుండ సువేగుండు దేఱిచూచి చేపిచి సేనల నిలువరించి ప్రచండమార్తాండుని తెఱంగున సాయకవర్షం బుచే మిన్నుమన్నును దెలియకుండ చల్లుగప్పి సింహనాదంబుఁ జే యుచు జలపసంతు నెదిరించి యతని శరీరంబు పుష్పిత పలాశానోకహాం బుభంగి రక్తధారాసిక్తంబై కనట్టునట్లు నిజబాణకౌశలంబు మెఱయ ననే క దివ్యాస్త్రంబుల నొంచి నొప్పించుటయు నమ్మేటివిలుకాఁడు శౌర్యంబె సంగ నతనిమార్కొని పటుశరపతంగములచే సువేగుని సాయకకోటినడంచి, వాని కొడలును, బాహుపులును వక్షమును కంఠమును ఫాలతలంబును, లక్ష్యముచేసి కఠోర భయంకర శిలీముఖంబులు బఱగించి యతని తేరును సారథియు హయంబులును బరులకు కానరాకుండునట్లు గప్పుటయు, సువే గుండు నేర్పున నయ్యస్త్ర సందోహంబులను నివారించి యెదిరించుటయు నట్టి తఱుణంబున నుగ్రసేన నృపతియు మత్స్యనందనుండును, మకరా క్షుండను వాఁడును తమ రథంబులను దోలించి జలపసంతునకు సహాయం బుగా నిలిచి సువేగుని నలుదెసలనుండియు సాయక నికరంబులు ప్రయో గించి బడలుపడ చేయుచుండ నమ్మేటి విలుకాఁడు సరకుసేయక తానొ క్కండయ్యు సవ్యసాచి చందంబున, సంతఱకుం జాలి నిలిచి యానలువురి శరంబులుం ద్రుంచుచు నొక్కొక్కని పది యిరువది ముప్పది నలువది యుగ్రసాయకంబుల నొంచి నొప్పించెను. ఒక్కని సవ్విధంబున నందఱు

—* ఉగ్రసేనుండను రాజు వీరసేనునితో పోరి చచ్చుట. *—

జుట్టుముట్టి యలయించుచుండుటఁ జూచి వీరసేన ధరావల్లభుండు చూచి తాను శత్రుదళంబుల మారుమాడుటనుమాని యరదంబును జలపసంతాదుల గది యఁదోలించి మత్స్యనందనుని తొమ్మిది వాడితూపులవలనను, నుగ్రసేను నైదు క్రూరశరంబులచేతను, జలపసంతుని పది కఱకుటమ్ములవలనను, మకరాక్షుని పదునైదు నిశితసాయకంబుల వలనను నొంచి యార్చిన వా

రతని తూపులు తుత్తునియలుగావించి పెక్కుబాణంబు లొక్కుమ్మడి నవ
రించుటయు నటుతర భల్లంబులచే వాని నతండు ఖండించి వైచుటయు
నధికమైన కోపంబుతో నుగ్రసేనుండు తన తేరు నితనికడ్డముగా దోలించి
“ఓరీ! వీరసేనా! శ్రీరామచంద్రుని బలంబులతోడ నెదిరి సంగ్రామంబొన
రించిన వారింతవరకును నొక్కరును బ్రతికి యున్నది లేదు, నీకును మృతి
కాలము సమీపించుటచే శరాసారంబుల నన్నుకు మున్నుమార్కొని యుద్ధం
బుఁజేయ సమకట్టినాఁడవు. కానిమ్ము. ఇంత నొక్కింత తడవు నిన్నోడక
ధైర్యంబున నాముందు నిలువు మంటయుచాలును. నీగర్వఁబడంచి నిన్ను
ను నీబలంబులను కాలునిపురంబునకనిచి మానవనాశ్వంబును గొనిపో
యెదను. అపుడుగాని యీ యుగ్రసేనుని ప్రతాపంబును లోకులు బాగు
గాఁ దెలిసికొనఁజాలరు. రా! రమ్ము! అని కటుబింకంబుగా బలుకుచు,
మహాతీక్ష్ణంబులును, శత్రుభయంకరంబులును నగు నెబ్బది భల్లంబులు
ప్రయోగించిన వీరసేనుండు వాడిమెఱసి యాశరసప్తతిని సప్తతి శరం
బులచేఁద్రుంచి, వికటంబుగానవ్వుచు “ఓహో! ఉగ్రసేనుఁడవా? నీవు.
బళీ! నీయుగ్రతంగనియే నీకీ నామకరణంబుఁ గావించిరి కాఁబోలు నరా
ధమా! వీరసేనుండనెడి నీయెదుటనుండెడి యీరణశూరుని ప్రతాపంబు
నెఱుఁగలేక నెట్టివాని తెలంగుచు నేదియో వదరుచున్నాఁడవు. రాముఁడై
నచో నీకధికుఁడుగాని నావంటివాని కతఁడు లెక్కలేనివాఁడుకాఁడు. ము
క్కిడి రాక్షసుల నిరుగురను జంపినమాత్రమున నతం డంతటిమేటి యగు
గునా? నీబుద్ధి కిటులతోఁచినఁ దోఁచుఁగాని నేనటుల దలంతునా? ఆరా
ముఁడుగాని యటువంటి రాములు మఱి నూఱుగురుగాని వచ్చినను నేను
పరిహసింతు వాఁడఁగాను జాలిమీ! నీవంటి యల్పబలుఁడుదక్క శూరుండగు
వాఁడు మఱియెవ్వఁడును నతని నొక మానిసిగాఁ దలంపఁబోఁడు. అతఁ
డొక గొప్పవాఁడనినమ్మి, వివేకము లేమినిగర్వించి తనకుమించినవారులో
కంబున లేరనితలంచి యశ్వమేధముఁజేయుటకు యత్నించిన యీరాముని
చే విడువఁబడిన తురంగంబు నెండితద్రక్షణార్థమువచ్చినట్టి నీవు వానికం
టుం దెలివిలేనివాఁడవని తెలిసికొంటిని, ఇంకఁ బ్రేలక నోరుమూసికొని ప్రాణా
పేక్షగలదేని తొలంగిపోయి బ్రతుకుము. కాదేని మదీయోగ్రబాణంబులు
నీయసువులు హరించుట నిక్కువం” బనిపలికి యనేకనిశితశరంబులు మైగాడనే
సెను. ఉగ్రసేనుం డుగ్రుండై వానిని నడుమనే ఖండించి యొకశక్తిని ప్ర

యోగించిన వీరసేనుండు మణియొక్క శక్తిచే దాని నశింపఁజేసెను. వాయవ్యాస్త్రము వేసిన నాని వలననే నాగపాశంబును వారించెను. ఐంద్రాస్త్రంబు వేయుటయు మహేంద్రసాయకంబుచే దానిని సంహృతము రూపఱఁ జేసెను. మఱియు నుగ్రసేనుండు ప్రయోగించుచున్న శరంబులన్నింటిని నతండు ఖండించుచున్న మిక్కిలి యాగ్రహించి యర్ధచంద్రసాయకంబుఁ గొనియు తని విల్లు ద్రుంచివైచి నాలుగువాడితూఁపులచే సారథిం జంపి పండ్రెండు దివ్యాస్త్రములచే సైంధవంబులఁ గడపి మఱియుం బండ్రెండు భల్లంబుల నేసి యరదంబు విఱుగఁగొట్టుటయు శౌర్యవంతుండైన వీరసేనావనిపతి విరథుండై గదాయుధంబును గైకొని సమరాంగణంబుపైకి లంఘించుసింహంబు తెఱంగునం గదిసి యుగ్రసేనునకు సూతుని యమపురి తెరువఁ జేసి యొక్కొక్క దెబ్బకు నశ్వములం జంపి రథంబును నుగ్గుసెపడం గొట్టుటయు నుగ్రసేనుండును విరథుండై పృథివికి లంఘించి తానును గదాహస్తుండై తలపడి ఘోరంబుగాఁ బోరఁదొడఁగెను. అప్పుడు వారి గదాయుద్ధము పూర్వపు రావణ దండధరుల సమరంబు చందంబున చూపరులకుఁ దోచుచుండెను.

ఆర్పులు నార్పులును, పెడబొబ్బలు, నట్టహాసములును, ప్రల్లదోక్తులును, శిరస్ఫారములును, రోమహర్షణంబులును, నతిశయంబుగా వీరాగ్రేసరులైన యా యోధులిద్దఱుం బరస్పర జయాభిలాష మీఱుచుండ పిఱుదివియక కొంతతడ వవిశ్రాంతంబుగఁ బోరుచుండు సమయంబున నొక్కింత యుగ్రసేనుండు సత్వంబు చెడి సొమ్మసిల్లిన గద సెలింగి వీరసేనుండు విజృంభించి గదను గిరగిరం ద్రిప్పి నతని శిరంబు గుఱిఁజూచి వేసిన యా వ్రేటుచే యంగంబుఁ బ్రద్ధలై రుధిరధారలు స్రవించుచుండగా మొదలునఱికిన వృక్షంబు చందంబున గతాసుండై యుగ్రసేనుండు నేలఁగూలెను. అతఁడు పడుటయు సైనికులు వెఱగంది వీరసేనునిమ్రోల నిలువఁజాలక పాయలుపడ విచ్చి నలుగెలంకులం బోవఁ దొడంగిరి. ఉగ్రసేనుండు పడుటయు నధికాగ్రహంబుతో జలంబుల మకరంబులఁ గూర్చుకొని, మత్స్యసంఘ, మకరాది జలజంతువులు యెదిరించి యానికి చేర్చి పరబలంబులను ఱుమాడఁ దొడంగిరి. మహాశూరులైన సుకేతు వీరసేనులును వారిని మార్కొని ఘో

— జలజసంతుఁడు సుకేతుని జంపుట —

రంబుగాఁ బోరఁ దొడంగిరి. జలజసంతతుఁ గయ్యమునకు నోర్చి యెదిర్చి నారాచసాయక నికరంబుల బిసవుచెడ శరీరంబులు తూట్లుపడం జేసిన

యతనికి మకరాక్ష మత్స్యనందనులుం దోడై యారాజన్యుని యతని సే
నాపతిని శరవర్షంబున ముంచి యలంచుచుండ వీరసేన మహారాజు మిగు
లఁగినిసి మత్స్యనందన మకరాక్షుల నిరువురను మార్కొని వివిధాస్త్రం
బులవలనను నొప్పించుచు వారిచే విడువంబడు భల్లంబులు ఖండించుచు,
కడుచాతుర్యంబు మెఱసి పోరుచుండెను అయ్యెడ నుగ్రుండై సువేదుండు
జలవసంతుని వాడిగలసాయకంబు నొప్పించుటయును సమానపరాక్రమో
పేతుండై యతండు వానిబాణంబుల నన్నింటిం దెగనేసి రొండలు జల్లెడవ
లె రంధ్రంబులేర్పడంగొట్టి యైంద్రాస్త్రంబును సమంత్రకముగా నరిఁబోసి
యాకర్ణాంతములాగి విడుచుటయు నది చూపరులు బెగ్గడిల నశనిపాతస
మయ మేఘ ఘర్జారావంబు ననుకరించు మహాధ్వనియొడర వెలువడి, పై
వచ్చుచున్న ప్రతిపక్షునిచే ప్రయోగింపఁబడు శరంబుల నన్నింటిం ద్రుంచు
చు వేగంబునం జనుదెంచి దృఢతరంబైన యాసువేదుని యురస్థలంబుగా
డిలీపున వెలువడిపోయి భూమిఁజొచ్చెను. అవ్విధంబు నైంద్రాస్త్రంబు
దాకుటయు, మహాపరాక్రమవంతుఁడును, భుజాబలసహితుండును, చాతు
ర్యకలితుండును, ననేకయుద్ధంబులయందు పగరజయించి విఖ్యాతిఁ జెందిన
వాఁడును నైన సువేదుండు ప్రాణంబులు తొలంగి రథంబుపైఁబడియెను.
శౌర్యనిధియైన యతనిఁ ద్రుంచి జలవసంతుండు విజృంభించి సైన్యముపైఁ
గవిసి నిజప్రతాపంబు వెల్లడియగునట్లు నురుమాడం దొడంగుటయు విఱి
గిన తొడలును, దునిసిన మెడలును, నొగిలిన చేతులును, పగిలినమూతు
లును, నలిగిన మొముకలును, తొలగిన సొమ్ములునుంగలిగి యుద్ధభూమి
మేదోమస్తిష్క మయంబై రక్తప్రవాహంబులతోఁ గూడి చూచుటకు భ
యంకరంబై కనుపట్టుచుండె. భూతభేతాళాది గ్రహంబులు రుధిరంబులు
దావి ఫలలంబు మెసవి మహాసంతోషంబుతో విలాసనర్తనంబుఁ గావిం
చుచుండె. అమ్మహావీరునిముందు నిలువనేరక వీరసేనుని బలంబులుఁ కలంగి
యాయుధంబులు బాఱవైచి వస్త్రంబులుసడల, తలవెంట్రుకలుముడులు
వీడ భయాతిరేకంబుచే వెనుకకు మరలిమరలి చూచుచు నలుదిక్కుల
కుంబాఱిపోవఁ దొడంగిరి. అవుడు ప్రఖ్యాతిఁ జెందినవాఁడైన తనసేనాని
చచ్చుటయు, సైన్యంబులు జలవసంతుని పరాక్రమంబుఁ గాంచి యోడి
పాఱుచుండుటయు, నయోధ్యాధుండు తనదళంబుల తుదముట్టించుచు విజృం
భించి యుండుటయు వీరసేనమహారాజు గాంచి యౌర్వజాలక ప్రళయా

వసర భైరవాకారంబుతో మత్స్యనందన మకరాక్షులతోఁడి సంగరంబుఁ జాలించి తన యరదంబును జలవసంతుని డిక్కునకుఁ దోలించి వీలుగె త్తి పిలుచుచు చేపిచి బాణంబులం బురిగొల్పి మరలించుకొనివచి యతని తోఁ తలపడుటయు, నతండు వీరసేనుంజూచి యార్చి పదిబాణంబు లతని పై బ్రయోగించె. అంతట నయ్యసురవీరుండు బాణంబులను చక్రాకారం బుగా వీరసేనుని సేనలకు చుట్టుకొంగవిడిచి యాసురేంద్రుని శరంబుల నన్నిటిని తుండించి చెలరేగి బహుతరసాయక నికరంబుల నతనిఁజాలనొ ప్పించుటయు వీరసేనుండలిగి పండ్లు గొఱుకుచు "ఓరీ రాక్షసాధమా! నీ గర్వం బడంచెదనుచూడు" మని పలికి లటాలున బ్రహ్మాస్త్రంబుఁ గొని సమంత్రకముగా బ్రయోగించెను. అయ్యస్త్రంబు మహాదుగ్రాకారంబున భూనభంబుల కొకటిగాపుండుచు చిటచిట పటపటధ్వను లడరం బఱతెం చుటంగని జలవసంతుండును బ్రహ్మాస్త్రంబు నెఱింగియున్నవాఁడు కావున తానునుందొడిగి మంత్రశక్తిపూర్వకముగానభిమంత్రించి బ్రయోగించెను ఇట్లులనిరువురును బ్రహ్మాస్త్రములం బ్రయోగించుటయు బాణంబులురెం డునునొండొంటిండాకి యురగెలంకులనైన్యములునుభయభ్రాంతులై చూ చుచు యుద్ధముఁజేయుటఁజాలించినిలిచియుండగా మహాఘోరంబుగామిం టఁజోరిఁ దొడంగెను. కొంతతడ డివ్విధంబున యా మహాసాయకంబులు పోరాడి యొండొరుల మించలేక తుదకు రెండును మొపళములై మరలెను.తన బాణంబు వమ్ముగుటయుంగని వీరసేనుండాగ్రహంబుమించి తనలో "ఇంక వీఁడఃతిం జచ్చువాఁడుకాఁడు. వీనియెడల నజాగ్రతగాయుండుటమిహాలో పద్రవకరంబగు"నని యెంచి యద్వితీయంబైన శ్రీమన్నారాయణాస్త్రం

—• నారాయణాస్త్రముచే జలవసంతుండు కూలుట. •—

బునుగొని భక్తిపురస్సరంబుగా మంత్రించి వింటసంధించి విడిచెను. అవు డా మహాస్త్రంబు భూనభోంతరములునిండి మండుచు బ్రళయసమయ మహాకాళుని చందంబున నత్యుగ్రంబై వచ్చుటంగాంచి దానికిమాఱుసె ఱుంగమిచే జలవసంతుడు తొట్రుపాటుగదుర తనకుఁదెలిసిన దివ్యా స్త్రంబులన్నియు దానిపై నేసెనుకాని యవి వానినన్నింటిని నిమిషమున భస్మీకరింపుచు నెండును మరలక యత్యుగ్రముగా జనుదెంచి వీరో త్తముఁడైన జలవసంతుని వక్షంబుగాడి ప్రాణవాయువు లెడలించి బాణంబుల పై నటరెను. ఆసమయంబున దాని ప్రభావమును తత్పూర్వమువిని కని

యెత్తింగియున్న సేనానాయకులు బలాబలంబులను గర్తవ్యంబుం దెలిపి తటాలున తమతమ యాయుధంబులు నేలబడవైచి కరంబులు ముకుళించి నిలిచి "ఓం నమో నారాయణాయ, నారాయణాయ" యని స్మరింపఁదొడంగిరి అట్టుల నారాయణనామ ధ్యానముఁ జేయువారల కేకీభవముం జేయనిదగుటచే యాదివ్యాస్త్రంబు తన యుగ్రతవీడి యుపశమిల్లి మరలి వీరసేనుని యమ్ములపొదిం జొచ్చెను. అప్పటికి సూర్యుం డస్తమించుటయు నాఁటిదినంబు యుద్ధము సేయుటఁ జాలించి రెండుదెసల సైనికులును విశ్రాంతిఁ గైకొనుచుండిరి.

మఱునాఁడు మరల యుద్ధము ప్రారంభమయ్యెను. అపుడుమహామాయ మత్స్యనందన మకరాక్ష ప్రముఖులు తమబలంబులను చక్రవ్యూహముగా నిలిపి శత్రుదళంబుల కభేద్యంబొనరించి తాము ముందు నిలిచి పోరాడుటకుఁ దొడంగిరి. వీరసేనరాజును సకల సన్నాహములుగావించి రథం బారోహించి శరజాల వ్యూహంబును దాకెను. యిరుదెసలసేనలకును మహాసంగ్రామంబు ప్రవర్తిల్లి రెండు వాహినులయందుననసంఖ్యసైనికులు చావకట్టుగా నేలఁ గూలుచుండిరి తత్సమయంబున మహామాయుండు వీరసేనుని దాపునకు తేరు దోలించి యెదిరించినిలిచి బహువిధ శస్త్రాస్త్రంబులచే నమ్మహీపాలుని నొప్పించుటయు నతండుకినిసినిజపరాక్రమంబు మెఱయ నయ్యమరవీరుని బహుతరోష నిచయంబునునివారించి యుగ్రమూర్తియై పటుతర శరనికరంబులు ప్రయోగించుటయు మహామాయుండు విజృంభించి కరలాఘవం బతిశయింపగా శరసంధానమోక్షణంబు లక్ష్యులకు గోచరింపకుండ చండంబున నతి శీఘ్రముగా ననేక క్రూరనారాచములు వఱగించి వీరసేనుని తేరునుగూల్చి హయములను సారథిం జంపుటయు నతండు వేరొక్క తేరెక్కుటయునదియును విఱుగఁగొట్టెను. ఆట్లే యిరువది రథంబుల నతఁడెక్కినవు డంతయుంబొడిపొడిచేయుచున్న యాగ్రహంబుమించి యసహాయశూరుండైన వీరసేనుఁడు చాతుర్యంబున మహామాయుని చేతివిల్లునుద్రుంచి యతండు వేఱొకవిల్లుఁ గొనునంతలో తాను వేరొక తేరునెక్కి వెండియునతని వింటిని ఖండించెను. మఱియొకదానిం గొనుటయు దానిని గూడ త్రుంచెను. ఎన్నివిండ్లుగొనిన నన్నిటిం ద్రుంచి మహాభయంకరమైన యొక

— * మహామాయునితోఁ బోరి వీరసేనుండు మూర్ఛిల్లుట * —

దివ్యాస్త్రమును ప్రయోగించి తేజును నూఱుతునకలు గావించి సారథి కంఠము ద్రెంచి సైంధవంబులఁ బడనేయుట మహామాయుండు పాదచారియై కాలాంతకుని చందంబున గదాయుధంబుఁ బట్టుకొని గిరగిరం ద్రిప్పుచు సత్వరంబుగా నడుదెంచి యొక్క వ్రేటున రథాశ్వసారథుల నేలఁగూల నడచి బలంబుకొలంది వీరసేనుం గొట్టిన విరథుండైన యతండు లాఘవంబున యా వ్రేటును దప్పించుకొని తానును గదఁగొని యసురవీరు నెదుర్కొని సవ్యాపసవ్యములుగా గదం ద్రిప్పుచు వ్రేయుటయు నయ్యిరువురకును నత్యద్భుతంబైన గదాయుద్ధంబు కొంతతడవు జరిగినంతట నిరువురు నలసినిలిచి యంతలో దేఁబడిన తేరుల నెక్కి మరల సంగరంబునకుఁ దారసిల్లిరి వారిరువురుం బ్రయోగించు సాయకంబులు పర్వుటచే సూర్యరశ్మి లేక యుద్ధభూమి యంధకార బంధురంబయ్యె ఇరుపక్షముల సైనికులును తమవారనియుం బెఱవారనియుఁ జీకటివలన నెఱుంగఁజాలక యుద్ధముఁజేయుటమాని నిలిచి మిన్నకుండిరి అప్పుడొక దివ్యాస్త్రంబున మహామాయుండు వీరసేనుని శరంబులను త్రుంచి యణఁచి వారించిన యతఁడును వటులనే గావించెను. ఆవీరులయుద్ధంబు మింటనుండి కనుచుండిన వేలుపు లాశ్చర్యంబునొంది బళీ! యని మెచ్చి స్తోత్రములఁ గావించిరి. అంతలో దనుజుండు పూర్వము కాళీవరంబునఁ బొందిన మహాశక్తిం గొని విధివిహితంబుగా దానిని వీరసేనునిపై నేసెను. మహోగ్రాకారంబున నేతెంచుచున్న యా భయంకరశక్తిం గాంచి సైనికులు భయభ్రాంతులై "ఇంక వీరసేనుండు చచ్చె చచ్చె" నని యరుచుచుఁ దొరఁగిరి రాజశేఖరుం డామహాశక్తి వచ్చుటను చూచి యింద్రదత్తంబైన శక్తిని దానిపైఁ బ్రయోగించెను. రెండును నొండొంటిం దాకి పోరిపోరి విగతసత్వములై నేలఁబడియెను.

తన శక్తి యట్లు వ్యర్థమైపోవుటకు మహామాయుం డాగ్రహము నొంది శైవాస్త్రంబు నేయుటయు నయ్యస్త్రమ్ము హుమ్మను ధ్వానమ్ము రోదసీకుహరంబు నిండునట్లు ధ్వనింపుచు తనపై నృపాలుం డేయుచున్న సాయకంబుల నెల్లం ద్రుంచుచు త్వరితంబుగా నతని యురంబుం దాకుటయు నిలువఁజాలక సొమ్మసిల్లి వీరసేనుండు రథంపు పార్శ్వస్తంభమునకు చేరగిల నొరిగెను. సారథి యతఁడు మూర్ఛిల్లుట నెఱింగి తేరును తొలంగఁదోలుకొని యావలి కేగెను వీరసేనుఁ డారీతిని వివశుండై తూలుటయు విజృంభించి మహామాయుండు లేసింహమ్మై గర్జించుచు శత్రుకంఠ

రవంబుచాద్భ్యాన నడరి, కంఠము లుత్తరించియు, తలలు పగిల్చియు, ప్రేవు లూడ పొట్టలుజించియు, నురంబులు వ్రచ్చియు కాళ్ళుఁజేతులు విఱిచియు నడుములు ఖండించియు విక్రమకేళి సలుపుచున్న తునకలైన తేరులను విలవిలం దన్నుకొని ప్రాణంబులు విడుచు మత్తగజంబులును, తుటతుట నేలంజచ్చి రొంటుం గుఱ్ఱంబులును వ్రేటువ్రేటునకును చెండ్లభంగినెగిరి పడుచున్న పదాతుల శిరంబులును నెటువంకఁజూచినను గుట్టలుగాబడి నెత్తురు వెల్లువయందు తెప్పలుగట్టి పోవుచుండ యుద్ధభూమి మహా రౌద్రంబై గనుపట్టుచుండెను.

ఈతెఱంగున దానవవీరుండైన మహామాయుండు కడిమిమెఱసి యుద్ధంబు లేని పరాక్రమంబున బలంబులను నాశమొనర్చుటయు, వీరసేనుని సైనికులు దిక్కుదెసయుందోఁపక యేవంకఁగలవా రావంకనుండి ప్రాణంబులుదక్కినఁ జాలునని యఱచుచు పాఱిపోవఁదొడంగిరి. అప్పటికి వీరసేనుండు తెలివినొంది తన విధంబును తనబలంబుల దుస్థితియుం గన్నులువిచ్చిచూచి తెలిసికొని రోషావేశం బతిశయింపగా సారథిని హెచ్చరించి త్వరితముగా తేరును నడుపుమని చెప్పి, పరుగెత్తిపోవుచున్న దళంబులకడ్డముసొచ్చి నిలువరించి ధైర్యముఁజెప్పి పురికొల్పి మరలించుకొని వచ్చి మరల నెదిరిబలంబులం గవియించి తనకడిమి మెఱుంగఁబడ నిరంకుశముగా వర్తించుచున్న మహాయోధుండైన మహామాయునిమార్కొని నిలిచెను వారికి మున్నువలె మరల నతిఘోరంబైన యుద్ధంబు ప్రారంభమయ్యెను. వీరసేనుం డాదనుజుం డలంతివాఁడు కాఁడనుట నెఱింగి వాని నెట్లయినను వధింపక విడువకూడదని తనలో నిశ్చయించుకొని యుగ్రశ

— వీరసేనమహీపతి శక్తినిప్రయోగించి మహామాయుని జంపుట —

రంబుల నతని నొవ్వఁజేసెను. మహామాయుం డతని యస్త్రంబులనన్నింటిని నడుమనే ఖండించి మహోపలంబనెడి యొక దివ్యాస్త్రము నభిమంత్రించి విడుచుటయు నది మిక్కిలి భయంకరముగా గండశిలలు వర్షించి నృపాలునిబలంబుల నాశమొనరించుచుండ నందొక్క మహాశిల పైఁబడుటంజేసి వీరసేనుని యరదంబును, హయములును సారథియుం జూర్ణంబయ్యె. దానిచే నయ్యవనీపతియుం జచ్చియే యుండునుగాని యదృష్టవశమున యాకొండ తన రథంబునకు సరిగా వచ్చుచుండుటంగని చాతుర్యవంతుఁడయిన భూపాలుండు కడు లాఘవంబున తటాలున రథంబుపై

నుండి తన్నసురికి ప్రాణాపాయంబును తప్పించుకొని బ్రతికెను. ఇట్లతండు తప్పించుకొని మహామాయుని సామర్థ్యంబునకుఁ దనలో నెంతయు నాశ్చర్యమునొంది ఇంద్రదత్తంబైన యుగ్రశక్తిఁ గైకొని "యీయసురుండు దీని వలన నిశ్చయముగా చావఁగలం" డని యెంచి విధిక్రమంబున దానిని ప్రయోగించెను. ఆశక్తి యఖిలభూత భయంకరంబై ప్రచండ దీప్తులచే దిక్కులు వెలిగించుచు వహ్నిజ్వాలామాలికలు నభంబుందాక ముంచుచువచ్చుటంగని దనుజవీరుండు జడియక తన యెఱింగిన యుత్కృష్టంబులైన శరంబు లెన్నియో ప్రయోగించి దాని నడంపఁ బ్రయత్నించెను కాని దేని వలనను నది మరలక తనపై వచ్చు సాయకప్రకరంబులను భస్మీకరింపుచు విస్ఫులింగములంతటను వ్యాపింపుచుండగా జఱతెంచి శూరాగ్రేసరుండైన మహామాయుని కంఠంబును ఖండించి యోజనము దవ్వు మింటికి శిరంబు గొనిపోయి విడిచి తీవ్రనక్రిందికివచ్చి భూమిఁ జొచ్చెను. ఆశిరంబుపై నుండి పర్వతము చందంబునం గూలుటయు నిరువాగులను పెక్కండ్రు సైనికులు మడిసిరి. మహామాయుండు మడియుటయు వీరసేనుండు మహోత్సాహముతో సింహనాదంబుఁ గావించి విజయశంఖమునొత్తుచు తనబలంబులను విపక్ష సైన్యంబులమీఁదికి పురికొల్పిన, ధైర్యోత్సాహంబు లతిశయింపగా నరపతి సైనికులు చెలరేగి మిక్కిలి వీరావేశంబుతో శత్రువులను ధ్వంసము చేయుచుండిరి. ప్రసిద్ధుండైన మహామాయుండు మడియుటకు వినినంత శత్రుఘ్నుం డతని మరణంబునకు చింతించి వీరసేనుని ప్రతాపసామర్థ్యంబుల కాశ్చర్యంబునొంది తమ దళంబులం బరబలంబులు నాశమొనరించుటకు సైరింపక మిక్కిలి క్రోధమును జెంది యంతట తానే వెడలి వీరసేనుని గర్వమునడంచి, యాగాశ్వమును విడిపించుటకు నిశ్చయించి తనయొద్దకువచ్చియున్న సుత్సానందన సుకరాంతు ప్రభృతులం జూచి క్రోధ తామ్రాక్షుండై యత్యుగ్రమగు మాటలతో నిట్లనియె.

"ఓయీ వీరులారా! ఒక మనుష్యుండు కడుశూరులైన పెక్కండ్రు రాక్షసులను రాజులను వధించి గర్వంబువచ్చి చెలరేగి యడ్డులేక ప్రవర్తించుటం దలంపగా మిగుల నాశ్చర్యము కలుగుచున్నది. ఆ వీరసేనుని ప్రతాపమున కెంతలేని వారును తాళఁజాలక యతని క్రోధాగ్ని కాహుతి యగుచున్నారు. అతఁడు సామాన్యుఁడని యోజింపరాదు. ఇంతటి శక్తియుండుటవలననే నిర్భయముగా మనమఖాశ్వమును పట్టి బంధించునట్లుచేసెను

కానిండు, హానిశక్తి యెట్టిదైనదియుం దెలిసికొనవలయుఁగాక. ఇంక మీరెవ్వరు గెలనితోడ సంగరముఁ జేయఁ దలంపకుఁడు. నేనేపోయి యతనిని సేనాసహితముగా నాశముఁజేసి సైంధవముం దెచ్చెద" నని చెప్పి రణోత్సుకుం డయ్యెను. రామానుజుని కోపంబును గాంచి యెవ్వఁడును నేదియుం బలుకుటకు ధైర్యము లేనివాఁడై యున్నయున్న వారిలో ప్రతాపవంతుఁడైన కాలసిద్ధుండను వాఁడు శత్రుఘ్నునకు నమస్కరించి ముందువచ్చి నిలిచి యిట్లనియె.

— కాలసిద్ధుండు శత్రుఘ్నుని యనుమతిని యుద్ధమునకు వెడలుట —

"మహాప్రభో! దైవవశంబున కాలంబుదీఱి బలవంతాదిమహావీరులు యుద్ధరంగమున మడిసిరి వారు సామాన్యులు గానట్టి నిజమే కాని, యాయువు చెల్లినవు డెంతటివాఁడైనను కానేమి చేయఁగలఁడు? చావకుండ వశమగునా? అట్టుల వారు మరణించిరని మీయొక్క శత్రువుల గెలువఁగలవాఁడెవ్వఁడును లేఁడని యెంచి న్యాయముగా మీరే సంగరమునకుఁబోవ నెంచుట మావంటివారి నవమానించుటయగును. వారుచచ్చినంతనె మేమును జచ్చినామా? ఎంతటివారము మేము మీయొద్దనుండెడి యీయోధులలో నొక్కఁడొక్కఁడె లోకంబులన్నియు జయింపఁగల మహాసమర్థుఁడుగాని యుల్లంఘించుట నెవ్వఁడును లేఁడు. రామచంద్రానుజా! మీకు మా వినయంబున నన్యథా భావింపఁగూడదు. ఇదిగో! నేను సంసిద్ధుఁడనై యున్నాను మీయాజ్ఞయొసంగిన చాలును. ఆవీరసేనుని మదంబడంచి వానిని వానిదళంబులను మొదముట్టఁజేసి జయంబుఁ బొందుటకు నేనొక్కఁడనే చాలుదును. అతఁడు లెక్కలోనివాఁడు కాఁడు. సందేహింపక నాకాజ్ఞ యొసంగుఁడు నాప్రతాపమును భుజాబలమును బ్రతివీరులు దయితోము మెచ్చునట్లుగాపించి మన హయంబును విడిపించికొనివచ్చెద. మాకందఱకును నేతలైన మీరే యుద్ధంబునకు పోవుట యుక్తము కాదు. అట్లు పోవలసిన యగత్యము కలుగదు. నామనవి సంగీకరించి మీయుద్దేశమును మార్చుకొని నన్ను బంపుఁడు నిశ్చయంబుగా వీరసేనుండు నాచేఁ జావఁగలఁడు. అన్యథా యోచింపవలదు" అని ధైర్యమును, గంభీరమును వ్యక్తమగునట్లు వీరాలాపంబులు పలుకుచున్న కాలసిద్ధుని వాక్యంబులువిని శత్రుఘ్నుండు సంతోషించి "వీరోత్తమా! మీరు బలహీనులనియు, మీవలన యుద్ధమున జయము గలుగదనియు నెంచి

నేను స్వయముగా సమరంబునకుఁబోవఁ దలంచలేదు. మిమ్ము నేనవమా
నించుటగా భావింపవలదు. మఱి నేనుబలనగా మహాశరాక్రమణంబునైన
జలపరంపరాసులు మడియుటచే, యూహిరకేనునియుండేదికదా మహీనుగ
లిగి యుండునవియు, కావునసే యతఁడు మన యోధులను సంహరింపఁ
గలిగెననియు, వశిష్ఠవానితో యుద్ధముఁజేయుటకు నీకుఁగో మఱినేవవిని
జంపినను. శౌరి వాశిష్ఠగలదోషమనియు నెంచి. మీకు కీడుగలిగించుట శిష్ట
ము తేక నేనే యతని మార్కొనఁ దలంచినాఁడ. నీవిక కారణము మఱి
యొకటికాదు, నాయుద్దేశము మీకు యుక్తముగా తోఁచనిపక్షమున
నేను నిర్బంధింపలేదు. నీవసహాయశూరుండవనుట నేనెఱుంగుదును. ఎంత
టికైనఁ జాలుదువు. నీవు కోరినప్రకారముగా నాజ్ఞ నొసంగుచున్నాను.
బలసహితుండవై చని నెదిరించి శత్రువును జయించి కీర్తినిపొందుము. శ్రీ
రామచంద్రుని దాసులైన మన కపజయము కలుగ నేరదు. తడవుఁ జేయక
క ప్రయాణమగు” మని చెప్పెను అచ్చటఁగల యోధులందఱును. కాల
సిద్ధుండు తప్పక జయమును పొందఁగలుగునవియు మహావీరుండనియు
బిగ్గర యతనిని పలుతెఱంగుల శ్లాఘించిరి. కాలసిద్ధుండు శిక్షించిన యను
జ్ఞానము గలవాఁడై శత్రుఘ్నునకు మ్రొక్కి కొందఱు సహాయముగా
రాఁగా గదను నానా శస్త్రముఁ జేబూని మ్రొక్కి సంగరవాద్యధ్వని తెరం
గా మహోరభసంబుతో ప్రయాణంబై తత్సంగ్రామ సన్నద్ధంబై యున్న
విరోధిసైన్యమును చేరనరిగిరి తానును.

— కాలసిద్ధ వీరసేనుల యుద్ధము. —

అపు డుభయబలంబులకును ఘోరంబైన సంకుల సమరంబు ప్రవ
ర్తిల్లెను. రథికులు రథికులను, నాశ్వికులాశ్వికులను, పదాతులు పదా
తులను మార్కొని పిడుగులయట్లుఁ పోరఁదొడంగిరి. రెండువైపులను, ననేక
రథంబులు గూలెను. పెక్కువారణంబులు మడిసె. ననంఖ్యాకములైనసైం
ధవంబులు చచ్చెను. లెక్కకెక్కుడుగా కాల్బలంబులు హతంబయ్యెను.
రక్తములు కాలువలుగాఁ బాఱఁదొడంగెను, ఏవంకఁ గాంచినను. ఖండితమ్రో
గుఁడును, నానాంబుల గుట్టలును, ప్రేవుల కుప్పలును తలల దిబ్బలును,
దక్క మఱియొండు గానరాక భూతప్రేత పిశాచ బ్రహ్మరాక్షసాదిగ్రహం
బుల కాటపట్టయిన సమరభూమి మహాభయంకరమై కనుపట్టెను. కాల
సిద్ధుండు విజృంభించి నాగశరంబుల తుంగిఫలంబులం ప్రేరంచిన తెఱంగున

ఖండించి, బిగియార్చి చుట్టంగాంచి యాగ్రహంబుఁజెంది వీరసేనభూపాలుండు తన రథంబు నతని కట్టెదురఁగాఁ దోలించి యుగ్రమూర్తియై మహోగ్రాని నిసితాస్త్ర నికరంబులఁ బ్రయోగించి నొప్పించిన యూధరావరుండగు కాలసిద్ధుఁ డలుకమీరి పండ్లు గొఱుకుచు ''ఓరి వీరసేనా! ఇంతతడవు నీకొఱకే చూచుచుంటిని. కాలవశులైన బలవదంతాపముల నలుగురనుజంపి నందువలన నెంతయు లేదవితటంచి గర్వించి యుండెదవు గాఁబోలు. ఇదె నన్ను చూడుము. నీపాలిటికి మృత్యుస్వరూపుఁడనై వచ్చియున్నాను. ఒకింత తడవు తాళుము. నా అగ్ని దీప్తివేగమ్ము శరీరకంబుగా సమస్త కతిథిని గావించెదను, నాబారి బడినవాఁడు సుఖముదక్క నీకుఁ గలుగఁబోదు డిఫలము లేదు జామీ!'' యని కోపంబుగదురఁబలికి యతండు తనపై నేసిన శరంబుల నన్నిటిని తునుకలుగా ఖండించి యార్చెను. అదిచూచి వీరసేనుండు రోషంబు రెట్టింపగా ''రాజసాధమా! నీకింత గర్వము తగునా? ఛీ! నీవో వెఱపు? ఘోర ప్రతాపమునఁ జలసిరియున్నచో శీఘ్రముగా తొలఁగి చని నీ ప్రభుండైన శత్రుఘ్నుని నుఱుకుజొచ్చి బ్రతుకుము. నీప్రల్లదంబులు విని నేను భయమొందెదనని వాఁడనని తలంపకుము, ఇంతకుమున్న నీకన్నను మిన్నలైనట్టి యుద్ధభోక్తలు పలికి నాతో యుద్ధమునకు దొరకొనిన మీవారి గతి యెట్లయ్యెనో తలంచుకొనుము, కాలసిద్ధుండవైన యోరి కాలసిద్ధా! వారు పోయిన మార్గముననే నీవును బోవలసినట్లు విధాత నీనుదుటలిఖంచియున్నాఁడు గాఁబోలు, ప్రేలెదవేల? మాటలవలన నేమి ప్రయోజనము గలదు, శూరుండవైనచో నలరిచెప్పెదుఁ జూపుము పోరాడుము. వివేకములేని మాటలు బలుకకుము. నీకిపు డింత కాలము జీవించుటకు వలనే సాహసించి నాయెదుట నిలిచియున్నాఁడవు. తుదిగ నేపు మాటలింక నెంతవరకు బలుకఁ బోయెదవు? గడియకాలములో నీవునుమట్టు పెట్టి శత్రుఘ్నుఁడు నమ్మియుండిన మోహనాంగ్రములో ముంచి నొక్కండు చెప్పఁజాలకుండ దెలియునట్లు గావించెద'' నని యుగ్రంబుగా ధీరముగా బలికి నిసితాస్త్ర నికరంబులు వడిగింపి నొప్పించిన కాలసిద్ధుండు గినియ యతని శరంబులు యురువడిన దంచి త్రుంచి నుంచి క్రూరనారాచంబుల మైగాడ నేసి యాసుగదురనడపడి పడునైయు ప్రద్దరంబులేసి భుజంగంబులను సారథిఁ జంపి తేరునూఱు శకలంబులొనరించెను, అంత భూకాంతుండు కాలాంతకునియట్టువున కనులనిప్పక లుప్పతిల్ల నొండు తేరెక్కి మిక్కిలి వాడియైన యమ్ములు భల్లంబుల

చేయుటయు డిల్లవోయి కాలసిద్ధుండు శటాలునం దెల్పిరి యిప్పుడ నీప్రాణవాయువు లెడలించెద నతిశయించిన నాప్రతాపం జూడుమని పేరువాడి మూడుసాయకంబు లేయుటయు నాయస్త్రముల నుసిమి తనకు మున్ను మునివరుండొకం డొసంగియున్న నిస్త్రింశంబును ద్రిప్పి విసరివైచుటయు నది గని కాలసిద్ధుండు ప్రక్కకొదిగిన యాశ్వపాణంబు హయసూత సహితముగా నరదంబు భగ్నంబుఁగావించె, కాలసిద్ధుండు వేఱువేఱ నారోహించిన యునికి సయితము వీరసేనుండు ధ్వంసముగావించె, అట్టియెడ నవ్వీరుండు ఖడ్గహస్తుండై నృపాలుని రథంబుమీఁదికి మడవుకేసుంగునై కి లంఘించు కొదమసింగంబువలె నెగసి యత్యుగ్రముగా దారుణాసినేయు నంకించిన యమ్మేటివీరుండైన నరపతి యాకత్తిని తుత్తునియలుచేసి గంగైకొని హస్తలాఘవంబుమెఱయ మస్తకంబుపై వ్రేయుటయు నొక్కింత తొలంగి కాలసిద్ధుం డావ్రేటుం దప్పించుకొని దిగ్గన తేరుదిగ్గనురికి తానును రథారోహణంబుఁ గావించి మంచిబాణంబుల నేసి సైపరుపుంజించి వీరసేనుని విల్లు ఖండించిన నతండు వేఱొకటిం గొనియె. నటుల నెన్నివిండ్లను గొనినను ద్రుంచుచున్న కోపం బతిశయించి గదనుగొని యరదంబుపై నుండి క్రిందికిదుమికి కాలసిద్ధుని నూరుకాండంబుల నదియుఁగొట్టి వచ్చుటం గని యతండును గదంబట్టి భూమికిదిగి యెదుర్కొన్న యిరువురకును ప్రచండంబైన గదాయుద్ధంబు ప్రవర్తిల్లెను, కొంతతడవిటుల వారలుబహుచాతుర్యంబుగాఁబోరి పిమ్మట ముష్టాముష్టి బొడిచి పెనంగఁదొడంగిరి. ఆ సమయంబున కాలసిద్ధుండు మహోగ్రుండై యార్చి శటాలున వీరసేనుని పట్టుకొని యొట్టిట్టు కదలనీక పట్టువదలక నెట్టన తనబలంబు పెంపున చుట్టి మీఁది కెగరవైచె. అపుడు వీరసేనుండు మేఘమండలమువరకును మీఁదికిఁబోయి గిరగిరం దిరుగుచు, నచ్చటనుండి క్రిందికివచ్చి యతనిపైకు లాహాకారములు చేయుచుండగా గుభాలన క్రిందఁబడి మరణతుల్యమైన

—* కాలసిద్ధుడు వీరసేనుని మూర్ఛనొందించి విజృంభించుట. *—

మూర్ఛనొందెను. అతీయుని మహావీరుండైన వీరసేనుండు మూర్ఛాక్రాంతుండైనంత కాలసిద్ధుండమితోత్సాహంబున సింహనాదముఁగావించి విజయశంఖారావంబున దిక్కుల ప్రతిధ్వనులు గలిగించి గొఱియల మందం జొచ్చిన కోరవులియుంబోలె సైన్యంబులంజొచ్చి పీనుగుం బెంటలు చేయుచున్న యమ్మేటిశూరునిధాటికి నిలువలేక భీతిల్లి వీఁకఁ జెడి సైనికులు

చేసాత్త్రి త్రొక్కువారును, భూమిపై సాగిలంబడువారును, వస్త్రంబు లూడఁగా బరుగెత్తువారును గతి దప్పియున్న యాయుధంబులు నేలఁబడ వైచి చేతులు మోడ్చి కొత్తువారును, శరణుశరణు రక్షించు రక్షింపుమని యఱచుచు ప్రార్థించువారును, నై దేవంతగలవారాదిక్కునుండివచ్చి పటాపంచలై ఛిన్నాభిన్నములై, యథాయథలై, ఎటుమరలివాఁడటు లనే తిరిగిచూడక యూపిరియున్న నుమ్మానమ్ము కొనియైన జీవింపవచ్చునని యెంచి పరవఁదొడంగిరి.

మహీవల్లభుండు మూర్ఛిల్లుటయు సైన్యములు నానాముఖంబులను నిలువలేక చెల్లాచెదరులై పోవుటయు పరసేనలు విజృంభించి తమదళం బులఁ బోనీక చుట్టుముట్టి నేలఁగూల్చుచుండుటయుఁ గాంచి వీరసేనమహీ పాలుని కుమారులు నాలుగు రొక్కుమొత్తముగా సాయుధంబులైన రథంబుల నారోహించి కాలుని యనఁగారమూర్తులయి తోఁచినట్లు సన్నద్ధులై యుద్ధంబునకు వెడలి పాఱిపోవుచున్న సేనలకడ్డంబుసొచ్చి నిలు వరించి ధైర్యంబుఁ గల్పించి మరలఁ బురికొల్పి మరలించికొనివచ్చి యత్యు గ్రముగా శత్రువులదాకి భూమ్యాకాశంబులు తెలియకుండులాగు బాణ వర్షముఁ గురియించి చీకట్లు కలుగునటుల గావించిరి. ప్రతాపంబున తమతం డ్రికిఁ జేసిపోయినవారైన యాన్నృపకుమారుల దాడికోడి యెదిరిసేనలు దానవ వీరుండైన కాలసిద్ధుని మఱుఁగున కొదిగెను. ఒకవైపున మత్స్యానందన ప్రముఖులును మంత్రియొక్కదిక్కున పురోహితుఁడు మొదలుగాఁ గలవారును శస్త్రాస్త్రజాలంబుల బాలెంచుచుండగా ఘనధైర్యంబుతో నుగ్రముగా పోరుచున్న నృపనందనుల ప్రతాపంబును కాలసిద్ధుండుగాంచి వెఱవకుఁ డని తనకుఁ బాఱుగుఁజొచ్చిన సైనికులకు ధైర్యంబుఁ జెప్పి వారి నదిరించిన రా జకుమారకులకును నతనికిని పోరు ఘోరంబయ్యె. తానొక్కరుండయ్యు జంకక సాహసవంతుఁడైన యా దానవవీరుఁడు బహుళనారాచంబుల

* కాలసిద్ధుండు వీరసేనుని నందనులం జంపుట. *

వారినందఱనొక్కొ యార్చి శరంబులఁ బేర్చియేచి యలయించిన వారలా తనిప్రహరంబులఁ దిప్పి బాణంబులేసి ఖండంబులుగావించి దేవతలును యి తమాశ్చర్యంబుఁ బొందులాగున పోరు జేయఁగ నొక్కడొక్కడును నిలువ డై చేసినాడితూఁపు లేక కాలంబున విండ్లసంధించి చుట్టుముంజేరి ప్రయో గించుటయు తచ్ఛరవికారంబులాకి శరీరంబున రుధిరధారలు సాగుచుం


టగా నెత్తుట స్నానముఁ జేసినవాని వడువున గనుపట్టుచు కాలసిద్ధుండు ద్దండత నుగ్రకాండంబులఁ బఱపి నృపసుతుల తూపులం దునుముచు వారిపై జెక్కుతూపులు ప్రయోగించుచుఁ వాఁడు పెక్కండ్రును తానొక్కండు నగుటజే ఏకకాలంబున చుట్టుకొనిన వారిని నొంపసాధ్యము గాకున్న యావీరుని తీఱుగని కాలసిద్ధుం డింక రాజకుమారులచే మడియుట సిద్ధంబని యందఱును భావించి యుత్సుకవాంఛల పోరును గనుచు నిలిచిరిఁ అయ్యెడ నమ్మహా మేటిజోదు వీరసేన కుమారులు తన రథంబును హయసూతులనుం బొలియించిన పాదచారియై మెలకువ నంపున దివ్యాస్త్రంబుచే నందఱం జెండఱి వందఱమగునట్లు బిట్టేసిన నాట్టుముండిన వారంట్టిట్టునై యొకటట్టునకుఁ జేరుటయుఁ నదియెట్టులని సత్వరముగా మఱియొక సన్నద్ధంబై యున్న రథంబు నారోహించి, మించి యొక్కొక్కని నొక్కొక్క సాధనంబుచే నాశ్వసిల్లఁజేసి వారి యాందు రథంబులును, నూత సైన్య సహితంబుగా నేలఁ గూలఁజేయుటయు నతని శర ప్రయోగ చాతుర్యంబు నెల్లవారును మెచ్చు యాశ్చర్యంబును స్తోత్రము గావించిరి. నృపకుమారులు విరథులై, పుండయుండెడుల నక్కడకొకయి తము తడవు గలుగనట్లు కాలసిద్ధుండు పఱగించుచున్న ప్రదరంబులు శరీరంబులు గాడి నెత్తురు లుఱులుచుండ ధైర్యంబున నెదిరించి గదాఖడ్గాది సాధనంబులు గొని యుద్ధరుటయు, నయ్యసుర విపులంబు వడిగా వారల రెండు వడఁజేసి పరవీర భయంకరమైనట్టి, సజేయంబునగు రామాస్త్రముం బ్రయోగించె.

అమ్మహాస్త్రంబు వింటినుండి వెడలి నిమిషమాత్రంబున నొక్కటి వదియై వరినూఱై, యాఱు వేలయై పదివేలై, లక్షయై, కోటియై యసంఖ్యాకంబులైన భూపాలకుమారుల నందఱును సమ్మోహించి మరల బ్రహ్మశౌర్యవంతులై భూపాలకుమారులనందఱును సంహరించి మరలి వచ్చి యంబుల పొదం జొచ్చెను. చూపరులు తాము తత్పూర్వము తలంచినట్లుగాక కాలసిద్ధుం డొక్కఁడే యెయ్యది నందఱు విరుగం జంపుటం గని పరమాశ్చర్య మగ్నమానసులై "అహా! ఇది యద్భుత యుద్ధము" మని మెలుంగత్తి యాడిచి కలకల ద్రోసంగిరి, ఈప్రకారముగా కాలసిద్ధుండు రాజనందన శతంబును సంహరించి విజయుండై యుత్సాహంబుమీఱి గర్జిల్లుచు, విజయశంఖమును పూరించి దమదమ బాణంబులచేఁ

గమిసెను, అత్తఱి సమితధైర్యముగలవారై యతని సైనికుల లక్ష్యముగా శాత్రవుల నుసుమాడి విక్రమించిరి, భూవిభుండు మూర్ఛిల్లి తేరి తేపక యుండుటయు, తత్సమానులైన యంతట నృపపుత్రుఁడు లొక్కసారిగా బలంబటి సమరంభూమిలో నొఱుగుటయుం గాంచి మిక్కిలికోపించి రాజభక్తిగల వీరసేనుని మంత్రులు మహాబల పరాక్రమముగలవారును, గొప్ప యుద్ధములందు పోరి పగరనుగెలిచి యున్నవారును, సంగరముఁ జేయుటయుం బారోహించి ససైన్యులై భూమిగ్రక్కదల మహారథమును రథంబు లారోహించి ససైన్యులై భూమి గ్రక్కదల మహారథులును నెదురించి లవునేనల చీల్చి చెండాడుచున్న శత్రుబలంబులం దాకి వీరమూడు సద్దుడవిల్లి వివిధాస్త్రంబులును బఱగింపుచు వేడిమి జూపఁదొడం

— కాలసిద్ధుండు వీరసేనుని మంత్రులను జంపుట, —

గిరి. వారి ప్రతాపంబుంగని వారిచే విడువఁబడుచున్న సాయకంబుల యురువడికి సైఁచి యెదిరించి నిలుచుటకు సాధ్యముగాకుండుటయు వెనుకకొదుగుచు కాలసిద్ధుని బలంబులు సాయమై విచ్చుటయు, సర్పములైన యామంత్రులు భయంకరములును, నద్వితీయములునైన పటు భల్లంబులం గొని యేదియు యెదవని చలరేగి వేగంబుగా ప్రయోగించి ప్రమ్రగ్గించుచున్న సైనికులు కన్నులు చెదరియు, పవ్వులు వదిలియు కరచరణంబులు తెగిపడియు వికలాంగులై యేడు పందలు గుప్పుచుండగా దేహంబులు సింహనాదంబులు గ్రుచ్చికొని యుండ నొచ్చిపుచ్చినవెన తడవులేక కాలసిద్ధుని మొఱగుఁజొచ్చి "చచ్చితిమి చచ్చితిమి యుద్ధంబుసొచ్చి ఏమ్ము రక్షింపుము రక్షింపు" మని పలుకుచున్న వారిదీనాలాపంబులువిని సుస్థిరంగని ప్రత్యంపు కాలానలుండునుం బోలె సుగ్రాకారంబున తేజమంత్రిద్వయంబును దరియఁదోలించి విక్రమించి యొడ్డగించుచుండు వారికై నడుమ మారొక్కతి చుట్టుముట్టి రెయొక్కప్పడి మహాశస్త్రంబులపై భోరున వర్షించు మేఘంబుల వడువున బాణ సమూహంబులం గురియుచు "ఓరీ! రాక్షసా! పాపనా! కాలసిద్ధుండనెడి వాఁడవు మూఢా! రింతజేసి యుపాయంబున తరుమట్లకై సిద్ధమై యున్నవాఁడవు నీవునా! ఇంతటితో నీయాకేవలు గెలంకుల జాగుచుండుటయు ఎట్టులు ఎట్టులం దెలుసం బోలె చిక్కితివి కింక నెందుబోఁగలవు! కాలమాసన్న మగుటచే పలనసే మాకెదురై నాఁడవు



హనుమంతుడు సీతకు ఉంగరము ఇచ్చుట.

పాతిపోపక శూరధర్మంబును పాటించి తుదకాలము నిలువుము. నీయుమవు
తెడబాపి వీరసేనునకు సంతోషము గలిగింపవలయు

ఏమరియుండె యుట్టోపమున వీరుండు మూర్ఛిల్లెను. అది
యొక గొప్ప కార్యముగా భావించి, యతని పుత్రులు వసవాక్రమించి
నీకంటె లోకంబున మిండని పోటుబంటు లేడని యున్నారు పుత్రకా
ళకులు. నీ గర్వంబు నడంచి రాజునకు నిష్టంబగు నశ్వదీర్చి యతని మన్న
నకు పాత్రులమయ్యెదమని బింకపు మాటలు పలుకుచున్న వారి పలు
కులు విని కాలసిద్ధుండు పకపక నగి "వెడగులారా! మీరా? నన్ను జ
యింపగల శూరులు. సిగ్గుచెడి యొళ్లుమరచియున్నాడు. ఇంక కొన్ని నిమి
షములలో తనువులు దొలంగబోయెడి వారగు మీరిట్టి వ్యర్థంబున దంభో
క్తులు పలుకుట మిక్కిలి హాస్యాస్పదము కాదా? మీ రాజకుమారులు
పోయిన తెరువునకే మిమ్ము నంపుటకు నిశ్చయించితిని మాటలవలన నేమి
ప్రయోజనము? శక్తికలిగి దేని నిలిచి పోరొనరింపుడు. అది శూరలక్ష
ణముగాని యిటువంటి ప్రల్లదంబుల నెవ్వరును మెచ్చ" రని చెప్పి కఠో
రంబులైన శరంబులంగొని యొక్కొక్కని నేడేసి తూపులేసి నొప్పించిన
వారలు బంటకపోటుగా, నైంద్రంబును, వారుణంబును, వాయవ్యంబును,
నాగ్నేయంబును, రౌద్రంబును, పైశాచంబును, కౌబేరంబును, రాక్ష
సంబును, గారుడంబును, అర్ధచంద్రంబును, నను నామంబులుగల దివ్యా
స్త్రంబు లతని మీదంబున నొకసారి ప్రయోగించిరి. దివ్యాస్త్రవేత్తయైన
యా కాలసిద్ధుండు వారు తన మీదనేసిన భల్లంబులకు మారుగా నా
యా యస్త్రంబులనే ప్రయోగించుచుండ, నవి యొండొంటిం దాకి, సమా
నబలంబున మటుమట ధ్వనులతో గొంతతడవు పోరాడి తుదకన్నియు నిస్స
త్వంబులై నేలబడియెను. అంతట మాంత్రికుడగు కాలనిశక్తి రాక్షసత్వము
నొంది మంత్రయుక్తములగు పెక్కులు తీక్ష్ణ బాణంబులు విడచి యుద్ధవీరుని సార
థింజంపిన కాలాంతక తుల్యుండైన కాలసిద్ధుండు తేరును తానే నడుపు
కొనుచు వారి నాటుకంబులు విరుగగా ఖండించి పేరువాడి ములువాడియై
న భల్లంబుల నొత్తుల్లు చల్లుబడి చిల్లులు చల్లున నెత్తురులు వెల్లిగొను
తెగుటయు శౌర్యంబును నేర్పును దనర్ప ప్రయోగించి రథంబుల విఱిచి
గుఱ్ఱంబుల చంపుచు, సారథుల చంపుటయు రోషముగొని వారలు నే
లను తెరువబడి నారోహించి క్రూర నారాచంబులచే శరీరంబున రక్తధారలు

గారంజేసి యులంచిన కాలసిద్ధుఁడు మిగుల నొచ్చి కన్నుల విస్ఫులింగములు లేయుచుండ మండ్రుగొనుచు, పరాభూతుండై నదియును దనకు యుద్ధంబుల యందు జయంబు గలిగించు నదియునగు మహాశక్తింగొని, వారిపై ననుం ద్రికముగా వేసిన యుగ్రశక్తి యతిభీల వహ్ని జ్వాలికా మాలికా వ్యాప్త దిగంతరయుంబుగా నఖిల ప్రపంచం బంతయు దహించు ప్రచండ బడబానలంబు రీతిం జనుదెంచి ఘోర కీలావళులెగసి యామంత్రి దళంబులను సమీపమున నొక్కొక్కటిగా భస్మీకరించెను. దానివిధంబున ప్రయత్నములు సంతోషంబుఁ జెంది కాలసిద్ధుండు సింహనాదంబుఁ జేసి యంత స్వర్ణంబగు బంగరు శంఖంబును పూరించి లెక్కయిబ్బందిన దిగంతములు ప్రతిధ్వనులిచ్చునట్లు చేసెను, ఈవిధమున కాలసిద్ధుఁ మంత్రుల జయించి యొకింత త్సాహంబును బొందుచుండ నిలువక గజసేనఁజొచ్చి తదారోహకులైన యోధుల నెదుర్కొనుచు యుద్ధము విహారం బొనరించుచుండెను. అప్పటికి పరసేన యందున ప్రాణాఘ్నతేరి యుద్ధ ప్రకారంబులయుం దన వారినెల్ల నెటులకేని కుమారులును మంత్రులుం దెగుట విని దుఃఖించి కొంతవడికి ధైర్యమువహించి సింహనాదముఁ జేసిన యా కాలసిద్ధునిఁ జంపి కాని నిలుపుదునని లేనిచో శపథముగావించి మహా క్రోధముతో రథారోహణంబుఁ జేసి కాలసిద్ధునితో సంహారకేళినలుపుచున్న వారలఁ గలయంబడి నకి తేరుఁ దోలించి యుద్ధం బొనరించి "ఓరి కాలసిద్ధా! నేను మూర్ఛిల్లియున్న సమయంబున శక్తి నంతయు వినియోగించితివి. గాని యిప్పుడనుభవింపుము! ఇంక నిశక్తులు నా ప్రతాపంబులును లోకులు స్వప్నమునగు ననుకొందురు గాక. నేఁటితో నీవు కాలునింటికైన"దని పలుకుచు వింటు బాణంబులు సంధించిన కాలసిద్ధుండు నవ్వి "వడగా! ఇంతకైన నను బుద్ధిఁ జెప్పితివి నా మహాశైర్యమును బడ్పించి వర్ధిల్లు మహారాజా! ధనముఁ జొచ్చి నీశౌర్యంబులు నాయొక్కయు నీయొక్కయుం బ్రాణములు కానవచ్చుదు.

కాఁడేని సర్వమును నాశముగావించి నీపట్టణమున కేఁగుఁగోష్టి మహాయుగాశ్వమును గొనిపోదు నటంచుఁ బాసి సకల యుగ్రంబులైన శరంబుల ప్రయోగించి పరసేనల నుక్కంబు సలిపి రథంబు నటులకుఁగొట్టిన యతండు వెఱగంది తేరునక్క యుత్కంఠ గావించెనై బాణతూణ్పులచే కా

— వీరసేనుని కాలసిద్ధుండు కూలుట. —

లసిద్ధుని దేహంబంతయుం జిల్లులు పడగొట్టుటయు నతండు దలుకనొంది కడు భయంకరంబులైన నాయకంబులు పరగించి యుమ్మలికి వీరుండైన వీరసేనుని విల్లు ద్రుంచిన యతండు మిగులంగినిసి యొండు విల్లుంగొని తీక్ష్ణ శరంబులు నాటించి నొప్పించుటయు వెడదీయు జలంబు దలచి యస్త్రంబులు తూమకలుగావించి మరియు నాగ్నేయాస్త్రం బేసిన వీరసేనుండు దానవ దానిని ఖండించి వాయవ్యాస్త్రంబు బరపెను. కాలసిద్ధుడును నట్లన దానిని నయ్యస్త్రముచేతనే నివారించెను. ఇంకొకటిలు ప్రయోగించు, నాయకముల నొండొరులు త్రుంచుచు పరస్పర జయాభిలాష యతిశయింపగాం గొంతతడ వారల ఘోరంబుగా బోరుచుండిరి. అపుడు వీరసేనుండు విక్రమించి పెక్కుదినంబులుగా నుపయోగింపక యుండినమహాశక్తి నతిభయంకరమైన దాని నభిమంత్రించి విడుచుటయు నయ్యద్భుతశక్తి ప్రళయకాల మేఘ గర్జారవంబుతో వెలుపలికి వచ్చుచు, తనపైంగాలసిద్ధుం డేయుచున్న యుత్కృష్టతరంబులైన యస్త్రంబు లన్నియుసు దహించి తీవ్రంబు బరతెంచి వక్షస్థలంబు విల్లుదూసి వెలువరింపంజాలక ముడలు సడలిన చెట్టువలె కాలసిద్ధుం డరదంబుపైం గూలి ప్రాణంబులు విడిచె.

అంత వీరసేనుండు విజృంభించి సేనలం బురికొల్పి శత్రుబలంబులు లపైం గవియించి నాశముం గావింపందొడంగెను, అహా వీరుండైన కాలసిద్ధుండు పడుటంగాంచి యతని దైత్యబలంబులు భయము నొంది వీరసేనుని ధాటికి నిలువలేక పాఱుటకు మొదలిడి వెనుకకు మరలి పరువం దొడంగెను. అపుడు మత్స్యకేతనుండు తన సైన్యంబులు విచ్చిపోవుటయు కాలసిద్ధుండు కూలుటయుంగాంచి యుదయసమీపంబునకై మిక్కిలి వగచి యుద్ధ మొనరించుటకు సమయంబు గాదని తలంచి మహోత్తరమైన యాగ్రహంబుతో తన రథంబు వీరసేనుని యొద్దకుం దోలించి యతనితోడ యుద్ధమునకుం దలపడియె. ఇట్లు రథంబుల నడరించి సాగుచుండ నవ్వీరపురుషులు రాము రామానుజులకుం జాలి తలంపని భయంకరమైన యుద్ధంబు ప్రవర్తిల్లుటయుం జూచి మునిగణములు నీల వ్యోమమున ఘోరంబగు యుద్ధంబు గని యాశ్చర్యచకితులై యనేకవిధంబుల నద్భుతమనుచు మోదవదనులైన వారిని పొగడుచు నొకనికి జయము గలుగనటులు నిశ్చయింపంజాలక,

సందేహముగలవారై యొకసారి వీరసేనుండు జయించుననియు నొకసారి మత్స్యనందనుండు జయించుననియు నిట్లు తత్సందర్భమునుబట్టి పలుకుచు నెవరు నేదియు దృఢముగాఁ బలుకుటకు సాధ్యముగాక చూచుచుండిరి. వీరసేనుఁడు ప్రయోగించు బాణంబులు మత్స్యనందనుండును నఱకుఁడే యుపాయకంబునను వీరసేనుండును బ్రయోగించుచు చాలనేర్పువలనం బోరు చుండి యొక దివ్యాస్త్రంబుచే నృపాలునిపై హానుమన్నఁదమకని చెక్కం బు ధ్వజయుతంబుగాఁ గూల్చి మైంగ్రాఁ జూడఁ దూఁడ్రు నక్వాంబులను, ను బలుకాటమ్ముల సారధిని జంపి యుత్తరుని శ్రీవేషమును నరదంబును గూలనేయుటయు, మత్స్య నందనుఁడును నటు గాసిఁజెందెను.

— వీరసేన మహీపాలుండు మత్స్యనందనునిచేఁ జచ్చుట. —

ఇట్లవురువురు విరథులై క్రిందనుండి కొంతతడవు ముష్టియుద్ధమున హాహాకారముగా సాగుచుండఁగ నా యుద్ధంబునందుఁ దొడరి ఘనాఘనంబు బులుగా దిరుగుచు ప్రేయుచు ..., దాయుచు నిలుచుచు బుచ్చుచు, లొంగుచు ముంచుచు ... దాటుచు నిలుచుచు చూపరుల కాశ్చర్యంబును భయంబును ... గదురు సాంగ నెట్టుంచు గొట్టుచు దంతి సంఘట్టనంబుఁ జేయుచు బింకపు పలుకులు బలుకుచు నెదుగుచు గతియుచు నిర్విఘ్నంబున చాతుర్యంబున. ... బును ధైర్యంబును క్రోధంబును, జయాభిలాషయును ... పోరుచేయుచున్న సమయంబున వీరసేనుఁడు ప్రసేనుని ... గదం బ్రసాదించ యురవడింగని తటాలున నవరారసి మత్స్యనందనుఁడు ... గిరగిరం బ్రుప్పి బటంబు కొట్టెండిని యురంబున మోదఁ ... క్రిందఁబడియుండి యొకింతగాను నిల నరింపలేక వీరసేనుఁడగి రొజుచు బ్రాణంబులు తొఱంగె. సాహోసంగ్రామ విశారదుండును బ్రజలుగనైన పరాక్రమశాలి యా వీరసేన గర్వాపహరేశ్వరుండట్లు విగత జీవుండగుటయు దిక్కు జెనంబుం దోఁచక నెఱిఁగన దుఃఖమును పతితయింప తదీయ సైన్యంబులు చెల్లాచెదరై యయ్యో మొఱ్ఱో యని యఱచుచు తప్పించుకొని పోవుచుండఁ జాలునని యెంచి ... మత్స్యనందనుండు గవియుఁ నే మోదమున మాటిమాటికిం దిరిగి చూచుచు, పురంబు దెసకు మరలఁ త్రొక్కెంగిరి. ప్రజలుండైన నస్త్రంబులు సాంచి ... నలరి మత్స్య నందనుండు జయ సూచకంబుగా శంఖమును పూరించుటయు నతని ...

గంబు లత్యాగ్రహంబుఁ జెంది జయజయ ధ్వానంబు లెసఁగ నమ్మౌని వీరుని పొగడుట కారంభించిరి. కొందఱు వనుగున శత్రుఘ్నుని చెంత కరిగి వీరసేనుండు నిహతుండయ్యెనని మాత్స్యకుమారుని పరాక్రమమును వర్ణించి చెప్పిరి. ఆశుభవార్తను విని రామానుజుండు సంతోషకలిత స్వాంతుఁడై తానుమున్నుగాని యాగహయంబును గోరుచున్న పుత్రుండును త్వరితముగా నిగుడించి సుమిత్రాపుత్రుఁడు సమీక్షించి యుద్ధవృత్తాంతమును వీరసేనుఁడు పడిపోవుటయు నెఱింగించి, దేవా! మహాబలవంతుఁడైన మదనాపురాధీశ్వరుం డీతఁడె, మన మింక తడవుసేయక రాక్షసవీరులఁ బంపి యతనిపురంబుఁ గొల్లగొట్టించి యాగాశ్వంబును పట్టి తెప్పించుట కనుజ్ఞ నొసంగుఁ” డని దూతలు పలుకఁగా, పుణ్యావర్తనుండగు శత్రుఘ్నుండు కొంచె మాలోచించి మాత్స్యనందనా! గర్వోపేతుండైన వీరసేనుండు చేసిన యక్రమకృత్యంబునకు నీవు చెప్పినట్లు చేయుట యుక్తమే యగును. ఐనను మనము సుంత ధర్మమునా యోజింపవలయును, వీరసేనుండు తన యహంకార మొనర్చెను కాని పౌరు లేమిచేసిరి! నిరపరాధులైనవారి గృహంబులు చొచ్చి దోచుకొనుట మనకు న్యాయము కాదు. శత్రుండు తెగిన పిమ్మట కోపదృష్టిఁ గల ద్వేషమును తలంపుఁ బెట్టుకొని తప్పుచేయుట మాని విడిచియుంబున సక్రమముగా ప్రవర్తించుట మిక్కిలి మహత్త్వమైన కార్యము, ఇట్లు చేయుటయే పని తగినది కాదు, కర్తవ్య మేమనిన, యువమహీపాలుని బాల్యమునం గల ధనమును గైకొని సైన్యవసతులకు గొనిపొమ్మట్లు చెప్పి తనవారిని బంపుట ధర్మపథ” మని చెప్పిన యువమహీపాలుని ధర్మబుద్ధికి సంతసించి తృప్తి నొంది “సుమిత్రాకుమారా! నేను నప్పగించుచుంటిని నాపైఁ గల నియుక్త మన్నింపుఁడు భవదాజ్ఞానుసారముగా ప్రవర్తించెద” నని వినయంబుతో పలికెను. ఇచట నిట్లు విచారించుచుండ పరుగెత్తిపోయిన సైనికులు పురంబుఁ జొచ్చి వృద్ధుఁడైన మత్స్యకేతుప నెడి వీరసేనుని తండ్రికి సమస్తము నెఱింగించిరి, అది విని పుత్రశోకంబు మించి యావృద్ధభూపతి మొదలు తెగిన కదళివలె గూలి యత్యంత విభ్రాంత చేతస్కుండై తల్లడిల్లుచున్న గుణాఢ్యుండైన యతని మంత్రి యుపచారోక్తుల నూరార్చుచు, సవినయంబుగా నిట్లనియె.

చిత్రకేతునకు మంత్రి హితంబు చెప్పుట.

"ఓ మహీనాయకా! పెద్దకాలము నీవు రాజ్యమును న్యాయముగా పాలించి విఖ్యాతిని గడించినాఁడవు. ఎన్నెన్ని మారులో యుద్ధములు చేసి శత్రువుల జయించిన శూరుఁడవు. యుద్ధధర్మములు బాగుగా నెఱిఁగిన వాఁడవు మహా వివేకము గలిగి యున్నవాఁడవు. నీతియందు నిన్ను మించినవా రుండరనియే చెప్పవలయును. ఇటువంటి జగ ప్రసిద్ధుండవై యున్న నీవిపుడు పుత్రపౌత్రులు సంగరమున మృతులగుట నెంచి దుఃఖించుచుండుట చూడఁగా నాకెంతయు నచ్చెరువు గలుగుచున్నది. యుద్ధమునకుఁ బోయినచో మృతులనియు హతులనియు వ్యత్యాసము గలుగునా? ఎవరు గెలిచినను జెడినను. శౌర్యంబున సమర మొనరించి పోలి కలనం గూలినవారికి నీవంటివాఁడు వగచుట వివేకి లక్షణంబగునా? నీ నందనుండైన వీరసేనుండుగాని యాతని నందనులుగాని యాతని మంత్రులుగాని సేనాపతులుగాని మహాశూరులుగాని మహామాత్యులుగాని కాలవశమున వారలు కూలిరేగాని కానిచో వారల నెంచుటకు దేవతలకు నయితము సాధ్యము గానేరదనుట సంశయము నొందఁగూడదు. అటుల శత్రువులు నయితము మెచ్చుకొనునట్లు పోరాడి వీరస్వర్గము గూడఁగొన్న యా శూరోత్తములకొఱకు చింతించుట ప్రయోజనము గాదు. కర్తవ్యమును గురించి యాలోచించ వలసినదియే యిప్పటికి నీకు దగిన కార్యము. నేను చెప్పెడి విషయమును చక్కగా విని పిమ్మట తోఁచినట్లు చేయుము. ఏమనగా అయోధ్యాపతియైన రాఘవేశ్వరుండు త్రిలోక వందిత పావన చరిత్రుండుగాని సామాన్యమానవ మాత్రుండుగాఁడు.

శ్రీమన్నారాయణుండే యిటుల దుష్ట శిక్షణార్థ మవతరించెనని లోకప్రసిద్ధి దానికి గుఱుతుగా యీలోకైకోత్తమ పురుషుండు రావణాదులైన మహా ప్రబలుల దుర్మార్గుల నెందఱినో వధించి జయశీలుండై నుతిగొన్నవాఁడు. ఆ మహాత్ముం డశ్వమేధయాగముం జేయ యత్నించి సైంధవమును విడిచినఁబుడు యిటకు వచ్చినదానిని పూజించి విడిచియుండిన నెంతో యనుకూలముగా నుండియుండును, గాని నీ కుమారుం డటుల చేయలేదు దానినిబట్టి బంధించి యుద్ధమునకుఁ దొడగెను. అశ్వసంరక్షణార్థముగా రాజరాక్షస ప్లవంగ సైన్యములతో యా రఘువీరుని తమ్ముఁడు వచ్చియున్నాఁడు. లవణాది మహా విక్రమవంతుల సంహరిం

చిన శత్రుఘ్నుండనెడి యతఁడు దళయుక్తుండును వగచు రతని నెదిరించి బ్రతు కుట కష్టము వీరసేన నృపతి యీవిషయమున నించుకయును నాలో చింపక త్వరగ చే వారితోఁ బోరిమేలుఁ దోఁచుంగెను.

ఇప్పుడన్నను గొనకొని రాజు జయశీలుండై యున్నవాఁడు నీ పుత్రుండు తమకట్లు నవించిన విరోధంబును మదిఁ బెట్టుకొని యుంతటనైన నిశ్చయక యంతయును నేమి చేయఁదలంచి యున్నవాఁడో తెలిసినది కాదు. కావున వారితోడ సఖ్యము చేయుట క్షేమకరము గాన నెంది యగ్రాంబున మన నగరియొద్ద నిలిచి సంధిచేసికొని గౌరవించి వారి గౌరవంబు నప్పగించితి మేని యీయుద్యోగంబున కింకనైనను కొంత మేలుగా నుండును. కాదేని పట్టణము నకుఁ నాశముఁ జేయుంగాక విడువఁడు ఇది నిశ్చ యము. రాజేంద్రా! నామాటలుగాఁ గాదనించి నేను చెప్పినట్లుచేసి, నీవు గంబును ధనంబును బహుమానముగా నొసఁగుము” మని బోధించెను. చిత్రాక్షే తన నామాంకితముగల యా సువర్ణ కేతనంబును తన మంత్రి చెప్పిన హిత వాక్యంబులువిని తానును బుద్ధిమంతుఁ డగుటవలన నాని వృద్ధులం దలంచి శత్రుఘ్నునితో విరోధించుట యుక్తంబు కాదనియు. నతని పూ జించి తానును రామచంద్రుని కృపకుఁ బాత్రుండగుట మంచిదనియు నిశ్చ యించి “మంత్రీ! నీవు మహా సమర్థుండవు. నాకు నయజ్ఞుండవు. సదా నీది మా శుభంబుకే యోగుచుండువాఁడవు. నీ స్వభావంబు నెఱుంగని వాఁడనుగాను.

ఇప్పుడు నీవు చెప్పిన యాలోచన యంతయును సముచితముగా తోఁ చుచున్నది. యిట్లు చేయుటయే నాకు నిప్పుడు కర్తవ్యము క్షేమకరము. కావున శీఘ్రముగా మనము శత్రుఘ్న శూరశేఖరునిఁ బొడగనఁ బోవ నిశ్చయించితిని. తగిన బహుమానములతోడ ప్రయాణంబునకు సిద్ధము గావింపుము. నీ హితోక్తులచే మదీయ సంతానాదులు నుడిసిన చింత కొంత యుపశమిల్లినది. సుఖించి చేయునదియేమి? ఇప్పటికి చేయఁద గిన పనిచేయుట మంచిది. ఆలస్యము నొనరింపకు” మని వేగిరపెట్టెను. అతని యాజ్ఞ ప్రకార మామంత్రి యున్నియు సిద్ధముచేసి రథ మాయ త్తముఁ గావించి కొనివచ్చుటకు సూతుని నియమించి యుత్తమాశ్వమును మత్స్యకేతనున కెఱింగించెను.

మత్స్యకేతనుండు శత్రుఘ్నునియెదుర కరుగుట,

అంతట నతండు సముచిత వేషంబున రథారోహణంబుచేసి వివిధంబులైన బహుమతులుగా సేవకులచేత మంత్రి మొత్తింగొని వెంట వచ్చుచుండగా త్వరిత గమనంబున పురంబు వెలువడి శత్రుఘ్నుండు విడిసియున్న సేనాగారంబుఁ జేరి తన రాక నెఱింగించుటయు రామానుజుండు సంతసించి యెదురుగని తోడ్కొని వచ్చుటకుఁ దగినవారల బుత్తెంచెను. వారలతని బిలుచుకొని వచ్చుటయు వృద్ధరాజు రథంబు డిగ్గి యుచిత ప్రకారంబున నరుదెంచి తాను వయోవృద్ధుం డగుటచే నమస్కరింప నొల్లక యాశీర్వదించుటయు రామానుజుం డతని నెంతయు గౌరవించి యర్హాసనోపవిష్టునిఁ జేసి సుమంత్రుని సముచిత మాటల నేర్పాటుం డనుమతించిన, యతఁడు తెచ్చిన కానుకలను తన యోలిక యాసతి చొప్పున సమర్పించి యాసీనుండయ్యె. పిమ్మట శత్రుఘ్నుఁ డారాజును జూచి సంతసంబుతో "నరేంద్రా! మా యన్నగారైన రాఘవేశ్వరుం డశ్వమేధంబుఁ జేయ బ్రయత్నించి యశ్వమును బూజించి భూప్రదక్షిణార్థము పంపగా మేము దాని మార్గము ననుసరించి వచ్చితిమి. అది యిచటికి రాఁ దెంచుటయు మీ కుమారుండైన వీరసేన మహారాజు నన్యు లటుఁ జేసి సైంధవమును బట్టి రక్షించి మేము సామవచనంబుల నెంత చెప్పినను దానిని విడువక తుదకు మాతో యుద్ధమునకుఁ దొడఁగి నిహతుండయ్యె. మఱియును నతని నందనులు మొదలగువారును నిరపరాధులైన సైనికులును పెక్కండ్రు మడిసిరి. ఇది యంతయును నతని కర్మఫలముగాని వేఱుకాదు. ఇందు మా నేర మావంతయును లేదు. మఱియును మా యోధు లేమిమియో జేయనెంచిరి కాని నేను వారించి వారి యుగ్రకోపంబు తొలఁగించినాను. ఇప్పటికైనను మా యశ్వంబు నర్పించుట నీతి పక్షంబనుట మీరు యోజించి యటులొనరించుట మంచిది. మాకు తడవగుచున్నది కావున మీరిప్పు డిచటికి దయచేసిన కారణ మెఱింగించి మా సైంధవమును విడువవలయునని కోరుచున్నాను. ఇది యుభయులకును క్షేమకరంబైన పద్ధతి" యని చెప్పెను.

నారదుండు శత్రుఘ్న మత్స్యకేతనుల యెదకు వచ్చుట,

మత్స్యకేతనుండు రామానుజునింగూర్చి "గుణనిధీ! మీవలన తప్పు గలుగదని నే నెఱుంగుదును. తదాతంకంబు తెలియంగక వీరసేనుండు వేగిర

పడి మీతోడ నిష్కారణ వైరమునకు తొడరి తప్పులను పొందెను. అతని మార్గమును ననుసరించిన వారికి నయిన యాఫలము తప్పినది కాదు. గతంబును గూర్చి చింతించుటవలన లాభము లేదు. ఇంక మీకును మాకును విరోధము వలదు. నేను శ్రీరామచంద్రుని యాధిపత్యము నొప్పుకొని యమ్మహారాజు దయాపాత్రుండనై యుండుటకు నిశ్చయించినాను. అపుడే మీ యాగాశ్వమును దెప్పించి సమర్పించెద. మాయుభయ కోపంబువీడి నేరములు క్షమించి రక్షింపఁ బాటింపవలయునని కోరుచున్నా" నని వినయముతో చెప్పెను. ఇట్లు వారు సంభాషించుచున్న సమయంబున నాకస్మికముగా కలహాశనుండు వారున్న యెడ కరుదెంచెను. ఆ మునిశ్రేష్ఠునింగాంచి శత్రుఘ్న సుమత్రకేతనులు దిగ్గనలేచి నమస్కరించిరి. రాజానుజుండు తపోధను నుచితపీఠంబుపై నాసీనునిఁ జేసి పూజించెను. నారదుండు సుమత్రకేతనుం గాంచి "రాజేంద్రా! త్రిభువన వందిత పూత చరిత్రుండును, [illegible] బల పరాక్రమ సమన్వితుండు నైన రఘుకులనాయకుని యుపేక్షించి కార్యంబునకు భంగ మొనరించ నెవ్వారైనం దలంతురా? తలఁదగునా? జరిగిన ప్రమాదం బంతయును నే నెఱుంగుదు. నీకుమారుండైన వీరసేనుండు సామాన్యుఁడు కాఁడు. మిక్కిలి పరాక్రమవంతుఁడు. బహు గుణశాలి. వివేకి దైవభక్తిగల యోగ్యుఁడు పుణ్యశీలుఁడు. అటువంటి యుత్తముఁడు బాలవయస్కుఁడై హాని వృద్ధులను తనతో యోజింపక యాగాశ్వమును బంధించి యుద్ధమునకుఁ దొడరి పుత్రమిత్ర మంత్రి సేనానాయక సహితముగా యుద్ధభూమి కాహుతియయ్యె ఆయ్యో! అతండు నీ కేక పుత్రుండుగదా! నిన్ను వార్ధక్యమున నిర్వ్యాధమున శోక మొందఁజేసెను. ఇది విధి కృతము.

నిన్ను చూచిన నామనంబున నెంతయును జాలి పొడముచున్నది సుమీ!" యని పలికి శత్రుఘ్నుం గాంచి "రామానుజా! రామచంద్రుని బలంబుల కెవ్వరును నాశము గలుగదనుట జగత్ప్రసిద్ధము. అయినను యిప్పు డిపుడు మీ సైన్యమునందును, నద్వితీయ శౌర్య పరాక్రమ యుతులైన యోధులు పెక్కండ్రు నేలఁగలిసిరి. ఇది నవ్య విచిత్రము. వీరసేనుండు గొప్ప దైవభక్తుఁడు న్యాయవంతుఁడు. కావున నీ యతఁడంతటను చంపఁగలిగెను. నేనొక యుపాయముఁ జెప్పెద. అటుల చేసిన మొదట యుభయ బలంబులందును మృతులైన వారందఱును పునర్జీవితు

లగుదురు నామీ!" యని చెప్పి తద్రహస్యంబు నెఱింగించువాఁడై మత్స్యకేతనుని వంక మొగంబై "ఓయీ రాజా! వినుము నీకుమారుండగు వీరసేనుండు మీపురంబునందుండు కాళికాదేవిని మిగుల భక్తితోడ నారాధించుచుండెను. ఆ దేవి యతని భక్తికి మెచ్చి వరంబు నొసంగ దలంచి ప్రత్యక్షమై "ఏమి వలయునో కోరుము. ఇచ్చెద" నని పలుకఁగ నతండు సంతసించి "ఈశ్వరీ! నేను యుద్ధమున మరణించినయెడల నాతోడ చచ్చిన వారితోడ మరల బ్రతుకునట్లు వరంబొసంగు" మని యడిగెను. జగదీశ్వరియైన కాళి యతనిం జూచి "వత్సా! నీవు కోరినట్లు వరంబొసంగితి. గాని నీవు బ్రతికినప్పుడే నీ శత్రుబలంబులయందు మృతినొందినవారు సయితము జీవింపగలరు. అట్టుల నగుటకొక పద్ధతిగలదు. అది రహస్యము దానిని చెప్పనొల్లను. దైవికముగా యీరహస్యము నెఱింగి యెవ్వఁడైన పనుల నాచరించినప్పుడే యందఱును బ్రతుకఁగలరు కాని లేనియెడల సంభవింప"దని యాదేశించి యంతర్ధానము నొందెను. ఆ యత్యంత రహస్యమును నేనెఱుంగుదును. దాని నేనిపుడు చెప్పెద. నీవు పురంబున కరిగి కాళి నభిషేకించి షోడశోపచారములం బూజించి యా యభిషేక జలంబులు దెచ్చి యుద్ధభూమి జల్లింపవలయును. ఈ కార్యమును చేసితివేని యుద్ధరంగమునం జచ్చిన వారందఱును నిదురలేచిన విధంబున సజీవులై లేవఁగలరు. త్వరితముగా నిట్టుల గావింపుము. నీకుపుత్రశోకము తొలంగును. శ్రీరామచంద్రునియందు భక్తిగలిగి ప్రవర్తించుచు సుఖంబున నుండుము. నేను పోయివచ్చెద" నని చెప్పి వారి నాశీర్వదించి యంబర మార్గమున నిజేచ్ఛం జనియెను. అంతట శత్రుఘ్న మత్స్యకేతనులు సంతోషమునొందిరి. మదనాపురి వృద్ధభూపతి రామానుజుని శెలవుఁగైకొని పురంబు కరిగి నారదోపదేశక్రమంబున కాళికాదేవి కభిషేక పూజానైవేద్యాదులు సమర్పించి భక్తితో నమస్కరించి యభిషేక జలంబులం దెచ్చి యుద్ధభూమిం బ్రోక్షించెను.

— కాళికా ప్రసాదంబున మృతులైనవారు జీవించుట —

తత్క్షణంబున వీరసేన ప్రత్యపాలురును, బలవదంతి కాంచ సిద్ధాదులును, మృతులైన తమ తమ సైన్యసహితముగా పునర్జీవులై నిద్రబోయి మేల్కొనిన వారివలె లేచిరి. అవ్విధంబుఁ గాంచి యెల్లవారును పరమా



కాళికా ప్రసాదంబున మృతులైనవారు జీవించుట

నంతంబుఁ జెందిరి. మత్స్యకేతనుండు కుమారుని చేరఁబిలిచి సకల వృత్తాంతములును తేటపఱచుటయు. వివేకసంయుక్తుండైన యతండు తన నేరంబు నెఱింగి శత్రుఘ్నునికి పాదాక్రాంతుండై సాపరాధంబులను క్షమించవలసినదని యనేక విధంబులం బ్రార్థించెను. పిమ్మట శత్రుఘ్నుం డతని మిక్కిలి సమ్మానించి "వీరసేన మహారాజా! నీయందు మాకెట్టి విరోధమునులేదు. విధి కృతంబుగా జరుగవలసినదంతయు జరిగినది. ఆ యువను యిప్పటికి సర్వమును శుభంబై పరిణమించినది. ఇది యంతయు రామభద్రుని వ్యథ సంకల్పంబని నమ్మి సంతసించుచున్నాను. సరిగదా! ఇంక యితరములైన యాలోచనలన్నియు విడిచి మా యాగాశ్వము నొప్పింపుము. చాలా తడవైనది. యాగ మహూర్తములోపల భూప్రదక్షిణముఁ జేయించి మేము సకాలమునకుఁ సైంధవము నయోధ్యకుఁ జేర్పవలయు"నని చెప్పెను. వీరసేన భూపతి సంతసించి పురంబున కరిగి పట్టణాలంకారముఁ జేయించి మంగళతూర్య నినాదంబు లెసంగ మహాడాడంబరంబున వచ్చి రామానుజుని నిజ నగరంబునకుఁ దోడ్కొనిపోయి బహువిధంబుల మర్యాదలొనగావించి యనర్ఘ రత్నభూష ణాంబరంబులను ధనంబును గానుక సమర్పించి మఖాశ్వంబును దెప్పించి పూజించి దానికి నమస్కరించి యొప్పగించి గట్లని విన్నవించెను.

మిత్రానందనా! వివేకహీనుండనై గర్వంబున నేనే బలవంతుఁడననెడి గర్వంబుతో యిక్ష్వాకువంశ శేఖరుండైన రామభద్రుని నలంతి చేసి మీతో విరోధముగా వర్తించినాఁడను. ఈయపరాధమునకు ప్రాయశ్చిత్తముగా రామచంద్రునకు సేవఁగావించి ధన్యుండనుగాఁ దలంచితి. నేనును ససైన్యుండనై రామకార్యమునకు సహాయకుఁగా మీతో డవచ్చి శ్రీజానకీజానిని సందర్శించి తదీయ కరుణా వలోకనములు నాపైఁ బ్రసరించునటుల ప్రార్థించి కృతకృత్యుండనై మరలివచ్చెదను. దీనికి సమ్మతింపవలయు"నని యతిశయించిన భక్తితో వేడుకొనుచుండ శత్రుఘ్నుండు సమ్మతించెను. వీరసేనుం డసంఖ్యములైన రథగజ తురంగ వీరభట సేనా సమూహంబుల నాయత్తముఁ జేసి రాజ్యము మంత్రుల యాధీనంబు గావించి ప్రయాణంబయ్యెను. యాగాశ్వమును విడిపించి సకల యోధ మహా బలసహితముగా శత్రుఘ్నుం డాయశ్వంబు నెఱుంగని ధరణిం గ్ర

శ్వడలు చుండగా పోవఁదొడంగెను. సుఖవాజి యటనుండి కదలి యి ష్టానుసారముగా నందందుం దిరుగుచు క్రమముగా పోయి పోయి బహు

— మఖాశ్వంబు వారణావురంబను బట్టణంబుఁజేరుట —

దూరంబు చనినంతట వారణావురింబను పేరుగల మహా నగరంబు నొద్దకుఁ జేరి పురోద్యాన వనంబుఁ బ్రవేశించి సంచరించుచుండెను. ఆ పురంబును సోమకాళి మహారాజనెడి మహీపాల నందనుండైన యరణ్యా మహారాజు పాలించుచుండును. అతఁడతివది యక్షోహిణుల సైన్యము గలవాఁడును మహా పరాక్రమ వంతుఁడునై శత్రుభయంకరుఁడనెడి పేరు వహించి రాజ్యంబు పాలించుచును ఏకఛత్రాధిపత్యమున వర్తించుచుండెను. అతఁడు వేఁటకు పోయియుండి పురంబునకు వచ్చునపుడా యాగాశ్వమును చూచి యాశ్చర్యమునొంది దానినిపట్టి తెప్పించి తదీయ ముఖంబున బంధింపఁ బడియున్న స్వర్ణలేఖా పట్టికను చదివుకొనెను.

నాలుగవ ప్రకరణము.

సంపూర్ణము.

—(.)—

రామాశ్వమేధయాగము.

ఐదవ ప్రకరణము.

———

అటుల చదువుకొని యాశ్చర్యమొందిగి "ఏమీ! రాముఁడా! ఈ లేఁడా యజ్ఞముఁ జేయుట్కై నిశ్చయించినాఁడా! యాగాశ్వమును! బళీ! ఆశ్చర్య ముగాయున్నది. అతఁడంతటి శూరుఁడా? యాగముఁ జేయ నెంచిన మొదల సైంధవమును తన పురమాచుట్టుం ద్రిప్పుకొన వలయునుగాని

యిటుల పరాక్రమ వంతులైన యిట్టి భూపతుల రాజ్యములలో విచ్చల విడిగా తిరుగ విడువవచ్చునా? తన ప్రతాపముం జూపవలెంచెను కాంక్షా లు. ఆడిపాగునా! చూచెదగాక" యని పలికి తురంగమును బట్టుకొని పోయి తమ లాయములో కట్టునట్లు సేవకుల కాజ్ఞాపించిన యాజ్ఞనంది వార లటులఁ గావించిరి.

అశ్వము వెంటవచ్చిన వారిట్లు గుఱ్ఱమును కట్టుటంగని యెదిరించిరిగాని పరాక్రమవంతుఁడైన యారణ్యక మహారాజు వారిం బారద్రోలెను. అతని ముందు నిలువలేక సైనికులు పాఱిపోయి తమకు నాయకుఁడైన నీలాక్షున కత్తెఱంగు నెఱింగించిరి. అతఁడు దుగ్రుండై సేనలం గూడివచ్చిన యారణ్యకుఁడు లెక్కచేయక యారాజు తలపడి పోర సాగెను. వారి కిరువురకును గొంతతడవు మహా భయంకరమైన యుద్ధము జరిగెను. పిమ్మట నయ్యరణ్యకనీశ్వరుని గెలువఁజాలక నీలాక్షుండు మూర్ఛఁగైకొని యున్నట్టుండి కనబడక వేగముగా శత్రుఘ్నునొద్ద కరిగి జరిగిన విధంబంతయును విన్నవించెను.

శత్రుఘ్నుం డధికమైన కోపముఁ జెంది, తమ సేనలనన్నింటిం గూర్చుకొనిపోయి వారణాపురి పట్టణమును ముట్టడించెను. అప్పురాధిపుఁడైన సోమశేఖర మహారాజును, నతని కుమారులైన యారణ్యక ప్రభృతులును, శత్రుసైన్యముల నెదిరించిరి. ఇరువాగుల బలంబులకును తీవ్ర యుద్ధము జరుగఁ దొడంగెను. ఉభయ పార్శ్వములందును, పెక్కురు యోధులును, ననేక దళంబులుం గూలిరి. తత్సమయంబున నరణ్యకునకును శత్రుఘ్నునకును పోరు వాటిల్లి యెండొరులు ననేకములైన ది

— ఆరణ్యకరాజు శత్రుఘ్నుని మూర్ఛ నొందించుట —

వ్యాస్త్రములు ప్రయోగించుచుండిరి పెద్దతడవు వారి కిరువురకును సంగరము జరుగుచుండెను అత్యద్భుతమైన యావీరుల యుద్ధముంగని యుభయ పార్శ్వంబుల బలంబులు నాశ్చర్యంబుఁ జెంది పోరుమాని యటనిలిచి వారి శక్తి సామర్థ్యంబులం బొగడుచుండిరి. అటుల పోరాడుచుండగా నరణ్యకరాజు తానొక మహాశక్తింగొని సమంత్రకముగా శత్రుఘ్నునిపైఁ బ్రయోగించిన, యది మహోగ్రంబుగా జ్వలించుచు ధామా

నసక్షపై నడరి వచ్చుచున్న మతియొక్క మహాశక్తిచే నా యోధుండు దానిని నివారించెను. అరణ్యకుఁడు కోపము మించి బ్రహ్మాస్త్రంబేసెను. శత్రుఘ్నుండును దానినే ప్రయోగించుటయు నవి రెండు నొండొంటిం దాసి భయంకరముగా మింట కొంతతడవు పోరుచుండ శాంతినొందెను. అంత నరణరాజు నారాయణాస్త్రము దొడిగి యేసెను శత్రుఘ్నుండును నదియు ప్రయోగించెను. రెండు బాణములుం బ్రచండగతి నుండుచు ప్రళయాగ్ని రూపంబులతో యున గవిసిన, సైనికులు నారాయణాస్త్ర ప్రభావంబు నెఱింగియున్నందున, కటాలున తమ తమ యాయుధంబులు క్రిందఁ బడవైచి కరంబులు మోడ్చి శిరంబులఁజేర్చి భగన్నామ స్మరణంబుఁ గావింపఁ దొడంగిరి. అటువంటి వారికి నారాయణాస్త్రమే కీడును గలిగించునది కాదు. కాఁబట్టి యిరువాగులవారికిని బాణముల వలన నుపద్రవము లేకపోయెను. ఆ రెండు శరములును కొంతతడవునకు శాంతిల్లెను. తాను ప్రయోగించిన బాణములన్నియుని శత్రుఘ్నుండు నివారించుచుండగా సత్యారణ్యరాజు అతని శక్తి కాశ్చర్యమునొంది. విష్ణుసంస్మార్చి తపంబుచేసి తాను వడసియున్న దివ్యాస్త్రముం గొని దానిని శత్రుఘ్నునిపైఁ బ్రయోగించెను. అయద్భుతనాయకము కోటిసూర్య ప్రతిభా భాసురంబై వెడలి శత్రుఘ్నుండెన్ని బాణములు వేసినను మరలక యుగ్రముగా జనుదెంచి యా సుమిత్రాసుతుని వక్షంబుగాడిన నతండు నిలువరింపఁజాలక మూర్ఛనొంది రథంబుపై నొరిగెను.

తద్వ్యథంబును, నీలాక్ష మత్స్యనందన ప్రభృతులుచూచి, వెఱపుష్కల, కోపమును నతిక్రమింపగా నొక్కుమ్మడిగా ససైన్యులై యరణ్యరాజుపై గవిసి, వివిధాయుధంబుల, నతని సైన్యమును, నతనిని మిగుల నొప్పించిన నతఁడు, యమవీర్యుండు బలంబులం బురికొల్పి వారి బలంబులనూరమాడఁ దొడంగెను. అప్పుడు నతని తండ్రియు, సోదరులును దోడై శత్రుబలంబుల నాశముఁ జేయుచుండుటయు, వారి బారిని నిలువఁజాలక శత్రుఘ్నుని బంటులును, యోధులును, వెనుకకు మరలి పరువిడుచుండగా నరణ్యరాజాదులు వారింగని నవ్వుచు, నప్పటికి పోరుచాలించి తమ పురంబున కరిగిరి. రామచంద్రుని సేనలు కర్తవ్యంబు దోఁచక

శత్రుఘ్నుండు నడుమ కొంతయు నడచి, కొందఱ నయోధ్యకరిగి యా వర్తమానమును రఘుకులేశ్వరున కెఱింగించుటకై పనిచిరి. వారును వియ ద్గాములై పోయి, సీతావల్లభుని సందర్శించి జరిగిన వృత్తాంతం బంతయు నివేదించి మ్రొక్కి నిలిచిరి.

రామచంద్రుం డా సమాచారమును విని యుచ్ఛ్వాసపూర్వక మాలోచించి తలయూచి సభ్యులం గాంచి "మహా పరాక్రమవంతుఁడైన మన శత్రుఘ్నుండు నడుమ కొంతయు సాహసం బెరయుచున్నది. ఆ యారణ్య రాజును, వాని తండ్రియగు సోమకేశరాజును, వాని తక్కిన కుమారులును సామాన్యులుగారనియు, వారు మిక్కిలి విష్ణుభక్తిగలవారనియు, ననేకవరంబులం బొంది, శత్రువుల కజేయులై యవక్ర పరాక్రమంబున నొప్పుచుండు వారలనియు వినియున్నాను అటువంటివారిని జయించుట యనిన యల్పకార్యము కాదు. ఎట్లును, యీ కార్యమును విమర్శించుకొని రావలయును గదా! జరిగిన దానిని గురించి చింతించి ప్రయోజనము లేదు. ఇపుడు నేను చెప్పెడి దేమనగా, ఇంక నెమ్మదిగ జనుచుట యుక్తము కాదు. నేనే యుద్ధమునకరిగి సైంధవమును విడిపించుకొని రాఁదలంచి నాను. కనుక తగిన సన్నాహముం గావింపుఁడని యాజ్ఞాపించి తానును ప్రయాణ సంసిద్ధుండయ్యెను.

అప్పుడు, భరతాదులైన తమ్ములును, సుగ్రీవాది వానర శ్రేష్ఠులును, విభీషణ ప్రముఖ రాక్షస బృందంబులును, పెక్కండ్రు రాజులును సాయుధులై రథంబులెక్కి సమయిసంబై నిలిచిరి. ఇట్లు మహా సైన్యయుతుండై కౌసల్యాసుతుండు సముద్రము పొంగి వచ్చుచున్నదో యనునట్లు వారణా పురంబునకుం బోవఁ దొడంగిరి. తత్కాలమున వారణాపురంబున సోమకేశరాజు పుత్ర మిత్ర మంత్రి పురోహిత దండనాయకులతో గూడి కొలువు దీరియుండి తమ విజయమును గూర్చి ప్రస్తావన గావించి మహా సంతోషముతో సంభాషించుచుండిరి.


—* సోమకేశ మహారాజునొద్దకు నారదుండు వచ్చుట *—

అట్టి కాలమున, దండ కమండలు ధరుండై హస్తంబున మహతి

యను వీణె నారాయణ నామమును పలుకుచుండగా ధవళ దేహకాంతులు మెఱయుచుండ, యజ్ఞోపవీత తులసీహారముల పేరులు విలసిల్ల, ముఖంబున గోపీ చందన మొప్పగా, ఇట్టు ప్రేల నంతరిక్షంబుననుండి దేవమునిశ్రేష్ఠుడైన కలహాశనుండు చారణాపురములో దిగి, రాజద్వారమునకరుదెంచి తన రాకను ద్వారపాలకుల మూలమున నెఱింగించిన సోమకాళ మహారాజు తటాలున లేచి సపరివారుడై పోయి మునికి ప్రమొక్కి తోడ్తెచ్చి యర్ఘ్యాసనాసీనుం జేసి పూజించి కుశలంబడిగి ఆ తపోధనుని యనుమతినొంది యుపవిష్టుండయ్యెను.

అపుడు మునిపతుం డతనిం గని క్షేమము విచారించి "ఓయీ నృపాలా! విశేషము లేమైన గలవా!" యని యెఱుంగని తెఱంగున నడిగిన, సోమకాళుండు ముఖంబున మందహాస ముదయింప మునితో "స్వామీ! చెప్పెదను వినుం"డని రామచంద్రుం డశ్వమును యాగార్థమువిడుచుటయు, నది తన పురంబునకు రాగా దానిని తాను పట్టి బంధించుటయు, దాని వెంట శత్రుఘ్నుడు సైన్యయుతముగా వచ్చిన శత్రుఘ్నునకును, తమకును, ఘోరాహవము తటస్థించుటయు, తాము శత్రుఘ్న ప్రముఖుల బుక్కుమ్రుం గూల్చుటయు పరదళంబులు పాఱిపోవుటయు, తనకు విజయంబు గలుగుటయు వర్ణించి చెప్పెను.

అతని పలుకులువిని నారదుం డచ్చెరువుగొంది దిగులొందినవాని చందమున ముఖ మొకింత తోచుచుండగా రాజుంజూచి తల యూచి, యించుక సేపు తలపోసి "ఓయీ సోమకాళ మహారాజా! ఇపుడు జయము గలిగినదని సంతసించి విఱ్ఱవీగుచున్నాండవు. కాని, నీవు చేసిన కార్యము మంచిది కాదు. గొప్ప తప్పుం జేసితివి. ఇది నీకు జయము కానేరదు. అధికమైన యపజయమని భావింపుము. ఇప్పటి వరకును నీవు కడు వివేకవంతుండవని తలంచుచుంటిని. నీవాక్యములు విన్నంతట నాతలంపు మంచిది కాదని తోచుచున్నది. ఇటువంటి యకార్యముం జేసినంతట బుద్ధిమంతుండవని యెట్లు చెప్పందగును? రామచంద్రుండనిన యొండొక రాజుల వంటివాండని నీ యభిప్రాయము కాంబోలు. అమ్మహాత్ముండు వైకుంఠపతియైన హృషీకేశుండు సుమీ! దుష్ట శిక్షణార్థము



సోమకాంతమహారాజు నొద్దకు నారదుండు వచ్చుట.

మనుష్యరూపముబొంది పుణ్యశీలుండైన దశరథునకు పుత్త్రుడుగా జనించెను. అట్టివాఁడు యాగార్థము విడిచిన గుఱ్ఱమునా? నీవుపట్టి బంధులేక బంధించుట, బాగు బాగు! అతనితోడనా? విరోధించుట; ఇది యెంతటి యవివేక మనవలయును? త్రిలోకములను నొక కోలను త్రెబ్బిన మహా పరాక్రమవంతులును, బలవంతులును నైన రావణాదుల ననాయాసముగా జంపి జగత్ప్రసిద్ధినొందిన రఘువీరుని సామర్థ్యమును నీవు వినినవాఁడవు కావా? ఇటువంటి దుడుకుతలంపు నీకేలకలిగినది? మహాపరాక్రమపరాక్రమకలితుండైన జానకీ జాని యలిగినచో యతనిముందు నీవు నిలువ నేర్తువే? నీవేకాదు మూఁడులోకములు నొక్కటియైనం దాళఁగలుగునా! అతనికి తృణప్రాయము. అయ్యో! గొప్ప విపత్తుం దెచ్చుకొంటివి. చేసు గఱచినాఁడవు. ఒడిలో నిప్పుకలు గట్టుకొనిన చందముగా యున్నది. అశ్వరాజమును బంధించుటయేకాక రామానుజుని భూమిజాని సంగరమున గూల్చితిరి గదా! ఇంక సీతాప్రాణేశ మెఱింగినచో రామచంద్రుండూరకయుండునా? నిన్ను బ్రతుకనిచ్చునా? నీపుత్రులను, పుత్త్ర మిత్త్రామాత్య బంధు సహితముగా నిను నిర్మూలింపక విడుచునా? ఇంక నీగతి యేమి కావలయునని యెంచితివి? వృద్ధకాలము కలిగిన నీకు మంచిబుద్ధి కలుగునా? ఓమహీవల్లభా! ఇంక నీవు చెడినవాఁడవే! యశ్వము, రామాస్త్ర నిహతింబడి ప్రాణములు గోల్పోవుటకు మీరందఱును సిద్ధముగా నుండవలసిన వారైయుండిరని చెప్పుచున్నాను. మీరు శత్రుఘ్నాదులం గూల్చినంతట కొందఱుపోయి రఘువల్లభున కీవార్తమాన మెఱింగింపఁగా మహాక్రుద్ధుండైన యతం డాగ్రహించి ప్రబల సేనాసమేతుండై మిమ్ము నాశ మొనరించుటకుగా తాను వచ్చుచున్నాఁడు. అది యెఱింగి నీతోడ చెప్పఁదలంచియె యిపుడు నేను వచ్చినాఁడను. ఇంకపై నేమి చేయఁ దలంచితివో; మాటల తప్పించుకొని బ్రతుకఁగలవో యాలోచించి నిశ్చయించుకొనుము. ఆత్తపు ఆత్తగా నిప్పు యీకష్టములను తలమీఁదఁ బెట్టుకొంటివని చింతింపుచున్నా"నని పలికెను.

వాఁడుచెప్పిన పలుకులువిని సోమదత్త మహారాజు, దిగులుపడి భీతి యతిశయించఁగా, మేను వడఁకింప, సంశయముల వదలుచుండఁగా దగ్గఱకేగి యతని మునీంద్రునకుఁ జాగి నమస్కరించి "మునికులేశ్వరా! నా మాటలు వినుఁడు. సత్యముగా మీపాదములపై నానఁబెట్టి చెప్పెదను

న్నాను శ్రీరామచంద్రుండు పరమ పురుషుండనియు, దుష్ట శిక్షణశిష్ట పరిపాలనార్థముగా జన్మించినవాఁడనియు, త్రిలోకనాథుండనియు, నింద్రాదులకైనను, జయించుటకు శక్యముగాని ప్రతాపముఁగలవాఁడనియు భక్తవత్సలుండనియు, శరణాగత వత్సలుండనియు, దీన పరిపాలకుఁడనియు మేము తెలియనివారము కాము. ఆ దేవదేవుని, మనుష్యావతారుని మదీయ మందిరమునకుఁ గొనివచ్చి యర్చించి తదీయ పాదరేణువులు తలఁదాల్చి ముక్తాత్ములమై జన్మసాఫల్యతనొందఁదలంచి, యల్పబలమైన మేము వేడి యాహ్వానించిన నాపురుషోత్తముఁడు రాఁడనియు, నతని రప్పించుట సాధ్యముకాని కార్యమనియుం దలంచి, ఎట్లైనియుం దదీయ కృపాపాత్రులమగుట కావలయుననెడి కోరికఁగలవారమైయుపాయుంబును చింతించుచుంటిమి. ఇట్లు మేమాలోచించుచుండగానే రఘువీరుండు విడిచిన యాగాశ్వము వచ్చెను. దాని ముఖపట్టికం జదివి "ఓహో! మంచికాలము. దీని పట్టి కట్టివైచినయెడల విడిపించి కొనిపోవుట కెట్లును రాఘవేశ్వరుండు రాఁగలఁడు. అరి దెచ్చుట శత్రువెంచువరకు, నెంతి కష్టమును పొందియైనను సైంధవమును విడువకుండవలయును. ఇచటికి దాశరథి వచ్చునేని కోరికె లీడేరు" నని నిశ్చయించి యా గుఱ్ఱముం దెచ్చి బంధించితిమి. పిమ్మట మాకును తురంగ రక్షణమునకై వచ్చిన సుమిత్రాసుతునకును పోరు జరిగినది. ఆ యుద్ధములో మేమతని సద్దగింపక విడిచినచో తురంగంబు నతఁడు కొనిపోవుటయు, రఘుకులేశ్వరుండు రాకపోవుటయుం జటస్సించుననెడి తలంపున, ప్రబలయుద్ధముఁ గావించినారము. ఆసంగరమున నతండు నేలఁగూలెను. ఇది జరిగినవిధము. ఇవుడీవృత్తాంత మెఱింగిన రామభద్రుండు మాతోఁ బోరుటకై వచ్చుచున్నాఁడని మీరు చెప్పితిరి. ఇది మాకు శుభసూచకము. మేము తలంచినట్లె యేర్పడినది. ఆమహాత్ముఁడువచ్చిన భక్తితో పాదాక్రాంతులమైనను మమ్ము మన్నించినను, తన తమ్మునిఁ గూల్చిన వారమనెడి కోపమున మమ్ము వధించినను, మఱి యేమిచేసినను, యాఫలము ననుభవించుటకు మేము సిద్ధముగా యున్నాము. పురుషోత్తముఁడైన యతని దర్శించుటయు, నతని పాదధూళి మాపై సోఁకుటయు, లభించిన చాలును. పిమ్మట నేమి జరిగినను జరుగునుగాక. మునిచంద్రా! ఇదియే మా హృదభిప్రాయము

భవద్ధాములమైన మాకై దీనికి తగియక మన్నింపుఁ"డని చెప్పి వెండియుఁ దవసి పాదంబులకు మ్రొక్కిన యతని పుత్రులు నటులనే గావించిరి.

నారదుండు సేనాయుతముగా శత్రుఘ్నుని బ్రతికించుట.

సోమదాత్రరాజును, నతని కుమారులును, దృఢ భగవద్భక్తి పూరిత మనస్కులై యుండుటం దెలిసికొని వారి పలుకులను విని నారద మహాముని యెంతయు సంతసించి యా రాజన్యుం జూచి యిట్లనియె. "మనుజేశ్వరా! నీవు చెప్పినమాటలు నామనంబునకు తృప్తికరములుగానే యున్నవి. సంతోషించినాను. అయినను నొక విషయంబు గొప్ప కష్టమైనది కలదు. ఏమనగా మీరు రామానుజుం గూల్చితిరి. తమ్ముని జంపిన జాలను. ఇదియే సంశయముగా యున్నది. దీనికేమి చెప్పెదవు" అనెను. రాజు మునింగని "అయ్యా దీనికిఁ దగిన యుపాయముం జెప్పి మమ్ము రక్షించు భారమును, రఘువరుండు మమ్ము క్షమించి మన్నించునట్లు చేయు భారమును మీయందే కలదు. మాయెడ కనికరించి దీని కీసమయమున తగిన సన్నాహముఁ గావించి మా భయంబును దీర్పుఁ"డని మిక్కిలి ప్రార్థించెను.

నారదుండు వారియందు కనికరించి వారి ప్రార్థనవిని తలయూఁచి రాజించి "భూవల్లభా! దీనికి నొక యుక్తిఁ జేసెదను వినుము. మదీయ తపోబలంబున, మీచేఁ జంపఁబడిన రామచంద్రుని దళంబులను, శత్రుఘ్నుని బ్రతికించెదను. మీరలు రామానుజునిం దోడ్తెచ్చి మిక్కిలి మరియాదఁ గావించి యాగాశ్వమును సమస్తముతో నతనికి సమర్పింపుఁడు. అంతట రామచంద్రుండు వచ్చి మీ నిర్మల స్వభావంబు నెఱింగి మిమ్ము కృపాదృష్టులంగని మన్నింపఁగలండు" అని చెప్పి వారలం బిలుచుకొని పోలి కలనికిం బోయి, కమండలోదకములంగొని యొక్కింత ప్రోక్షించెను. మునిపతిని మహిమచే ప్రాతుఁడైన రామానుజుండును, సైనికులును, నిదుర మేల్కొనినవారి చందమున నిరాయాసంబుగా లేచి యట వచ్చియున్న కలహభోజనుం జూచిరి. అపుడు శత్రుఘ్నుం డామునిసత్తమునకు భక్తి దనర నమస్కరించెను. అంతలో సోమదాత్రుం డరుదెంచి సుమిత్రాసుతునకు మ్రొక్కి నిలిచిన, తనతోఁ బగగొని యుద్ధముఁ జేయుచున్న వారలు విధేయులై పాదాక్రాంతు లగుటఁ జూచి, శత్రు

ఘ్నుం డచ్చెరువు నొందుచుండగా నారదుం డా రఘువల్లభ సోదరుం గని, సోమకాశాదుల సద్గుణంబులును, వారి ప్రవర్తనంబును, వారి యుద్దేశంబును, మొదలుగా సర్వమును నడిచినది నడిచిన చందమున నప్పటి వరకును వివరించి "రామానుజా నీవు వీరితో వైరముమాని వీరివెంట వారి పురంబులోని కరిగి వీరొనరించు మర్యాదలను పొందుము. కానుకలును గవనాశ్వమును, నీకు సమర్పించుటకై వీరు నిన్ను తోడ్కొని పోవుట కొఱకు వచ్చినారు" అని జరుగు పద్ధతులన్నియుం జెప్పి యతం డతని నాశీర్వదించి నిజేచ్ఛం బోయెను.

సోమకాసరాజు శత్రుఘ్నుని గౌరవించుట.

అంతట సోమకాశారణ్య రాజాదులు పసిండి పల్లకిలో సుమిత్రా సుతునిం గూర్చుండ బెట్టుకొని సేనాపతులును, వివిధ పరివారంబులును బంధు మిత్రామాత్య ప్రముఖ జనంబులును పరివేష్టించి వచ్చుచుండగా బహుతర వాద్యఘోషంబులు మిన్ను ముట్టుచుండ, పురంబున కేగి రాజకీయ మందిరమున రత్నమయ సింహాసనముపై నాసీనుం జేసి పూజించి యనర్ఘ రత్న సువర్ణాంబరాభరణాదు లసంఖ్యములు కానుకలు సమర్పించి "రామానుజా! మేము మీకు విధేయులముగాని యన్యులము గాము. మీ యధ్వర సైంధవమును మేము పట్టి బంధించుట గొప్ప నేరమే కాని తత్కారణమును దేవముని మీ కెఱింగించియే యున్నాడు, మా నేరములు క్షమింపఁ గోరుచున్నారము. నేఁడాదిగా మమ్ము మీ కాప్త వర్గములోని వారముగా దలంపవలసినది. మేమును మీకు సహాయులమై యశ్వ రక్షణమునకు మీ వెంట వచ్చుటకు సిద్ధముగా యున్నారము. మమ్ము కరుణింపుఁ"డని ప్రార్థించి వాజివంబును దెప్పించి యప్పగించిరి,

శత్రుఘ్నుండు వారిపై దయావీక్షణములు బఱపి "ఇది మొదలు మీరును మేమును స్నేహభావముఁ గలవారమై శ్రీరామచంద్రుం డాచరింపఁ బూనిన గొప్పకార్యము నెఱవేఱునట్లు చేయుటయుం బ్రమత్తులముగా వర్తించుట కరంబు శ్రేయోదాయకం"బనిపలికి వారిని సరససంతోషచిత్తులం గావించి, సోమకాశాదుల వేడికోలు చేనచ్చటనే యుండి వారిచే సకల మర్యాదలను బొందుచు నాలుగు దినములు గడపెను.

— రాఘవేశ్వరుండు వారణపురమును ముట్టడించుట. —

ఐదవనాఁడు సూర్యోదయమునకు బహుళ సేనాయుక్తుండై రామచంద్రుం డరుదెంచి ప్రళయకాల మేఘారావంబు బోలె రణభేరిని మ్రోగింపఁ జేయుటయు, నా భయంకర ధ్వనివలన వారణపురవాసుల గుండియ లవియున ట్లుండుటయు, వారు తత్తరిల్ల సాగిరి, తత్పురాధిపుఁడు మొదలగువారును, సేవకులవలన రఘుకులేశ్వరుం డరుదెంచి నగరమును ముట్టడించుట నెఱింగి భీతిల్లి తమ్ము రక్షింపవలసినదని శత్రుఘ్నుని శరణుజొచ్చిరి, రామానుజుం డన్న రాకం దెలిసి, వారి కభయం బొసంగి యన్నమహాత్ముని సందర్శించుటకు పయనంబగుటయు, సోమశాఖాదులును పెక్కులు కానుకలు గైకొని సపరివారులై యతని ననుసరించి, మంగళ తూర్యనినదంబు లెరంగ, పురంబు వెలువడి రఘువీరుని యొద్ద కరుగఁ దొడంగిరి, శత్రుఘ్నునిజూచి సైనికులు వినయంబున తొలంగి దారి నొసంగుటయు నతండు తన యన్న యున్న గుడారమున కరిగి భరతాదులు సేవింపఁగా, సోమశాఖాద్యుల సంహరించుటకై యత్నించి తత్కార్యాలోచన నిమగ్నుండై యున్న సీతాపతింగని సవినయంబుగా పాదాబ్జములపైఁబడి దండప్రణామం బాచరించిన, మృతుండయ్యెనని చెప్పఁగా వినియున్నంగాన తన తమ్ముండు సజీవుండై యుండుట కెంతయు నచ్చెరువొంది యతని గ్రుచ్చి కౌఁగిలించి ప్రమదంబు నదుర కుశలంబడిగి, సైనికులు కొందఱు అయోధ్యకు వచ్చుటయు వారితో చెప్పిన మాటలును, తాను వచ్చుటకు కారణమును వివరించి "తమ్ముఁడా! జరిగిన వృత్తాంత మెయ్యది? నీవు మృతినొందినట్లు సైనికులు నాతోడఁ జెప్పుటకు కేమి కారణము" అని యడిగెను.

అన్నయైన రామచంద్రుం డిట్లు నడుగుటయు సౌమిత్రి యన్న మహీనాయకోత్తమునికి జరిగినదంతయు విన్నవించి సోమశాఖాది ప్రభృతులైన రాజులం జూపి "రాఘవేశ్వరా! భవద్దర్శన సేవా సముత్సాహ సాయత్తచిత్తులై, వీరె యీ నరపాలుర వచ్చియున్నారు, తాము చేసిన యపరాధ విషయమై మీరు తమపై కోపముఁ జెందిన నేమి చేయుదురో యని వీరి సంశయ భయంబులు మనంబులఁ బెనంగుచుండుటం జేసి సన్నిధికి వచ్చుటకుఁ గొంకుచున్నారు, మీ యనుజ్ఞఁ గోరి నిలిచి యుండిరి" అని పలికి జరిగినంతయుం జెప్పెను.

శత్రుఘ్నుం డిటు చెప్పినమాటలువిని రఘువరుం డాశ్చర్యమ్మొంది విముక్తాగ్రహుండై వారికి తనయొద్దకు వచ్చుట కనుజ్ఞ యొసంగిన వారలాపుర నృపాలురు భయభక్తి వినయ సంభ్రమంబు లతిశయింపగా చనుదెంచి సాష్టాంగ నమస్కృతులు లొనరించి పాద కానుక లర్పించి "దేవా! భవద్దర్శనార్థముగా, మేము కోరిక జెంది మావలన చేయబడిన నేరములను క్షమించి మమ్ము పాలింపు"మనియు, తమ పురంబులోనికి విచ్చేసి తామొనరించుపూజలు గైకొని తమ్ము ధన్యులనుచేయవలసిన"దనియు మిక్కిలి ప్రార్థించిరి. రామచంద్రుం డందుల కంగీకరింపక వారితో "నేను యాగదీక్షతో యున్నాను. కావున రాజులారా. మీరు నాపై భక్తికలవచేసిన వగుటచే మీ నేరములు క్షమించినాను, మీరు మాకు సహాయులై నేను కావింపనెంచిన కార్యమును నెరవేరున ట్లొనరింపఁ వలసినది, శత్రుఘ్నునకు సహాయముగా మీరును దిరిగి యజ్ఞ హయమును రక్షించి యయోధ్యకు త్వరితముగా రావలయును. మేము పోయెద" మని యానతిఁజేసి కృపా వీక్షణంబుల నందఱను మన్నించి, తమ్మాని దీవించి యచటనుండి సైన్యంబై స్వపురంబున కేగెను,

— అరణ్యక, సామకోశాదులు శత్రుఘ్నుని వెంటనేగుట, —

రామచంద్రుం డయోధ్య కరిగినపిమ్మట సోమకాశాద్యులు శత్రుఘ్ను పురస్కృతులై పురంబులోనికరిగి తురంగము వెంటఁబోవుటకై సైన్యములు సిద్ధముఁ గావించి సకల సన్నాహములును నొనర్చి, మహా కలభసముతో పుడమి గ్రక్కదలగా ప్రయాణంబై వెడలిరి, సుమిత్రాత్మజుండు తురంగమును విడిచి తానును తన బలంబులును, వారల పురావనీశుల బలంబులతో చేరి యందఱు నొక్కటిగా నడువసాగిరి, ఆశ్వ మటనుండి కొంతదూరము పశ్చిమముఖముగా పోయిపోయి పిదప యుత్తరముగా చనఁ దొడంగెను.

ఇట్లా సైంధవము పోయి మల్లికాపురంబను పట్టణమును జేరి యట రాజోద్యానవన నికట ప్రదేశమందలి నవనవలాడుచున్న పచ్చికం గాంచి మేయుచుండెను, అంతకు పూర్వమే వనవిహారార్థము వచ్చియుండిన తత్పురాధిపుండైన చంద్రక మహారాజు రత్నాలంకృత సుందరంబై కనుపట్టుచున్న యాధ్వరాశ్వంబుజూచి యాశ్చర్యపడి, సేవకులంబిలిచి దానింబట్టి తెప్పించి, మోమునఁ గట్టఁబడియున్న సువర్ణపట్టిక యందు లిఖిం

వ్రాయఁబడియున్న వాక్యంబులు చదివి తెలిసికొని "ఓహో! యాగాశ్వమా! ఇది; అయోధ్యా పురనాథుండగు రామచంద్రుండు యజ్ఞార్థముగా భూప్రదక్షిణముఁ జేసివచ్చుట కొఱకు దీనిని విడిచెననియు, శక్తి యుండిన పట్టి బంధించవచ్చుననియు లేనిచో కానుక లర్పించి పంపవలసినదియు, హయ సంరక్షణార్థము సేనాయుతుఁడై యారాముని తమ్ముఁడు వచ్చుచున్నాఁడనియు నిందు వ్రాయఁబడియున్నది. దీనింబట్టి యోజింపగా యారాముఁడు తానే లోకమున కంతకును నధికుఁడనియుం దక్కుంగల రాజు లెల్లరును పరాక్రమ శూన్యులనియుం దలంచినట్లు తోచుచున్నది. ఇదియెట్లు! ఇటుల నతండెంచఁదగునా! లోకమున కెల్లం దానే గొప్పవాఁడా! మఱి యెవ్వఁడునుఁ దనవంటివాఁడు కలుగఁడా! ప్రపంచము గొడ్డుపోయినది కాఁబోలు ఇంతటి గర్వము తగునా! అశ్వమేధయాగముఁ జేయుట సామాన్య కార్యముగా నెంచెనా! అతని ప్రతాప మెట్టిదియో కనుంగొనెదను. మదీయ పరాక్రమంబును రాముఁడీసమయంబున తెలిసికొని లోకంబున తనకు మించిన రాజు లెందఱో కలరనుట నెఱింగికొని యింకమీఁదట తన గర్వమును విడిచి వర్తించునుగాక" యని తలంచి యశ్వముం గొనిపోయి పురంబులో తన యశ్వంబుల లాయమున

చందనమహారాజు యాగాశ్వమును బంధింపఁజేయుట


గట్టుండని సేవకుల కాజ్ఞాపించెను. వారటులనే గావించిరి. వెంటవచ్చుచుండిన కొందఱు మనుష్యులడ్డగింపఁ బూనిరి కాని చందన మహారాజు వారిం దరిమివేసెను. ఆ మనుష్యులు చేయునది లేక మరలి చని వెనుక వచ్చుచుండిన సుమిత్రా పుత్రునితో తద్వృత్తాంతము నెఱింగించిరి.

తద్వృత్తాంతమును వినగానే, మహోత్సాహుఁడు, మత్స్యనందన, నీలాక్ష ప్రభృతులైన రాక్షసులును, సోమకాశి, సుందరి, శారణ్యకాదులైన పరాక్రమవంతులైన రాజులను, బహుళ దళ సహాయముగా పోయి మల్లికా నగరము ముట్టింపుఁడని శత్రుఘ్నుం డాజ్ఞాపించిన, వారు మహా రథికంబులతోను తక్షణంబు చుట్టుకొనంజేరి భయంకరముగా దిక్కుల ప్రతిధ్వనులు గలుగునట్లు శంఖభేరిని ప్రమోగించిరి. ఆ శబ్దంబువిని చందనమహారాజు వెఱపక తన బలంబుల నాయత్తముగావించి, తన వారితోడను, సహాయులతోడను, సన్నద్ధుండై కాంచన స్యందనము నారోహించి పురంబు వెడలి పర బలంబులను మార్కొని యుద్ధమును

చేయఁగడంగెను. ఉభయ బలంబులకును నత్యంత భయంకరముగా సంగరము ప్రవర్తిల్లెను. అప్పుడు రెండు సేనలందును, లెక్కింపఁగలను గాకుండునట్లు పదాతులును, గుఱ్ఱములును, గజంబులును, తేరులును. ఖండ ఖండములై నేలఁ గూలుచుండెను. యుద్ధభూమి యనునది కాముననే, మేదో, మస్తిష్క, వివిధాయుధ నికరంబులచే నిండి రక్త ప్రవాహంబున త్తెప్పలుకట్టి కొట్టుకొని పోవుచుండెను. ఆ యుద్ధమున చందన మహారాజు కుమారులైన శల్య, శూర. శేఖరాదులును. గదాధర, దండపాణి ప్రముఖ సేనాపతులును, మంత్రులును మిత్రులును, సహాయులును, బహుతరగ రథగజ తురంగ భట సమూహంబులును మడిసెను. శత్రుఘ్నుని సైన్యంబులో, కాలసిద్ధ, సుతర్క్షనందన, నీలాక్ష ప్రభృతి నిశాటులును, సోమకాళ, వీరసేన. బహుళాశ్వారత్న చిత్రకేతనాది నృపులును నసంఖ్య బలంబులును గాసింబడియెను, సమర భూమియందు, భూత ప్రేత పిశాచ బ్రహ్మరాక్షసగణంబు లుల్లాసంబున సంతుష్టిగా మాంసంబు మెసవి రక్త పానముఁజేసి నర్తనముఁ గావించుచుండెను. ఇటుల నిరువాగులవారి సేనలును. సేనానాయకులును. నతిరథార్ధరథ మహా రథులైన యోధవరులుం గూలుటచేతను, నయ్యవసరంబున చందన మహారాజు మహాగ్రహమునొంది తన రథంబును శత్రుఘ్నునిఁ జేరఁ దోలించి కటంబు లదరగా పండ్లు పటపటం గొఱుకుచు, తీవ్రంబులు

చందన మహారాజ శత్రుఘ్నుల యుద్ధము.

ను, భయంకరములునునైన శరంబు లతనిపై ప్రయోగించెనమహావీరుండైన సుమిత్రానందనుం డయ్యంబకంబులను తునిమి, యుగ్రశక్తిం బ్రయోగించెను. అశ్శక్తి దానిచేతనే చందన మహారాజు శక్తిఁబడంచి, లవణారిపై క్రోధప్రవృద్ధుండు మరగించి సునిశితంబులైన దైవబాణంబులు ఫాలంబునను నేడు సాయకంబులు వక్షంబునను, పదియమ్ము లిరు భుజంబులను నాటనేసి, ఎనిమిది శరంబులఁ జేరుఁ ద్రెళ్ళ జేసి ముప్పదితూపులు వారువంబుల మీఁదను. తొమ్మిది యస్త్రంబులు సారథి మీఁదనుం బ్రయోగించి యట్టహాసముఁ గావించెను. రామానుజుం డయ్యంబకములచే తనరథంబును గుఱ్ఱములును, సారథియుం గూలుటచేను, వేఱొండు తేరెక్కి రక్త సిక్త శరీరుండై పూచిన మోదుగుచెట్టువలె గనుపట్టుచు కోపాగ్నిశిఖల ప్రజ్వలింపఁగా, నసదృశంబులును, నమోఘములునునైన, బహువిశేష



సుంజన మహారాజు శత్రుఘ్నుల యుద్ధము.

చయంబుచే చందనునింగప్పి యంధకార బంధురముఁగావించి, యైంద్రాస్త్రంబుచే నతని తేరును, హయములును, సారథియుం బొలియఁజేసి మూర్ఛితు నొనరించిన, చందనమహారాజు వివశుండై దిక్కులేని వాని చందమున నేలఁబడియుండిన యతని జలంబు లోనివాఁడగు నొకం డమ్మహీపతిని మోసితెచ్చి వేఱొక యరదంబుపైఁ జేర్చి తొలంగఁ దోలుకొనిపోయెను. కొంతవడి కతండు తెలివినొంది తనకు కలిగిన పరిభవంబునకును, లవణారి సామర్థ్యంబునకును, నాశ్చర్యముఁజెంది, సత్త్వంబఱి, నిజ పుత్ర పౌత్త్రామాత్య మిత్రవర్గంబు మడియుటయు తానువిగతబలుం డగుటయుం దలంచి "ఛీ! కాలం బెంత విరోధముగా నేర్పడినది? ఇది వరకును నపజయమే యెఱుంగనివాఁడ నైన నేను నేఁటి కిటుల దుర్దశ పాలు గావలసివచ్చినది. అయ్యో! మహా విక్రమ వంతులని పేరొందిన నాకుమారులు సామాన్యులు గారుగదా! వార లిపు డేమైరి? వారిశక్తి యెందుబోయినది? ప్రఖ్యాత శక్తిసంపన్నులైన యోధులును, దండనాథులును, మంత్రులును, నాకు తోడ్పడుటకై వచ్చిన రాజులును, వేవేల మొనగాండ్రందఱును నేలఁగూలిరి.

ఇంక నత్యల్ప సంఖ్యాకులైన ముక్కిడి జలంబులును, సేనయు, శేషించియున్నారము. ఏమి లాభముగలదు! ఎదిరి బలంబులందును, నెంతయో మడిసిరి కాని యాసైన్యంబులు తఱుఁగక నెల యీనిన చందంబున విజృంభించి వచ్చుచునే యున్నవి. అవక్ర విక్రమ కలితుండగు రామానుజుని జయించుటకు సాధ్యము కాకున్నది. అతండు ప్రచండ మార్తాండుని భాతిఁ బ్రజ్వరిల్లుచు మదీయ బలంబులను బలనాయకుల తోడ నేలపాలుఁగావించి విక్రమ కేళీ సల్పుచున్నాఁడు. ఆశూరాగ్రేసరుని ముంగల నిలుచు టెట్లు?

చందనమహారాజు శత్రుఘ్నునకు శరణాగతుండగుట

ఛీ! వివేక రహితుండనై గొప్ప తప్పుచేసితిని. వ్యర్థముగా బల సంక్షోభమునకుఁ బూని సూర్యవంశజులైన యందఱను సంగర భూమి పాలు గావించినాఁడను. ఛీ! ఏమి బ్రతుకు! త్రిలోక భయంకరులైన దశముఖాసురులం దుంచి యద్వితీయ మహా పురుష శ్రేష్ఠుండన విఖ్యాతినొందిన రఘుకులేశ్వరుని తమ్మునితో నెదిరించి జయమునొందుట కెవని తరమగును? ఆలోచనలేక ప్రవర్తించి యిట్టి దుర్దశ నొంద పాలై

నాఁడను. ఇంక చింతించి ప్రయోజనములేదు. నేనిప్పుడు రామానుజు నితో వైరముమాని సఖ్యమును ప్రకటించుట యిప్పటికర్తవ్యము. శ్రేయో దాయకమగును. ఇట్లు చేసెదఁ గాక" యని చింతించి, రథంబువీడి యాయుధంబులు విడిచి పాదచారియై సుమిత్రాసుతునియొద్దకు నడిచెను.

మహాశౌర్యోపేతుఁడగు [illegible]మహారాజు నడచి తన యొద్దకు వచ్చుచుండఁగని శత్రుఘ్నుం డేల యిట్లు వచ్చుటకు కారణ మెఱుంగలేక వింతపడికనుచుండఁగా [illegible]పురాధిపుఁడు డాయవచ్చి రామానుజునకు మ్రొక్కి నిలిచి "సౌమిత్రీ! నేను వివేకహీనుఁడనై లోకోత్తరపురుషుం డైన రాఘవేశ్వరుండు చేయ నెంచిన మహాధ్వరమునకు భంగముచేయు తలంపుగ సైంధవమును బంధింపఁజేసి, యామహాత్ముని తమ్ముఁడవైన నీతోడ నకారణముగ యుద్ధముఁజేయఁ గడంగినాఁడను. ఇట్లు కావించు టయు నామతిహీనతను గుఱుతు. శత్రుఘ్నా! కుమారులను, సఖు లను, బంధుమిత్రులను, సచివులను, సేనాధిపతులను, కోల్పడి యుండఁగాని రథ గజ తురంగ పదాతిచయంబులను, రణభూమి కర్పించినాఁడను. ఇంక నేను మీతో వైరమువీడి సఖ్యముతోఁ బ్రవర్తింపఁదలంచితిని. కావున నాయపరాధములకు కినియక మదీయ దోషంబులు క్షమించి యిదిమొదలు నన్ను యుష్మదాప్త వర్గములోని వానిఁగాఁ దలంపవలసిన" దని ప్రార్థించెను.

సద్గుణనిధియైన శత్రుఘ్నుండు మహారాజైన యాతని పలుకులు విని విరోధంబుగాని కోపంబుగాని [illegible] యొక్కఁడు మర్యాదఁ గావించి సుఖాసనాసీనుఁ [illegible] సకలజనులును యుద్ధభూమిఁ గూలి [illegible] చింతాక్రాంతుండై [illegible] దైన్యంబుంగనియు తన [illegible] మహాయుద్ధమునడి [illegible] రాజులు రాజులు మొదలైన యోధులు [illegible] నిండియుండ, కొంతతడవు చింతించి, [illegible] లనైన [illegible] బంధ్రింపుం జేయువలయునని తలంపుగల వాఁడై [illegible] యాగోచితంబుగ [illegible] కొఱకు వలతిని నిర్ధారణఁ జేసికొని, పరమ భక్తియుక్త చిత్తుండై మనంబున తమగురుం డును, [illegible] ధుర్యుండును, హిరణ్యగర్భ సదృశుం డును, మహాతేజో విరాజమానుండైన వసిష్ఠ మహామునిశ్రేష్ఠుని ధ్యా నించెను. [illegible] నోత్తముండు భర్తృండగు నిజ శ్రీ

ష్యుని దలంపు నెఱింగి, యాశత్రుఘ్నుని ప్రేమాల దిగ్గనఁ బ్రత్యుత్థితుం డయ్యెను.

వసిష్ఠుండు యుద్ధభూమిలో మృతులైనవారి నెల్లర బ్రతికించుట.

అవ్విధమున పాడనూవుటయు సుమిత్రాత్మజుండు వినఁడు సంభ్రమంబు లెసంగ నమస్కరించిన తక్కుంగలవారును ప్రణమిల్లి కృతాంజలి హస్తులై నిలిచిరి. శత్రుఘ్నుండు గురునకు సముచితాసనంబు నొసంగి యుపవిష్టుం జేసి పూజించి, యమ్మునీంద్రు ననుమతినొంది యొక పీఠంబుపై గూర్చుండెను. అపుడు పారికాంక్షిపర్యంకుఁడు రామానుజుని కుశలప్రశ్న ముఁగావించి తన్నుంగూర్చి యతండు తలంచిన కారణంబు నడిగిన శత్రుఘ్నుఁడు మహా వినయంబుతో మౌని వల్లభునకు పునః ప్రణామం బొనరించి జరిగిన వృత్తాంతము సవిస్తరముగా విన్నవించి "మహాత్మా! ఇరు వాగుల బలములును, మహా శూరులైన యోధులును మృతినొందిరి. అటువంటివారు లేనపుడు మదీయ ప్రయత్నము బలహీన మైనదగును. ఇపుడు చందన మహారాజు సహితము మనకు మిత్రుండైనాఁడు. కావున మరణించిన వారి నందఱం బునర్జీవితులను జేయుట లెస్సయని తోఁచినది. ఈకార్యము మీవలన కాఁదగినది కాని యన్యులకు సాధ్యమైనది కాదు. కాన నేను మిమ్ముఁ దలంచితి. నాయందు కృపఁజేసి మదభీష్టమును నెఱవేర్ప వలయు" నని ప్రార్థించిన, మునివరుండు మందహాసవదనుండై శత్రుఘ్నున కిట్లనియె.

"కుమారా! సూర్యవంశ జాతులరై మీవంశజులందఱును మహా ధర్మగుణ స్వరూపులు. దయాకరులు నైనవారనో, మీయందు నెంతయు ప్రేమతో వర్తించుచుండువాఁడను. కావున, నీవిపుడు కోరినట్లే చేయ వలసినది కర్తవ్యము. మఱియు రాఘవేశ్వరుండు సంకల్పించినకార్యము నిరంతరాయముగా నెరవేఱ వలసియున్నది. అట్లైన కానిమ్ము మృతులం దఱును బ్రతుకుదురు గాక" యని పలికి లేచి కమండలోదకములు పుడిసిటం గొని యుద్ధభూమిపైఁ జల్లెను. ఆ జలంబుల మీఁది గాలి సోఁక

గానే చచ్చి పడియున్న యోధులును, భట సముదాయంబులును, గజ తురంగంబులును నిమిషములో పూర్వమువలె లేచి నిలిచెను. తునిసిన తేరులు నాయుధములు నెప్పటివలెనుండి యేది యెవ్వనిదియో యది యతనిం జేరెను. ఆ ఋషి పుంగవుని తనో మహిమ కందఱు నచ్చెరువొంది మ్రొక్కి పలు తెఱంగులం గొనియాడిరి. మునివరుండు పిమ్మట శత్రుఘ్న ప్రముఖుల నాశీర్వదించి త్వరితముగా సైంధవమును భూప్రదక్షిణముఁ జేయించి యయోధ్యకు సకాలమునకుఁ గొనిపొమ్మనటుల చెప్పి యంతర్హితుండై నిజాశ్రమంబుఁ జేరెను.

ఐదవ ప్రకరణము ముగిసెను.

—( )—

శ్రీ

రామాశ్వమేధయాగము.

ఆఱవ ప్రకరణము.

వాల్మీకాశ్రమ వృత్తాంతము,

పూర్వోక్త ప్రకారంబుగా వసిష్ఠ మహా మునివరుండు మృతులఁ జీవింపఁజేసి పోయినంతట చంద్రసేన మహారాజు పరమానందంబుఁ జెంది శత్రుఘ్నుని మహా విభవంబుతో తన పురంబునకుఁ దోడ్కొనిచని యనేకములైన కానుకలు సమర్పించి వినోదములు వేడుకలు జరిగించుచు నాలునాళ్లు గడపినంతట రామానుజుండు తనకు తడవు నిలుకడకు వీలు గామిం దెలిపిన యమ్మహీశ్వరుండు ప్రయాణ సన్నాహముం గావించి యా

గాశ్వమును దెప్పించి లక్ష్మణానుజునకు సమర్పించి, తానును తన పుత్రులును సేనాసమేతముగా శత్రుఘ్నుని వెంటం బ్రయాణంబై కదలిరి. అశ్వంబు తన యిచ్ఛం బోవం దొడంగెను. ఈ వృత్తాంత మిట్లుండగా, వాల్మీకి మహాముని యాశ్రమంబుననున్న సీతా మహాదేవి మునివరుని కృపా విశేషంబునకుం బాత్రురాలై, యఖిల విద్యలయందును నారితేరిన వారును, సమున్నిద్ర శౌర్య, ధైర్య పరాక్రమ, సాహసోపేతులును, సకల శుభలక్షణ కలితులును, సుందర స్వరూపులును, మునిప్రదత్త సకల దివ్యాస్త్ర కలితులును, నిపుణులును, సముజ్జ్వల వంశసమ్మిళితులును నైన, లవ కుశులనెడి తన ముద్దు బిడ్డలతోడ, నిరంతరంబును నిర్నిద్రైకరసానందంబున కామధేను వెవ్వరును సకల వస్తువులును గురియుచుండగా నెందును కొఱంత యెఱుంగక కాలముం గడపుచుండెను.

తత్సమయంబున మహా మహిమాన్వితుండైన వాల్మీకి సంయమి, శ్రీరామచంద్రుం డశ్వమేధ యాగముం జేయ నెంచి సైంధవంబును భూప్రదక్షిణార్థము విడుచుటయు, నది యన్ని దిక్కులం దిరిగి తన యాశ్రమమునకు వచ్చుచుండుటయు, తన్మూలమున పిమ్మట కాఁగల కార్యవిధానమును నిజ ప్రభావ గరిమవలన నెఱింగి తగిన చందం బూహించి తన తపః క్రియాదులను నిర్వర్తించి యెనంతట సీతయున్న పర్ణశాల కరుదెంచెను.

వాల్మీకి మహాముని సీతయొద్ద కరుదెంచి సంభాషించుట.

అమ్మహాత్ముని రాకఁగని జానకి లేచి యెదురువని నమస్కరించె సకుశలవులును మ్రొక్కి చేతులు గట్టుకొని నిలుచుండిరి. సీత మునివరుని సుఖాసీనుం జేసి యొక యోరం నిలిచెను. సంయమీంద్రుండు మైథిలిని తత్సుతులను దీవించి యామెతో "అమ్మా! జానకీ! ఒక విషయమును నీతో చెప్పఁ దలంచి వచ్చినాను. ఏమనగా నాగలోకమునకు కగత్యముగా నేనుపోయి రావలసినట్లు తటస్థించినది. అది యొక్కటి యత్యవసర పనియగుటచే, పోకతప్పదు. నేఁడే ప్రయాణమై పోఁదలంచినాఁడను పుత్రి.

పుత్రులును, మాని కుమారులును నీచ్చోట మీకు కొఱంత గలుగకుండు నట్లు పలయు కార్యములు జరిగించు చుండఁగలరు. నేను ఒని త్వరితముగా పోయిన కార్యమును దీర్చుకొని యాట తడవు నిలువక కరుదెంచెదను. నీవు వ్యసనంబుఁజెందక సంతోషముతో నుండుము'' అని పలికిన యావ సీసత దిగులొంది ''స్వామీ! మీరు లేకున్నచో యితరు లెందరు కలిగ యున్నను నాచిత్తమునకు తృప్తికరముగా నుండదు. మీ కృపాపాత్రురాల నగుటచేతనే నాకుఁ బొడిరిన దుఃఖములన్నియు మఱచినిర్వ్యాకుల మనస్కనై కాలముఁ గడుపుచున్నాను. ఇపుడు మీరెచ్చటికో పోవుటం జెప్పగా విన్నంతట నాకు దిగులు గలుగుచున్నది. ఎపుడు రాగలరో గదా! ఎట్లు? నాబుద్ధి కేదియుం దోఁచలే''దని పలికెను.

మునివరుండు నగి ''పుత్రీ! నాయందు నీకు మిక్కిలి భక్తియుం బ్రేమయుంబునుం గలుగుటవలన, నా యెడబాటునకు నీవు సహింపక యిటుల పలుకుచున్నదానవు. ఇది నేనెఱుంగుదును. అయిన నేట్లు? అగత్యముగా పోయి రావలసిన పని తటస్థించినపుడు పోయి రావలయును గదా! నిలుచుటకు వలనగునా? నేను లేకుండుటవలన నీకు లేశమైనను భయము కలుగదు. అసహాయ శూరులైన నీ కుమారులుండగా మఱియొండొక సహాయము నీకేమిటికి? వీరు చూచుటకు బాలురుగా యుండినను బుద్ధియందును, నేర్పునను, శౌర్యమునను, మఱియే విషయముననైనను గానియు, నల్పులుగారు సుమీ! రవి సోములతుల్యులైన పుత్రరత్నద్వయముంగల దానవైన నీకు భయమును, కొఱంతయు నెంకుండును? భయముగాని సంశయముగాని, చెందవలసిన కారణమే కలుగదు. త్వరితముగా పోయివచ్చెద. నిబ్బరముగా నుండు''మని సమాధానముగు మాటలు పలికి కుశలవులంగని ''కుమారులారా! మాజననియైన జనకసుత కెట్టి కష్టమునుం దోఁచనీక యామె యాజ్ఞ ప్రకారము వర్తించుచు, నేను మరలి వచ్చు పర్యంతమును మన యాశ్రమమును లోటు వాటిల్లకుండునట్లు చూచుకొను చుండు''డని యాజ్ఞాపించి, పునః ప్రయాణంబు

లోవరించిన యా మువ్వురను మరల దీవించి లేచి నిజ కుటీరమున కేగి, శిష్యగణంబులకుఁ జెప్పవలసిన విధులు విధించి ప్రయాణంబై దండ క మండలువులు హస్తంబులఁ దాల్చి యాశ్రమంబు విడిచిపోయెను.

మునీంద్రుండటు చనినంతట కుశలవులు వన్యఫల సంగ్రహార్థంబుగా ప్రయాణంబై జననికి మ్రొక్కి యనుజ్ఞఁగొని శరశరాసన హస్తులై పర్ణ కుటీరము వెలువడి దురమునంబైన యారణ్యంబులో ప్రవేశించి యందందుం దిరిగి, కొన్ని మధురంబులైన ఫలంబులు సంగ్రహించి, వెంటవచ్చిన ముని కుమారుల నచ్చటనుండ జూడఁగా కొంతతడవు వేఁటలాడి దుష్టమృగం బుల సంహరించి వినోద విహారము గావించుచుండిరి.

— లవుండు తమ్ముఁడైన కుశునికంటె మున్ను దల్లియొద్ద కరుగుట, —

అసమయంబున లవుండు తమ్ముఁడగు కుశునింజేరి "తమ్ముఁడా! మన మిప్పటి కాశ్రమము వదలివచ్చి చాలా తడవైనది ఇటుల మన మిచ్చోట తామసించుటచే తల్లియైన జనకసుత కాలము వెళ్లింగ లేక మనకై దిగులొందుచుండును. త్వరితముగా పోక మన మాలస్య మొనరించి పోయినచో యొకవేళ యామె కొంతముకల్గిననుం గలుగవచ్చును. కావున నిపుడు చాలసేపు కానలో తిరుగుచుండుట యుక్తముకాదు. అయినను వేఁట తమకము నీకు మనంబున కింకనుం దృప్తి గొలుపకున్నది. కాఁబట్టి యామునికుమారులంగూడి మున్నుగా నేను తల్లియొద్ద కరిగి యామె దిగులు నపనయించి నీవిషయమై భయ మొందవలదనియు, శీఘ్రముగా వచ్చెదవనియు జెప్పి యామె మనంబునఁ గలతఁ నివారించు చుండెద. ఇంకఁ గొంతతడవు నిచ్చోట వేఁటలాడి కుటీరమునకు వచ్చిచేరుము అలస్యముఁ జేయక కదలి పోయెదనని చెప్పెను. అన్నను విడిచియుండుట కుశున కసమ్మతముగా నుండినను, నతని మాటలకు మారాడలేక వల్లెయనిన, నతండు మునిపుత్రులం దోడ్కొని యాశ్రమంబున కుం బోయెను.

లవ కుమారుం డేగినపిమ్మట కుశుం డొంటరిగా నరణ్యములో నటనటం దిరుగుచు నిర్భయంబుగా మృగంబుల వేఁటాడుచు, మఱియుం

గొంతదూరము పోయెను. ఆసమయంబున యాగాశ్వము చతుస్సము ద్రపరీత భూమండలంబంతయుం దిరిగి మరలి వచ్చుచున్నదియై వాల్మీకి మహర్షి నివసించు గాఢారణ్యంబుఁ జొచ్చి యచ్చటి తీఁగపొదల నిచ్చకింపుగా మేయుచు వచ్చుచుండె నట వేఁటాడుచున్న కుశ కుమారుని కండ్లకుఁ గానవచ్చెను. హటాత్తుగాఁ దోఁచిన యా రమణీయాలంకార కలిత శుభలక్షణాభిరామంబై యొప్పు సైంధవంబును జూచి కుశుం డెంతయు నచ్చెరువొందె, తనవెంటనుండు వన కుమారులంగూడి యవ్వారువమును సమీపించి దాని మొగంబున సువర్ణ పటముం గట్టియుండుటం గని మఱి యు విస్మయించి దాయంజని తురంగ ముఖ నిబద్ధ పట్టంబునందు వ్రాయఁబడియున్న వచనంబులం జదివి యధికాశ్చర్య మగ్న మానసుండై "ఆహా! ఎంత వింతయును వలదూను! ఆ రామచంద్రుండు గొప్ప రాజుగా నుండిన నుండునుగాక. అయిన! ఇటుల వ్రాయవచ్చునా! తనకంటె మించిన శూరులును, ప్రతాపవంతులును, బలశాలులును లోకంబులో మఱి లేనిరయా! యతని తలంపు, కాదేని యింతవ్రాసియుండెడి మా టల కేమనియర్థము! మహావీరులైన వారెందఱో ప్రపంచమందుండు దు రనుట నెంచక రామచంద్రుం డిద్ధరిత్రియందు లిఖింపించుటయు, నెంతటి వానికైనం జేయ శక్యముగాని యశ్వమేధ యాగమును జేయఁ బూనుట యుం దలంచి యున్నవాఁడనుట స్పష్టముగా తెలిసికొనఁ దగియున్న డనియుం దలంచి యున్నవాఁడనుట స్పష్టముగాఁ తెలిసికొనఁ దగియున్న ది. ఇది తక్కిన రాజులకును, శౌర్యవంతులకును నెంతయు నవమాన కరముగాదా! బల పరాక్రమ కలితుఁడైన యేరాజుగాని, మఱియే శూ రుండుగాని యీసైంధవ ముఖపట్టముం జదివినంతట నాగ్రహమొందక యసమర్థునివలె మిన్నకుండ నేర్చునా! ఇటుల చేయుటయుం జేయఁదలం చుటయుం గొప్ప నేరముగును గాని యల్పవిషయ మిది కానేరదు. సరి! అతనియొక్క పరాక్రమమును, శక్తియుఁ బలిమియు, నెట్టివియో నే నెఱింగెదంగాక. మదీయ ప్రతాపం బొకింత యెఱుంగునట్లొనరించి, యా రాముండను వాని లోకంబున తనకు మించినవారు లేరని తలంచినది పొరబాటనియు. పుడమిలో ననహాయ శూరులైన తనకంటె మించిన యోధులెందఱో కలరనియుం దోఁచునట్లు గావించెదను. మదీయ సా

మార్థ్యత్రిబుఁగని రాఘవేశ్వరుండు తన తప్పును తాను తెలిసికొనఁగలండు. కానిమ్ము. దీని నుపేక్షింప కూడ"దని యుగ్రుండై పలికి కేటాలున

— కుశ కుమారుండు యాగాశ్వమును బట్టి బంధించుట, —

యాగుఱ్ఱమును బట్టుకొని కొంత దవ్వుకొనిపోయి యొక చెట్టునకు దృఢముగాగట్టి, వ్యాఘ్రాస్థికల గావలి నిలిపి తత్సమీపమున నొక వృక్షమూలమున జేరి విశ్రమించి యేమి జరుగునో చూడవలయుననెడి తలంపు గలవాఁడై యట్టె చూచుచుండెను.

ఇట్లు గుఱ్ఱము కట్టుబడినంతట, తద్రక్షకులై వెనుక వచ్చుచుండిన నీలాక్షుఁడను రాక్షస నాయకుఁడును అతని సైనికులగు రాక్షసులును న డవిఁజొచ్చిన యశ్వము గానరాకుండుటయు దానిని వెదకుచు సరస్వతీ నదీ తీరంబునఁడలి యరణ్యంబున నంతట జూచుచు వాల్మీకాశ్రమ నికట మహారణ్యంబులోఁ ప్రవేశించి పలు వంకలందును వెదుకసాగిరి. వారిలో కొందఱు రసురులు తురంగమును కట్టియున్న చోటునకువచ్చి యట నొక చెట్టునకు తమ గుఱ్ఱమును కట్టియుండుటయు, దానికి కొంద ఱు బోయ బాలురు కావలి గాయుచుండుటయు, తత్సమీపమున నొక చిన్నతి వాఁడు కూర్చుండి యుండుటయుం జూచి యాశ్చర్యమొందిరి ఒక నిగ్గో నొకఁడు 'చూచినారా! అదుగో! ఆ చెట్టుక్రింద కూర్చుండియున్న వాఁడే బాలకుల కంతఱకును నాయకుఁడుగా యున్నాఁడు, వాఁడే సైంధవమును బంధించినవాఁడని తోఁచుచున్నది, మంచిది మున్ముందుగా మనము వానియొద్ద కరిగి వాని వృత్తాంతముం దెలిసికొని పిమ్మట హయంబును విడిపించుకొని పోవుదము, వేగముగా నడుదెం"డని వారిం దొందరం జేయుటయు, బోయకుమారులావికృతాకారులైన రాక్షసులంగాంచి భయమొంది యచ్చటనుండి పారిపోయి దూరమున నిలిచి చూచుచుండిరి. రాక్షసులు కుశుని సమీపించి చూచి యక్కుమారుండు, సాహసుండును, శుభ లక్షణములందును, గాంభీర్య, ధైర్యములందును, ముఖ వర్చస్సునందును, నిసుమంతయైనను భేదములేక యున్నిటను శ్రీరామచంద్రునిం బోలి తద్రూపంబే యగు నేమోయని సంశయము గలిగించుచున్నట్లుండుటంగాంచి విస్మయావిష్టచిత్తులై యేమియుం బలుకక కొంతతడవతనిం గనుచు నట్టె నిలిచియుండిరి, అవుడు వారువచ్చుటయు వారి చర్యలునుం జూ

చుచు, మౌనముద్రదాల్చి సరసం డేమియుం బలుకకయుం జలింపకయు నూరక శయనించి యుండెను.

తనుజు లక్కుమారునింజూచి చూచి సంశయించి కర్తవ్యంబు తోఁచక మరలి తమ నాయకుండైన నీలాక్షున కావృత్తాంతముం జెప్పఁ దలఁచి పోవుచుండ తురంగమును వెదకుచు మఱి యొకవైపున కరిగిన నీలాక్షాదులుం దిరిగి తిరిగివచ్చుచు వారి కెదురైరి.

అంతట రాక్షసులు తాము గుఱ్ఱమును చూచుటయుం దానింగట్టిన చిన్నవానిం గనుటయుం జెప్పి యతని లక్షణములనుగూర్చి వివరించి "అశ్వంబటులనే కట్టబడియున్నది. ఆ చిన్నవానిం జూచినంతట మాకు విస్మయములు, సందేహమును గలిగినందున, త్వరపడి యేమియు చేయరాదనియు, తద్విషయము మీతోఁ చెప్పి యాజ్ఞానుసారముగా నొనరింప నెంచి వచ్చుచున్నార"మనియు నుండలించిరి,

వారి పలుకులు విన్నంతట నీలాక్షుండును నాశ్చర్యమును పొంది వారివెంట నరిగి యశ్వ సమీపమునఁ బరుండియున్న యతి సుందరుంగని సర్వ లక్షణములందును తనతోఁ రాక్షసులు చెప్పిన విధముగానే యథేతముగా రఘువల్లభునిం బోలియుండుట కెంతయు సంశయించి "ఏమిూ! వింతగాయున్నదే! ఇతండెవఁడు? రామచంద్రుని యుప రూపతారముగా గనుపట్టుచున్నాఁడు ఈయర్భకుని వృత్తాంతము దెలిసికొనవలసిన దగత్యము. తొలుత విచారించి యనంతరము కర్తవ్యము నాలోచింపవలెగాక" యని తనలోనెంచి కుశుని యొద్దకువచ్చి "వత్సా ఎవ్వఁడవు?

— నీలాక్షుండు కుశ కుమారుని వృత్తాంతంబు నడుగుట, —

నీకు తల్లిదండ్రు లెవ్వరు? ఎందున్నారు? నీనివాసస్థలం బెయ్యది? ఇచ్చట నీహయంబును గట్టినవాఁ డెవ్వఁడు? నేనడిగిన మాటలకు సమాధానముగా జవాబుం బలుకు"మని యడిగెను. కాని కుశుం డతనిమాటల కొక దానికిని మాఱాడక నిరుత్తరుండై యెన్నిసారు లెన్నిరీతుల నడిగినను మిన్నకుండెను.

ఇటుల నీలాక్షుండు తానడుగుటకు బదులాడకున్న కుశునిచూచి యలుకనొంది, కండ్లెఱ్ఱఁజేసి "ఔరా! ఓరీ బంచిదిగా యెంతటిదవు నిన్ను గూర్చి యడిగినను, నించుకయుం జలింపక బదులుమాటఁ జెప్పకున్నాఁడవు, చేసినతప్పునకు తగిన దండనఁ జేయక నిన్ను మరియాదగాచూచి

భాషించినది నాయొక్క గొప్ప లోపము మంచిది. ఇంక తగినట్లు చేయుట కేవలముం గాకును. దుర్మార్గ మొనరించినందుకుం దగుఫలము ననుభవింపుదువు గాక" యని బెదరించి రాక్షసులం గాంచి, "సైనికులారా! తుండలు హయంబు కట్లు విప్పికొని రండు. ముఖ్యకొండలు వీనినిపట్టి కట్టికొనిరండు. మనము వీనిని సైంధవముతోం గొనిపోయి మన యేలికయైన శత్రుఘ్నరాజు ముందుపెట్టి జరిగినది జరిగినట్లు చెప్పుదము. వారే గదా! పిమ్మట రామానుజుండు తనకుం దోచినట్లు చేయుంగలం"డని యాజ్ఞాపించెను.

అంతట దనుజులు కుశునిం బట్టుకొనుటకై చెంతకు వచ్చుటయు నప్పటివరకును బలుకకయుండిన యతండు దిగ్గన లేచి బిరబిర వింట బాణమును సంధించి యుగ్రకోపుండై రాక్షసులం గని "ఓరీ! రాక్షసాధములారా! ఇంత దనుకను మీరిట్లు నోటికివచ్చినట్లు పేలుచుండ యోర్చియున్నాను యుండినందుకున మీరు గర్వమున హెచ్చినట్లున్నది. మీపొగరుడంచెదను. ఈ హయంబు యుపట్టి కట్టినవాండను. అయిననేమి? ఏల కట్టరాదు? దీనిని విడిపించుకొనుటకై మీ రాముండు నా కంటె మించిన శూరులు లేరని మీ యభిప్రాయమా! నాచే బంధింపంబడిన తురంగము కట్లు విడిపించుటకు మీకు సాధ్యమగునా? మీరే కాదు, మీప్రభుండైన రామచంద్రుండైనను అతనికి సహాయముగా నింద్రాద్యమరులును వచ్చినను హయంబును గొనిపోవంజాలరు. మీరు నాకొక లెక్కలోనివారలు గారు రా! మిమ్మొక తూలికంబు చని ప్రాణంబుల దక్కించుకొనుండు. కాదేని మిమ్ము ఖండింపంబడును. జూడుడీ! పొండు పొం"డని యులంకింగాం బలికెను.

ఇవ్విధముగా నతండింత పలికి ముఖాశ్వ బంధనంబులను వదలింపం గడంగిరి యసురులు నడ్డగించి కుశుండు తోలంగి కొండుటయు నతిరోషంబు రెట్టింపగా తీక్ష్ణమూర్తియైన తేజంబునే వారని తూలుచేసిన యాతని వేడిమి కోర్చి నిలువంజాలక యాశ్వబంధ విముక్తికై కోరుచున్నవారు వెలువడి వచ్చి నీలాక్షుని మఱుగుం జేరిరి, ఆవిధంబుగని సమర నాయకుండు మిక్కిలి యాగ్రహమునొంది రక్తాక్షుండై కుశుని సుగ్రదృష్టులం విలో

— నీలాక్షాది రాక్షసులకును, కుశునకును, యుద్ధము జరుగుట. —

కింపుచు రోషము బలిసియుండగా "ఓరీ! నీవు చిన్నవాండవని నీవు చేసిన కార్యము గొప్పనేరమైనను మన్నించి నీతో మంచి మాటలాడితి నీ వ్వ

త్రాంత మడిగిన మారుపలుకక నాగంబునికులను నొప్పించి చీకాకు పడఁ జేసితివి. ఇటువంటి దుష్టుండ నగుటం దెలియక నీతో సామవాక్యంబులు పలికితిం జుమీ! ఆకారణమున నీకు గర్వమెక్కుడైనది. ఇంక నీ మదం బడఁచెదను. కాలుండవైనను నీపైఁ గల దయ భవదీయాగ్రహ ప్రవర్తనముం గనినం గట నావంటి యోధునకు, రణశూరుండైన వానికి యెవనికి మనంబున నిలుచును? కానిమ్ము నీగతి యేమి కాఁగలదో తెలిసి కొనెదవు గాక'' యని పరుషంబుగా మాటలాడుచు రాక్షసబలంబుం గని ఇంక మీరేమి దుడుకరిని దయఁజూడక గర్వమునడంచి పట్టి కట్టికొని రండు ఒకవేళ నటుల చేయుట యసాధ్యమని తోఁచెనా? వీనిం దునిమి త్వరితముగా హయంబును విడిపింపుఁడు, తడవుచేయవల''దని యాజ్ఞాపించెను.

సీతాత్మజుం డిటుల చెప్పగానే రాక్షసులు రోష తామ్రాక్షులై, యట్టహాసములును, నార్పులును, పెడ బొబ్బలును మిన్ను ముట్టుచుండగా కూడి తత్ కుమారుని చుట్టుముట్టి ''ఓరి పిరికిఁ గా! ఇంక నీగర్వము నడంచెదముగాని విడువము నిష్కారణముగా మా సైనికులను గొట్టిన నేరమునకు తగిన ఫలము ననుభవింపఁ గల''వని బింకపు మాటలాడుచు సమీపించుచున్న విలోకించి కుశుండు కడు రోషంబున నత్యంత క్రూరంబులైన నారసంబులను వింట సంధించి, యా దనుజులపైఁ బ్రయోగించుట వానివలన వారు మిగుల నొచ్చి, చూచుటకు బాలుఁడయ్యు నతనికిఁగల యస్త్ర లాఘవశక్తి యసదృశంబై యుండుట కచ్చెరువునొంది యుగ్రులై యార్చుచు, నొక్కుమ్మడిం జుట్టుకొని యదల్చుచు ''ఓరి బాలకా! పసివాఁడవని కనికరించి నీతో మంచి మాటలాడిన దోసమున నీకు గర్వం బెక్కుడైనది, నీవు చేసిన యపరాధములన్నియో కడు గొప్పవి, క్షమింపరానివి. ఇంక నిన్ను మన్నింపఁజాలము. ఎందుబోఁగలవు? వీటుల తప్పించుకొన నేరుదువో, చూచెదము గాక'' యని బింకపు మాటలాడుచు పైపై నడరిన యసుర వీరులం గని ''ఓహో! మీరా? నన్ను క్షమించువారలు. ఓ దేబె పోలదిరుకులారా! రండు మీకు కాలము సమీపించుటచే నాతోడ పోరాడఁ దలకొంటిరి. శీఘ్రముగా తత్ఫలంబు ననుభవింపఁ గల''రని పలికి యతితీక్ష్ణములైన సాయకంబులను వారిపైఁ బ్రయోగించిన యయ్యస్త్రములు ఒకటి పదియు, పదినూఱులు, నూఱు వేలు

యము, వేయుబలట్టియు, లక్ష కోటియొక్కనై యూమర పిడుగుల మ్రగ్గు నాదంబు గావించెను.

అపుడు పోరు మహా ఘోరంబుగా బ్రవర్తిల్లుటయును, విఱిగిన రథశకలంబులతోడను, తునిగిన యాయుధంబులతోడను, ఖండితాంగులై యొఱగిన భటులతోడను తెగిన తొండ పాదంబులతో పడి క్రిందఁ బొరలు హస్తికరి నికరంబులతోడను గడసి కూలిన సైంధవంబులతోడను యుద్ధప్రదేశము రక్త ప్రవాహ పరిప్లుతంబై యతి భయంకరముగా కనుపట్టెను. అట్లు నిజ బలంబులు నాశనంబగుటయు, పసిబాలుండొక్కండు దదలుపు మహా బలసంపన్నులగు రాక్షసులను సంహరించుటకు నీలాక్షుం డెంతయు నాశ్చర్యమ్మునొంది తనలో "ఈ బాలునిఁ జూచుటకు బాలుడుగా నుండినను వీని శక్తి లోకోత్తరమైనదిగాఁ గాన్పట్టుచున్నది. ఇది యెట్టి మహిమయోగాని నాకూహింప శక్యముగాకున్నది. ఉపాయముచే వీనిని పట్టుకొని శత్రుఘ్నునియొద్దకుఁ గొనిపోవలయును. లేదా? వీనిని సంహరించి సైంధవమును మఱలఁ గొనిపోవలయును. ఈ రెండు తెఱంగులు తప్ప మఱి వేఱు సాధనాంతరము గాన్పట్టదు. మొదట సాధ్యమైనంతవరకును సామోపాయమునే ప్రయోగించి చూచెదను. అపుడును లోఁబడకుండెనా? పిమ్మట నా ధనుర్బలమును జూపెదను గాక" యని తలంచి, కుశకుమారుని సమీపించి శాంతమైన మాటలతో నిట్లనియె

— కుశకుమార నీలాక్షుల యుద్ధము, —

"ఓ బాలకా! నీవు చిన్నవాఁడవై యున్నందున నీపైఁ గనికరించి, నేనును నా సైనికులును ధనుర్ద్వ్యత్తాంతమును, నీతల్లిదండ్రుల పేరులను నివాసస్థానమును దెలుపుమని యడిగిన మాకు సరియైన ప్రత్యుత్తర మీయంగక పోవుట యటుండ దుష్ప్రసంగముగా నా బలంబులం దురుంచి నేలఁ గూల్చినాఁడవు. అల్పవయస్కుండవైన నీకు ఇటువంటి శక్తి యెవ్విధమున గలిగినదియుం దెలియదు. నిన్ను కనఁగా మిక్కిలి యచ్చెరువు గలుగుచున్నది. ఇప్పటికైనను నా సైనికులు నిన్నడిగిన మాటలకు సరియగు ప్రత్యుత్తరం బొసంగి మా వెంట మాయొడయుండైన శత్రుఘ్న మహారాజునొద్దకు రమ్ము. నీ శక్తికి నా నోటితోఁ జెప్పి నిన్ను మన్నించునట్లు చేసెదను. అమ్మహాత్మునిచే మర్యాదపొంది నీవు పోవచ్చును. ఇది మొదటిపద్ధతి. ఇంక రెండవవిధ మెట్లనగా—

నీవు నామాటప్రకారము చేయుదువేని యెట్లును నిన్ను కష్టముల పాలుగావించి యైనం గొనిపోయి మారాజు ముందు బెట్టెదను, ఇంక యెట్లు చేయుట నీకు శక్యమైనా యోజించి పలుకు"మనెను, కుశుం డతని పలుకులు లెక్కచేయక "రాక్షసనాయకా! నీబుదరింపు మాటలు నాయెందు చెల్లునవి కావు. ఈ మాటలకు నేను వెఱచువాఁడనుగాను. మీరాజు నీ కతిశయుండుగాని. యతని గొప్పతనము నన్నేమి చేయఁ జాలదు. నీవు మంచిగా ప్రార్థించుచున్న మదీయ వృత్తాంతము నడిగితివి. కావున దానికి జవాబు చెప్పవలసినది న్యాయముగు. చెప్పెదను వినుము. మాజనని నామము జానకియని పలుకుదురు. తండ్రియు గురుండును మాకు వాల్మీకిమహర్షి సత్తముఁడు మాతల్లి యిరువురము పుత్రులము గలము అందు నేను చిన్నవాఁడను. నానామము కుశుఁడు నాయన్న ను లవకుమారుండని పిలిచెదరు, అతఁడు దివ్యాశ్రమంబున మాతల్లియొద్ద యున్నాఁడు. నేనును నాయన్నయు ఋషిశ్రేష్ఠుడైన వాల్మీకికి శిష్యుల మై యామహాత్మునివలన సకల విద్యలు వభ్యసించినారము. మదీయ వృత్తాంతం బిదియ చెప్పినాఁడను యింక ప్రస్తుత విషయమునకువచ్చి యున్నానో నేను మీకు లోఁబడువాఁడను గాను నన్ను జయించుటకు త్రిమూర్తులకును సాధ్యముకాదు. పెద్దలయనుగ్రహ ప్రభావముచేత నేనును నాయన్నయు పరతర వశేయులము. మమ్ము గెలుచువారు లోకంబున లేరు. నీవు వ్యర్థాపేక్షను వీకి నాబారింబడి ప్రాణములు గోల్పోవక మిన్నక చని నీరాజుతోఁ జేరి ప్రాణములు గాపాడుకొనుటలగ్గు, నాయందు తప్పులేక చెప్పవలసిన మాటను చెప్పినాఁడను. ఈయాగాశ్వము మాయాశ్రమంబును చొచ్చుటయు క్రమంబు కావున దీనిని బంధించినాఁడను కాని,మీరొద్దనుండగా తెచ్చి కట్టినవాఁడను కాను. అశ్వమునకు గల సైంధవముఖంబునఁ గట్టియున్న పట్టంబున నిఖిలజగతీమాన్యమైన యీలోకములో శూరుం డెవ్వండైనం గలఁడేని దీనిని పట్టి కట్టవచ్చునని గరా వ్రాసియున్నది, దీనిని నేను కట్టివేయుటవలన నీ కేమి తప్పు గలుగుఁ గదా? నేను బంధించినప్పుడు శక్తి గలదేని నన్ను జయించి నీవు దీనిని గొనిపోవలయునుగాని యిట్లు లేనిపోని ప్రసంగములు గావించుటవలన లాభ మేమున్నది గాదు? సమర్థుండవేని పోరొనరించి నన్నోడించి మీయశ్వంబును గొనిపొమ్ము. లేనియెడల నోరు మూసికొని వచ్చినదారిం జనుము.

ఎన్నేన మాటలాడుటచే ప్రయోజనము కలుగదు. ఎన్ని నీతులు నీవు చెప్పినను నీయుపదేశంబులు నేను వినువాఁడఁగాను. నీవు సామర్థ్య మున్న చో నన్నుఁబట్టుకొని శిరచ్ఛేదనము జంప విముక్తిగావించి మీదారి యుద్ధ ముఁ గొనిపొమ్ము. ఇతరతరమైనంచి నీవు నేనేమియుం జెప్పవలసినది లే"దని గట్టిగా జెప్పెను.

ఇట్లతండు పలుకగానే నీలాక్షున కాశ్చర్యమును సంతోషమును, రోషమును, కోపమును, నతిశయించి యించుక యోజించి "సరిసరి! ఇంక వీనితో ప్రసంగించుటచే కాలయాపనము తప్ప మఱియొండు ప్రయోజనము లేదు. కలియుగా నలంతుబలం బోవువాఁడనియుం దోఁచుచున్నది. వీని గర్వంబు నడంచుట మా కర్తవ్యంబు, పసిబాఁడని కనికరించినచో కార్యంబు చెడును. కావున నిఁక నుపేక్షఁ జేయఁ గూడ"దని యెంచి "ఓరి బాలకా! ఎన్ని నీతులు జెప్పినను నా పలుకులు చెవిని బెట్టుకొనకున్నాఁడవు. ఇంక నీవు సైరించువాఁడను గాను. నీ ప్రాణంబులు గాచికొను"మని యుగ్రముగా బలికి చావగా మిగిలియుండునట్లు నిశితంబులగు బాణంబులు రెండు నాకర్ణాంతముగా లాగి యా బాలునిపై ప్రయోగించెను. మహోగ్రవేగముగా నేతెంచిన యా బాణంబులను లవుఁడు నడుమనే ఖండించి నవ్వుచు "ఔరా! ఇంతేనా? నీ శౌర్యంబులన్నియు" నని పరిహాసించుచు, శతసహస్ర పరిమితంబులైన భయంకర శరనికరంబులచే యసుర బలంబుంగప్పి నీలాక్షుని మొగంబున నైదు, భుజంబులఁ బదేసియు, నాలుభల్లంబులు వక్షంబున నాటునట్లు ప్రయోగించి నొప్పించెను. ఇట్లా వీరుఁడగు నసురుఁడు కోపోద్రిక్తుఁడై కోపంబు మించి రక్తారుణిత లోచనుఁడై యసురబాణంబులు నతి క్రూరంబులునైన వాడి తూపులం గొని కుశుని మేనఁగాడ నేయగా శాస్త్ర సంచయంబులం బఱగించి సీతా సుతునిచే నడరింపఁబడిన బాణ నిచయంబుం ద్రుంచి యార్చిన కుశుం డాగ్రహించి, వాల్మీకిముని దత్తంబులైన భయంకర దివ్యాస్త్రంబులం బుచ్చుకొని ... బుద్ధి నీలాక్షుని నొప్పించి నాలుగమ్ములచే సారథిం జంపి ప్రచండ తూపులచే గుఱ్ఱంబులం జంపి తొమ్మిది శిలీముఖంబుల ప్రయోగించి ... మహా గ్రంబు గావించిన యసుర యోధుండు విరథుండై యనుజుల రెట్టింపగా మి యుం బిరిబిరి నొక్క ముష్టిఘాతంబుఁ గావించి యొక [illegible]

గిరిచె. అది లోకంబులు కబళించుచున్నదియుం బోలె మండుచు వచ్చుచున్న కుశుండు వెఱవక యాగ్నేయాస్త్రంబున దాని నడంచుటయు, దనుజవల్లభుండు కినిసి శూలంబేసె.

పరవీర భయంకరంబైన దానిని కుశుండు శైలాస్త్రముచే ద్రుంచి పుంఖానుపుంఖములుగా ననేకములైన నారాచములేయుచు తనపై ననేక విధాయుధములు ప్రయోగించుచున్న రాక్షసుల నంతఱియుం దన లాఘవశక్తి యేర్పడునటుల నొప్పించి వారేసిన సాధనంబులం ద్రుంచి రౌద్రాకారం దయ్యుగాంత రుద్రుడు చండంబున దోచునట్లు నలుదెసలం దానవులే చీకాకు పడం జేసిన, తలలు తెగిపడువారును, పాదములు ఖండింపంబడి కూలువారును, వక్షంబుల నమ్ములు నాటుటచే యసువులతో అంగ భూమి నొఱగువారునునై యసురులతిని బారిన నిలువనోపక నాలుగు దిక్కులకును బట్టినది దారిగా పరుగిడ దొడంగిరి. అపుడు సంగర భూమి మిక్కిలి భయంకరంబై భూత భేతాళాది గ్రహములకు కానందకరంబుగా జూపట్టుచుండెను. నీలాక్షుం డప్పుడు పరితాగ్రహ కలితచిత్తుండగుచు, తన బలంబుల పాటుంజూచి రోషించి కేల గదంబూని "ఓరి కుశ గా! బాలకా! ఇదె, నీ గర్వ బిందంబు యణచెద"నని సమీపించి గిరగిరం ద్రిప్పి వైచిన కుశుండు మహాలాఘవంబున యా ప్రేటును తొలంగి తప్పించుకొనెను. ఆగద యొక్క వృక్షంబునకుం దగులుటయు మహోన్నతంబైన యా వృక్షము తుత్తునియలై భూమిపైం గూలెను. అంత కుశుడైంద్రాస్త్రంబుగొని తన గురునిం దలిరి నిందలంచి వారిపాశములవై నానముడి సమ్మోహనాస్త్రంబున నీలాక్షుని పై నేసి "దీనిచే నీవు గతప్రాణుండవు కాఁగల"వనుచు. అయ్యాఖండలాస్త్రం బతిభీకరంబుగా రాగా గని నీలాక్షుం డనేక శరంబులం బ్రయోగించెను. కాని వాని వలన నది మరలక యా సురుని శరంబులనెల్లను దగ్ధంబు గావించి యుత రయంబునం బఱతెంచి యా యసురనాయకుని కంఠనాళంబుం ద్రెంచుటయు, మొదలునఱికిన మహావృక్షంబు తెఱంగున నీలాక్షుండు విగతజీవుండై కూలెను.

తమ నాయకుండు హతుడగుటయు, హతశేషులైన తత్సైనికులు మహాభయాక్రాంతులై కుశుని నెదిరింప శక్తిలేనివారై హాహాకారంబులు సేయుచు చెట్టు పుట్టగా కూలుచుదూరి పాఱి దూరంబున నుండ

—• హతశేషులైన రాక్షసులు శత్రుఘ్నునియొద్ద కరుగుట •—

అంత గూడలోని "అయ్యా! చూచుటకు బాలుడుగాని [illegible] డు [illegible] యమకింకరముగా యున్నాడు. వీని ముందు నిలిచి మనము బ్రతుకజాలము. మనలం గనినా? నాశము చేయును మానవుడు. ఊపిరి యుండినచో ఉప్పునైన నమ్ముకొని బ్రతుకవచ్చును. తప్పుడే [illegible] రండు. మనము శీఘ్రముగా నే జరిగిన వృత్తాంతమును శత్రుఘ్నమహారాజుతో విన్నవింతము. అట్లైన నతని యుక్తప్రకారము చేయుదము." యని [illegible] దొంగలు కూడఁ బలుకుకొని మహా [illegible] [illegible] త్వరితముగా నచటనుండి పోయి వెనుక [illegible] మేగుచుండెడి [illegible] రామానుజుని గని దగ్గరబోయి [illegible] సకలముగా విన్నవించిరి.

హతశేషులు [illegible] వ్యసనాక్రాంతులై "మహాప్రభో! మన యాగాశ్వము [illegible] కాననంబుఁ జొచ్చిపోవుటఁ జూచి మేము దాని వరుసను వచ్చి యడవిలో ప్రవేశించి చూడఁగా నట నొక చెట్టునకు గట్టబడి బంధింపబడి యుండెను. దాని విప్పుటకు సమీపించుటగా నొక బాలుండు మమ్ము నాక్షేపించి ధిక్కరించి యుద్ధమునకు వచ్చెను. ఆ బాలుండు సకల లక్షణములందును శ్రీరామచంద్రునిం బోలియున్నాడు. [illegible] చూచి మేమతని వృత్తాంతమును విచారింపగా మాకు తగిన [illegible] పలుకక తిరస్కరించిన మాకు కోపము గలిగి వానిని పట్టుకొన [illegible] [illegible] నడి [illegible] [illegible] నేయక వాడి తూపులు [illegible] కొట్టుటయు, [illegible] యున్నాడట్టి యస్త్రప్రయోగ నైపుణ్యము గలిగినవాడై [illegible] [illegible] వెనుక [illegible] డై [illegible] తద్వృత్తాంతము చెప్పిన [illegible] బాలుని [illegible] విచారింపగా బాలుడు [illegible] జానకీ దేవియునియు, తండ్రి [illegible] గురుండును వాల్మీకి [illegible] [illegible] యాగాశ్వము [illegible] ప్రవేశించుటయు, దాని ముఖంబునఁ గట్టియున్న పట్టంబుఁ జూచి [illegible] విడిచిపెట్టిన రామచంద్రునకు తన ప్రతాపం బెఱుంగఁబడునట్లు [illegible] తురగంబును బంధించితిననియు [illegible] 'మహో' [illegible]

రించి వాటినవ్వలఁ గొని పోవచ్చుననియు, లేనియెడల హరిహరాదులు వచ్చినను దానిని విడిచి కొనిపోవుటకు సాధ్యము కాదనియు కడు బింకంబునఁ బలికి యుద్ధసన్నద్ధుడాయెను. నీలాక్షుండును తనవంతున నైనంతవరకు శాంతముగానే మంచి మాటలు చెప్పెను. కాని, యాకొంటెవాఁ డతని పలుకులఁ జెడచెవినిడి యహంతిగా మాటలాడుటయు నయుక్తముగ పతి యులుకనొంకి యతనిం బట్టుకొనుమని యాజ్ఞాపించెను. అయినను మావలన యా బాలునిఁ బట్టుటకు శక్యము గాకపోయినది. తుదకతనితో యుద్ధముఁ జేయునట్లు తటస్థించినది. మావారు నతనికిని నతి ఘోరంబైన రణంబు ప్రవర్తిల్లెను.

అర్భకుండు కానొక్కండయ్యు మహా బలవంతులైన దనుజులను మార్గాని యసంఖ్య సైన్యముల నేల పాలుగావించెను. పిమ్మట నీలాక్షునకు నతనికిని సర్వభయంకరముగా సంగరము జరిగెను. అది యేమి మహిమయో తెలియదుగాని నీలాక్షుండు వానితో నతనిని జయింపలేక వెల్లకిలబడెను. సైన్యమంతయు నాశనమగుటయేగాక, తుదకా బాలుని వలన నత్యంత శక్తిశాలియైన సుపుష్కలుండును నీలాక్షుండు సహితము నేలఁ గూలెను. ఆ బాలుం డచ్చటనే యున్నవాఁడు. ఎట్లో మేము మాత్రము ప్రాణములు దప్పించుకొని యతని శరంబుల కందక చెట్ల మాటున దాగి దాగి యీ వృత్తాంతము నేవరివారికి నివేదించుటకై యెట్లో వచ్చినారము. స్వామీ! ఇంక కర్తవ్యాంశమును గురించి మీరు యోచింపవలయు"నని విన్నపముఁ గావించిరి.

— హతశేషుల మాటలువిని శత్రుఘ్నుం డాలోచించుట —

శత్రుఘ్నుండు ముక్కుమీఁద వ్రేలిడి యాశ్చర్యమొంది యిటు రాక్షసులు పలుకఁగా తీవ్రమగు కోపోద్రేకమున, తనవెంట నుండువారలు వినుచుండగా "ఎన్నెట్లో! ఒక బాలుండు యాగాశ్వముం గట్టుటయు. దానిని విడిపించుకొనిపోవ నవుగాకుండుటయు. మహాక్రూరులైన దనుజులు నసంఖ్యాకులను, ఏదో నొకండయి సంహరించెనట. అహా! వింటిరే? ఇటువంటి విశేషము విన్నదియుఁ గన్నదియును లేదు. ఎందైనం గలదా?" అని పలికి పిదప మొండిముక్కుండని యాలోచించి తనలో "ఈ రాక్షసులు వారిని బంధించిన వసిష్ఠుని సత్యలక్ష్మి పరిశోభితుండై ఇంచుకయు భేదము లేక శ్రీరామభద్రుని తెలియంగలగనున్నవాఁడనిగాని, బాలు

ము తనతల్లి జానకియని చెప్పెననియుం దెలిపిరి. ఇంతేకాక వాల్మీకి తన కును తన యున్నతునకు, తండ్రియుం గురుండును నగునని పలికెనని యాజ్ఞ చెప్పిరి. అట్టు తలంపఁగా నాకొక నొకవిధమైన సందేహ మొదవుచున్నది. పూర్ణ గర్భవతి గాక యోగమునకు వనమునకుఁ బంపఁబడిన రాజపత్ని యగు సామచం ద్రుని సీతా మహాదేవి వరణ్యమున విడిచినప్పుడు కే మదీ యాగ్రజుం డగు లక్ష్మణుని యాజ్ఞాపించెను. అతఁడు వనమున దోడ్కొనిపోయి యామె పుణ్యాశ్రమ సమీపమున విడిచివచ్చి నాతో "సముద్ర్యమును బోలు మహాముని యగు వా ల్మీకి యాశ్రమంబున విడిచి వచ్చితి" నని పలికెను. కాఁబట్టి యొక వేళ సీయోచన ప్రకారము వాల్మీకి యాశ్రమమునందే యామె ప్రసవకాలము ప్రాప్తిని పొంద కుమారులను పుత్రులను గనిన దేమో, యా కుమారులకు మునివరుండు సకల శాస్త్రములను నేర్పించి సేనిపుండ వచ్చు ను, చిన్ననాటనుండి తండ్రి నెఱుంగక వారగుటచే యా చిన్నవాండ్రు తమకు వాల్మీకియే తండ్రియని తలంచి యుండవచ్చును. కావున నా తండు తండ్రి వాల్మీకియని పలికెను ఈ సంగతులను సందర్భములం బట్టి యాతండు జానకీదేవికి జన్మించిన సంతతి యగునని తోఁచు చున్నది. ఇందలి యథార్థము నెఱుంగవలయును. బాగుగా తెలిసికొని నంతటఁగాని యిటువంటి విషయములను వక్కాణింపరాదు. అందుచే నాయాగాశ్వమును బంధించియున్న యాబాలుర కార్యమును నొనరించిన వాని వృత్తాంతమును బూర్ణముగా దెలిసికొనుటకు యోగ్యముగా తేవలసిన దియు నావశ్యకము. దీనికిం దగిన యుపాయము జెప్పి నిశ్చయింపవలయు నన్నా" నని యోచించుచుండగా నిశాచర నాయకుండైన మహోదరుండు రామానుజునకు నమస్కరించి యిట్లని విన్నవించెను.

"దేవా! ఇప్పుడు విన్న సమాచారమును గూర్చి మీరాలోచిం చి యాలోచించు చున్నట్లు కనుపట్టుచున్నది. తద్విషయమున నేనును యోచించు చున్నాఁడను. నాఁడు దోఁచునది యేమనఁగా, శిలాతలాదిమ హా బలులను నేలపాలుఁ గావించినవాఁ డనినప్పుడా బాలుండు సామాన్యుఁడని తలంపరాదు. ఎక్కువ శక్తి పౌరుష పరాక్రమములు గలిగినవాఁడని నేను దలంచుచున్నాను. అట్టివాని నిప్పుడే మేము వ్యర్థ ప్రయత్నము లొన రించినగాని యతనిం బట్టి బంధించి నిర్బంధించి సూచనలు తెలిసికొని విన్నవించుకొనవలెను. కాఁబట్టి యాలస్యముఁ జేయక సేనాపతి

ర్మాణమునకు తగిన సమర్థుం డొకఁడు గావలసి యున్నది. సామాన్యు లెరిఁగి రేని మఱలి రాఁగలరని పలుకఁజాలము. ఇపుడే యుక్తమైన పద్ధతినెంచి శక్తి సంపన్నుఁడైన వానిని నిర్ధారణఁజేసి పంపుఁడు. మన మిక్ష్వాకు[illegible] నాలో చన సేయుచు, కాలయాపన మొనరించుచుండినచో [illegible] సై[illegible] వంబును [illegible] యెచ్చటికైనం గొనిచని డాఁగినచో [illegible] నేరక మిక్కిలి కష్టముల పాలుగావలసివచ్చును. నాకుఁ దోఁచిన మాటను చెప్పినాఁడను. ఇటుపై దేవర చిత్తం" బని చెప్పిన యప్పలుకు రీతికిఁ దగిన చొప్పునఁ బలికిన మహామాయుని వాక్యంబులువిని యచ్చటం గల లక్ష్మణ రాజులు మొదలైనవారను యేక వాక్యంబుగ "[illegible]. ని [illegible]నాయకా! నీవు చెప్పినదంతయు సత్యము. చేయఁదగినదియు [illegible]యు. బాగుగానే యోచించి పలికితివి" యని శ్లాఘించిరి.

శత్రుఘ్నుండును మహామాయుండు పలికిన పలుకులు విని యప్పటికి యతఁడు చెప్పిన చొప్పున నొనరించుట [illegible] యుత్తరమైన [illegible] లేకుంసికిఁ [illegible] మాయుని [illegible] "దనుజవరా! నీవు చక్కఁగా యోచించితివి. అయినను ప్రస్తుత మీ కార్యమున కరుగఁదగిన యోధుఁడును సర్వప్రతిభా సమయోచిత కార్యతత్పరుండును నగువాఁడు నీవు

—• శత్రుఘ్నుఁడు యజ్ఞాశ్వముం దెచ్చుటకై మహామాయు నిఁబంపుట •—

దక్క యన్యుం డెవఁడు లేఁడు. కావున నీవు ప్రయాణంబై సన్సైన్యముగా పోయి సామదాన భేదోపాయంబు లుపయోగించి యాబాలునిం దోడ్కొని [illegible]ంగముఁ గొనిరమ్ము. రాక్షసులా [illegible] రామచంద్రుని పంట [illegible] [illegible]గియున్నాఁడను పలికెను. ఒకవేళ నీ[illegible] [illegible]డై [illegible]నేమో తెలియదు. కనుక త్వరపడి యుద్ధ[illegible] [illegible] వాని చరిత్రము నెఱింగి ప్రయత్నింపుము. [illegible] నీయత్నము నెఱవేఱకున్నచో మన తురంగముం దేవలసినది [illegible] కార్యముగాన సంగర మొనరించి యైనం దే[illegible]సినది. అయినను [illegible] బాలునిం జంపకుండునట్టి రీతినే సాధ్యమైనంతవరకును [illegible] శీఘ్రముగా పోయిర"మ్మని యాజ్ఞాపించెను. మహామాయుం[illegible] వెడలి దళంబులను సిద్ధము గావించుకొని [illegible] తత్ప్రాంత[illegible]ముగియుండిన [illegible] శేషులైన [illegible] బాలుర [illegible] వాల్మీకి ఆశ్రమారణ్య భూమికి [illegible],

ఇవ్విధంబున మహా డాంబరముతో మహామాయుండు పరివృతు డునకుఁ గట్టబడియున్న యశ్వమును, తత్సమీప స్థలంబున వ్యాఘ్రధార్భకులతోడ కూర్చుండియున్న సీతా పుత్రునింజూచి, ఖండ ఖండములై కూలియున్న రథగజ తురంగ పదాతిశ్రేయంబు నవలోకించుచు, యూతని మూరక కేకలుగ బలంబులను నిలువరించి కోపయాసుర బరివృతుండై తాను చెంతకరిగి "బాలకా! నీవెవ్వండవు ఈయరణ్యమున వసించుట కేమి కారణము? జగత్ప్రఖ్యాత చరిత్రుండైన రామచంద్రునిచే యజ్ఞార్థముగా విడువంబడి భూప్రదక్షిణ మొనరించుచున్న యీ తురంగమును నీవు సాహసించి బంధించుటేల? ఈయసురకోటి నల్ప సమయమ్మునందె వారు నీవు యేప్రభావంబున నాశంబుఁ గావించితివి? భవదీయ వృత్తాంతంబును నాకుఁ దెలియఁ బలుకు" మని యడిగెను.

మహామాయుండు సైన్యయుక్తముగా వచ్చుటం గనుచుండిన కుశకుమారుండు తనయొద్ద గలుగు దండంబొ [illegible] శాంతముగా నడిచినంతట [illegible] వెన్నునిలాతూనితో నటుల చెప్పెనో [illegible] నన్నియుం జెప్పి "ఓరి [illegible] నన్ను [illegible] మీ సైంధవంబును గొని పోవఁజాలరు. మీ ప్రభుండగు రామచంద్రుని [illegible] చనేర్చిన [illegible] ప్రపంచమున [illegible] మీ [illegible] గలరనుట [illegible] నేను గావించినాఁడను. [illegible] రొక్కరొకరుగా వచ్చి నను నేను [illegible]. కాబట్టి మీరు తురంగమముఁ గొనిపోవ వచ్చుటవలన లాభము లేదు. [illegible] రామభద్రుని [illegible] నాసామర్థ్యంబును నప్పుడు [illegible] తెలియంగఁగల" రని ప్రత్యుత్తర మొసంగెను.

— మహామాయ కుశకుమారులు యుద్ధముఁ జేయుట —

ఇటుల నతండు పలుకుటయు మహామాయుండు [illegible] [illegible], దైనను [illegible] శత్రుఘ్నుని [illegible] "[illegible]! [illegible] వినుము. [illegible] [illegible] రఘుకులేశ్వరుని [illegible] మాటలాడు [illegible]. [illegible]

పుత్త్రుఁడు యాగార్థము విడిచిన యాశ్వము నెంతటివారును గట్టుటకు వెఱచుచుండఁగా నీవు బాలుండవగుటచే తెలియక గుఱ్ఱమును గట్టి పట్టి గొప్ప తప్పుఁజేసితివి. దానిని గొనిపోవ వచ్చినవారిం జంపి యింతటికి కొనెరవుఁజేసిన వాఁడవైతివి. ఇవి మేలు మార్గములుగా దలంచితివి గాని యవి మేలు కాదు కాదు. నేను చెప్పెడి దేమనగా, ఇప్పుడు సైంధవ రక్షణార్థముగా రఘువల్లభుని తమ్ముఁడును, మహా పరాక్రమ యుక్తుఁడును నగు శత్రుఘ్నుఁడు వచ్చియున్నాఁడు. కనుక యుద్ధసన్నద్ధుఁడనై నా సైన్య రక్షణ్మ నీకు మిన్నఁ గలిగించెదను. సైంధవంబు నతని కప్పగించి నీవు బాలుండవగుటచే యా ప్రభుశ్రేష్ఠుఁడు క్షమించి నిన్ను విడిచిపుచ్చును. కాని చో, నీవు యుద్ధ వాటిల్లుట సిద్ధము తప్పదు. ఎట్లును నిన్నుఁ బట్టుకొని సైంధవంబునుం గొనిపోవుదును గాని నేను విడువను'' అని దృఢముగా చెప్పెను.

అట్టి మాటలు వినగానే కుశునకు మిక్కిలి క్రోధము పొరలి యిట్లనియె ''ఓయి ధనుర్యోధుఁడా! ప్రల్లదములు పలుకవలదు. ధనుర్ధరుఁడ వైన నీవు రమ్ము కొంతతడవు నాతోడ పోరాడుము. అప్పుడు నా బలపరాక్రమములు నా యం దెలియును. అటుల చేయుటకు చాలని బిడ్డనైతిని కనుక బాలుఁడనని తలంచితివా? నీవా? సత్యవ్రతుఁడైన రాజు దగ్గఱకుఁ గొనిపోవువాఁడవు. అంతటి శక్తి నీకుఁ గలదా? దగ్గఱ జేరి పట్టుకొను''మని వింటి నారిని బంధించి ధీరుండై పలికెను.

కుశుని యొక్క ధైర్యవచనము, నతఁడు చెప్పిన మాటలు విని మంత్రి మహా కోపావిష్టుఁడై సైన్యముతోడ తీవ్రముగ నడచెను. ''శ్రీరామా! ఇతఁ డీ సైన్యమును నాశనము సేయును. మెటులు తప్పించుకొని పోయెదవో యారిగ కనుము గాక''యని బిట్టు పటపటఁ గొఱుకుచు రాక్షసులఁ జూచి ''ఇతని మీఁదఁ దండెత్తుఁడు. శత్రుఘ్న మహారాజు చెప్పినమాటలం బట్టి యింతవరకును నేను సైరించి యుంటిని. వీని గర్వమంతంతకు నెక్కుడగుచున్నది. కాబట్టి యింక యూరకుండుట తగదు త్వరితముగా వీనిం బట్టికట్టుటకు కత్తి డాలును బంధంబులు నడలించి కొనిరండు. తడవు చేయకుఁ''డని యాజ్ఞాపించెను. అంత సైనికులు మహానాయకుని మాట ప్రకారము చేయుటకు సన్నద్ధులైరి. గుణంగి యెత్తుకొని కొందఱు జానకీ నందనుని బట్టుకొన నుంకింపఁగ కొందఱు గుఱ్ఱపుకట్లు సడలించుటకును దగ్గఱకుఁ బోయిరి. తదనంతరం

తాగ్రంబులతో తీవ్రంబులును, భయంకరములును నైన శర పరంపర లను పరగించి తన యోద్ధరుగాని హయంబు నెంతయుగాని యా రాక్షస మూకలం జేరనివ్వక కొట్టుటయు వారు ఘాతంబులనుండి రక్తధారలు స్రవించి దేహంబులు రుధిరస్నానము నొసరించిన వారి చండంబులచే ద్రోయబడినొచ్చి యసుర సైనికులు వెనుకంజవేయక, పరిఘపట్టిస, తోమర భిండివాల, చక్రాసి, ముద్గర, గదాకుంతాది సాధనంబులును, వివిధ క్షురప్ర నారాచంబులును ప్రయోగించుచు పెల్లుగా నట్టహాసం బులును, పెడబొబ్బలు, నార్పులును హుంకారములును సలుపుచుండగా నొక్క పెట్టు నందఱుం గుమిగూడి చుట్టుముట్టి కదియ వచ్చుచున్న నిరుపమ ప్రతాప శౌర్య ధుర్యుండైన కుమారుండించుకయు జంకక తాను చిఱుత నాఁడయ్యు మహాయుద్ధంబు లొనరించి గడి తేరియున్న వాఁడైన యా యుగ్రదానవ నివహంబు నెదిరించి చేరరాని కపత్రిమాన బహుళా స్త్రప్రయోగంబుల నబ్బలంబులం గప్పి నొప్పించి తప్పించుకొని చన వలనుగాని తెఱంగున చేసి, సైన్యంబులం జించియు, శరీరంబులు వ జ్రములు గావించియు, కంఠంబులు నుత్తరించియు, పతాకంబులు విగిర్చియు బాణాది వివిధాయుధంబులను చూర్ణీకరించియు, సేనాంగంబులఁ బడఁగూల్చి యు హయంబుల వధించియు, తేరులు శకలంబు లొనరించియు, రక్త ప్రవాహంబు లనేకంబులఁ బ్రవహింపఁ జేసె నప్పు డాయుద్ధభూమి మహామ స్తిష్క మాంసాంత్ర మయంబై హయగజ పదాతి చతురంగ బలకళే బరంబులు నెత్తురు పైఁ దేలుచుండ భయంకరంబై జాకట్టి భూతభేతా ళ శాకినీ ఢాకిని ప్రముఖ భూతంబులు మహానందముతో సంతుష్టిగా పలలంబులు మెసవి రక్తంబుం ద్రావి కుశకుమారునిం బొగడుచు నర్త నం బొనరించుచుండె. అవ్విధంబున ఘోరంబైన పోరు జరుగుటయు, రాక్షస సైనికు లాబాలుని కోల్తలకు సైరించి నిలువలేక, యాయుధంబు లు పడవైచి తల శిగలువీడ వస్త్రంబులు జాఱ చెల్లాచెదరై పఱచుచు న్న మహామాయుండు చూచి యత్యంత యాగ్రహముతో చెదరిన సైన్య ములం బురికొల్పుకొనివచ్చి కవియించి తాను ముందునిలిచి కుశ కుమా రు నెదిరించెను.

కుశ కుమారుండు మహామాయుండును తలపడి రెండుగడియలు వివి ధములైన దివ్యాస్త్రములం బ్రయోగించుచు పరస్పర విజయకాంక్షు లై

తిరుగుచుండగా పోరు దొడంగుటయును వారు కావించుచున్న విచిత్ర యుద్ధ ప్రకారమునుం గాంచి యాశ్చర్యమొంది తక్కిన యసుర సైనికులు సంగర కార్యమును మాని యచ్చటనిలిచి తద్యుద్ధంబును విలోకించుచుండిరి. అయ్యెడ మహావీరాగ్రేసరుఁడు వేయు సాయకంబులం గుశుండు ఖండించుచు ప్రతిభల్ల పరంపరలచే శత్రుఘ్నుని నొప్పించుచున్న దానిం దెలిసికొంచి ప్రతాప సంపన్నుండైన సౌమిత్రి కాయముంగాని "ఓరి! బాలకా! ఇప్పటివఱకును నీవు పసివాఁడవని యెంచి కొంత నిదానముతో నుంటిని ఇంక నీ గర్వం బడంపక విడువను. ఇదిగో! ఈశరంబు నీ ప్రాణవాయువులను హరించక విడువునది కాదు. తప్పించుకొని బ్రతుకు"మని దానిం బ్రయోగించెను. కుశుండు భీతిల్లక మహోగ్ర జ్వాలాకరాళంబై వచ్చుచున్న యామహాస్త్రంబుపై ననేక తీవ్రశరములు ప్రయోగించియు నది మరలక తన సాయకంబుల నన్నిటిని ఖండించుచు సమీపించుటయును నత్యంత తిరయంబున వైష్ణవాస్త్రమును దొడిగి మంత్రపూర్వకముగా బ్రయోగించెను. అప్పుడా శరంబు సుమహా సంహారముని రథంబును సూతాశ్వ సహితముగా దగ్ధముఁ గావించెను. శత్రుఘ్నుఁడు విరథుండై మహా కోపముతో మిక్కిలి వాడిములుకుల యుగ్ర బాణంబులచే సీతాసుతుని మేనుగాడ నేసెను. అక్కుమారకుండును మిక్కిలి నొచ్చి రోషంబున నొక్క దివ్యాస్త్రంబుఁగొని "ఓరి! నిశాటా! ఇదే! ఈబాణంబుచే నీ యహంకారంబం గొనియెదం గాచికొమ్మ"ని పలికి పతివ్రతా శిరోమణియైన తల్లిని మునివరోత్తముండైన వాల్మీకిని స్మరించి దానిం బ్రయోగించెను. శత్రుఘ్నుండు మహా సమర్థుండయ్యును తత్కాలమున దాని నోర్చుకొనఁజాలక యున్నమ్మహ బెగ్గిలుచునున్నంత, ఆ సాయకంబు ప్రళయ ఘోరాగ్ని జ్వాల లెసఁగఁగా నతి వేగంబునం బరతెంచి శైలసంకాశ శరీరుండైన యసుర నాయకుని యురస్స్థలంబున నిశితముగా తాకుటయును. పతనంబు నిలువనోపక మహా వాతంబుచే నున్నత మహీరుహము చందమున చలించి క్రిందంబడి పుడమి గ్రక్కున నిస్త్రాణ తాడనంబు లొనరించి నిర్గత ప్రాణము బోలెఁ బొరలంగెను.

ఇవ్విధమున మహాయోధుండగు శత్రుఘ్నుండు మూర్ఛపోవుటఁ గని సైన్యంబులు భీతిల్లి చెట్టుఁ గొకరై పరువులెత్తినను కుశుండు వారి నెల్ల మహాస్త్రములచే జంపుటయును, హతశేషులైన మఱికొందఱు పరుగులెత్తి రట్లు

కొంతయు తప్పించుకొని మృత్యుముఖంబు వెలువడిన వారి తెఱంగున, నొక్కటఁగూడున శత్రుఘ్నాదులున్నెడకుం జని దండముఁబెట్టి మహామాయుని మరణమును యుద్ధప్రకారమును విన్నవించిరి.

ఆ వృత్తాంతములు విని శత్రుఘ్నుం డద్భుతమొంది తన వెంట నుండు శూరులగు రాజులఁ గలయుంగని "ఓ శూరాగ్రేసరులారా! ఇది యెంతయు వింతగా యున్నది, వృత్తాంతమును వింటిరిగదా! లవణసంత మహామాయావు లెంతలేసి వారలో మీరెఱింగియే యున్నారు. ఇంద్రాదులు సహితము వారింగని భీతిల్లుచుండురు. అటువంటి యప్రతి పరాక్రమ బలోపేతులైన వీరులు మడసిరనిన వింతగాక యేమగును! ఒక బాలుండా శౌర్యనిధులను వారి సైన్యమును నిర్మూలముఁ జేసెనను గూడం దలంపగా, నిది యేదియో విపరీతమైన మాయగా నుండవలయును గాని వాస్తవముగాదని తోఁచుచున్నది. ఇంక కర్తవ్యమెయ్యది? మన యాగాశ్వము బంధింపఁబడియున్నది. దాని దెచ్చుటకై పోయిన శూరులు మృతినొందిరి. ఇంక మన మూరకున్నచో జరుగవలసిన దెట్టు? అత్యంతపరాక్రమ ధనులైన రాజుల నందఱను గెలిచి సైంధవమును నేఁటివరకును రక్షించితిమి. ఇపుడన్నను బాలుండొకఁడు పట్టి బంధించి యుండగా దానిని విడిచికొని వచ్చుటకు శక్తి లేనివారమై మన మందర మును మిన్నక పోవలసినదియేనా? మొనగాండ్రని పేరుపొందిన మీరు యోజించి కార్యంబు తెఱంగు నిశ్చయించి పలుకుఁ"డని చెప్పెను.

— సురథుండను రాజు కుశునితో యుద్ధమున కేఁగుట. —

ఇట్లు పలికిన పలుకులు విని యమితశౌర్యధైర్యపరాక్రమ యుక్తుండగు సురథభూపాలుండు లేచి రామానుజుతో నిట్లనియె. శత్రుఘ్న మహీపవరా ఇపుడు నడచిన వృత్తాంత మాశ్చర్యకరమైనదియే! ఆ బాలుం డెప్పుడైనను సామాన్యుండని చెప్పఁదగిన వాఁడు కాఁడు. అటువంటి శక్తి బాల్యమందే వానికిఁ గలుగుటంగూర్చి మనము మెచ్చఁ దగియున్నది. అంతటి పరాక్రమ మొదవుట కేదియో గొప్ప కారణము గలిగి యుండవలయును, బాలుఁడుగా నుండినను, మన సైన్యము వాని దగ్గఱ సులభముగా సాధింపఁదగి యుండలేదు. ప్రసిద్ధులైన రాక్షసవీరులును, రాక్షసనాయకులును నట్టి బాలుని గెలువలేక వానిచేత ప్రాణములు గోల్పోయిరి. అయినను, నింతమాత్రమునకే మనము శక్తివిహీనులమగు

రుమా! పౌరుషవంతులము గామా? జరిగినదానికై వనచిలాభము లేదు. ఈవిషయంబున మీరు లేశమును సందేహింపవలదు. ఇదె! ఇపుడె నేను ప్రయాణమై పోవుచున్నాను. ఆబాలుండెవ్వడో, ఎట్టివాడో, వాని ప్రభావ మెటువంటిదియో, తెలిసికొనెదను. మదీయాపక్రమపరాక్రమంబున కాయల్పుండైన యర్భకుఁడు దొంగతెక్కలోని వాఁడగునా? ఎంతమాత్రమును బాహాబలంబునకును మిడుతకునుంగల వ్యత్యాసము నాకును నతనికిని గల దని మీయెుద్ద నేను నన్ను పొగడి పలుకుకొననేమిటికి? మీరెఱింగియె యున్నారు. చూచెదరుగాక. నేనువాఁడు యాబాలకునింబట్టి కట్టించి మీయెుద్దకుఁ దెచ్చుటయో లేక యటుల తెచ్చుటకు వలను గానపుడు వానిని వధించి మన గుర్రాశ్వంబునుఁ దెచ్చుటయో, సహాయానుగుణ్య మగు విధమున నతిశీఘ్రమునఁ గావించెదను. మీయనుజ్ఞ యయ్యెనేని ప్రయాణమై పోయెద"నని కడు గంభీరముగను, నుగ్రముగనుం జెప్పెను.

అనంతశౌర్యశక్తి సంపన్నుండైన సురథుండు చెప్పినమాటలువినియు నతని యప్పటి యుద్రేకంబును గనియు నచ్చోటునంగల యంతరులైన రాజులును, సైన్యాధిపతులును సంతుష్టినొందిన యంతరంగులై, బళాయని గావించిరి. శత్రుఘ్నుండును సంతసించి సురథున కనుజ్ఞయొసంగి సాహాయ్యమున నకుమారుని నపూర్వుని జంపక తేవలసినట్లు చెప్పి వీడ్కొలిపెను.

సురథుండు మహోత్సాహముతో సేనలం దోడ్కొని సకల విధాయుధయుక్తంబైన తేరునెక్కి మహాఘోషంబుతో సింహకిశోరముండున్న యారణ్య ప్రదేశంబునకుం బోయెను. అతని యాడంబరంబును రాకయుం జూచి కుశకుమారుం డుత్సాహముతో సజ్యకార్ముకహస్తుండై తానుకట్టి యున్న సైంధవమున కడ్డముగా నిలిచికొండెను. సురథుండచ్చోటికివచ్చి నిర్భయముగా కార్ముకమును బూని నిలిచి యున్నవానిఁ గుశునిం గని వాని ధైర్యమున కచ్చెరువునొంది, బళీ! యని మెచ్చి సమీపమున కరిగియాచి బాలవానితో "బాలకా! నీవు పసితనముననే యక్రమవర్తనమును నేర్చు కొనుచున్నాఁడవు. ఇది నీకు మంచిదికాదు. ప్రపంచ మంతటనుం దిరిగి పురాభిముఖమై వచ్చుచుండిన యాయాగాశ్వమును భయమొందక న్యాయము కాదని తలంపక పట్టుకొని బంధించితివి. మహాశూరులైన నీలాక్షు మహాశూరులను వారి బాహుబలమును జంపితివి. అల్పుండవైన బాలుండవు. నిస్సహాయుండవు; ఎట్టి వెటుల సంతరించగలిగితివో,

అదియేమి మాయయో వింతగా తోచుచున్నది. జరిగిన వృత్తాంతము జరిగెను. ఇంక తప్పు గలుగకుండ మెలగాని ఇప్పటికైనను నీతప్పుం దెలిసికొని తురంగమును విడిచి నావెంట మాప్రభుండైన శ్రీరామమహారాజునొద్దకు రమ్ము. నిన్నుఁ గొనిపోయి యాతనికి సాగిలఁబడినట్లు చేయ నాకాజ్ఞయైయున్నది. అప్పటికి పోయినంతట రామానుజునితో నేను నీకొఱకై మాటలాడి యాతఁడు నిన్ను శిక్షింపకుండునట్లు చేసెదను. నామాట విని పెడచెవిఁబెట్టి రాదైతివేని మాయంబును విడువనైతివేని, ఇంతకు పూర్వము వచ్చిన వారివలె గాక నేను ఖండితముగా నిన్నుఁ బట్టికొని పోవుదునుగాని విడువను. కావున నాచెప్పినట్లు చేయుట మేలుసుమీ!" అనెను

—* పుష్కలుండు సురథుని మాటలకుఁ బ్రత్యుత్తర మొసంగుట. *—

సురథుని మాటలకు పుష్కలకుమారుండు ఇట్లు పలుకసాగెను "ఓయి రాజా! బాగుగానే చెప్పినావు. అక్రమముగా మా సుగ్రీవాదుల బంధించితివంటివి. అది నిజమే గాని మా యాగాశ్వమును మీరాపుట చొప్పుట న్యాయమగునా? అట్టి వారిని శత్రువులనుచు బంధించినావు. చేయఁగూడదా! అదియును నేరమా? మీయొద్ద నిలువలేకపోయిన నేను పట్టి తేవలెదా! నా వని యపక్రమమైన దెట్లగును? ఇంత మంది వారిఁ బంధించిన నీవి అదియు మెదటిదానివంటిదే! బుద్ధి పూర్వకముగా నీవు మా వారితో తగవుఁ బెట్టుకొని వారిఁ బంపలేదు. వారే నాతోడ జగడమునకువచ్చి యుద్ధము చేయఁ గడంగిరి తప్పులను వారు పొందిరి. అపజయ జయములు యుద్ధములో దైవాధీనంబులు. న్యాయముగల వారికే జయము కలుగునని పెద్దలు చెప్పగా వినియున్నాను, నా ప్రవర్తనము న్యాయమైనది కావుననే నేను జయించినాను, దీనికై వగచినను, పలుమారు దూషించినను, నంతమాత్రమైన లాభముకలదా? వ్యర్థపు మాటలేటికి? నా కార్యము కలుగనీయఁగాదు. మీ తురంగమును విడిచిపెట్టినట్లే మా ప్రభువగు రామునొద్దకు నేను రావలసిన యవసరము లేదు. నీకు శక్తి గలదేని నా యీబంధములు వీడ్చుకొని పోవచ్చు లేదా? వచ్చినదారిం జూచుకొనుట మేలు. అనవసరముగ నా మాట ముందుగా నీతో చెప్పఁదలంచితిని. ఏమనగా, నీవు శౌర్యవంతుఁడవు, బలవంతుఁడవును నైనను కాక పోయినను, నాతోడ సంగరించుటకు గడంగిన యెడల మంచిది కాదేని యొక వేళ నీకు ప్రాణాపాయము సంభవించినదియో నీకు దుర్గతులు కలుగవచ్చును. అట్టివి

మ్మని వచ్చెడివాడు ఇపుడు నీవు చెప్పినట్లే మారాజును క్రమముగా చం
పినచో నామీఁద నేరము రావ్వదుగ. అది యుక్తముకాదు. కావున
కలిగిన మాట ముందుగా చెప్పినాఁడను. ఇఁక నాయందు తప్పు గలుగ
దు. ఏపద్ధతి నీకు సమ్మతమో నిశ్చయించుకొని కదంగు"మని గంభీర
ముగా ననెను.

అప్పుడు సురథుండు మహాగ్రహము కలిగి "ఓరీ! ఔరా! గ్రు
డ్డుపోయి పిల్లను వెక్కిరించె"నవెడి పాఱు వెసనరిగా, నీవా? నాకు బుద్ధి
జెప్పెడివాఁడవు. ఛీ! నోరుమూయుము యోగ్యుఁడగని శాంతముగు
మాటలతో నీతోఁడ వింతదూరము ప్రసంగించినాను. ఆలోచింపఁగా నీ
వు పరమ దుర్మార్గుండవనుట స్పష్టమైనది. నీకు పోగాలము దాపురించి
నది, కావున నాతోడ గాగన పనియాడఁగలేనన నోటికివచ్చినట్లు ప్రేలు
చున్నావు నీమత్తు నడఁగించుటకు నిశ్చయించినాను. నిగుమాట కల్ల
మాట. అంతటి శౌర్యవంతుఁడవైతివా? కానిమ్ము. యుద్ధమునకుం గ
డంగు" మని పలికి సైనికులంజూచి "వీఁడు దుష్టుఁడు దయాపాత్రుఁ
డుగాఁడు. ఇంక మీకు సందేహించవలసినది లేదు. వీనిని [illegible]
పట్టి బంధింపుఁడు లేక? వధింపుఁడు. పిమ్మట నాయెదుటం గొంపోవుఁడ"
మని యాజ్ఞాపించెను.

— కుశుండు సురథుని బలంబుల నురుమాడుట. —

అప్పుడు సైనికులాత్సాహము వట్టిహారములుం జెల్లుగా నడరింపుచు
నస్త్ర శస్త్రసాధనంబులుబూని చుట్టుముట్టి బాణములు ప్రయోగించు
చుండిరి. గాని కుశుఁడస్త్రసంఘాతంబు లుపయోగించువాఁడునై, యు
గపోయపు పూలు కట్ట కుశుని నొప్పించిన యమ్మోటి విలుకాఁడు మిగుల
కోపమున్ గొని, యుగమూల శర పరంపరల నిగుడించి ప్రబల బాణప్రయోగ
కౌశలం జేస్పుకునట్లు వారి యాయుధంబులు [illegible] త్తుముగా [illegible]
మూఁగియున్న సైనిక పటలంబును ఛిన్నాభిన్నమై [illegible]
సాయకంబులచే ఖండించియు గాయపఱచియు చేతులు ద్రుంచియు,
పక్షంబులు [illegible] పదునులు త్రెంచియు, వక్షంబులు చించియు,
చర్మంబులఁజీల్చి ప్రచండ మార్తాండుని భంగి నత్యుగ్రుండై యొక్కఁడ గనిన
[illegible] దానవుడై [illegible] విచిత్ర విక్రమ కేళీ విహారంబులు సూపుచుండియు,
తునియు రథంబులును, నొరగు గజంబులును, కూలెడి హయంబులును,

తుటతుటంబడు పదాతులును గలిగి యనంతంబగు దళంబులు హతము గుచున్న మేదోమాంస కలితంబై రక్త ప్రవాహంబులతోఁ గూడిన యుద్ధ భూమి భూత భేతాళాది గ్రహంబుల కాటపట్టై మహా భయంకరమై కనుపట్టుచుండ, యవనసైన్యము సంబరమునొంది మారి యుద్ధపు నొంది దేవతలు కుతుకమూని పరాక్రమమునకు సామర్థ్యమున కెంతయుం గొని యాడుచుండిరి.

తత్సమయమున సురథ బలంబు లాకురారాగ్రేసరుని ధాటికి సంగర మొనరింపలేక దిక్కులకుం బరచి భయభ్రాంతులై తలలు వీడగా వస్త్రములు జారఁగా, వేగముగా బరువిడిపోయి సుగ్రహ మహారాజు మఱుఁగుఁ జొచ్చిరి. సురథుండవ్వానిఁ, జూచి కుపిత చిత్తుఁడై, నిజబలంబుల దుస్థితి యుంగని రోషం జతికమగుచుండగా సైన్యములకు ధైర్యము బురికొల్పి చెదరనివారిం గూడుకొని వారికి తానె ముందై వచ్చి మహోగ్రమూర్తి తోడ శకునిం దలపడియెను.

ఇట్లు సురథుండు వచ్చి మొదిరించి బలంబులం గవియించిన శకుం డు తలంకక, యవనసేనల నానా ముఖంబులం జెదరి పఱుగులాగున శర వర్షము గురియించి వెటాకారులుచేసి, సురథుంగని "ఓయి రాజా! ప్రము క్కడి మహాత్ములైన ... శిశంబులను మహాటోప ప్రతాపం గవియించెద వేల! ఈ యుల్లులా! నాముందు నిలిచి సంగర మొనర్పంగల నేర్పరుడవు. శక్తి వంతుఁడవేని నీవు గడంగుము. మన మిరువురమును బోరుదము, నీబల మును, నాబలమును నప్పుడు లోకులకు తెలియఁగలదు. సందేహ మేమి టికి? రా! కమ్ము ఇదిగో! భవ ... దారియైన యస్త్రము బట్టి యున్నాను, నీ ప్రాణములను చవిఁజూచుటకై, ఇదె! సిద్ధముగా యున్న ది" అని యుద్ధమునకు గాఁచుకొనియున్న వాలుండై శకుని మాటలను శౌర్య ధైర్య సంపన్నుండై సురథుండు మిగుల రోషించి వెగటుగా నగి "ఓరీ ఇదె నీకు కాలము సమీపించె!" యని పెద్దగ నార్భటము గాం ధ్వని గావించి వింటి జంట బాణముం గూర్చి యేసి యార్చెను.

— సురథుండు శకునితోఁ బోరి మడియుట. —

శకుని దుస్సహమైన శరాసని శిక్ష నొప్పి హెచ్చిన కోపంబున బాణ వర్ష ముచేఁ గప్పి దిక్కులు తోఁచకుండునట్లు యొనరించి సునిశిత అస్త్రముల చే సురథుని మేను చిల్లులు పడనేయుటయు, దేహము రక్తధారలతో

నొవ్వఁగా నతండు పూనిన మోహనశస్త్రమునం బోలెనై తొడపి వేని సా
...ంబుల కతంబున కుశుని యుద్ధ చోటుఁ గనుంగొనఁజాలక యొక్కింత
తడవు కనుమూసుకుంబును గానక వైష్ణవాస్త్రము నభిమంత్రించి ప్రయో
గించెను.

దానివలని కుశునిచేఁ గప్పఁబడిన శర సందోహంబు చిందఱ వం
దర యగుటయు, సురథుండు కుశునిపై నాగ్నేయాస్త్రము నేసెను. దా
నిని సీతాసుతుండు వారుణాస్త్రముచే నడంచుటయు, నైంద్రాస్త్రముం
బ్రయోగించెను. కుశుండును నద్దానినే దానిపై నేయుటయుం గొంతతడ
వా రెండస్త్రంబులు పోరాడి కడపట రెండును శాంతినిం బొందెను. అదిచూచి
సురథుండు కోపోదగ్రమూర్తియై మండ్లుగొఱుకుచు శక్తి నొకదానిని కుశు
నిపై సమంత్రకంబుగా బ్రయోగించెను. కుశుండు భయంకరరోషంబుడ
రగా వచ్చుచున్న యామహాశక్తింగని వెఱవక తనగురుండైన వాల్మీకిని
స్మరించి మహాత్త్వంబయినయట్టి మహాస్త్రమును దానిపైఁ బ్రయోగించుటయును
నది యుగ్ర తేజంబుతో బోయి సురథుని శక్తిని ఖండములుగా విరిచి కూ
ల్చి శాంతిల్లెను. అంత లవభ్రాతుండు క్రోధమూర్తియై సునిశితంబు
లచే సురథుని తేరుం గూల్చి, రథసారథిని నేలఁగూల్చి సాయకంబుల గుఱ్ఱ
ములను జంపి, యొక్కఁడాడి యమ్ముచేఁ దనివిని తుంటలుగా
విరిచెను.

ఈప్రకారంబున సురథుండైంద్రాస్త్రము వమ్మగుటయు విరథుండ
గుటయుం దటస్థించుటయు, నపరిమితమైన కోపముఁగొని ఖడ్గహస్తుండై
"కుశుని జంపిగాని మరలుట లే"దని పలుకుచు పైకిఁ గవిసి కృపాణంబును
గిరగిరం ద్రిప్పి కుశునిఁ జేసిన యతండు కడుచతుర్ధ్యారముగా శక్తిప్రతోటం
దప్పించుకొని తీవ్రంబైన యర్ధచంద్రాస్త్రమును వింటఁదొడిగి యాకర
ర్ణాంతముగాలాగి సురథుని కంఠమునకు గురిచేసి ప్రయోగించెను అబ్బాణ
మాసీ విచిత్రముగా వచ్చి జ్వాలలతోడ జీవ్వన బలితెంపు సునాశీ
లుండైన సురథుని కంఠనాళము ద్రెంచిన యతండు నేలపోయి ...
సరకఁబడిన మోహము చందమున ద్రెంచఁబడెను. తమ రాజు కూలుటయు
తత్సైనికులు ల్లాగనుతో కుశుని బట్టుముట్టిన యాసిట్టలు వారిని నా
నావిధశస్త్రాస్త్రములచే బీరుపోవఁజేసి తలలును, హస్తపాద, మధ్యంబులుం
ద్రెంచి యుద్ధభూమిని శవమయంబుగా నొనరించిన యతని కెదుట నిలువ శక్యు

ముగాక, హతశేషులైన సైనికులు పఱచిపోయి శత్రుఘ్నునిం జేరి [illegible] సేనలు నాశమగుటయు, సురథరాజు చచ్చుటయుం గ్రమముగా దెలియఁ బలికిరి.

అశ్లీలమైన యావృత్తాంతమును వినగానే శత్రుఘ్న ప్రముఖులైన యచ్చోటనుండిన వారలందఱును నాశ్చర్యాంబుధిలో మునిఁగిపోయిరి. వీరాగ్రేసరుండును, బాహుబల పరాక్రమములందు పేరుపొందినవాఁడును నగు సురథుం డొక బాలునిచే బ్రాణములు గోల్పడెననిన నెవ్వని కాశ్చర్యము కలుగకుండును? అతని మరణమునుగూర్చి యందఱును వగచిరి.

తర్వాత శత్రుఘ్నుండు తక్కుంగల వారిం జూచి "యోధులారా! ఓ రాజశ్రేష్ఠులారా! ఇది యంతయుం బలంవగా విపరీతముగా తోఁచుచున్నది. "మన సామర్థ్యమును బరీక్షించుటకై భగవంతుఁడే బాలకుని రూపమువవచ్చి మన తురంగమును బంధించి శూరులను సేనాసహితముగా కూల్చుచున్నాఁడేమో యని తలంపవలయును కాదేని యిటువంటి విచిత్రంబును కనియు వినియు నుండెదమా? ఒక బాలుఁడేమి? అప్రతిమ పరాక్రమశ్లాఘ్యులును, జగత్ప్రసిద్ధులునైన యిందఱు రథికోత్తములం జంపుటగొప్ప? ఎవ్వఁడైనం గలఁడా? ఎంతెంతలేసి బలవంతులు మనల జయింపలేక పాదాక్రాంతులైనదియు నెఱుంగుదుముగదా! ఇటువంటి మన యోధులనా? బాలుఁడొకఁడు జయించుట; ఆహా! క్రొత్తగా కనుపట్టుచున్నది. ఇఁక మీఁదటి కర్తవ్యమెయ్యది? ఇంతటితో మనయాగాశ్వమును విడిపించితేఁ జాలక, యాబాలకునకు వెఱచి ఎన్నెన్నియో మహాసంగరములలో శత్రువులతో పోరాడి జయమునొంది యున్నవారమైన యిందఱమును దోఁక ముడుచుకొని పోవలసినదేనా! రామచంద్రుని యొద్దకు మనము పోవుట యెట్లు? పోయి యమ్మహాత్మునితో మన మేమని పలుకగలము? మనయశక్తత కతంబు కోపించి యలుకఁజేసి దూషింపకుండునా? దీనిని చక్కగా యోజించి మీరు చేయఁదగిన విధానమును నిర్ధారణఁ జేసి పలుకుఁడని చెప్పెను.

— అరణ్యరాజ కాలసిద్ధులు కుశునితో యుద్ధమునకు వెడలుట —


రామానుజుం డివ్విధముగా వ్యాకులచిత్తుండై యుండుటకు [illegible] యచ్చోటంగల వీరు లెట్లు పలుకుదురో యని యొకరి మొగమొకరు చూచుకొనఁ దొడంగిరి. ఆసమయమున [illegible] సంబంధ

జనితశోకమగ్న మానసుండై యున్న యరణ్యమహారాజు కటాంబవశత్రుఘ్నునిముందు నిలచి యిట్లనియె.

"సుమిత్రానందనా! హయంబుం గొంపోవక యూరక మనము రాఘవేశ్వరునియొద్ద కరుగుటకంటె నిచ్చటనే ప్రాయోపవేశమొనరించి ప్రాణములవిడుచుట మంచిది. అటుల మనమా! చేయువారము. ఈవిషయమునుగూర్చి నీవు చింతింపవలదు. శత్రుభీకర మహాపరాక్రమయుక్తలగు మేమిందఱము గలిగియుండగా హయంబుండేఁ జాలమనెడి సందేహమేల? ఆ చిరుతవాఁడు కొంచెము గడుసరిగానే తోఁచుచున్నది, కాని అయిన? కానికా? మనము వెలవ వలసినది. ఒక చెంపఁగొట్టిన వసయు నొక చెంపఁగొట్టిన పాలునుంగాఱు బాలుండఁట, వాఁడు బంధించిన గుఱ్ఱమూఁ దెచ్చుట కష్టమఁట. ఇట్లు పలుకవచ్చునా? ఇది యెంత పెద్దపనియని యభిప్రాయమా? మీరిందఱును మదీయశక్తి సామర్థ్యంబులం జూచుచుండుఁడు. నేనుపోయి యాబాలునిం బట్టి తెచ్చుటయో నాతమ్ముఁ జంపినక్రోధము నాలో నడంగునట్లు కలుకుటమ్ములచే వాని కుత్తుకం ద్రెంచి వారువముం దెచ్చుటయో, యేదో సమయానుగుణ్యముగా నొనరించి మీవలన మెప్పు వొందుచున్నాను. అనుజ్ఞ యొసంగు" మని మిక్కిలి గంభీరముగాఁ బలికెను.

ఇట్లతఁడు పలుకుచుండగా రాక్షసపతియైన కాలసిద్ధుఁడు ముందు వచ్చి "మహాప్రభో! అరణ్యమహారాజు చెప్పినచందమున మన మాబాలునికి వెఱచి గుఱ్ఱమును విడిచిపోవచ్చునా? ఎప్పటికి నదియట్లు జరుగదు. ఇప్పుడు నేను సయితె మీయరణ్య మహారాజునకు బాసటగాపోయెదను. మే మిరువురము నొక్కటై చనినచో, దేవతలు సయితము మమ్ము తేరి చూడఁజాలరు. భయమేమిగలదు? త్వరితముగా మేమాబాలుని నిర్జించి హయముఁ దెచ్చెదము! అనుకూలముగా నుండినచో, బాలుని సయితము గొనివచ్చెదము. శెలవు నొసంగుఁ"డని చెప్పెను.

వారి మాటలువిని శత్రుఘ్నుండు సంతసించి "ఓ శూరశేఖరులారా! మీపరాక్రమ శక్తులను నే నెఱుంగనివాఁడంగాను. ఇరువురును మీర లెంతటి కార్యమునకైన నంజాలిన యొనగాండ్రనుట ప్రసిద్ధము. అంగాగే మీర లిరువురునుంబోయి త్వరితముగా జయమునొంది రాగలరని తలంచుచున్నాను. ఇప్పటికే చాలతడవైనది. శీఘ్రముగా గుఱ్ఱముంగొని మన



హనుమంతుడు కాలసిద్ధుని బలంబును నాశముఁజేయుట.

మహాయోధులఁ జేరవలయును. వేగిరముగా రండు పొం" డని యనుజ్ఞ నొసం గెను.

అంతట నసంఖ్యములైన తేరులును, గజ తురంగ పదాతిచయం బును సిద్ధముఁ జేయించి యరణ్యరాజు ప్రయాణంబగుటయుం గాలసిద్ధుం డును రాక్షసబలంబులను సిద్ధముఁ గావించి రథారూఢుండై వెడలెను. మహా సముద్రములు పొంగి వచ్చు తెఱంగున నయ్యుభయబలంబులుం గూడి మహా ఘోషముతో, నాల్బులును, నట్టువాదములును, పెడబొబ్బలును, శస్త్రాస్త్ర తాప వర్ణనోక్తులును, భేరీప్రముఖ వాద్యంబులును, నంబరము ప్రతిధ్వ నించుచుండగా ధరణి గ్రక్కదలునట్లు కుశుండున్న యరణ్యంబుం దరిసిరి. వారచటికిఁ జేరవచ్చుటకే కుశకుమారుం డలుపుఁదీర్చుకొని, మఱియు నెవ్వారువచ్చెదరో చూడవలయునని తలంపున విల్లు నెక్కుడించుక యమ్ములు చేతఁబట్టుకొని యొక చెట్టు మొదట కూర్చుండి యెదురు చూచు చుండెను

అప్పటికి కాలసిద్ధుఁడు నరణ్యమహారాజును నచ్చటి కరుదెంచి బలంబుల బాలకునకు చుట్టును నిలువ నాజ్ఞాపించిరి. పిమ్మట నరణ్య మహా రాజు గర్వాంధీభూతుండై తనున్న చక్కగనుచు వలిపకున్నకుశుని కొంత్త కరిగి మంచి మాటలతో "బాలకా! నీవెవ్వఁడవు? మాగుఱ్ఱంబును గట్టిపెట్టుటచాలక యోధాగ్రేసరులైన శూరులను, నవలక సైన్యంబును నేల పొరిగొం టివి? ఇటువంటి శక్తి నీకెటుల కలిగినది? వివరముగా తెలియఁబలికి మా గుఱ్ఱము నప్పగించి నావెంటరమ్ము. ఇపుడు నేను చెప్పినట్లుచేయ నొల్ల వైతివా? నీవు చెడుదువు సుమీ" యని పలికెను.

— * కుశుం డరణ్యమహారాజుతో సంభాషించుట * —

అమ్మాటలకు ధరజాభవుండు నవ్వి "ఓ రాజపుంగవా! నీ వడిగిన ప్రశ్నలకు జవాబుఁ జెప్పవలసినది నాస్వామియేకాని యెది యునివరకువచ్చిన వారితో చెప్పియే యున్నాను. మరలనీకుం జెప్పవలసిన యావశ్యకము లేదు, మదీయ వృత్తాంత మెఱిఁగియె యుండగలవు. ఇంక రెండవవిషయ మున్నదో సైంధవమును విడిచిపెట్టుటయు నేను నీవెంట వచ్చుటయును గదా! నీవే కాదు మాయాస్త్రధారుఁడు శత్రుఘ్నుఁడే వచ్చినను నట్టిపనులు జరుగ నేరవు. గుణవంతుఁడ నగుదువేని మున్నుక వచ్చినదారిం బొమ్ము. పౌరుష వంతుఁడ వేని నాతో పోరొనరించి జయించి నీవుతలంచినట్లు గావింపుము

ఇదియె నేను చెప్పెడి హితవాక్యము. ఈరెంట నేది పథ్యముగా దోచునో యాపద్ధతి ననుసరింపుము. ఇంక వేఱుమాటలు పలుకవల"దని చెప్పెను.

ఆ పసివాని ధైర్యమునకును, మాటల పొందికకును పరగ్నరాజు విస్మయమొంది యెటులనైనను నతని లోబరచుకొనవలయుననితనవలన నైనంతవరకును ప్రయత్నించిచూచెను. ఇంక సామదానభేదంబులవలనం బ్రయోజనములే"దని యెంచి చతుర్థోపాయంబుచే కార్యసిద్ధి పడయ నిశ్చయించి కాలసిద్ధునింగని "వీనికి చేటుకాలము వచ్చినది. కావుననే నా హితబోధను పెడచెవినిడి తిరస్కరించుచున్నాడు. ఈ పొగరుబోతుగర్వం బడచుటకు సంశయింపరాదు. సైన్యముల గవియింపు"మనిన కాలసిద్ధుడు తమ ప్రభునాజ్ఞకొఱకు నిరీక్షించుచుండు రాక్షసబలగంబులంగని మీ సామర్థ్యంబు మెఱయ నీతుంటరి బాలుని నడుగంటం జేయుండనెను.

భయంకరులైన లెక్కకుమించిన యాయసురులొక్కపెట్ట నార్చుచు, కేకలుబెట్టుచు, పరశు, పట్టిస, తోమర, భిండివాల, గదా, ఖడ్గకుంత శూలాదులైన యాయుధంబులం గొని హుంకరింపుచు కార్చిచ్చుపై గవియు మిడుతతండంబులంబోలె మూగి వివిధాయుధంబులం బ్రయోగించిన తదాయుధంబులు తాకిన కాకమూగుడం జూచి హెచ్చిన కోపంబు దీపింప నాటోపంబెసంగ శత్రుంజయుం డనికి నిర్ఘాతాస్త్రంబును పఱగించిన నది పగులు నూఱులు వేలు లక్షలు కోట్లు నర్బుదంబులుగానై సైన్యంబును గప్పి గాఢాంధకారంబు గావించిన రాక్షసులు దిక్కు తెలియక తత్తిల్లుచుండ నదియు కోటియాని వాడిమిగలతూపుల ప్రయోగించినకుశుం డారాక్షస సమూహంబులను హతమొనరింపం దొడంగెను. అతనిప్రేటులం దప్పించుకొనలేక దనుజులు వాలములు ఖండింపగా గూలు సుహోన్నత తాళ వృక్షంబులుంబోలె ధరాతలంబుపై విగతజీవులై పడం దొడంగిరి.

— * కుశుండు కాలసిద్ధుని బలంబులను నాశముం జేయుట * —

ఇవ్విధమున స్వబలంబు నాశమయ్యెయు దాయుధసామర్థ్యంబు పోవుటం గాంచి యత్యంతాగ్రహముంగలవాడై కాలసిద్ధుడు "ఇసీ! వీడెంతవాడు! వీనిం జంపక విడువంగాక"యని పండ్లుగొఱుకుచు. దివ్యాస్త్రబలంబులను చేరకూర్చుకొనివచ్చి కుశునింజూచి "ఓరీ! నిన్నుమాచుటకు బాలుండవుగా నుండినను నీచేయు కార్యంబు కడు క్రూరమైయున్నది. పసివానిం జంపరాదని యింతతడవు దయామతిని నీనేరంబులు సైచియున్నను నప్పటప్పటికి

దౌష్ట్యం బెక్కుడగుచున్నది. మాయుపేక్షయే దీనికిం గారణము. ఇంక నెట్టిపాపము సంభవించినను సంభవించునుగాక నీ ప్రాణంబులంగొనక మానను. రా! రమ్ము! ఈ సైనికుల నబలుల ద్రుంచితినని విఱ్ఱవీఁగకుము. ఇదె! నీపాలిటి మృత్యువును వచ్చియున్నాను. క్షణకాలము నా ముందు నిలువుము చాలును. నీగతియెట్లగునదియుం బిమ్మట లోకులెఱుంగఁగలరు. అని యిట్లు బింకంబులు పలుకుచు సునిశిత శరపరంపరాఘాతంబుల నొప్పించిన యప్పుడు కుశకుమారుండు నిజశర పాండిత్యం బేర్పడ కాలసిద్ధుండేసిన నారాచంబులం ద్రుంచి యమోఘసాయకం బొండువింట సంధించి యిట్లనియె.

"ఓ నిశాటపతీ! ఏగతిని నేను పొందెదనని చెప్పితివో యాగతిని నీవే పొందబోవుచున్నావు. ముమ్మూర్తులును నొక్కటియై వచ్చినను, నన్ను జయింపఁజాలరు, నీ వెంతవాఁడవు? కొంచెము తాలంగక నిలువుము చాలును. నీ యసురులం గొనియెదను. నోటికొలదియుం బ్రేలుటవలన లాభములేదు. నీ శౌర్యప్రతాపంబులఁ జూపు" మని యుగ్గడించి యా దివ్యాస్త్రంబుఁ బ్రయోగించెను.

కాలసిద్ధుండు రోషారుణిత లోచనుండై "ఓహో! అలాగా! ఇంతటిగర్వముతో నున్నాఁడవా? సరి! అయిన నీగతిఁ యేమగునో కను" మని పలికి కుశుండేసిన శరంబును నిజశరంబుచే ద్రుంచి, ఆరు సాయకంబులు వక్షంబునను, నాలుగు భుజంబులను, నైదింటిని ఫాలతలంబులను, పదింటిని కరంబులను గాడనేసిన కుశుండు వికసిత పలాశంబుకరణి రక్తసిక్త శరీరుండై నొచ్చి యతని మెచ్చుచు నర్ధచంద్రాకృతిఁగల బాణంబుచే కాలసిద్ధుని చేతివింటిని తుంటలుచేసి వాని శరీరంబంతయును శరంబులచే జల్లిలుబడఁగొట్టెను. అతండు మేన రక్తధారలతో నంగ నవ్రేటుల కొక్కింత పోలి తెప్పిరిలి యుగ్రుండై వాయవ్యాస్త్రము నేయుటయుం బ్రచండమారుతంబు భూనభోంతరములునిండి కొండలుసయితము మఱ్ఱట్లగునట్లుచేయుచు వచ్చుటయు మేటివిలుకాఁడై యొప్పు కుశుండు తానును వాయవ్యాస్త్రము నేసి యసురుని యమ్ము వమ్మగునట్లొనరించి రోషంబడర నిరువది బాణంబులేసి రథంబును, పదునైదింట సారథిని, పదునెనిమిదింట వాహవంబులను రూపుమాపి డెబ్బది భల్లంబులు మైనాటనేసి యలంచుటయుం గాలసిద్ధుఁడు వేఱుతేరునెక్కెను. అదియునుం గుశుండు నుగ్గుగావించెను.

మఱియొకదాని నారోహించిన దానిని నయితము హతమొనర్చెను. వెండి యు నెన్ని యాకారంబులెక్కినను వానినన్నిటిం దునుకలు గావించుటయు కాలసిద్ధుం డాశ్చర్యంబుఁజెంది కేలశూలంబుఁబూని పాదచారియై కఱ తెంచెను, అతనికి సహాయముగా రాక్షసబలంబులు నలువంకలను కుశునిం జుట్టుముట్టి వివిధాయుధంబులు నతనిపైఁ బ్రయోగింపఁదొడంగిరి. ఒక్కఁడు బాలుం డందఱు మహాబలవంతులైన దనుజులతో లెక్కచేయక పోరు చుండుట కడుచిత్రంబని వేలుపులు మింటనుండి కుశకుమారునియస్త్రకౌ శల్యంబును పరాక్రమంబునుంగని యగ్గించుచుండిరి

— కాలసిద్ధుండు కుశకుమారునిచే జచ్చుట —

అట్టితఱుణమున కాలసిద్ధకుమారులు పరస్పర జయకాంక్ష లతిశ యింపగా తమతమ శక్తిసామర్థ్యంబులు మెఱయ వివిధగతులంబోరుచు చూపరుల కద్భుతం బాపాదించుచుండగా రాక్షససైనికు లావీరులసంగర ప్రకారంబునుగనుచు యుద్ధంబుమాని యచ్చటనె నిలిచియుండిరి శత్రువీర భయంకరుండైన రాక్షసపతి తన చాతుర్యంబును బలంబును నంతయు వినియోగించియు దైవబలమును మునివరుని యాశీర్వాదబలమును, జనని పాతివ్రత్య బలంబునుం బొందియున్న కుశునికెదుట నతనిశక్తి నిరుప యోగంబై నిస్సత్త్వమువం దత్తఱిల్లసాగెను లాభమేమిగలదు, అయ్యది నారసి సీతాసుతుం డురౌద్రంబైన రౌద్రాస్త్రముం బ్రయోగించి కాల సిద్ధుని కంఠంబుద్రుంచి నేలఁబడవైచెను

అప్పు డతని సైనికులు హాహాకారములుగావించుచు సంగరస్థలిని వీడి పాఱిపోవఁ దొడంగుటయు కుశుండు వారింబోనీక శరవర్షమునుగురిసి యందఱను రూపడంచెను. కాని కొందఱెట్లో తప్పించుకొని యరణ్య మహారాజు మఱువుఁజొచ్చి యసురవరుని మరణవార్తం దెలిపిరి. అన్నృపా లుండు తత్ప్రకారమునువిని ఇంతింతయనరాని యాశ్చర్యమునుజెంది, యాబాలుని ప్రభావం బసదృశంబైనదనితలంచి [illegible] బలంబులను పురికొల్పికొనిపోయి యవనిజా సంభవునిందాకెను. తత్సమయమున కు శునకును, నరణ్యరాజు బలంబులకును భయంకరమైన పోరాటంబుగలిగి దేవతలను నయితము విస్మయాత్ములను గావించుచుండెను.

కుశుండు మత్తసింహ కిశోరంబు కరిసమూహంబునం జొరఁబడి దానిమస్తకంబులంబగిల్చి ఛిన్నాభిన్నములుగాఁ జేసినవిధంబున సైనికుల

పాలిటి మిత్తియో యన నిర్మూలముగావింపఁ దొడంగెను. అరణ్యమహా
రాజావిధం బారసి యత్యంతకుపితుండై శరంబులం బురికొల్పుచుండెను.
సేనలు నానాముఖంబులం జెదరిపోవఁగను, వారలఁగూడి కవియుచు బహు
విధ శరజాలంబుల నా కుమారునిపై నడరింపుచుండ నతండు లేశమైనను
వెనుదీయక నెమ్మనమున గురునిధ్యానించి బహుతీవ్రంబులును క్రూరం
బులునగు సాయకంబులఁబరపి పగతురేయు బాణసమూహంబులం
ద్రుంచుచు, రథ గజ తురంగ పదాతివర్గంబుల నొగ్గర్వంబడర భం
గించుచుండె. నెటుచూచినను, రథశకలంబులును, మదదంతావళంబుల
మొండెములును, తురంగ గణాంగ ఖండంబులును, భటసముదయ శరీర
ములును మెండుగా భూమినిండి పడియుండుటయు, నంతంతకు బలంబు
నశించుటయు నరణ్యభూపాలుండుచూచి యోజించి నిజరథంబును కుశు
సమీపంబునకుఁ దోలించి బింకంబడర కొంకక కంకపత్రాస్త్రచయంబుఁ దొడిగి
కడువడి నడరించి జడలుగరచిన వెంటనె కుశుండు నిజశరీరము నెత్తుటం
జొత్తిల్లఁగా పటుతర భల్లంబులుసంధించి యరణ్యమహీపతిపైఁ బఱపించు
మించిన పౌరుషంబుం జూపుటయు, కడుంగడునొచ్చి యుచ్చితజ్ఞత యను
ఘమశక్తిఁ దనలోనెంచి హెచ్చినకోపంబున నుద్దీపితంబులగు క్రూరేషు
చయంబులేసి నొంచిన కించిన్మీలిత లోచనుండై కుశుం డంతట
దెలివినొంది యద్వితీయ సాయకంబులచే నరణ్యమహారాజు కవచం
బుఁ జించి విల్లుఖండించి రథహయ సారథులం బుడమిపైఁ బడఁగూల్చెను
నృపాలుండు విరథుండై యొండుతేరునెక్కి దిక్కుదెసయుం దోఁపకున్న
నట్లు జానకీసుతుండేయు సాయకస్తోమంబునడంచి "ఇందువలనంగాని వీని
పోఁకరంజాలఁ" డని యెంచి లోకభీకరంబైన నారాయణాస్త్రంబును
సమంత్రకంబుగాఁ బ్రయోగించెను.

ప్రళయానల జ్వాలలంబోని మంటలెగయించుచు భయంకరంబై
యామహాస్త్రము వచ్చుటను కుశుండుచూచి దాని తేజంబుబట్టి
యది నారాయణాస్త్రంబనియు; నన్యబాణంబులవలన దాని నడంచరాద
నియు నెఱింగియున్నవాఁడుగావున, మునిదత్తంబైన యానారాయణాస్త్ర
మునుచే బిరానఁగొని వింటసంధించి మంత్రపూర్వకముగా దానిపైఁ
బ్రయోగించెను.

—* అరణ్యమహారాజు కుశునితోఁ బోరి మడియుట, *—

అంత నయ్యస్త్రంబులు రెండును నొండొంటిఁదాకి యద్భుతప్రకారమున భయంకరముగాఁ గొంతతడవు పోరి యొకదానినొకటి మించఁజాలక సమానబలంబులుగల వగుటచే నిమ్మెట రెండును శాంతింబొందెను. తనబాణంబు వ్యర్థంబగుట కరణ్యరాజు కినిసి "యన్యబాణంబుల వలనఁగాదు వీనిం బోరి గెలుచుటకు బ్రహ్మాస్త్రంబొకటియె" యని నిశ్చయించి రయంబున నమ్మహాసాయకంబు నరిపై నేసెను. అదియును భూనభోంతరమెల్ల నిండునట్టుల జగద్భీకరంబైన పెనుమంట లెగయుగాఁ జిటచిట పటపటధ్వను లతిశయింపఁగా లోకంబంతయు భస్మంబొనరించునదియుంబోలె వచ్చుచున్నదానింగని మింటనుండి తత్సమరంబు విలోకించుచున్న వేలుపులు భయమునొంది "అయ్యో! పాపము! ఈబాలుం డిమ్మహాస్త్రముచే మడియుట నిశ్చయము. దీనికెయ్యదిగలదు? ఎట్లు తప్పించుకొనంగలఁ" డని కలఁతనొంది యెట్లుకాఁగలదో యనెడి సందేహముగలవారై యారాజకుమారునకు జయము గలుగవలయునని కోరుచుండిరి.

అతఁడాబాణంబున బ్రహ్మాస్త్రంబు జళిపించుచున్న యార్భాటంబుఁ జూచి కుశుండు దృఢమనస్కుండై, యాబాణప్రయోగోపసంహారప్రకారంబులెల్లం దాను వాల్మీకిమహర్షివలన నభ్యసించియున్నవాఁడుగావున, నన్యబాణంబులచే బ్రహ్మాస్త్రమును మరల్చుట సాధ్యము గానిపని యనుకొని తలంచి, యటులైన దానును సమంత్రకముగా బ్రహ్మాస్త్రప్రయోగముఁ గావించెను. అమోఘంబులైన రెండుశరంబులును సమానబలంబుగలవగుటఁ జేసి యొండొంటిందాకి మండుచు వానివలన నగ్నియు పొగలు దిశలావరింపఁ బోరఁదొడంగిన సైనికులు దిగ్భ్రమం జెంది రాతిబొమ్మలకైవడి నుండిరి. దేవతలు నివ్వెఱపడి యట్టె కనుచుండిరి. అట్టియత్యాకలితంబులైన తచ్ఛరద్వయంబు నవ్విధమునం బోరి చూపరుల కేవంక జయంబు గలుగునదియుం దెలియకుండుకరణి నుండి కడపట రెండును శాంతిల్లెను.

బ్రహ్మాస్త్రంబు సయితము వ్యర్థంబగుటం జూచి యరణ్యమహారాజు తనలో "ఔరా! ఇది మహాద్భుతముగానున్నది. వీఁడు కడుతపఃప్రభావసంపన్నుండుగా గనుపట్టుచున్నాఁడు. బ్రహ్మాస్త్రము సయితము వీనియెడ నిరుపయోగంబయ్యె. ఇంక కర్తవ్యమేమి? వీనిం బోరిగొనఁ దగినవిధి

యెట్లు!'' అని చింతించి సతిశయాతుల మానసుండై! యొక్కింత తడవేది యుం దోఁచకయుండి పిమ్మట ధైర్యం బవలంబించి గదాయుధంబుం గొని యురథంబుపై నుండి దిగ్గనఁ గ్రిందికురికి, దాసి ద్రివ్వుచు కుశుని శిరం బును వ్రేయువాఁడై సమీపించెను.

పరాక్రమవంతుండైన కుశకుమారుఁడు వాడిమిగల యొక కత్తివాతి యమ్మున గదతోడన తెగివడులాగున వలిని బాహువుఁ దెగనటికి మఱి యొక క్రూరాస్త్రంబున శిరంబుఁద్రుంచి నేలఁగూల్చెను. తత్పూర్వమే సైన్యమంతయు హతంబై యుండుటం జేసి తమ యధిపతి నిహతుండగు టయు శేషించిన యల్ప సంఖ్యగల సైనికులు భీతిల్లి యట నిలువనోపక పరుగెత్తి సత్వలంబునఁబోయి, దీనవదనులై శత్రుఘ్నునితో నడిచిన వృత్తాంతంబంతయు మ్రొక్కి నివేదించి నిలిచిరి. ఆ వర్తమానంబు విన్నం తట సుమిత్రానుతుని నోట మాట వెడిలదయ్యెను. నిర్విణ్ణుఁడయ్యెను. అధైర్యముతోచెను. ఆశ్చర్యమునుమించెను. ఏమిచేయుటకుం దోఁచినది కాదు. కొంతతడవున కామహావీరుండు చిత్తంబును దృఢముఁజేసికొని, చెంతనుండు యుద్ధవీరులైన రాజులు మొదలుగాఁగల వారింజూచి ''మహా పరాక్రమవంతులనం బేరుపొందిన యోధశూరాగ్రేసరులారా! వృత్తాంతమును వింటిరిగదా? ఇటువంటి వింత నెచ్చట నైనప్పుడైనను వింటిరా కంటిరా? ఆహా! ఆశ్చర్య మాశ్చర్యము. ఒక పసిబాలుని జ యింపలేక ప్రసిద్ధులైన శౌర్య బలోపేతులును, బహుళాక్షౌహిణీచయ దళంబులును హతంబగుటం దలంపగా దైవతంత్రంబుగా నున్నదిగాని, యు న్యమని తోఁచలేదు. మన శక్తిని పరీక్షించ నెంచి దేవుం డిట్లువచ్చి యర్భక రూపంబున వర్తించుచున్నవాఁడు కాఁబోలు. కాదేని యిటు వంటి విపరీతం మెందైనం గలుగునా? మాయన్నయైన రామచంద్రుండు హయంబును గొనిరావలసి నట్లు నియమించి చెప్పిన సమయంబు సమీ పించినది. ఆ లగ్నప్రకారము యాగాశ్వముం గొనిపో వలసియున్నది. మహా మహులైన రాజులనంతటను గెలచి యింతవరకును గుఱ్ఱమును రక్షించుకొని వచ్చినారము. ఇపుడన్ననో యది యొక బాలునిచే బం ధింపఁబడినది. దాని నెంతవరిగియుం దప్పించుకొని రాఁజాలకపోవుటయు కాక తమ ప్రాణములు నయితముఁగోలుపోయిరి. ఇంక బలంబులమాట యున్ననో, చెప్పవలసినదియే లేదు. ఇపుడా వారు వంబును దెచ్చుటయే

దుర్లభకార్యముగా యేర్పడినది. మొదట నేను బాలుండన నెంతయుని యలంతిగా నెంచినాఁడను కాని యిపుడు చూడఁగా యాచిఱుతవాఁడసహాయ శూరుండును, పరిపూర్ణ దైవ బలోపేతుండును, నైనవాడుగా కనుపట్టుచున్నది, కటకటా! ఇఁకమీఁద జరుగవలసిన విధానమెయ్యది? ఎంత కష్టము కలిగినది? దీనిందప్పించుకొను విధానంబు యేర్పడకున్నది. ఇదమిత్థమని నిశ్చయింపలేని సంకటమునఁ జిక్కుకొంటిమి గదా!'' యని

— శత్రుఘ్నుండు రాజులతో యోజించుట. —

దీనముగా పలికెను. రామానుజుం డీరీతిగా బలుకుటయు, నట్లు చెప్పుటకును దెలియక రాజులందఱును తలలు వ్రేలవైచి యూరక యోజన జేయుచు, బాలుని శక్తినిగురించి యాశ్చర్యపు నొందుచుండిరి.

కొంతసేపు వారందఱును మౌనముఁదాల్చి యుండినంతట సుమిత్రాపుత్రుండు తనలో కర్తవ్యమునుగూర్చి యొక తెఱంగున నిర్ధారణం గావించి నృపతులంజూచి మహీవరులారా! మన మీప్రకారముగా యోజించుచుండుటచే ప్రయోజనంబులేదు. ఏదోయొక యుపాయమును చింతించి కార్యమునకుఁ గడంగవలయును. ఊరకున్న యెట్లు? ఏరీతినైనను మన హయంబును గొనిరావలయును గదా! మీరిందఱు నొకటియుం జెప్పకున్నారు. అయినను దీనికి నేనొక నిశ్చయ మొనరించినాను. ఏమనగా, మనలో నెవ్వఁడరిగినను పోవుటయకాని మరలివచ్చుట లేదు. ఇటుల నెందఱను బంపుదును? ఏమిలాభము? ప్రయోజనము కలుగకున్నది. కాఁబట్టి, ఇంక నాకు సహాయులుగా వచ్చిన మిమ్ము నొక్కని నొక్కనిగాఁ బనిచి యాబాలకుని మూలమున జంపించుటకన్నను, నేనే పోయివానినిందునిమి గుఱ్ఱంబును దెచ్చెదను. అన్యులం బొమ్మనుటకు నామనసం బొల్లకున్నది. ఇదియె నేను చేసిన నిశ్చయము, ఈసారి మనమందఱము నొక్కటిగాచని యాయర్భకుని శక్తిసామర్థ్యంబు లెట్టివో కనుగొందము''మని చెప్పెను.

ఈప్రకారము లక్ష్మణానుజుండు వచించుటయు రాజులందఱును, ''ఇప్పటి కిదియె చేయఁదగిన కార్య''మని తమ సమ్మతముం దెలిపిరి. అంతటికంటె యుక్తమైన విధానము తలంపునకు రాకుండుటచే శత్రుఘ్నుం డదియె నిశ్చయముఁజేసి రాజులతోడను సైన్యాధిపతులతోడను ''సేనలను సంసిద్ధములం జేసి కదలింపుఁ''డని యాజ్ఞాపించెను. మత్స్యకేసం

తన ప్రముఖులైన రాక్షసులును శూర సేనాదులగు రాజులును, సుమి త్రాత్మజుని యాజ్ఞ ప్రకారము సన్నాహముఁ గావించిరి. శత్రుఘ్నుండును న్నాయితమై సకల విధాయుధ యుక్తంబైన రథంబు నారోహించుటయు, తక్కినవారును తేరులాదిగా, తమ తమ వాహనంబు లెక్కిరి. సేనాధి పతులు దళంబుల నడిపింపసాగిరి, సమర వాద్యఘోషంబును, సైనికుల యార్భాటనంబును నొక్కటియై మిన్ను మ్రోగుచుండగా, మహా సము

— శత్రుఘ్నుండు కుశకుమారునితో యుద్ధముసేయుట. —

ద్రంబు లేచుచుంగలిసి పొంగి పొరలి వచ్చుచున్నదో యని తోచునట్లు బలంబులు నడువఁదొడంగెను. "ఇంతకుముందు నడిచిన యుద్ధ మంత పెద్ది కాదు, ఇపుడు జరుగబోవునది గొప్ప సంగరము. ఇందు జయాప జయంబు లెటుల నేర్పడునో చూడవలయు" ననెడి కోరికగలవారై వేల్పులు విమానములలో మింటనుండి శస్త్రప్రకారంబును విలోకించుచుండిరి.

అయినం జెప్పంబడిన రీతిగా శత్రుఘ్నుండు కుశుండున్న చోటునకు బోయి యరణ్యమధ్యమున యుద్ధమువలన వృక్షలతా గుల్మాదులు నాశమై బయలుగా నేర్పడిన ప్రదేశమున నొకచోట తప్పి నిలిచియున్న చెట్టునకు యాగాశ్వమును బంధించి తత్సమీపమున చలింపక కూర్చుండియున్న కుశునిం గాంచెను. ఆబాల సుకుమారునిం జూడగానే శత్రుఘ్నుని మనంబున నొకవిధమైన ప్రేమ జనించెను? తాను విన్నరీతిగానే యాశుభ్రుండు సర్వ లక్షణములం గాను, శ్రీరామచంద్రుని పోలియుండుట యతని కాశ్చర్యమును గలిగించెను. ఎన్నిస్నియో తలంపులు పొడమెను అపు డమ్మహావీరుండు తేరుడిగి, కుశకుమారుని సమీపమునకరుదెంచి "ఓయి! బాలకా! నీ వెవండవు? నీ తల్లిదండ్రు లెవ్వరు? నివాసస్థలం బెక్కడ? నీ లక్షణంబులు చూడగా మిక్కిలి యుత్తమములై కనుపట్టుచున్నవి

— శత్రుఘ్న కుశకుమారుల సంభాషణక్రమము. —

పసివాడవు. ఇట్టివాడ విచ్చోట నిమ్మహారణ్యములో బోయ బుడుతులం గూడి తిరుగ నేమిటికి? మా యాగాశ్వము నేల బంధించితివి? తద్రక్షకులైన వీరులను బహుళాక్షౌహిణీ పరిమిత బలంబును నేమిటికై చంపితివి ఒక్కఁడవు బాలుండవైన నీవు కడు బలిష్ఠులును ప్రసిద్ధులునునగు శూరాగ్రేసరుల నెవ్విధంబునఁ బంపు జాలినాఁడవు? ఇటువంటి బలమును, శక్తియు నింతటి చిన్నతనముననే యెటుల నీకు సమకూడినది? నేను నా

రొద్దకు రమ్మని చెప్పి పంపిన నాయాజ్ఞను నిరాకరించుట కేమినిమిత్తము నేనిప్పు డడిగిన వానికెల్లను క్రమముగా జవాబు నొసంగు" మని శాంతము గు మాటలతో నడిగెను.

మహారాజ లక్షణములన్నియు నమరియున్నవాఁడును, ధైర్యగాంభీర్యములతో కూడిన మాటలు పలుకుచున్నవాఁడును, వికసిత ముఖవిలాసమును రాజచిహ్నంబులును గలిగియున్న వాఁడును నైన శత్రుఘ్నునిం జూడగానే కుశున కతనియందు తనలో వినయ విధేయతా గుణంబులు పొడముటయుఁ దత్ప్రశ్నము లెచ్చినవానితో వలెగాక శాంతమును, వినమ్రతయు నతిశోభింపగా వందనము కొనరించి యిట్లనియె.

అయ్యా! మీరు నన్నుగూర్చి యడిగిన ప్రశ్నలకు జవాఁబు చెప్పెదను వినుండు. నాపేరు కుశకుమారుఁడందురు. నాయన్న మఱియొకండు గలండు అతని నామము లవకుమారుఁడు. మేము యిరవురము ను, జానకీదేవి బిడ్డలము. మాకు తండ్రియు, గురుండును, రక్షకుండును, నగువాఁడు మహా తపోనిధియైన వాల్మీకి మునిశ్రేష్ఠుండు. మేము యీ యరణ్యమునందే పెరుగుచుంటిమి. ఆమహాత్ముండైన ఋషికుల పుంగవుని కృపాకటాక్షమున మేము సకల విద్యలను గ్రహింపగలిగితిమి. అస్త్రవిద్యయందు మమ్ము జయింప నెంతవానికి వశముగాదు, ఇదియంతయు మునీంద్రుని యనుగ్రహబలము. ఇంక నశ్వమును బంధించిన కారణమును వినుండు. మీతురంగము మాయాశ్రమభూమికి వచ్చినది. చూడగా దాని ముఖమున నొక బంగారుతేకు లిఖింపఁబడినది కట్టఁబడి యున్నందున దానిఁ జదివితిమి. అందు "అయోధ్యాపురవరుండును, కౌసల్యాత్మజానందనుఁడును, నైన రామచంద్రుండనెడి నేను తురంగమేధయాగము చేయుటకు యత్నించి దీక్షఁబూని, ఈహయమును భూప్రదక్షిణార్థముగా విడువగా వచ్చుచున్నది. ఏతదశ్వ రక్షణార్థమై మదీయానుజుండగు శత్రుఘ్నుండు సైన్యసమేతముగా వెంట వచ్చుచున్నాఁడు. లోకమున, నెవ్వఁడేనియుం బరాక్రమవంతుఁడు గలిగియున్నచో యీహయంబును బట్టవచ్చును, వెంట వచ్చుచున్న నాతమ్ముని జయించవచ్చును. అట్లాగు చేయుటకు శక్తిలేనివారు తురంగమును పూజించి కానుకలొసంగి మదీయానుజుని పరియాదఁగావించి సాగనంపవలసినది" యని లిఖింపబడియుండెను. దానిఁజూచి యాశ్చర్యమొంది "ఎట్లూ!

శౌర్యవంతుఁడున్న గట్టవచ్చుననియు లేనిచో పూజింపవలయుననియుఁ వ్రాయించెను. ఇది నూతనవిషయముగాఁ దోఁచుచున్నదే! లోకము గొల్లఁబోయినదనియు, ప్రపంచమున కంతటికిని దానే పరాక్రమవంతుఁడనియుం, దనకు మించినవాఁడింక లేఁడనియుం దలంచి రాఘవేశ్వరుండిటుల వ్రాయించెను గాఁబోలు. ఇది తగునా? మఱి యెవ్వఁడును నంతటివాఁడు లేఁడా? అశ్వమేధ మొనరించుట సులభమనియు, తన బెదరింపులకును, తన ప్రతాపమునకును జగంబున పౌరుషవంతు లందఱును వెఱచి తనచే విడువఁబడిన హయంబును పూజింతురని తలంచెనా? అయ్యో! ఆ రాజన్యుఁడు మిక్కిలి పొరబాటు నొందెను. ఆయన తలంచిన ప్రకారమెప్పుడును జరుగదు. ఈవాయానన బద్ధంబైన పట్టంబును చూచి నతఁట నయోధ్యాధిపుని సామర్థ్యంబును పౌరుషంబు నెట్టివియో చూడవలయుననెడి కోరికకలవాఁడనై నేను మీతురంగంబును బట్టుకొని కట్టినాఁడను, ఇందు నేను చేసిన యక్రమమెయ్యది? మాయాశ్రమ భూమిం బ్రవేశించుట యొకటియు రఘువరుండు వీరాగ్రేసరుల నెఱుంగఁజాలక యాగముఁ జేయఁదలంచి పత్రికఁ గడు నిబ్బరంబున వ్రాయించి కట్టుట యొకటియు నీరెండు కారణములును నేను గుఱ్ఱమును బంధించుటకు చాలియుండలేదా? చాలినచో నాయందు నేరముగలదని చెప్పఁగలరా? పరాక్రమవంతుఁడైన వాఁడెవ్వం డాపట్టికంగని యూరకుండుటకుఁ దలంచును? సర్వమునుం దెలిసినవారైన మీరే యీ విషయమును గూర్చి యాలోచింపుఁడు. ఇంక మీసైన్యములను సైన్యాధిపతులనుం జంపుట నేరమని పలికెదరా? అందును నావలన తప్పు గలుగదు. పంతముతో నేను హయంబును గట్టినాఁడను. నన్ను జయించి కాని దానిం గొనిపోవుటకు సాధ్యమగునా? ఈమాటలే నేను వారితో చెప్పినాఁడను. వారు నాతో యుద్ధమునకుం దొడఁగిరి. సంగరమున బాణాది సాధనములతో వారు నన్ను నొప్పించుచుండఁగా, నేను వ్యర్థుని చందమున నూరకుండునా? నావలననైనంత కార్యముం జేయవలదా? నేనునుం బోరాడితిని. వారు మడిసిరి, జయాపజయంబులు దైవాధీనములనుట లోకప్రసిద్ధమే కాదా? కాఁబట్టి యోరాజచంద్రా! నేనో, న్యాయ్యవిరుద్ధముగా నేదియుం జేయలేదు. ఇప్పుడు మీరు నన్ను ప్రశ్నించిన దాని కన్నిటికిని విన

యంబున జవాబుఁ జెప్పినాఁడను. ఇంకఁ బై మీకేటుల తోఁచునో యా విధముగఁ జేయుం"డని పలికెను.

— శత్రుఘ్నుండు కుశునకు సద్బుద్ధిని బోధించుట. —

ఈ తెఱంగున కుశుండు చెప్పిన మాటలువిని శత్రుఘ్నుం డా బాలుని యాకృతియు, లక్షణములును, రాఘవేశ్వరునిం దలంపించుచుండుటంగని మనంబున సంశయింపఁబడరగా 'ఇది యేమో నామనంబున సందేహమంకురించి నన్నుం గలంచుచున్నది. ఇట్లగుటకు కారణమేమి! సీతాతనయుండనని గదా చెప్పెను, సీతయెవ్వరు! మావదినె యేకదా! మా యన్న లక్ష్మణుం డామెను దోడ్కొనివచ్చి, నేను తలంచిన చందమున నియ్యడవిలో విడిచి యరిగెనా! కాదేని మఱియెవ్వతెయైనను సీతయను పేరు గలిగియుండి యామె కీ కుఱ్ఱండు జన్మించియుండునా! ఇటుల తలంచుటకునుం గారణముకలదు, ఎట్లనగా, వీఁడు తన తండ్రి వాల్మీకియని చెప్పెను. ఎటుల నిశ్చయించుటకును, వలను గాకున్నది. ఏమైనను, నవమన్మథ శోభలనుండరాంగుఁడును, బాలుండునునైన వీనితో యుద్ధముఁ జేయుటకు నామనము బొల్లకున్నది. ఈ కుమారుండున్ననో, సామాన్యముగా యాగాశ్వమును విడుచునట్లుండలేదు. ఏతద్వ్యాపారమునుగూర్చి తలంచినపుడు వీనితో సంగరముచేసి తీఱవలసినట్లే యున్నది. అరణ్యామహా వ్యాఘ్రాదుల నసంఖ్య దళంబులతో నితం డొకండే కడా సంహరించినది. అది తలంచినపుడితం డద్వితీయ పరాక్రమ యుక్తుండని చెప్పవలసియున్నది, ఇవ్విధంబున మనంబున నెన్నియో యోచనలు పుట్టుచుండెడిని, చూతము. అయినను, నేనింకను వీనితో మంచిగానే సంభాషించి హయంబును విడువుమని బోధించెద. నాపలుకులువిని గోడిగను విడచెనేని సరి. అటులచేయుత నిరాకరించెనా! కర్తవ్యమును పిమ్మట యోజించెదఁగాక" యని తనలో నిశ్చయించి కుశకుమారుంగని.

అర్భకా! నీవు చేసినకార్యములు న్యాయములైనను, నన్యాయములైనను, భవద్వాక్యములు వినగా నామనంబున కెంతయు సంతోషముగలిగినది. ఇపుడు నేనొకమాటఁ జెప్పెదను వినుము. ఏమనగా, త్రిలోక పూజ్యుఁడును, జగత్ప్రసిద్ధుండును, మహాపరాక్రమ ఘనుండును, పురుషోత్తముండును, నైన రామభద్రునిచే యాగార్థముగా విడువఁబడినదియు, నావలని రక్షింపఁబడు చున్నదియునైన తురంగమును

గప్పుటయు, దానికొఱకై వచ్చినవారిం జంపుటయు మంచిపనులు కావే రిత్రు. నీవన్నియో బాలుండివి. కుమారత్వమునకుం దగినట్లే, యతి సుకుమార గాత్రుండవు. ఇటువంటి నీకు చెఱువు కలిగించుటయు నలంచుటయు నామనంబునకు తృప్తికరమైన పనులుగా తోఁచిలేదు. రామచంద్రుని కార్యమునకు భంగము కలిగించుటకు, హరిహరాదులకు సైతము శక్యము కానేరదు, ఇంకనీవా? యంత రాయముఁ గలిగించువాఁడవు. పసితనముగాన నీవివ్విధముల దలంపక చేయరాని కార్యముం జేసినాఁడవు జరిగినదట్లు జరిగినది. దానినిగురించి యిప్పుడు వదవఁ బనిలేదు. యుద్ధముచేయుట యనిన శూరుండు సమానునితో చేయవలయును. నీవంటి చెంపఁగొట్టినఁ బాలుగారు బాలునితో నావంటి విక్రమ సంపన్నుండు సమర మొనర్చినచో లోకు లేమనదరు? నన్ను నిందింపరా? రథగజ తురంగ పదాతి చతురంబులు కలిగి మహా శూరాగ్రణి కలితుండనని ప్రసిద్ధిని వడసిన వాఁడనైనేను. చిఱుతవాఁడవును, నశక్తుఁడవును, పాదచారుఁడవును నగు నీతోడ యుద్ధముచేయుట యెట్లు? యుక్తమును, ధర్మమునుం గాని కార్యము. కనుక తెలియఁజెప్పెదను. నా మంచి బుద్ధి మాటలువిని మా సైంధవమును విడిచి, సుఖముగా నీతల్లిదండ్రులఁ జేరి సంతోషమున నుండుము. కాదేని యుద్ధముగాఁగుట సాధ్యము నీకు యుద్ధముచేయుటకు సమ్మతి లేనందువలననే నేను యిట్లు చెప్పుచున్నాను.

తెలియక యొకదినం దప్పుచేసినపుడు, చిన్నవారలకు పెద్దవారు తెలియఁజెప్పవలయును పెద్దలు చెప్పినట్లు విని చేయవలసినది బాలుర కత్యావశ్యకము. అది వారికి క్షేమకరము. బాలకా! మొండితనము, గర్వమును వీడి నాయుపదేశ ప్రకార మొనరింపుము. నీవు తురంగంబు నొప్పింపకుండిన నంతమాత్రమున నేను దానిని విడిచిపోవుదునా? వృథా ప్రయాసమున కేల బూనెదవు? వలదు వలదు. లేనివిపత్తును దెచ్చి తలపైఁ బెట్టుకొనుట బుద్ధిమంతుల లక్షణము గాదుసుమీ!" యని హితబోధఁ గావించెను. వీరాగ్రేసరుండగు శత్రుఘ్నుని పలుకులు వినుచున్న కుశకుమారుండు నవ్వి "రాజోత్తమా! నాయందు ప్రియంబు గలవారలై, మీరు చెప్పిన హితోక్తులు నామనంబునకు సంతోషముఁ గలిగించెను. కాని యైనను, నివి నావంటి శూరునకుం జెప్పఁదగిన మాటలు కావు. నా

మాన్యుల కిటుల చెప్పవలయును. మీరు చెప్పినవానిలో నన్ను వెఱపించు పలుకులు కొన్ని గలవు. అట్టివానికి నేను భయమొంది వెనుదీయువాఁడనుగాను. ఆలోచింపగా యీమాటలన్నియు, నాతో సంగర మొనరించినచో జయము గలుగదని భావించి వెఱపు కలుగఁ జెప్పెడివిగా జూపట్టుచున్నవి, కానియెడల నన్ను జయించి కాని, హయంబు గొనిపోవరాదని దృఢముగా చెప్పినప్పుడు మఱుమాటం జెప్పనేమిటికి? ఇట్టి బోధనోక్తులను విని సైంధవంబును విడుతునని తలంచితిరా? అదికల్ల. రథగజాదులు లేవనియుం బొకచారిణియనియు, బాలుండవనియు, పరమానుఁడవనియుం జెప్పితిరి. ఇంతకంటె హాస్యాస్పదమైన పలుకులు గలవునా? మీరు చెప్పినట్లున్న నేనేగదా? మీసైన్యమును, సైన్యాధిపతులను హతమొనరించినాఁడను. ఆవిధమును మీరు యోజింపక పోవుట వింతగాయున్నది, మీ యన్నగారైన రామభద్రుండు లోకపూజ్యుండనియు, మహాశౌర్యవంతుఁడనియు, మీరు జగత్ప్రసిద్ధ పరాక్రమ కలితులగనియు జెప్పితిరి. విననేమి? అట్లే యగుగాక. ఆవిషయమునుగూర్చి పలుకుటవలన ప్రయోజనముగాదు. అంతటి వీరులరైన తాము సామాన్య మనుజుని సంగరంబున సమయము వచ్చినప్పుడు శౌర్యముం జూపక యుపదేశ వాక్యంబులు పలుకుట యుక్తమగునా? శూర లక్షణమిదిగా యిదియే యగునా? మీవాక్యంబు లెట్టివైన నగునుగాని నేను వానిని లెక్కజేసి మీరు చెప్పినట్లు చేయువాఁడను గాను, మఱియొకసారి చెప్పెదను. మీకు శక్తిగలదేని నాతో పోరాడి జయించి హయంబును గొనిపొండు. శక్యముగాదని తోఁచినచో మాఱుమాటలు పలుకక వచ్చినదారిం జూచుకొని పోవచ్చును. అశ్వమును నేను విడువను. ఇంద్రాదులు వచ్చినను, నన్ను గెలిచి దీనిం గొనిపోఁ జాలరనుట సత్యము శౌర్యముం జూపుటయో, మరలి పోవుటయో, మీకు వచ్చిన తెఱంగున నొనరింపుఁడు. ఇంక నేదియుం జెప్పవల"దని ఖండితముగ బలికెను.

తాను చెప్పిన హితోక్తుల నాదరించి కుశుండు వెఱవక పలికిన వాక్యంబులు విని శత్రుఘ్నుండు, తనలో యీబాలునితో యుద్ధముఁ జేయుట కిష్టము లేకున్నను, యాగాశ్వముం గొనిపోవలసినది యగత్యమగుటచేతను, దాని నాబాలుండు విడువకుండుటచేతను, సందర్భమునుగూర్చి యాలోచించి, కుశుని మూర్ఖపు పట్టుదల కోపముం గలిగింపఁబడినదై

యున్నను, వేగిరపడుట యుక్తముగాదని మఱియు నుపాయమారసి యా చిఱుతవాని కపాయమును గలిగింపక తమగుఱ్ఱమును గొంపోవుదారిం జూడవలయుననియుం దలంచి సైనికులంజూచి "ఈబాలుం డెన్నివిధములం జెప్పినను, వివేకముచాలమిచే నావాక్యములం జెవినిడక మౌర్ఖ్యమును చూపుచున్నాఁడు, ఇంక మీరు వీనింబట్టుకొని బంధించి తురంగంబును విడిచికొనిరండు" అని యాజ్ఞాపించెను.

శత్రుఘ్నుఁడిటుల చెప్పగానే సేనాధిపులయనుజ్ఞంబొంది సైన్యములుకుశునింజుట్టుముట్టిరికొందఱాకుఱ్ఱనింబట్టి బంధించుటకును,కొందఱుత త్తడంబుకట్టు వదలించుటకును సమీపించిరి. సేనలాలాగునం బ్రయత్నమున గవియుటయు, భూమిజాసుతుండు వారినిగని పకపక ధ్వనిగావించి యం బున ననేకశరంబులు ప్రయోగించి లాఘవంబుఁజూపిన యాసాయకంబుల తాకున కోర్చి సమీపమునకరుగలేక సైన్యములు వెఱచి చెదరి వెనుకకుఁ బాఱఁజొచ్చెను. అపుడు సేనాపతులు పదాతిసమూహంబున కుత్సాహంబుం బురికొల్పి మరలమరల గవియుండం దొసంగిరి కాని ప్రయోజనముగలుగ దయ్యెను, సైనికులు పూచిన మోదుగులుఁబోలె రక్తసిక్తులై సోలువారును, సొక్కువారును, కూలువారును, తెగువారును, నొకరిమాటున నొకరు డాగువారును, శవంబులపైఁ బైఁబడుకొని పడియుండువారును, వెనుకకు మరలచూచుచు పరుగెత్తువారునై గజిబిజింబడఁజొచ్చిరి. ఆసామాన్య పరాక్రమయుతుండును, బహుశస్త్రాస్త్రవేదియు, మహానిపుణుండును నగు కుశకుమారుండు, శత్రుఘ్నుండుచూచి యుద్యోగపడుచుండగా నిజశక్తి బయలుపడ నమ్ములవానంగురిపించి విజృంభించి యులంచి నాశమొనరిం

— కుశుండు శత్రుఘ్నునిసేనలను నాశముఁజేయుట. —


చుచున్న రథంబులు కూలెను, గజంబులు హతమయ్యెను, తురంగములు మడిసెను. సారథులు చచ్చిరి. పదాతిసమూహంబులు నాశమగుచుండెను. రథశకలములును, గజఖండములును, హయాంగంబులును, సైనికుల తనువులును, నెటుజూచినను గుట్టలుగుట్టలు, ప్రోవులు ప్రోవులుగఁబడఁజొచ్చెను, ప్రవాహతుల్యంబై రక్తము పాఱుచుండ నంగుళీయంబులు నాయుధంబుల శకలంబులును దేలుచు గొట్టుకొని పోవుచుండెను. "అహో! బాలుం డొక్కరుండింతటిపనిచేయుచున్నాఁడు? ఇది కడువింతగాయున్నదని శత్రుఘ్నుండాశ్చర్యమొంది ముక్కుపై వ్రేలుఁబెట్టికొని యట్టిట్టు కనుచుండెను,

భయంకరమైన యాకుమారుని పరాక్రమమునకాగలేక యుద్ధకు బలంబులు పటాపంచలయ్యెను.

ఈలాగున నిజసైన్యము కుశునివలన హతంబగుటం గాంచి శత్రుఘ్నుండు తనలో "ఓహో! ఈ చిఱుతవాఁడలతులం బొకసామాన్యుఁడుగా నుండలేదు. ఇంక నూరకుండుట కర్జంబుగాదు ఇప్పటికే యెన్నోయక్షౌహిణుల బలంబులు నాశమయ్యెను, ఎందఱో మహావీరులు మడసిరి, ఇంత కార్యమును బాలుండే కదా చేసెను, ఇపుడన్ననో, నేను చూచుచుండగనే సేనలను పడరాని పాట్లు నొందించి నేలఁ గూల్చుచున్నాఁడు. మదీయ పరాక్రమముంజూపి, వీని గర్వము నడంపక తామసించుట యుక్తముగాదు" అని యెంచి సేనలను తత్పతులను తన వెనుకకు మరలి రా నియోగించి తాను ముందుండి యరదంబును కుశునిదాపునకుఁ దోలించి కోపంబుగదుర నక్కుమారుంజూచి యిట్లనియె.

"ఓరీ బాలకా! నీకు మేలుగోరి యెన్నివిధములుగా నేను మంచిమాటలు చెప్పినను, నా వాక్యములన్నియును బూదిలో హోమమువలె చేసి దార్ష్ట్యమునకుఁ గడఁగితివి, తలంపుగా, నీవు కడు దుర్మార్గుఁడవనియు మూర్ఖుండవనియు, వివేకహీనుఁడవనియుం దోఁచుచున్నది. కాని మొదల నిటుల చేయుదునా? ఇపుడింకొకసారి నీకు బుద్ధిఁజెప్పుచున్నాను. ఇప్పటికైనను బుద్ధిఁ దెచ్చుకొని తురంగము జోలివిడిచి కదలిపోయి నిజాశ్రమమునుజేరి సుఖంబున నుండుము. ఇంతవరకును నీవుచేసిన యకార్యములం దలంపక మన్నించి నిన్ను విడిచెద. అటుల చేయవేని మదీయోగ్రాస్త్రంబుచే భవత్ప్రాణంబులంగొనుట నిశ్చయము నిన్నింక విడువంజాలా!" యని చెప్పెను.

అటుల నతండు బెదరించి పలుకగానే కుశుండు చలింపని మనస్సు గలవాఁడై యలక్ష్యముగా వికటంపు నగవునగి "రాజేంద్రా! మంచి మాటలు బలికితిరి, నేను దుష్టుండననియు, మీపలుకులు విననైతిననియు నింక నన్ను మన్నించుట లేదనియుం జెప్పితిరి. ఇపుడు నాదార్ష్ట్యం బెయ్యది? మొదట నెంతచెప్పినాఁడనో యదియే జేయుచున్నాఁడను మీరు నాయందు కనికరించవలసినదిగాని నాతప్పులు మన్నించి విడువవలసినది గాని లేదు, మీదయకు నేను కాచియుండెడి వాఁడనుగాను. ఈ బెదరింపు మాటలు విని భయంబొంది గుఱ్ఱమును విడిచెదనని తలంచితిరి కాఁ



కుశుఁడు శత్రుఘ్నునితో యుద్ధము చేయుట.

కోలు. అట్టుల జరుగనేరదని మొదటనే చెప్పితిని. ఇపుడును నంతయే నేను హయంబును విడువను. సామర్థ్యముగలిగియున్నచో విడిపించుకొని పోవచ్చును. అశక్తత వెల్లడించుచున్నట్లుగా, యుద్ధసన్నద్ధుండనై నిలిచి యున్న నాతోడ పోరాడ నోడి, మాటిమాటికిని నీతులును హితోక్తులును బలుకుచుండెదరేల? ఈవాక్యములు వినెడివారెవ్వరు? మీకు సంగర మొనరింపఁగల శక్తి గలుగకున్న తెలిసికొంటిని. వృథా జల్పములు పలుకుట వీరుల లక్షణము కాదు. శౌర్యము గలదని తోఁచెనేని యున్నచో మీవారిని మీరు హయంబుతోఁగూడ విడిపించుకొనవచ్చు"నని చెప్పెను.

— శత్రుఘ్న కుశకుమారుల యుద్ధము. —

శత్రుఘ్నుండు కుశకుమారుల పలుకగానే యాగ్రహమునధికరించుటయు కన్నులెఱ్ఱఁజేసి బొమలు ముడివడుచుండగా, ఎట్టూ? ఏమని పల్కితివి? వ్రేలెడంతటివాఁడవైన నీకింత యహంకారమా? వచ్చినప్పుడే నిన్నుం బాలుఁడవని కనికరించి యింతవడవు సామవచనంబులు పలుకుచుండినది నేరమైనది. నా యుపేక్షచేతనే యిచటికీ యుద్ధవీరులు చచ్చునట్లేర్పడినది. ఇంక నిన్ను శిక్షింపక విడుచుట పాడిగాదు. ప్రాణము లెట్లు రక్షించుకొనెదవో రక్షించుకొను"మని యుగ్రుఁడై పలికి సంధ్యాగ్నిం గోలుకుచు వాడిమిగల తీక్ష్ణబాణంబులు వింటసంధించి శుద్ధసత్త్వుండైన యా మహాత్ముఁడు కుశునిం గదియ తేర్చువాఁడై ప్రయోగించెను.

తనపై శత్రుఘ్నుండు ప్రయోగించిన భల్లంబుల కుశుండనాయాసంబుగ నంద్రుంచి తొంబది శరంబులేసి రథాశ్వ సారథులం గడపిన బాలుని లాఘవంబునకు లక్ష్మణానుజుండు విస్మయించి యొండుతేరెక్కి కోపించినవాఁడై పెక్కుదివ్యాస్త్రములు పఱపి కుశుని మేను రక్తధారలుగారునట్లు చేసెను. వారికిరువురకు నత్యద్భుతమును భయంకరంబగు సమర మారంభమయ్యెను. ఒండొరులు ప్రయోగించుచున్న శిలీముఖంబులను పూన్కిమై నొండొరులు ఖండింపుచు నప్పటప్పటికిని శౌర్యమును, రోషమును మిట్టుతలయ నగ్గలమగుచుండఁ బోరాడఁదొడంగిరి. ఆయుద్ధంబు గనుచున్న దేవతలు, శ్రీరామ రావణుల యుద్ధమున కెనయై యున్నదని యాశ్చర్యముఁ గొంది యచ్చట చూచుచుండిరి. శత్రుఘ్నుం డాగ్నేయాస్త్రము నేసిన కుశుండు వరుణాస్త్రమున దాని నడంచెను. మేఘబాణంబుఁ బ్రయోగించి చీకటులు గప్పినట్లు చేయుటయు సమీరసాయకంబుచే యాము

బ్బులు పట పంచ లొనరించి నిశిత భల్లంబులు శత్రుఘ్ననిమేన నాటనే సెను, మేటివిలుకాఁడైన యతండు మిగుల నొచ్చి 'ఔరా! ఇంతశక్తినీకు కలిగియున్నదా? నీప్రాణంబులు గొనకమాన" నని యాగ్రహో ద గ్రుఁడై లవణాంతకుఁడొక దివ్యశక్తింగొని ప్రయోగించిన, నైంద్రాస్త్ర ముచే కుశుండు దానిని ఖండించి శైలసాయకమును ప్రయోగించెను. దాని వలన గొప్పగొప్పశిలలు మింటనుండిపడ నారంభించుటయు సైన్యములు వేలకొలంది మడియసాగిరి. అది శత్రుఘ్నుండుచూచి వజ్రాస్త్రము నేసి యాశరంబును ఖండించి మహోగ్రంబైన శూలంబును ప్రయోగించెను. ఆ శూలంబు మండుచువచ్చుటయు, పాశుపతమువలన కుశుం డాబాణం బును వమ్ముగావించెను. ఇటుల తా నేయుచున్న శరంబుల నన్నింటిని దునిమి తనపై వాఁడుతూఁపులు ప్రయోగించి నొప్పించుచున్న కుశునిపై నలుక యతిశయింపగా, ఇంక వీనిని మట్టుపెట్టక తడయరాదని నిశ్చ యించి, వైష్ణవబాణంబుఁదొడిగి ప్రయోగించిన నది భయంకరము గా వెడలుటయు కుశుండు పెక్కుసాయకంబులు దానిపై నేసెను వానినాయా దివ్యశరము నఱకుకొనక వేగముగా పఱతెంచి యతని చేతివిల్లు ఖండించి మునగాడిని కుశుం డాగ్రవేటునకు నిలువరింపఁజాలక సొక్కి...తసొమ్మసిల్లి యుల్లన డెల్పిరిల్లి "ఓహో! ఆలాగా? ఇంక నాప్రజ్ఞ నీవు బాగుగా నెఱుం గుదువుగాక" యని మఱియొక విల్లుగైకొనిన శత్రుఘ్నుండాచి...తఁడు గొన్న వింటిం దునిమి, వెంపియుంగైకొనిన శరాసనంబు నన్నింటిని ఖండించి బా ణరహిత హస్తునింగాంచి మేనంతయును నెత్తురుధారలు గాఱునట్లు చిల్లులుబడంగొట్టిన, యమ్మేటిశూరుని పరాక్రమంబును నేర్పునుంజూచి కుశుండు తనలో "బళీ! ఇతం డద్వితీయ మహిమాన్వితుఁడుగా, నున్నట్టు చున్నాడు ఇతని తేజము నత్యధికమైనది, ఇంతవఱకును నాచేతివింటిం ద్రుంచినవాఁడే కలుగఁడు. ఇప్పుడీశూరుండు నాశరాసనంబులను ఖండిం చుటయు మిక్కిలి బాధగలుగునటులం గొట్టుటయు విశేషమైన విషయ ములు. ఎందువలననోగాని, ఈతని జంపుట పాపముగాదనితోఁచి మనం బున జంకుగలుగుచున్నది ఎన్నఁడును నిటులగలిగి నేనెఱుగను దీనికి కార ణము స్ఫురింపలేదు. ఏమైనను సమయము వచ్చినపుడు వెన్నిచ్చుట శూరలక్షణము కానేరదు కదా! నాశక్తిగొలంది పోరాడవలయును గాని యిపుడు వెనుకవేయ వచ్చునా? ఛీ! ఇట్టిది జన్మమా? కానిమ్ము ఖడ్గం

బుంగొని యతని తేరుమీదికిలంఘించి యొక్కవ్రేటున ఖండించెనుగాక యని నిశ్చయించుకొని మహాకోపముతో మిక్కిలి వాడియైన నిజఖడ్గమును జరాలునదూసి మత్తసింహంబుపై కురుకు సింహకిశోరంబు కైవడిం గను గయంబు మెఱయ శత్రుఘ్నునిమీదికి వచ్చిన మామహాబాహుండు కుశుని యుగ్రాకారంబును నెఱింగి దగ్గఱ శ్రీరామాస్త్రంబుదొడిగి యాకర్ణాంతముగదిగిచి యేసెను. తచ్ఛరంబు మిక్కుటమైన శబ్దముతో వెలువడి వాయువేగంబునవచ్చి కుశు వాలుంద్రుంచి వక్షంబుగాడి వమ్మా బాలుండు భయంకరమైన రామబాణంబు తాకునకు సైరించి నిలుచుటకు

— శత్రుఘ్నుండు కుశుని మూర్ఛితుంజేసి కొనిపోవుట. —

శక్యముగాక గాఢమూర్ఛాక్రాంతుండై నేలంద్రెళ్లెను. అటుల కుశుండు మూర్ఛిల్లుటయు శత్రుఘ్నునిబలంబు లత్యుత్సాహంబున చెలరేగి జయనాద్రంబు సేయ బొగడిరి. వేలుపులును మింటనుండి యతనిని మిక్కిలిమెచ్చి కొనియాడిరి. శత్రుఘ్నుండంత కుశునిందెచ్చి తన రథంబుపై నిడుట కాజ్ఞాపించి యా బాలునిచే కట్టంబడియున్న యాగాశ్వంబు కట్లువిడిపించినయది యుత్సాహమున సకిలించుచు నుత్తరముఖంబై యయోధ్యామార్గముం బట్టి పోవందొడంగుటయు, కుశకుమారుంగొని, బలంబులు వెంటనడువగా సుమిత్రాద్వితీయ నందనుండును దానివెనుకంబోవ నారంభించెను.

ఈ ప్రకారము కుశుని మూర్ఛితుంజేసి యతనిని తన రథంబుపైం బెట్టుకొని శత్రుఘ్నుండు పోవుచున్న సమయంబున, యా విస్మితాని వెంట నుండి యుద్ధప్రకారమంతయుం జూచుచుండిన శబరార్భకులు మిక్కిలి చింతనొంది వేగంబున వాల్మీకాశ్రమంబునకరిగి, సీతామహాదేవింజూచి దండంబులువెట్టి, మొదటనుండియు, జరిగినవృత్తాంతమంతయు నివేదించిరి తన ముద్దుపట్టి నెవ్వడోరాజొకండు మూర్ఛితుంజేసి యరదంబుపై నిడుకొని పోయె ననుమాటలు వినగానే మొదలునరికిన యనంటియుం

—* కుశునివృత్తాంతమును విని సీత మూర్ఛిల్లుట. *—

బోలె మూర్ఛాక్రాంతయై యొరిగి మునికన్యలుచేసిన శైత్యోపచారములచే కొంతవడికి తెలివినొంది కొమరుందలంచి కన్నుల శోకాంబుధారలుదుల మహాదుఃఖముతో "హా! కుమారా! సుకుమారస్వరూపా! సకలగుణాభిరామా! సకలవిద్యాకుశలా! శౌర్యనిధీ! అయ్యో! నాముద్దుపట్టీ! నీవు నీయన్నతోగూడి రాక నీయరణ్యమున నేల నిలిచితివి! నిలిచితివి,

నా కొఱకైన యశ్వమేధాశ్వమును బంధించు వేడుకచే బంధించితివో [illegible]
నా టవద్దని వారించు విధముగా నుడిగినప్పుడు విన్నవించలేదా? [illegible]
వ్యర్థముగా [illegible]లయు, పెక్కురణయోధుల జంపుటయు [illegible]
మనులన్నియు స్వయంకృతాపరాధము లేకాదా? ఏమిలాభ [illegible]
వంటివాడవైన నీవు, లోకము [illegible]
నిర్వహించిన శత్రుఘ్నాదులు [illegible] ఉపమ [illegible]
బాల్యచేష్టలు [illegible] నికేమున్నది [illegible]
విడచి నేనెట్లు ప్రాణంబులు ధరింపఁగలను? ఇంక [illegible]
నేను [illegible] నిన్నుఁబట్టి [illegible]
మాట విన్నయట్టి [illegible] ప్రాణములను [illegible]
పి. [illegible] నాకర్మము వలననేగాక [illegible] దైవమా! దై
వమా! ఇప్పుడు [illegible]
గాక ఈ విధంబున [illegible]
నా? ఇంక నేనుగతిగలను? [illegible]
యశోధనుండును, కరుణాధాముండును, [illegible]ముండును, సర్వసుధ
బంధుండును, [illegible]
కారుణ్యమున [illegible]
మార్గి [illegible]
ఉండునట్లు [illegible]
[illegible] దైవాను గ్రహంబునను, మునివరుని [illegible]
బలంబునను [illegible]
చింతిపడుచు [illegible] సదా ధ్యానించుచు, [illegible] కాలం
బుగడుపుచుండెను [illegible]! ఓ భగవంతుఁడా! [illegible]
గాలోచనను, [illegible] ముద్దుమొగంబు [illegible]
దానిని [illegible]
డిచ్చోట మునివరుండు [illegible] నిన్ను ప్రార్థిం
పుదును! ఈ శోకాంబుధి దరించుట [illegible] మని యామెకు
[illegible] మాటలు [illegible]
[illegible] అప్పుడు తల్లియొక్క [illegible]

—* లవకుమారుండు తల్లివలన తమ్మునివృత్తాంతము నెఱుంగుట. *—

యును శోకాలాపంబులును విని వెలుపటనుండిన లవకుమారుండు దిగులొంది పరుగునవచ్చి పర్ణశాలంజొచ్చి కన్నులనీరు సంతతధారంగాగురియ శోకించుచున్న జననింజూచి విస్మయించి "అమ్మా! ఇటుల నేడ్చుచుండెద వేల? నేను నీయాజ్ఞ నేఁడ ఘనముగ దాఁటి వర్తించితినా? ఇచ్చోట నీకు సేవఁ జేయు మునికాంత లేమైనను నిన్నుఁ గనొంది దూరనాడిరా? లేక మునివరుండు నిన్ను చులకఁ జేసెనా? ఇపుడా మహాత్ముండు లేఁడుగదా! ఇంతలోయింతటిదుఃఖము కలుగుట కెద్దినిమిత్తమో వచింపు"మని వేఁడెను. జానకీదేవి కుమారుఁ డటులననుఁగగా దుఃఖమినుమడించి గద్గదరావముతో శబరార్భకులు చెప్పిన వృత్తాంతమంతయుంజెప్పి "నాయనా! ఇంకఁ జెప్పెడి దేమిగలదు? నీతమ్ముని నెవ్వరో బలవంతుఁడైన రాజు కట్టికొనిపోయెనఁట! అయ్యరో! ఎంతటివిపత్తు సంభవించెను? కుశకుమారుం డింక రాఁబోవునా! ఆరాజు వాని నెచ్చోటికిఁ గొనిపోవునో, పసితనమువలన వాఁడొనరించిన కృత్యములుదలంచి యెంతయు వాని నేమిచేయఁ దలఁపులో నిశ్చయించినవాఁడో గదా! నాపాపము సమయమునకు మహాత్ముఁడైన మునివరుఁడుసయితమిచ్చోట లేకుండునట్లు చేసెను. మనకిచ్చోటసింక దిక్కెవ్వరున్నారు. ఆరాజుతోఁ దగఁజెప్పి నాముద్దుపట్టిం దెచ్చుట కెవరుగలరు? ఏమిచేయుదును? ప్రాణతుల్యుండైన నందనుని చెడబాసి నిలువ నాతరమగునా? పుత్రకా! వానిని వెంటఁదోడ్కొనిరాక యడవిలోవిడిచివచ్చితివి. అందుచే నిన్ని సంకటములు సంభవించినవి. ఇపుడు దారితోఁచకున్నది. ఆఁడుదాననగు నేనేమిచేయ నేర్తును? నాపూర్వకృతపాప మట్లగుటఁ దలఁచి దిక్కులేనిదాననై యేడ్చుచున్నాను. దీనికిమించి నేచేయఁగల దెద్దియును లేదు. భర్తను బంధువులను, తోఁబుట్టువులను, సకలభోగంబులను, పురంబునువిడిచి, కానలపాలైనేను యీతపోధనుని కృపావిశేషమున మిమ్ముఁ బెట్టుకొని మీరేనాకుదిక్కని నమ్మియుంటిని. ఇది సంగతముచూచి దైవుఁడోర్వలేక బోయెను గాఁబోలు" నని పలికి యేడ్చుచున్న, పిడుగువంటి యావార్తను కుశాగ్రజుండు విని తనలో "ఏమీ! ఈమె యిటుల పలుకుచున్నది, ఇంతవరకును మేము మాకు మునివరుండె తండ్రియనిగదా తలంచుచుంటిమి. ఇప్పుడు యీసాధ్వీమణి పలుకులువినగా మాతలంపునకుభిన్నముగా నేదియోరహస్యము కలిగియుండినట్లు తోఁచుచున్నది. అది యెట్టిదైనను, ఇపుడు వృ

త్తాంతమునుగురించి ప్రసంగించుట కవసరపడదు, పిమ్మటఁ దెలిసికొనవచ్చు నుగాని, ప్రస్తుతము నేనీయమ దుఃఖము నివారించి సంతోషమునొందిం చుటయే ముఖ్య"మని యాలోచించి యామె చెప్పిన వృత్తాంతమునకై, శోకతప్తయగు జనకజకు మిక్కిలి ధైర్యమును రోషమును గలవాఁడై తల్లినిచూచి "జననీ శోకింపకుము. శాంతిబొందుము, ఎవ్వఁడో రాజు నాతమ్మునిఁబట్టి కొనిపోయెననియు, వానినింక నీవు చూడఁబోవునది లేదనియు దుఃఖించు చున్నావు. అటువంటి సందేహమును చెందవలదు. ఇదిగో! ఇప్పుడేపోయి ముహూర్తకాలములో నేను నాతమ్మునిం దోడ్కొనివచ్చి నీముందు నిలి పెద. నాప్రతాపమును గను" మనిన సీత మఱియు దిగులొంది; "పుత్రకా వలదు వలదు. నీవైనను నాకండ నెదుటనుండకపోయినచో నాజీవంబులు నిలువవు సుమా! నీతమ్ముని బట్టికొనిపోయిన రాజు సామాన్యుఁడు గానట్లు తోఁచుచున్నది. అసంఖ్యములైన సైన్యములతో నుండువాఁడట మహా బలవంతుఁడట అర్భకుఁడవైన నీవా శూరునితో పోరుటయెట్లు? నీకును నతనికిని యంతర మేడికేడ! దైవము సంకల్పించినట్లు జరుగఁగలదు. నీవు పోవలద"ని చెప్పెను.

లవకుమారుండు తనశక్తిని తల్లితో చెప్పుట

తల్లి తనవిషయమున నటుల భయముఁజెందెనని పలుకుటయు లవుఁడు కొంచెమైనియు జంకక యామెను చూచి "జననీ! నీవు నాశక్తినెఱింగియుం డెలియనిదానిచందమున భయమొందుటఁ దలంపగా మిగులనాశ్చర్యము కలుగుచున్నది. ఏల వెఱచెదవు? మునీంద్రుండు మిగుల ననురాగముతో నాకును నాతమ్మునకును సకలవిద్యలును గొఱంత లేక చెప్పియున్నవాఁ డు. వానితో ధనుర్విద్యాపాండిత్యమున మమ్ము నెక్కువ నిపుణులనుగా వించి యసహాయసామర్థ్యమును గలిగించెను. అమ్మహాత్ముకృపాతిరేకం బుచే శత్రువులవలని భయం బావంతయైనను బొందఁగలుగదు. "ఇప్పుడు నీతమ్ముఁడు పట్టువడలేదా? వాఁడును నీవలెనే విద్యలు నేర్చినవాఁడు గాఁ డా? నీవును నంతటివాఁడవే కదా!" యని యడుగుదువేమో, నాతమ్ముఁ డును మిక్కిలి సమర్థుఁడే కాని నాకంటె చిన్నవాఁడగుటచే కొంకెంత లోటువానియందు కనుపట్టును. నేనైతేనో చతురబుద్ధి! మృత్యుతు ల్యుఁడనై తోఁచువాఁడను, విల్లునమ్ములుంగొని నిలిచితినేని దేవేంద్ర ప్రముఖ నిర్జరకోటియైనను నొక్కసారివచ్చి చుట్టుకొన్నను నాబాణముల

వరి వారిం బడగూల్చి విజయంబునొందుశక్తి నాకుం గలదు. ఇట్టిమహిమ గలుగుటకు భవదాశీర్వాద బలంబును, తపోధనుని యనుగ్రహంబునుం గారణములుగాని మఱియొకదానివలనం గలిగినదిగాదు. నన్నుగూర్చి నీవు వగచనేమిటికి? ఆలస్యముం జేయక యనుజ్ఞనొసంగుము. నాతిమ్మనిం గొనిపోవుచునవాండ్రు దూరమగుచుండుటకు మున్నెపోయి వెన్నుముట్టి ఎంతటి శక్తివంతుండైననుసరె నతని గర్వమునడంచి కుశలిం దోడ్కొనివచ్చెదను. బాలుండననియు, నబలుండననియుం దలంచి సనుమఱకుం గొంకవలదు. మునివరుండు మున్నొకప్పుడు నాతో చెప్పియున్న పరమరహస్యం బొకటి కలదు. దానిని నీకెఱింగించెదను వినుము. అదివినినంతట భవన్మానసమున సంశయభయంబులు తొలంగిపోఁగలవు. సంయమిశేఖరుండు చెప్పిన యా రహస్యం బెట్టిదనగా.

యోగీశ్వరుండైన తపోధనుం డొకనాఁడు నన్నుం జేరంబిలిచి, యొక శ్లోకంబు పఠించి "వత్సా! ఈశ్లోకార్థముం దెలుపుమని యడిగెను. అపుడు నాకుం దోఁచినట్లు నే నా శ్లోకంబునకు తాత్పర్యముం జెప్పినాఁడను. కాని నేనుచెప్పినది మునిశేఖరునకు తృప్తికరముగా నుండదయ్యెను. ఆమహాత్ముఁడు నన్నుచూచి "బాలకా! శ్లోకమునందలి భావరహస్యమును నీవు తెలిసికొనక చెప్పితివి. దాని తాత్పర్యము నీవుచెప్పినట్లు కాదు. అందు మిగుల నాంతర్యమైనయర్థ మిమిడియున్నది. దానిం దెల్పెదవిను" మని యిట్లు చెప్పెను.

గీ॥ వాణిమాయుమాపరమరమా - పత్రయంబు
నేకమైనసీతవిఖ్యాతి - నిలబనించెఁ
తత్కుమారులరగామీకెఁ - దలఁపలేదు
గెలువఁజాలరుహరిహరా - దులునుమిమ్ము"

ఇట్లు శ్లోకార్థముం జెప్పి "వత్సా! ముల్లోకములందును మిమ్ము జయింపఁగల సమర్థుండు గలుగఁడు మీకెందును భయంబును గలుగ" దని యాశీర్వదించి "ఇది పరమరహస్యంబు. దీని నెఱుంగుటకు సామాన్యులకు సాధ్యముకానేర" దనెను. అదిమొదలుగా, నేను నిన్ను తల్లివని మాత్రమే కాక దేవీత్రయస్వరూపిణివైన పరదేవతవనియు, పావనివని యుం దలంచి భక్తియుక్తుండనై వినయవిధేయత లతిశయింపగా, భవదాజ్ఞానువర్తినై సేవించుచుండుదును. కావున ఓ పుణ్యచరిత్రా!

అసమానమహిమాశాలివైన నీవు జనించిన వాఁడవగుటచే నెవ్వరును నాకెట్టి భయంబునుఁ గలుగదు. శీఘ్రంబుగా శెలవొసంగు" మని పలికెను.

— సీతకు పూర్వజ్ఞానంబుగలిగి తనతత్వంబు నెఱుంగుట. —

ఆత్మజుండైన లవకుమారుం డివ్విధంబునఁ బలుకుటయు, వానిమాటలను గూర్చి సీతాదేవి కొంచెంతడవు మారుబలుకక యోచించెను. అప్పుడామెకు పూర్వజ్ఞానముపొడమి తాను భూభారమునడఁచుటకు కారణమై మనుష్యరూపమున నయోనిజయై భూమిలోనుండి వెలువడిన, బ్రహ్మాండబీజాం శక్తిస్వరూపాత్మికయైన పరదేవియనియు, తనకులోకంబున నేదియు మించినది లేదనియు, సర్వమునకును దానే యధికారిణియనియుం దెలిసికొని, తత్పూర్వము జరిగిన సకలవిషయములను నిజసంకల్పప్రకారము జరిగిన వేయనుటం దెలిసి, భయంబుఁ దొలంగి సంతుష్టమానసయై యింకమీఁదట జరుగవలసినరీతిం దలంచి, దేవేంద్రుని స్మరించుటయు నతఁడామెకు పొడసూపి యామెభావంబు నెఱింగి త్రిమూర్త్యాత్మకంబైన బాణంబును నఖండితసత్వంబైన విల్లును నొసంగి తిరోహితుండయ్యె. మఱియుంగల దిక్పతులు తమకుతాము పొడసూపి శత్రునాశకరంబులగు ననేక దివ్యాస్త్రములొసంగిపోయిరి. ఈకార్యములెయ్యియుం గొన్ని నిముషములలో జరిగెను. అంతలో యాపుణ్యస్వరూపిణికి మనుష్యాకృతి నొందియుండుటం బట్టి తనకనుగుణ్యమగు మాయ గ్రమ్ముటయు, తనకుఁ దోఁచిన దంతయు స్వప్నదృశ్యంబుకరణి మనంబునకుఁ దోఁచుచుండ, మునుపలిచి నిజానుజ్ఞార్థమై కాచియున్న లవకుమారుం గాంచి తత్పూర్వమువలెగాక మానసంబున ధృతివహించి కుమారునితో "పుత్రకా! నీవు మునికులేశ్వరుని కరుణవలన లభించిన శక్తివలన నెట్టికీడును గలుగదని తెలిసికొంటిని, నీతమ్ముని దోడ్కొనివచ్చునట్టి బలిమిని భగవంతుఁడు నీకుఁ బ్రసాదించును గాక. ఇదిగో! వీనిని గైకొను"మని యింద్రాదు లొసంగిన శరశరాసనాదులను కొడుకునకొసంగి యనేకవిధంబుల దీవించి నిర్భీతచిత్తయై యనుజ్ఞ నొసంగి పంపెను.

ఆరవ ప్రకరణము

సంపూర్ణము.

రామాశ్వమేధయాగము.

ఏడవ ప్రకరణము.

---o---

ఈప్రకారము సీతాదేవి తనకుమారున కనుజ్ఞనొసంగుటయు లవకుమారుం డత్యుత్సాహమును, నుద్రేకమును, తొందరపాటును యతిశయింపగా శరశరాసనములంగొని తల్లికినమస్కరించి "జయశీలుండవై వత్తువుగాక"యని యామెవలన దీవెనలంగొని పర్ణశాలవెలువడి శబరార్భకుం డొకండు శత్రుఘ్నుండు సేనాసహితుండై చనిన దిక్కునకు దారి జూపుచుండగా రయంబున నడవిఁజొచ్చి పోవఁ దొడంగెను.

అప్పుడు లవున కనేకములైన శుభనిమిత్తములు గనుపట్టుచుండెను. వానినిచూచి సీతాసుతుండు సంతసింపుచు వేగముగానడచి సరస్వతీనదీతీరమువరకుం జనుటయు, శత్రుఘ్నుండు బలంబులు లలుపుఁదీర్చుకొనుటకై నాఁటిదిన మచ్చోట నిలువఁదలంచి, కుటీరములుపన్నించి సైన్యములనునిలిపి విడిసియుండెను. సముద్రమునుబోలె కనుపట్టుచున్న యాదళంబులంగాంచి యాపసివాఁడు ఇసుమంతయుంగొంకులేకసమీపించిపోవుటయు, సర్వశుభలక్షణకోమలశరీరుండును, తత్పూర్వమునతోపోరాడిపట్టువడియున్న కుశునివలెనే యున్నవిధముల నించుకయు భేదములేక పోల్పఁదగినవాఁడునునై కనుపట్టుచున్న యర్భకుంగాంచి సైనికులు "ఓహో! వీఁడెవ్వఁడో శరశరాసనహస్తుండై బాలుండొకఁడు మనయొద్దకు వచ్చుచున్నాఁడు, మనచే పట్టువడిన కుశుం డొకఁడు తన కన్న యున్నాఁడని చెప్పియుండెను గదా! వీఁడును వాఁడును నొక్కరూపుగానేయుండుటంజూడగా వీఁడే వానియన్నయై యుండవోవుననియు, తనతమ్ముని మనముపట్టుకొని పోవుచుండుట నెటులనో యెఱింగి, మనల వేఁడుకొని తమ్మునిం బిలిచికొని పోవుటకై వచ్చియుండుననయుం దోఁచుచున్నది. ఏవిషయమును నింక నిముషమునకు దెలియఁగలదు. తొందరపడ నేమిటికి"యని తలంచి యావృత్తాంతమును సేనానాయకుల కెఱింగించిరి.

... సువేలుండనురాజు లవునితో సంభాషించుట ...

సైనికు లటుల చెప్పగానే దళాధిపతులలో సువేలుండనెడి రాజు తానాచిన్నవానింగని వానివృత్తాంతంబునెఱింగివచ్చెదనని ప్రయాణంబై వచ్చుచుండ, నిర్భయముగా బలంబులఁజొచ్చి వచ్చుచున్న లవకుమారుం డతని కెదురయ్యెను. సువేలరాజాకుమారునిఁజూచి ముందునిలి

"వత్సా! నీవెవండవు? ఇంచుకయైనను భీతిల్లక యిట్టుల సాహసించి శత్రుభయంకరమైన యీ నాసైన్యసముద్రములోఁ జొచ్చి రానేటికి? ఎచ్చటకేగెదవు? నీతల్లిదండ్రులెవ్వరు? నివాసస్థానమెచ్చట? నీపేరేమి? వచింపు" మని యడిగెను.

లవకుమారుఁడు సువేలరాజుం జూచి గంభీరముగా నతనితో "ఓ రాజా! మాతండ్రి వాల్మీకిమహర్షి, తల్లి జానకీదేవి. ఈయడవిలోని యాశ్రమమే మానివాసస్థలము. నాపేరు లవకుమారుఁడు. అక్రమముగా మీరు పట్టుకొనిపోవుచున్న కుశకుమారుఁడనువాఁడు నాతమ్ముఁడు. మాయాశ్రమమునుచొచ్చిన తురంగంబును మేము బంధించుట న్యాయముగాని ధర్మవిరుద్ధము కాదు. అట్లుండఁగా మీరు గుఱ్ఱమును పట్టి బంధించినాఁడనెడి నెపమున వసివాఁడనుట గణింపక యొకనిమీఁది కింతటి మహాసైన్యముం దెచ్చి వానితోఁ బోరాడుట గొప్ప నేరమగుట యట్లుండఁగా వానిని బంధించికొనిపోవుట మీవంటివారికి తగినపని కానేరదు. మాచే బంధింపఁబడిన హయమును మాయనుజ్ఞ లేక కొనిపోవుటయనిన నెట్టిది? మీకు శక్యమగునా? నాతమ్మునిఁ దోడ్కొనిపోవుటకే యిపుడు నేనిచ్చోటికి వచ్చినాఁడను. మత్సోదరునిచే కట్టివేయఁబడిన హయంబును, నాతమ్ముని, విడిచివచ్చి పిమ్మట మాటలాడుఁడు. తుచ్ఛమైన ఆలస్యము చేయకూడదు. అటుల చేయరైతిరేని రాఁగల కార్యమును జరిగించి నాతమ్ముని హయసహితంబుగా గొంపోవుట నిశ్చయము. తొందరపాటు కూడదనుట నెంచి తొలుత మీకు మంచిగా నిట్లు చెప్పుచున్నాను. చేయిమించినంతట నొకరిపై నొకరు నేరములు మోపుట ప్రయోజనము కాదు సుమీ!" యని పలికెను.

సువేలరాజు బాలుని గాంభీర్యమును, మాటల చాతుర్యమును, వాని యున్నతియును, నుద్రేకమునుం జూచి యచ్చెరువొంది తనలో, "ఓహో! పట్టువడినవాని కితఁడన్నయా! తమ్ముని విడిపించుకొనిపోవుటకై వచ్చినాఁడా? వీఁడును శూరుఁడుగానే యున్నాఁడు. తమ్మునిచందమున నీ చిఱుతవాఁడును, శ్రీరామచంద్రుని రీతిగా సర్వలక్షణములు నమరి కనుపట్టుచున్నాఁడు. అయిన! మాచే పట్టువడియున్న వానినిఁ దోడ్కొనిపోవుటకు వీనికి శక్యమగునా? ఒకవేళ నితండునుం దమ్మునివలె చిక్కుకొనం గలఁడేమోగాని, సుఖలాభము కలుగఁబోదు. వీనిప్రజ్ఞ నాచూడఁదగుఁగాక"

ఘుని వెంచి లవునితో "ఓయికుమారా! మహారాజశేఖరుండైన రామచంద్రానుజుండు పట్టుకొని బంధించిన నీతమ్ముని విడిపించుటకు నీవు కర్తవు గావు. నీవే కాదు దేవేంద్రాదులకైన నది యసాధ్యకార్యము. కాఁబట్టి నీకోరిక సిద్ధింపదు. వృథాప్రయాసము వహింతు వేని కాని లాభము లేదు. నాహితోక్తులు విని యూరకమాని వచ్చినదారిం జూచుకొనుము. నీవు నీతమ్ముఁడున్నచోటికి కదలుటకు శక్యము వలను కాదు. పెక్కుమాటలేల గాని మరలిపోవుటయే శ్రేయస్కరము. ఎట్లో సైనికు లేమరియుండగా తటాలున బలంబులలో ప్రవేశించినాఁడవు కాని యింక నిటనుండి యొక్క యడుగైనను నీవు ముందుకు పోఁగూడదు. నిన్ను మేము పోనిచ్చుటలేదు సుమీ! శత్రుఘ్నమహారాజు శాసనమునంగాని యేకార్యము నిచ్చట సాగనేరదు. తమ్ముని విడిచిపోవుట కిష్టము గలుగదేని నీవును మావెంట నేరమ్ము దీనికిమించిన వేదియును సదుపాయము గలుగనేరదు" అని యుద్ఘాటించెను.

సువేలుండిట్లు పలికి ముందుకు జననీయక యడ్డుపడుటయు లవుండత్యాగ్రహమును జెంది యతనితో "ఓయువరాజా! వృథాగా నన్ను నీవు దద్దరింపకుము. ఇది నీకు క్షేమకరమైన పని కాదు. వచ్చినాఁడను తమ్మునిఁ బిలుచుకొనికాని మీరాజెదకుం బోవుటకు వెడలి మిన్నక నేను మరలిపోయెడివాఁడను గాను. మొదటనుండి మాటలతో చెప్పినాఁడను. మీరాజునకీవృత్తాంతమును దెలియఁజేసి నాతమ్మునిం దెచ్చి యొప్పింపుఁడు. అట్లు చేయరైతిరేని మదీయసామర్థ్యం బెల్లరకు వెల్లడఁజేసి, మిమ్ములను మీసైన్యమును ధ్వంసమునరించి సైంధవమును బట్టుకొని నాసోదరుంగొనిపోవుట నిశ్చయము. ఆలోచించి యెట్లు చేయుట యుక్తమని తోఁచునో యారీతిని తెలియఁబలుకు"మని గంభీరముగా ననుటయు, సువేలరాజు కోపమునొంది "ఛీ! నోరుమూసుకొని వెడలిపొమ్ము. బుద్ధిహీనుండా! ఎంతటివాఁడవు? నీవేనా? మమ్ము ధ్వంసముఁ జేయువాఁడవు. ఇట్లే నీతమ్ముఁడును ప్రజ్ఞమాటలు పలికి తుదకు మాచేఁజిక్కి బంధితుఁడై యల్లాడుచున్నాఁడు. మరలిపోవక యింక నీవేమైన బలికితివేని వానిగతియే నీకును సంఘటిల్లుట సిద్ధము. నోరుమూసుకొనక తిరిగిపొ"మ్మని చులకనగా బలుకుటయు లవుండు కన్నులనిప్పులొలుకగా "ఓయీ! ఇంతవరకును నీతోడ నేను మరియాదగా మాటలాడినాను. నీవన్ననో తుచ్ఛవాక్యములు బలుకుచున్నావు. మదీయాసుజాసం బట్టుగొంటందలంచి నన్నును నష్టచేయఁగల మనెకి

శరము నీలో నాటియున్నట్లు తోఁచుచున్నది. మీరును మీసైన్యములున్, నాకొక లెక్కగాదు. నిమిషములో మిమ్ము మర్దించక విడువంజాలా! శక్తుండవేని నాతో పోరుటకుంగడంగుము. మన యుభయుల ప్రతాపమును వెల్లడికాఁగల"దని ధీరుండై గలిక్ శరంబెక్కిడి శరసంధానముఁ గావించి నిలిచెను.

సువేలరాజు లవుని తీరుంగాంచి యుగ్రుండై "ఓహో! ఆలాగా! పసివాఁడనని కనికరించి నేను నీహితముంగోరి చెప్పినమాటలు నీకు వ్యర్థములు గానయ్యెనా! ఇంతటిపోతరమా! సరి! కానిమ్ము. నీగర్వం బణఁచెదను. ఇంక నీగతి యెట్లగుటయుం దెలిసికొనఁగలవు. ఈసువేలునకలుక గలిగించి క్షేమమందిన వీరు లీలోకమున నిదివరకు నొక్కరును లేరు. నీవా! నాతో పోరెడివాఁడవు! ఛీ! నిన్నుఁజూచిన నాకే సిగ్గు గలుగుచున్నది. మహాపరాక్రమవంతుఁడైన సువేలుండల్పుఁడైన బాలకునితో పోరుటయు వానిని జంపుటయు నన్యాయమని చూచినవారు నన్నుగురుతు నన్ను నిందింపుదురేమోయని సంశయముఁ జెందుచున్నాను. ఏమైననగుచుఁగాక. నీగర్వమునడంపక విడువరాదు. కానిమ్ము చూతముగాక" యని విల్లు నెక్కుపెట్టి బాణమును సంధించెను.

— లవకుమారుండు సువేలరాజుతో యుద్ధముఁ జేయుట —

ఈప్రకారముగా సువేల లవకుమారు లిరువురును రోషావేశంబు గలవారై యుద్ధసన్నద్ధులై నిలిచి తమతమ సాయకంబులొండొరులపై ప్రయోగించిరి. అపుడువారలొకరిశరము నొకరు ఖండించివేసినొక్కొక్క బాణంబుగొనుటయు, సీతాసుతుండు మహాతీక్ష్ణమైన తనభల్లంబును వాల్మీకిదత్తమైనదాని నేసిన యది కోదండముక్తంబై వేయురూపములు దాల్చి యుగ్రముగాఁ జరతెంచుటయు, సమర్థుండైన సువేలుండా యస్త్రంబుల నన్నిటిం దునిమి బహుతర దివ్యాస్త్రచయంబు చే లవుని మేనుగాడ నేసి యలందిన నొచ్చియా బాలకుండు కినుక యతిశయింప, నాగాస్త్రమును ప్రయోగించెను. సువేలుండద్దానిని నిమిషములో గరుడాస్త్రముచే దూరముంజేసి వెండియుం బదిబాణంబులేసి మై చిల్లులుపడఁగొట్టుటయు రుధిరధారాసిక్తమైన మేనుగలవాఁడై లవకుమారుండలుక రెట్టింపఁ బండ్లు గీటుచు, ఓయి సువేలా! నిన్ను నేఁడు కూల్చెదంజూడుమని శిలాపాతమను శరము నేసెను. అది గొప్పగొప్పరాలను వర్షించుచు వచ్చుటయు

శిలాపాతవశంబున ననేకులు సైనికులు హతముగాఁ జొచ్చిరి. అప్పుడు సువే
లుండు వజ్రాంకుశంబను సాయకంబు నేసి యా యుపలాస్త్రంబు ఖండించి
తనబంటుల నయ్యవనిజాత్మజునిపై గదియించిన, లవకుమారుం డానేన
లను వివిధాస్త్ర పరంపరలచే బడలుపడి విచ్చిపాఱి పలాయనించిన సువే
లుండు పెండియుం గవియించి బహుతర భల్లంబుల ననంతంబుగా గురి
యింపుటయు, లవకుమారుండు చలింపక ధృఢత్వకలితుండై నిలిచి సువే
లుని బాణములు తృణంబులంబోలె ద్రుంచి చలంబున బలంబుల నలం
చుచుఁ గలంచి తాటాకులంబోలె శిరంబులు నేలఁబడ రాల్చుచున్న రథ
గజ తురంగ పదాతి సముదాయంబులు కట్టలుకట్టలుగను, గుట్టలుగుట్టలు
గను గూలఁ దొడంగి రుధిరంబు ప్రవాహంబై పాఱుచుండ, నతనిం బొగ
డుచు భేతాళాది గ్రహంబులు మేనోహరాంసములు పొట్టలునిండ మెసవి
ప్రొన్నత్తులగ్రోలి యుత్సాహమున నటనముఁ జేయుచుండెను. అతిసు
నారసి సువేలరాజు మహాకోపముతో లవుని కడ్డముసొచ్చి విచ్చిపోయిన
సైన్యములను మరలించి మొదిరించి బలునారసంబుల నీరసత్వంబుగలుగు
లాగున వేగంబుగాఁ బ్రయోగించి యలంచిన, లవుండు మిక్కిలి నొచ్చి
చిచ్చఱ కడుగుంబోని యుగ్రబాణముఁ దొడిగి యేసి సువేలుని కిరీటంబు
నేలఁబడం గొట్టి రయంబున పదియమ్ముల గుఱ్ఱములను, నేకింట రథంబును,
మూడుబాణములచే సూతునింగూల్చి తొమ్మిది వాడితూపులచే సువేలుని
రొమ్ముకల కంతలవడం గొట్టిన విరథుండై యానృపాలుండు వేఱుతేరెక్కి
రోషభీషణముఖుండై యఖండ శౌర్యమేర్పడ గడుసుదనంబున ధనంజ
యంబనెడి యస్త్రంబు నత్యుగ్రమైనదానింగొని "పసివాఁడవని యింత
తడవు కనికరించి నీపై ఘోరాస్త్రములు ప్రయోగింపనైతి. అందువలన
నీకు గర్వము హెచ్చి మదీయ పరాక్రమం బెఱుంగలేక మహా శూరుని
వలె ప్రముక్కడి సైన్యములను దైన్యముఁ బొందించుచున్నాఁడవు ఓరీ!
ఇంక నీయందు కనికరింపరాదని తలంచి ఇదిగో! లోకభీకరంబైన సాయ
కంబుం గైకొంటిని. ఇది భవత్ప్రాణవాయువులం గ్రోలక విడుచునది
కాదు, ఇంక నీయసువులం గాచికొను" మని పలికి సమంత్రకముగా బ్ర
యోగించెను. ఆశరంబు బహుళంబైన యగ్నిజ్వాలల నెగయించుచు, పొగ
లు మిన్నుగప్పగా భయంకర నినాదముతో వచ్చుటం జూచి, లవకుమా
రుండు లేశమైనం జలింపక, తటాలున గంధర్వాస్త్రంబుంగొని గుణ
లు నీకు

నంబుఁజేసి దానిపై నేసిన, యమ్మహాశరంబు ప్రళయకాల మహాకాల ఫాలానల తుల్యప్రచండజ్వాలికా మాలికాజాలంబు లతిశయింపగా సువేలుండేసిన క్రూరశరంబునందాక జోకంబోరి దానిని ఖండంబులుగావించి

లవకుమారునిచే సువేలరాజు కూలుట

మించియుంతంబోక వీపునఁ బఱతెంచి సువేలుని కంఠనాళంబుఁ ద్రెంచిన యతనిశిరం బావిసుగువలన యోజనంబుదవ్వుమీఁది కెగిరి పక్వతాళఫలంబులాగున క్రిందఁబడియెను. ఆఘోరప్రకారముంగని సైన్యములు గవిసి యార్చుచు వివిధాస్త్రముల నొక్కపెట్టపైఁ గురియుటయు, బహుతర బాణపరంపరలం చెరల్చి బలంబుల నాశమొనరించుచుండ లవబాలుని ముందు నిలువలేక భీతిల్లి యఱచుచు తలలును వస్త్రములును మదులు వీడం దిరిగితిరిగిచూచుచు పఱగువారును, తమచేతులంగల యాయుధంబులు జాఱవిడిచి నిలుచువారును, ప్రాణములు దక్కిన చాలునని చేమొత్తి మ్రొక్కువారును, దీనాననులై కుయ్యోమొఱ్ఱోయని కూయువారును బతిమాలుకొనువారునునై గజిబిజింబడి తప్పించుకొనిపోవ నుపాయంబర యువారును, నిట్లు వెతలుజెంది కుందియెట్లోపరుగెత్తి వేగ బుసంబని లవకుమారుండు వచ్చుటాదిగా సువేలరాజు చచ్చుటయు, తాము తప్పించుకొని బ్రతికివచ్చుటయు, నిత్యాది సర్వవిషయములును శత్రుఘ్ననకు విన్నవించుకొనిరి.

తద్వృత్తాంతమునువిని సుమిత్రాకుమారుం డచ్చెరువునొంది, సువేలరాజు మరణంబునకువగచి "మనచే పట్టువడియున్న ఈకుశునకు లవాభిధేయుండన్న యొకఁడున్నవాఁడని యీచిన్నవాఁడు చెప్పఁగా వినియుంటిమి, ఆలవుఁడే తమ్మునిం గొనిపోవుచున్నామని యెఱింగి విడిపించికొనిపోవ నిప్పుడిటకై వచ్చెను అయిననేమి! వానిగతియు, ఈకుశునిగతియొకటే వానిని సయితము పట్టుకొని యీకుశునివలె బంధించికొనిపోవుదము." అని పలికిన యచ్చటంగల యుద్ధవీరులలో బహుళ సేనానాయకుండైన జలసంధుండను వాఁడు లేచి "మహారాజా! ఇది యొకగొప్పకార్యముగాదు. ఇప్పుడే నేనుపోయి యాబాలకుంబట్టి తెచ్చి వాని తమ్మునితో చేర్చెదను నాశౌర్యంగని దేవతలు మెచ్చుగొందురుగాక. ఇదె వడలిపోవుచున్నా"నని మిగుల గంభీరముగా ప్రతిజ్ఞావాక్యములు పలికి యనుజ్ఞ గైకొని దళంబు వెంటనడలించి త్వరితంబుగాఁబోయి, సైన్యయుతముగా సువేలుని శరీ

లని నాకెఱుకపరించి తనతమ్ముఁడు బంధింపఁబడియున్న దెసకై వచ్చుచున్న శుభాకారుని వీరోత్తముని లవకుమారునింగాంచి పకపక నవ్వుచు నతనికడ్డముగానిలిచి యుల్లసితగా "ఓయి బాలకా! రా! రమ్ము. లవకుమారుఁడు నీవేనా? తమ్ముని దోడ్కొనుపోవుటకై వచ్చితివా! సువేలరాజును చంపినవాఁడవు నీవేగదా! మిగులగట్టివాఁడవే కాని నావెంటరమ్ము. మా రాజైన శత్రుఘ్నుండు నిన్నుఁ దోడ్కొనిరమ్మని చెప్పెను. అచ్చటికరుదెంచి యతనిపాదంబులపైవ్రాలి వేడుకొనుము. నీతమ్ముని విడిపించును.

— జలవసంత లవకుమారుల సంభాషణము —


నేనును నీకొఱకు సహాయముగా చెప్పి విడుచునట్లుచేసెదను. నావలుకులు విననైతివేని నిన్నుఁబట్టి కట్టి కొనిపోవుదుంగాని విడువను. నీ మేలుంగోరి నేచెప్పిన మంచిమాటలువిని నావెంటవచ్చితివేని క్షేమము నొందఁగల" వని యతనియందు జాలింజూపుచు చెప్పెను.

అటువంటిమాటలు జలవసంతుఁడు చెప్పిన విని లవుఁడు పక్కున నవ్వి తలయూఁచి యాదనుజవరునింజూచి "ఓయీ! నీవు నాపై జాలి చూపవలసినదిలేదు. నేను నీకొఱకైగాని, మీ రాజైన శత్రుఘ్నుని కొఱకైగాని కాచియుండువాఁడనుగాను సుమీ! నన్ను వెఱపింపఁజూచెదవు కాఁబోలు. అది నీవలన నయ్యెడి పనిగాదు. శక్తుఁడవేని శీఘ్రముగా పోయి యక్రమముగా బంధించియున్న నాతమ్ముని దోడ్కొనివచ్చి నాకప్పగింపుము. ఇది మీకును మాకును క్షేమకరమైనకార్యము. అసామర్థ్యము కలుగదేని మిన్నక పోరుమానుకొని పొమ్ము. బెదరింపుమాటలు నేనువిని నీవుచెప్పినట్లు చేసెడివాఁడనని తలంపకుము శక్తిగలదేని మదీయ బాహుబలము సహాయముగా నాతమ్ముని దోడ్కొనిపోఁగలను. దీనికి నీదయ నాకేమిటికి? ఇవియన్నియు నశక్తులతోడ నశక్తులు పలుకుమాటలు నావంటివాని కర్హములు గావు. వ్యర్థముగానడ్డమువచ్చి యలుకు హెచ్చింపకుము. కయ్యమునకు కాలుద్రవ్వి తడవుగలిగించిన చో నేను తలంచినపనినిమాని మరలిపోవఁజాలను! తొలంగు తొలంగు" మని యుల్లాస్యముగా ననెను,

ఆబాలునిమాటలు జలవసంతుని కాశ్చర్యకరములై తోఁచె తనలో "ఔరా; వీనిమాటలు కడుదిట్టతనమును సూచించుచున్నవి. ఎంతశక్తి గలవాఁడో చూచెదనుగాక" యని యెంచి "బాలకా! నామాటలు నీకు

కుచింప వచ్చితిని. ఎట్లును మారాజునొద్దకు నిన్ను బట్టికొని పోవక మానను. పాపము నిన్ను వెతబెట్టికొని పోవలయునే యని యాటలు చేయ నొల్లక చెప్పవలసినంతవరకుం జెప్పితిని. కాని నీవు నామాటలు గణింప కున్నావు. అయిన నెందుకో యెదవు!" అని పలికి సైనికులం గాంచి "ఓవీరులారా! రండు కుఱుటరి వానిం బట్టి బంధింపుఁడు. త్వరితముగా వీనినిం గొనిపోయి శత్రుఘ్నమహారాజు ముందు బెట్టుఁడు" అని యాజ్ఞాపించిన భటు లుత్సాహ మతిశయింపగా కేకలు వేయుచు చుట్టుముట్టి కదిసి పట్టు కొనుటకు వచ్చుటయు, లవకుమారుండు సుంతయు జంకక విల్లుగొని యస్త్రంబాడు బిగించి వాడితూపులం గూర్చి సమీపించినవారిం జేరనీక చు ట్టుముట్టం బ్రయోగించిన సైనికులు తొలగక ముట్టవచ్చినయలిగియా చిన్నవాఁడు తోడ్తోడన నద్భుతగమనంబు జేర్పడగా సంఖ్యాతీతంబులైన శరం బుల నేసి యాబాణంబులను ఛిన్నాభిన్నంబులుగాఁ జేయుచున్నయంత మిగుల సమర్థులైనవారు వివిధాస్త్రంబులం బ్రయోగించి మించిన కడిమిచే నొంచు టయు లవకుమారుండు నొచ్చి యాగ్రహంబున రోషంబున నంతింతన నశక్యుఁడై పద్మపటపటం బగ్గొరయుచు, జీమూతంబను సాయకంబు చేకొన్న గప్పి చీకటులు గల్పించి బాణవర్షంబు గురియించి సైన్యములను రూపు మాపఁ దొడంగెను ఆసైనికు లాకుమారుం డున్న చోటుం గానక చీకటి లో తెలియమిచే తమలోదాము యొండొరులు సంహరించుకొనఁ దొడం గిరి. అప్పుడా యుద్ధప్రకారంబును జూచుటకై వచ్చియున్న దేవతలు మింటనిలిచి లవుని శౌర్యలాఘవము నెంతయు నగ్గించుచుండిరి.

ఇవ్విధమున దళబలంబులు నాశమగుటం గాంచి బలవంతుండు కోపించి వాయవ్యాస్త్రముచే యామేఘములను పటాపంచలు చేసి యుగ్ర శర సందోహంబుచే జానకీనందనుని నొవ్వనేసి వెండియు దళములంగవి యుంచిన సేన లత్యుగ్రముగా బోరసాగెను. మహాబలీయులైన యసం ఖ్యాకసైనికులతో పసివాఁడగు లవకుమారుం డొక్కరుండయ్యు, తిరు చుటయు సేయుటయు, నవి యొక్కటొక్కటియు వింటనుండి విడువఁబడఁ బ్రయోగించుటయు, నవి యొక్కటొక్కటియు వింటనుండి విడువఁబడఁ గానే, పదులు నూరులు, లక్షలు, కోటులునై, సేనలం ద్రుంచుచుండ, రథంబులు విఱిగి శకలములై పడుచుండెను. సారథులును, తురంగంబులు ఖండితములై కూలుచుండెను. భటకోటియుం గరంబులును, తలలును,



రామరావణ యుద్ధము.

గుట్టలుగా పడుచుండెను. ఏవంకఁగన్నను, పీనుఁగుల ప్రోవులును, మాంసఖండంబులును, మొండెంబులును, నెత్తురుకాలువలును; నానాయుధ శకలంబులునుగలిగి, చూచుటకెంతయు భయంకరంబై, భీభత్సంబై, యసహ్యతావహంబై కనుపట్టుచుండెను. క్రమక్రమముగా లవకుమారునిశరనికరంబులచే సేనావాహిని రుధిరవాహినింగలిసి పోవుచుండుటయు తనబలంబుల దుర్దశను జలవసంతుండు విలోకించి మహాదాగ్రహమునఁజెంది ధనుర్గుణసంఘట్టనలెసంగ, నొచ్చి యట్టహాసమొనరించి విజృంభించి విల్లెక్కుపెట్టి మిక్కిలి క్రూరంబులైన నైదుబాణములు వక్షమునను, రెండుశరంబులు కంఠమందును, మూఁడమ్ములు ఫాలమునను నేసిన లవుండ దయ్యమ్ముల నర్ధపథంబున వమ్ముగావించి వారుణాస్త్రముం బ్రయోగించిన, జలవసంతుండు దాని నైంద్రాస్త్రముచే నడంచి, భయంకరమైనకాలశక్తిం గొని "ఇదివీని ప్రాణంబులు గొనునుగాక" యని మంత్రపూర్వకముగా నాచియుతనిపైఁ బ్రయోగించెను.

— జలవసంతుండు లవునిచేఁ జచ్చుట —

దాని యుగ్రాకృతియు నదిపఱతెంచుచున్న యుద్రేకంబునుం గాంచి మింటనుండు దేవతలు హాహాకారంబు లొనరించుచు "అయ్యో! దీనిచే లవకుమారుండు మ్రందుట నిశ్చయము తప్పించుకొనఁజాలం" డని యేకదృష్టితో దానివంక చూడ్కులునిగుడించి యెట్లగునోయని చూచుచుండిరి. అతి రౌద్రాకారంబునవచ్చెడి యాశక్తినింగాంచి లవుండు జగ్గక వడిగా తన తల్లియొసంగినదియు నింద్రదత్తంబైనదియు, సర్వశక్తిసంహారంబను పేరుగలదియునగు బాణంబును దానిపైఁ బ్రయోగించెను. తచ్ఛరంబు బుజుమునుండెపోలె ధ్వనించుచు, హాలాహలతుల్యంబై యగ్నికీలాచ్ఛటలంజరంబునఁబర్వ నరుపడించని జలవసంతుండేసినశక్తిందాకిన కొంతతడవా రెంటికిని పోరు ఘోరంబుగాసాగి తుదకాశక్తి బలహీనంబగుటయు, లవునిశరంబాశక్తిని నిర్మూలించి రథతురంగసూతసహితముగా వీరోత్తముఁడైన జలవసంతుని నేలఁబడఁగూల్చి మరలివచ్చి లవుని యంబులపొదిం జొచ్చెను. తత్ప్రకారంబున నాశ్చర్యమొందిన సురలా బాలకు నెంతయుం బ్రశంసించిరి. శౌర్యవంతుఁడైన లవకుమారుండు జలవసంతుండు గూలుటంగని సంతసించి యతనిబలంబులపైఁ గదిసి విజృంభించి యనాయాసంబుగా నాశముగావించిన, తప్పి దారిపోయిన హతశేషులు

పరుగెత్తిపోయి శత్రుఘ్నమహారాజునకు జరిగిన వృత్తాంతంబంతయుం దెలియఁజేసిరి.

పిమ్మట శత్రుఘ్నుండు కాలసిద్ధునింగని "ఓయి శూరోత్తమా! మనచే పట్టువడియున్న యీబాలునకంటెను వీనియున్న యసాధ్య శక్తివంతుఁడుగానున్నాఁడు. అవక్రవిక్రమాఢ్యులైన మా వీరుల బలవంతుల-జంపినవాఁడు సామాన్యుఁడని తలంపరాదు. ఈబాలకులయందు ఋషిదత్తంబైన ప్రభావంబేదియో కలిగియుండునని తోఁచుచున్నది. కాదేని యర్భకులైన వీరెడ? వీరాదివీరులం జంపుటయెడ? ఇది మిక్కిలి వింతయైన విషయము. ఇంక నలంతిగా చింతింపఁగూడదు. ఇతరు లరిగినను ప్రయోజనము కలుగదు. సమర్థుండవైన నీవే పోవలయును. నీనేర్పు తెల్లమగునట్లుగా నేయుపాయముననైనను నీవాబాలుంగట్టి యిటకుఁ గొనిరమ్ము. అటుల తెచ్చుటకు వలనుగాకుండెనా? మూర్ఛితుంజేసియైనం గొని తెమ్ము. తడవుసేయకపోయి శీఘ్రముగారమ్ము" యని యనుజ్ఞ యొసంగెను.

— కాలసిద్ధుండు యుద్ధమునకరిగి లవునిందాకుట —

అంతట లక్ష్మణానుజుని యాజ్ఞప్రకారము కాలసిద్ధుఁడు సన్నద్ధుండై, దండుదళంబులను సిద్ధముఁగావించి రథంబారోహించి త్వరితగమనంబున సేనాసహితముగా లవకుమారుని కెదురుగాఁబోయి బలవంతుని జంపి సేనలను హతమొనరించి తమ్మునికొఱకై వచ్చుచున్న యక్కుమారు నెదిరించి యడ్డగించి "ఓరి బాలకా! నీవు చూచుటకు వ్రేలెడివాఁడవుగా నుండియు బహుతేజ ప్రభావవంతులైన సేనాపతులను, సేనలను గూల్చినాఁడవు. దీనినిఁబట్టి యోజింపగా, నీయం దేదియో గొప్పమహిమ గలిగియున్నట్లు తోఁచుచున్నది. కాని, అయినను నీయాటలు నాముందుసాగనేరవు. నీమహిమలును గిమలును, ఈకాలసిద్ధుని శక్తిని మించఁగలవిగానేరవు. నామాటలువిని బుద్ధిగలవాఁడవేని నావెంట మారాజునొద్దకు వచ్చి; నేరక చేసిన నీతప్పులకు క్షమాపణమర్థించి ప్రాణములు కాచికొనుము. ఇదియుత్తమపద్ధతి. అటులచేయ నొల్లనంటివా? నీతమ్మునిగతియెట్లయ్యెనో యట్టిగతియే నీకునుం గలుగును. తప్పదు. ఆలోచించి యెటులఁజేయఁ దలంచితివో శీఘ్రంబుగాఁబలుకు" మని కడు నుగ్రంబుగా బలికెను.

భరతజా నంతనుం దతనిమాటలను లెక్కసేయక వెగటుగానగి,

"ఓ రక్కసులఱేఁడా! ఈబింకపుమాటలు నాప్రాణంబులుండఁగ మిన్నక తొలంగిపోవున్నె. ప్రతిఘటించినవాఁడు నాసోదరుని. వాఁడే బంధింపఁ బడిన హయంబును గొనివచ్చి యొసంగించి మన్నన యడుగుకొనిన నీ ప్రాణంబులు రక్షించుకొనవచ్చును. ఇట్లుచేయని యెడల నాశరహారాదు లడ్డమైనను నేను మిన్నక మరలువాఁడనుగాను. ఎదిరించినవారినందఱిం గూల్చి నాసంకల్పప్రకారము జరిగించుట నిశ్చయము. దీనికి నీవేమి చెప్పెదవో శీఘ్రంబ వినఁబలుకు" మని పలికెను.

ఆమాటలు కాలసిద్ధున కింతయుం గోపావేశకరంబు లగుటయు నతండు కన్నులెఱ్ఱఁజేసి యుగ్రదృష్టులెసఁగ భ్రూపుటి పుటంగాంచి "ఏమీ! నీకు యింతగర్వమా? పసితనంబుగాన నీకు బుద్ధిచాలదు. ఓరీ! బాలకా! దేవేంద్రాదులైన వేలుపులు సయితము నన్నుఁగనినను, నామాటలువినినను, భయభ్రాంతులై యెదుటనిలువలేక చాటుమాటుల నొదుగుచుందురు. గ్రుడ్డి పిల్లను వెక్కిరించిన చందమున నామాటలు పెడచెవినిడి నాకే బుద్ధిచెప్పఁదొడంగినాఁడవా? నిన్నింకమన్నించుటెట్లు? నీమేపుమాపక కాలసిద్ధుం డూరకపోవునా? బళీ! ఇంత పొగరమా? పరవీరభయంకరంబైన మదీయ కరస్థధృతతరకోదండ వినిర్ముక్తనిశితభల్లంబులచే నిన్ను ప్రాణంబు లెడలింపకుండఁజూడు" మని పంతములుబలికి బలంబులంజేరి "ఈ దుండగీనిం బట్టుండు కట్టుండు కొట్టుం" డని యాజ్ఞాపించిన వీరభట నికాయంబులు డాయంబోయి పరాక్రమభీముండైన లవకుమారుం బట్టుటకు ప్రయత్నించిరి.

లవకుమారుఁడు కాలసిద్ధుని సేనలను దునుమాడుట

అపుడు జానకీనందనుండు కోదండము నెక్కుబెట్టి మహాలాఘవం బెసంగ సేయుటయుం దిగుచుటయు సంధించుటయుం దెలియకుండుభంగి బాణములం బ్రయోగించి కాలసిద్ధుని బలంబులను కాలుని నగరంబుఁ జేర్చుచుండఁగని యారాక్షసవీరుండాగ్రహంబుఁజెంది చెదరి మిగిలిన సేనలఁ గూర్చుకొని తలపడిన, యసురులు ముసల ముద్గర తోమర కుంత భిండివాల గదాప్రముఖా యుధంబులు ప్రయోగించుచుండ నవ్వుం డాయాయుధనికరంబుల నుగ్గుంచి పడవైచి, భీకరాస్త్రజాలంబులచే నుగ్గునూచంబుగా గావించుటయు నలుక రెట్టింప కాలసిద్ధుండు డెసిరించి నిలిచి యనేకాస్త్రములం బఱపి యమనిజామతుని నలయించుచు వెనుకదీయక పోరు

రక్తధారలం దోఁగియుండ ప్రచండ వహ్నిజ్వాలికలెగయు నుగ్రసాయకంబులడరించి కాలసిద్ధుని విల్లుందునిమి యరదంబును, హయంబులును, సారథియుం గూలనేసి, మఱియు నైదు వాడితూఁపులనుకంఠంబుననాటనేసిన వతండు మిగుల రోషంబును కోపంబునునొంది, మాయఁగైకొని దిగ్గన మింటికెగసి యటనుండి శిలావర్షంబు గురియించుటయు, సకల మాయాహరంబైన యొక సాయకంబుచె వాని మాయనడంచి లవకుమారుండు వాయువ్యబాణమున, వతని మింట నిలువనీయక చేసెను.

అంతట కాలసిద్ధుండు క్రిందికురికి గదఁగైకొని సింహకిశోరంబుపై లంఘించు యేనుగుగున్నయుంబోలె లవునిమీఁదికిఁజని గిరగిరంద్రిప్పి గదచే వ్రేసెను మహాచాతుర్యంబున నక్కుమారుం డావ్రేటును దప్పించుకొని, మహాకాలనామక శరంబును రయంబున వేసిన యమ్మహాస్త్రంబు

లవునిచే కాలసిద్ధుండు గూలుట

సహస్ర భానుతేజంబుతో మిడుగురులెగయ మండుచువచ్చి యసురవీరుని వక్షంబుం గాఁడిదూరి వీఁపున వెలువడుటయు, వేళ్లుమ్రెంపఁబడిన వృక్షంబుపదిగి కాలసిద్ధుండునిలువనోఁపక యుఱ్ఱట్లూగి నేలఁబడి ప్రాణంబులు విడిచెను.

అదిచూచి హతశేషులు పరుగునంజనితద్వార్తను శత్రుఘ్నమహారాజున కెరిగించి "దేవా! ఆబాలుండు సామాన్యుండు కాఁడు. మీచే బంధింపఁబడియున్న చిన్నవానికంటె నూఱురెట్లు మించినవాఁడుగానున్నాఁడు పైవానితోఁ బోరుట కెంతటిపరాక్రమవంతునకును సాధ్యము కాకున్నది ఇటు యేలినవారి చిత్తమువచ్చినట్లు చేయఁదగు" నని భీతిచేతస్కులై పలికిరి.

సుమిత్రాత్మజుండు విస్మయమునుఁజెంది, తనయొద్దనుండు సమరయోధులంజూచి "ఓ మహావీరులారా! ఇదివరకును మీ రెందైన నిటువంటివింతను చూచియుంటిరా? ఒక బాలకుం డెందఱు యోధులం దునుముటయు నసాధ్యమైన విషయమగునా? పెక్కండ్రు కూలినంతట యెట్లో మహాకష్టముతోఁ నొకనింబట్టుకొని బంధించి కృతార్థులమైతిమని సంతసించుచుండగా మఱియొకఁడు వానినిమించినవాఁడువచ్చెను. ఇపుడు వచ్చినవాఁడజేయుండుగా నున్నాఁడు. వానిమీఁదికరిగిన శూరుండు సైన్యముతోఁడ హరణమగుటయే కానితిరిగివచ్చుటయే లేకున్నది. ఈవిషయంబున తగినయుక్తి నాబుద్ధికేదియుందోఁచకున్నది. ఇంక జరుగవలసిన దెట్లు!

మనము వీనితోఁ బోరుచు నిచ్చోట తడయుట మంచిదికాదు యాగలగ్న కాలము సమీపించినది. సవనాశ్వమును శీఘ్రముగా గొనిపోవలయును గదా! ఎట్లు? యుద్ధముమాని మనము పోవుచున్నను మనల నబ్బాలుండు పోనిచ్చువాఁడుగా నుండలేదు. ఈ కార్యమెటుల పరిణమించునో తెలియకున్నది." యని చింతాక్రాంత చేతస్కుండై పలికెను.

వీరోత్తములైన తనుజులును నృపాలురును, శత్రుఘ్నుని మాటలు విని యతఁడు చెప్పినదంతయు వాస్తవమై తోఁచుటంబట్టి తగిన యుపాయం బెఱుంగ కతనికి జవాబుఁ బలుకలేక యొకరిమొగం బొకరు చూచుకొని గుటకలు మ్రింగుచు నిరుత్తరులై యూరక నిలిచియుండిరి.

శత్రుఘ్నుం డప్పుడు కొంతతడ వాలోచించి వారలం గని "ఓ యోధులారా! మీ రిటుల మిన్నకున్నచోఁ గార్యం బెటుల జరుగును? ఏదో యొక దారిం గనుంగొనవలయును గాని యూరకుండుటచే ప్రయోజన మేమిగలదు? మీ రేదియు నుపాయంబుఁ దెలుపురే మోయని యడిగిన నావలెనే మీరును నాలోచించుచున్నారు. ఇంక మన మాలస్యముఁ జేయఁగూడదు. ఏదైన నొక విధంబును నిశ్చయింపవలయును ఇప్పుడు నాలో తోఁచురీతి యొకటి గలదు. దానిం జెప్పెదను వినుండు. వినినంతట యుక్తమని తోఁచినచో నవ్విధమున గాని, తగదని తోఁచిన మఱియొక భంగిని గాని యత్నముఁ గావింపుఁడు. నేను తలంచినది యేమనగా ఇవు డిచ్చోటఁ గల వీరశ్రేష్ఠులందఱుం దమతమ సైన్యములతో నొక్కసారిగా కదలిపోయి యాబాలునిం జుట్టుముట్టుకొని సాధ్యమగునంతవఱకుం బట్టుకొనుటకు ప్రయత్నింపవలసినది చిక్కండయ్యెనా? యస్త్రఘాతములచే మూర్ఛితుం జేసికొని రావలసినది. ఇందఱు నొకసారిగా యావుముపోయి చుట్టుకొనినచో, ఇంతమంది యొక్కటిగా తనపైకివచ్చుటంజూచి యాబాలుండు వెఱచి, లోఁబడక మించిపోవజాలఁడు. ఇప్పటికీవిధమునఁ జేయుట యుచితమని నాబుద్ధికిం దోఁచినది. దీనినిగూర్చి మీరు బాగుగా నాలోచించి, యటుల చేయుఁడు ఇది మంచిపద్ధతిగాదని తలంచినచో, దీనికంటెను మేలైనరీతి నాలోచించి యవ్విధమున మీకు వచ్చినరీతి నొనర్పుడు. దేనికి గాని యాలస్యముఁ జేయఁగాదు సుఁడీ!" యని చెప్పెను.

— వీరులందరును నొకటిగా లవునిమీఁద యుద్ధమున కేగుట. —

అప్పటి కిదియే మంచిపద్ధతిగా తోఁచినందునను, దానికంటె యు

క్తమైనలాగు తమలో నెవ్వానికిని స్ఫురింపకుండుటచేతను, అందఱును నాలోచించి యటుల చేయుటయే సమంజసముగా నుండునని యేకవాక్యముమున తమసమ్మతి నెఱింగించిరి. అందఱును తాను చెప్పినట్లుచేయుటకు సమ్మతించుటయు శత్రుఘ్నుండు వారలంగని "సరి గదా! ఇంక తడవుఁజేయకుఁడు, సన్నద్ధులుగండు త్వరితముఁగా గదలుం" డని యాజ్ఞాపించినవల్లెయని వారువారు తమతమ సేనలనాయితముఁజేసికొని యొకటివెంటనొకటిగా సర్వాయుధసమ్మృక్తంబులైన తేరుల నారోహించి భేరీఢంకాప్రముఖవాద్యధ్వనులు మిన్నుముట్టుచుండ సేనాసమేతులై రభసంబున సముద్రముపొంగి వచ్చుతీరున నేకంబుగా నడవఁదొడంగిరి.

అంతవరకును లవకుమారుండలువుఁదీర్చుకొని, కార్యంబుసరణినిఁదవపోసి, తమ్ముని విడిపించి యాగాశ్వయుక్తముగా వానిందోడ్కొనిపోవలయునని యుద్దేశముతో శత్రుఘ్నమహారాజు విడిసియున్న వంకకువచ్చుచుండి తనకు ముందుభాగమున మహాదాటోపముతో వచ్చు సైన్యములను, సేనాపతులనుంగని భయంకర భేరీకాహళ ధ్వనులువిని తనలో "ఓహోహో! ఇంకను గర్వమడంగదు. కాఁబోలును, అదిగో! మఱియుంబెక్కండ్రు బహుళ బలయుతులై నాతోడ పోరొనరించుట కేతెంచుచున్నారు. ఐన నేమి? పరమ సాధ్వీమతల్లి యగు నాజనని యాశీర్వాదబలంబును, మునికుల శ్రేష్ఠుడైన యా కుభవుని కృపాబలంబునుం గలిగియుండగా ఈవచ్చెడి ప్రముఖ్కుడులంజూచి నేను వెఱతునా? వచ్చిన వచ్చెదరుగాక, నాచే మరణంబగునటుల విధాత వీరినుదుట లిఖించియున్నాఁడు, కాఁబోలు. కాలముదీరిన వీరిని దైవము ప్రేరేపింపకపోవునా! నాప్రతాపమెట్టిదియో శీఘ్రముగానే తెలిసికొనఁగల" రని తలంచి సజ్యకార్ముకహస్తుండై యొకమారు ధనుష్టంకారముఁ గావించెను. ప్రళయకాల మేఘగర్జారవంబుంబోలె యానాదంబు చెవులసోఁకగానే వచ్చుచున్న సైన్యములును సేనాపతులును దిగ్భ్రమఁజెంది నడుచుట కడుగులుసాగక యొక్కింతతడవునిలిచి సమాళించుకొని మరల రాఁదొడంగిరి. లవకుమారుండును వారిరాకకై నిరీక్షించుచు, నట నొక వృక్షంబుండఁగని దానిమూలంబున నుపవిష్టుండై యుండెను. ఆసమయంబున సేనలతని సమీపించెను. సేనాపతులలో కొంద ఱాయుర్భటనిదాపున కరుదెంచిరి. అందు గదాయుధుఁడు, మత్స్యధ్వంతకుండు, ఉగ్రసేనుండు, అశ్వసేనుఁడు, వీరసేనుఁడు, భూ

రథసేనుఁడు, సౌబలుఁడు, సౌందర్యమహారాజు, సాత్వికుఁడు, చందనమహారాజు, సోమకాంతుఁడు, గంధేశ్వరుఁడు, మొదలుగాఁగల ప్రసిద్ధులైనరాజసులును, రాజులును,ముందుకువచ్చి లవకుమారుని హెచ్చరించియిట్లనిరి.

— సేనానాయక లవకుమారుల సంభాషణప్రకారము. —

ఓరీ! బాలకా! నీవెవ్వఁడవు? మాచేఁజిక్కుపడి బంధితుఁడవై యున్న కుశుండనువానికి నీవన్నవని పట్టిమి. నిజమేనా? వానిఁగొనిపోఁ దోడ్కొనిపోవుటకు వచ్చితివా? మంచిదగాని మాయాబలుడగు మావెంట మారాజగారగు శత్రుఘ్నులవారి కొండ్రకరము. ఆరాజచంద్రుండు నీయుదంతమునువిచారించి నిన్నును నీతమ్ముని విడిచిపెట్టఁగలఁడు. అతఁడు మిక్కిలి దయాశాలి. కావున నీకు కీడుచేయువాఁడుకాఁడు. మమ్ము నిన్నుఁదోడ్కొనిపోవుటకై యిచ్చోటికి వంతగా వచ్చినారము. ఆలస్యముఁజేయుకరమ్ము. మేము చెప్పినచొప్పునవిని రావైతివేని పిమ్మట నీవు కష్టము ననుభవించెదవు. ఏమనగా, మేము నిన్నువిడిచిపోము, బలత్కారముగా పట్టుకొనిపోవుదుము గాని విడువము, నీవును నీతమ్ముఁడునుపసివాండ్రై యుండియు, ఎందఱో శూరాగ్రేసరులను, గణుతింపరాని సైన్యమును నాశముసరించుటకు మా రాజుగారాశ్చర్యమునొంది నీతమ్మునివలె నిన్నుఁగూడఁజూడవలయునని కోరుచున్నాఁడు. వచ్చితివేని సరిగదా! కాక గర్వమైన సద్దుమాటలాడితివేని కీడునొందెదవు. నీకును నీతమ్మునిగతియే పట్టును జాగ్రత సుమీ! ఏమి చెప్పెదవు?" అని పలికి యుడిగిరి.

అట్టి బెదరింపు మాటలకు లవకుమారుండు చలింపక వారింజూచి "సేనాపతులులారా! మీకు మొదట మరి కూడఁగా చెప్పినసువినుండు మావృత్తాంతము యిదివరలో నాతమ్మునివలన తెలిసికొనియే యున్నారు ఇంక తద్విషయంబునుగురించి మీరడుగవలసినది లేదు, ఇంక నేచెప్పిదేమనగా—అక్రమముగా మాతపోవనంబుఁజొచ్చిన వారువమును నాసోదరుండుపట్టి బంధించెను. అదితప్పాగానెంచి మీవారు వానితో యుద్ధమునకుం దొడరిన, ప్రతాపవంతుఁడేల యూరకుండును? తనశక్తికొలఁదిం బోరాడెను, అందు మీవారు నొడిసిరి. ఈతప్పు నాతమ్మునిదగునా? అది యట్లుండ నేదో యేమరుపాటున నుండుటచే వాడితూఁపులగులుటచే నాయనుజుండు మూర్ఛిల్లిన తఱిమయుంబున మీరందఱు నొకటియై వానిని బంధించి రథంబుపై నిడుకొనిపోవఁ దొడంగితిరి. ఇది న్యాయమగునా?

మీవంటివారు యిటువంటిపని చేయవచ్చునా? ఇప్పుడన్ననో నాసోదరు నిఁ దోడ్కొనిపోవుటకై వచ్చిన నాతో సయితము యుద్ధమునకుఁ దొడరితిరి. అయినను మాజననియొక్కయు గురువియొక్కయు నాశీర్వాదబలంబున నాకే జయముకలిగినది, అంతటఁబోక మీరిందఱు నొకటిగా కూడివచ్చి నన్ను బెదరించి యెట్లయినం దోడ్కొనిపోయి మీకారముం బుబెట్టి మీప్రతిజ్ఞ నతివికౌతుకచేయఁ దలంచినారు ఇది సాగునా? మీ బెదరింపులకు నేను జంకెడివాఁడంగాను, నాముందు మీయాటలు సాగునవి కావు ఇదెల్పోత్త లింకమాని బుద్ధిమంతులగుదురేని సవనాశ్వమును మదీయ సోదరునిఁదెచ్చి నాకొప్పగించి మిన్నక చనుఁడు, ఈప్రకారముచేయఁజాలరేని యీవృత్తాంతమును మీరాజున కెఱింగింపుఁడు. వట్టి మాటలతో నించుకయైన లాభము గలుగదు. నేను మిమ్ములెక్కచేయువాఁడఁగాను. శత్రుఘ్న మహారాజు మీకు నాయకుండగుటచే యతనింగని మీరు భయమ్ముజెందవలయునే గాని యతనివలన నాకు భీతిలేదు. ఆతఁడు నాకొడయుఁడుగాఁడు. అతనికి నేను విధేయుండనై మీ వెంటరావలసిన యావశ్యకతయు సయితములేదు నామాటప్రకారము మీరుచేయకున్నచో, మదీయ బాహుపరాక్రమముచే సాధించి నేను యాగాశ్వమును నాయనుజునిం గొనిపోవుదును గాని విడిచి యూరక పోవఁజాలను. చెప్పవలసినంతవరకుం జెప్పినాఁడ, ఇంక మీయిష్టము చెప్పినట్లు చేసిరా? చేయుఁడు లేక యుద్ధమునకు గడంగెదరేని పూనుఁడు, మీ కేకాదు మీవంటివారును మీకంటె నధికులును నింకనుం బదివేలమందివచ్చినను నాకుతృణప్రాయముగాని యెక్కుడుగానేరదు. ఇదియు మదీయ ప్రత్యుత్తరము'' అని గంభీరముగా జెప్పెను

అప్పుడా యోధులు లవుని ధైర్యమును జూచి విస్మయించి తమలో "ఇతఁడు మాటలకులోఁబడి పట్టువడువాఁడుగా నుండకున్నాఁడు. మనమొక్కింత వేడిమిఁజూపినంగాని వీనికి భయంబు బొడమ'' దని తలంచి వానితో "లవకుమారా! మాహితోక్తులు వినవైతివిగాన తత్ఫలమునింక నీవనుభవింపుదువుగాక'' యని పలికి సేనలం జుట్టుముట్టుం గవియుండి'' యతని ఱెక్కమాఱుం బట్టుకొనుం''డని యాజ్ఞాపించిరి

తత్సమయంబున వీరభటునికాయంబు చుట్టుముట్టి పట్టవచ్చిన లవుండు కోపముఁగొని నిశితశరవారంబుచే వారలం జేరనీయక హస్తపాద

— లవుండు తనపైవచ్చిన బహుళసైన్యములను హతముఁజేయుట. —

కంఠములు ఖండించియు శరీరంబులు జర్జరములుగావించియు నలంచి హత
ముఁగావించిన యాసైనికు లాగ్రహంబెసంగ నుద్వృత్తంబులై వచ్చి కదిసిన
వారిని ఘోరనారాచములం బఱపి చిందఱవందఱంగావించి ఎత్తినవిల్లు
డించక తలలూడిపడునట్లు చేసియు, బాహువులు ద్రుంచియు, తొడలువిఱిచి
యు, పక్షంబులుబగిల్చియు, చర్మంబులు చించియు తనువులు చిల్లులుపడం
గొట్టియు, పొట్టలుచీల్చియు, నడుములుఖండించియు, నాయుధంబులుతుం
డించియు మహారభసంబున చీకాకుపఱచి నెత్తురుటేఱులు పాఱునట్లు
గావించిన శవంబులు గుట్టలును ప్రేవులప్రోవులును, నవయవంబుల రా
సులును, నాయుధశకలంబుల దిబ్బలునునిండియున్న యాపొలికలను, చూ
పరుల కద్భుత, భీభత్స, భయానక రసావహంబై యుండెను, కంక, గృధ్ర
వాయస, జంబుక, సాలావృక, శ్వాన ప్రముఖ జంతుగణంబులు గుంపు
లుగూడి నెత్తుటిరొంపిం బ్రవేశించి, తమజాతి ప్రాణులంబిలుచుచు సం
తోషమున రుధిరమాంసములుగొని సంతుష్టినొందుచుండెను భూతప్రేత
పిశాచ, బేతాళ, బ్రహ్మరాక్షసగణంబులు, తమతమవారిని నరమాం
సంబును ద్రొ నెత్తురులును. మృతుల మేదోమాంసంబులుం గొనివచ్చి
విందుపెట్టి తృప్తినొందించి యాడుచుం బాడుచు, నెందునుం దామయై
విచ్చలవిడిగా విహారముఁజేయుచు, లవకుమారుని ప్రశంసించుచుండెను.
చీలిన దేహములును తెగిగిన యంగంబులును, గలిగి వీరభటులు నిలు
చుటకు శక్యముగాక, నొచ్చి, విచ్చి దిక్కులకుం బాఱిపోవఁ దొడంగిరి.

ఇట్లు తమబలంబులు దుర్బలంబులై వెఱచి పాఱుటయు, ననేకా
క్షౌహిణుల సైన్యములు కూలుటయు, సేనాపతులుచూచి లవకుమారుని
శక్తి కచ్చెరువొంది చెదరినసేనలను మరలఁగూర్చుకొని యాబాలునిపైఁ
దలపడి తాము ముందునిలిచి, బహుశాస్త్రాది సాధనంబుల నంగణు నేక
కాలంబునం బ్రయోగింపఁదొడంగుటయు సీతాకుమారుండు మిక్కిలి
నొచ్చి శరీరమున రక్తధార లుఱులుచుండఁగా, రోషంబతిశయించి పిరుది
వియక ధైర్యప్రతాపంబు లతిశయించఁగా చక్రాకృతిగా నలువంకలందిరు
గుచు, తనపై సేనానాయకులు ప్రయోగించుచున్న బాణాదిసాధనంబుల
నెల్లను ఖండించుచు, తీక్ష్ణశరంబుల వారినలంచుచు విక్రమ విహారంబు
సలుపుచున్న యాబాలుని చాతుర్యంబునకు విస్మయంబంది యుద్ధవీరులా

కృష్టుఁడింగవిని, యొక్కొక్కఁడైదేసి బాణములు చొప్పున నేకకాలమున లవునిపై నేసి సింహనాదంబు లొనరించిరి. ఇట్లు ప్రయుక్తంబైన మహాస్త్రంబుచే లవకుమారుండా సేనాపతుల శరంబులనన్నింటిం దునిమి యొక్కొక్కనిం బదేసి తూఁపులచేఁగొట్టిన వారు తమ సామర్థ్యంబు పెంపుదోఁప యతని సాయకంబుల ద్రుంచి వెండియు శరవర్షంబును గురియించిరి.

—* లవకుమారుఁడు వచ్చిన సేనాపతుల నందఱను జంపుట. *—

అప్పుడా కుమారుం డెక్కుడాగ్రహము గలవాఁడై "ఇసీ! వీరింతఁ జిన్న నా పౌరుష మెంతమాత్రము?" అని తలంచి మునిదత్తంబును దివ్యాతీయంబును, శంకరదేవతాకంబును నగు, త్ర్యంబకమనెడి మహాస్త్రంబును గొని సమంత్రకముగా నా సేనానాయకులపై విడుచుటయు, భయంకరమై యా బాణము ప్రజ్వరిల్లుచు వెడలి సైన్యాధిపతులు తనపైఁ బ్రయోగించుచున్న యాయుధముల నన్నింటిని పాతమొనరించుచుం బఱతెంచి యవ్వటనుండిన యోధులం దొక్కనినైన విడువక, రథ, సూత, హయ సంయుతముగా నందఱం బడఁగూల్చెను. పేరుబొందిన, యారాతుర వీరులును, రాజులునుం దానిచే ప్రాణంబులు గోల్పడి వరుసగా భూమిపై నొరిగిరి.

అంత బాలుండైన లవకుమారుని యద్భుతశక్తిని చూచి మింట నుండి కనుచున్న వేల్పులు మిగుల నాశ్చర్యముం జెంది యతని కరలాఘవంబును, ప్రతాపంబును, మహిమయుం బెక్కువిధంబులఁ బ్రశంసించిరి. పిమ్మట కుశాగ్రజుండు సైన్యములం దలపడి పీనుఁగుపెంటలు గావించిన నగణితంబులైన బలంబులు హతంబయ్యెను. అసుర ప్రకారము శివునిచే ధ్వంసము చేయఁబడిన నాఁటి త్రిపురాసుర సాగరముం దలంపించుచుండెను. తత్కాలంబున హతశేషులైన మఱిక్కడి బంట్లు కొందఱు మెటులనో తప్పించుకొని, శత్రుఘ్నునియొద్దకరిగి నడచిన వృత్తాంతంబు తెలియవిన్నవించి లవకుమారుని సామర్థ్యంబు నెంతయుం బొగడి పలికిరి. తద్వార్తవినిన శత్రుఘ్నరాజు తనలో "బళీ! ఇట్లునుం గలుఁడునా! ఇది దైవమాయగాఁ దోఁచుచున్నది. బాలుం డొక్కఁ డింతటి సమర్థులైన వీరోత్తములను, బహ్వక్షౌహిణీదళంబులను స్వల్పకాలంబున ద్రుంచుటెట్లు? ఎవనితరమగును? ఆ బాలుండు సామాన్య మానవమాత్రుండుగా నుండడనుట నిశ్చయము. వానిని జయించుట మిగుల కష్టమని తోఁచుచున్నది. నేను యుద్ధము మాని పోఁదలంచినను యా బాలకుండు యాగాశ్వముం గొనిపోవఁ

లంది వచ్చియుండుటచే పన్ను పోవనిచ్చునట్లుండ లేదు. ఇంక నేమిగతి! దీనికి పాయం బెట్టిదియో తోఁచలేదు" అని కొంతతడ వాలోచించెను. అటుపిమ్మట నొక నిశ్చయముఁగావించి తనసౌమ్యయతీయుంగల యుద్ధవీరులైన ప్రసిద్ధికెక్కిన రాజులంజూచి "పరాక్రమాఢ్యులైన నృపవర్యులారా! ఇపుడు మనలో పోయినవారందఱును బాలుండైన యాలవకుమారుండను వానిని జయింపలేక పోవుటయే కాక తమప్రాణంబులు సయితము కోల్పడిరి. సైన్యమున్ననో యున్నపట్టులో మూడుపాళు నాశమైనది. ఇంక నొకపాలు బలంబును మనమును శేషించియున్నాము. ఇంకను నొండ్లను బంపుటకు నామనం బొల్లకున్నది. కాఁబట్టి యుద్ధమునకు నేనే వెడలఁ దలంచినాను. ఆబాలుం డెట్టివాఁడో, వానిశక్తి యెట్టిదియో కనుంగొన వలయునని నిశ్చయించినాను. ఈప్రకార మింక నిచ్చట కాలహరణము నరించుటవలన కార్యభంగమున కాస్పదంబగుటయే కాని లాభ మేమియున్నది? ఊరక యోజించుట కర్తవ్యము కానేరదు. ఇతరమైన తలంపు వీడి మీరునిమిత్తమైన నాలస్యముఁజేయక సంగరమునకుఁ బోవుటకుసన్నద్ధులుగండు. నేనును సిద్ధపడుచున్నా"నని దృఢముగాఁ జెప్పెను.

"మహాప్రభో! తమ యాజ్ఞానుసారము గావించెద" మని పలికి, రాజులు తత్క్షణంబ సైన్యము నాయత్తముగావించి తాముసు నరథంబులెక్కి సిద్ధముగా నిలిచిరి అంతట శత్రుఘ్నుండును తనసారథిపిల్చికొనివచ్చి

— శత్రుఘ్నుండు లవకుమారునితో యుద్ధమున కరుగుట. —

న కాంచన స్యందనం బారోహించి, భేరీకాళధ్వనులు సెలంగగా సమరమునకై వెడలెను తత్పూర్వమే ఘోరయుద్ధము జేసినవాఁడగుటచే మైథిలీనందనుండు శ్రమపరిహారార్థముగా, నొకచోట కూర్చుండి కర్తవ్యాంశమును గూర్చి యోజించుచుండెను, అపుడతని కాభేరీముఖవాద్యఘోషంబులు వినవచ్చెను. అతండు తనలో, "ఓహోహో! ఇంకను నాతో పోరుటకై శత్రుఘ్నునిసేనలు వచ్చుచుండునట్టుల నున్నది. కానిమ్ము వారిని సయితము యమనాకవాసులం జేసెదనుగాక" యని నిశ్చయించి యాబలంబులు వచ్చుచున్న దిక్కునకు దృష్టిసారించి చూచుచుఁ దాఁగమనంబునకు నిరీక్షించుచు కూర్చుండి యుండెను, మఱి కొంతతడవునకు సేనాపతులు పరివేష్టించి వచ్చుచుండగా మహారభసంబుతోనమిత్రాత్మజుండు సైన్యయుతుండై లవకుమారుండున్న చోటునకు సమీపించివచ్చెను,

ఇట్లువచ్చి రథంబుడిగ్గి లవకుమారుని యొద్దకుఁజని తనపూర్వమున తానుపట్టుకొనిన కుశునివలెనే యాపిన్నవాఁడును, సకల శుభలక్షణపరి శోభితుండై మాత్రమైనను భేదములేక శ్రీరామచంద్రునివలెనొప్పుటంగని కుశుండు చెప్పియుండిన వృత్తాంతమును స్మరించి "ఇతండును సీతాసుతుం డేగదా" యని యెంచి యతనితో "బాలకా! నీవెవ్వఁడవు? నీవు మాసైన్యములను సైన్యాధిపులనుం జంపుట కేమి కారణము. పసివాఁడవయ్యు నొక్కండవయ్యు నింతసేనను, యింతమంది వీరులను నుక్కడంచునట్టిశక్తి నీ కెట్లుకలిగినది? నీయుద్దేశ మెయ్యది? వచింపు" మని యడిగెను.

లవకుమారుండు శత్రుఘ్నమహారాజు పొంకమును, ముఖవర్చస్సును, లక్షణములును, భాషణముల సవ్వడియుం గాంచి తనలో "ఇతండెంతయు ఘనుండుగా కనుపట్టుచున్నాఁడు. ఇంతకుపూర్వము వచ్చినవారివలెగాక యుక్తమైనరీతిని బ్రశ్నించుచున్నాఁడు. కావున ఈనృపాలునకుఁదగినట్లు సమాధానముఁ జెప్పుటమంచి" అని తన తమ్ముండు తలంచినట్లే యెంచి "ఓరాజశేఖరా! మేము యీవనంబులో వసించియుండువారము. మాకుతం

* లవకుమారుండు శత్రుఘ్నునకు తన వృత్తాంతముఁ జెప్పుట

డ్రితపోధనోత్తముఁడైన వాల్మీకిమహర్షి. మాతల్లి ధరానందన. మేము మాదంపతుల కిరువురము పుత్రులము. మీచేపట్టువడియున్న కుశుండు నా తమ్ముఁడు. మావనంబుఁజొచ్చిన హయంబుం బట్టికొనిననాఁడే వనంబున పెక్కండ్రుచేరి మీరలు వానిని మార్గాక్రాంతునిఁజేసి స్వతంత్రలేనిసమయమున వానినిఁబట్టి బంధించి కొనుపోవుచుండ యావృత్తాంతము నెఱింగి నేను నాతమ్ముని, వాఁడు కట్టిపెట్టిన గుఱ్ఱమునుం గొనిపోవుటకై వచ్చినాఁడను. మీసేనాపతులు మొదలగువారువచ్చి యక్రమముగా నాకమసంబునకు విరోధముఁ గలిగించిరి. వారికిని నాకునుం బోరాటముజరిగి యందు వారు మడిసిరి. యుద్ధమున జయాపజయంబులు నిశ్చయింప వశమగునా? ఇదియే మీవారు చచ్చుటకు కారణము, పిన్నతనమున నేయిటువంటిశక్తి యెటులఁగలిగెనని యడిగినారు. ఇదిమాగురువైన మునివరునియొక్కయు పరమపతివ్రతారత్నమగు మాతల్లియొక్కయు నాశీర్వాద బలమే కాని వేరుకాదు. మీరు నాతమ్ముని, వాఁడు బంధించిన గుఱ్ఱమును బట్టుకొనుట న్యాయవిరోధమైన కార్యము. అన్నియుం దెలిసినవారలయ్యు మీబోంట్లు యిట్టివిధంబునఁ జేయుట యుచితమగునా? జరిగినమట్టు జరిగినది,

ఇంక గతమును దడవంబని లేదుగాని, ఇప్పటి నాయుద్దేశము నడిగితిరిగాన చెప్పుచున్నాను. ఈక్షణంబున మదీయానుజునివిడిచి నాచేబంధించినది యు, వశపించుకొని మీరుకొనిపోవుచున్నదియునైన యశ్వముం దెచ్చి నాకిప్పు డొప్పించవలసినది. ఈప్రకారము చేసితిరేని మీకును మాకును వివాదము గలుగదు. మాదారిని మేము పోయెదము. ఈప్రకారము చే యుట మీకు సమ్మతముకాదేని, ముల్లోకంబులు నేకత్రితవచ్చినను హాగా మొనరించి నేను యిప్పుడు చెప్పినచొప్పున తురంగమును బట్టుకొని నా తమ్ముని దోడ్కొని పోవుదునుగాని మానిపోవువాఁడఁగాను. త్రిదశులు వచ్చినను నేను వెఱచువాఁడఁగానని దృఢముగా చెప్పుచున్నాను. ఆలో చించి నేను కోరినట్లు చేయుటయో, లేక మీరు ముందువచ్చి నేలఁగూలిన వారివలె మీరును నాతో సంగరం బొనరించుటయో, ఇందేదియో యొ కటి నిశ్చయింపుఁడు. అడిగితిరిగాన యున్న సందర్భములను మీకెఱింగించితి. ఇంక మీయిష్టం" బని వక్కాణించెను.

లవకుమారుండు చెప్పిన మాటలన్నియు, శత్రుఘ్న మహారాజవ రుం డట్టివిని, వాని ప్రతాపోక్తుల కబ్బురపడి మున్ను కుశుఁజూచినప్పు డు తలంచినట్లే యప్పుడు తనలో "ఆకుశుండును, ఈచిన్నవాఁడును సా క్షాద్రూపమై మాయన్నయగు రఘుకులవల్లభునిరూపంబచ్చునొత్తినట్లు కనుపట్టుచున్నారు. వీరిరువురుం దమతల్లి జానకియని పలికిరి. కాని తండ్రి వాల్మీకి యనుచున్నారు. ఒకవేళ మునిపత్నిపేరు జానకియై యుండు నేమో తెలిసినదికాదు. నాయన్న లక్ష్మణుండు వదినను దోడ్కొనివచ్చి యీయడవిలో విడిచియుండునా? అయిన! ఒకవేళ నిచటనే వదిలి చనినత లంచినను, ఘోరమృగబహుళంబైన యీయడవిలో నప్పుడే దుష్ట జంతువునకో యెరగాక యాపుణ్యవతి తప్పించుకొని యింతకాలము బ్ర తుకనేర్చునా? ఈవిషయమునుగూర్చి విచారించుటకును, సత్యాసత్య ములు తెలిసికొనుటకును నిది యదనుకాదు. లగ్నకాలము మిగులదాపు గానుండుటచే యశ్వంబును నేను శీఘ్రముగా నయోధ్యకుఁ గొనిపోవల సియున్నది. మంచిమాటలచేతగాని, మఱియొక తెఱంగునంగాని యీచిన్న వానిని సమితముపట్టుకొని వీనితమ్మునితో చేర్చి యిరువురను రాఘవేశ్వ రునియొద్దకుఁ గొనిపోయెదను. ఇంక తడవుచేయరా" దని యెంచి శత్రు ఘ్నుండు లవకుమారునితో యిట్లనియె.

—• శత్రుఘ్నుండు లవునితో హితోక్తులు పలుకుట. —•

బాలకా! నిన్నుచూడగా నాకెంతయుం గనికరము కలుగుచున్నది. కోమలమైన నీశరీరము నిట్లు యుద్ధముచేయుటచే నలఁతనొందఁజేసికొనుట మంచిదికాదు. ఇందువలన నీకుఁ గలిగెడిలాభము సుంతయును లేదు. అక్రమమైనను నీ విదివరకుఁ గావించిన తప్పులను మన్నించుచున్నాను. నావచనంబులువిని నీవును నావెంట మాపురంబునకురమ్ము. అచ్చటికరిగినంతట భోగజిత బిడౌజుండును రాజాధిరాజునైన శ్రీరామున్నగారితో నిన్నుగూర్చి వర్ణించిచెప్పి మన్ననఁగలిగించి అన్నదమ్ములకు మిమ్ము విడిచిపెట్టునట్లు చేసెదను. వృథా జల్పోక్తులుమాని ప్రయాణముగమ్ము. ఇటులఁగాక నీవిపుడు చెప్పినచొప్పున నీతమ్ముని విడిపించుటకును యాగాశ్వమును బట్టుకొనుటకును బూని కయ్యంబునకుం దొడరెదవేని వ్యర్థముగా చెడిపోఁగలవు. ఆకార్యము నీకు సాధ్యమగునదికాదు. పసిబాలుఁడవగుటచే హానివృద్ధుల నెఱుంగక యశక్యమైన కార్యముం జేయ నెంచినాఁడవు మాబోంట్లు తెలియనివారికిఁ దెలియఁజెప్పవలసినది యుక్తమగుటచే ముగ్ధుండవైన నీకు హితముఁగోరి యింతమాత్రము నీమంచికొఱకై పలుకుచున్నా'' నని చెప్పెను.

లవకుమారుండు పక్కున నవ్వి "ఓ రాజా! వింతమాటలు పలుకుచున్నారు. ఇవి నావంటి శూరుండగువాఁడు వినతగినవికావు. మీదాక్షిణ్యమునకైన నేను కాచియుండువాఁడనుగాను. తాము నాయందుకనికరించుటగాని నాహితముఁగోరుటకుగాని యక్కఱలే పనులు, నా తమ్ముని విడిపించుకొని యాగాశ్వముంబట్టుకొనుట యసాధ్యములని పలికితిరి. మీరీవిషయంబున చాలతొరబడి యనుచున్నట్లు తోఁచుచున్నది. నాప్రతాపం బెఱింగియు నిర్వ్యాధమునఁ జెప్పుచుండుటలంటగా మీదౌర్బల్యమును సూచించుచున్నది. ఇవి పరాక్రమవంతులు చెప్పఁదగువాక్యములగునా? నేను హీనసత్వునివలె మీవెంటవచ్చుటయు మీయన్నగారియొద్దకుం దోడ్కొనిపోయి తాము మాకొఱకై ప్రయాసనొంది మన్ననఁగలుగునట్లు చేయుటయు విడిపింపఁజేయుటయు నేమిటికి! ఇంతకష్టము మీకేల వలదు [illegible]. గుఱ్ఱమునుపట్టుకొనుటయు నాతమ్ముని విడిపించుకొనుటయు నసాధ్యములంటిరికదా! సరి! అటులనగునేని యాపనులు నేను చేయఁగలనో చేయఁజాలనో మీరే యింక ముహూర్తకాలములో తెలిసికొనఁగలరుగాక

ఇట్టి బెదరింపుమాటలకు వెఱచి నేను మీరు చెప్పినట్లెంతయుం జేయుదు నని తలంచితిరి. కాబోలు. అది వట్టిది. మీ యన్నగారైన రాఘవేశ్వ రుండు మీకును, మావంటివారికిని నధికుండై యున్నవాండునుగాని నాబు ద్ధి కతం డధికుండని తోంచలేదు. వ్యర్థప్రసంగము నుడిగి తురంగసహిత ముగా నాతమ్ముని నప్పగింపుండు. చేయరా? శ్రీమూర్తు లడ్డుదగిలినను నేను విడుచువాండనుగాను సుండీ! ఎట్లును నడ్డమైన వారలెంతటి వార లైనను, మదీయ క్రూరబాణా వళులంగూల్చి గుఱ్ఱమును బట్టుకొని నా యనుజునిం దోడ్కొనిపోవుట నిశ్చయము. వేయి మాటలేంటికి బలుకవల సినది లేదు, సామర్థ్యముగల దేని నాతోడ పోరొనరింపుండు. లేదా! మరలి మిన్నక పోవుట యుచితమైన పద్ధతి ఇంక మీ యిష్టం" బని పలికెను.

తన శక్తిం దలంపక యాచిన్నవాండలంతిఁజేసి పలికిన పలుకులు విన్నంతట శత్రుఘ్నున కపరిమితమైన కోపము గలిగినది. వానింగని "ఓరి బాలకా! మూఢుండవుగా యున్నావు: నీ మంచికిగా చెప్పిన నా మాటలను పెడచెవి నిడుటయెగాక గర్వపు పలుకులాడుచున్నావు. నీకు చేడు కాలము సమీపించినది కాంబోలు నాచేపట్టువడిన నీ తమ్ముం డును నిటులనే నామాటలు వినకపోయి తుదకు బలమటిపట్టువడి యిగి లించుచున్నాండు. నీకును వానిగతియే పట్టంగలదు. నీశక్తి యెట్టిదియో చూచెదను గాక. మచ్ఛరఘాతంబులచేనొచ్చి వివశుండవైనపుడు నా మాటలం దలంచి నేను చెప్పినటుల చేయక నిరాకరించిన దానికై పశ్చా త్తాప మొందంగలవు. కానిమ్ము" అని యుగ్రంబుగా బలికి సేనాపతు లైన రాజులను రాక్షసులను గవిసికట్టుకొనుటకై యాజ్ఞాపించి తానును రథారోహణంబుం గావించెను.

లవుండు శత్రుఘ్నుని సేనలను హతంబుంజేయుట.

అపుడు సేనానాయకులు తమ బలంబులతో లవ కుమారునిం గదియుటయు, మేటివిలు కాండైన యాబాలుండు కోదండం బెక్కు బెట్టి దిచ్చుల పిడుగునుంబోలె భయంకరుండై మిడుగురు లెగయుచుండ గఱ కుటమ్ములంబఱపి పరబలంబులం దెరల్చుచు, నెటుచూచినం దానయై, దాన వానీకం బొనరించు మాయలకునోను గాక వీకమెయిం దొడగి లుకరంబులవారి గర్వము నడంగించుచు, నేనుంగు గున్న కమలాకరం

బును గలంచు వడువున సేనలం గలంచి విక్రమవిహారం బొనరించుచున్న యా బాలునిం జేరనేరక కాల్బలంబులును, నాయకులును సంగరముఁ జేయుటకు తోఁచక రిచ్చవడి నిలుచుచు, మరల గవియుచు, వివిధాయుధంబుల నొక్కుమ్మడిం బఱపి నొప్పించుచు, నట్టహాసంబులును, పెడబొబ్బలును, సింహనాదంబులును సెలంగ నొకరితో నొకరు విజృంభించి "దుష్టుండైన యీబాలకునిం గొట్టుండు పట్టుండు కట్టు" డని పురికొల్పుచు పైపై నరుదెంచుచున్న యాచిన్నవాఁడు కన్నుల నిప్పుక లొలుక నలుక రెట్టించి దిట్టతనంబు పీడక వాడియైన సాయక సహస్రంబులచే, రథంబులు ముక్కలు గావించి గజ సమూహములను బడఁగూల్చి, హయ సందోహంబులను ఖండించి, కాల్బలంబుల కాలునిం జేర ననిచి సవ్యాపసవ్యములుగా దిరుగుచు, చతురంగ బలంబుల నేల పాలు గావించుచున్న, సైనికు లతని నెదిరించి నిలువఁజాలక భీతిల్లి యుండొరులు, "వచ్చె వచ్చె, నేసె నేసె, పడెను, కూలెను చచ్చెను. ఇంక మన మీ యర్భకునితో పోరనేర" మని విచ్చిపాఱుచున్న సేనాపతులు వారిం బోనీక వీరాలాపంబులు నింగిముట్ట గొంతె త్తియరలికి బలంబులను ప్రోత్సహించి కదియ జేయం దొడంగిరి.

ఈరీతిం గొంత తడవు జరిగినంతట లవుండు విజృంభించి యనేకములైన దివ్యాస్త్రములంబఱపి బలంబులను ఛిన్నాభిన్నములు చేసి, హతం బొనరించిన తత్సమయంబున మింటనుండి యా సమర ప్రకారముం గాంచుచున్న నిర్జరతతులా చిఱుతవాని ధైర్యశౌర్య పరాక్రమ కరలాఘవాదులం గాంచి యనేక విధంబుల నతనిం బొగడుచుండిరి. యుద్ధభూమి విఱిగిపడిన, రథ ధ్వజపతాకాదులును, మాంస ఖండములును, రుధిర ప్రవాహములు, ఛత్రచామర ఖండంబులు భూషణములును, తునిగిపడిన శరశరాసనా ద్యాయుధ శకలంబులును, హస్తిహయ వీరభట దేహాంగంబులునుం గల్గి భయంకరంబై కనుపట్టుచుండెను. క్రమముగా సైన్యములు హతంబయ్యెను. సేనాపతులు నొరిగిరి. ఏవంకం జూచినను, కంక గృధ్రజంబు కాది జంతువులును, భూతగణంబులుం దక్క మఱియేమియుం గలుగకయ్యెను. అయ్యవసరంబున సుమిత్రా నందనుండు చావగా మిగిలిన యల్పసేనం గూర్చుకొని రథంబులవుని మీఁదికిఁ దోలించి

శతుగ్రమాత్రమై యనేకములైన దివ్యాస్త్రంబుల నా బాలునిపై ప్రయోగించెను.

—* లవకుమారుండు శత్రుఘ్నునితో యుద్ధముఁజేసి యతనిం గూల్చుట. *—

లవకుమారుండును పినతండ్రియగు నా వీరాగ్రేసరు నెదిరించి నిలిచి యతఁడు ప్రయోగించుచున్న శరసందోహంబును ఖండించి నిశిత భల్లపరంపర లతనిపైఁ బఱపుచుండ నొకరికంటె నొకరు రోషంబతిశయింప పరస్పర జయాభిలాషులై, తమతమ ప్రతాపంబులం జెప్పి పేరులు వాడి పలుకుచు, హుంకరించుచు, సింహనాదంబు లొనరించుచు, నొకరి శరంబుల నొకరు త్రుంచుచు వరుణవాయవ్య వ్యాగ్నేయ పాశుపతైంద్ర ప్రముఖ శరంబులం బ్రయోగించుచు, వానిని వానివలన యడంచుచు నిట్లు కడుఘోరంబుగాఁ బోరం దొడంగిరి. మింటనుండి కనుచున్న వేలుపులు నిరువురి జయాపజయంబులు నిశ్చయింప లేక యెట్లగునో తెలియవలయునని తదేక దృష్టితో చూచుచుండిరి.

ఇటుల లవకుమార శత్రుఘ్నులు గొంతతడవు పోరిపోరి యాగ్రహంబు లంతంతకు నెక్కుడగుచుండగా నొకరినొకరు జంపవలయు ననెడి యుద్దేశములుగల వారలై తమతమ సామర్థ్యంబు లెఱుకపడంజేయుం బ్రొద్దు యుద్ధము గావించినంతట లక్ష్మణానుజుండింక తడయుటగాదని తలంచి తటాలున బ్రహ్మాస్త్రంబుం గొని యభిమంత్రించి వింట సంధించి "ఓరి బాలకా! దీనితోడ నీకు కాలంబు తుదముట్టంగల" దని పలికి దానిం బ్రయోగించెను. కడునుగ్రంబుగా మంట లాకసంబునకు బ్రాక భయంకర చిటచిట పటపటధ్వను లెసంగ నగ్నికణంబుల నెగయించుచు వచ్చు నబ్బ్రహ్మాస్త్రంబునుగని చూపరులైన దేవతలు "ఈ బాణంబుచే లవకుమారుండు కూలుట నిశ్చయ" మని త్రొట్రుపాటును పొందుచు భీతచిత్తులై చూచుచుండిరి.

లవకుమారుండా యస్త్రంబు రాకంగని తప్పుచేయక తానును మునిదత్తమైన బ్రహ్మాస్త్రంజేసిన రెండు శరంబులును నగ్నిజ్వాలాచ్ఛట లెగయ నొండొంటిం దాకి మహా భయంకరముగా కొంత తడవు పోరాడి తుద కొకదాని నొకటి మించఁజాలక రెండును శాంతినొంది మరలెను. అటుల తన దివ్యాస్త్రంబు వ్యర్థంబగుటంగని లక్ష్మణానుజుండు కోపమతిశయింపగా నారాయణాస్త్రంబు వేయుటయు త్రిలోక భీకరంబైన దాని

పై తానును నారాయణాస్త్రముం బ్రయోగించి శత్రుఘ్నుని బాణమును వశమిల్లం జేసి, నిజజన నీవత్త్వంబైన యుగ్రవీరం మహాశక్తిం గొని మాత నుధ్యానించి సమంత్రకముగా సుమిత్రాత్మజుని మీఁద నేసెను.

ప్రతిరహితంబైన యమ్మహాశక్తిభూన భోంకరారావంబున కొక్కటిగా మండుచు, దేవతలు బెదరి చెదరి పాఱుచుండగా విస్ఫులింగములు దిక్కులకు బర్వ నరుదెంచుటంగని శత్రుఘ్నుం డదానిపై యనంతములైన మహాస్త్రములం బ్రయోగించుచున్న యది వాని నన్నింటిం గబళీకరింపుచు, నిలువలేక వేగముగా వచ్చి తెంచి మిగిలియున్న సేనయు సేనాపతులుంగని హాహాకారము లొనరించు చుండగా ఘోరప్రకారమునవచ్చి సౌమిత్రి వక్షస్థలంబును తీక్ష్ణముగా గాడుటయు, నమ్మహావీరుండు నిలువరింపఁజాలక సోలి దిగ్గన మరణమూర్ఛం జెంది రథంబుపై నొరిగెను,

తద్వ్యథంబుగని దేవతలును, సైనికులును దుఃఖాక్రాంతులై "అకట ! అసహాయ శూరుండైన రామానుజుండు పడెనుగదా! ఇటువంటి విపరీతంబు గలుగవచ్చునే ? యని వగచి లవుని శక్తి నెంతయు గొనియాడిరి. అంత సేనాపతులు క్రోధావిష్టులై, ప్రాణంబులు నరకుఁ గొనక లవుని మీఁది కడరి పోరాడ నారంభించిరి.

ఆసమయమున నిరుపుర రాక్షసులుమిన్నునకెరిగి వాయువేగంబున వియద్గాములై యయోధ్యాపురంబున కేగి రాజసభం బ్రవేశించినిండు కొలువునున్న శ్రీరామభద్రుని చరణాంబుజంబులకు నమస్కరించిమకుళీకృతకర కమలయుగళులై యనేకరీతుల స్తుతించి యిట్లనివిన్నవించిరి.

— శత్రుఘ్నుండు కూలుట నిరుపుర రాక్షసులేగి రామచంద్రునకుఁ జెల్పుట. —

"ఓ మహారాజాధి రాజచంద్రా! రామచంద్రా! శత్రుఘ్నమహారాజ సహితులమై మేము యాగాశ్వమును రక్షించుచు. భూమియంతయుందిరిగి విక్రమాఢ్యులైన రాజులనెల్ల జయించి కానుకలుగొని, వారును సహాయులై వచ్చుచుండగా, మరలి యిచ్చటికివచ్చుచు, వాల్మీకాశ్రమ సమీపారణ్యముం బ్రవేశించి యందొక్కచో విడిసియుండగా, సర్వలక్షణములందును మిమ్ముఁబోలిన చంద్రకాంతుండొక్క బాలుం డొకఁడు సైంధవమును బంధించెను. మేము వాని దగ్గఱకుపోయి విచారింపగా, తాను యిరువు రన్నదమ్ములమనియు వందు తాను చిన్నవాఁడనియుం దన

పేరు కుశుండును తన యన్న పేరు లవకుమారుండు అనియు, తామిరువు రును జానకీదేవి పుత్రులనియు, తమకు వాల్మీకిమహర్షి గురుండై యుండియు, సక్రమముగా తమ వశంబును జొచ్చుటవలనను, జానకీ గట్టియున్న ముఖపట్టంబున లోకంబునందు నిమ్మహా నొరిఁగినవారలు లేనట్లు వ్రాయఁబడియున్నందున తన శక్తిం దెలియఁజేయుటకై హయంబును బంధించితి ననియు తనతో యుద్ధముఁజేసి జయించి కాని యశ్వమును గొని పోవలను గాదనియు, తాను దానిని విడుచుటలేదనియుం జెప్పిన వానికిని మన బలంబులకును, ఘోరంబైన యుద్ధము సంఘటిల్లెను. అనేక రాజులును రాక్షసులును, బాలుండైన యా కుశుని గెలువఁజాలక యతనిచే నోడిపోయిరి, కడపట శత్రుఘ్న మహారాజు వానిని మూర్ఛి తునిం జేసి కట్టి రథంబుపై నిడుకొని తురంగంబుంగొని కొంత దూరము వచ్చినంత బలంబు లచ్చట నిలిచెను.

అంతట పట్టుపడిన యా కుశుని యన్న లవాభిధానుండు తన తమ్ముని మేము పట్టుకొనుట నెట్లో యెఱింగి వానిని విడిపించుకొని పోవుటకును వారు బంధించిన యాగాశ్వమును మరల గొనిపోవుటకును వచ్చి మన బలములం దాకిన మన సైన్యమునకును వానికిని మహాఘోర సంగరము వాటిల్లెను. ఆయుద్ధములో పేరొందిన సేనాపతులును వీరభటుల కాయములును నసంఖ్యములైన సైన్యములును హతంబయ్యెను, పిమ్మట నెవ్వరును మహాశక్తియుతుండగు నబ్బాలకుని జయింపలేక పోవుటం గాంచి మన శత్రుఘ్న మహారాజు వానితో యుద్ధమునకుఁ దొడరి భయంకరముగా కొంతసేపు పోరాడి, తుద యాలవునివలన ప్రయోగింపఁబడిన యొక మహాశక్తివలన శత్రుఘ్న మహారాజు సత్వహీనుండై నేలఁగూలెను. పిమ్మట హతశేషమగు బలంబా చిన్నవానితో పోరాడుచుండగా నీవృత్తాంతమును తమకు దెలిగించుటకై మేము యిటు పురమునకు నంబర మార్గమున నిచ్చోటికి వచ్చినారము. యిప్పటికి లవకుమారుండు ఎదిరించిన దళంబులం ద్రుంచి తమ్ముని విడిపించుకొని మన హయరాజం బును బట్టుకొనిపోయి యుండును. ఇంక దేవరవారు కర్తవ్యాంశమును నిశ్చయింపవలయును'' అని విన్నవించిరి.

— * శత్రుఘ్నుని పాటునకు రామచంద్రుండు చింతించుట. * —

రాక్షసభటులు యిట్లు చెప్పగానే శ్రీరామచంద్రుండు విస్మయా

మహాచిత్తుండై తమ్ముని మరణంబున కెంతయుం జింతించి, తనవలెనే దుఃఖాక్రాంతులైన భరతలక్ష్మణులం జూచి తమ్ములారా! వింటిరిగదా! మన శత్రుఘ్నుండు సామాన్యుఁడా? అట్టివంటి వానినిఁ గూల్చిన బాలకులెట్టివారన వలయును! ఇది విపరీతమైన విషయముగాదా? ఆ యిరువురు చిన్నవాండ్రు నెవ్వరై యుందురు? తమ జనని జానకియని చెప్పిరని యీ రాక్షసులు పలుకుచున్నారు. ఇట్లనుటచే యిపుడు జ్ఞప్తికివచ్చుచున్నది, ఆకుమారులిరువురును నొకవేళ సీతకు కొడుకులై యుండుదురేమో లక్ష్మణా! నీవు మీవదిన నరణ్యమున విడిచివచ్చితివి గదా? అపుడు ధరాసుత గర్భవతిగా యుండెను. నీవు విడిచివచ్చి నంతటనెట్లయినను దుష్టమృగంబుల వాతఁబడక తప్పించుకొని వాల్మీకాశ్రమముఁ జేరి యచట యాకుమారులంగనిన దేమో. ఆ బాలకులు తమ తండ్రి వాల్మీకి యని పలుకుటకదియ కారణమైయుండును. వాల్మీకిమహర్షి చిన్ననాఁటనుండి పెంచి విద్యాబుద్ధులు కఱపిన కారణమున బాలకులతఁడే తండ్రియని భావించి యుందురు. ఇపుడు గొప్ప సందిగ్ధ మేర్పడినది. యజ్ఞదీక్షఁబూని భూప్రదక్షిణార్థము విడువఁబడిన తురంగము బాలకులనే పట్టుకొనెను, అసహాయ శూరులయిన పలువురు మహావీరులుననేకాక్షౌహిణుల సైన్యములును, నిరువురు పసివాండ్రచే హతంబయ్యెను. లవణాదులం గూల్చిన పరాక్రమవంతుండైన మన తమ్ముండును గూలెను. తలంపగా నాబుద్ధికెంతయు నాశ్చర్యము కలుగుచున్నది. అయ్యో! శత్రుఘ్నునివంటి తమ్ముని గోల్పోవుటకొఱకే నేను యాగముఁ జేయుటకు యత్నించితిఁ గాబోలు అసహాయ శూరులైన యాచిన్నవాండ్రెవ్వరో మనము కనుంగొన వలసినదియు పూనిన యాగమును సంపూర్ణ మొనరింపవలసినదియు ముఖ్య కర్తవ్యమైయున్నను, మన తమ్ముండిల్లుటఁగలన నన్నియు వ్యర్థంబులుగాఁ దోఁచుచున్నవి" యని విషాదంబులెంతయు నతిశయింపఁగా బలుకుచున్న తమ యన్న పలుకులు వినుచున్న లక్ష్మణ భరతులును దుఃఖాతిరేకంబున తలలువాంచి వగచుచుండిరి. అపుడు వసిష్ఠాదులైన గురువులును, సుమంత్రాది మంత్రులును, దుఃఖోపశమనము గావింపఁ దొడఁగిరి. వసిష్ఠుండు రామచంద్రునింజూచి "రఘుకులవల్లభా! సామాన్యజనులవలె సర్వధర్మములు నెఱింగిన నీవును తమ్ముండు గూలెనని దుఃఖింపఁదగునా? ఇది

వీరులయిన మీవంటి క్షత్రియులకు ననుచితము కానేరదు. యుద్ధమున వరులు మాత్రమే మరణింతురా? ఇట్లు చింతించుట వివేకుల లక్షణము గాదు. ధైర్యమువహించి రాజనీతినెంచి కర్తవ్యంబునుగూర్చి యాలోచింపుము. ఇప్పుడు నీవు యజ్ఞదీక్షం బూనియున్నావు. ఎవ్విధముననైనను కష్టములనొందినదైన యత్నించిన కార్యమును నెరవేర్పక తీఱవలయును. అలాగుచేయక యాగనియమమునకు భంగము వాటిల్లెనేని దేశమునకును ప్రజలకును మనకును కీడువాటిల్లుట తథ్యము. కావున విరక్తి వర్జించి తగినవారిని బంపి యాబాలకులచే పట్టువడియున్న మన సవనాశ్వమునుబట్టి తెప్పించి యజ్ఞకార్యమును నెరవేర్చి దిగంత విశ్రాంతంబైన కీర్తి భాజనుండవు గమ్ము. మఱియొక విధంబున యోజింపవల" దని బోధించెను. మంత్రులు బంధువులు మొదలగువారును నటులనే పలికిరి. ఇట్లు గురుబంధు మిత్రామాత్య జనంబులచే బోధితుండై రఘుకుల శేఖరుండు మనంబున బడలిక విడిచికొని యాలోచించి తమ్ముండైన లక్ష్మణుం జూచి యితనితో నిట్లనియె.

—• రామచంద్రుండు సవనాశ్వముం దెచ్చుటకు లక్ష్మణుం బంపుట •—

"అనుజా! సుమిత్రాకుమారా! మన గురుప్రముఖులు చెప్పినట్లు చేయవలసినది మనకు విధియైయున్నది. ఆసవనాశ్వముం గొనివచ్చిన గాని యాగము జరుపుటకు వలనుగాదు. దానిని బంధించిన బాలురన్ననో యత్యంత మహిమాఢ్యులుగ నున్నట్లు తోచుచున్నది. కనుక నీవు సుగ్రీవాంగద హనుమజ్జాంబవదాదులైన వానరులను వారి బలంబులను, విభీషణ ప్రముఖుల రాక్షస బలంబులను, రాజులను, వారిసైన్యములను వెంటగొని యచ్చోటికేగి యా బాలకుల నిర్జించి మన హయంబును శీఘ్రముగా గొనిరమ్ము. సాధ్యమైయుండెనా? బాలకులంబట్టి తెమ్ము. మొదటనే త్వరపడక వారివలన వృత్తాంతముం దెలిసికొనుము. ఒకవేళ సీత బ్రతికియేయుండి యాకుమారులు నవనిజకే కలిగినవారేమో బాగుగా నెఱుంగుము, వారు ధరజాసుతులే యని దృఢముగా తోచినచో యా యిరువురివలనను మైథిలి వృత్తాంతమును, ఉన్నచోటును వివరముగా నడిగి తెలిసికొని యర్భకుల నిచ్చటి కెటులనైనను తోడ్కొనిరమ్ము. పిమ్మట జానకిని రప్పించుటకు తగిన ప్రయత్నమొనరించి యాసాధ్విని రప్పించి, భార్యాసహితుండనై క్రమప్రకా

రము యాగమొనర్చి సంపూర్ణము గావించెదను. ఇంక నాలస్యముం జేయక ప్రయాణమగు’’ మని యనుజ్ఞ యొసంగిన, వసిష్ఠాదులును, “రామానుజా! నీయన్న చెప్పిన చొప్పున గావించి యతండు యత్నించిన యాగము పూర్ణమగునట్లు చేయు’’మని చెప్పిరి, లక్ష్మణుండు సన్నయాజ్ఞను శిరసావహించి ప్రయాణంబయ్యెను.

సౌమిత్రి సర్వ సన్నాహములు నతిరయంబునఁ జేయించి వనచరాసుర నరసేనా సమేతుండై వీరాగ్రేసరులైన వానర యోధులును, రాక్షస వీరులును, పరాక్రమవంతులైన రాజులును కూడివచ్చుచుండగా ప్రయాణభేరిని వ్రేయించి కాంచన స్యందనారూఢుండై చనుదెంచి కొలువు మందిర ద్వారమున రథంబు డిగ్గిపోయి గురుజనంబులకును అన్నలైన రామచంద్ర భరతులకును మ్రొక్కి వారి యాశీర్వాదంబులు గైకొని వెలువడి మిగుల నరథం బారోహించి పయనంబు సాగించెను.

— సౌమిత్రి సరస్వతీ నదీతీరంబున కరిగి విడియుట. —

ఈలాగున త్వరిత గమనంబున దళంబుల నడిపించుకొనుచు రామానుజుండు పోయిపోయి సరస్వతీ నదీతీరంబుఁ జేరి యప్పటికి సూర్యోదయం బగుటయు నచ్చోట కాలకృత్యములం దీర్చుకొనుటకై నిలిచి సైన్యములను నయితము నిలువ నియమించెను.

ఇచ్చటి వృత్తాంత మిట్లుండ నట పౌలికలను లవకుమారుండు శత్రుఘ్నుండు కూలుటయు మిగుల సంతోషమునొంది పిమ్మట నెదిరించిన యల్పబలంబులను సంహరించి యెదురులేనివాఁడై తమ్ముని వెదకుచు జనియొకచోట తేరుపై బంధితుండై యున్న కుశకుమారుంజూచి సంతసించి చేరఁబోయి బిరబిర వాని కట్లువిప్పిన నతండు ప్రమోదంబును బొంది జరిగిన వృత్తాంతమంతయుం దన యన్నతో చెప్పిన యతండును పిమ్మట తనవలన జరుపఁబడిన సమాచారమంతయును నతనితో చెప్పెను. ఈ ప్రకారమా యన్నదమ్ము లిరువురును నొకరి వృత్తాంతము నొకరు నొకరు తెలుపుకొని యుత్సాహ మతిశయింపగా నట నొక చెట్టునకుఁ గట్టియున్న యాగాశ్వమును బట్టుకొని దానిని వెంటఁగొని యిరువురును యుద్ధభూమిని దాటి శ్రమపరిహారార్థముగా నొక్కెడ నెవ్వరు రావని సమీపమున గుఱ్ఱము వృక్షమునకు బంధించి కూర్చుండి తాము తాము గావించిన యుద్ధప్రకారమునుగూర్చి ప్రసంగించుకొనుచుండిరి.

అట్టిమొద లక్ష్మణుండు నదీతీరమున కాల్యక్రియలు దీర్చుకొని రథము నారోహించి సైన్యములం గూడి వేగముగా నరుదెంచి యుద్ధభూమిని సమీపించి దిశ లద్రువగా భయంకరముగ రణభేరిని మ్రోగింపించెను. ఆమహానాదంబు వినవచ్చుటయు లవకుమారుండు తన యనుజునిం గాంచి "తమ్ముఁడా! ఇప్పటికి యుద్ధము ముగిసినదని తలంచితిమి గాని యది పొరబాటు. ఇంకను గొప్పసంగరము జరుగునట్లున్నది, రణభేరి నాదమును వినుచున్నావుగదా! చూడుము. అదిగో కెందూళి పెల్లుగా లేగుచున్నది. దానింబట్టి యోజింపగా మనతోడ కయ్యమునకై గొప్ప సైన్యము వచ్చుచున్నట్లు కనుపట్టుచున్నది. ఇచ్చోట శత్రుఘ్నుండు పడినంతట హతశేషు లెవ్వరో తమ పురంబున కేగి జరిగిన విధము నెఱింగించి పెండియు గొప్ప సైన్యము వచ్చునట్లు చేసియుందురు. ఇపుడు తళంబులం గొనివచ్చు నాయకుం డెట్టివాఁడో తెలియదు ఎవఁడైననేమి! యిటువంటి సైన్యములు వేయివచ్చినను, మనము వెఱతుమా? భయమొందవలసినది లేదుగాని, ఒకమాట మాత్రము నీకు చెప్పవలసియున్నది, ఏమనఁగా నీవు మిగుల హెచ్చరికగలిగి యుండవలెను. నేను కయ్యమునకు సంసిద్ధుండనయ్యెద, నీవన్ననో నావెనుకనే శరశరాసనహస్తుండవై సహాయంబుగా నిలిచి కనుచుండుము. ఇంతమాత్రము నీవు చేయుటచాలును. వచ్చిన సైన్యమును, సైన్యాధిపతులను, మహాస్త్రకాండములో నేను ధ్వంసముఁ జేసెద" ననిచెప్పిన కుశకుమారుండు తన యన్న చెప్పినట్లు చేయువాఁడై సన్నద్ధుండై యుండెను. అంతలో నసంఖ్యాకమైన వానర రాక్షసబలంబు లరుదెంచి తత్పూర్వము సమరము జరిగిన చోటున కించుక యెడముగా హయమును బంధించి నిలిచియున్న సీతాసుతుల సమీపించెను.

— నీలాది వానరులు కుశలవులతో పోరుట. —

అటుల చేరవచ్చి ధైర్యముతో కోదండహస్తులై నిలిచియున్న యాబాలకులం గని సేనాపతిగా నుండిన నీలుండు ముందుండి చెంత కరుదెంచి "ఓరి బాలకులారా! మీరీ యాగాశ్వము నేల బంధించితిరి? అంతియగాక మహాశూరులైన నాయకులను, శత్రుఘ్న మహారాజును బడఁగూల్చినారు. గొప్పనేర మొనరించితిరి, ఇప్పటికైనను బుద్ధి తెచ్చుకొని హయంబును విడిచిపెట్టుండు, లేనిచో మిమ్ము యమసదనంబున కతిథు

లంజేయుదు" ననిన యాతనిపలుకులువిని వింతగాయుండెడి వనచరసైన్యమును తత్పూర్వమెఱుంగని వారగుటచేమూఁది యాశ్చర్యమొందె. యా బాలులలో పెద్దవాఁడు తన తమ్మునితో నిట్లనియె.

"సోదరా! ఈకోతుల గుంపులం జూడుము. మనుష్యులవలెమాటలాడుచు యుద్ధముచేయుటకై వచ్చియున్నవి. ఆ రామచంద్రుండు వనంబులనుండు కోతులను దెప్పించి వానికి మాటలును, మఱియు సమర ప్రకారమును నేర్పించి తనయొద్ద నుంచుకొని యున్నాఁడు కాఁబోలు ఇపుడా వానరములను మనతో పోరుటకై పంపినాఁడు. ఏమేమివిచిత్రములు జరుగునో చూతముగాక" యని పలికిన నీలుఁ జూచి "ఓయి వానరుఁడా! నిన్నుచూడ నాకెంతయు నవ్వుబుట్టుచున్నది నాతోడ నీవేనా యుద్ధముఁజేయువాఁడవు. ఒక్క బాణముననే నీయుసురుఁబగొందును గాని కోతుడను చంపరాదని చెప్పగా వినియున్నాను, తత్కారణమున నింత తడవు నీవు మాటలాడుచున్నావు. ఇంక నేదైనం బలికితివేని యానియమమును సయితము పాటింపక ప్రాణంబులు గొందుంజుమీ!" యనిన యావానర శ్రేష్ఠుఁడలుక నొంది "ఆలాగా! నీకు యింత గర్వమా!" యని యొకగండశిలంగొని లవకుమారుని శిరంబుపై వైచెను అవుడు కుశుండు తటాలున శరము ప్రయోగించి దానిని పొడిగావించెను. అంతట నీలునకును, లవకుమారునకు ఘోరమైన సంగరము ప్రవర్తిల్లి కొంత తడవు నిరువురుం బోరాడినంత నొక్క శరఘాతంబుచే నీలుండు మూర్ఛిల్లెను.

అంగదుం డావిధంబుఁగని వానర బలంబెల్లం గదియించి జానకీనందనులు శ్రీరామచంద్రునియాకారముగలవారై యుండుట కాశ్చర్యముఁ జెందుచు గదాహస్తుండై తానును వారిమీఁది కురికెను. అవుడు జానకీనందనులపై వానరు లొక్కమొగి తరు పాషాణవర్షంబులు గురియుచుండ కుశుండు వానినన్నింటి నెగరునట్లు కొట్టుచు తరువరుల ఖండముఁ జేయుటయు, లవుండు గదాహస్తుండై గదిసిన యంగదునితో భయంకరముగా సమరము నొనరించుట కారంభించెను. అన్నదమ్ము లిరువురును నీ ప్రకారముగా వనచరబలంబులం జెరచి ధ్వంసముఁ జేయుచుండ ననేకులు వానరులు నేలకొరిగిరి. రక్తము ప్రవాహంబై పాఱఁదొడంగెను. ఆయుద్ధము చూపఱులకు భయంకరంబై కనుపట్టుచుండెను. అంగదుండు

విజృంభించి రోషం బినుమడింప గదాయుధంబును గిరిగిరం ద్రిప్పి లవకు మీఁదికి వ్రేసిన చతురుండైన యాతండు గదవ్రేటును నేర్పునఁ దప్పించు కొని యొక్క యుగ్రాస్త్రమును గూర్చి యురంబుదాఁక నేయుటయు నంగ దుండు తచ్ఛరఘాతమునకు నిలువఁజాలం మూర్ఛిల్లి క్రిందబడెను.

పిమ్మట హనుమజ్జాంబవ దాదియోధులును బలంబులుం గదియు టయు జాత్యగ్ర చరవాసుల నందఱను మూర్ఛాక్రాంతులం జేసి రాక్షస బలంబుల నుగ్గాడి వానరుల హతముగావించి సమగ భూమిభూతకోటికి విలాస విహారస్థలముగా నొనరించెను. ఇట్లు కీశాసుర సైన్యములు ధ్వం సమగుట జూచి రాజసమాహా ప్రవృత్తుండైన సౌమిత్రి బాలకులకు తీ వింతనొంది తేకుడాయుఁ దోలించి యాకుమారులం జూచి, వారలించు కయు భేదములేక యయోధ్యానాథుండైన రఘువల్లభునివలె నుండు టయు సంశయాకుల మానసుండై తనలో "ఏమీ! ఈ యర్భకు లిరు వురును మాయన్న పోలికం గలిగి యించుకయు భేదములేక కనుపట్టుచు న్నారు. వీరు జానకీదేవికిం గలిగినవారేమైయుందురా! నేను మావ దినగారిని తోడ్కొనివచ్చి యిచ్చటి యరణ్యమందే విడిచిపోయితిని. నేను విడిచిన చోటికి వాల్మీకాశ్రమము సమీపముగానుండెను కాఁబోలు. ఒకవేళ జనకనందన నేనుపోయిన తరువాత దిక్కుగాన ఘోరమృగ ముల బారింబడక తప్పించుకొని యేడ్చుచు వాల్మీకి యాశ్రమమునకుం

—* లవకుశులంగని సౌమిత్రి సందేహించుట. *—

చేరియుండునా! పావనుండైన యామునివరుండా వృత్తాంతము నెఱింగి కనికరించి తనయొద్ద నుంచుకొని సంరక్షించుచుండవచ్చును. ఆమె గర్భవతిగా నుండినదిగాదా! పిమ్మట నయ్యాశ్రమమందే మునివరుని యానతినివచ్చిన మునికన్నెల సహాయంబున బ్రసవించి యుండవచ్చునని తోఁచుచున్నది. కాని మఱియొక సంశయము కలుగుచున్నది నేను తలంచినట్లు ధరాసుత బ్రతికియుండి వాల్మీకి యాశ్రమంబుఁ జేరి యచట బ్రసవించియేయున్న నొకల నొక కుమారుండు మాత్రమే గదా కలిగి యుండవలయును. ఇరువురెట్లు కలిగిరి! ఇటులుగా భావించుటకు వీరు తామిరువురు నన్నదమ్ములమనియు జానకీనందనుల మనియుం బలికిరి గదా! ఇదియెట్లు పొసఁగును! వేఱువేఱు గర్భజాతులైనవారని చెప్పుట కిది విరోధముగా తోఁచుచున్నది. సాధారణముగా లోకములో కొం

తఱి స్త్రీల కిరువురు బిడ్డలు కలుగుటయుం గలదు గాన భూసుతకే యర్భకులిరువురుం గలిగిరేమో! ఎట్లు విశ్వసించుటకును దృఢమైనపద్ధతి పొడకట్టకున్నది.

ఇది యట్లుండగా, ఏలనో కాని చూచినది మొదలు నామనంబున నీకుమారకుల యందొక విధమైన ప్రేమ యంకురించి, నన్ను సంగరాపేక్షా విముఖుని జేయుచున్నది. ఇట్టుల కలుగుటకు కారణమేమై యుండును? అడిగిన వీరు తామిదివఱకు నడిగినవారితో జెప్పినట్లే చెప్పెదరు. అటుమీఁద నేమియుం దెలియఁబోవునది లేదు. వీరితో యుద్ధముఁ జేయుటకు నామనం బొల్లకున్నది ఏమిచేయుదును! కానిమ్ము మొదట వీరి వృత్తాంతమును విచారించి తెలిసికొని యంతట కర్తవ్యమును నిశ్చయించెదఁగాక" యని యెంచి లక్ష్మణుండు లవకుశులం జూచి శాంతముగా నిట్లని ప్రశ్నించెను.

— సౌమిత్రి కుశలవుల వృత్తాంతంబును విచారించుట. —

"బాలకులారా! మిమ్ముచూడగా రాజకుమారుల లక్షణములు కనఁబడుచున్నవి. మీ వేషములన్ననో మునిపుత్రుల చందమును సూచించుచున్నవి. ఆలోచింపగా బ్రాహ్మణపుత్రులై యుంటిరేని యిట్టివంటి విక్రమమును యుద్ధముఁజేయు నేర్పునుంగలిగి యుండజాలరు. మిమ్ము చూడగా నాలో సందేహము పొడముచున్నది. మీ వృత్తాంతముం దెలుపుఁ"డని యడిగెను.

సంగరమునకై వచ్చినవాఁడు యుద్ధముఁ జేయుటను మాని క్రోధరహితమాయిన ముఖలక్షణములతో తమ్ముఁగూర్చి విచారించుచున్నవాఁడును, మహారాజ చిహ్నంబులతో నొప్పుచున్నవాఁడును, తేజోవంతుఁడును నైన రామానుజునిఁ జూచి, యతం డడిగిన మాటలువిని లవకుశులాశ్చర్యముం జెంది యొకరి మొగంబు నొకరుచూచుకొనఁ దొడంగిరి. అప్పుడు వారిలో పెద్దవాఁడైన లవకుమారుండా లక్ష్మణుం గని తనలో "ఇతం డెంతయును యోగ్యుఁడుగా కనుపట్టుచున్నాఁడు, అడిగినపుడు జవాబుఁ జెప్పకుండుట మంచిది కాదు" అని తలంచి సౌమిత్రితో నిట్లనియె.

అయ్యా! మమ్ము మునిపుత్రులము కామని తాము శంకించి పలుకుచున్నారు, గాని మేము మునికుమారులమే యని విన్నవించుచున్నాను. మాకు తండ్రి ఋషులందఱిలోనను సత్తముఁడని ప్రసిద్ధి

నొందిన వాల్మీకి మహాజనని జనకజ. మేమీవనంబులోని యాశ్రమమునందు వసించువారము. మాగురుండిపు డాశ్రమమునందు లేఁడు. కార్యార్థియై యెచ్చటికో పోయియున్నాఁడు. మేము యిరువురము నన్నదమ్ములము. మాలో నేను పెద్దవాఁడను. ఎవఁడో యయోధ్యాపతియైన రామచంద్రుండనురాజు హయమేధంబుఁ జేయు నెంచి తురంగమును విడిచెనఁట. ఆగుఱ్ఱము మావనంబునకు వచ్చినది. నాతమ్ముఁడుచూచి దాని ముఖపట్టమున, "ప్రతాపవంతుఁ డెవండేనియుం గలిగియుండిన చో నీ యశ్వము పడ్డగించి పట్టుకొని దాని సంరక్షణార్థము వచ్చుచున్న నాతమ్ముని జయింపవచ్చును. అట్టిశక్తికలుగ దేని పూజించి గోడిగనువిడిచి కానుక లర్పింపవలయు" నని వ్రాయఁబడి యుండుటం జూచుకొని "బలా! ఆ రామచంద్రుం డంతటివాఁడా? అతనిని మించువారీ జగంబున లేరా? మదీయ సామర్థ్యంబు నెఱింగించి యతండు తలంచినట్లుగా లోకమున నసహాయ శూరులైనవా రెందఱో కలరని తోఁచునట్లు చేసెదఁగాక" యని తలంచి యశ్వమును బట్టుకొని బంధించెను.

అంతట తత్రక్షణార్థముగా వెంటవచ్చిన మహావాహినీ సహితుడగు శత్రుఘ్నరాజునకును, నాతమ్మునకును ఘోరయుద్ధము జరిగెను. అందు బలంబులును సేనానాయకులును లెక్కింప రానంతలు నాయనుజునిచే మడిసిరి. పిమ్మట శత్రుఘ్నరాజు నాతమ్ముని మూర్ఛనొందించి తన రథంబుపైఁ బెట్టి కట్టించి, వానిచే బంధింపఁబడియున్న యశ్వమును విడిపించుకొని పోవుచున్న తద్వృత్తాంతమును నే నెఱింగివచ్చి యుద్ధంబున బలంబులం జాల మార మొనరించి శత్రుఘ్నరాజుం గూల్చి, నాతమ్ముని విడిపించుకొని యాగాశ్వముం గొని యిటకరుదెంచి శ్రమాపనోదనార్థము కూర్చుండియుండగా, తద్వృత్తాంతము మెల్లో నెఱింగి రామచంద్రభూజాని వెండియు నిపుడు పంపిన మహాసైన్యమును. వానరరాక్షస బలంబులం బంపెను. మేమిరువురము నిపుడా బలంబులందు చాలవఱకును నాశనం బొనరించిన మమ్మునెదిరించి సేనానాయకులు పెక్కండ్రను నిర్జీవులం గావించినారము. ఇంతలో సైన్యనాయకత్వము వహించి మీరువచ్చితిరి కాని అయినను, తక్కినవారివలె యుద్ధోద్రేకమును జూపక శాంతముగా మా సమాచారము నడిగితిరి, మీరును రామచంద్రుని సహాయముగానే వచ్చినవారేకదా! ఈ వృత్తాంతమంతయును మీకును దలిసియే

యుండుము, ఎఱింగియున్న దైనను మమ్ము నడిగినట్టిగాన జవాబు చెప్పకుం
డుట యుక్తము కాదనియెంచి, మొదటనుండియు సర్వమును మీకు తెలి
యఁజెప్పితివాఁడను, ఓరాజపుత్రకా! ఆ రామచంద్రుండేగాని దేవేంద్ర
ముఖ్యులైన వేల్పులుగాని మఱిమెవ్వరువచ్చినను; మేము బాణాస్త్ర
మును విడువకొల్లము సామర్థ్యంబు కలిగియున్నచో మాతోఁ గొట్లాడి
జయించికొని పోవచ్చును. ఇది తప్ప గుఱ్ఱముం గొంపోవుటకు వేఱు
సమపాయముగలుగదు. గుఱ్ఱముం గొనిపోవు తలంపున మాతో సమ
రముఁజేయుటకై వచ్చిన వారయ్యు మీరు యుద్ధము చేయకుండుట
చూడగా మాకెంతయు నాశ్చర్యకరంబైయున్నది. మీరు యిట్లు మంచి
మాటలాడి మమ్ము బేలుపుచ్చి హాయంబునుగొని చనుటకెంచి యుండెద
రేమో యని తోఁచుచున్నది. ఒకవేళ నట్టుల నెంచినచో ప్రయో
జనముగలుగదు. ఇటువంటిమాటలచే మేము మోసపోయెడి వారము
కాము. శౌర్యముగలదేని మాతోడ యుద్ధమునకుఁ గడంగుఁడు ఇంతి
యకాని వేఱుమాటలేల" యని చెప్పెను.

వసిష్ఠాంశుడైన లవకుమారుండు చెప్పిన గంభీరోక్తులను విని సుమి
త్రాత్మజుండు, వాని ధైర్యమునకు నెంతయు నచ్చెరువుబొంది యాత్మగతం
బున నిట్టియు సంశయం బొదవయుండగా "వీరు బాలురును జానకీనంద
నుల మనుచున్నారు. తండ్రి వాల్మీకియఁట. ఇదియెట్లు పొసఁగును?
గర్భవతియైన జనకరాజనందన బ్రతికియుండి వాల్మీకి వనంబులో వీరిం
గని నదియో, లేక వాల్మీకికి జానకియను పేరుగల భార్యయుండి
యామెకుఁ బుట్టిరో వివరము తెలియకున్నది, పిల్లనిఁగాక భూజాత యెట
వుగంగని యుండునా? దైవమహిమచే యమడలుగా జనించినను వీరు
జన్మించి యుండవచ్చును, వీరు తాము మునిపుత్రుల మనుచున్నారుగాని
తాపసినందనులైన వారికిటువంటి రాజలక్షణములు కలిగియుండునా?
అంతమాత్రమే కాదు సుందరమైనను భేదములేక వీరు తీరు రామ
చంద్రునిం బోలియున్నారు. గొప్ప సందేహమేర్పడినది. దీనికేమి చేయ
వచ్చును? త్వరపడి యుద్ధమునకుఁగడంగక వాల్మీకాశ్రమంబున కేగి
తెలిసికొనిపోయి, సీత బ్రతికియున్నదో లేదో, వీరు సీతాసుతులౌదురో
కారో, ముందుగా తెలిసికొని పిమ్మట కర్తవ్యమును గురించి
యాలోచింపవచ్చును, కాని యట్టుల చేయుటకువలను గాకయున్నది.

అన్న యిట్టుల చేయవలసినదని యాజ్ఞనొసంగి యుండలేదు. రఘువరుని యాజ్ఞ లేని కార్యమును సాహసించి చేయకూడదు. అదిగొప్ప నేరముగా నెంచును, కావున నీయాలోచన సరికాదు. ఇంక చేయందగిన రీతియెట్లు? శిశువులతో పోరాడవలసినదే కాని వేఱు మార్గములేదు. మంచి మాటలతో వీరు గుఱ్ఱంబును విడిచిపెట్టునట్లు తోఁచకున్నది. బాలకులైన వీరితో సంగర మొనరింపఁగూడదని తలంచిమానినచో నవరాశ్వమేధుల కెక్కుడను? మాటలతో లోఁబడి యీయర్భకులు విడిచిపెట్టుదురనుటకల్ల. ఏది యెట్లుండినను, రాఘవేశ్వరుం జేరి ననుజ్ఞ చేసెనో, యాప్రకారము జరిగించవలసినది విధియైయున్నది” అని తలఁచి మఱియుం గొంచెము మొదట మంచిగా చెప్పదలంచి లక్ష్మణుం డతనితో నిట్లనియె.

“కుమారకులారా! మీతల్లిదండ్రు లెవ్వరు? ఎచట వసించెదరు? మీనామంబు లెవ్వి? తెలియఁజెలుపుఁడు” అనిన నతిస్పూర్ణ శుభలక్షణ శోభితుండైన యా మహానుభావుని తేజంబును పొంకమునుం జూచి లవుండు తనలో నమ్మహామహునికి జవాబుఁ జెప్పఁదలంచి ప్రాజ్ఞభావముగలవాఁడై “శ్రీరామచంద్రా! మేము జానకీ సుతులము వాల్మీకిముని మాకు తండ్రి యమ్మహాత్ముఁడే మాకు విద్యాగురుండు ఇచ్చటికిఁ గొంతదూరమున నుండెడి యాదియాశ్రమము మానివాసస్థలంబని చెప్పెను. అప్పుడు బాలకులు సీతాసుతులుగానే యుండవచ్చునని యెంచి, నేటిలనో జానకీదేవి వాల్మీకాశ్రమమునుఁ జేరి జీవించి సుఖముగానే యున్నదనియు, నయ్యోగవృద్ధ బాలకులను నామెకుఁగలిగినవారే యనియు వ్యథముగాఁ దోఁచెను కాని, అయినను, సతినికా తలంపును పూర్వవత్తు మొనరించుటకు మఱియొకటి యడ్డమువచ్చుచుండెను ఏమనగా, యా బాలుఁడు వాల్మీకి తనకు తండ్రి యనుటచే, జానకియును పీడ కలదిన్నైన రామునిపత్ని యొకర్తుకయుండి యామెకు వాఁడుకలిగి యుండవచ్చునను యూహాయు వెనిని మనంబునకుం దట్టుచుండెను. ఇట్టి సందిగ్ధావస్థలో జిక్కువడి డోలాందోళిత మానసుండై కొంతతడవు యోచించి, తానా విషయమందలి యథార్థత్వము తెలియుఁగుటకది సమయముగాదని నేచేయునది లేక యప్పటికి కర్తవ్యమునుం దలఁచి, తాను మరలి యయోధ్యకరిగి యంతట తత్ప్రవృత్తాంతమును రాఘవేశ్వరునికి దెప్పి దుకసి యనుజ్ఞఁ

గ్గై కొనివచ్చి ధరానుశ వృత్తాంతము నగరముద్రను నడచి నిశ్చయముగల వాఁడై లవకుమారునింగని యిట్లనియె

— శత్రుఘ్నుండు లవునకు హితముం జెప్పుట. —

"బాలకా! నీవు చెప్పిన వృత్తాంతమును వినినంతట నా మనంబున సంతుష్టి కలిగినది. మీరు పసివారలగుటచే హానివృద్ధుల నెఱుంగక, మీకు నేనొక హితముం జెప్పఁ దలంచినాను. ఏమనగా వినుడు. అయోధ్యాపురాధిపతియు సూర్యకుల సుధార్ణవ చక్రవర్తి నామధేయుండును; సకల రాజన్యమకుట స్థగితానర్ఘ రత్నశోభా విరాజిత చరణ పంకేరుహ యుగళుండును సచ్చరిత్రాద్వితీయుఁడు జగద్విఖ్యాత శౌర్య ధైర్య గాంభీర్యాది లక్షణకలితుండును, దిగంత విశ్రాంత యశోవిలసితుండును, నైన రాఘవేశ్వరుండు యాగముఁ జేయఁ దలంచి తదర్థముగా భూప్రదక్షిణముఁ జేయుటకై విడిచినదియు జనుల సేనా పరిరక్షితమైనదియు, సకలరాజ నికరపూజితంబై సౌభాగ్యవతియైనదియునగు ముఖ్యాశ్వమును మీరు బంధించుటయు, శత్రువులైన వారికిఁ బెక్కండ్రకుం జనవుటయుం గేవల మవివేకమైన కృత్యము. ఇటువంటి సామర్థ్యము మీకెవ్వరికైన నిత్యము చిన్నతనమున నెవ్వరు పొగఁగను తెగించినది కాదు ఏది యెట్టిదైనను రాజాధిరాజైన రామచంద్రుండు ప్రతిష్ఠించిన కార్యమునకు భంగముఁ జేయఁ దలంచుట యుచితము కానేరదు. మీరు తెలియని కతన పసితనంపుపనిగా నెంచి యూరకుండఁ దలంచినాను. ఇది బుద్ధిమంతులైనవారు చేయవలసిన కార్యమగునా? ఎట్లును సైంధవముగుఱ్ఱముఁ గొనిపోవక విడువలేదుగాని, ఈ మూర్ఖత్వపు చేతవలన బాలురైన మీరు మీఁద ముప్పు వాటిల్లగలదు, మీవంటివారికి కీడుఁ గలిగించుటకు నా మనంబొప్పకున్నది, కావున సాంగోపాంగముగా చెప్పుచున్నాను. ఆ రామచంద్రుని మహిమను మీ రెఱుంగరు అగ్నిసాక్షిగా సంభవించిన సామాన్యుఁడైన రాజమాత్రుఁడని తలంచితిరి కాఁబోలు అతండు సాక్షాత్ పరబ్రహ్మస్వరూపుండని యెఱుంగుచుంగాను. విష్ణుస్వరూపుఁడు నారాచ ప్రకాశించున యతులిగ నేని లోకంబులు కంపించును బ్రహ్మరుద్రేంద్రాద్యమరులు సముతమం తల్లడిల్లుదురు, మూఁడు లోకములందును దశరథ నందనాగ్రణికి సాధ్యం చేయ్యనేరరుగదా. శత్రువులకు మృత్యుసముఁడును, సజ్జనులపాలిటి కల్పశాఖియునై వర్తించు పుణ్యస్వరూపుఁడు

అటువంటి జగన్మాత సచ్చరిత్రమును మొదల మీరు గావించినది మహాపరాధ
ముగాని యల్పమైనది కాదు. అయినను మీరు లర్భకులగుటచే మీతప్పు
లు మన్నించుచున్నాను. నాహితోక్తులువిని యీయాగాశ్వమును మరల నప్ప
గించి మీ యాశ్రమంబునకేగి యింకపై నిటువంటి కార్యములుచేయక
బుద్ధిమంతులరై మనుండు. ఇది యుత్తమపద్ధతి. తడవుచేయక శత్రుఘ్ను
నిటుకొనిరని ము, దానింగొని మేము శీఘ్రముగా నయోధ్యకుఁ బోవలసియు
న్నది" యని శాంతముగ మాటలతో చెప్పెను.

ఆమాటలంబెడ చెవింబెట్టి లవకుమారుండు రామానుజునితో
"రాజచంద్రా! ఏమాట చెప్పినను వినదగుగాని. యీయాగాశ్వమును విడు
మను పలుకును విననొల్లను మాతోడ జవరంబు నేసి మమ్ము గెలిచిననే
యది మీకు లభించును, ఇంతకు పూర్వము మీరు వచ్చిన విధంబును
గీతులును మేమెఱుంగని వారముగాము. అక్రమమైన పనిని మేమేది
యును చేయలేదు, మాతోడ పోరాడినవారు చేసినది నేరము కాని
మాది కాదు, అయ్యా! తద్విషయమై మీరింత సిద్ధియుం బొందవలదు
శక్తికల దేని యీయాగాశ్వముం గొనిపోవఁదలంచినచో మమ్ము జయించికొని
పోవచ్చును. లేదేని ఖిన్నులై పోవచ్చును, ఇదియు కృథమును తుది
మాట" యని గట్టిగా చెప్పెను.

— లక్ష్మణుండు లవకుశులతో యుద్ధముఁజేసి మూర్ఛిల్లుట. —

తత్పూర్వ మయోధ్యలో వసిష్ఠమహాముని తనకడకు వచ్చి
నపుడు, సీతాదేవి వాల్మీకాశ్రమమున పుత్రవతియై యామునీంద్రునిచే
పోషింపఁబడుచున్నదనుట నెఱింగించి తనలోని దుఃఖమును నివారించు
టయు ధరాసుత క్షేమవార్తవినుటయు విన్నంతట చింత తొలఁగుటయు
దాను తెలిసికొని యున్నందున యీకుమారులు వసిష్ఠుండు చెప్పినబాల
జానకీనందనులుగానే యుందురేమోయని శంకించి యుద్ధముఁజేయనొల్లక
మంచిమాటలతో సంభాషించుచున్న సౌమిత్రి లవకుమారుండు తన పలు
కులాదరింపక చెప్పిన గర్వోక్తులు విన్నంతట, దైవతంత్రబద్ధుడై తన
మొదటియు తలంపును మఱచినవాఁడై, మహాకోపమునుజెంది "ఆహా!
అలాగా! ఇంతటి గర్వమా! మీముఖంబులం గాంచెద "నవి పాలికి పండ్లు
గొఱుకుచు కన్నులెఱ్ఱనైన తామర రేకులంబోలె రక్తవర్ణముం దాల్ప, సేనా
పతులంజేరి "రండోయి! వీరు మంచిమాటలం దెలియంగాంచు వారలుగా

తోఁచలేదు. శీఘ్రముముగా చుట్టుముట్టి పట్టుకొనుఁడు. అంధింపుఁడు సాధ్యముగా దేని రొయింపుఁ"డని యాజ్ఞాపించెను.

అటుల చెప్పగానే సంసిద్ధులై యున్న దానవులను, రాజులును రాక్షసులనుం జేరవచ్చి యా కుమారులం బట్టుకొని బంధించుటకు బ్రయత్నించుటయు వారువారికి లోఁబడక మహాశౌర్యముతో నానావిధంబులైన తీవ్ర బాణంబులు పరగించి మించిడాయవచ్చిన బలంబులం జీకాకుపఱచి, పదాతులం జదియఁ జేసియు, రథముతోడ సారథిం గూల్చి చేసియు సారథులం జంపియు హయంబులంబొరి గొనియు, వారణంబులం గడపియుఁ నాశ్వికులందు నిమియు, మారిబనలిన తెఱంగున సైన్యములు ఛిన్నాభిన్నంబు లొనరించిసింహనాదంబులు గావింపుచు, సింగపు పిల్లలం బోలె చూచువార లాశ్చర్యమొంద, నరవానరదనుజనాయకులం బెక్కం డ్రనుక్కడించుటయు, సుమిత్రానందనుండు వారి సామర్థ్యంబున కచ్చెరువుఁజెంది రయంబున తన రథంబును వారిని డాయఁదోలించి బహుతర భల్లంబులుపరగించుఁడు. నబ్బాలకులు నరకుసేయక యత్యమోఘంబులైన భయంకర రాసురులనే వడంచి నేలఁగూల్చి దివ్యాస్త్రంచయంబుచే పోర బాలురు తల కనేసిన తద్బాణ పరంపరలు దాకులచే లవకుశులు యిదు పురును. క్షతగాత్రులై శరీరంబులు రక్తసిక్తంబులుగా నొప్ప నప్పరుమున మునిదత్త మహాస్త్రంబుల లక్ష్మణుండేయు సాయకంబులం దునియలు సేయుచు నొక్కఁడొక్కఁడు ముప్పదేసి ప్రజరంబులు సౌమిత్రిపైఁ బఱపిరి.

సౌమిత్రియు రక్తసిక్తాంగుఁడై బాలకుల మెచ్చుచునోచ్చంబులేని కడిమిం దొడరియైంద్రాగ్ని యమనిరృతి వారుణవాయు కుబేరేశానాన్యనామకంబులైన భల్లంబులుక్రమముగాఁబ్రయోగించియా బాలురంబడ నేయం జూచినఁలవకుశులు వెఱవక యా యాసాయకంబులచేతనే యాలక్ష్మణుని బాణములు విస్ఫారితములు గావించిరి. వెండియు సుమిత్రసుతుండుమహాశక్తి నేసినదాని నైంద్రాస్త్రముచే కుశుండు నడుమునే ఖండించివైచె,నంత మఱిమఱి కోపము మించుచుండ సౌమిత్రి రామాస్త్రమేసిన యత్యుగ్రంబైన యాబాణంబు మండుచు లవకుశులు తనపై నేయు నారాచంబుల నీరసంబు గావించి రాఁగని తల్లి రొయుసంగిన బాణమును లవుండు ప్రయోగించె, దానివలన నది ముక్తసత్వంబుగా నయ్యుమురువడి పెయిమైగాడిన

యాఘాతమునకు లవకుమారుండు నిలువఁజాలక యొక్కింత సోలి యంతన తెలివినొంది, వీరరసమూర్తియుంబోలె, యత్యుదగ్ర కోపాటోపంబున సంగమూర్తి త్రయ్యాత్మకంబైన సూర్యాస్త్రంబుంగొని సమంత్రకంబుగా లక్ష్మణునిపై నేసెను.

అద్భుతావహంబును, భయంకరమును, సద్యోతేజఃకలితం బునునగు సమ్మోహాస్త్రము చూపరులకు కండ్లు మిఱుమిట్లు గొలుపుచు విస్ఫు జ్వాల లెగయించుచుం దనపై వచ్చుటంజూచి లక్ష్మణుండు దనకడ దివ్యాస్త్ర లు ప్రయోగించి దానినడంపఁ బ్రయత్నించిన యది నిష్ఫలంబులచే నద మరలక మహారభసంబున నేగుదెంచి యమ్మహావీరాగ్రేసరుని వక్షస్థ లంబుదాఁకెను. మహాక్రూరమైన యామహాస్త్రంబు తాఁకుటయు, లక్ష్మ ణుండు నిలువలేక తటాలున చేతనుండిన శరశరాసనంబులు జాఱవిడిచి యరదంబుపైఁగూలెను, సౌమిత్రి యెపుడుపడియెనో యుత్తరక్షణంబున నబ్బాణకోల నదిరి నిలులేక హాహాకారము లొనరించుచు మిగిలిన బలం బులు వెనుకకుఁదిరిగి యయోధ్యామార్గంబుంబట్టెను. సేనాపతులు లేక పోవుటచే యాబలంబులు దిక్కులేనివై పాఱఁదొడంగెను.

తత్కాలంబుల, లవకుశులచే ప్రేటులుదిని నిలువలేక క్రిందఁబడి యుండిన సుగ్రీవాంగద హనుమజ్జాంబవదాదులు సమాశ్వసించుకొని మెల్ల గాలేచి హతశేష బలంబులు మరలి చనుటంగని పోయి నిలువరించి యా వృత్తాంతము రఘువీరునకుం దెలియఁజేసి యెటుల నాజ్ఞాపించునో యా తీరునఁ జేయవలయుననెడి తలంపుగలవారై శీఘ్రగాములైన వానరులం గొందఱంబిలచి "మీరలయోధ్యకేగి రామచంద్రునకిచ్చోటి వృత్తాం తము నెఱింగఁజెప్పి కర్తవ్యం బేరీతిని నిర్ణయించునో యెఱింగి చనుదం" డని పనిచిరి.

ఆకపులు వాయువేగమున నంబరగాములై యయోధ్యాపురంబున కరిగి సముచితక్రమంబున రామచంద్రుని సభం బ్రవేశించి జానకీ జానికి సాష్టాంగ నమస్కృతులు గావించి దీనవదనులై జరిగిన విధంబును, సౌమిత్రి కూలుటయు, దళంబులు భగ్నమగుటయు, హతశేషులు కర్తవ్య ముతోఁపక భయభ్రాంతులై యుండుటయు విన్నవించి "దేవా! మాకే మి యనుజ్ఞ నొసంగెదవని యెఱింగుఁ" డని పలికి నిలిచిరి.

సౌమిత్రి పడెననుట వినగానే, తలపైఁబిడుగుపడినట్లుతోఁచి రామ

చంద్రుండు మితిలేని దుఃఖమునుపొంది యుత్సాహహీనుఁడు చరిత్రుని గుణం బులుం బేర్మియుం జేసిన కార్యములును, తనయందుఁగల భక్తియు, వడ వడియుం బేర్కొని బేర్కొని శోకింపఁదొడంగిన, భరతుండును దనయన్న చందముగనే దుఃఖాశ్రుప్రవాహంబులు జాఱనేయుచుండెను, సభలోని వారలంద ఱుం గన్నుల నీరిడి లక్ష్మణుండు పడుట కెంతయు విచారమును బొందు చుండిరి.

కొంత తడవునకు సుమంత్రాది మంత్రులును, పెద్దలైనవారును గూడి దశరథాత్మజు లకుపయుక్తోక్తులు పలికి దుఃఖోపశమనంబుఁ గావించి ధైర్యమును బురికొలిపి "రాఘవేశ్వరా! నీవు యజ్ఞదీక్షం బూనియున్నాఁ డవు. ఏది యైనను యత్నించిన కార్యమును విడువరాదు విడిచినచో మహాపాపమును, దేశమునకు కీడునుంగలుగును, కాఁబట్టి తగినచందంబు నాలోచించి మఖాశ్వమును దెప్పించి యత్నించిన యాగమును సంపూర్ణ మును గావింపుము, ఇది ముఖ్యకార్యము. పిమ్మట నేది యెటులనైనఁ నయ్యెడుఁగాక" యని బోధించిరి.

అదియుచేయఁదగిన రీతిగాఁ దోఁచుటంబట్టి రామచంద్రుండు దుఃఖ మునడంచుకొని యాలోచించి తమ్ముని వంకఁగని "భరతా! లగ్నకాల ము సమీపించుచున్నది. యాగాశ్వము లేనిచో మన యత్నించిన కార్య ము నెఱవేరునదికాదు. కాఁబట్టి మనమూరకున్న జరుగవలసినవిధ మెట్లు? ఆలస్యముఁ జేయక మిగతయుండు సైన్యములలో కొన్ని యక్షౌహిణులబల ములంగొని నీవుపోయి మాబాలకులను గెలిచి సైంధవమును గొనిరమ్ము. అన్నదమ్ము లైరిది యాచిన్నవాండ్రెవ్వరో గాని జరిగిన వృత్తాంతమునుబట్టి యోజింపగావారు సామాన్యులని తోఁచకున్నది. నీవు జాగరూకుఁడవై ప్రవర్తింపుము. అంతటి చిన్నవయసులో నంతటి మహిమవారికి గలు గుట యెటులలో కడునాశ్చర్యము బొడముచున్నది. ఆహా! దీనినిమించిన యద్భుత విషయమింక నొకటియున్నదా? కనివిని యెఱుంగము. పడిన వీరులందఱు నెంతటివారలు? ఎంత సైన్యము నశించెను? ఇరువురు చిన్న వాండ్రే గదా యింతయుం జేసినవారు ఇదద్వైవచిత్రముగాని మఱియొకటి కానేరదు. దీనినిగూర్చి యిపుడు విచారించుటకు సమయము కాదు. ముందు మన యాగకార్యము నెఱవేఱు చందమును చూడవలయును. అది మిక్కిలి ముఖ్యమైనది సుమీ!" యని చెప్పెను.

—* భరతుఁడు యుద్ధమునకై వెడలుట. * —

ఇట్లు శ్రీరాముఁడాజ్ఞాపించుటయు భరతుండు మహాప్రసాదమని పలికి అన్నపాదంబులకు మ్రొక్కి దండనాయకులలో ముఖ్యులగువారిని రావించి యుద్ధసన్నాహముం జేయుండని చెప్పి తానును సాయత్తుండై సకలాయుధ సమన్వితంబైన పసిండి తేరెక్కి ఘనదుందుభులు మ్రోయుగా బహువిధ సైన్యసమేతంబుగా పురంబు వెడలి యతిత్వరిత గమనంబున సరస్వతీ నదీతీరంబునుం జేరి కొంతతడవు విశ్రమించి యటనుండి రణప్రదేశమునకుం బయనంబై, యటనటం జచ్చిపడియున్న యుద్ధవీరుల రాసులయొక్కయు, రథగజ తురంగంబుల ప్రోవులయొక్కయు విసేషంబుగని యాశ్చర్యమొందుచు కొంతదూరంబుపోయి, సైనికుల కలకలంబులును, రణభేరీ ప్రముఖ వాద్యధ్వనులును మిన్నుముట్టుచుండగా కుశలవులున్న చోటుండరిసెను. అపుడా కలకలంబువిని మఱియుం దమతోడ సంగరమున కెవ్వరో వచ్చుచున్న వారనుట యెఱింగికొని సీతానందనులు మిగుల నుత్సాహముతో యాగాశ్వమును దప్పగా నొక మఱుగు ప్రదేశంబునకుం గొంపోయి బంధించి చనుదెంచి శరశరాసన హస్తులై సబ్బరమున నిలిచి కనుచుండిరి.

అట్టియెడ కైకయీ నందనుండా యున్న తమ్ములంగని డాయంజని వారలిరువురును నించుకయుం గొఱంతలేక యచ్చుపోసినట్లు శ్రీరామచంద్రుని రూపముఁగలవారై కనుపట్టుచున్న మిగుల నచ్చెరువొంది, వారి కోమలాంగములును, ముద్దు మొగంబులనుం జూచినంతట వారితోడ యుద్ధమొనరించుటకు సమ్మతముగా నుండకుండుటయు తనలో "ఏమి కారణము! నాతమ్ములను, మిక్కిలి మొనగాండ్రైన సేనాపతులను, యుద్ధలీలలను పెక్కువిల్లువల బలంబులను నుగ్గాడవాఁడును శ్రీరామభద్రుండు యత్నించిన కార్యమునకు భంగకరంబుగా సవనాశ్వమును బంధించి నేరమునకు లోనయినవారును, మాకుమిక్కిలి శత్రువులనితలంపఁదగినవారును నైన యీ బాలకులను నిర్దయగా వధించి రఘువల్లభుని యాజ్ఞచొప్పున నేను గుఱ్ఱముం గొంపోవలసినది విధియైయుండగా మదీయ యత్నమునకు భిన్నముగా, వీరిని గన్నంతట నామనంబున నొకవిధమైన ప్రియముం బంకురించి నన్ను సంగర విముఖునిం జేయుచున్నది. ఇట్లగుట దేని కతంబుననో తెలియుటలేదు. వీరన్ననో మాయన్న లక్షణములు

కొంతలేక కలిగినవారై కనుపట్టుచున్నారు. సౌమిత్రి గర్భవతియైన జనకనందనం దోడ్కొనివచ్చి యీగహనంబునకే విడిచియుండునా? ఆమె యెట్లో జీవించి యీకుమారులం గని యుండునా? అయిన? ఇరువురు పుత్రులుగలిగిరా? అదియెట్లు? ఒకవేళ నవుడుబిడ్డలు జనించిరేమో! ఏది నిజమో? ఎట్లు తెలియును! ఇంతకు పూర్వమడిగినవారితో యీచిన్న వాండ్రు తాము జానకీపుత్రుల మనియు, తమ తండ్రి వాల్మీకి యనియుం జెప్పెదరని పలుకగా విన్నాను. ఈవిషయమును చక్కగా విచారించి తెలిసికొని పిమ్మట జరుపవలసిన విధానమునుగూర్చి యోజింపుదునా? ఇట్లు చేయుటకును వలనుపడకున్నది. మా యన్న యెంత చెప్పెనో యంత కుమించి సాహసించి యేపనియుం జేయకూడదు. ఇదినా నిశ్చయము. దీనికెట్లు? ఇటుల యోజించుటచేలాభ మిసుమంతయును గలుగదు. ఏ కార్యము నుద్దేశించి వచ్చితినో, రామచంద్రుం డెవ్విధంబున నాజ్ఞాపించెనో యాలాగున వర్తించుట నాకు విధియైయున్నది. అన్యవిచారంబునకుం జొరనేమిటికి ఈబాలకులకు శ్రీరామభద్రుని రూపలక్షణంబు లేరీతిం బొసంగెనో తెలియదుగాని, వీరు మునిపుత్రులుగా నుండుదురనియే తలంపవలసియున్నది. వీరు తపోబలంబువలననే యింతటి మహత్కార్యముం జేయంగలిగిరని తోంచెడిని. కాదేని యింతటి చిన్నవయసుగల యిరువురు బాలకు లసహాయశూరులైన లక్ష్మణశత్రుఘ్నులను నరవానరాసుర నాయకులను బహుతర చతురంగ బలంబులను నేలపాలు గావించుటయెట్లు. ఇది సాధ్యమగునా? సామాన్యమైన కార్యమా? వీరియందు తపోమహిమ గలిగియె యుండవలయును. దాని బలిమిచేతనే యిటువంటి యద్భుత కార్యముం జేయంజాలిరి. నిర్భయులై యుత్సాహముతో నిలిచియున్న వీరి తీరుంగనగా మున్నటివారివలెనే, నేనును వీరిని జయించుట యసాధ్యముగ నుండునని యే తలంపవలసియున్నది. ఏదియెట్లైనను వెఱచి పోవుట తగునా? ప్రయత్నము విడువరాదు గదా! దైవసంకల్పం బెట్లో యావిధమున జరుగక తప్పదు. కాని" యన్ని యాలోచించి, లవకుశులం జూచి డాయంబోయి శాంతముగా వారితో నిట్లనియె.

— భరత కుశలవుల సంభాషణము. —

"బాలులారా! మీలక్షణములుని పొంకమును జూడగా, మీరు మిక్కిలి యోగ్యులవలె కనుపట్టుచున్నారు. మీకు తల్లిదండ్రు లెవ్వరో గాని మిమ్ము పుత్రులుగా బడసినవారు కడుధన్యులని చెప్పక తప్పదు. ఇంతటి యోగ్యులుగా గనుపట్టుచున్న మీరుగావించినది యక్రమ కార్యమనుటకు సందియము గలుగకుండుటంబట్టి నేను విచారమొందు చున్నాను. ఇప్పటి మీప్రవర్తనము యుచితముకాక, కేవల యక్రమమైనది. నావాక్యంబులను బాగుగా వినుండు. రాజరాజేశ్వరుం డనం బ్రసిద్ధిగాంచిన యద్వితీయ మహాపురుషుండును, నయోధ్యానాథుండునునగు శ్రీరామచంద్రునకు నేను తమ్ముండను. నాపేరు భరతుండు, ఇపుడు నేనా రాఘవేశ్వరుని యాజ్ఞచేతనే యిచ్చోటికరుదెంచినాడ. విష్ణుస్వరూపుం డగు రఘువల్లభుండు యాగంబుచేయం దలంచి భూప్రదక్షిణార్థము విడిచిన తురంగమునవని చక్రమునంగల రాజులందఱును బూజించి కానుకలర్పించి సాగనంపిరి. అటువంటి యుత్తమాశ్వమును మీరీ యడవిం జోరగానె పట్టుకొని బంధించి రాఘవేశ్వరుని యత్నించిన కార్యమున కంతరాయముం గలిగింపందలంచితిరి. అంతమాత్రమే గాక దానిని రక్షించుటకై వచ్చినట్టియు, గొనిపోవుటకై వచ్చినట్టియు, నాతమ్ములను మహాపరాక్రమ వంతులగు లక్ష్మణ శత్రుఘ్నులం గూల్చి శౌర్యవంతులైన యుద్ధవీరులను, ప్రబల బలంబులను నాశముం గావించితిరి. ఇటువంటి మహాశక్తి మీయందుగలుగుటకు నేనెంతయు నాశ్చర్యమొందుచున్నాను. అది యట్లుండనిండు గతమునుగూర్చి విచారించుటయుం బ్రసంగించు టయు వ్యర్థము. వింటిరా! పసిబాలు రగుటచే మీరు హితవృద్ధుల క్షేమంబు నెఱుంగజాలరు. కావున చెప్పుచున్నాను. ఇంతటితో మీ మూర్ఖపు పట్టును వీడి మాయశ్వమును దెచ్చి మాకు సమర్పించుట శ్రేయస్కరమైన కార్యము. అన్యథా మీరు యోచింపవలదు. రామచంద్రుని కార్యమునకు విఘ్న మాపాదింపం దలంచుట వివేకలక్షణము కానేరదు, అంతియగాక యది గొప్పనేరము సుమీ! ఆమహామహుం డలిగెనేని హరిహరాదులైనను గడగడ వడంకుదురు.

అట్టి యద్వితీయ పురుషునితో నిష్కారణ వైరమునకుం బూనుటలగ్గు గాదు, సవనాశ్వముం గొంపోవుటకే నేను వచ్చినాడ, తామస మొన

రింపక దాని గొనిరందు ఇటుల బలుకుటచే వెలిచిమిమ్ము సామోక్తు లచే సమాధాన చిత్తులఁగావించి వచ్చిన కార్యము నెటులనైన సాధించుకొని పోవఁదలంచితినని యెంచకుఁడు మిమ్ము చూడఁగానే నాలో పొడమిన కనికరమువలననే యింతదూరము చెప్పితిని నాహితోక్తుల నాదరింపక మీరు సైంధవమును దెచ్చి మాకర్పింపకేని మీకు తప్పక ముప్పుగలుగును, మీరు చిన్నవాండ్రై నేను పెద్దవాఁడనుగా నుండుటం బట్టి మీకు నేరము తెలియఁగఁజేయించి బుద్ధిచెప్పవలసిన బాధ్యతమగుటచే, ఇందువలనఁ గలుగఁబోయెడి లాభనష్టము లిట్టివని వివరించినాఁడను. ఎట్లును సైంధవమును గొనిపోవక మేము విడుచువారము గాము. చెప్పవలసినంత వరకుం జెప్పినాను, దీనికి మీరేమి సమాధానము చెప్పెదరో పలుకుఁ"డని యిట్లు భరతుండు న్యాయమైన మంచి మాటలు చెప్పి యుడిగెను.

మిక్కిలి మరియాదతో తమ్ముఁగూర్చి పలుకుచున్న రామానుజుం గాంచి లవకుమారుండు ముందునిలిచి "రాజపుంగవా! మీరు చెప్పిన హితవులైన వాక్యములకు మేము మిగుల సంతసించుచున్నాము. గాని యీవచనంబులయందు మాయందు నేరముగలిగి యున్నట్లు మీరు పలుకుట మాత్రము మాకు యుక్తముగా తోఁచకున్నది. ఇందు మావలని తప్పు లేశమైనను లేదు. మీరే యాలోచింపుఁడు. ఇపుడు మీరు వర్తించినట్టి మహాపురుషుండైన రాఘవేశ్వరుండుగాని, తదనుజులైన మీరుగాని న్యాయమునకు విరోధముగా వర్తింపరాదు. వర్తింపరుగదా! అటులనుండునపుడు నేరము మాయందుగలుగునని యెటుల చెప్పగలరు? మేమొనరించిన యక్రమ కార్యమెయ్యది? అశ్వమును బంధించుటయు, తద్రక్షకులం జంపుటయు ననుటయే కాదా? మీరు చెప్పెడి మావలనఁ గలిగిన నేరములు అవనుల క్రమములని చెప్పఁగలరా? అశ్వముఖమునఁ గట్టిన పత్రికయందు మీరు వ్రాయించినదెట్లు? దీనింబట్టి బంధింపఁగల శూరుండు గనుగునేని పట్టి బంధింపవచ్చును. లేనియెడల పూజించి విడువవలసిన" దని గదా వ్రాయించిరి, శౌర్యవంతుఁడు దాని నేలపట్టుకొని బంధింపరాదు! మాకు శక్తిగలిగియుండుటం బట్టియే పట్టుకొంటిమి. ఇంక రెండవవిషయుంబన్ననో యదియుం దప్పు కానేరదు. ఆసైంధమును గొంపోవుటకై వచ్చినవారు మమ్ము జయించి కదా కొనిపోవవల

యును. వచ్చినవారు యుద్ధమునకుఁ బూనినపుడు మేము మిన్నకుందుమా! శక్తియున్నంతవరకును మం బోరాడక పట్టుకొనిన తురంగమును విడిచిపెట్టుదుమా అది యెటులవలను పడును? సమరము పొసంగెను. యుద్ధమొనరించితిమి. అందు యెవరి బలము కొంతి యయ్యెనో వారు మాఱుంచిరి. సంగరంబున జయాపజయంబు లీశ్వరా ధీనములనుట మీ రెఱుంగని విషయము కాదు. దీనికి మేమేమిచేయుదుము. మాతో పోరకుండినచో మీవారొక్కరును జచ్చియేయుండరు. ఇందును మావలనతప్పు గనుగదు. ఇంక మీరు వచించిన ప్రస్తుత కర్తవ్యాంశమును గూర్చి మీకు మాయభిప్రాయముం జెప్పవలసియున్నది వినుండు. శూరధర్మము ననుసరించి మేముమీతురంగంబును బంధించినారము. మీయన్నగారైన రాఘవేశ్వరుండు లోకోత్తమ పురుషుండైనను, సద్వితీయ పరాక్రమోపేతుండైనను. మఱియెంతటి గొప్పవాఁడైనను నగునుగాక. ఆరాజశేఖరుని సోదరులైన మీరెట్టి యధికులరైనను నగుదురుగాక, మేము బాలురము, ఏమియు తెలియని బాలములము కాము, ఉడుకుఁ జాల్ల ముగాని యశ్వముగొని పోవఁదలంచినచో మీరు మమ్మునుజయించియే కొనిపోవలయును. ఇదియే న్యాయము సర్వము నెఱింగిన మీబోంట్లు ధర్మ విరుద్ధముగా ప్రవర్తింపఁదగునా? మహానుభావుండైన మీయన్న కిటుల తలంచుట యపకీర్తికరము కాదా? రాజధర్మమునకును, లోకధర్మమునకును వ్యతిరేకముగా మీరు వచించుట బాగుగాదు. మారింక నీవిషయమునుగూర్చి మఱియేమియుం జెప్పవలదు. క్షత్రియ ధర్మము ననుసరించి సామర్థ్యముగలదేని మాతో పోరాడి మమ్ము గెలిచి మీసైంధవంబును గొనిపొండు. అటుల కాదనితోఁచెనా యూరకనే పోవచ్చును. మాటలతో మీకు మీయాయము లభింపనేరదు. మేము మావలనైనంతవరకును, మాజనని యైన జానకీదేవి యొక్కయు గురుండైన వాల్మీకిమహర్షి వర్యునియొక్కయు పాదంబులు సాక్షిగా యుద్ధముచేసి జయమో యపజయమో పొందఁగలవారము కాని యీయాగాశ్వమును విడుచుట యనుమాట కల్ల మాయభిప్రాయమును స్పష్టముగా తమకెఱింగించినారము. ఇటుపై తాము యోచించిన యుపక్రమము గావింపవచ్చు''నని పల్కెను.

లవకుమారుండు చెప్పిన మాటలన్నియు భరతునకు న్యాయసమ్మతములుగానే తోఁచెను. చెప్పవలసినంత చెప్పెనుగాని యామాటదివలన

ప్రయోజనము కలుగనేరదని యతనికి దృఢముగా తోచెను. జనకవల
సినరీతి యెట్లయినయుండి సంగర మొనరించుట తప్ప వేఱువిధమున కార్య
సాఫల్యము కలుగదని నిశ్చయించెను. కాని, లవకుశయుగంబు తాము
జానకీనందనులమని కడపట యానపెట్టిచెప్పిన పలుకుమాత్రే మైక
శీనందనుని హృదయంబున నాటుకొని యాకుమారులు సీతాసుతులగుదు
రని యొకసారియు, కారని యొకసారియు నిటుల తలంచుచు కొంతతడ
వు డోలాయమానమానసుండై యాలోచించుచుండి, కాలయాపనము గా
వించుటం దలపోసి మనంబు దృఢంబు గావించుకొని లవకుశులం గని
"ఓ బాలకులారా! నా హితోక్తులు చెవులు సోకకున్నది. ఇంక మీయెడట
మీయందుగలిగిన కనికరమును విడిచి శూరధర్మము నవలంబించుచు
న్నాను. పిమ్మట మీకు కష్టముగలుగును. ఇదిగో కడమాఱు చెప్పుచున్నాను.
మూర్ఖమును వీడి ఇంతటనైనను బాగుగా నాలోచించుకొని త్వరితముగా
హయంబును దెచ్చి మాకర్పింపుఁడు. తుచ్ఛమైన నాలస్యము చేయకూడ"
దని కడుగంభీరముగాఁ బలికెను. కాని యాసోదరులు సుంతయును
జంకరైరి.

వారు భరతునితో "రాజా! మమ్ము వెఱపింపవలదు. మేము
చక్కగా నాలోచించియే చెప్పితిమి. మీయిచ్ఛ యాచరింపుఁ"డని
పలికిరి. అంత నయోధ్యాపతి సహోదరుండు కార్యవిధానంబునుం దలంచి,
తన సామవాక్యంబులు ప్రయోజనములుగా వనుటనెఱింగి సైన్యాధిపతు
లం బిలిచి "యింక మీరీ చిన్నవాండ్ర గర్వంబడంచి వనవాశ్వమును
బట్టుకొనివచ్చుటకు బ్రయత్నింపుఁ"డని యాజ్ఞాపించెను. సేనాపతు
లత్యుత్సాహమున నాదేశము నతిశయించిన దళంబులతో లవకుశులమీఁది
కిఁ గదియించిరి. సైనికులు సింహనాదములతోడను, నట్టహాసములతో
డను, విజృంభించి, జానకీసుతులంబుట్టుముట్టి వారిపై శరవర్షమును గురి
యించియు వివిధములైన సాధనముల బ్రయోగించియు నొంచఁదొడం

—* కుశలవులు భరతుని సేనలనురుమాడుట. *—

గిన. యాసోదరులు నొచ్చి హెచ్చిన కోపంబున దళంబులంగని హరిణ
చయంబు మీదికి లంఘించు పంచానన కిశోరంబుల పడువున బలం
బులంజొచ్చి చలంబున బలంబును రెట్టించు దిట్టతనంబుబొరయ కఱకు
టమ్ములు సారించి, యెమ్ములు విఱిచియు, తలలుడుల్చియు, నంగంబులు

ఖండించియు, చర్మంబులు జించియు, వర్మంబులం జీల్చియు, భూషణంబులు రాల్చియు, నాయుధంబులు ఖండించియు, తేరులం గూల్చియు, నేలం గూలంబడ నేసియు, హయంబుల గెడపియు, పీనుగుం బెంటలుగావించి రణభూమి ఘోరంబు గావించిరి, కండలచేతను, తునిసిన గాత్రములచేతను, ప్రవాహంబులుగ బాఱుచున్న నెత్తుటి పీనుగులచేతను సమరభూమి భయంకరమై క్రూరభూత జాలంబుల కాటపట్టై రౌద్రరసభూయిష్ఠము గాఁ గనుపట్టుచుండెను.

ఇట్లు సైన్యములు హతములగుచుండుటం జూచి సైన్యనాయకులైన వానరులను, రాక్షసులును, రాజులును, బాలుర శక్తి కచ్చెరువు నొందుచు, చెదరిన బలంబులం గూర్చుకొని తమ యరదంబు లొక్కసారిగా వారిం గదియఁ దోలించి, క్రూరాస్త్రములు ప్రయోగించువారును, గదా ఖడ్గ ముసల ముద్గర తోమర శక్తి భిండివాల ప్రముఖాయుధంబులం గొని తమతమ కౌశలంబులు మెఱయ హుంకరించుచు బింకంబులు పలుకుచు నేయువారునునై పోరఁ దొడంగుటయు, కుశలవులు జంకక తమ చాతుర్యంబును సాహసంబును పరాక్రమంబును, మింటనుండిచూచి దేవతలు వింతపడి యగ్గించుచుండగా మనుష్యుల కగోచరంబులును, శత్రుకోటుల మారణకరంబులును, ప్రళయాగ్ని సదృశభయంకర జ్వాలాకరాళ ముఖంబులును, నైన యనేకములై యొప్పు దివ్యాస్త్రములం బరగించి యెదిరి సైనికులయొక్కయు దళాధిపతులయొక్క శరాద్యాయుధ సమూహంబులు సమూలంబులుగా ఖండించుచు, వారిదేహంబుల రక్తధారలచేతడియ కడు గనుమనంబున నేయుచు బహుచాతుర్యంబుం జూపి, లెక్కకు మించిన సైన్యములను సేనానాయకులను, సంహరించిరి.

అప్పుడు వారి బారికి నిలువఁజాలక భయంబునొంది ముక్కంటి నొసటికంటి చిచ్చునను, కాలుని దండంబును, లోకంబులు నాశంబుఁ జేయుటకై గుంపులుగ వచ్చిన బాలకరూపంబులు దాల్చెనేమో యని యొకరితో నొకరు పలుకుకొనుచు, శిగలువీడ శస్త్రములు జాఱగా, కరంబులం బట్టియున్న యాయుధంబులు జాఱవైచి వెనుకకు మరలిచూచుచు సైన్యములు నానాముఖంబులం జెల్లాచెదరై పాఱిపోవం దొడంగెను.

ఈ ప్రకారముగా ప్రసిద్ధిగాంచిన బాలకులగు వీరాగ్రేసరులు పెక్కుండ్రు పడిపోవుటయు. సేనాసమూహంబులు నాశనమగుటయు, దావకమునింగిలినవాని వెలఁది పాఱిపోవు చుండుటయు భరతరాజుఁజూచి చిన్నవాండ్రపై నధికమైన యాగ్రహముగొంచి. తఱుముచున్న దళంబులం జేవీచియు పిలిచియు నిలువరించి కూర్చుకొని యుత్సాహముఁ గలిగించి వారితోడ తన రథంబు నయోధ్యవనిజాసుతుల మీఁదికిఁ దోలించి యుగ్రుండై "ఓరి బాలకులారా! మీహితంబుఁగోరి చెప్పిన మాటలను లాదరింపక మదీయ దళంబులంగలంచి హతమొనరింపం దొడంగితిరి. ఇంక మీదౌష్ట్యంబులను సహింపఁజాలను. అత్యధిక భుజాబల శౌర్యములేర్పడ మద్గాత్రంబులచే మీ గర్వంబు నడంపకవిడువను. మీకు మంచి కాలముగానందున నామాటలు వినరైతిరి. ఇంక నీతుల తప్పించుకొని బ్రతికిపోవుదురో చూచెదఁగాక" యని వీరాలాపములు పలుకుచు, నిశితంబులైన భల్లంబులు వింట సంధించి వారిపై శరవర్షమును గురిపించి నొప్పించెను

—* భరతుండు కుశలవులతో పోరిమూర్ఛిల్లుట. *—

ఈరీతిగా మహోత్సాహాగ్రణు వంశోఁడైన భరతుండు విక్రమించి ప్రయోగించుచున్న నారాచపరంపరలచే కుశలవులు మిక్కిలి నొచ్చి దేహములనుండి రక్తధారలు గారుచుండఁగా నధికకోపముం గొని ప్రళయసమయ సంవర్తిసూడ శౌర్యంబైన శక్తిని లవకుమారుండును, రిపువిధ్వంసిని యను శక్తిని కుశుండును నొక్కసారిగా యారామానుజునిపై నేసిరి ఆరెండు శక్తులును చిటచిటా రావములతోడ నగ్నిజ్వాల లెగయుంపుచు, మింటికి మింటికి నేకముగా నత్యంతఘోర రూపములతో వచ్చుటయు, దివ్యాస్త్రవేదియైన భరతుండు, నటులన నారాయణాస్త్రమును సమంత్రకముగా నమ్మహాశక్తులపైఁ బ్రయోగించెను. లోకోత్తమంబైన నారాయణాస్త్రము కోటిసూర్యప్రభా సమాన తేజంబులతో వెడలి యుగ్రగ్రంబులైన కుశలవుల శక్తులను రెంటిని నొక్కమారుగా హతమొనరించి శాంతించెను. ఇటుల తమ యాయుధంబులు వమ్ములగుటకును, భరతుని సామర్థ్యంబునకును లవకుశు లరుదంది కోపోద్రేకంబులం బరవుచు, క్రిందు మీఁదును దిక్కులును దెలియరాకుండు విధంబున శరంబులచే భరతునింగప్పి యమ్మహావీరుని శరీరంబంతయుం జల్లులు పడంగొట్టి వికల

సిన కుసుమశోభిత పాలాశవృక్ష సదృశదేహులం జేసి యలంచిరి. అప్పుడు భరతుండునొచ్చి యుత్కృష్టతమములైన బాణములచే వారి సాయకంబుల నన్నిండని ఖండించి యెంచిన కోదండంబున వజ్రాయుధ సమానంబులైన పెక్కమ్ముల నొక్కుమ్మడినేసి శస్త్రహీనులుగాఁ జేసెను. తనవి కోల్తలచే దప్పి కుసుమాంకశక్తిం తోలిన, గమ్యాగి విధంబునాదిగ గకు మూగుండు వానిని తన వెనుకనుండ నియమించి, యుద్ధకౌతుకం గనుక మిగులుచుండగా ధానుష్కసంధాన గొనుగంగిన వరవీర భయంకరంబైన ఘోర నారాచంబునువింట సంధించి ప్రయోగించె ప్రచండ తేజోకలితంబును, లోకభయంకరంబును నగు తచ్ఛరంబు బుసవడిని నగ్నిజ్వాలా న్యాయూవంబుతో వుడలిన భరతుండు దానిపై ననేక దివ్యాస్త్రములనేయుడు నన్నింటి నయ్యస్త్రము ఖండింపుచు, భీకరంబుగా జనుదెంచి లలాటమున వీరోత్తముండైన కైకేయీకుమారుని వనంబు గ్రుచ్చుగా దాకుటయు నతండు నిలువనోపక సభ్యంబుడిందిన యరదంబుపై చేష్టలు దక్కి సోలి రొరిగెను.

ఆరీతింగాంచి హతశేషులు చీకాకై నలుగెలంకులకుం బారిపోయిరి, కొందఱు వానరులును రాక్షసులును మింటి కుద్గమించి వారును వేగంబున నయోధ్యకేగి, యశ్వముఁగొని వచ్చుటకై పోయిన భరతుని రాకకై నిరీక్షించుచు, కొలువు మందిరమునన్న శ్రీరామభద్రునిం గాంచి మ్రొక్కి జరిగిన వృత్తాంతమును భరతుని మూర్ఛాప్రకారంబును విన్నవించిరి.

ఆపలుకులు వినగానే రఘువీరుఁడాశ్చర్యమును, దుఃఖమును, కోపమును నతిశయించి సభ్యులంగాంచి “సభాసదులారా! ఈయద్భుతవృత్తాంతమును వింటిరిగదా! దీనికేమనవలయును? మీరలెవ్వరైనను నిటువంటి వినయముమనః వినియుంటిరా? ఇందేదియో గొప్ప యుపాయమును దాగి యుండవలయునని తోఁచుచున్నది. అట్లుగాని మొదల నెప్పుడు బాలకులచే నెల్లువలఁబొందిన సేనలును, వీరాధివీరులైన సేనాపతులును, సాక్షాంద్దొక్కఁడై త్రిలోకములను జయింపఁ జాలినవాండ్రైన నాతమ్ములును హతంబగుదురా? ఆహా! విపరీత కాలమేర్పడినది. దైవసంకల్పము నెవ్వరెఱుంగుదురు? ఇంక కర్తవ్య మెయ్యది? మదీయ ప్రయత్నమువలన రెండు విధంబుల కష్టనష్టములు సంప్రాప్తించినవి. నేను యుద్ధమున

యాగము జేయుటకు బ్రయత్నించుటవలన గదా యిన్ని సంకటములు పొసంగెను. ఈయత్నమే చేయకున్నచో నాతమ్ములం గోల్పడుట కాని యిన్ని వెల్లువల బలంబులు నశించుటగాని కలుగదు గదా! ఇప్పుడు చింతించిన ప్రయోజనమేమి కలదు? ఎటుల జరుగవలసి యుండెనో యాలాగు జరిగినది. ఇది యంతయు విధికృతమేగాని వేఱుకాదు. ఎంత దుఃఖించినను చేసింక తమ్ములను వడయుట పోవునది లేదు. మదీయ యాజ్ఞను శిరసావహించు బాలకులైన నాముద్దు తమ్ములు నేలనొరిగిరి అయ్యయ్యో! తలంచిన కొలంది నాదు మనంబెరియుచున్నది. ఏమిచేయుదు" నని గాఢముగ క్రందనంబుం జేయుచు మౌనముద్రాంకితుండై పలికెను.

సభాసదు లందఱును దుఃఖకరమైన యావృత్తాంతమును వినుట చేతను రఘుకులేశ్వరుండు చింతచే కృశించుచుండుట చేతను మిగుల పరితాపమునొంది జాలిగొనువారై మౌనముద్రం బూని చింతాక్రాంతులై నిశ్చేష్టులై యుండిరి. ఆసమయంబున నయానయజ్ఞుండును బుద్ధిమంతుండును మంత్రిశ్రేష్ఠుండునగు సుమంత్రుండు లేచి కరంబులు మోడ్చి నిలిచి రామభద్రునితో నిట్లని పలికెను.

"రాజపరమేశ్వరా! రఘుకులకమలవన ప్రభాకరా రామచంద్రా! సకలనీతి ధర్మంబులను నెఱింగినవారలు మీరిట్లు ధైర్యంబును జాఱవిడుచుట పాడిగాదు. యుద్ధమునకు పోవునపుడు గెలుపును, ఓటమియు నిశ్చయించుటకు శక్యంబుగానేరదు. అది భగవత్సంకల్ప ప్రకారముగా తటస్థించుచుండును. అసహాయశూరులయ్యు మీతమ్ములు ఇరువురు చిఱుత బాలురను జయింపలేక కూలిరనిన, ఇది యంతయు వింతయేగాని దైవఘటనమును గూర్చి యోజింపగా నిది యంతయును దైవనిర్ణయమే యని తోచును. ఇట్టి దానికై చింతించ నేమిటికి? ఇప్పుడు చింతించుటకు సమయము గాదు. జరుగవలసిన విధానమును గూర్చి నిశ్చయముగా విచారింప యత్నించియున్న

—* సుమంత్రుండు రామచంద్రునకు ధైర్యము జెప్పుట *—

యుక్తమని తోచుచున్నది. ఇట్టి సమయమున కిది తగినదగునా? మీ పుత్తెను శత్రుఘ్నులును, భరతుని యుక్తులుగనగు ఘనశాలు లాయుద్ధమునం జెడిన వారికొఱకై వగచుట యుక్తము గానేరదు. స్వామీ! ధైర్యము నవలంబించి మన యాగాశ్వమును దెప్పించు విధంబుం దలంచి దానిని రప్పించి యాగమును బ్రారంభింపు" డని యనేకవిధంబులం జెప్పిన

యుక్తిఁ బలుకులాలించి విని రామచంద్రుండు తద్వాక్యంబు లాదరించి మనంబున ధైర్యమును గాడఁగొల్పి సభ్యులంగని యిట్లనియె.

“సభాసదులారా! ఇపుడు సుమంత్రుఁడు చెప్పినమాటలు యోగ్యము లుగాయున్నవి. ఇతఁడు పలికినంత కంటె నేను చేయవలసినదియు, చేయ నేర్చినదియు నన్యమెయ్యదియుఁ నాకు తోఁచలేదు. ఇంక యాగము నెటుల నైనం బరిపూర్ణముఁ గావించి తీర్పవలయును దానిని విడువఁబడిన సైంధ వము రావలయును. అదియున్నను దొంగలచే బట్టువడినది. తెచ్చుటకు పోయినవారు తిరిగివచ్చుట లేదయ్యె. ఇపుడు మరల సైంధవమును గొని వచ్చుట కెవ్వనిఁబంపుదును? ఒకవేళ నెవనినేనియుం బొమ్మనిన నాకొఱకుం డును ముందు చనినవారికిం గలిగినగతిని పొందవలసినవాఁడే యగును. కాని లాభముకలుగదు. కాబట్టి మాటిమాటికి నొక్కొక్కనిని పనుచుట యు, నేనుండు సేనాసహితముగా హతంబగుటయు యోగ్యమగు కృత్య ముగానుండ లేదుగాన, నేనేపోయి యాబాలకుల బొగరుసడంచి యాగా శ్వముం దెచ్చి సంకల్పించిన యాగమును తుదముట్టించుటకు నిశ్చయించి నాను” అని చెప్పి తనయొద్దనుండిన వానర నగ నరభోజన నాయకులం జూచి మీరు మీమీదళంబులతో ప్రయాణసన్నాహముఁ గావించి సిద్ధ ముగనుండుం”డని యాజ్ఞాపించి కొలువుఁ జాలించి నగరున కరిగెను.

రాఘవేశ్వరుని యాజ్ఞప్రకారముగా రణశూరులును బలాఢ్యులు నగు పెక్కండ్రు నరపతులును, సుగ్రీవాంగద, జాంబవంత, నల, నీలా దులైన వానరప్రముఖులును, విభీషణ, వజ్రదంత, హస్తిముఖ, దగ్ధ్భ యంకర, క్రూరనఖ, మహాబలాఢ్యులైన దనుజనాయకులును, సమస్త సేనల నాయిత్తముఁ గావించి ప్రయాణమునకు సంసిద్ధులైయుండిరి. రామ చంద్రుండును, ప్రయాణభేరీ ప్రమోయింపఁజేసి సకలాభరణంబులును ధరించి సంగ్రామోత్తంబగు వేషంబు ధరించి నగరు వెలువడి మొగసా లకరుదెంచి, భూసురాశీర్వాద వచనంబులును, జనుల జయధ్వానంబును జెలంగుచుండ సూతుండుగొనివచ్చి నిలిపిన సువర్ణకింకిణీ సంబద్ధంబును, గరుడకేతన కలితంబును, రమణీయ చిత్రకల్పనాభిరామంబును సకలవిధా యుధ సహితంబునునైన రథంబు నారోహించి, ప్రయాణంబై, పౌరులు మేడలపైనుండి కుసుమంబులు వర్షించుచుండగా వృత్తాంతమవధార్యంబుగా సమాగావతియుం బ్రజి చతుర్విధంబున నయోధ్యా నగరంబువిడిచి సకల

— శ్రీరామచంద్రుండు యుద్ధంబునకుం బోవుట —

సేనాసమేతంబుగా త్వరిత గమనంబున నడచి యనతి కాలంబున సరస్వతీ నదీతీరంబుం జేరి దాని నుత్తరించి యావలిగట్టున కొంతతడవు విడిసి, యానదీజలంబులందు నైమిత్తికములైన నిత్యకృత్యంబులు దీర్చుకొని, కుశలవులుండు ప్రదేశంబచటికి సమీపంబునందే కలదనుటం దెలిసికొని ప్రయాణంబై రణభేరిని మ్రోగింప నాజ్ఞాపించిన, సైనికులు మహాకోలాహలంబుతో నానావాద్యంబులు మ్రోగింపుచు, సముద్రంబు పొంగి పొంగి వచ్చునట్లు నడువసాగిరి.

ఆసమయంబున, భరతుని యగ్రేసరుంజేసి సేనాశేషంబు వెనుకగా త్రిప్పి పోయినదిచూచి చిన్నవయస్కులైన ఋషిబాలురలో నొకండు నీకరదు గనుంగొని పర్వెత్తుచు, కుశలవులం దీసికొనిపోవవారై దెబ్బచోటం గూర్చుండి మఱియుం గొంతతడవ వచట నేయుండి యేమి జరుగునో తెలిసికొని పిమ్మట నాశ్రమమున కరుగవచ్చునని యుద్దేశముతో, తారాయున్నంటి యుద్ధప్రకారమును గూర్చి సంభాషించుకొనుచుండిరి. అపుడు సేనాకలకలమును, రణభేరీధ్వానంబును వారికి వినంబడెను. ఆశబ్దములు విన్నంత సాహసంబున లవకుమారుండు తమ్మునితో "అనుజా! ఆమహాఘోషమును వింటివా? మనకు మిగుల సంగరము ఘటిల్లించునట్లున్నది. మానవులో యుద్ధముం జేయుట కిపుడెవ్వరో వచ్చుచున్నారు. ఇంకను మనకు కావలసినంత శక్తి కలదని తలంపవలసినట్లు తోంచెడిని. శిశుడైనను నీవు నాకు వెంబడి నిలిచి సజ్యకార్ముక హస్తుడవై యుండుము. నేనుముందుగనిలిచి హరిహరాదులు తెగిరిచినను తెగ్గకొనక వచ్చినవారిని యమలోకమునకు బలిగా వింటెద" నని చెప్పి కోదండము నెక్కుపెట్టి బాణహస్తుండై సేనల రాకను నిరీక్షించుచుండెను

అప్పటికి రామచంద్రుని బలంబులును దాకొనివచ్చి గగనమును ద్వారంబులుగా జూచి, వారి తెలుగు రఘుకులోత్తమున కెఱింగించి చుట్టునుం గొంత దూరముగా నర్ధచంద్రాకారంబుగ సేనలు నిలువుండెను యథాశక్తిముగా నిలిచిరి.

— రామచంద్రుండు కుశలవులతో సంభాషించుట —

అంతట రాఘవేశ్వరుండు తనతో, తరస్వాగ్యముగ వచ్చిన నాయకులును, నగరేంద్రను, లెక్కకు మించిన సైన్యమును తమ్ములను మువ్వురనుం



రామరావణ యుద్ధము.

గూర్చిన మహాశక్తి యుతులగునట్టి యావింతబాలకు లెటువంటివారలో ముందు గనుంగొని వారియుదంతంబుం దెలిసికొని పిమ్మట కార్యవిధానంబునకుం గడంగనెంచి, యారథంబు డిగ్గి బాణకార్ముకహస్తులై నిసూర్యచంద్రుల తేజరిల్లుచున్న నిబ్బరముగా నిలుచియుండెడి వారిని బరికించి చూచి యెంతయైననుం దనకును వారికిని లక్షణంబులందును, రూపమందును భేదము లేకుండుట కెంతయు విస్మయించి మనంబున "ఈచిన్నవాండ్రిరువురును నన్ని విధంబులను నన్నుంబోలి యున్నట్లు తోచుచున్నారు. ఇదియేమివింత? నాపోలిక వీరికింగలుగనేటికి? లోకమునందు మనుష్యునిం బోలిన మనుష్యులు గలరుగాని, అయినను నెందో యొకలోటు కలుగక యుండదు. వీరన్ననో సర్వవిధములను నాదీయరూపలక్షణములుగలవారై యుండెదరు. వీరి వృత్తాంతమును విచారించినంగాని నిజమైన తెలుగు నిశ్చయించుటకు వలనుగా" అని తలంచి వారలంగని "బాలకులారా! ఈయరణ్యములో మీ రెచ్చోటవసించి యుండెదరు? మీనామములును మీతల్లిదండ్రుల పేరులు నెవ్వి? మీజననీ జనకు లిప్పుడెచట నుండెదరు? సర్వమును దేటపడం బలుకుఁడు" అని యడిగెను.

అనమాన ధైర్య గాంభీర్య శౌర్యశోభా సౌందర్యాది శుభలక్షణములచే విరాజిల్లుచున్న రామచంద్రుం జూచినంతట యా బాలకుల కా మహామహునియందు మిక్కిలి పూజ్యభావముదయించి మఱియాదగా జవాబుఁజెప్పవలయు ననెడి తలంపుగలవారైరి. అప్పుడు లవకుమారుం డిట్లనియె.

"నరేశ్వరా! మేము వాల్మీకిమహర్షి యాశ్రమమునఁ వసించువారము. నాపేరు లవకుమారుండు. ఇచ్చట నాయొద్దనిలిచియున్న యితండు నాతమ్ముఁడు. వీనిపేరు కుశుండు. మాజనని జానకీదేవి. మాకు తండ్రియు గురుండును వాల్మీకిమహర్షియే! మునికులోత్తముఁ డెచ్చటికో కార్యార్థియై పోయియున్నాఁడు. మాతల్లి యాశ్రమమందున్నది. మేము నివసించెడి యాశ్రమ మిచ్చోటికి కొంతదూరముననున్నది. ఇదియు మా చరిత్రం" అని బదులు చెప్పెను.

ఆపలుకులు విని నంతట తత్పూర్వమడగిన తన తమ్ములకు కలిగిన సంశయమే రామమూర్తికిని బొడంగెను. డోలాయమాన చిత్తుండై కొంతతడవేదియుం బలుకక మిన్నక యోజించుచుండి తనలో నిట్లను

నిశ్చయింపలేక వెండియు లవునింగని "బాలకా! మఱియొకటి నడిగెదం జెప్పుము. అటుల నిన్ను నే నడుగుటకుముందు నావృత్తాంతము కొంత చెప్పవలయును. ఏమనగా దశకంఠ, శతకంఠ, సహస్రకంఠాదిరాక్షసుల నుక్కడించి, లోకంబు నశాత్రవంబు గావించి, శిష్టరక్షణమును దుష్టశిక్షణమును నొనరింపుచు, లోకులు వినుతిచేయునట్లు ధర్మంబుం దప్పక ధరాపాలనంబుఁ జేయుచుండు నయోధ్యాపుర వాసుండును, దశరథ నందనాగ్రేసరుండును నైన రామచంద్రుని నామమును మీరువినియేయుందురు. నేనే యారామచంద్రుండనని మీరు తెలుసుకొనవలసినది. యాగ మొనరింపఁదలంచి భూప్రదక్షిణార్థము విడిచిన హయంబు పెల్ల దేశలుం దిరిగివచ్చుచుండు నపుడు దానిని మీరు పట్టిబంధించి, రక్షకులం జంపి యత్యంతమైన చేయరానితప్పు నొనర్చితిరనుటం దెలిసికొని యశ్వార్థార్థము మాతురంగంబును గొంపోవుటకొరకే యిప్పుడు నేనువచ్చినాను ఇంక మిమ్ము నడుగఁదలంచినది యేమనగా మీరన్ననో కడు చిన్నవాండ్రుగానున్నారు. మీరు గావించిన కార్యమో, దేవేంద్రాదులు సయితము చేయఁజాలనిది. ఇంతటిబాల్యమున మీకీశక్తి యెటుల వలవడినది? ఇంతయును నేర్చిన విద్యయో, తపోమహిమవలన లభించిన సామర్థ్యమో, తద్విషయంబుం దెలియఁబలుకు" మని ప్రశ్నించెను.

ఆమాటలకు సీతాసుతాగ్రజుండునగి "అయ్యా! ఈవిషయమా? మీరు మమ్ము నడుగనెంచినది. దీనికి మేమేమి పలుకగలము? అయినను మీరలడిగి నపుడు జవాబు చెప్పకుండుట మంచిదికాదు. ఇంతయుం గురుండైన మునిశ్రేష్ఠుని యొక్కయు పరమపతివ్రతారత్నంబైన మాజననియొక్కయు ననుగ్రహంబుతక్క మఱియేదియుంగాదు. వారి పావనాశీర్వాదబలంబే మాకు బలంబు. ఇది తథ్య"మని పలికెను.

ఇట్లు లవుండు పలుకుటయు విస్మయావహచిత్తుండై రాఘవేశ్వరుండా బాలకులంగని "సరి! మీచరిత్రం బంతయుం జెప్పితిరి సంతోషముకలిగినదిగాని, సాధుశీలుండైన వాల్మీకిమహర్షి మిమ్మిట్లు దుష్కార్యంబు లొనరించుటకనుజ్ఞ యొసంగెనా? పలుకుఁడు. నిష్కారణముగా మా సైంధవమును బట్టుకొని కట్టిపెట్టుటయు దానిఁగొనిపోవుటకువచ్చిన వారిని వారుచెప్పిన నయభయవాక్యముల నాదరింపక పెడచెవినిడి వారితో పంతమునకుఁ గడంగి పోరాడి వారిని చంపుటయు మంచి కార్య

ములని యే తలంచితిరా ! మీరు మునిపుత్రులే యైనచో యీరీతి న
క్రమకృత్యముల నొనరింతురా ? ఇటుల చేయుట మీవంటివారికిఁ దగు
నా? పసితనంపు చేష్టముగాని మఱియొకటి కాదు. ఎపుడుగాని యీలా
గు చేయరాని కృత్యము లొనర్చుట యోగ్యులకు న్యాయము కానేరదు. ఇప్పు
డు నేను మీకు చెప్పెడి హితమేమనగా, గతమును గూర్చి చర్చించుట
వలన నేమియుం గలుగఁబోవునది లేదు. కావున, ఇప్పటికైనను మీరు
బుద్ధిమంతు లనిపించుకొనం దలంచితిరేని మఱుమాటఁ బలుకక మాయా
గాశ్వముం దెచ్చి మాకు సమర్పింపుఁడు. ఈలాగు చేసితిరేని, ఇంతకు
మున్ను మీ రొనరించిన, యధికములైన నేరములన్నియు క్షమించి నేను
మరలి పోయెదను. ఇటుల చేయుట కొడంబడరైతిరా ! మీరు క్షేమ
మొందఁజాలరని దృఢముగా దెలుపుచున్నాను. ఇటుల బలుకుటంతయు
పసివారలగుటచే మీయందు నాలోఁగలిగిన కనికరమువలననే యని
తెలిసికొనుండు. శీఘ్రముగా గుఱ్ఱముం గొనిరండు. ఇంక తడవుఁ జేయ
కూడ" దని పలికెను.

— రామచంద్రునకు లవకుమారుం డుత్తరముఁ బలుకుట —

రాఘవేశ్వరుం డివ్విధమునఁ బలుకగనే లవకుమారుండు వెగటు
నగవునగి యారాజోత్తమునితో "ప్రభువరేణ్యా ! మీయందు మాకు
పూజ్యభావము కలదుగాని, యొక విషయంబునందు మాత్రము తాము
పొరబడినారు. ఏదియనగా చెప్పెదను. తద్విషయముం దలంచి మిమ్ము
వంటి సత్యశీలురు సయితము సమయానుగుణ్యముగా తప్పుదారిం
ద్రొక్కుదురని యీ విషయమునుబట్టి తలంపవలసి వచ్చుచున్నది.
వినుండు మీరవనాశ్వ ముఖంబునం గట్టించియున్న పత్రికలో మీరేమి
వ్రాయించియున్నారు? శూరులు పట్టవచ్చునని యనియకదా ! మేము పట్టు
కొంటిమి, ఇందు నేరమేమి ? మీశపథమునే మీరు తప్పవచ్చునా
శక్తియుండినచో మీరు మమ్ము జయించి కొనిపోవలయునుగాని, మా
యందు నేరమారోపించి యివ్విధమున నడుగుటయుం బలుకుటయు నా
బుద్ధికి సమంజసముగా దోఁచలేదు. ఇటుల పలికినందున మీచిత్తంబున
నాగ్రహంబు గలుగుచుండవచ్చును గాని దీనిలో న్యాయమున కణుమా
త్రమైనను మేము తప్పు నడచినది లేదు. మీరే యోజించుఁడు. ఈవిష
యంబునకై పసిబాలురమని మీరు మాయందు కనికరమును చూపవల

సినదిగాని, హితబోధ చేయవలసినదిగాని, తప్పులను క్షమించవలసినది గాని లేదు. సాధారణముగా చెప్పవలసినమాటను మీరుపలికితిరి, మేము వింటిమి, ఇంతియకాని మేము మీదయకై యాచియుండు వారము కాము. ఈపలుకులకు భీతినొందు వారము నుగాము. యాగాశ్వము విచ్చుటయును లేదు. మీ సామర్థ్యముంజూపి మమ్ము జయించినప్పుడుగాని యది మీకు లభింపదు. ఇట్లు మాత్సర్యముగా పంపితిని మీ రెంచవ వలదు. పట్టిన దాని విడుగగానే యిచ్చుట శూరులకు లక్షణము కానేరదు. మహీశ్వరేశ్వరా! ఎంత సేపు సంభాషించినను జరుగ వలసిన తెయు జరిగియే తీరవలయును. ఈ కార్యము మాటలచే నయునది కాదు సుండీ! వేయు పలుకులేలగాని యుద్ధమొనరించి జయించి మీ గుఱ్ఱముం గొనిపొండు మేము విడువంజాల" మని ఖండితముగా జవాబుం జెప్పెను.

సముచితములైన యాబాలకుని వాక్యములు రామభద్రున కెంతయునొప్పిదములుగా దోచెను. ఆచిన్నవాడు చెప్పినట్లు తాను సంగరమునొనర్చి జయించి సైంధవముం గొనిపోవుటయే కర్తవ్యమనియు, నదియే న్యాయసమ్మతంబనియుం దనలో నిశ్చయించెను. కానివారు తాము జానకీ సుతులమనిన మాటం దలంచి "సీత బ్రతికియున్నదా? వీరు సీతా పుత్రులుగా యుందురా? వీరితో యుద్ధముం జేయందగునా? కూడదా!" యనెడి సందేహము లామహానీయుని చిత్తమును గలంపందొడంగెను. ఎట్లు చింతించినను గుఱ్ఱముం గొనిపోవలసినది ముఖ్యమైన కార్యము గదా! అది యెట్లు లభించును? ఆబాలకులతో పోరాడి, వారిని జయించవలసినది తద్విషయంబున ముఖ్యముగా దోచెను. తుదకు రామచంద్రుఁ డితర విషయములంగూర్చి యోజించుట కిది తగిన సమయము కాదనియు, కార్యావసరముంబట్టి యశ్వమును గొనిపోవలసినదియ ముఖ్యమనియు. తత్కార్య ప్రయత్నము నే యొనర్పవలయు ననియు నిశ్చయించెను.

— రామచంద్రుని బలంబులకును, లవకుశకుమారులకును యుద్ధము —

అంతట కుశలవులంజూచి "అయిన? మీరు మాయాగాశ్వముం దెచ్చి యొసంగరా? మిమ్ము జయించియే కైకొనవలయునా?" యని యడిగెను వారును "కాను! మా నిశ్చయమును, మీ న్యాయమును గదియు మరల మరల నడుగవలసినది లే" యని గంభీరంబుగా బ్రత్యుత్తర

మొనంగిరి, అట్లు గర్వముతో పలుకుటను విన్నంతట జానకీధవునకు కోపము జనించి "ఆలాగా! సం! అట్లులనే జరుగును గాక" యని పలికి వాహినీపతులం జూచి "అలసత్వము జేయక చుట్టుముట్టి మీరీ గర్వితులం బట్టుకొనుండు. అసాధ్యముగా దోఁచెనేని మఱి మీకుం దోఁచి లాగొన రింపుఁడు. సందేహింపవల"దని యాజ్ఞాపించెను. రామచంద్రుం డను జ్ఞ నొసంగఁగానే సేనాపతులు సింహనాదంబు లెసంగ జనకజాత్మజులకు నలుగెలంకులను బలంబులం గవియించి వారిం బట్టుటకై సమీపించిరి.

ఇత్తెఱంగున దాశరథిసేనలు చుట్టుకొనుటయు లవకుశులు విజృంభించి లేశమైనను జంకక డాయవచ్చుచున్న సేనాపతులను చేరరానీక దివ్యములైన బాణగణాస్త్రములను వఱపి, వారిం బట్టియున్న యాయుధంబులు ద్రుంచియు మొనలువ్రలం జించియు, శిరోవేష్టనంబుల నెగరఁగొట్టియు, రథంబులను చూర్ణంబు గావించియు, సూతులం జంపియు, గుఱ్ఱంబురం బొరిగొనియు, పతాకలం ద్రుంగిపడం జేసియు, నాశ్వికులం గూల్చియు. ద్విరదయూథంబులం బడనేసియు, ఛిన్నాభిన్నముగునట్లు చేయుటయు సైన్యనాయకు లత్యంతకుపితులై, దంతిసంఘట్టనంబులను వీరాలాపంబులును సతిశయింప నండఱు నొక్కసారిగాఁ గప్పి, నానావిధములైన బాణంబులం బ్రయోగించువారును, ముసలముద్గరాది సాధనంబుల నేయువారును, శిలాతరునిచయంబులు విసరి పైవైచువారును, నైపుణము తెలుపగలుగని విధంబున బహుప్రకారంబుల బాలకద్వయంబు నలయింపం దొడంగిరి.

ఇట్లు పలువురు మహాసమర్థులైన యుగచర సేనాపతి పరశ్రేష్ఠులు తమపై గవిసి నొప్పించుట గాంచి కుశలవులు కినిసి సింహకిశోరంబుల వగిదిం జెలరేఁగి వనచరపతులం బెక్కండ్ర బడనేసి, రాక్షసబలంబుల వాతం బొనరించి రాజులను రూపుమాపుటయు. కాళ్లువిఱిగినవారును, చేతులు తెగినవారును, తలలు ఖండింపఁబడినవారును, పొట్టలు చీలి ప్రేవులుప్రేలువారును నై సైనికులు కుప్పలుగా గూలుచుండిరి. రుధిరంబు ప్రవాహంబుగా పాఱందొడంగెను.

బాలకు లిరువురుం గయ్య మహాదాటోపం బెసంగ బహుతర సంగర జయశీలురై పేరుపొందిన రణయోధ నికరంబు నవ్విధంబున బడలుపడం జేసియుం జంపియు కలఁత నొందించుట కెంతయు నాగ్రహించి, సుగ్రీవుం

ఘోర పర్వతమునుం దెచ్చివైచిన కుశుండు వజ్రతుల్యంబైన శరంబున దాని పొడియై పడంగొట్టెను. అంగదుండు మహావృక్ష మొకటి పెకలించి తెచ్చి విసరికొట్టిన లవకుమారుండు శరపరంపరలచే దాని శకలంబు లొనరించెను, మఱియు, నల, నీల, గజ, గవయ, గంధమాదన, శత బలి ప్రముఖులు మూర్ఛాక్రాంతులం గావించి జాన నందనులు సింహనా వారినందఱను మూర్ఛాక్రాంతులం గావించి జానకీనందనులు సింహనా దంబు లొనరించిరి.

అప్పుడవ్విధంబుఁగని, విభీషణ హస్తిముఖ, కరాళ, దండధర, దేవాగ్ని, మహోగ్ర, యుగ్రనఖ, మహాబాహు, దీర్ఘదంష్ట్ర శత్రుభీకర, పంచాస్య కాకముఖ, ఘూకలోచన, పంచశిర, యూర్ధ్వనాస, ప్రముఖులైన దనుజవీరులకదిసి, ముసల, ముద్గర, తోమర, భిండివాల, పరిఘ పట్టిస, గదా, కుంత, ఖడ్గ, శూలాది, వివిధాయుధంబులుం బ్రయోగించియు, ననేకఘోరాస్త్ర సమూహములంబఱపియు, బాలకులను చేయాడ కుండునట్లుచేసి యెంతయుం జిక్కువఱచిన వారలొక్కింత సొక్కియు, మొక్కవోని వాడిమి మెఱయుచుండ ధిక్కరించి శరీరంబుల రక్తధారలు దిగజాఱుచుండగా, కోపంబు పెంపుదీపింపగా సంధానం గురియించి మించి, యొక్కొక్కని నైదుం బదియు నిరువదియు, నలువది, యేబది యివ్విధంబున సంతంతకుం ద్విగుణీకృతంబుగా వాడి నారాచంబులు ప్రయోగించి డిల్లపడంజేసిన, రొమ్ములవ్రీలువారును, సోలువారును, మూర్ఛనొంది పడువారును, నిలువఁజాలక వెనువెనుకకుం బోవువారును, తొలంగువారును, నిరాయుధులై చేయునది లేక నిలుచువారును, పరుగెత్తువారును, చచ్చిపడియున్న శవంబుల మాటున డాగువారును, నైగజిబిజిం బడి, చీకాకునొంది, యథాయథలై విచ్చిపోయి యాబాలకుల ప్రతాపము నగ్గింపుచు, నిరాశులై దవ్వు దవ్వుల నిలచిరి. రాజులును, దనుజులకలె బాధితులై జయాపేక్షయు, సంగరోత్సాహంబును వీడి పాఱి, రొప్పాడి, పోడిమి చెడి తొలంగిరి.

ఈ ప్రకారముగా, నరాగచరానుగ నాయకులు కొందఱు చచ్చుటయు, కొందఱు నొచ్చుటయు కొందఱు విచ్చుటయు, సీతాసుతుల శౌర్యంబు హెచ్చుటయు, వారుబలంబుల మీఁదికి విజృంభించి వచ్చుటయు, సైన్యంబులఁజొచ్చి కలంచి కొల్లలకుం దెచ్చుటయు, సంతయును,

సీతాకాంతుండు కనుంగొని బాలకుల శౌర్యప్రతాప ప్రభావంబుల నెంచి యెంతయు నాశ్చర్యమునొంది, నిజబలంబులు హతంబగుట కెంతయుంగినిసి తన యరదంబును వారిపైకిం దోలించిన, రఘువీరుండు యుద్ధంబునకుం దొడఁగుటంగాంచి తొలంగిపోయిన సేనలు మరలంగూడి రొక్కుమ్మడి నార్పులుం బెడబొబ్బలుం గేకలును, సింహనాదంబులు, వట్టహాసంబులు, వీరాలాపంబులు నతిశయింపగా బాలకులం జుట్టుకొని నానాసాధన నికరంబులుం బ్రయోగించి, యుక్కుజంబుగా బోరం దొడంగిరి.

ఆసమయమున లవకుమారుం డనుజునిం జూచి "తమ్ముఁడా! ఇపుడు జరుగు యుద్ధంబింతకు పూర్వము మన మొనరించిన సంగరము వంటిది కాదు. ఇంద తరుణంబున వచ్చి యెదిరించిన సైనికులును, సైన్యాధిపతులు నాయకులును, నవక్ర పరాక్రమ బలాటోప సహితులుగా కనుపట్టుచున్నారు. కాని సామాన్యులని చెప్పదగినవారుగా నుండలేదు. ఈ యదనున మనము వెనుదీయకూడదు. ధైర్యసాహసములు గలవారమై కడు జాగరూకతకలిగి, సామర్థ్యంబు పొసఁగునట్లు పోరాడి జయము నొందవలయుం జుమీ! ఏమరకయుండుము" అని హెచ్చరించి రామచంద్రుని సైన్యములపై బాణవర్షముం గురియించుట ప్రారంభించిన, కుశుండును దనయన్న పథంబు ననువర్తించెను.

ఆతఱిని పెక్కండ్రు శూరులైన రాజులును, రాత్రించర వీరులును తరుచర యోధులును, బహుతర సాధనంబులచేతను, పాదప శిలోచ్చయంబులచేతను, కుశలవుల నలంచి కూల్పనెంచి ప్రయోగించిన మించిన విక్రమంబున నక్కుమారులిరువురును బాహుచాతుర్యంబు మెఱయ, సవ్యాపసవ్యంబులుగా దివ్యాస్త్రంబులేసి పరవీరుల మహాయుధాలం ద్రుంచియు పొడియగునట్లొనరించియు దారుణ బాణంబులచే వారినధీరతచెడం జేసియు నెందును దామయై కనుపట్టుచు విచిత్ర సంగరం బొనరించుచున్న యాచిన్నవాండ్రకును, రామచంద్రుని బలంబులకును పోరుఘోరంబై ప్రవర్తిల్లె.

— శ్రీరామచంద్రుండు కుశలవులతో యుద్ధముఁజేయుట. —

రాఘవేశ్వరుం డపుడు ప్రసిద్ధులైన తన పక్షపు యుద్ధవీరులు పడుపాట్లును, సైన్యము చావకట్టుగాఁ గూలి నశించుటయుంజూచి యాబాల

కుల యభిమానము ప్రజ్వరిల్ల స్వజన నాశమునకును, నొక్కింతతడవు తన లోఁ జింతించి విల్లు నెక్కుబెట్టి తనలో "చూచుట కల్ప బాలకులుగానుండినను, వీరు దేవాంశ సంభూతులుగా నున్నారు. సామాన్యులని యుపేక్షింబుచ్చుట యుత్తముగాదు గొప్పతప్పుచేసిన వీరు శిక్షార్హులగుటకు సంశయింపవలసినదిలేదు. ఇంతవరకు నుపేక్షచేయుటవలననే యివ్విధముగా ప్రమాదస్థితి తటస్థించినది. గతజలసేతు బంధనము వ్యర్థము. ఇకనైన వీరిం బారిగొనుటయే కర్తవ్యం" బని నిశ్చయించి మిక్కిలి వాడిమిగల తూఁపులు సంధించి శాంతుండు పుష్కల మేచకంబును నాటునట్లు ప్రయోగించెను. తీక్ష్ణములైన యాశరంబులవలన శరంబులు గ్రుచ్చి యసువుల రుధిరంబులు గారుచుండ నన్నదమ్ము లిరువురును గోపంబుమించి రకాత్ముల నిష్ఫల లుకులుచుండ, ప్రచండ కాండంబులను కోదండంబుల నమర్చి యార్చి త్రిలోక విజయుఁడు కోదండధరుండగు దశరథాత్మజునిపై బడిగించిన నమ్మహా వీరుం డాశరంబులను తృణప్రాయంబుగ్గా ఖండించివైచె.

ఇట్లు సంబంధము నెఱుంగలేక పరశత్రువులంబోలె పోరాడ దొరకొనిన యాతండ్రి కొడుకుల సమరం బెట్లుతుదముట్టఁగలదో చూడవలయు ననెడి యపేక్షగలవారై, త్రిదశులు వివిధయానా రూఢులై యరుదెంచి మింటనిలిచి యనిమిష నామధేయంబు సార్థకంబగు నట్లుగా స్పష్టము విలోకించుచుండిరి. తత్సమయమున సీతాసుతులేయు శరంబులను రామచంద్రుండును, రాఘవేశ్వరుండు ప్రయోగించు సాయకంబులను జానకీనందనులును ద్రుంచుచు కొంతతడవు సమతను నేర్పులు వెల్లడిచేయుగనట్లు శరలాఘవంబు మెఱసి పోరుచుండిరి. అపుడు వీరలను మున్ముగ్గుకుసు, శరీరములు రక్తసిక్తంబులగుటం జేసి యుభయు రథమును కరించి యొప్పుచు పిదప తివియక యత్యద్భుతంబులైన భల్లముల బోరింబోరి నదరింపుచు, విచిత్ర సమరంబును జరిగింపఁ గడంగిరి. వారలీరీతిం బోరుచున్న సమయమున, సుగ్రీవుండును, నలుండును, నీలుండును, నొకొలిక్కఁ దొక్కొక్క కొండయు, శతబలియుఁ గవయుండును, నంగదుండును నొక్కొక్కం డొక్కొక్క వృక్షంబునుం దెచ్చి సీత కొడుకులపై, విసరివైచిన, పర్వతంబులను కుశకుమారుండును, తరువులను లవకుమారుండును చూర్ణముఁ గావించి ఆవీరుల నందఱను నైజేసి. కఱకు

టమ్ములం బఱఁగించి గర్వంబడంచి సింహనాదములు గావించిరి. అప్పుడు రామభద్రుండు, తమిస్రంబను నారాచంబుచే నంధకారముఁ గల్పించి మించిన పౌరుషంబున, నవనిజాధవుల మేనులు చిల్లులు పడం జేసిన తెలిసియు నెడసేయుచు వేఱ తమస్సై ప్రయోగింపఁబడుచున్న రఘునాయకుని బాణ కౌశల పరాక్రమంబులం గాంచి బాలకు లయ్యావనీశ్వరుం డసదృశ శౌర్య బలోపేతుండగు ననుటం దెలిసికొని, ధైర్యంబు విడువక యుద్ధముఁ జేయుచుండిరి.

— రామచంద్రుండు లవకుమారుని మూర్ఛితుం జేయుట. —

'వారి యుద్ధకౌశలంబును గనుంగొనుచుండి కినిసి రఘుకులేశ్వరుం డైంద్రాస్త్రముం బ్రయోగించినకుశుండు దానివలన నేగుదెంచు నాశరమును నివారించి దివాకరాస్త్ర మేసెను. దివాకర వంశోద్భవుండును వారుణాస్త్రంబుచే యానాయకమును విగతి సత్త్వముం గావించెను. అయ్యెడ నుసంఘటోదర, ఘోరదంత, మహోదర వక్త్ర, శూలకేశ, ద్విజాస. ప్రభృతి ప్రముఖులైన, రాక్షసులు శూల, ముద్గర, శక్తి, ఖడ్గ, పరిఘాద్యాయుధంబులను భయంకరముగా నేక కాలంబున వఱరసిరి. కుశుండు విజృంభించి వారి నెదిరించి వారి వాహనంబుల నన్నియు ఖండించివైచి, తలలుద్రుంచి, రొమ్ములు విఱిచి యవయవంబులు ఖండించి, కండలు జల్లసేసి ప్రేవులూడ్చి, నెత్తురుటేఱులై పాఱునట్లు చేసి బహుగతుల నతుల ప్రయోగంబుతో సంగర కేళి సలుపుచు విహరించుచుండ లవకుమారుండు వివిధాస్త్రతతులం బఱపుచు రామచంద్రునితోఁ బోరాడుచుండెను. అప్పటి యాతండ్రీకొడుకుల యాహవప్రకారంబు చూపరుల కెంతయు నద్భుతావహంబై కనుపట్టుచుండెను. రాఘవుండేయు సాయకంబులను కుంభినీ సుతాత్మజుండును, నతండు ప్రయోగించు బాణతతులను రామభద్రుండును ద్రుంచుచు మహాలాఘవమును చాతుర్యమును నభినయింపగా పరస్పర జయకాంక్ష గలవారై యుద్ధముఁ జేయు కాలంబున రఘుకుల శేఖరుండు తనతో సమముగా నంతసేపు నిలిచి వెనుదీయక మహాధైర్యముతో మార్కొని యుద్ధ నేయుచున్న యాబాలకుని ప్రతాప శౌర్యములకును, ధైర్యమునకును నత్యాశ్చర్యమొంది తనలో "ఓహో! చూచుటకు బాలుండైయున్నను సామర్థ్యమునఁ గనఁగా నీతండు సామాన్యుండు గానేరఁడనితోఁచుచున్నది. ఖరదూషణ రావణ కుంభకర్ణ ప్రముఖులగు త్రిలోకభయం

కఠినులైన నిశాటోత్తములతో సంగర మొనరించి వారినింగూడ నేను తృణ ప్రాయముగా నెంచి నిర్మూలముం గావించినాఁడను. అపుడు సయితము నామనంబున కింతటి యబ్బురము గలుగునట్లు నాతోఁ బోరిన వాఁడొక్కండును లేఁడు. నేఁడన్ననో శరసంధాన మోక్షణ లాఘవంబున నద్వితీయుండై యున్నవాఁడు అంతమాత్రమేగా బహుశాస్త్ర వేదిగాయున్నాఁడు. ఇట్టివాని విషయంబు నలతియని తలంపఁగూడదు. వీనిని మట్టుపెట్టి తీఱవలయు" నని యెంచి కోపంబుమింట బిరాన వైష్ణవాస్త్రంబుఁ గొని యరివోసి సమంత్రకంబుగా దానిని లవకుమారునిపై బ్రయోగించెను.

త్రిలోకంబులందును, నుత్తమోత్తమంబును మాఱులేనిదియు నైన యాయస్త్రంబు భువనభూంతరములు నిండఁ దొగ లెగయింపుచు భీకరకీలికీలామాలికా విరాజితంబై వాయువేగంబునం బఱతెంచి మింట దేవతలు హాహారవంబు లొనరించి భయభ్రాంత చిత్తులై చేతులు మోడ్చి యా బాణమునకు నమస్కరింపుచుండనది దిగ్గన కుశకుమారుం డాకిన యాబాలుం డాప్రేటునకు సహింపఁజాలక విహ్వలుండై మేను మఱచి మూర్ఛిల్లి భూమిపై నొఱిగెను.

అన్నపాటుంగని కుశకుమారుండు మహాగ్రహమునొంది రాఘవేశ్వరునిపై నడరి యంపవానఁ గురియించుచు, తత్ప్రాగ్ర్యము తనితో పోరుచున్నవారిం జేరరానీయక, వీరావేశంబుని వర్తించుచుండ, జనకనందన యాశీర్వాద బలంబువం జేసి ప్రాణంబులు బోవక కుశకుమారుండు సంతోషించునట్లు లవకుమారుండు కొంతవడికి మూర్ఛఁ దేఱి మెల్లగా సమాళించుకొని లేచి తమ్మునితో పోరాడుచున్న రఘువీరునింజూచి, కోపంబు దీపింపగా, ముసుకొనివచ్చి నిలిచి "నృపాలవరేణ్యా! నన్ను మూర్ఛితుం గావించినాఁడవు గదా! ఇంక నాప్రజ్ఞ నుగను" మనికోపంబుతోఁ బలికి "తనతల్లి యాశీర్వదించి, యే సాధనంబునుం జనిచేయ నపుడు ప్రయోగించుటకై యొసంగినదియు, నామెకు దేవేంద్రుండు ప్రసాదించినదియునైన దివ్యబాణంబుఁగొని మంత్రపూర్వకంబుగా వింటసంధించి, గురువర్యుండైన వాల్మీకిమహర్షిని ధ్యానంబుఁ జేసి "నాకీయస్త్రం బొసంగిన మాజనని పరమ సాధ్వియగునేని, మాను గురుండైన మునివరుండు తపోమహత్వంబు గలవాఁడగునేని, నేను నాతల్లి యొక్కయు ఋషికలోత్తముని యొక్కయు సేవయుంటను, వారిపై భక్తియుందును, కొంఱం

తాలేనివాఁడనై నిర్మల క్షాత్రంబున మెలంగువాఁడను నేని, మహాబ్రహ్మయోగం గిన యీ దివ్యాస్త్రం బీరాజశేఖరుం గూల్చుంగాక" యని యానవలిడి దానిం బ్రయోగించెను. ఇట్లు లవకుమారుండు చేయుటయు, తద్బాణంబు నిర్వ్యాజ జ్వాలాభీల కరాళంబై మింటికి పొగలెగయ మండుచు, మింటనే

—రామచంద్రుఁడు గాఢ మూర్ఛనొందుట.—

పేలెను. క్రింద సైనికులును తెలియుపడి చేష్టలుదక్కి యుప్పొంగుచుం డగా రామచంద్రుని మీఁది కడరుటయు నమ్మేటి విలుకాఁడు తనకుంగల సామర్థ్యం బంతయును వినియోగించి బహువిధ దివ్యబాణములం దాని పైఁ బ్రయోగించెను, కాని యాశరంబు లన్నియు నిరర్థకము లయ్యెను. లవుని బాణంబు జానకీజాని ప్రయోగించిన సాయకంబుల నెల్లను భస్మీకరించి పఱతెంచి, ప్రళయ కాలంబున మహాకాలుని శూలంబు లీల నత్యుగ్రముగా నత్వరంబున రఘుకులేశ్వరుని ఱొమ్మున నాటెను.

ఇవ్విధంబున బాణంబు దాఁకుటయు రఘువరుండు మూర్ఛితుండై నిలువలేక తటాలున సోలి తేరిపై నొరిగెను. అపుడు సైనికుల హాహాకార ధ్వనులును నంబరంబునమ్రోఁగుచున్న వేల్పుల హాహారవంబులును భూనభోంతరాళ మంతయు నిండి మాఱుమ్రోఁగఁ దొడంగెను.

కుశలవులంత బోవక వానర నర రాక్షస నాయకులను పరిపూర్ణముగా హతమొనరించి పరమానందమును జెంది, పరిపూర్ణ విజయంబు గలవారై యప్పటికి చాల ప్రొద్దుపోవుటయు, నింకను దడవుండినచో తల్లికోపించునని యెంచినవారై యాశ్రమంబునకు చరుగ నుద్దేశించి, తమ జయమునకు గుఱుతుగా, తమచే నచ్చోటఁ గూలిన రాజోత్తముల భూషణములును, కొన్ని వస్త్రములుం గొంపోయి తమ తల్లికిం జూపి యామెను సంతోష మొందింపవలయును నని తలంపున తత్కార్యమునకై మగ్నులై వడివడిగా యుద్ధరంగమందుపడిన యుత్తమ పురుషుల తనువులను వెదకుచుండిరి.

అట్టియెడ రథసారథి మహాదుఃఖముతో, తేరిపైఁ గూలియున్న పుణ్యశీలుండైన రఘువేశ్వరుని దేహంబును జాగ్రత్తముగా నుండునట్లుగ సవరించి రోదన మొనర్చుచు, మెల్లమెల్లగా ఖండిత చతురంగ బలాంగ ప్రకర మధ్యంబున తేరుంగొని వచ్చుచుండ, నొకచోట కుశలవులతో పోరి, వారి బాణఘాతంబులచే మిగులనొచ్చి పతనమించి నిలువఁజాలక,

వచ్చి కూలియున్న వీరుంగుల నడుమ రాముడు వచ్చిన విధంబుగానే, యొకరిమీద నొకరుగా పడియున్న నిర్జీవులగు హనుమంత జాంబవంతులు, రామచంద్రుని యరదంబు కడ జేరువకు వచ్చుటయు, నప్పటికి కొంతము పురిగొని మెల్లగా లేచి యారథంబునొద్దకరిగి, దానిపై నిద్రించు దాని విధంబున ముకుళిత నేత్రుండై పడియున్న రాఘవేశ్వరుం జూచి మహాశోకంబునొంది, జేరంబోయి "హా రఘుకులేశ్వరా! హా పుణ్యగుణాకరా! హా దీనజన మందారా! వీరాధివీరా! యుగ్రవిక్రమాఢ్యా! శరణాగత వత్సలా! కరుణా స్వరూపా! కౌసల్యా గర్భశుక్తి సంజాతమౌక్తికాయమానా! స్వామీ! త్రిలోకములందును, నీకు సాటివచ్చు వీరుండు గలుగడు రావణాదులను స్వచాపలీలం ద్రుంచి దిగంత విశ్రాంతకీర్తి నొందిన మహిమాధురీణుండవైన నీవు దుర్బలుని చందమున నొక బాలకుని జయింపలేక యతనిచేఁ గూలుట యెట్టి విచిత్రమని పలుకవలయును? ఇటువంటి విపరీత మెందైనం గలుగునా? దైవతంత్ర మెప్పటి కెటులనో యెఱుంగువా రెవ్వరు? దేవా! ఇంక మాకు దిక్కెవ్వరు? నీపాదారవిందములు సేవించుచు, సంతుష్టినొంది జీవించుచున్న మమ్మింక పాలించువార లెవ్వరు? అయ్యో! మీరు పడుటకు పూర్వమే, ఈ ఘోరమును చూడక పూర్వమే మాప్రాణములు పోయియుండినచో ఇటువంటి మహాదుఃఖము మాకు లేక పోవునుగదా! చిరజీవిత్వము మాకు గలుగనేల? ఎందు బోవుదుము? ఎవని నాశ్రయింపుదుము? హా! రామా! రామా!" యని బహుభంగుల రామచంద్రుని గుణాదులు వర్ణించి వర్ణించి వాపోవం దొడంగిరి.

లవకుశులు హనుమజ్జాంబవంతుల యొద్దకువచ్చుట.

అట్టియెడ, శత్రుఘ్న లక్ష్మణ భరత ప్రముఖుల యాభరణాదులం గొన్నింటిం గైకొని రామచంద్రుని భూషణంబులకై వచ్చుచుండిన లవకుశులు రఘుకులేశ్వరుని యరదంబు కడకు సమీపముగా వచ్చియుండుటయు, హనుమంత జాంబవంతులు రాముని కళేబరంబు చెంతఁ జేరి శోకించుచుండుట గాంచి జూచి "ఓహో! ఆ రామచంద్రుని తేరువద్ద సాగిలంబడి వచ్చెను గాంబోలు. అదిగో! అచ్చోట నిలుచంబడియున్నది. అందఱుం గూలిరని తలంచితిమి కాని, ఇరువురు వానరు లెట్లో తప్పించుకొని బ్రతికియున్నారు. అదె రామచంద్రునింగని దుఃఖించుచున్నారు. మన ప్రేటు

లవలవ వీరిచుపురుషుంబడక జీవించియుండుట యెట్లో తెలిసినది కాదు.” అని మాటలాడుకొనుచు రథంబు చెంతకువచ్చిరి. వారిని చూడగానే భయభ్రాంతుండై తటాలున తేరుసు డిగ్గనురికి సూతుండు చాటుచాటు నకే పరుగెత్తిపోయెను. లవకుశులువాని చర్యంగనుంగొని నవ్వుకొనుచు జాంబవంత సమీరకుమారులం జేరి నిలిచి. తమ్ముంజూచి వెలవెలంబోయిన మొగంబులు గలవారై యున్న యాగహయచర వీరద్వయంబుతో “ఓ భల్లూకప్లవంగులారా! మీరితేని బలంబులు మాచే నిహతంబులయ్యె మీరు మాత్రమెట్టి విధంబునం జావకున్నారు? మీ తెఱం గాశ్చర్యముం గలిగించుచున్నది తెలియవలయుం”నని యడిగిరి.

జాంబవంతుండు వారలంజూచి “బాలకులారా! మేమును జచ్చినే యుండుదుముగాని మాకు గాయములు కుండునట్లు నిగ్గయములగలము. దానిచే మాప్రాణంబులం బోవద్యోను. ఇందు వింత కేమియును లే”దని పలికిన. లవకుమారుండు వారలంజూచి అలాగా! అటుల నగుకేని మీరాడు మా మాటంట మా యాశ్రమంబునకు రండు. వచ్చితిరేని దయను పుణ్యగుణశీలయైన మాతల్లి దీనులరైన మిమ్ము నాదరించును, పోదము రం”డని త్వరచేసిన, హనుమంతుడును, ఋక్షవరుడును, నొకరి మొగము లొకరుచూచుకొని, యాకుమారులు తాము జానకీపుత్రులని చెప్పియుండుటచే వారి తల్లియైన యాజానకిని రామచంద్రుని యర్ధాంగియో లేక యీపేరుగలిగిన యన్యకాంతయో తెలుసుకొనవచ్చునని, తాము వారివెంటఁ బోవుటయు నొకవిధమున ననుకూలమే యగుననియుం దలంచినవారై యిరువురు యభిప్రాయంబులను నేత్రసంజ్ఞల మూలమునఁ దెలుపుకొని వారినిగూడి చనుటకు సంసిద్ధులైరి. అంతట సీతాసుతులు రామచంద్రుని భూషణములును విల్లును బాణములును గుఱుతుగాఁ గైకొని వానర భల్లూక వీరుల నిరువురం దోడ్కొని యటదాపున నొక చోట మఱుఁగున బంధించియున్న యాగాశ్వమును బట్టుకొని పరమ సంతోషముతో వాల్మీకాశ్రమంబునుజొచ్చి పర్ణశాల దగ్గఱకుఁ జే, ఏమి ముప్పు గలిగెనో యని తమ తడవునకై భీతినొంది రాకకు నిరీక్షించుచున్న తల్లి యొద్దకరిగి యాగాశ్వ వనచరద్వయమును వాకిటనిలిపి తాము లోనం జొచ్చి, కొనివచ్చిన యాభరణంబులు మొదలగు వానిని ముందుబెట్టి నమస్కరించి మొదటనుండియుం జరిగిన కథ నంతయుం జెప్పి, సైంధవ

మును. వనచరులును వాకిటనుండుటం దెలిపిరి.

అపుడు జనకసుత తనకుమారులు చెప్పిన వృత్తాంతమునువిని, వారు తెచ్చిన సొమ్ములను, శరశరాసన ములం జూచి తనలో సంశయ మును దిగులును నంకురింపగా బిరబిర వాకిటికివచ్చి యెదుటం దోచిన గుఱ్ఱముంగనెను తాము చెప్పిన మాటలకు మాటాడక వినగానే వివర్ణ ముఖయై యురుగుచున్న జననిం గాంచి, యామె భావంబును దెలిసికొనఁ బాలకకుమారు లిరువురును నామె వెంటనే పర్ణశాల వెలువడివచ్చిరి.

సీత వాకిటఁ గదలెంచి యశ్వముఖంబునఁగట్టియున్న స్వర్ణపత్ర మున లిఖింపఁబడియున్న వాక్యంబులం జదువుకొని మహాదుఃఖము పొర లివచ్చుచుండగా నిలువున నీరై "హా! రాఘవేశ్వరా! పుణ్యాశ్రయా హా!"

—* ఆంజనేయ జాంబవంతులు జనకజను సందర్శించుట. *—

యని మొదలునరికిన కదళికాగం బోలెపడి మూర్ఛిల్లెను. అపుడు కుమా రులు మిగుల దిగులొంది యామెకు పలు తెఱంగుల శైత్యోపచారము లొనరింపుచు తత్కారణము మెఱుంగలేక మిక్కిలి తత్తరపాటునుం బొందఁ దొడంగిరి.

ఈ ప్రకారము బాలకులు శైత్యోపచారములు చేయుచుగా సీతా దేవి కొంతవడికి తెలివినొంది కన్నులనుండి శోకాంబువులు ధారలుగా గారుచుండగా గద్గదస్వరముతో నిజనందనులం జూచి యిట్లనియె.

—* సీత రామాదులు గూలుట నెఱింగి శోకించుట. *

బాలులారా! మీరు మహాపరాధంబు నొనర్చితిరి. యే కార్యము వలననన్ను సంతోషింపఁజేయఁదలంచినారో యాపనిచేసి నను నగాధం బైన శోకసాగరములో పూర్ణముగా ముంచివేసితిరి, అయ్యో! దైవమా! ఇంక నేమి చేయుదును? బిడ్డలారా! మీచే కడపటఁ గూల్పబడిన మహా త్ముఁడే మీతండ్రి, తత్పూర్వము మీరు పడగూల్చిన రాజకుల భూష ణులైనవారు మీపినతండ్రులు హరిహరీ! ఎట్టికీడుసంభవించెను? ఈదుఃఖ వారిధి దాఁటుటయెట్లు నని పలికి గోడుగోడున నేడువఁజొచ్చెను. పిడుగు వంటి తల్లి వాక్యములు వినగానే లవకుశులు నివ్వెఱపడి, యేమియుం దోఁచక తత్తరపాటుతో "ఏలాగూ! వారు మాతండ్రియు పినతండ్రు లును నగుదురా! అయ్యయ్యో! ఓజననీ! ఈవార్త నిప్పటివరకును విని

లైన యున్నవారము కాము. మాకు మునివరుండే తండ్రియని యింత వరకును తలఁచుచుంటిమిగాని మీరు జనకుండు మఱియొకండనుట నిజంగము ఎప్పుడును నీవైనం జెప్పియున్నదానవు కావు, ఆ రాజశేఖరులు మా వృత్తాంతమును విచారించిరి, అప్పుడు మేము జానకీనందనుల మని చెప్పినారము. కాని అప్పుడైనను వారిలో నొక్కరును మా యుదంతము నెఱుంగుటకై ప్రయత్నించి యుచ్చోటికి రప్పించి నిన్నుఁజూచినవారు కారైరి. వీరికి మాకు వాదుఫలాది సంబంధముగలవారని యెట్లు తెలియును? మేము దశరథాత్మజు లగుటయు నయోధ్యాపుర వాసులగుటయు మాత్రమేగాక సత్తియేమియు వారైనం దెలిపినవారు కారు. తెలియక బుద్ధిపూర్వకముగా మేము తండ్రిని పినతండ్రులం గూల్చి యధికమగు పాపము నొడిగట్టి తీరనిదుఃఖము ననుభవించుటకు పాత్రులమైతిమి. అమ్మా! ఏమిచేయుదుము? ఆకార్యమొనరించి యధికమైన దుఃఖమును నీకాపాదిల్ల తీసిన క్రూరచిత్తులగు మమ్ము నీవు యెటుల శిక్షించెదవు, దాని ననుభవించుటకు సంసిద్ధులమై యున్నా" మని వగలకి శోకపూరిత దీనవదనులై నిలిచిరి.

జనకసుత యావిషయంబున కొడుకులయందు తప్పు లేదనియు, తెలియనివారగుటచే యటులచేసిరనియు, ఎప్పుడును తన వృత్తాంతమును వారితోడ చెప్పకయుండిన మహాపరాధము తనయందే కలదనియుం దలంచినందనుల నట్టిట్టని యేమియు ననకొల్లక, నిజభర్తను. మఱఁదులనుం దలంచి వారి గుణగుణ విశేషముం దలంచి వగవి వగవి శోకించుచుండెను.

— హనుమంత జాంబవంతులు సీతాదేవి యొద్దకు వచ్చుట. —

ఈక్రమంబున నొంటరి సీతాదేవి వగవించుచుండగా నట నొక్కింత దూరమున లవకుశుల యాజ్ఞప్రకారము చెట్టుమాటున నిలిచి యున్న హనుమంత జాంబవంతులు బాష్పోద్గతులై బాహోపుటమున నిడి బిరబిర నామెయొద్ద కేగుదెంచి పట్టువీడి నేలఁబడి వాడినతీఁగెయుం బోలె ధరపై నొరిగి నొచ్చుచున్న పుణ్యవతిని జనకపుత్రినింగాంచి భయభక్తి వినయవిధేయత లతిశయింపగా సాష్టాంగ దండప్రణామంబు లాచరించి ముకుళితహస్తులై నిలుచుటయు. వారింజూచి సీత తన శోకము

మతియుం జెల్లుగా మించుచుటయు లేచి కూర్చుండి దగ్గద స్వరముతో "ఓ యంజనీనందనా! ఓయి జాంబవంత! రామచంద్రుం డనెడి సూర్యుం డస్తమించెనా? ఆమహాత్ముని తమ్ములును సమరాంగణంబున నొరిగి నారా? అయ్యో! ఇంక నే నేమిచేయగలను? దిక్కెవ్వరున్నారు? కట కటా! ఇట్టి మహావిపర్యాసము కలుగునని కలనైనం దలంచిన దానం గాను, మీరలెందరో యుంటిరిగదా! మీలో నొక్కండైనను, ఈ బాలకు లెవ్వరగుటయుం దెలియుటకు ప్రయత్నింప కూడదా? హా! విధాతా! పాపాత్మురాలనని యిటువంటి మహాదుఃఖము నొందునట్లు గావించితివా? హనుమంతా! ఎటులగని వారగుటచే యీకుమారులు క్రమముదప్పిన కార్యముం జేయుచున్నపుడు బుద్ధిమంతుండవైన నీవైన నుం జెప్పరాదా? వారింపరాదా? సమీరకుమారా! పరమపావన స్వరూ పుండైన రామచంద్రుండును, సకల శుభగుణాకరులగు భరత లక్ష్మణ శత్రుఘ్నులునుం గూలిరిగదా! ఇంక నెవ్విధంబున నిర్వహింపగలను! ఇటువంటి ఘోరవృత్తాంతమును విని శోకించుటకొఱకా యింత కాలము వఱకును భగవంతుండు నన్ను బ్రతికియుండునట్లు చేసెను కాంబోలు" అని తత్పూర్వకాల వృత్తాంతములం దలంచి యేమియేమో చెప్పిచెప్పి దుఃఖిం చుచున్న సీతా మహాదేవివిమాడి హనుమ జ్జాంబవంతులు మితిలేని వ్యసనముగలవారలై యిట్లనిరి.

"ఓ తల్లీ! ఈకుమారులు తాము జానకీ సుతులమని చెప్పినందు నను, వీరు రామచంద్రునిం బోలిన యాకృతులుగలిగి యున్నందునను మాకు సంశయముగలిగి, ఒకవేళ నీకుగలిగిన కుమారులుగాను దురేమో యని తలంచి గారము గాని, తమకు తండ్రి వాల్మీకిముని చెప్పిరి. గావున యామునివరుని పత్నికి జానకీదేవి యనెడి పేరుగలదేమో యని తోంచి నందునను, ఈవిషయమును విచారించి తెలుసుకొనుటకు, శత్రుఘ్న లక్ష్మణ భరతులుగాని శ్రీరామచంద్రుండుగాని ప్రయత్నింప కున్నందు

— సీతాదేవి యుద్ధభూమిలో రామచంద్రుడు పడినచోటున కేగుట. —

నను. వారియాజ్ఞ మాకు లేనందునను, మేము పూని విచారించి తెలుసు కొనుటకు సాహసింపలేకపోతిమి. అందువలననే యిటువంటి యపాయ సంఘ టిల్లినది! మహోపద్రవము వాటిల్లినది, భగవత్సంకల్ప మిటులనై యుం

డగా మన యత్నము లేమి చేయును! కర్తవ్యమిది మిథ్యమని పలుకుటకు మాకు తోఁచకున్నది" యని పలికి వారును నపరిమితముగా దుఃఖింపఁ దొడంగిరి.

ఇవ్విధంబున వారలును కొంతతడవు చింతింపుచుండిరి. పిమ్మట జనక నందన వనచర పతులఁజూచి "ఓ గుణవంతులారా! నా ప్రాణేశ్వరుం డైన రఘుకుల శేఖరునిం జూడవలయును. మీరు నన్నాలోక పూజ్యుం డుపడియున్న చోటునకుం దోడ్కొనిపొండు నాకు క్షణమైనను సైరింప నిలువ నోఁప" నని ప్రయాణోన్ముఖయై లేచిన, జాంబవంతుఁడును హనుమంతుఁడును, నయ్యమకుజారిం జూపుచు పర్ణశాలయొద్దనుండి మెల్లమెల్లగా శిలాకంటక ములం దప్పించి నడిపించుకొని సంగరభూమికిం బోఁదొడంగిరి. ఆసమయమున, తామొనరించిన కృత్యము మహోపద్రవంబుగా పరిణమించుటచే మిక్కిలి దిగులును వ్యసనమునుం బొందినవారై లవకుశు లిరువురును నంబవెంట తామును పోలికలనికిం జనిరి.

పూర్వోక్త క్రమంబున నిచ్చోట నిట్లు జరుగుచుండగా, నట్లన యోధ్యయందు, జరిగినవృత్తాంతమంతయు, కౌసల్యా, కైకసుమిత్రలు, సేవకులవలన నెఱింగి, యాకాశము విఱిగి తలలపైఁ గూలినట్లుతోఁచి మేరలేని దుఃఖమునుజెంది భోరుమని వాపోవఁదొడంగిరి. క్షణములో తద్వార్త పురమంతయు వ్యాపించినందున లోకము మునింగినట్లు తలంచి పౌరులు దుఃఖవారిధిలో మునింగి పరితపించు చుండిరి. ఈసమాచారమంతయును, కులగురుండగు వసిష్ఠ మునిశ్రేష్ఠుండు నిజమహిమచే నెఱింగి యనేకులు శిష్యులు వెంటరాగా నయోధ్యాపురంబున కరుదెంచి సముచిత ప్రకారమున, సుగుణవతులైన కౌసల్యాది రాజకాంతలం జూడగని వారిచే పూజలంది రామచంద్రాదుల వృత్తాంతమును వారుచెప్పగా తెలియుచు దానివలె వినియిట్లనియె.

"ఓ పుణ్యగుణ నిధులారా! నేనిక్కి గానుచుంతియైనను మీరువ్యసనపడకుఁడు. ఇటుల జరుగుట కంతకును నిమిత్తములు పెక్కులు గలవు. అందుచేతనిపుడీరీతిని సంభవించినది గాని యన్యము కాదు. రామచంద్రుని జయింపఁగలవాఁడును కూల్పఁగలవాఁడును త్రిలోకంబులందును లేఁడు. అటువంటి మహానుభావుని విష్ణుస్వరూపుని నొక బాలుండు పడఁగూల్చె

పనినచో, యుడిదైవకృత్యముగాక మఱియేమగును! నీరాకే యాలోచింపుఁడు, ఇప్పుడిటుల నగుటచేత బ్రమాదమేదియును లేదు. ఎల్లియో, మాఱునాడో, రామచంద్రుండు, తమ్ములతోడను, సీతామహాదేవితోడను, పుత్రులతోడను, సకల బలంబులతోడను, మహావైభవముతోడ నయోధ్యకువచ్చును. రామచంద్రాదులు బడసేసిన గోరాకాలకులు సీతాసుతులును గాని యన్యులుగారు. జనకజ సజీవయై వాల్మీకి యాశ్రమముంజేరి యాకుమారులంగనెను. శీఘ్రకాలములో నందఱును బ్రతికి లేచి రయోధ్యాపురం దెలిసి కూడుకొని వచ్చెనట. అంతవరకును మీరు వ్యసనంబుఁదక్కి నిర్విచారచిత్తులరై! యుండుఁడు. మీశోకము వెట్టిగ మీకీ రహస్యముఁదెలిపి దుఃఖము నివారించిపోవుటకే నేనువచ్చినాఁడను సాధ్వీమణులారా! ఇంక నేను పోయెదను రామచంద్రుండు వచ్చిన పిమ్మట మరలవచ్చెద" నని చెప్పి వారి చిత్తంబుల యుత్తలపాటుఁదొలంచి ధైర్యంబును జెందఁజేసి శిష్యులతో నిజాశ్రమంబున కేగెను.

ఆఱవప్రకరణము.

సంపూర్ణము.

రామాశ్వమేధయాగము.

ఏడవప్రకరణము.

నారదుండు వాల్మీకితో రామాదుల వృత్తాంతంబు చెప్పుట.

ఈరీతిని జరుగుచుండగా త్రిలోకసంచారియైన కలహభోజనుండా సమాచారం బంతయుంజూచి, యావార్తను పాతాళలోకంబున యజ్ఞార్థమై యున్న వాల్మీకి మహర్షి కెఱింగింపఁదలంచి త్వరితగమనంబున నచ్చోటికేగి నాగులచే సత్కృతుండై యచ్చోటనుండు వాల్మీకిం జూచి, రాఘవేశ్వరుం డశ్వమేధయాగము సేయ నుద్యమించుటాదిగా నప్పటివఱకును నడచిన సర్వంబునుం జెప్పి "మునివరేణ్యా! పవిత్రవం

తమైన సూర్యవంశము నుద్ధరింపు"మనెను. తత్పూర్వమే యటులు జరుగు ననుటం దెలిసికొనియున్న యుత్తపోధనుండు దేవమునివరుం డటుల చెప్పగానే "ఓహో గొప్ప ప్రమాదమును, సంకటమును లటస్తించినదే శీఘ్రముగా నచ్చోటికి పోవలసినది యావశ్యకము. నీవును రమ్ము. ఇరు పురమునం బోవుద" మని చెప్పి యప్పటికి తానువచ్చియున్న యజ్ఞకర్మ సంపూర్ణమై యుండుటంజేసి, నాగ్రశ్రేష్ఠుని దీవించి వారివలన ననిపించుకొని వేగంబుగా భూలోకంబునకువచ్చి నిజాశ్రమంబుం జేరి, యాశ్రమవాసులచే, సీతాదేవి యుద్ధభూమి కరిగియుండుటం దెలిసికొని నారద సహితుండై యచ్చోటికిం బోయి యుద్ధరంగంబుం జేరి, కాలునిచే మూల్పబడ్డ నూడి రూపులకు సందు లేక గుట్టలు గుట్టలుగా ద్రుగ్గిపడియున్న బలంబులం జూచి యాశ్చర్యమొందుచు, సీతాదేవి యున్నచోటునకుం జేరం బోయిరి.

హనుమదాదులతోడ నంతకుమున్న యామహీనందన నిజనాథుండు పడియున్న తేరును సమీపించి పతిం జూడంబోయి, గాఢనిద్రా పరవశుండునుం బోలె కళదగుగని మోముతో కన్నులుమూసి యొరిగి యున్న ప్రాణేశుంజూచి "హా! రామచంద్రా! రఘుకులవార్ధి పర్వశర్వరీ వల్లభా సుగుణరత్నాకరా! దిగంత విశ్రాంత యశో విరాజితా! కరుణా స్వరూపా! శరణాగతవత్సలా! దీనజనమందారా! పుణ్యస్వరూపా! స్వామీ! త్రిలోక విజయుండవైన నీకు నిట్టిగతి సంప్రాప్తించెను గదా! అయ్యో! విధివిహితమున కేమనవచ్చును? నీవు నాయందు కోపమునుజెంది యడవులకు బంపినను, సదా నిన్నే ధ్యానింపుచు, నెన్నటికైనను నాయందు తప్పులేదనిం దెలిసికొని కనికరించి నన్ను చేపట్టగలవని దృఢనిశ్చయముంగల దాననై కాలమొకరీతిగా గడపుచుంటిని. నాయందు భగవంతునకు దయలేక మఱియును కష్టదుఃఖము లొందింపం దలంచి యివ్విధంబునం గావించెను కాంబోలు. అకటా! ఇంక నేమిచేయుదును? నన్ను రక్షించువా రెవ్వరున్నారు? ఓసుగుణశీలా! ఇదె నీయర్ధాంగినైన నేను చెంతం జేరి విలపించుచుండగా కన్నులు విచ్చిచూడ వేల? మాటాడ వేమి? నాదుఃఖంబు వారించి యోదార్పకుండుటకు కారణమేమయ్యెది? నాపైంగల కోపము నీలోన నింకనుం దొలంగదయ్యెనా? పాపాత్మురాల నని యెంచి నాతోడ పలుకరాదని మౌనమున నున్నవాఁడవా?" యని

పలుతెఱంగులం బలుకుచు వాపోవుచున్న ధరాసుతం జూయుంచిన నెలు చుటయు, నయ్యెడల హఠాత్తుగా వచ్చిన యా మునీంద్రద్వయమును గాంచి దిగ్గన లేచి నమస్కరించి, మిక్కిలి దుఃఖముతో నడచిన వర్తమానమును, తనకు సంభవించిన యపరిమితమైన దుఃఖమును వారితోడఁ జెప్పి ఘోరుఘోరున నేడ్వఁ దొడంగెను.

శిలలైనం గరంగునట్లు వాపోవుచున్న యా సాధ్వీమణి శోకమును చూచి వాల్మీకి మిక్కిలి కనికరమును జెంది యామెతో నిట్లనియె.

"ఓ పతివ్రతా శిరోమణీ! జనకరాజపుత్రీ! నీవిట్టుల నేల దుఃఖించెదవు? ఇది యంతయు భగవంతుని సంకల్పము ప్రకారము జరిగిన విశేషముగాని యితరము కానేరదు. నీ మేలునకే దేవుండీలాంటి విచిత్రమును గలిగించినాఁడు. ఇపుడేమియును మించిపోయినది లేదు. చింతవిడిచి శాంతచిత్తమున నుండుము. దైవము నీకుతోడై శ్రేయము నొందింపఁగలండు. ఊఱడిల్లియుండు" మనియెను.

మునీంద్రు లిట్లనిన, వేలుపుం దపసియు నామె నూరార్చుచు వాల్మీకి పలికినట్లే పలుకుటయు, వారిమాటలయందలి యర్థమును గ్రహింపఁజాలక, యామె "మహాత్ములారా! నే నింక నేమి మీకు చెప్పఁగలదానను? దైవము కలిగించు శుభం బింక నెచ్చటనున్నది? చేయవలసినంత మంచియుం జేసినదైనది. నను తీఱని శోకసాగరములో ముంచివేసెను. ఏవిధమున పాపచిత్తనైన నాకింక యూఱట గలుగును? శాంతచిత్తనై యుండుటెట్లు? అయ్యో! పరమపావన గుణనిధియగు నా ప్రాణేశ్వరుం డిట్టి నిర్దయుండగుట తోడనే నాబుద్ధికి లోకమే యుద్ధమునుంచినట్లు తోఁచుచున్న" దని యేడ్చుచున్న వల్మీకభవుండు "ఓ పుణ్యవతీ! నీపలుకులు వినగా వెఱ్ఱిదానవుగా చెప్పఁదగియున్నావు. వివేకవంతురాలవైన నీ వేయుక్తాయుక్త సమయోచిత సందర్భములం దలంపక యిట్టిధంబునం బలుకఁదగునా? నిన్ను నీవు తెలిసికొనలేక యీలాగున దుఃఖమును బొందెదవుగాని యెఱింగికొనినచో నీకీదుఃఖము సంభవింపదు. ఎవ్వతెవని నిన్ను నీవు తలంచుచున్నావు? భూపుత్రీ! భూర్భువస్సువరాది లోకంబులకెల్ల నెవ్వం డధీశుండో, యా వైకుంఠపతియగు శ్రీమన్నారాయణునకు నీవర్ధాంగివి సుమీ! లోకమాతవు, పరదేవివి కారణవశంబున నయోనిజవై మనుష్య రూపమున భూమియందుద్భవించిన పరమపావన స్వరూపిణివి. ఆదల

త్స్వామి. ఇట్టి త్రిలోకవందిత పాదారవింద యుగళవగు నీకు చింతలు కలుగునా? ఈ రామచంద్రుం డెవ్వఁడని తలంచుచున్నావు? పరమ పురుషుండైన హృషీకేశుండని తెలియుము. ఎవ్వనివలన సృష్టిస్థితిలయములు జరుపఁబడుచుండునో, యాపురాణపురుషుండె దేవతా సార్వభౌముఁడే యీరఘుకులోత్తముఁడు. దుష్టశిక్షణ శిష్టసంరక్షణార్థము మనుష్యుండై జన్మించి లోకంబులోని దుర్మార్గులను నాశముఁ గావించుచున్నాఁడు. పరంధాముఁడైన యీ మహాత్మునకు చావునుం బుట్టుకయు నెక్కడివి? ఇది యంతయుం బ్రసిద్ధ లోకత్రయవినుత చరిత్రుండైన యీ పుణ్యుని మాయాలీలలు గాని యథార్థముగాదు. తల్లీ! రఘుకులేశ్వరుండును నతని-యనుజాతుఁడును, సకల బలంబులును, నింకఁ గొన్ని నిమిషములలో సజీవులై లేవఁగలరు. రామచంద్రుండు మహాసంతోషముతో నిన్నును, నీకుమారులను నెంతయు నాదరించి మిమ్ముఁ దనవెంట నయోధ్యకుఁ దోడ్కొని పోఁగలండు. కొంతతడవు శాంతమానసవై యుండు" మని చెప్పెను.

ఆమునిశ్రేష్ఠుని మహిమ నెఱిఁగియున్న దగుటచేతను, తనకాయనయందు మిక్కిలి భక్తిగలిగి వర్తించుచున్న కారణమునను నటుల వాల్మీకిమహర్షి చెప్పఁగానే, దుఃఖించుటమాని శాంతిఁబొంది మాఱువలుకక యూరకుండెను. అంతటివరకును, భయంబుచే తొలంగి నిలిచియున్న సీతాసుతులు మెల్లఁగా సమీపించి యామునిద్వయమునకు నమస్కరించిరి. సర్వజ్ఞులైన యా మహర్షులు కారణంబటుల జరుగునట్లుండుటం దెలిసియున్నవారుగాన బాలకుల నేమియు నాక్షేపింపక దీవించిరి.

— వాల్మీకి రామాదులను సైన్యసహితముగా బ్రతికించుట —

పిమ్మట వాల్మీకి మునిశేఖరుండు భగవంతుని ధ్యానించి నిజకమండలమునందలి పావనోదకములు గైకొని, రామచంద్ర రామానుజ ప్రభృతులును, సకల సైన్యములును, సజీవులై లేచునట్లు సంకల్పించి యాసలిలమును యుద్ధభూమిపైఁ జల్లెను.

ఆహా! తపోబలమునకు సాటియెయ్యది? ఎంతటి మహిమయునవలయును? తపోధనుం డవ్విధంబున కమండలోదకములం జల్లగానే, ఇంద్రజాలంబునైవడిని రథగజతురంగ పదాతివర్గంబు లన్నియుం దొల్లింటియట్ల నేయెడరుపులేక లేచెను. రామానుజులును, రాఘవేశ్వరుండును,

నిద్రబోయి మేల్కాంచినవారివలె లేచిరి. ఇటుల నందఱును సంతోషము తో సజీవులై లేచినంతట రఘువల్లభుండు తనకెదుటనిలిచిన పావన మునిద్వయమునుం గాంచి భక్తి యతిశయిల్లంగ వారికి సాష్టాంగ దండ ప్రణామంబులు చేసెను. మునులు రామచంద్రుని నాశీర్వదించిరి. అట్టి సమయమున నటుతొలంగి నిలిచియున్న సీత, మునీంద్రుని కనుసన్న నెఱింగి పుత్రులం దోడ్కొనివచ్చి కౌసల్యానందనుని పాదంబులకు నమస్కరించి ముకుళిత హస్తయై లజ్జా సంతోషంబులు మనంబున బెనంగగా. వాల్మీకి మహాత్మునను గాంచి యచ్చెరువొందుచు నొక్క దూరనిలిచెను. లవకుశులును నట్లే నిలిచిరి అంతలో భరత లక్ష్మణ శత్రుఘ్నులు తమయన్నయున్నెడ కరుగుదెంచి యచటనుండు వాచంయమి శ్రేష్ఠులంగనుగొని, తొలుతవారలకు మ్రొక్కి యనంతరము రాఘవేశ్వరునకు నమస్కరించి యచటనిలిచియున్న జనకరాజనందనను జూచి. యామె మృతినొందియుండునని తలంచి యున్నవారు గావున నపుడు సజీవయై సంతోషముతో నచ్చోటవచ్చి యుండుటంగని యామె చరణంబులకు వరుసగా నమస్కారములు గావించిరి,

అట్టియెడ రామచంద్రుండు, తాము తలంచినట్లు జనకరాజనందన దుష్టమృగముల కెరయై పొలియక బ్రతికియుండుటకును, నామెతోడ నిరువు రర్భకులు సయితము నిలిచియుండుటకును నెంతయు విస్మయించి వారివృత్తాంతమును దెలియంగోరి వాల్మీకి మునివరుంజూచి "మహాత్మా! వేగిరపడి చాకివాని మాటలు కారణముగా నేనుజనకసుతను కపటంబున నరణ్యముల డించివచ్చునట్లు నా తమ్ముని కాజ్ఞాపించితిని. అతండట్లే గావించివచ్చెను. పిమ్మట నేనొనరించిన పనియందలి దోషముగ్రహించి పశ్చాత్తాపంబును బొంది మరల రావింపం దలంచియు, నబలయైన సీతఘోర కాననమున దుష్టజంతువుల కెరయైయుండును గాని జీవించి యుండ నేరదని యెంచి యాప్రయత్నమును విరమించుకొంటిని. ఇపు డన్ననో భూపుత్రి నేనూహించినట్లు గాక సజీవయై నాయెదుట కరుదెంచి యున్నది. ఇంత మాత్రముగాక బాలకు లిరువురు వెంటనుండెదరు. ఇది యంతయుంజూడగా నత్యద్భుతముగా కనుపట్టుచున్నది. స్వామీ! ఇంత విచిత్రకారణంబు బెట్టిదగునో తెలియలేదు. నాయందు కరుణయునిచి

వీరి వృత్తాంతము నెఱింగింపలయు" నని యతివినయంబుతో ప్రార్థించి యడిగెను

— వాల్మీకి రామునితో సీతాదేవి వృత్తాంతమం జెప్పట —

ఇట్లు రామభద్రుం డడుగుటయు, నాకు భవుండతనిం జూచి మందహాస మొనరించి తద్వృత్తాంతంబుం దెలియఁజెప్పుచువాఁడై, యుపక్రమించి తాను ఫలార్థియై యరణ్యమునకువచ్చి స్త్రీయార్తనాదమును వినుటయు, వెదకుచువచ్చి సీతం గాంచి యామెవలన సకల వృత్తాంతములం దెలిసికొని యూరార్చి నిజాశ్రమంబునకుఁ దోడ్కొనిపోవుటయు మొదలుకొని, యిప్పటివరకునుసర్వమును వివరముగా చెప్పి "రామచంద్రా! ఈజానకీదేవియందుదోషమించుకయునుం గలుగదు. పరమ సాధ్వియు, పుణ్యశీలయునగునట్టి యామెను పరిగ్రహింపుము. ఈకుర్రకులు భవత్సుతులు వంశపావనులు, సర్వసద్గుణాకరులు వీరల నందఱం దోడ్కొని పరమానందంబుతోడ నయోధ్యా నగరంబున కేగి, నీవు యత్నించి నదియు,వసిష్ఠచోదితం బైనదియునగు నాయుమేధమును విధ్యుక్తముగా నిర్వర్తిల్లఁ జేసి కృతార్థుండవు గమ్ము" అని నుడివెను. అపుడు "సీతాదేవియందు దోషంబుగలుగదు నిష్కళంక చిత్తుండవై యామెను పరిగ్రహింపు" మని యెల్ల వారును వినుచుండగా గగనవాణిపలికెను. వెంటనే వేలుపులు రామాదులపైఁ బుష్పవర్షముం గురిసిరి. అత్తఱి నచ్చోట నందఱును ప్రమోదాంతరంగులై యుప్పొంగిరి.

అంతట వాల్మీకి కొందఱు మనుష్యులను నిజాశ్రమంబునకుఁ బనిచి యటనుండు సపనాశంచును తెప్పించి దానతోడ, సీతను, సీతానందనులను రాఘవేశ్వరున కప్పగించి అనేక విధంబుల నాశీర్వదించెను, నారదుండును వారలను దీవించెను.

— శ్రీరాముఁడు సీతా, కుమార, సేనాయుతుండై యయోధ్యకేగుట —

ఇట్లు భార్యాపుత్రులను, యాగాశ్వమును పరిగ్రహించి రఘువల్లభుండు, నారద వల్మీకభవులంజూచి "మహాత్ములారా! నేను చేయునుం డెడి యజ్ఞమునకు మీరును కరుణతో చనుదెంచి యకార్యంబును నెరవేర్చి నన్ను ధన్యునిఁ గావింపుఁ"డని ప్రార్థించిన మునివరులు సంతోషచిత్తులై "రాఘవేశ్వరా! అలాగే ఒచ్చెదముగాని నీవు సని లకార్యర్థ

బున నుపక్రమింపుము. తత్సమయమునకు తప్పక మేముటకు వచ్చువార ము అని సమ్మతింపఁజేసి వారిని ప్రయాణసన్నద్ధులంగావించి రాముని కిట్లు విన్నవదీవించి చెప్పఁదగిన మాటలు చెప్పి యామెకు సమాధానము కలుగఁజేసి వీడ్కొని యటనుండి యాశ్రమాభిముఖులై పోయిరి.

వల్మీక భవుఁడును విధిసంభవుండును జనినంతట రామభద్రుండు తమ్ములతో సైన్యములను గదలింపుఁడని చెప్పి సుతసహితముగా జానకీస తను తనరథంబుపై నిడుకొని మహదానందముతో ప్రయాణంబై పోవు చుండి, తమ శుభాగమనాది వృత్తాంతములం దెలుపుటకును పురాలం కారము లొనరించుటకును ముందుగా కొందఱ నయోధ్యకుఁ బుత్తెంచెను. వారుపోయి చెప్పినంతట యాశుభవార్తనువిని, కౌసల్యాది రాజకాంత లును మంత్రులును పురజనంబులును మేరలేని యానందముం జెంది సీతా రాములరాకకై నిరీక్షించుచుండ నానావిధంబుల నగరంబు శోభాయ మానముగా నలంకరింపఁబడెను.

మఱునాఁడు సకల వాద్యములును మ్రోయుచుండగా, కుమారులతోడ ను, జనకపుత్రితోడను, సోదరులు మొదలగువారలు సేవింపగా ససై న్యుఁడై రామచంద్రుఁడయోధ్య సమీపించుటయు, సుమంత్రాది మంత్రులు తగిన విధంబున మంగళ తూర్యములు మ్రోయుచుండగా నెదురేగి వారిందోడ్కొని పురంబుఁ బ్రవేశించెను. పౌరులు సంతోషంబుతో మే డలపైనుండి సీతారాములపైఁ బూపులవానఁ గురియించిరి. భరతుండు సైన్యములను క్రమముగా నగరబహిఃప్రదేశమున విడియించి కావలసిన యేర్పాటులన్నియుం జక్కగానొనరించి సేనాపతులను, రాజులను వెంటఁ బెట్టుకొనివచ్చి యన్నతో గలుసుకొనెను.

అంత రామచంద్రుండు నగరునొద్ద భార్యాపుత్ర సహితముగా రథావతరణంబుఁ జేసి తల్లులు మొదలైనవారియొద్ద కరిగి వరుసగా యందఱకును మ్రొక్కిన సీతయు భయభక్తులెసంగ నమస్కరించెను. లవకుశులును, భరత లక్ష్మణ శత్రుఘ్నులును మ్రొక్కిరి. కౌసల్యా దులందఱును దీవించి, సీతను మరల తాము చూడగలిగినందు కెంతయు సంతోషించి యామెకీలమునుగొనియాడి లవకుశులం గౌగలించి శిరంబులు మూర్కొని ముద్దాడిరి.

ఇట్టుల నెల్లవారును నానందంబున నోలలాడుచు నాఁడుగడపిరి. మఱునాఁడు రామచంద్రుండు వసిష్ఠమునిశ్రేష్ఠునిం దోడ్కొనివచ్చుటకు సేవకులం బంపి సకలాలంకారశోభితుండై కొలువునకేగి పేరోలగంబున్న సమయంబున కులగురుండైన వసిష్ఠుం డేతెంచుటయు ప్రత్యుత్థానం బొనర్చి తోడ్తెచ్చి యర్హాసనాసీనుంజేసి పూజించి యతం డడుగ జరిగిన సమాచారంబు సర్వంబును వివరించి "మహాత్మా! మీ యనుగ్రహ విశేషముచే సుఖంబునఁ జనుదెంచినాఁడను. ఇంక యత్నీకృత హయమేధకార్యమును సంపూర్ణ మొనరించి నన్ను కృతార్థునిఁ జేయుండు" అని ప్రార్థించెను.

వసిష్ఠుండు సంతుష్టాంతరంగుండై "రామచంద్రా! భవత్సంకల్పమున కెన్నఁడును భంగము వాటిల్లనేరదు, అన్నియు ననుకూలముగా నే నమకూర్తును. ఇంతకు పూర్వము సీతామహాదేవి లేని కారణమున స్వర్ణముతో సీతావిగ్రహమును జేయించి దగ్గఱ భార్యకుబదులుగా బెట్టుకొని యాగముఁ జేయునట్లు విధించియుంటిని. ఇపుడన్నో యట్టి చిక్కుతీఱినది. పతివ్రతాతిలకంబైన జనకరాజనందన భగవంతుని కృపవలన జీవించియుండుటయు వచ్చుటయు భవత్ప్రియత్న కార్యమున కెంతయుం బ్రయోజనంబైనది. అంతియకాక యాగమె రాక సకల జనంబులకును రాజ్యమునకును శుభస్కరమై యేర్పడినది. ఇంక యాగోపకరణంబులు సిద్ధముఁ జేయించి యుపక్రమించెద" నని చెప్పిన రామచంద్రుం డతని కిట్లనియె.

"స్వామీ! తొల్లి భూపుత్రిని రావణుండుగొని పోయినపుడు నేను లంకాపురంబును ముట్టడించి దశముఖాదులను వధించి జనకజను పరిగ్రహించు విషయంబున సందేహముఁగల వాఁడనై యుండగా, సీత తన పరిశుద్ధత్వము తేటపడుటకై యగ్నిప్రవేశముఁ జేసెను. అపుడు యజ్ఞపురుషుండు స్వరూపమొంది తోఁచి జనకజ పవిత్రగుణములం జెప్పి నాకొప్పగించి పరిగ్రహింపుమనెను. అతనివలెనే మా జనకుం డంబరమున కనుపట్టి సీత పరిశుద్ధురాలనియు చేకొనుమనియు నాజ్ఞాపించెను. దేవతలును, మునులును నట్లేపలికిరి. ఇట్టుల నెల్లవారునుం జెప్పినందునను ధరాసుత వహ్నిఁజొచ్చి తన సుశీలమును దెలియునట్లు చేయుటవలనను,

నేనపుడు కళంకము వీడి యాలతాంగిని పరిగ్రహించితిని. ఇదియంతయు గతించిన విషయమే! ఇపుడన్ననో, నాకో నటువంటి కళంకమే యంకురించినది. ఇపుడు వాల్మీకి నారదులు చెప్పినందున నేను జానకిం దోడ్కొనివచ్చినాఁడను. అయినను నాకో కళంకము తొలఁగలేదు. జనకనందన యరణ్యమునకు పోవునపుడు చూలు ధరించియుండినది వాస్తవమేయైనను, ఇరువురు పుత్రులు కలుగుటకు కారణము తెలియుటలేదు. అమడబిడ్డలు కలిగినవా రనుటకును, వల్మీకభవుండు చెప్పిన మాటలు విరోధముగా కనుపట్టుచున్నవి. తనయొద్ద సీగడించిపోయిన శిశువు కానరాకున్నందున దర్భను మంత్రించి మఱియొక బిడ్డని తానే సృజించినటుల నేమియో చెప్పెను. అమడలని యెట్లు చెప్పవచ్చును? అమ్మునీంద్రుని వాక్యములం దలంపగా సందేహాస్పదములుగా తోఁచును గదా! ఇదిగాక రజకుండు చెప్పినమాటలును నామనంబున నాటియున్నవి. ఇన్ని విధంబులచే కలఁతనొందుచున్న నాబుద్ధి నిలకడ నొందకుంటకును, లోకులు భూపుత్రియొక్క పారిశుద్ధ్యత నెఱుంగుటకును నిపుడు నేను జనకనందనచే నెల్లరు నెఱుంగునట్లు మఱియొకసారి ప్రమాణము చేయించి, భూజనుల కెల్లరకును నయ్యబల పాతివ్రత్యమహిమ వెల్లడియగునట్లు చేయవలయునని నిశ్చయించినాఁడను. దీనికి మీ రెవ్వరును కూడదని యడ్డు పలుకరా" యని చెప్పిన, కొలువునందలివారు రామచంద్రుని యభిప్రాయమునకు విస్మయావహచిత్తులై "పరమసుగుణోపేతయు, పూతచరిత్రయు నిష్కళంక చిత్తయునైన సీతాదేవియందు దోషములు కలుగునా? ఆమెను పరీక్షింపఁదలంచుట రఘునాథునకు యుక్తమని తోఁచెనా!" యని తమలో తాము గుసగుసలం బోవుచు, నట్లు పలుకుటకు ధైర్యముచాలక యూరకుండిరి. వసిష్ఠుండు భూజాత పరిశుద్ధ స్వాంతయనియును, నామెను పరీక్షింపఁదలంచుట వ్యర్థ కార్యమనియును, స్త్రీ కలఁతపు గలుగఁజేయుననియు, కాననంబున నానాకష్టంబులు ననుభవించి యలసిన యాపుణ్యశీల మనంబునకు మిగుల చింత నాపాదించుట మంచిది కాదనియు, బెక్కుభంగుల బోధించెను. కాని రాఘవేశ్వరుండు పరీక్షించితీరవలయునని పట్టుపట్టి చెప్పుటవలన మఱియేమియుం బలుకక నిలిచెను. మహాము

వలన జరుగబోయెడి సందర్భముల నెఱింగి యతని చిత్తము వచ్చినట్లు చేయుఁగాక యని మిన్నకుండెను.

అట్టియెడ రామభద్రుండు సౌమిత్రింబిలిచి "లక్ష్మణా! శీఘ్రముగా నీవు నగరున కేగి మదీయాభిప్రాయంబున ధరాసుతకుం దెలిపి తడవు సేయక యాతరుణీ రత్నము నిచ్చోటికిఁ దోడ్కొని రమ్ము పొమ్ము. ఈ సభాసదులును లోకులును నెఱుంగునట్లు సీతచే ప్రమాణముం జేయించి వంగాని నాచిత్తంబునకు శాంతిగలుగ నేరదు సుమీ!" యని యాజ్ఞాపించెను.

అటుల నొనర్చుట తనకు సమ్మతముగాకున్నను, సుమిత్రా సుతుం డన్నమాటల కెదురాడ వెఱచి యటనుండి కదలిపోవుచు తనలో "కటకటా! ఇది యేమి యన్యాయము మనవలయును? రామచంద్రుని కటువంటి వెడఁగు యోచనలు కలుగుచుండుట కేమి కారణము? ఆపుణ్యశీలపురాకృత కర్మఫలము గాఁబోలు అయ్యో! సుగుణోపేతికయైన యామెనా? పరీక్షించుట ఎన్నిసారులు? ఇపుడామెతో యీమాటం జెప్పి తోడ్కొని వచ్చుటయెట్లు? ఇదివరకు నొకసారి క్రూరచిత్తుండనై వెంటఁబెట్టుకొని పోయి భయంకర కాంతార మధ్యంబున డించివచ్చినాఁడను. ఆమె ధర్మస్వరూపిణి యగుటచే నాతప్పు క్షమించి నన్నేమియుం బలుకకున్నయది. అటువంటి సాధ్వీరత్నమును మరల మాటిమాటికి దుష్కృత్యమునకై పిలుచుటకు యెట్లు సాహసింపుదును? ఎందఱో యుండగా మాటిమాటికి నిటువంటి క్రూరపనులకు రాఘవేశ్వరుండు నన్నె బంపుచున్నాఁడు. ఇది నాయొనర్చిన పాపఫలముగాని యన్యముగా" దని చింతాక్రాంతచిత్తుండై తలపోయుచు పదంబులు తడబడుచుండగా, సీతయున్న యంతఃపురముం బ్రవేశించి యామహాదేవిని దర్శించి నమస్కరించి నిలిచెను. వ్యాకులలక్షణములతో కూడిన ముఖముతో పలుకుటకు నోరురాక నిలిచియున్న సౌమిత్రిం జూడగా యామెకు సంశయము కలిగి "లక్ష్మణా! ఇపుడిచ్చోటికి నీవు రాఁగలిందెయ్యది? నీమోమున చింతాలక్షణములు పొడకట్టుచుండుట కేమికారణము? మీయన్నగారు నా విషయంబున మఱి యేమైన నిను మోపి, యావిషయంబు దెలుపుటకై నిన్ను బంపెనా? వెఱవక కలిగిన విషయముం దెలియఁజేయుము" యని ప్రశ్నించెను.

అటుల నామె యడిగినంతట సౌమిత్రి హృదయమును వదలవఱచుకొని సభాభవనంబున రామచంద్రుండు చెప్పినమాటలును, వతని చిత్తవృత్తియు, యామెను తోడ్కొనివచ్చుటకై తన కాజ్ఞాపించినదియు చెప్పి "జనని కడవరాని రామాజ్ఞాపాశబద్ధుండనై యిట్టివంటి యనర్హోదంతంబులు చెప్పి క్రూరకృత్యంబు లొనరించుటకు చేరు పాల్పడియున్నాను. రఘునాయకుని యుత్తరువుం జెప్పితి. ఇంక భవదాజ్ఞ యెట్టులనో యాలాగు వర్తించెద" నని పలికి పునఃపునః ప్రణామం బాచరించెను. ఆమాటలువిని సీతాదేవి యించుకతడవు తలపోసి, రామచంద్రుని ప్రవర్తనమున కెంతయు నాశ్చర్యమునొంది చింతాక్రాంత చిత్తయై చేయునదిలేక రాముని యాజ్ఞ దాటరానిదని యెఱింగియున్నదిగావున, నట్లును సభకుపోవక తప్పదని నిశ్చయించి మఱిదిం గాంచి "లక్ష్మణా! మంచిది. శీఘ్రముగా పాలకిం దెప్పింపుము పోవుద" మని చెప్పిన యతండట్లు గావించెను.

ఆమె రమణీయవస్త్రభూషణాలంకృతాంగియై యాందోళిక నారోహించుటయు, లక్ష్మణుండు వెంటవచ్చుచుండగా బోయీలు పల్లకిం గొనిపోయి సభాద్వారంబునకడ దించిన యామె లక్ష్మణ ద్వితీయురాలై కొలువు సొచ్చి, తన రాకం గాంచి సభ్యులు నిర్విణ్ణులై విలోకించుచుండగా పోయి మొదట వసిష్ఠునకును, పిమ్మట రఘునాయకునకును, నటుమీదట పెద్దలకును మ్రొక్కి భయభక్తులతిశయింపగా లజ్జావనత ముఖయై యొక యోర నేలంగనుచు నిలిచెను.

అపుడు సభ్యులందఱును నిశ్శబ్దముగా కూర్చుండి యాసుగుణవతిని రామచంద్రుం డటకు రావించుట యక్రమంబని తలంచుకొనుచు చూచుచుండిరి. తత్సమయంబున కౌసలేయుండు సభ్యులందఱును వినుచుండగా సీత నుద్దేశించి "ఓతలోదరీ! లంకలోనుండి నిన్ను గొనివచ్చి, సమయం

— రామచంద్రుండు సీతాదేవిని ప్రమాణముం జేయఁగోరుట —

బున నీవు భవన్నిర్దోషిత్వమును వెల్లడించుటకై యగ్నిప్రవేశముం గావించి నాయందు సందేహమును నివారించితివి. ఇపుడన్ననో, చాకివాడు చెప్పినమాటల కనుగుణ్యముగానే యితరపౌరు లామాటలు నీకు గలిగియున్నారు. వీరు నాకుంగలిగినందున లనుటకు తార్కాణగా నేను నిన్ను

పరీక్షించి సంశయము నివారించుకొనఁ దలంచినాను. వాల్మీకి మునివరుం డు చెప్పిన వృత్తాంతమువలన నాలో సందేహము తీఱియున్నది. కాఁబట్టి యిప్పుడీసభాసదుల గురుజనులును పెద్దలును, పౌరులును గనుచుండఁగా నీవైనను ప్రమాణముం గావించి నీసుశీలము నందఱకును బ్రకటించి సంతోషచిత్తులఁ జేయుము. నాతోఁగలిగియున్న సంశయము పూర్తిగాని తొలఁగనేరదు. ఇందుకొఱకే యిచ్చోటికి నిన్ను రావించితి" అని చెప్పెను.

ఇట్టి కఠోరమైన మాటలు చెప్పిన రామునకు యుక్తములుగాఁ దోఁ చినను, సభ్యుల కెవ్వరికిని సంతృప్తికరములుగా తోఁచవయ్యెను. కాని వారలేమి చేయఁగలరు? ఏదియుం బలుకుటకు సాహసింపలేకుండిరి. సీత యున్నచో "పూర్వము వహ్నిఁజొచ్చినా నిర్దోషిత్వముం బ్రకటించినాను. ఇప్పుడు చాకలివాని మాటలువిని యువిదయొక గొడ్డుగా తలంచి నన్ను దయ లేక కారడవుల పాలుగావించెదు. ఎట్లో భగవంతుని కృపచే వాల్మీకి ముని దయాదరణచే కాలముగడపుచు నాకుంగలిగిన కుమారుల మూ లమునైనను కొంతకాలమున కేదియు సౌఖ్యము నొందుదుననెడి యాపే క్షగలదాననై యుంటిని. ఈసమయమున హఠాత్తుగా మేమందఱము నుంగూడుకొనునట్లు దైవంబు సంకల్పించిన యింక సుఖింపగలనను సంతృప్తిని జెందితిని. ఆదరించి నన్ను రక్షించిన మునివరుం డీరఘునా యకునకు నానిర్దోషిత్వమును శుద్ధియు, సుశీలమును పెక్కు తెఱంగులం జెప్పి యొప్పించి తోడ్కొనిపొమ్మనియెను. గగనవాణి సయితమాసమ యమున నెల్లరును వినుచుండఁగా నాయందు కళంకంబు గలుగమిం జె ప్పెను. దేవతలు హర్షించిరి. అందఱును సంతోషమును జెందిరి.

అటు పిమ్మట నన్నును, పుత్రులనుం దోడ్కొనివచ్చెను. ఈరీతి ని సమ్మతించి మమ్ము గొనివచ్చియు, నింతటనైనను శాంతచిత్తనై యుండు నట్లు చేయక దానికి మాఱుగా మరల ప్రమాణముఁ జేయుమనుచున్నాఁ డు. మాటిమాటికి నొక్కొక్క విధమైన సందేహముఁబొంది, తలంచి నప్పుడంతయు, రాణివాసస్త్రీనగు నన్ను నిర్బంధంబున కొలువునకు రావించి ప్రమాణములు చేయుమనుచుండిన నే నెన్ని సారులు చేయుదును? ఎన్ని సాగులు? ఈమహాత్మునికి కళంకంబు లేకుంటయెన్నఁడు? నేను శాంతచిత్తనై సౌఖ్యమొందుట యెన్నఁడు? కటకటా? నాజీవిత కాలమంతయుం గష్ట

ములతోడను, ప్రమాణములతోడను, దుఃఖములతోడను గడిపోవుచున్నది. ఎపుడు సుఖ మొందితిని? ఇంక సౌఖ్యముగలుగు టెన్నఁడు? ఛీ! సకల ధర్మముల నెఱింగిన పవిత్రవర్తనుండైన యీరఘుకులోత్తమునకు నాకు సారెకు నిట్టి సంశయములు గలుగుట శాశ్వతమైన మదీయ జీవితంబు నొక జీవితంబగునా? ఏమి జన్మము! ఏమి మేలు! ఈరఘుకులోత్తముని నిష్కళంక చిత్తునిం జేయుటకు నాకు సాధ్యము కాకున్నది. ఏమిచేయుదును? పతికి సంతుష్టిని కలిగింపలేని నేను బ్రతికియుండియుం బ్రయోజనము లేదు. నేను తనువుం దొలంగుటయె శ్రేయస్కరము. అబల నగు నేని రామచంద్రుఁడింకపై నావిషయమైన మహాసంకటమును సంకోచమును లేనివాఁడై శాంతచిత్తముతో వర్తిల్లఁగలఁడు, దీనికుపాయం బెట్లు! అని పెక్కు భంగులం దనలోన నాలోచించి మిక్కిలి చింతనొంది యెల్లవారును వినుచుండగా యారమణీ శిరోమణి ధరణీదేవి నుద్దేశించి దైన్య కంఠస్వరంబుతో యిట్లని ప్రార్థించె.

“తల్లీ! భూదేవీ! నేను నీయందుఁ గలిగి జనకరాజు నింటఁ బెరిగి పుణ్యవర్తనుండైన యీరాఘవేశ్వరుని చెట్టపట్టి లోకంబునం గల యువతులలో నెల్లను నేనే ధన్యురాలననియు సత్పుత్రవంతురాల ననియును దలంచితినిగాని. మదీయ పురాకృత కర్మఫలంబు నాసంతోషమును వమ్ముగావించెను. నేను తలంచినట్లు గాక నాజీవితము దుఃఖభాజనంబుగా పరిణమించెను, పరమ సుగుణనిధియైన నావల్లభునకు సదా నాయందు సంశయములే పొడకట్టఁ దొడంగెను. పదేపదే కలుగుచున్న సందేహములు నివర్తిల్లఁ జేయుట కెన్ని ప్రమాణములు చేయుదును! ఇటుల సంశయములు పతికి నాయందు తోఁచుచుండుట నా పాపము గాక మఱి యేమగును! ఇటువంటి దోషపూరితమైన నాతనువుం త్యజించి విభుని మనంబునకు సంతుష్టి గలిగించుటయె యుత్తమ పద్ధతిగా నిశ్చయించినాను. జననీ! విశ్వంభరా! కరుణామతివై నామొఱాలించి నన్ను నీలోనికిం జేర్చుకొనుము, శ్రీరామచంద్రునిలోని సందేహము నివర్తిల్లునట్లుచేయుము. పరమపావన స్వరూపిణీ! ఇంక నిటువంటి యవమానకరమైన జీవితమును నేనొల్లను. చేపట్టినదాదిగా, యేతత్క్షణపర్యంతము మనోవాక్కాయ కర్మములందు నేను రామభద్రుని చరణారవిందములు తక్క యన్యమును తలంచి యెఱుంగల దాననేని నాబుద్ధి

సత్యమునందే నిలుకడగా యుండుదానని, నేను శీలంబుగలిగి ప్రవర్తించు పరిశుద్ధచిత్త నగుదానని, సూర్యచంద్రాది గ్రహంబులును, దిక్పతులును, వేల్పులును సాక్షులుగా లోకుల కందఱకును నా నిర్దోషిత్వము ప్రకటమగునట్లుగా శ్రీభూదేవి యొసంగి నన్ను లోఁగొనుఁగాత" యని ముకుళిత కరకమలయై ప్రార్థించి నమస్కరించెను.

— సీతాదేవి భూమిలోఁ ప్రవేశించి మాయమగుట. —

తత్సమయంబున నెల్లవారికి నాశ్చర్యము కలుగునట్లుగా పటపట ధ్వని యొసంగ భూమిచీలి గొప్పద్వారం బేర్పడుటయు, సకలాలంకార శోభితయై దివ్యసుందరాకారం బొప్పగా స్త్రీరూపంబు వింతగా నొక్క పీఠ యోగాసనంబునందుండి వెలువడి జనకపుత్రి దగ్గఱకువచ్చి యామెను కౌఁగలించి పైఁట చెఱఁగున కన్నులనుండి జాఱుచున్న శోకభాష్పంబు లం దుడిచి చేయింబట్టుకొని "పుత్రీ! ఇంక నీవు చింతింపవలసినదిలేదు. రా! రమ్ము!" అని పలుకుటయు సీత రామచంద్రునకును, వసిష్ఠాదులైన పెద్దలకును పునఃప్రణామంబు లాచరించి రఘువల్లభుంజూచి "ఓపుణ్య స్వరూపా! రాఘవేశ్వరా! ఇదె నేను నిన్ను విడిచిపోవుచున్నాను. ఇంక నావలని యపఖ్యాతి నీకు కలుగనేరదు సకల సౌఖ్యము లొప్పగా పెద్ద కాలంబు సంతోషముతో రాజ్యపాలనముఁ జేయుచు వర్ధిల్లు" మని పలికి, యటు మరలి భూదేవికరంబు గ్రహించి బిరబిర పగిలివిచ్చియున్న భూవివరంబులోఁ ప్రవేశించెను. ఉత్తరక్షణంబున భూమి యెప్పటి చందమున గలిసికొని పగిలినచోటు తెలియకుండు లాగున నయ్యెను. సభ్యులావింతఁ గాంచి మిక్కిలి వెఱఁగుపడి, హాహాకారంబు లొనరింపఁ దొడంగిరి.

ఆసమయమున రామభద్రుండు జరిగినవిధమంతయుఁ జూచి కొంత సేపు నిశ్చేష్టుడై యుండి, పిమ్మట నధికమైన కోపమునొంది యెల్లరును వినుచుండగా, "ఎట్లూ! మదీయార్ధాంగియైన సీత విషయమున సందేహము కలవాఁడనై నేను యువతీమణి శుచిత్వమును పరిశీలింపనెంచి రావింపగా, కొంచెమైనను మరియాదఁ దలంచి నన్ను లక్ష్యముఁజేయక భూదేవి తటాలునవచ్చి కౌఁగిలించి సీతతోడ మాయమయ్యెను. ఇది యక్రమము కాదా? ఈభూదేవి యటులచేయ నొప్పునా? ఇదిగో! ఇపుడే మదీయశక్తి ప్రకటనమగునట్లుగా నొక దివ్యాస్త్రంబుచే ధరణి నీఱగునట్లుచేసెద" నని పలికి తటాలున విల్లుసారించి భయంకరంబైన సునిశిత శరం

బుం ప్రయోగించుటకుఁ బూనుటయు వారించి వసిష్ఠుం డతని కిట్లనియె.

"శ్రీరామా! సద్గుణధామా! రవికుల కలశాంబుధి సోమా! రాజలలామా! బలభీమా! భోగవిజితసుత్రామా! దయోదశ్యామా! జగదభిరామా! శాంతింపుము. ఏ కార్యమునుగాని యాలోచింపక వేగిరపడి చేయరాదు. భూదేవి చేసిన యపరాధ మెద్దియును లేదు. అలుగుటకు కారణమును గలుగదు. నిన్ను నీవు తెలిసికొనలేని కారణమున నిటుల నాగ్రహంబును బొందుచున్నావు నీవు మనుష్యాకృతిం దాల్చి ధర్మస్థాపనకై భూలోకంబున ధరానాథ శ్రేష్ఠుండైన దశరథేశ్వరునకు పుత్రుండవుగా జన్మించిన శ్రీమన్నారాయణుండవు. వారి జనార్ధనుండవు వైకుంఠవాసుండవు మనుజుండవుగా నుండుటచే మాయావృతుండవై సామాన్యాది చందంబునఁ దలంచెదవు. లేనికొఱకై నీవీ భూతలంబున నవతరించితిరో, యాదుష్టశిక్షణశిష్టపరిపాలనాది కృత్యంబులు నెఱవేర్పఁబడినవి. భవత్కార్యములు నెరవేరుటకు నిమిత్తముగా నీవలెనే శ్రీదేవి యయోని సంభవయై జనకరాజుచే పెంపఁబడి సీత యను పేరుఁబొంది నీకు భార్యయయ్యెను, అజగన్మాత తానవతరించిన పని సంపూర్ణంబగుటచే నింక నియ్యవనీతలంబున నుండనొల్లక యిప్పుడు జరిగిన కారణము నెపముగా స్వస్వరూపముతో భూమిలో ప్రవేశించి శ్రీవైకుంఠమును జేరి భవదాగమనంబునకై యెదురు చూచుచున్నది. ఇట్లు జరుగుట సర్వమును, నవతరించుటకు పూర్వము నీవు చేసిన సంకల్పమేగాని యన్యముగాదు. దీనికి భూదేవియందుగాని మఱియన్యులయందుగాని నేరముగలుగదు. నిన్ను నీవు మఱచియున్నాఁడవు. వృథాకోపంబు నొందుట ప్రయోజనం బగునా? రాఘవా! యలుకవీడి యెత్తికచిన జన్మంబును తుదముట్టించి ధన్యుండవగుము. నీవును వైకుంఠమును చేరుటకు సమయము సమీపించినది. కావున కాలము బుచ్చక సవనం బొనరించి శాశ్వతంబైన కీర్తిని లోకంబున నిలుపు" మని బోధించెను. ఇట్లు గురుండు పలుకుటయును రఘునాయకునకు పూర్వజ్ఞానంబు పొడమి వసిష్ఠుండు చెప్పినదంతయు సత్యంబని తెలిసికొనెను, అంతలో పెండియు మాయాగ్రస్తుండై శాంతిల్లి, గులగురుం గాంచి "మహాత్మా! ఇతర యాగము నిర్వహిల్లు విధానం బెట్లు? తెలుపుఁ" డని యడిగిన యమ్మునివరుం డిట్లనియె.

రామచంద్రా! దైవసంకల్ప ప్రకారము జరుగు కార్యంబులను మనమేమియుం జేయఁజాలము. ఒకవిధముగా మనము తలంచిన నీ భగవంతుఁడు మఱియొకలాగున తలంచును. దైవికంబునకు చింతించి ప్రయోజనము లేదు. ఇంక ఇప్పు డత్యావశ్యకంబైన చింతను మనంబున నుంచక, ధైర్యము నవలంబించి నేను మున్ను చెప్పియున్న చందమున సువర్ణపు సీతావిగ్రహమును పత్నికి బదులుగా పెట్టుకొని సంకల్పించిన యాగమును సంపూర్ణముగఁ జేయుము. ఇదియే కర్తవ్యం'' బని పలికెను.

అపుడు రఘుకులేశ్వరుండు, సీతావియోగ వ్యాకులంబగు మానసంబు గలవాఁడగుచు నామె సద్గుణములను సుశీలమును, తనయందు గలిగియుండిన భక్తిప్రియంబులనుం దలంచి తలంచి శోకంబు మించి కన్నులనుండి దుఃఖాంబువులునుంజాఱుచుండ నవనతముఖుండై యిట్లనియె "కటా! పాపాత్ముఁ

— రామచంద్రుండు సీతావియోగమునకై చింతిల్లుట. —

డైన నాకలిమాని పలుకులువిని పరిశుద్ధ స్వాంతయైన యర్ధాంగిదేవుల పాలుఁగావించితి. దయారహితుఁడనై యటుల నేనొనరించినను, దైవము తోడ్పడి యాయువతీరత్నమును చావక బ్రతికి యుండునట్లును, యాగాశ్రమము నుండి మరల నాకు లభించునట్లును జేసెను, తోడ్కొని వచ్చితినిగదా! అంతటనైనను బుద్ధిఁదెచ్చుకొని యకళంకశీలా శిరోరత్నము సంతసించునట్లు మెలంగినాఁడనా? అయ్యయ్యో! అట్టులచేయనైతిని. నావివేకంబు తొలంగినది. పెండియు దుర్బుద్ధికలిగి పరీక్షింపవలయు నని యాలోచనఁజేసి పలుకని యెవ్వరు చెప్పినను వినక రాజవాసము నుండిన నిర్దోషచిత్తను శీలవంతమైన సంశయింపక యీకొలువునకు రావించి ప్రమాణముం గోరినాఁడను. అందువలన నాయందాబిడకు వేసట జనించి మహాదుఃఖమును జెంది భూమిని ప్రార్థించి యందు ప్రవేశించి మాయంబయ్యెను. ఇది యంతయు స్వయంకృతాపరాధముగాని యొండుగాదు. అటువంటి గుణవతియైన జానకింబాసి యెట్లు నిర్వహింపుదుము? పుణ్యశీలయైన యువ్విరిబోణి నిట్లు విడిచిన నావంటి క్రూరాత్ముఁడు. పాపచిత్తుఁడు నిర్దయుండు లోకంబునం గలుగునా? హా! సీతా! సీతా! సకల శుభలక్షణోపేతా! నీవెంట నన్నునుం దోడ్కొనిపోవరాదా? నాయపరాధంబులు క్షమింపరాదా?'' యని పలుభంగుల నెంచుచు పశ్చాత్తాపంబుఁ జెంది

తత్సంబంధమైన వ్యాకులంబును లోనడంచుకొనలేక, శోకింపఁ దొడంగెను, భరత లక్ష్మణ శత్రుఘ్నులును దమయన్నఁ బలెనే దుఃఖింపసాగిరి. ఈవార్త నెఱింగి, కౌసల్యాది యంతఃపుర స్త్రీలును, పౌరులును మిక్కిలి గడఁదొడంగిరి. కొలువునందలి వారలెల్లరును, చింతా సాగరమగ్నులై యుండిరి. సీతాసుతులును, తల్లిం దలంచి పెల్లుగా వాపోవుచుండిరి. అట్టి సమయంబున వాల్మీకిమహర్షి సత్తముఁడును వేలుపుఁ దపసియు నరుదెంచుటయు, నొక్కింత దుఃఖంబు నడంచుకొని రామచంద్రుఁడు వారి నెదుర్కొని మ్రొక్కి తోడ్తెచ్చి యర్ఘ్యపీఠములపై నలంకరింపఁ జేసి పూజించి జరిగిన వర్తమానం బంతయుం దెలిపెను. వసిష్ఠుండును సందర్భానుసారములైన మాటలతో వారికి నడిచిన దంతయుం జెప్పెను.

అంతట ఆగతానాగతంబు లెఱింగిన యామునిత్రయంబు తద్విధంబంతయు భగవన్నిర్ణయం బగుటఁ దలంచి, తత్సమయోచితంబైన విధంబున రామాదులకు దుఃఖోపశమనం బొనర్చి, వసిష్ఠచోదిత ప్రకారంబున యాగమును జరిగించవలసినట్లు నిర్ధారణఁ గావించిరి.

రామచంద్రుం డంతట చేయునది లేక, మునులు చెప్పిన చొప్పునఁ జేయువాఁడై సమస్తవస్తు సంభారములను సిద్ధముఁ జేయించి యాగశాలా ప్రవేశమును శుభలగ్నమున నొనర్చి, హయమేధంబు శాస్త్రోద్దిష్ట క్రమంబున జరుపుట కుపక్రమించెను, తత్సమయంబునకు నానాదేశాధిపు

—రామచంద్రుం డశ్వమేధ యాగంబుఁ జేయుట.—

లును, మునులును, బ్రాహ్మణబృందములును, పుణ్యస్త్రీలును లెక్కకెక్కువముగా జనుదెంచి, సకల విధములైన వాద్యములును మ్రోయుచుండఁగా రాఘవేశ్వరుండు పురోహితుండైన యరుంధతీపతి చెప్పెడి క్రమంబున సువర్ణ సీతా సహితముగా మంగళ స్నానముఁ గావించి సమస్తాభరణములను నవీనదుకూలాంబరములను ధరించి యలంకృతాంగుఁడై, విధిప్రకారము సంకల్పించి శృంగారింపఁబడిన హయంబును దెప్పించి దానికి షోడశోపచార పూజలను గావించి ప్రదక్షిణ నమస్కారములొనర్చి ముకుళిత హస్తుండై హయంబు నుద్దేశించి "ఓయశ్వశ్రేష్ఠమా! నేనొనరింపఁబూనిన జన్నంబునకు నీవు యజ్ఞపశువుగానుండు భవత్ప్రాణంబు లర్పించి శాశ్వతంబైన పుణ్యలోకంబుఁ జెంది సైంధవత్వము తో

తీరంగి సుఖంపుమెపుగాక" యని పలికిన, నది మహాసంతోషమ్ముఁ జెంది తద్వ్యాపకముగా సకిలించెను.

పిమ్మట ఋత్విక్జనంబులు విధిచోదితవేదమంత్రములు పఠించుచు, స్రుక్స్రువంబులు పూని, యాజ్యాస్నేధంప సుగంధసమన్వితపవిత్రసమిత్ప్రముఖంబులు హోమంబు గావించుచుండ యాగకుండమునుండి పుట్టుచున్న ధూమపటలి యాకాశమునిండి యకాలమేఘావృత గగనతలంబై యొప్పుచుండ నంతశాస్త్రజ్ఞులైన యాజకులు న్యాయంబు చొప్పున సైంధవంబును విశసనముఁ జేసి, వపం గొని యగ్నియందు వ్రేల్చి తదంగంబులను క్రమంబుగా మంత్రపూర్వకముగా హోమ మొనరించిరి.

ఇట్లు హయమేధంబును తుదముట్టించి మైనంతట దాశరథి నాలుగు జాతుల జనంబులను తృప్తాన్న సంతుష్టులం గావించి, వేదపాఠులకు వారువారు కోరినట్లు దానధర్మము లొనరించి విప్రులకును, ఋత్విక్కులకును వసంత సువర్ణ గజాశ్వ గోచయంబు లొసంగి సంతోషచిత్తులం జేసెను. వారియం బుణ్యాంగనలకు వస్త్రభూషణ నికరంబులును ధనంబును రత్నంబులును నవ్వారిగా నిచ్చెను.

ఈప్రకారము సర్వజనంబులం దృప్తిఁ బొందించి యవభృథస్నానమాచరించి భూసురాశీర్వాదములును, జనుల జయధ్వానములును మంగళతూర్యధ్వనులునుం గూడి మింటముట్టి మ్రోగుచుండగా మహావిభవంబుతోడ నయోధ్యానగరంబుం జేరి మునులకును వసిష్ఠాదులైన పురోహితులకును తగుమర్యాదలొనర్చి వీడుకొలిపెను.

తదనంతరము తన యాజ్ఞాబద్ధులై చనుదెంచి సహాయం బొనరించిన సుగ్రీవాది వనేచరవర్యులకును, విభీషణ ప్రముఖ దనుజోత్తములకును దేశాధిపతులకును వారివారికి తగిన చందమున మరియాదలు చేసి బహుమతు లొసంగి వీడ్కొలుపుటయు మహదానందముతో వారు శ్రీరామచంద్రునకును, తదనుజులకును నమస్కరించి యనుజ్ఞనొంది ప్రయాణంబై తత్తమ బలంబులతో స్వపురంబులకుం బోయిరి. హనుమంతుండు రామాజ్ఞనొంది [illegible] మహేంద్ర పర్వతంబున తపంబుఁ జేయుచుండువాఁడై చనియె.

ఈరీతి నశ్వమేధయాగమును నెఱవేర్చి సూర్యకులాబ్ధిసోముఁ

డైన రామచంద్రుండు, కొడుకులును, తమ్ములుం గొలువగా దిగంతవిశ్రాంత నిర్మల యశోభిరాముఁడై ధర్మంబు తోడుగా లోకులు పరమానందంబుఁ జెందు విధంబున ప్రజాపాలనంబు నొనరించుచుండెను.

— ధర్మదేవత బ్రాహ్మణరూపంబున రామునియొద్దకు వచ్చుట. —

ఇట్లుండ నొక్కనాఁడు మిగుల తేజస్వియైన ద్విజోత్తముఁడొక్కండు యెందుండియో చనుదెంచి ద్వారంబున నిలిచి ద్వారపాలకులం బిలిచి తన రాకను రామచంద్రునితోఁ జెప్పవలయు ననియు, రామభద్రునితోఁ కడు రహస్యంబైన విషయం బొకటి వివరింపవలసి యున్నదనియు, ఆడవుఁ జేయ కూడదనియుం బలికిన వారు శీఘ్రముగా కౌసల్యానందనుం డున్న యెడ కేగి దండములు పెట్టి, విప్రుని రాకయు, నతండు తమతోఁ జెప్పిన మాటలునుం దెలిపి "స్వామీ! ఆభూసురుండు దుసిముఖముతైనను తడవు చేయరాదని పలికి, తమ ప్రత్యుత్తరముఁ గోఱకు నిరీక్షించుచు ద్వారమున నే నిలిచియున్నాఁ"డని పలుకుటయు, రఘుపుంగవుండు తత్కారణం బెఱుంగఁగోరి యతని నతిత్వరితముగా తన యొద్దకుం దోడ్కొనిరావలసినట్లు సేవకుల కాజ్ఞాపించెను. వారు పరుగునఁబోయి, వాకిట నిలిచి యున్న పుడమి వేల్పునకు రామాజ్ఞం దెలియజేసి వెంటబెట్టుకొని నగరుఁ జొచ్చిపోయి రాఘవేశ్వరుని యొద్ద విడిచిరి. రామభద్రుం డావిశ్వంభరామరశ్రేష్ఠుని తగినరీతిని మర్యాద లొనరించి యుచితాసనోపవిష్టుం జేసి, "అయ్యా! మీరాక మాకు శుభప్రదంబు నాతోడ సంభాషింపఁ దలంచిన రహస్యవృత్తాంత మెట్టిదియో కరుణించి వచియింపవలయునని వేడుచున్నాఁడ" నని యడిగిన మందహాస వదనుండై యాపుడమి వేల్పు నృపశేఖరునితో నిట్లనియె.

"దశరథనందనాగ్రేసరా! నేను నీతో నిప్పుడు మాటలాడఁ దలంచి వచ్చినది సామాన్యమైన విషయమును గూర్చి కాదు చాలా ముఖ్యమైనది. ఆ సమాచారము నీతో చెప్పెడి కాలమున నెవ్వఁడును చెంత నుండకూడదు. ఈ విషయమున మఱియొక నియమము కూడా కలిగి యుండవలయును, ఎట్లన్న మనము మాటలాడుచున్న సమయమున నిచ్చోటి కెవ్వడేని సాహసించివచ్చెనేని యామనుష్యుం డెంతటి యిష్టుఁడైనను శరమాప్తుఁడైనను తుదకు కుమారుఁడు సోదరుఁడుగా యుండినను, వట్టివానిని తత్క్షణంబున త్యజించి పురంబు వెడలిపోవునట్లు చేసి

గాని ముఖము మరల చూడకుండు నటుల మొదట నీవు సమ్మతింపవలయును. అలాగున చేయుట కొడబడిననేగాని నేనా విషయము చెప్పఁజాలను, ఇట్లు నేను శపథము పూనియున్నాను. కాఁబట్టి నీయభిప్రాయంబు దెలిపి, నా చెప్పిన పద్ధతి ప్రకారము కావించుటకు నీకు సమ్మాటికిని యిష్టముగా నున్నచో, ఇచ్చోట నితరు లుండకుండు లాగున నేర్పాటుఁజేయు" మనెను.

విప్రుని పలుకులు రామచంద్రునకు వింతగాఁ దోఁచినను, నంత గొప్పదియు రహస్యమైనదియునైన యావిషయము నెద్దియో తెలిసికొనవలయునని తలంపుగలవాఁడై "అయ్యా! ఇందువలనఁ జెడిపోవునది యేదియును లేదు, సరే! మీయిష్టానుసారముగానే కట్టుదిట్టములు గావించెద, అన్ని పద్ధతులందును, మీరు చెప్పిన విధముననే వర్తించెదంగాక" యని చెప్పి, యపుడు చెంతనుండినవారి నందఱను వెడలిపోవలసినదనియు మరల తానాజ్ఞాపించు నంతవరకుం దనయొద్దకు రాకూడదనియుం బలికి యంతట సదా విడువక దగ్గఱనేయుండి సేవించుచుండిన సుమిత్రానందనుం బిలిచి "తమ్ముఁడా! ఈవిప్రుండేదియో రహస్యమును మాటలాడవలయునని కోరుచున్నాఁడు. ఇచ్చోట నెవ్వరును నుండరాదని చెప్పిన వాక్యంబులు సర్వమును వింటివిగదా! ఇపుడు నీకు నేనాజ్ఞాపించునది యేమనగా, నీవు యిడనుండి పోయి నగరువాకిటం జేరి నేను రమ్మను నంతవరకును నెవ్వరిని రాక జాగ్రతగా కాచియుండు" మనిన సౌమిత్రి వల్లెయని యన్న యనుజ్ఞ ప్రకారముగా ద్వారంబునఁ గావలియుండుటకై పోయెను.

— ధర్మదేవత స్వరూపంబుఁదాల్చి నిజాగమన కారణంబుఁదెల్పుట. —

రఘువరుం డవ్విధమున నెల్లరం బనిచి యాద్విజునింజూచి "స్వామీ! ఇట నెవ్వరును లేరు, అందఱును వెడలిపోయిరి. ఇంక మీరు చెప్పఁదలంచిన వృత్తాంతమేదియో, వచియింపుఁ" డని యడిగిన బ్రాహ్మణుం డిట్లనియె.

"రాఘవేశ్వరా! వృత్తాంతముం దెలుపుటకు పూర్వము నేనెవ్వఁడనో నీకు తెలియఁజెప్పవలసినది యావశ్యకము వినుము. ఇపుడు నేను నీ కెటుల కనుపట్టుచుండెదనో, యిట్టి ద్విజాకృతి నాసత్యమైన రూపము కాదు. నేను నిజమైన భూసురుండనుగాను. మఱియెవ్వండనన్న నేను

సర్వప్రాణాపహారకుండనైన యముండనని నీవు తెలిసికొనవలసినది ఇదిగో! నాస్వరూపంబుం జూడు" మని నిజాకృతిందాల్చిన, సకల జీవభయంకరం బయ్యుం దనకు సౌమ్యాకృతిం జూపట్టిన యా పుణ్యాకారునకు రామచంద్రుండు నమస్కరించి స్తుతించుచుండ, నతండు సంతసించి యుపవిష్టుం జేసి యాగమన వృత్తాంతము నిట్లని చెప్పం దొడంగెను.

"రఘువంశేంద్రా! పద్మసంభవుండు భవన్మూర్త్య దివ్యోత్సవంబును నీ కెఱింగించి తన యాజ్ఞంబును నీకుఁ దెలుపుటకై పంపించంగా వచ్చినాఁడ. మా మేష్టి నీతోడ బలుకుమని యిట్లు చెప్పెను. 'దేవదేవా! నీవు సర్వేశ్వరుండవు, సర్వాత్మకుండవు పరాత్పరుండవు. వైకుంఠపతివైన రమావల్లభుండవు. మదోన్మత్తులైన రావణాదిరాక్షసులు సాధు దేవ బ్రాహ్మణ సందోహంబుల నేచుచుండగా వారి బాధలకు సహింపలేక వేల్పులు రక్షింపుమని ప్రార్థింపగా వారి మొరాలించి కరుణించి భూలోకమున దశరథ రాజునకు సుతుండవుగా జన్మించి యా దుర్మార్గుల నెల్లరం దునిమి శిష్టపరిపాలనంబొనరించునట్లు వాగ్దానముఁ జేసి యభయహస్తం బొసంగి, యాప్రకారముగానే యోగ్యుండైన పంక్తిరథునకు తనయుండవై పుట్టి దేవతల కొనరించిన వాగ్దానంబు చొప్పున రావణ కుంభకర్ణాదిని ఖలకోటిని పరిమార్చి లోకంబులు నిష్కంటకముగా నొనరించితివి, భవత్కార్యమునకు సహాయముగా క్షీరాబ్ధిపుత్రి సీత యను పేరుతో భూమిలో జనించి నీకు భార్యయై భవత్కృత్యంబునకు సాగుట కుండగిన కారణము తీర్చుకున్నట్లునని సంకల్పసిద్ధియైనంతట నట భూలోకంబునఁ బెద్దకాలంబు నిలువనొల్లక వైకుంఠమునకుఁ జేరి భవదాగమనంబుఁ గోరుచున్నది. నిర్జరకోటి నీదర్శనార్థము వేచియున్నారు, నీతల్పంబైన యాదిశేషుండును, శంఖచక్రములును, లక్ష్మణుండును, భరతశత్రుఘ్నులన ప్రభవించి నీ చెంత నేయుండెదరు, ఇప్పటికి వైకుంఠమును నీవు విడిచి పెద్దకాలంబు గడచెను. వైకుంఠం బీవు లేమి చిన్నవోయినట్లున్నది. దేవా! సర్వజ్ఞుండవయ్యు మానవాకృతిం దాల్చినవాఁడవగుటచే నీయనంతతమును నీవు మఱచి సామాన్యుని చందమున మాయావృతచిత్తుండవై యున్నాఁడవు. పుండరీకనాభా! త్రిజగన్నుత పావనచరిత్రా! శ్రీనివాసా! కరుణానిధీ! ఇంకను నీవు భూలోకంబుననుండుట యుక్తము కాదు, మా వే

యీకోలు నంగీకరించి కృపాశీలుండవై మానవాకారము నుజ్జగించి నిజస్థానంబునకువిచ్చేసి భవత్సేవా కాంక్షితులమైన మమ్ము కృతార్థులం జేయుము, నీరాకకై యెల్లరములుం గాచియున్నారము, హృషీకేశా! నీకు నమస్కారము గరుడధ్వజా! నీకు నమస్కారము జనార్దనా! నీకు నమస్కారము. మదీయ విన్నపంబుం గైకొనుము" ఇట్లు విన్నవింపుచునేను, స్వామీ, నీవు మనుష్యాకృతి నొందుటచే యింతకు మున్ను నమస్కరింపగా నేను సమ్మతించినాఁడను నీవు లోకత్రయ పూజ్యుండవు నీవే పరబ్రహ్మము మేమెంతయు భవత్సేవకులము. నా విన్నపమాలకించి పావనంబైన వైకుంఠపురమునకు వేంచేయుము, ఇదియె మదీయ విజ్ఞాపనం" అని పలికెను.

అపుడు రఘుకుల నాథునకు పూర్వజ్ఞానము పొడమి తన వృత్తాంతమెల్లను కరతలామలకముగా కనుపడెను. ధర్ముండు చెప్పినదంతయు సత్యముగుఁ దెలిసికొని "దండధరా! చతురాననుండు కోరినట్లు నేను చేయవలసినది న్యాయమేయగును. ఇంక కించుక జరుగవలసిన కార్యంబులు కొలఁదియున్నవి. త్వరితముగా నన్నియుం జక్కఁజేసి పరమపదమునకు వచ్చుటకు నిశ్చయించి యున్నా"నని యానతియొసంగెను. అంతలో మరల మాయదాఁడరిన సామాన్యునివలె జూపట్టెను.

— దుర్వాసుండు భోజనార్థియై వచ్చుట. —

అట్టి తరుణమున నెచ్చటనుండి యో శిష్యబృంద సహితుండై దుర్వాసోముని యరుగుదెంచి రాజద్వారంబు నొద్దకుఁజేరి నిలుచుటయు నట నొరులు లోపలఁ బ్రవేశింపకుండుటకై కావలియున్న సౌమిత్రి మునివరునకు నమస్కరించి "మహాత్మా! ఇపుడు తామువిచ్చేసిన కార్యంబు నానతీయుండు, రాఘవేశ్వరుం డీసమయమున నేదియో రహస్య ప్రసంగంబుననుండి యొరులను లోనికిరాకుండునట్లు నిరోధించుటకై యిచ్చోటనుండుమని నాకాజ్ఞ యొసంగెను, మాయన్నతో సంభాషింపఁ దలంచినచో కొంచెము తడవు తామిచ్చోటనే యుండవలయునని ప్రార్థించుచున్నాఁడ" ననిన మునీంద్రుండు లక్ష్మణుని మాటల కెంతయుంగినిసి కన్నులెఱ్ఱనఁజేసి "ఎట్లూ! మరియాద యెవగా నిక్లేయుమునా! సూర్యవంశపురాజులు పరమయోగ్యుల ప్రఖ్యాతిగలవా. గాని యిది యీయం దుదోఁచుచున్నది. శీఘ్రమైనను తరాతిరంబులు విచారింపక, మంచి చెడు

గులను విచారించుట మాని యిచ్చోట గాచియుండు మంటివి. ఈపద్ధతి యోగ్యమైనదేనా? ఇపుడు నేనుమిక్కిలి యాకలిగొని భోజనార్థినై వచ్చి నాఁడను. ఈయాకలిబాధతోడ వెతపడుచు నిచ్చోటి నుండవలసినదేమిట నా? బాగు బాగు! అవలిపిల్లునకు నిమిషంబైన నింక సహింపఁజాలను. ఇపుడే భోజనమును బెట్టించకున్నచో నాప్రాణములు నిలుచునట్లుండ లేదు, శీఘ్రముగపోయి తగిన యేర్పాటుఁ జేయుంపుము. నామాటను తిరస్కరించితివేని, ఖండితముగా ఘోరంబైన శాపమును మీవంశంబున కెల్లం దగులునటుల నొసంగెదను. ఇంక నిలుపకపో పో'' మ్మనెను.

లక్ష్మణుండు భీతిల్లి ''స్వామీ! మాయన్న తానసజ్ఞ యొసంగు నంతవరకును సన్నుతయితము లోపల ప్రవేశింపకూడదని శాసించియున్నాఁడు. రామాజ్ఞను తిరస్కరింపఁ దరమా? ఎట్లు పోవుదును? నావిన్నపమాలకించి కొంతసేపు మౌనంబు చిక్కఁబట్టుకొని యుంటిరేని సర్వమును మీయిష్టప్రకారము జరిగించెద'' ననిన తపస్వీముండిట్లనె ''ఓరీ! అవివేకీ! క్షుద్బాధ కోర్వలేక కూటికై వచ్చి యడిగిన నాకింతయన్నమును బెట్టింపఁ బ్రయత్నింపక యేమేమియో యాటంకములు పలుకుచున్నావు. నీబుద్ధి విశేషంబిదేనా! నేయిమాటలేలగాని, ఇప్పుడు భోజనంబులు బెట్టింపవైతివేని, నిర్దయుగా శాపంబొసంగి మీకులంబు నీరగునట్లుచేసి చనియెద. ఇదియె తుదిమాట ఏమిచెప్పెదవు?'' అని భీషణముగా నుగ్రుండై పలుకుటయు రామానుజుండు దుర్వాసుని ప్రజ్ఞను వినియున్నవాఁ డగుటచే మిక్కిలి భీతినొంది యమ్మునికి మ్రొక్కి వినయముతో ''మహాత్మా! కరుణతో మీరొక్కింతతడవుటనుండుఁడు. నేనుపోయి రాఘవేశ్వరునకు మీరాకం దెలిపి తగిన ప్రయత్నముఁ జేయుటకుం దగినవారిని నియమించివచ్చి మిమ్ముఁ దోడ్కొనిపోయెదను. ఇది యకాలంబగుటచే మీకు కావలసిన పదార్థము లుండవుగాన త్వరితముగా సిద్ధముఁ గావించునటుల యత్నముఁ జేసెదను. సన్నుతయితము లోనికి రావలదని చెప్పియున్న మాయన్న తనయాజ్ఞ విరోధముగా నేను తనయొద్దకరుదెంచుటకలిగి యేమిచేసినను జేయునుగాక. మీకోపంబునకంటె రామచంద్రుని శాసనము భయంకరమైనది కాదని తోఁచుచున్నది. ఇంత మాత్ర మనుగ్రహింపుఁడు పోయివచ్చెద'' నని వేఁడుకొనిన దుర్వాసుండందు కంగీకరించెను.

— సౌమిత్రి దుర్వాసునిరాక రామచంద్రున కెఱింగించుట. —

అంత సుమిత్రా సుతుండు కనలిపోవుచు, తన యన్న యుత్తరువు లేక తాను లోపలం జనుటం దలంచి యిక్కలి చింతాక్రాంతుండై తద్విషయంబునం దనకుం గలుగంబోయెడి ప్రతిఫలము నెఱింగియున్నవాఁడు గావున చిత్తంబున కలఁతనొందుచు, ఏమైనను కర్తవ్యమును భగవత్సంకల్ప ప్రకారము జరుగఁగలదని నిశ్చయించి యడుగులు తడబడుచుండగా నడిచి యన్నయున్న చోటున కేగియట మాయామునితో సంభాషించుచున్న రామచంద్రుని మ్రోలనిలిచెను.

తమ్ముని జూడగానే తానుచేసియున్న ప్రతిజ్ఞ నెఱింగియుండియు లెక్కసేయక వలదని చెప్పియున్నను తనయొద్దకువచ్చిన సౌమిత్రింగని రఘుపతి యుద్వేగమొంది "లక్ష్మణా! ఏలవచ్చితివి? నాశపథ మెఱుంగవా? ఇట్లు సాహసించి వెల్లువా? ఇంక నీముఖావలోకనం బొనరింపక నిన్ను విడువవలయును గదా! అయ్యో! ఆలోచింపక ఈప్రకారము చేయవచ్చునా?" యని వ్యాకులాక్రాంతుండై పలికెను. అపుడు లక్ష్మణుండు వినయముతో మ్రొక్కి జరిగిన వృత్తాంత మంతయుం జెప్పి "రాఘవేశ్వరా! ఎట్టి యడరునాకు సంభవించినను, నుగ్రుండైయున్న యీమునివలనం గలుగంబోయెడి శాపము మన వంశమునకుం దగులకున్నం జాలునని యెంచి, దృఢచిత్తుండనై నీయాజ్ఞమీఱి వర్తించుటకు తెగించినాఁడను. దీనికి మన్నింపు"మని విన్నవించెను.

అపుడు జానకీపతి తమ్మునకు తటస్థించిన యిక్కట్టును గూర్చి చింతించి మునివరునకు తగిన పదార్థములు సిద్ధముఁజేయుట కాజ్ఞాపించి యతని దోడ్కొనివచ్చుటకై తానేగ వారించెను. ఆసమయమున విప్రరూపమున నటనుండిన కాలుండు "రామచంద్రా! ఇంక నేను చనియెద. నేను వివరించిన వృత్తాంత మన్యులకు తెలుపకుము. మనము ప్రసంగించు సమయమున వచ్చిన నీతమ్ముని విషయమున నీవు కావించిన శపథము తప్పక నడుపు"మని తెల్పి యచటనుండి వెడలిపోయెను. అంతలో మునిశేఖరుండు వచ్చుటయు, రామభద్రుండతనిం బూజించి, మహాశన స్నానంబునకుం దోడ్కొనిపోవ నియమించిన పరిచారకులు శిష్యబృందముతో దుర్వాసుంగొని చని షడ్రసోపేతంబై యొప్పు పదార్థ సముదయంబులచే పరితృప్తులం గావించిరి.

ఋషిపుంగవుండు సంతుష్టాంతరంగుండై రామచంద్రుని యొద్ద తపస్వి సుఖాసనాసీనుండై, తాను భుజించిన పదార్థములరుచుల నగ్గడించి శ్లాఘించి తన తృప్తిం దెలిపి యాశీర్వదించి యచటనుండి వెడలిపోయెను. అనంతరము రామభద్రుండు, సౌమిత్రిం జూచి “లక్ష్మణా! నేనింక నిన్ను విడువవలయును గదా అకటా! చిన్ననాటనుండియు నిమిషమైన నెడబాసి యెఱుంగని వాగ్దానమున మనకిట్టుల వియోగంబు గలిగించెను. దీనికేమిచేయుదును? నిన్ను విడిచి యెట్లుండఁగలను? ఎల్లప్పుడును నన్ను సేవింపుచు, నామేలునే కాంక్షించుచు, రేయింబగళ్లు కనిపెట్టియుండెడి నన్ను బాసియుండువాఁడవగు నీవు లేకున్నచో నేను మాత్రము బ్రతికియుండి ప్రయోజనమేమిగలదు? ఎట్లు ధైర్యమున నుండఁగలను?” అని యివ్విధంబున నతని సద్గుణంబులం గొనియాడి కన్నుల శోకాంబువులు జొటజొట గారుచుండగా శోకింపుచు కౌఁగిటఁజేర్చి పరితపించుచుండ, నగ్రజుంగని సుగుణశీలుండైన లక్ష్మణుండు శాంతవచనంబుల నూరార్చుచు, “దేవా! సామాన్యుని చందంబున నిట్టుల దుఃఖించుట నీకుఁ జెల్లునా? ధైర్యమును వహింపుము, సర్వకార్యములు భగవంతుఁడు సంకల్ప మొనర్చిన విధమున జరుగుచుండును. కాని యన్యథా జరుగనేరవు నీవు సత్యధర్మములను నెఱింగిన విజ్ఞాన సంపన్నుండవు. నీసత్యమును నీవు రక్షించుకొనవలసినది ముఖ్యము. ఇంక నాకొఱకై చింతిల్లక యనుజ్ఞ నొసంగు” మని నమస్కరించిన, నధికమైన విషాదవేదనా పరవశుండై రాఘవేశ్వరుం డెట్టి పలుకుటకును నోటవెడలక నిర్విణ్ణుండై మౌనమూనియుండుటయు, నదియే యనుజ్ఞగానెంచి యచటనుండి సౌమిత్రి కదలిపోవఁ దొడంగెను.

— సౌమిత్రి యయోధ్యను విడిచిపోవుట. —

ఆవృత్తాంతం బంతయు నెఱింగి తత్పురవాసు లయ్యహీనగుణుండు పురంబును విడిచి పోవుచుండుటం జూచి యచ్చటచ్చట గుంపుగూడి సాధుచరిత్రుండైన యతని కిటువంటి దుర్దశ గలిగించెనని దైవంబును దూఱుచు తామింక నమ్మహాగుణవంతుని జూడఁబోవుదుమో లేదని గుండెలు నలిసిపోవుచుండిరి, లక్ష్మణుండు నిరీహుండై యెవ్వరితోడనుం బలుకక పురంబు వెలువడి, పాదచారియై నడచి త్వరితముగాఁ జని సరయూ నదీతీరంబుఁ జేరి యానదిని స్నానమాచరించి నైమిత్తికంబు

త్తైన క్రియఁ గావించి విపుల పుణ్య ప్రదేశంబుఁ జేరి, త్రిమూర్త్యాత్మకుఁ డైన సూర్యభగవానుని నిర్మల చిత్తంబునఁ ధ్యానించి నమస్కరించు చుండ తత్సమయంబున దేవేంద్రునిదంపు రమణీయశోభావిరాజితం బైన పుష్పవిమానం బొకటి మింటనుండి క్రిందికి దిగివచ్చి యతనిమ్రో

— సౌమిత్రి ప్రయాణ విమానారూఢుండై వైకుంఠముఁ జేరుట. —

లనిలిచెను. అపుడందుండి దేవభటు లరుగుదెంచి యాయనఘుం జూచి, “ఓ పుణ్యస్వరూపా! ఇంక మానవత్వంబుఁ దొలఁగి నీస్వరూపంబుం గైకొన తఱియైనది. శ్రీమన్నారాయణుని పర్యంకముగానుండు శేషుండవగుట జ్ఞప్తికిఁ దెచ్చుకొని మాయావిముక్తుండవై, పురందరానీతంబైన యీ విమానం బారోహించి వైకుంఠపురంబునకుం బ్రయాణంబుగ”మ్మని పలికిన తత్క్షణంబ లక్ష్మణునకు మాయతొలంగి పూర్వజ్ఞానము కలుగుటయు తన వృత్తాంత మంతయుం దెలిసికొని సంతుష్టాంత రంగుఁడై పుష్పవిమానం బారోహించి మింట దేవతలు పొగడుచుండగా విష్ణుపథంబున మహాసంతోషముతో చని పరమపావనంబైన వైకుంఠధామంబుం జేరెను.

ఈప్రకారము లక్ష్మణుం డరిగినంతట నిటనయోధ్యలో రామచంద్రుండు తమ్ముని వియోగమువలన నధికమైన వ్యాకులమును జెంది విరక్తిచిత్తమున హత్తుటయు, భరత శత్రుఘ్నులం గాంచి “అనుజులారా! ప్రాణతుల్యుండైన లక్ష్మణుండు నన్ను విడిచిపోవుటచే నాబుద్ధికి ప్రపంచము మఱఁగిపోయినట్లు తోచుచున్నది. ఇంక రాజ్యభోగంబులుగాని యితర వ్యాపారములుగాని నాకు సంతృప్తికరములుగా నుండలేదు. అన్నింటియందును విరక్తి కలిగినది, నేనును లక్ష్మణుని పథంబు ననుసరించిపోవుటకు నిశ్చయించినాను. ఇప్పుడు మీతోడ నేను చెప్పెడి దేమనగా, మీలోనొకఁడు రాజ్యపాలన భారమును వహించి రెండవవాఁడు సహాయుఁడై యుండి పురాతన పరంపరాగతమైన యీ సామ్రాజ్యమును పరిపాలించుచు మన వంశము లోకంబున చిరస్థాయిగా నుండునట్లు చేయుఁ” డని కన్నుల నీరు రాల్చెను.

అగ్రజుం డిట్టుల చెప్పగానే యధికమైన దుఃఖమును జెంది భరత శత్రుఘ్ను లన్నకు మ్రొక్కి యేకవాక్యముగా “రాఘవేశ్వరా! భవత్పాలనార్హమైన యీరాజ్యమును పాలించుటకు మే మెంతవారము? అర్హుల ముగాము. అది యటులుండ గాక మేము సదా భవత్పాదారవిందములు సే

వింటుచుండువారము. నీవు లేని వేళ నిటనుండ దినరాత్రులకును! తుద నైనను విడిచియుండజాలము. ఎప్పటి కేగినను భగవత్సంకల్పంబు ననుసరించి వర్తించినారమేగాని, యన్యకార్యములందు మా చిత్తంబులు పారనేరవు. ఇంక రాజ్యపాలనం బెట్లు జరుగునని తలంపకుము. దానికై వగవవలసిన నిమిత్తము లేదు. మన లవకుశులు సర్వవిధములను రాజ్యకార్య నిర్వహణ శక్తిగలవారై యారితేరియున్నారు. కావున లవకుమారునకు పట్టాభిషేకముఁజేసి కుశుని యువరాజుం గావింపు'' మని చెప్పిరి. వారిమాటలకు రాఘవేశ్వరుండు మఱియేమియుం బలుకు దిక్కుతోఁచక యుండియు కర్తవ్యమాలోచించి సేవకులఁ బిలిచి తన గురుండైన ''వసిష్ఠుఁ దోడ్కొనిరండు పొండు'' డని యాజ్ఞాపించెను.

సేవకులవలన రామచంద్రుని యాహ్వానంబెఱింగి వసిష్ఠుం డరుగుదెంచెను. దాశరథి యమ్మహాత్మునిఁ బూజించి యుచితాసనోపవిష్టుం జేసి, జరిగిన వృత్తాంత మంతయుం దెల్లముగా వివరించి తన నిశ్చయమును, భరత శత్రుఘ్నులు చెప్పిన మాటలును విశదముఁ గావించి ''ఓస్వామీ! నేనింక రాజ్యపాలనంబు నొల్లను. మదీయనందనుండైన లవునకు పట్టాభిషేకం బొనరింప సంకల్పించినాను. తత్కార్యంబును నివ్వర్తిల్లఁజేయుఁ''డని ప్రార్థించి లక్ష్మణుని మాట యంతయుం జెప్పి మిక్కిలి దీనవదనుండై దుఃఖించెను.

వసిష్ఠ మహాముని భావికాల వృత్తాంతంబు తనలోన నెఱింగి రాఘవేశ్వరునికి కాలిమిగలుగంబలికి ఇట్లనియె, ''రాఘవా! ఇది యంతయును భగవత్సంకల్పంబుగా జరుగుకార్యముగాని యన్యముగాదు. దాని కన్యథా జరుగనేరదు. పుణ్యశీలుండైన సౌమిత్రి సహజుండై వైకుంఠమునుజేరి దేవత్వమొంది యున్నవాఁడు అతనికై నీవు చింతించుట ప్రయోజనము లేదు. ఒక రహస్యమును చెప్పెదను దానిని వినుము.

— వసిష్ఠుండు రామునకు పూర్వవృత్తాంతముం జెప్పుట. —

మా తండ్రియగు దశరథమహారాజుగారు సంతాన హీనుండై దుఃఖముగా వ్యసనమును జెందియుండగా నొకనాఁడు దుర్వాసుఁడు వచ్చెను. ఆ మునిశ్రేష్ఠుని మా జనకుండు సుఖోపవిష్టుం జేసి పూజించి ''స్వామీ! అనపత్యుండనై యున్న నేను సంతానవంతుండగుటకు విధంబుఁ దెల్పుఁ'' డని



శ్రీరామచంద్రుఁడు లవకుశులకు పట్టాభిషేకముఁ జేయుట.

ప్రార్థించెను. దూర్వాసుండు యోజించి "రాజేంద్రా! నీవు పుత్రకామేష్టిం జేయుము నీకు నలుగురు మహాగుణవంతులైన నందనులు గలిగెదరు. ఇది నిశ్చయము. అయిన, వారిలో నెవ్వండేనియు నొకండు గడుం దొలంగనేని తక్కినవారు మువ్వురును దాము శరీరంబులు విడుతు"రని యాదేశించిపోయెను. పిమ్మట మాతండ్రి యాగముం జేసి మమ్ముం బడసెను. ఇపుడు లక్ష్మణుండు పోవుటయు, మీరు మువ్వురును విరక్తి నొంది యుండుటయు, మునివరుండు సెప్పిన వాక్యంబులకు సార్థక్యమగుటయు గను గాని మఱియొకటి కాదు. దీనికై నీవంటి పరమజ్ఞాని సంద న్నుండు వగచుట వెఱ్ఱితనము. వ్యసనంబుం దొలంగి తలంచిన చంద మున కుమారునకు పట్టాభిషేకం బొనర్పు"మని పలికెను.

అంతట రాఘవేశ్వరుండు మనంబున ధైర్యమును పాదుకొలిపి గురుబోధన ప్రకారంబుగా లవకుమారుని పట్టాభిషేక మహోత్సవ వృత్తాంతంబుం జాటింపించి సమస్త వస్తుసంభారంబులను సిద్ధముం జేయించి పుణ్యోదకంబులు దెప్పించి నగరాలంకృతు లొనర్ప నియమించి మునివరుండు నిశ్చయించిన శుభముహూర్తమున లవకుమారుని మంగళ స్నానముం జేయించి వేదమంత్ర పూర్వకముగా సింహాసనాసీనుం జేసి పావనతీర్థంబుల నభిషేకముం జేయించి పట్టంబుం గట్టి కుశుని యువరాజుం జేసెను. మంగళతూర్యరవములును, విప్రాశీర్వాద రవములును, జయ జయ రవంబులును మిన్నుముట్టెను. అపుడు రఘుకుల నాయకుండు, గురు ప్రముఖ మునిసత్తములకును, బ్రాహ్మణులకును, పేదలకును, సంతుష్టిగా, ధన కనక వస్తు వాహన రత్నాంబరంబు లొసంగి కృతకృత్యుండై, కౌసల్యాదులకు పుత్రులను నడపుటకు కులగురునిం బ్రార్థించి, యతనివలన ననుజ్ఞ నొంది లక్ష్మణుండు పోయిన మార్గంబు ననుసరించి పోవువాండై, సామాన్య మానవుని చందంబున నయోధ్యానగరంబు విడిచి నడిచిపోవం దొడంగెను. అతని తమ్ములుం దమయన్న వెంట

— ప్రజలు రాముని వెంట సరయూనదీతీరంబున కేగుట. —

నరుగం దొడంగిరి. వారలట్లు నరుగుచుండగా చూచి తత్పురవాసులు తమ్ము విడిచిపోవుచున్న శ్రీరామభద్రుని విడిచియుండ నొల్లక, యతని తోడిదియు తమకు లోకంబనెడి నిశ్చయముగలవారై గుంపులు గుంపులుగా వెంబడినంటి పోవుచుండిరి.

నదీతీరంబుఁ జేరినంతట రఘువరుండు పౌరజనులకు తగిన తెలివి గున నభ్యోర్థఁ గావించి చింతతొలంగి శాంతమానసు లగునట్లుచేసి, పావనంబైన సరయూ జలంబులలో ననుజ సహితుండై స్నానమాచరించి పరిశుద్ధ చిత్తంబున నాదిత్యుని నమస్కరించి యా త్రిమూర్తి స్వరూపుని ధ్యానింపఁ దొడంగెను. ఆసమయంబున నాకాశంబునందు దేవేంద్రాదులైన దేవతలు విమానారూఢులైవచ్చి యంతరిక్షమున నిలిచి ముకుళితహస్తులై చూచుచుండిరి. దేవదుందుభులు మ్రోయఁ దొడంగెను. అప్సరల యాటలును, గంధర్వ గానములును చెలరేగెను. ఈరీతినుత్సాహపూరితంబై యుండగా చతుర్ముఖుండు, కోటిసూర్య ప్రభాభాసురంబును, నానాలంకార పరిశోభితంబును, నద్వితీయంబును, మణిగణ ఖచిత చిత్రకల్పనాభిరామంబును నైన దివ్యవిమానంబునుగొని డిగివచ్చి శ్రీమన్నారాయణుండైన రామచంద్రునకు నమస్కరించి "దేవా! ఇంక మనుష్యభావంబును వీడి, విమానం బారోహించి పరమపదంబునకు విచ్చేయుము. హృషీకేశా! జనార్దనా! ప్రకృతి ముక్తుండవుగమ్ము" అని బహువిధంబుల కరంబులు మొగిచి స్తోత్రముఁ గావించిన రఘుకులేశ్వరుండు మాయావిముక్తుండై నిజతత్వం బెఱింగి పరమానందంబున నుల్లసిల్లుచుండ నవ్విమానం బారోహించిన మింటనుండి వేల్పులు జల్లుగా జల్లున పుష్పములు వర్షించిరి. భరత శత్రుఘ్నులును నిరుపార్శ్వంబుల సేవించుచు సంతోషముతో నిలిచియుండిరి.

— శ్రీరామచంద్రుండు వైకుంఠముఁ జేరుట. —

ఇట్లువిమానం బారోహించుటయు, దేవవాద్యములు మ్రోయుచుండగా వేల్పులుమింటను. జనులు భూలోకంబునను విజయధ్వానంబు లొనరింపగా యవ్విమానంబు మింటికుద్గమించి మేఘమండలంబు దాఁటి చంద్రమండలముగడచి, గ్రహమండలంబు నిర్గమించి, సూర్యమండలంబుకడచి, పరమపావనంబైనట్టి వైకుంఠధామంబుం జేరెను.

అట పరమపురుషుండైన యాదేవదేవుండు శ్రీమన్నారాయణుండై శేషతల్పంబునై సుఖాసీనుం డగుటయు, భరత శత్రుఘ్నులు శంఖ చక్రరూపంబుల నిరుగెలంకులం బొలిచిరి. ఇందిరాదేవి యురస్థలింజేరెను.

బ్రహ్మాది దేవత లాదేవదేవుని ననేక విధంబులం గొనియాడి [illegible]ండై భూలోకంబునం బొడమి దుష్టరాక్షస బాధలు

నివారించి సకల లోకంబులకును సౌఖ్యం బాపాదించిన యాపావన చరిత్రుని చరిత్రంబు నుగ్గడింపుచు నమస్కరించి పరమానందంబుతో సేవింపుచుండిరి.

—* ఫలశ్రుతి. *—

మహాత్ముండైన వాల్మీకి మహర్షి వర్యునచే ఉత్తర కాండమను పేరుతో చెప్పంబడిన యీ శ్రీరామాశ్వమేధయాగ చరిత్రంబును లోకంబున జనులు స్త్రీలనియుం బురుషులనియును, బాలురనియు భేదంబు లేక భక్తిసంకలిత స్వాంతులై యెవ్వరు చదివినను, వినినను, వ్రాసినను, నట్టివారు సకల పాపములవలనను విముక్తులై కష్టంబులు తొలంగి శ్రీమన్నారాయణుని కృపకు పాత్రులై సకల సౌఖ్యములు ననుభవింపుదురు. జనార్దనుం డట్టి పుణ్యవంతులకు దీర్ఘాయురారోగ్య పుత్త్ర పౌత్త్రాభివృద్ధియు ధనధాన్య సంపదలును పెల్లుగా నొసంగి, యంతమున వైకుంఠ భోగంబులు శాశ్వతంబుగా ప్రసాదించుచుండును. ఇది సత్యము.

క॥ గాంగేయ భానురాంబర ।
గాంగేయస్తుత సురేశ - కారుణ్యనిధీ ।
మంగళదాయక యలమే ।
ల్మంగా హృదయాబ్జమిత్ర - మహిత చరిత్రా ।

ఉ॥ శేషగిరీంద్ర వాస ముని - సేవిత పాదసరోజ రమ్యస
ద్భూషణ కాంతియుక్త జల - ముక్సమనీలశరీర భక్త సం
తోషకర ప్రధాన సిరి - తోయజపత్ర విశాలయతాక్ష సం
చేష సహస్ర సుందర యుపేంద్ర పరాత్పర వేంకటేశ్వరా ।

మత్తకోకిల.

తారకావన సర్వదోష ని - వార కావ్యయ భక్తసం
దార తారమహీధ్రవాసను - తాజితారి సమూహ శృం
గార వేష గుణాస్వరూప జగత్త్రయాధిప నిత్య యు
క్తారిహస్త సమస్త సద్గుణ - జలపూర్ణ శుభస్కరా ।

ఓం తత్సత్.

ఇది శ్రీమద్వేంకటేశ్వర వరప్రసాద లబ్ధసహజాసక్తిక చతుర్విధకవిత్వ
మహాకావ్యాభిరామ పౌరాణిక వంశపయః పారావార పర్వశర్వరీ
సోమ శ్రీవత్సగోత్ర పవిత్ర ఆపస్తంబసూత్ర, సావిత్రీ
లక్ష్మీనృసింహాఖ్యపుత్ర, వినయాద్యచరిత్ర, అనేక
గ్రంథ కల్పనాతిప్రవీణ, పండిత సేవాధురీణ సుక
విజనవిధేయ, విచ్చయనామధేయ విరచితం
బగు శ్రీరామాశ్వమేధయాగ చరిత్రం
బగు వచనకావ్యంబు సర్వంబును

సంపూర్ణము.

శ్రీమద్వేంకటేశ్వరార్పణమస్తు

శ్రీ శ్రీ శ్రీ

ఆనందభారతి పవర్ ప్రెస్, 68, కృష్ణప్పనాయకన్ గుంటవీధి, మదరాసు.